# తెలుగు వ్యాకరణ పరిణామం
# ఛందోలంకార పరిచయం

బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
**2018**

# పరిచయం

మాతృభాష బోధనలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఒక అపూర్వమైన ప్రయోగం చేసింది. తెలుగును వాడే రంగాలు పెరిగాయన్న అంశాన్నీ, తెలుగు మన అధికారభాష అనే సత్యాన్నీ, తెలుగు బోధనా మాధ్యమం. అనే వాస్తవాన్నీ దృష్టిలో ఉంచుకుని సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి ఏడాదిలో తెలుగు మౌలిక అంశాలు రూపొందించింది. తెలుగు మౌలిక అంశాలు తయారుచేస్తున్నప్పుడు విశ్వవిద్యాలయం ప్రధానంగా మూడు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుంది. అవి : 1) ఆధునిక వచన రచనా సూత్రాల బోధన ద్వారా, విద్యార్థుల వచన రచనా నైపుణ్యాన్ని పెంచటం, 2) అభిప్రాయాల ప్రకటనకూ, భావాల ప్రసారానికీ, ఈ రోజుల్లో వాడుకుంటున్న పత్రికా రచన, వార్తారచన, లేఖారచన, నాటక, నాటికా రచన వంటి ప్రధాన వచన రూపాలను గురించిన ఒక అవగాహనను విద్యార్థులలో కలిగించడం, 3) సామాజిక అవసరాలకూ, విద్యా ప్రయోజనాలకూ అనుగుణంగా విద్యార్థుల ఆలోచనా విధానాన్ని ఆధునికం చేయడం.

మనం వాడే పనిముట్లలో నాణ్యత పెరిగేకొద్దీ వస్తు ఉత్పాదకత పెరుగుతుందని మీకు తెలుసు. అట్లాగే మనం వాడే భాషలో నాణ్యత పెరిగే కొద్దీ భావోత్పాదకత పెరుగుతుంది. పనిముట్లలో నాణ్యత సాంకేతిక రంగాల్లో వచ్చే మార్పులను సూచిస్తుంది. పనిముట్లలో నాణ్యతా, భాషలో నాణ్యతా సమాజాన్నీ భాషనూ పరస్పర ప్రభావాలతో ముందుకు తీసుకువెళుతాయి. ఈ తాత్వికత తెలుగు మౌలిక అంశాలు రూపకల్పనకు పునాది. తమ జీవితానికి చేరువైన ఈ పాఠ్యాంశాలను విద్యార్థులు సమాదరించారు. సత్ఫలితాలను పొందారు.

డిగ్రీ రెండవ సంవత్సరంలోనూ, మూడవ సంవత్సరంలోనూ తెలుగును ఐచ్ఛికంగా ఎన్నుకునే విద్యార్థులకు ప్రాచీన, ఆధునిక భాషా సాహిత్యాలను విశ్వవిద్యాలయం వివరంగా పరిచయం చేసింది. తెలుగును ఐచ్ఛికాంశంగా తీసుకునే విద్యార్థులు 'తెలుగురంగం'లో కృషిని సాగించబోయే వాళ్ళు కావచ్చు. అటువంటి కృషీవలులకు నేర్పే తెలుగు, మౌలిక అంశాల ద్వారా నేర్పే తెలుగు కంటే పరిధిలో విస్తృతమైంది. స్వభావంలో గాఢమైంది. అందువల్ల విశ్వవిద్యాలయం తెలుగు ఐచ్ఛికాంశాలను రూపొందిస్తున్నప్పుడు నాలుగు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుంది. ఆ లక్ష్యాలు :

1. కళావసరాల కోసం భాషను పరిచయం చేయాలి. (అంటే కవులూ, రచయితలూ వాడే సృజనాత్మక భాషను పరిచయం చేయటం అన్నమాట)
2. కవులూ, రచయితలూ సృజనాత్మకత భాష ద్వారా సృష్టించేది సాహిత్యం. సాహిత్యం ఒక సృజన వ్యాపారం. సాహిత్యబోధన అనేది సాహిత్యం పట్ల ఒక అనుభవైక సంవేదననూ, ఒక అభిరుచినీ, ఒక విమర్శ దృష్టినీ కలిగించాలి. కాబట్టి, దానికి అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి.
3. తెలుగు సాహిత్యం తెలుగువాళ్ళ చరిత్రలో భాగం. చిరసంచిత సంస్కృతిలో భాగం. కాబట్టి తెలుగువాళ్ళ చరిత్రా, సంస్కృతీ తిరిగిన మెలికలన్నీ తెలుగు సాహిత్యం కూడా తిరిగింది అనే స్పృహను కలగచేయడం. అంటే సాహిత్య క్రమపరిణామాన్ని గురించి స్థూలమైన అవగాహన ఆయా పాఠ్యాల ద్వారా కల్గించడం. తెలుగులో ఉన్న రెండురకాల సాహిత్య సంప్రదాయాలను అంటే మౌఖిక సాహిత్య సంప్రదాయాన్నీ, లిఖిత సాహిత్య సంప్రదాయాన్నీ, పరిచయం చేయడం, వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని పరిచయం చేయడం.
4. ఆయా శాస్త్ర విషయాలలో కృషి చేసేవాళ్లకు తమ తమ విషయాల్లో పాండిత్యం (సమకూర్చుకోవాల్సిన జ్ఞాన సంపద) అవసరమైనట్లే, తెలుగులో కృషి చేసేవాళ్ళకు తెలుగులో పాండిత్యం అవసరం అనే భావనను కల్గించడం.

ఈనాడు వివిధ జీవనరంగాల్లో తెలుగు వినియోగం విరివిగా పెరుగడంవల్ల డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్నాతక (డిగ్రీ) విద్యార్థులకోసం తగిన గ్రంథాలను వెలువరించింది. స్నాతకోత్తర (పోస్ట్‌గ్రాడ్యుయేట్) స్థాయిలో తెలుగును ఐచ్ఛికాంశంగా అధ్యయనం చేసే విద్యార్థులకోసం మరింత విస్తృత గంభీరప్రాతిపదికలో మీకు ఇప్పుడు గ్రంథాలు అందిస్తోంది. వాటిలో భాగంగా తెలుగు వ్యాకరణం ఛందో 2లంకార విషయాలకు సంబంధించిన

BRAOU

# ఖండాలు - భాగాల క్రమం


**ఖండం - 1 తెలుగు వ్యాకరణ వికాసం** 1

భాగం-1 తెలుగు వ్యాకరణ వికాసం - వైయాకరణులు 3

భాగం-2 తెలుగు భాషవ్యాకరణంపై సంస్కృత, ప్రాకృత వ్యాకరణాల ప్రభావం 14

భాగం-3 వ్యాకరణ ప్రయోజనం 23

భాగం-4 వ్యాకరణం - భాషాచరిత్రల సంబంధాలు, 30

భాగం-5 చిన్నయసూరి సూత్ర రచనాశిల్పం 38

**ఖండం - 2 తెలుగు వ్యాకరణ స్వరూపం** 47

భాగం-6 తెలుగు వ్యాకరణ పరిభాష 49

భాగం-7 తెలుగులో సంధి స్వరూపం 62

భాగం-8 తెలుగులో సమాన స్వరూపం 78

భాగం-9 తెలుగులో కృత్తద్ధితలు 87

భాగం-10 తెలుగు క్రియాపద నిర్మాణం 96

**ఖండం - 3 తెలుగు వాక్యం** 115

భాగం-11 కారకనిర్మాణం - సరళవాక్యం 117

భాగం-12 తెలుగు వాక్య నిర్మాణ విధానం 151

భాగం-13 సంయుక్త, సంశ్లిష్ట వాక్య నిర్మాణం 182

భాగం-14 ద్రుత ప్రకృతిక వివేకం 208

భాగం-15 సర్వనామాలు - సంఖ్యా వాచకాలు 230

**ఖండం - 4 ఛందస్సు** 257

భాగం-16 ఛందోమార్గము, దాక్షిణాత్య ఛందోరీతులు 259

భాగం-17 ఛందస్సు - సంస్కృతాంధ్ర ఛందోరీతులు 276

భాగం-18 కొన్ని ప్రసిద్ధ వృత్తాలు 283

భాగం-19 యతిప్రాసలు - ప్రయోజనం - పరిణామం 302

భాగం-20 మాత్రా ఛందోరీతులు 329

**ఖండం - 5 అలంకారాలు** 349

భాగం-21 ప్రముఖ సంస్కృత తెలుగు ఆలంకారికుల స్థూల పరిచయం 351

భాగం-22 అలంకార స్వభావం - ప్రయోజనం 374

భాగం-23 అలంకార పరిణామ క్రమం 380

భాగం-24 ప్రసిద్ధ శబ్దార్థాలంకారాలు 389

భాగం-25 అలంకారం, ప్రతీకలు, భావచిత్రాలు - భేద సామ్యాలు 404


BRAOU

## ఖండం - 1 వ్యాకరణ వికాసం

ఈ ఖండంలో మీరు తెలుగు వ్యాకరణ వికాసాన్ని గురించి అధ్యయనం చేస్తారు.

భాగం-1 తెలుగు వ్యాకరణ వికాసం - వైయాకరణులు

భాగం-2 తెలుగు భాషవ్యాకరణంపై సంస్కృత, ప్రాకృత వ్యాకరణాల ప్రభావం

భాగం-3 వ్యాకరణ ప్రయోజనం

భాగం-4 వ్యాకరణం - భాషా చరిత్రల సంబంధాలు

భాగం-5 చిన్నయ సూరి సూత్ర రచనా శిల్పం

BRAOU

# భాగం-1 తెలుగు వ్యాకరణ వికాసం - వైయాకరణులు

విషయక్రమం


1.0 ఉద్దేశం
1.1 ప్రవేశిక
1.2 తెలుగు వ్యాకరణ ప్రారంభం
1.2.1 సంస్కృత రచనలు
1.2.2 తెలుగు పద్యరచనలు
1.2.3 తెలుగు వ్యాకరణ వచన రచనలు
1.2.4 సూత్రాత్మకాలు
1.2.5 ఆంగ్ల రచనలు
1.2.6 వ్యాఖ్యాన గ్రంథాలు
1.2.7 చారిత్రక వ్యాకరణాలు
1.3 తెలుగు వ్యాకరణాలు - రచనా వికాసం
అభ్యాసం-1
అభ్యాసం-2
1.4 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం
1.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు
అభ్యాసాలకు జవాబులు


BRAOU

## 1.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ కింది విషయాలను వివరించగలుగుతారు :

- తెలుగులో వ్యాకరణం పుట్టుక, వికాసం, పరిణామ క్రమం
- సంస్కృత వ్యాకరణం, తెలుగు వ్యాకరణానికి ఉన్న టీకలు
- వ్యాకరణానికి సంబంధించిన రచనలు - వ్యాకరణ వికాసం

## 1.1 ప్రవేశిక

"ప్రథమేహి విద్వాంసో వైయాకరణాః వ్యాకరణ మూలత్వాత్ సర్వ విద్యానామ్" (ధ్వన్యాలోకం) అని ఆనందవర్ధనుడు వ్యాకరణ ప్రాముఖ్యాన్ని ప్రశంసించాడు. సర్వ విద్యలకూ వ్యాకరణమే మూలం. "ముఖం వ్యాకరణం స్మృతమ్" వేదానికి వ్యాకరణం ముఖ ప్రాయమని వైయాకరణులు భావించారు. ఒక భాషలోని పదాల తప్పొప్పులను తెలుసుకోవడానికే కాక వ్యాకరణం అనేక విధాలుగా ఉపకరిస్తుంది. అలా ప్రారంభమయిన తెలుగు వ్యాకరణ వికాసాన్ని గురించి మనం ఈ భాగంలో చర్చించు కుంటాము.

వ్యాకరణ రచన క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన మూలఘటిక కేతన - ఆంధ్రభాషా భూషణం తోనే ప్రారంభమయిందని చెప్పవచ్చు.

పద్యరూపంలోనూ రచింపబడ్డాయి. 19వ శతాబ్దంలోనూ పట్టాభిరామపండితీయం పద్యాంధ్రవ్యాకరణం వంటి గ్రంథాలు పద్యరూపంలో వచ్చాయి.

### 1.2.3 తెలుగు వ్యాకరణ వచన రచనలు

19వ శతాబ్దిలో ఏర్పడిన చారిత్రక అవసరాల దృష్ట్యా, విద్యార్థులకోసం వచన రూపంలో వ్యాకరణాలను రచించడం ప్రారంభమయ్యింది. ప్రశ్నోత్తరాంధ్ర వ్యాకరణం (పుదూరి సీతారామశాస్త్రి) తెలుగు వ్యాకరణం (రావిపాటి గురుమూర్తి శాస్త్రి) మొ॥ వచన రచనలు.

### 1.2.4 సూత్రాత్మకాలు

సూత్రరూపంలో తెలుగు వ్యాకరణ రచన 19వ శతాబ్దంలోనే ప్రాచుర్యాన్ని పొందింది. అంతకుముందు కణ్వాదులు సంస్కృతంలో చెప్పినా లక్షణాన్ని సూత్రబద్ధం కావించారు. సూత్రపద్ధతిలో సంప్రదాయానుగుణంగా, సమగ్రంగా సూత్రలక్షణాల్ని కూర్చి రచించిన వ్యాకరణ గ్రంథం బాలవ్యాకరణమే. ప్రౌఢవ్యాకరణం కూడా సూత్రపద్ధతిలోనే సాగింది.

### 1.2.5 ఆంగ్లరచనలు

ఆంగ్లేయులు తెలుగు భాషను నేర్చుకొనేందుకు సౌలభ్యం కోసం తెలుగు వ్యాకరణాలను ఆంగ్లంలో రచించారు. ఎ.డి. కాంబెల్ (1816) - ఏ గ్రామర్ ఆఫ్ ది తెలుగు లాంగ్వేజ్ అదే పేరుతో సి.పి బ్రౌన్ (1840), ఏ ప్రోగ్రెసివ్ గ్రామర్ ఆఫ్ తెలుగూ లాంగ్వేజ్ అనే పేరుతో ఏ.హెచ్. ఆర్డెన్ (1890) తెలుగు వ్యాకరణాలను రాశారు. ఇవి ఆంగ్లేయులకు మాత్రమే ఉపకరిస్తాయి.

విలియం క్యారీ, లింగం లక్ష్మాజీ, జే.సి. మారిస్ మొదలైన వారు కూడా ఆంగ్లంలో వ్యాకరణాలు రాశారు. కానీ అవి అలభ్యాలు. ఈ వ్యాకరణాలు వ్యావహారిక భాషను కూడా ప్రమాణంగా స్వీకరించాయి.

BRAOU

19వ శతాబ్దంలో విద్యార్థుల కోసం రాసిన వ్యాకరణకర్తలకు ఆంగ్లభాషాపరిచయం ఉండడం వల్ల ఆంగ్లవ్యాకరణ ప్రభావమూ ఈ వ్యాకరణాలపై ఉంది. వీటిపై చింతామణి ప్రభావమూ ఉంది. ఆంగ్లభాషలో పరిచయం ఉన్నప్పటికీ చిన్నయసూరి బాలవ్యాకరణం పూర్తిగా దేశీయ వ్యాకరణ సంప్రదాయాన్ననుసరించి రచించాడు. బాలప్రౌఢ వ్యాకరణాలు చక్కని ప్రణాళికతో, సప్రమాణంగా సాగడంతో వీటిని పాఠ్యాంశాలుగా స్వీకరించారు. అందువల్ల వీటికి ప్రసిద్ధి ఏర్పడింది.

### 1.2.6 వ్యాఖ్యాన గ్రంథాలు

చింతామణికి బాలసరస్వతీయం, అప్పకవీయం, కవిశిరోభూషణం, మొదలగు అనేక వ్యాఖ్యానాలు వచ్చాయి. అవి కూడా విశేషంగా లక్షణాన్ని చెప్పు వ్యాకరణ గ్రంథాల స్థాయిని పొందాయి. బాలప్రౌఢవ్యాకరణాలకు కూడా వ్యాఖ్యానాలువచ్చాయి. ఇంకా ఆధునికంగా వ్యాకరణాంశాల్ని విస్తరించే కొన్ని గ్రంథాలు కూడా తెలుగు వ్యాకరణ వికాసానికి దోహదం చేస్తున్నాయి.

### 1.2.7 చారిత్రక వ్యాకరణాలు

తెలుగు భాషా చరిత్రను అనుసరించి అనంతర కాలాన చారిత్రక వ్యాకరణాలు వచ్చాయి. ఇవి అంతకుముందు వచ్చిన వ్యాకరణాల లాగా కవిప్రయోగాన్ని అనుసరించినవి కావు పదావిర్భావాన్ని అనుసరించి సోదరభాషా సాదృశ్యాలు ఆధారంగా ఈ వ్యాకరణాలు భాషాలక్షణాన్ని నిరూపిస్తాయి. వ్యావహారిక భాషకూడా ఇక్కడ ప్రామాణికమైనదే. ఈ భాష ఆధారంగా కావ్యభాషాలక్షణాలను పరిశీలించడం, వాటి చరిత్రను ఊహించడం చారిత్రక వ్యాకరణాలపని. వీటి ఆవిర్భాలకు మూలాలు ఆంగ్ల సంప్రదాయంలోనివే కావడంవల్ల ఇవి ఆంగ్ల భాషలోనూ, తెలుగులోనూ వచనాత్మకంగా ఉంటాయి.

**6. ఆంధ్రశబ్దచింతామణి (క్రీ.శ. 1500 - 1600) :-** లక్ష్మీనృసింహకవి ఆంధ్రకౌముదిలో ఈ గ్రంథకర్త అన్నంభట్టు అని పేర్కొన్నాడు. ఒకానొక చింతామణి వ్యాఖ్య నమస్కృత్యాదులు దీని కర్త నన్నయ అని చెప్పారు. తరువాతి వారూ దానినే గ్రహించారు. బృహస్పత్యాదుల సూత్రాలను, మరికొన్ని సూత్రవృత్తులను చింతామణిలో యథాతథంగా స్వీకరించడం కన్పిస్తుంది. ఈ గ్రంథానికి అవతారిక లేదు. దీని పేరు ఆంధ్రశబ్దచింతామణి అని చెప్పడానికి కూడా ఏ ఆధారమూ లేదు. క్రీ.శ. 1600 నాటి బాలసరస్వతీయం మొట్టమొదట దీనిని వెలుగులోనికి తెచ్చింది. దీనికి అప్పకవి, అహోబలుడు వ్యాఖ్యానాలు రాశారు. ఆ తరువాత ఇంకా ఎన్నో వ్యాఖ్యానాలు వచ్చాయి.

'చింతామణిని' బాలసరస్వతే రాశాడనే ఒక వాదం ఉంది. అయితే బాలసరస్వతి కొన్ని సూత్రాలకు అర్థం రాయలేదు. సంప్రదాయవేద్యం అని ఉంచుకున్నాడు కొన్ని చోట్ల మతభేదాలను ప్రస్తావించాడు. కాగా దీనిని బాలసరస్వతి రాయలేదని నిశ్చయంగా చెప్పవచ్చు. ఈ గ్రంథం బాలసరస్వతీయానికి పూర్వకాలికమైనదేనని కూడా నిర్ధారించవచ్చు.

బాలసరస్వతీయంలో 86 శ్లోకాలు (ఆర్యలు) ఉన్నాయి. అప్పకవీయంలో 82 శ్లోకా(ఆర్య)లున్నాయి. ఈ రెండు పాఠభేదాలు చింతామణిలోని శ్లోకసంఖ్య విషయంలో ఉన్నాయి. బాలసరస్వతీయంలో సంజ్ఞ, సంధి, అజంత, హలంత, క్రియ అని 5 పరిచ్ఛేదాలుండగా, అప్పకవీయంలో భాషా, వర్ణ, వళిప్రాస, పద్య, సంధి తత్సమ, దేశ్య, క్రియ అనే 8 పరిచ్ఛేదాలున్నాయి. లక్షణంలో కూడా ఈ రెండింటికి, భేదం కన్పిస్తుంది. చింతామణి నన్నయ పేరు మీద ప్రసిద్ధం. దీని ప్రభావం తరువాతి తెలుగు వ్యాకరణాలు దాదాపుగా అన్నింటిపై పడింది. వ్యాఖ్యానాలు కూడా చింతామణిపై అనేకం వచ్చాయి.

**7. కవిజనసంజీవని (క్రీ.శ. 1600) :-** దీని కర్త ముద్దరాజు రామభద్రకవి. ఇతడు పింగళిసూరన రాఘవపాండవీయానికి వ్యాఖ్యానం రాశాడు. కవిజన సంజీవని పద్యరచన, నాలుగు ప్రకరణాలున్నాయి. వీటిలో మొదటిది యతి ప్రాసప్రకరణం, కాగా మిగిలినవి విభక్తి, సమాస, సంధి వంటి వ్యాకరణాంశాలను వివరిస్తాయి. దీనిలో లక్షణం ప్రామాణికం.

**8. బాలసరస్వతీయం (క్రీ.శ. 1610) :-** కర్త బాలసరస్వతి. ఇది చింతామణికి వచ్చిన మొదటి వ్యాఖ్యానం. అవతారికాదులు లేని చింతామణిని పరిచ్ఛేదాలుగాను, సూత్రాలుగాను విభాగం చేసి వ్యావహారిక భాషలో వచన రూపంలో లఘువుగా వ్యాఖ్యానం చేసిన గ్రంథం. తరువాత అప్పకవ్యాది వ్యాఖ్యాతలకు ఇది ప్రమాణం అయ్యింది.

**9. ఆంధ్రకౌముది (క్రీ.శ. 1650) :-** దీనికర్త గణపవరపు వెంకటకవి. గ్రంథం తిరుపతివేంకటేశ్వరునికి అంకితం చేయబడింది. సర్వలక్షణ - శిరోమణి అనే గ్రంథంలో తృతీయోల్లాసానికి ఆంధ్రకౌముది అని వ్యవహారం. ఇది వేయిపాదాల సీసమాలిక. దీనిలో విషయవిభాగం మొ॥ అంశాలలో పేరుకు తగ్గట్టుగా సంస్కృత సిద్ధాంతకౌముది అనుసరణం చాలా ఎక్కువగా ఉంది. ఇంకా ఆంధ్రభాషాభూషణం కావ్యాలంకార చూడామణి గ్రంథాల ప్రభావం ఎక్కువగా కన్పిస్తుంది.

**10. అప్పకవీయం (క్రీ.శ. (1660) :-** ఇది ఆంధ్రశబ్ద చింతామణికి పద్యవ్యాఖ్యానం. బాలసర స్వతీయాన్ని ఆధారంగా చేసుకొని వ్యాఖ్యచేస్తానని అప్పకవి చెప్పినా మూలగ్రంథమైన చింతామణి కూడా అప్పకవీయంలో వేరుగా ఉంది. ఇది ఛంధోగ్రంథంగా ప్రసిద్ధం. కానీ అనేక వ్యాకరణాంశాలున్నాయి. చిన్నయాదులు కూడా వీటిని స్వీకరించారు. ఈ గ్రంథం చింతామణి వ్యాఖ్య మాత్రమే అయినా స్వతంత్ర వ్యాకరణంగా సుప్రసిద్ధం అయ్యింది. ఇది చింతామణి వ్యాఖ్య అనటం ఒకవింత

**11. సారస్వత త్రిలింగ శబ్దానుశాసనం (క్రీ.శ. 1660) :-** కర్త మండ లక్ష్మీనృసింహకవి. ఇది సంస్కృతంలో రచింపబడింది. ఇతడే రచించిన ఆంధ్రకౌముది అనే మరో వ్యాకరణం కంటే ఇందులో లక్షణం విస్తృతం. గ్రంథం కూడా ఆంధ్రకౌముది



BRAOU

**18. ఆనందరంగరాట్ఛందం (1750) :-** లక్షణచూడామణి అనే మరో పేరుగల ఈ గ్రంథకర్త కస్తూరిరంగకవి. ఆనందరంగపిళ్ల అనే దుబాసిపేర రాశాడు. ఇది పద్యరూపఛందో గ్రంథం. 4 అశ్వాసంలో సంధి, సమాస, విభక్తుల విషయాలున్నాయి. లక్ష్యాలుగా కవి ప్రయోగాలను చూపడం కన్పిస్తుంది.

**19. వైకృత చంద్రిక (1760) :-** కర్త మంచెళ్ల వాసుదేవకవి. సంస్కృతంలో సూత్రగంథంగా రచింపబడింది. సూత్రాలకు వృత్తి కూడా ఉంది. కొన్ని కారికలు కూడా ఉన్నాయి. కొన్ని చింతామణి సూత్రాలు యథాతథంగా ఇందులో కన్పిస్తాయి. మరికొన్ని కొద్ది మార్పులతో స్వీకరింపబడ్డాయి. సంజ్ఞాది విషయాలలో ఈ వ్యాకరణం ప్రాకృతవ్యాకరణాన్ని బాగా అనుసరించింది. సంజ్ఞా, సుబంత, స్త్రీ ప్రత్యయ, విభక్త్యర్థక, తద్ధిత, సంస్కృతభవ, ప్రాకృతభవ, తిజంత, కృదంత ప్రకరణాలు ఉన్నాయి. భాషా లక్షణం దాదాపు సమగ్రంగా చెప్పడానికి ఈ గ్రంథం ప్రయత్నించింది.

**20. కవిజనాంజనము (1800) :-** కర్త కెమ్మూరి నరసరాజు. ఇది చింతామణికి గద్యపద్యాత్మకమైన వ్యాఖ్యానం. బాలసరస్వతీయం ఆధారంగా, అంతకంటే విపులంగా ఉన్న వ్యాఖ్య. అహోబలపండితీయంలో లేని అథర్వణకారికలు కొన్ని ఇందులో కన్పిస్తున్నాయి. నరసరాజు కూడా కారికల ద్వారా కొంత లక్షణం చెప్పాడు.

**21. పట్టాభిరామ పండితీయం (1816) :-** కర్త వేదం పట్టాభిరామశాస్త్రి. ఇది విద్యార్థుల కోసం రాసిన గ్రంథం. ఈ 19వ శతాబ్దం అధునిక వచనయుగం. అయినా ఇది పద్యంలోనే ఉంది. దీనిపై చింతామణి ప్రభావం ఉంది. సంజ్ఞా, సంధి, శబ్ద పరిచ్ఛేదాలు (అసంపూర్తిగా) లభ్యమౌతున్నాయి. ఈ వ్యాకర్తే ఆంధ్రవ్యాకరణ సంగ్రహం అనే ఇంకొకవ్యాకరణం రాశాడని చెప్పారు.

**22. ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణం (1834) :-** కర్త పుదూరి సీతారామశాస్త్రి. ఇది ప్రశ్న-సమాధానం పద్ధతిలో ఉంటుంది. ఇటువంటి వ్యాకరణం వేరొకటి లేదు. ఉద్దేశ్యం బాలురకోసమే. సంజ్ఞ, సంధి, శబ్ద ఇత్యాది పరిచ్ఛేదవిభాగమున్న ఈ గ్రంథంపై చింతామణి ప్రభావం ఉంది.

**23. తెలుగువ్యాకరణం (1836) :-** కర్త రావిపాటిగురుమూర్తి శాస్త్రి. కృతిభర్త కాంబెల్‌దొర. దీనిపై కాంబెల్ రాసిన ఏ గ్రామర్ ఆఫ్ తెలుగూ లాంగ్వేజ్ అనే ఆంగ్ల తెలుగు వ్యాకరణ ప్రభావం అధికం తెలుగు వచనాత్మకం. లక్షణం వివరణాత్మకం. దీనిపై కూడా చింతామణి ప్రభావం ఉంది. ఇందులో అక్షరలక్షణ ప్రకరణం, సంధి, విశేష్య, విశేషణ, సమాస, క్రియ అని ఆరు ప్రకరణాలున్నాయి. ఈ గ్రంథాన్ని పాఠంగా చిన్నయసూరి విద్యార్థులకు బోధించాడు.

**24. పద్యాంధ్ర వ్యాకరణం (1840) :-** కర్త చిన్నయసూరి. జననం 1806. ఇది సంపూర్ణం కాదు. సంజ్ఞా పరిచ్ఛేదంలో కొంత మాత్రమే రాయబడింది. ఇది చింతామణి సూత్రాలకు ఆంధ్రీకరణం. అప్పకవీయాన్ని అనుసరించింది.

**25. సూత్రాంధ్ర వ్యాకరణం (1842) :-** కర్త చిన్నయసూరి. ఇది సంస్కృతంలో సూత్రాలుగా రచించిన గ్రంథం. దీనినే ఆంధ్రశబ్దానుశాసనమనే గ్రంథంగా భావించే ఒక అభిప్రాయం ఉంది. బాలవ్యాకరణ పీఠికలో ఈ గ్రంథ ప్రస్తావన ఉంది.

సంస్కృతభాషలో సూత్రగ్రంథ మొకటి కావించితిని అనీ బాలవ్యాకరణం చివర మును మదుపజ్ఞం బగుచుం దనరిన వ్యాకృతిని సూత్రతతి ఈ వ్యాకరణంబున మూలంబయిన కృతి అనీ పేర్కొన్నాడు దీనినిబట్టి ఇది బాలవ్యాకరణానికి మూల గ్రంథం అని భావించవచ్చు. బాలవ్యాకరణంలో లేని అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ వ్యాకరణాంశాల్ని ప్రౌఢవ్యాకర్తకూడా స్వీకరించాడు.

BRAOU

**34. నరసింహవ్యాకరణం (1872) :-** ఈ సూత్రరూప వ్యాకరణ కర్త వరాహా నరసింహపట్నాయక్. తద్భవ, దేశ్యాలను వివరిస్తూ, చింతామణి ప్రభావంతో సాగిన ఈ వ్యాకరణం విద్యార్థుల కోసం రచింపబడింది.

**35. సర్వలక్షణసార సంగ్రహం (1878) : -** శ్రేష్ఠలూరి కుప్పనయ్యంగారు చింతామణి, నరసభూపాలీయం నుండి కొన్ని లక్షణాలను స్వీకరిస్తూ, అన్ని తరగతుల విద్యార్థులకూ ఉపయుక్తమయ్యే విధంగా రచించిన వ్యాకరణమిది. వీరి శిష్యులే కట్టమంచి రామలింగారెడ్డి గారు.

**36. ఆంధ్ర వ్యాకరణ సంగ్రహం (1896) : -** పాపినేని అబ్బాయినాయుడు ఉన్నత పాఠశాల విద్యార్థులకోసం రచించారు. ఇది అనేక ముద్రణలు పొందింది. సంజ్ఞా, శబ్దలక్షణ, వాక్య, ఛందోలక్షణ పరిచ్ఛేదాలతో పాటు అనుబంధంగా సంస్కృత సంధులు, అలంకారాలు, కూడా ఉన్నాయి. ఆంగ్లవ్యాకరణ సంప్రదాయాన్ని తెలుగు వ్యాకరణాన్ని సమన్వయించిన మొదటి వ్యాకరణ గ్రంథమిదే. దీనిపై బాలవ్యాకరణ ప్రభావం ఉంది.

**37. త్రిలింగలక్షణశేషము (1885) : -** దీనికి ప్రౌఢవ్యాకరణం అని నామాంతరం. శబ్దరత్నాకర నిఘంటుకర్త బహుజనపల్లి సీతారామా చార్యులు ఈ వ్యాకరణ కర్త. చిన్నయసూరి శిష్యుడీతడు. బాలవ్యాకరణాన్ని పరిశీలించి సవరణ ప్రాయంగా ఈ వ్యాకరణాన్ని తీర్చిదిద్దాడు. కవిప్రయోగాలను మూలంగా తీసుకొని భాషకు లక్షణాన్ని రచించాడు. వాక్యపరిచ్ఛేదాన్ని అదనంగా చేర్చాడు. దీనిపై ఆంగ్ల ప్రభావముందని విమర్శకుల అభిప్రాయం. ఇతడు ఇంకా బాలచంద్రోదయం (అఱసున్నలు ఉన్న తెలుగు పదాల పట్టిక) అలఘుకౌముది (శకటరేఫల పదాల పట్టిక) వైకృతదీపిక (సంస్కృతతద్భవం పద్ధతిలో తద్భవాల పట్టిక) వంటి వాటిని కూర్చాడు. ప్రౌఢవ్యాకరణానికి కూడా కుమారదేవ పండితీయం (తాళ్ళూరు ఆర్ముగంపిళ్ళ) సుబోధిని (బులుసు వేంకటరమణయ్య), తత్త్వబోధిని (శ్రీభాష్యం వేంకటనరసింహ భాష్యకారాచార్యులు) మొ॥ వ్యాఖ్యానాలు వెలువడ్డాయి.

**38. సంగ్రహవ్యాకరణం (1990) : -** 1948 నాటికే 30 ముద్రణలు పొందిన, బహుళ ప్రచారం కల కందుకూరి వీరేశలింగం రచన ఇది. వర్ణ, పద, వాక్య, కావ్య పరిచ్ఛేదాలలో మొదటి మూడూ వ్యాకరణానికి చెందినవి. ఇందులో సంస్కృత సంప్రదాయానికి భిన్నంగా నామం, వాక్యభేదం, శబ్దాతిదేశం వంటి ఆంగ్లవ్యాకరణ ప్రభావం కూడా కన్పిస్తుంది.

**39. హరికారికాశేష సర్వస్వం (1917) : -** కర్త భాగవతు రామమూర్తిశాస్త్రి ప్రౌఢవ్యాకరణానికి యథాతథమైన సంస్కృతీకరణం.

**40. సులభవ్యాకరణం : -** వాసుదాసుగా ప్రసిద్ధులైన వావిలికొలను సుబ్బారావు గారు దీనికర్త. సంజ్ఞ, సంధి, తత్సమాచ్ఛిక కారకాది పరిచ్ఛేదాలతోపాటు వాక్య వ్యాస పరిచ్ఛేదాలుండడం ఇందులోని ప్రత్యేకత. పాణినీయాన్ని చింతామణిని, బాలప్రౌఢవ్యాకరణాలను, ఆంగ్లవ్యాకరణాలను అనుసరిస్తూ సాగిన 3 భాగాలుకల గ్రంథమిది. ఇదికూడా విద్యాలయాలలో పాఠ్యంగా ఉండేది.

**41. ఆంధ్రభాషానుశాసనం (1926) :-** మల్లాది సూర్యనారాయణశాస్త్రి రచించిన ఈ వ్యాకరణంలో సంజ్ఞా, సంధి, శబ్ద, కారక, సమాసాది ప్రకరణాలతో పాటుగా విశేషణ, అన్వయ పరిచ్ఛేదాలున్నాయి. బాలవ్యాకరణం సాధించిన రూపాలు, శిష్టవ్యవహారంలో ఉన్న రూపాలను సాధించడం ఈ గ్రంథ విశిష్టత.

**42. నారాయణీయాంధ్రవ్యాకరణం (1937) :-** నన్నయాథర్వణ కారికావళి అనే నామాంతరం కల ఈ గ్రంథానికి వివరణరాస్తూ వీరికుమారులు చర్ల గణపతిశాస్త్రి గారు కొన్ని సూత్రాలు రాశారు. దీ[illegible]గాణపతం అని పేరు.

BRAOU

- కావ్యాలంకార చూడామణి గ్రంథం అలంకారాలను గురించే కాక వ్యాకరణ అంశాలను కూడా ప్రస్తావించింది.
- సర్వవిద్యలకూ వ్యాకరణమే మూలమని వైయాకరణులు భావించారు.
- 13వ శతాబ్దంనుంచీ తెలుగు వ్యాకరణ వికాసం ప్రారంభమైందని చెప్పవచ్చు.
- ఆంధ్రశబ్ద చింతామణి, బాలవ్యాకరణం, ప్రౌఢ వ్యాకరణాలు ఇతర వ్యాకరణాల కంటే పరిణతిని కలిగి ఉండడం వల్ల ప్రాచుర్యాన్ని పొందాయి.

## 1.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి.

1. తెలుగు వ్యాకరణం ఎప్పుడు ప్రారంభమయిందో తెల్పి తెలుగులోని రెండు వ్యాకరణ గ్రంథాలను పరిచయం చేయండి.
2. తెలుగు వ్యాకరణ రచనలలో, పద్య రచనలకు వచన రచనలకు ఉన్న తేడాలేమిటో తెలుపండి.

II. ఈ కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి.

1. ఛందో దర్పణము అను గ్రంథాన్ని పరిచయం చేయండి.
2. ఆంధ్రశబ్ద చింతామణి అను కావ్యం ఎలాంటి వ్యాకరణ గ్రంథమో వివరించండి.

BRAOU

**అభ్యాసాలకు జవాబులు**

1. క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన మూల ఘటిక కేతన - ఆంధ్ర భాషాభూషణమనే గ్రంథంతో వ్యాకరణం ప్రారంభమైందని చెప్పాలి. అయితే అదే సమయంలో అథర్వణుని త్రిలింగశబ్దాను శాసనం (1250?) వచ్చిందని విమర్శకుల అభిప్రాయం. కాని అథర్వణుని కాల విషయంలో సందేహాలున్నాయి. కనుక ఆంధ్రభాషాభూషణమే మొదటి గ్రంథంగా నిర్ధారించబడింది. అలా ప్రారంభమైన తెలుగు వ్యాకరణం పద్య, గద్య, రచనలతో సూత్రాత్మకంగా కూడ వ్యాకరణాలు వచ్చినవి. వీనితో తెలుగు వ్యాకరణం ప్రారంభ, వికాసాలు రెండూ తెలుగు భాషా పటిష్టతకు దోహదపడ్డాయని చెప్పవచ్చు.

2. ఆంధ్రభాషాభూషణం అనే గ్రంథాన్ని మూల ఘటిక కేతన రచించాడు. ఇది (1260) లో వచ్చిన రచనగా నిర్ధారించబడింది. తెలుగు భాషలో పద్యరూపంలో వచ్చిన మొట్టమొదటి వ్యాకరణ గ్రంథం ఇదేనని చెప్పాలి. ఆ తరువాత వెలువడిన ఇతర వ్యాకరణ గ్రంథాలన్నింటికీ ఇదే మార్గదర్శకం. కేతన విభక్తి, సమాసాలు వంటి కొన్ని సంజ్ఞల్ని సంస్కృతం నుండి గ్రహించాడు. విభక్తులను సంబోధనతో కలిపి ఎనిమిది గానూ, ప్రథమైక వచనేతరం పరంగా ఉండగా ప్రథమైక వచనం నిలిచి ఉండడం మొదలైన విధానాలు స్వతంత్రంగా కేతన అనుసరించాడు. ఈ గ్రంథంలో తత్సమాది భాషాభేదాలు, తత్సమాలు, సంధి, విభక్తి, సమాసాలు, క్రియలు అనే అంశాలున్నాయి.

ఆధునికాంధ్రవ్యాకరణాలు కొన్ని ఆంగ్లవ్యాకరణప్రభావానికి కూడా లోనయి రచింపబడ్డాయి. ప్రౌఢవ్యాకరణంలో అపూర్వంగా వాక్యపరిచ్ఛేదం అరంభించడంలో ఆంగ్లవ్యాకరణప్రభావం ఉన్న దంటారు. ఐనా, అందులో లక్షణం మాత్రం సంస్కృత సంప్రదాయానుగుణమే కావడం గమనింపవచ్చు. వాక్య పదవర్గీకరణం, ఉపపదాలు, వాక్యంలో విరామచిహ్నాలు, మొదలైనలక్షణం ఈవ్యాకరణాలలో ఆంగ్లవ్యాకరణాన్ని అనుసరించటంవల్ల వచ్చిచేరాయి.

## 2.2 తెలుగు వ్యాకరణంపై ప్రాకృత ప్రభావం

త్రిలింగశబ్దానుశాసనం, ఆంధ్రశబ్దచింతామణి, సారస్వతత్రిలింగశబ్దానుశాసనం, ఆంధ్రకౌముది (మండ లక్ష్మీనృసింహకవి) వైకృతచంద్రిక, అనే కొన్ని వ్యాకరణాలలో సంస్కృతంతోపాటు కొద్దిగా ప్రాకృతవ్యాకరణంప్రభావం కూడా గోచరిస్తుంది.

ప్రాకృతభాషాప్రభావాన్ని ఆంగీకరించటంచేతనే బాలవ్యాకర్త తెలుగువ్యాకరణంలో ప్రాకృతవర్ణమాలను గూర్చి ప్రాకృతమునకు వర్ణములు నలువది అని చెప్పాడు. లేకపోతే ప్రాకృతవర్ణాలను గూర్చి తెలుగువ్యాకరణంలో చెప్పవలసిన అవసరం లేదు ? తమిళం మొద లైన ఇతర భాషలవర్ణాలను పేర్కొన్నారా? అయినా ఈ వ్యాకరణనిర్మాణంలో ప్రాకృతవ్యాకరణప్రభావం పేర్కొనదగినది కాదని చెప్పకతప్పదు.

**భాషావిభాగం**

తెలుగుభాషాపదాలను త్రిలింగశబ్దానుశాసనం "తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధమ్" అని తెలుగు తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్యాలుగా నాలుగు విధాలు అని చెప్పింది. చింతామణి కూడ అలాగే "తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి" అన్నది. ఆంధ్రవ్యాకర్తలు అందరూ దీనిని అనుసరించారు. ఇది ప్రాకృతం తత్సమం తద్భవం దేశ్యం చేత్యద త్రిధా అన్న ప్రాకృతలక్షణాల్ని స్ఫురింపజేస్తుంది. చింతామణి గ్రామ్యాన్ని కూడ తెలుగుభాషాభేదంగా చెప్పడం మాత్రమే కొంచెం విశేషం.

"ప్రత్యయేన వికారం యత్ తత్సమం తత్" అనే త్రి.శ లక్షణం 'యతో' కేవలం ప్రత్యయాంతే వికృతం "తత్ తత్సమమ్" అనే ప్రాకృత(చంద్రిక) వ్యాకరణలక్షణాన్ని అనుసరించిఉంది. ఇలాగే తద్భవాదులలక్షణం కూడా.

**ప్రాకృత లక్షణ స్వీకరణం**

ఆంధ్రవ్యాకరణాలు కొన్ని, ప్రక్రియాదులలో ప్రాకృతవ్యాకరణసూత్రాలను యథాతథంగా స్వీకరించాయి క్ష అనే (3-2-32) ప్రాకృతవృత్తిలక్షణం బృహస్పతిసూత్రంగా త్రి.శ. అనుబంధంలో కనిపిస్తున్నది. ఈసూత్రం సా.త్రి.శ.లో తద్భ. 58 సూత్రంగా స్వీకరింపబడింది. అలాగే కగటడదపఃకఃపశో రుపర్యద్రే (1-4-66) అనే ప్రాకృతోత్పత్తిలక్షణం బృహస్పతిసూత్రంగా త్రి.శ.లోనూ, తద్భ 10 సూత్రంగా సా.త్రి.శ.లోనూ ఉన్నది. ఇలాగే "ప్రాయో లుక్ కగజతదపయవామ్, శేషాదేశ స్యాత్రహో కచో ఖోః" మొదలయిన ప్రాకృతవ్యా కరణసూత్రాలు ఈగ్రంథంలో యథాతథంగా చూడవచ్చు.

ప్రాకృతలక్షణానుసరణః

హో హ్రస్వః, ది ర్దీర్ఘః, అనేప్రాకృతసూత్రాలు వైకృతచంద్రికలో యథాతథంగా ఉండగా, సా.త్రి.శ.లో హో హ్రస్వస్య, ది ర్దీర్ఘస్య అని కొంచెం మార్పుతో కనిపిస్తాయి. ఇలా ప్రాకృతవ్యాకరణాన్ని అనుసరించి ఈవ్యాకరణాలు తమలక్షణాన్ని అవసరమైనమార్పులతో పేర్కొన్నాయి.

వికృతివివేకం కూడా ఈవిషయంలో ఏమీ లక్షణం చేయలేదు. కాని జీత్తులను ప్రయోగించింది. (జీదనుస్వార శ్చ అనేసూత్రం హేమచంద్రుడిదిగా త్రి.శ.లోనూ, బృహస్పతిదిగా, అం.కౌ.లోనూ కనబడుతుంది. దీనికి జీత్ ప్రత్యయో అనుస్వారసహిత స్యాత్. - ఘనుఁడు, ఘనుండు పుట. 241 అని సా.త్రి.శలో చెప్పబడింది. ఇది చింతామణికి ముందు చెప్పబడినలక్షణమే. చిం.కర్త ఇదేప్రయోజనంగా ఉద్దేశించి ఉండవచ్చు. కాని ఈలక్షణం తెలియని చింతామణి. వ్యాఖ్యాతలు మాత్రం ప్రాకృతవ్యాకరణాన్ని అనుసరించి సమన్వయించారు).

చిన్నయసూరి జీత్తు బిందుపూర్వం బగు అని జీత్త్వప్రయోజనాన్ని ప్రత్యేకంగా సూత్రించటంచేత బాలవ్యాకరణాదులలో ప్రాకృతవ్యాకరణాన్ని ఆశ్రయించవలసినఅవసరం కలగ లేదు.

ఆంధ్రభాషయుఁ బ్రాకృతాహ్వయమ (కావ్యాలంకారచూడామణి. 9.8) అనే ఉద్దేశ్యంతో సంస్కృతంతోపాటు, ఆరువిధా లయిన ప్రాకృతాలను, తెలుగును కలిపి, అష్టభాషలను ప్రవేశపాండిత్యాలను ప్రస్తావించినతెలుగులాక్షణికులు తెలుగును కూడ ఒకప్రాకృతమే అన్నట్లుగా భావించడంచేత ప్రాకృతవ్యాకరణప్రభావాన్ని తమగ్రంథాలలో వివిధపద్ధతులలో వాడుకోవటం ఉచితమే.

అభ్యాసం - 1

తెలుగు వ్యాకరణం పై ప్రాకృత ప్రభావాన్ని తెలపండి.

## 2.3 తెలుగు వ్యాకరణంపై సంస్కృత ప్రభావం

చింతామణిమార్గంలో రచింపబడినవే అయినా చింతామణికోవలోని వ్యాకరణాలలో ఉన్న ప్రాకృతవ్యాకణాలప్రభావం బాలప్రౌఢ వ్యాకరణాలమీద లేదు. చిన్నయ్యసూరి లక్షణంలో ప్రాకృతవ్యాకరణ ప్రభావం లేకపోయినా, తెలుగుభాషపై ప్రాకృతభాషాప్రభావాన్ని అంటే కొన్నిపదాల్ను ప్రాకృతంనుంచి తెలుగులోకి వచ్చి చేరాయనటాన్ని అంగీకరించాడు. సంస్కృతప్రాకృతసమాలు, ప్రాకృతభవాలు అయినతెలుగుపదాలను చిన్నయసూరి ఉదాహరించాడు.

కాని ప్రౌఢవ్యాకర్త తెలుగుభాషకు ప్రాకృతప్రభావాన్ని అంగీకరించినజాడ కన్పించదు. ప్రాకృతసమ, ప్రాకృతభవాలుగా చిన్నయసూరి నిరూపించినవాటిని గూడ సంస్కృతభవాలుగా చూపాడు. వైకృతదీపిక అనే తనగ్రంథంలో తెలుగులోనితద్భవాలు అన్నీ సంస్కృతం నుంచి వచ్చినట్లుగా నిరూపించాడు. వీరిమతంలో తత్సమాలు అంటే సంస్కృతసమాలు, తద్భవాలు..., ఇత్యాదిగా చింతామణి స్పష్టంగా చెప్పిఉండటంవల్ల నేమో, ప్రౌఢవ్యాకర్త తెలుగుకు ప్రాకృతంతో సంబంధం లేదని వాచ్యంగా చెప్పినజాడ కనబడదు.

అయితే వ్యాకరణరచనావిధానంలో మాత్రం ఈ వ్యాకరణాలమీద సంస్కృతవ్యాకరణ ప్రభావం ప్రముఖంగా కనబడుతుంది. దానివల్ల తెలుగువ్యాకరణానికి ప్రామాణికత సిద్ధించిందని చెప్పటం యుక్తమే. బాగా ప్రచారంలో ఉన్న ఆంధ్రశబ్దచింతామణి, తదనుగుణంగా బాలవ్యాకరణం కూడా సంస్కృతవ్యాకరణ సంప్రదాయంలో రచింపబడినవే కావటమూ, సంస్కృత సంప్రదాయం ప్రామాణికంగా పండితులు ఆదరించడమూ, కారణంగా తెలుగువ్యాకరణం సంస్కృతవ్యాకరణప్రభావంలో ఉండటం అవసరం అన్నంతగా స్వీకరింపబడింది. తెలుగుభాషకు ఆది నుంచి సంస్కృతానికి తెలుగుభాష, తెలుగుజనాలతో సన్నిహితసంబంధం ఉండటమూ, సంస్కృతవ్యాకరణసంప్రదాయం

పత్వంబు హెచ్చునకుం గలుగదు. వర్గువునందలివువర్ణకం బొండె లోపించు. ము.

5. ఉదాహరణలు

ఉదాహరణలు, ప్రత్యుదాహరణలలో లక్షణాన్ని స్పష్టం చేయడం కౌముదిలోలాగా ఇక్కడా ఉన్నది.

విను మనియె. ఇచ్చట నచ్చుపరం బయినది కాబట్టి లోపము లేదు.

అద్విరుక్తం బనుట - తేపతేపకు - ము.

ఉదాహరణలుగా బాలవ్యాకర్త కొన్నిచోట్ల గతానుగతికో లోకో యటంచున్, నీకుం దమ్ముఁడు నాకు నెచ్చెలి ఇత్యాదిగా కవిప్రయోగాలను ప్రదర్శించాడు. కవి ప్రయోగమూలకం కావడంచేత ప్రౌఢవ్యాకరణంలో కవిప్రయోగప్రదర్శనం దాదాపు సర్వత్ర కనిపిస్తుంది.

**ఆభ్యంతరనిదర్శనాలు**

గ్రంథాంతర్విషయాలలో సంస్కృతవ్యాకరణప్రభావం ఇంకా గాఢం. సంస్కృతలక్షణాన్నే సమన్వయించుకోవలసిన తావులు కొన్ని కాగా, సంస్కృతలక్షణాన్ని అనువదించిన తావులూ, అనుసరించి స్వతంత్రంగా చెప్పిన తావులూ ఈవ్యాకరణాలలో చాలా ఉన్నాయి.

1. సంజ్ఞలు

ఉపధ, అమ్రేడితం, అవసానం మొదలయిన అనేక సంజ్ఞలు సంస్కృతం నుంచే గ్రహింపబడ్డాయి. ఉపధ యనగా తుదివర్ణమునకు ముందువర్ణము మొదలయిన రీతిగా కొన్ని సంజ్ఞల అర్థం సంస్కృతంనుంచి అనువదింపబడింది. ఇటువంటిస్థితి కారక (సమాస) ప్రకరణంలో అధికంగా కనబడుతుంది. ఉత్తమం, అవసానం మొదలయిన సంజ్ఞలు తెలుగులో వివరింపబడలేదు. సంస్కృతలక్షణాన్ని ఆశ్రయించే వీటిని గూర్చి తెలుసుకోవాలి. వేంకటకవి ఆంధ్రకౌముదిలో జశ్ మొదలైన ప్రత్యాహారాలు కూడా సంస్కృతవ్యాకరణనుంచి స్వీకరింపబడినాయి.

త్రిలింగశబ్దానుశాసనం మొదలైన వ్యాకరణాలు పరుషం, సరళం మొదలైన సంజ్ఞలను ఏర్పాటుచేసికొన్నాయి. బాలవ్యాకరణం కూడా సంస్కృతసంప్రదాయానుగుణంగా లాఘవాది ప్రయోజనాలకై - దుమంతము, ముత్తు, త్రికము మొదలయిన సంజ్ఞలను స్వతంత్రంగా ఏర్పరిచింది.

BRAOU

2. ఇత్తులు

నుక్, లట్, మొదలయినరీతిగా కకారం, టకారం మొదలయినవి సంస్కృతాను సారంగా ఇత్తులుగా స్వీకరింపబడ్డాయి. నుమ్ అన్నపుడు ప్రౌఢవ్యాకర్త మిత్తు స్వీకరించాడు. లజి, ముఞి ఇత్యాదిగా తత్తత్ప్రయోజనాలకై జి, ఞి మొదలైనవి సంస్కృతసంప్రదాయంలో స్వతంత్రంగా తెలుగువ్యాకరణంలో ఇత్తులుగా చెప్పబడ్డాయి.

3. ప్రత్యాహారాలు

లకారంబునకు డుఙువురునుము ఞగు అనేచోట ఇకారంబు ప్రత్యాహారార్థంబు అని చెప్పి సూరి రుఞు, వుఞు, మొదలయిన ప్రత్యాహారాలను ప్రయోగించాడు. ఇలా ప్రత్యాహారాలు చేసేవిధానం సంస్కృతవ్యాకరణాన్ని అనుసరించిందే.

4. పరిభాషలు

లక్షణవిధానం సంస్కృతపరిభాషల ననుసరించి ఉండడం ఈ వ్యాకరణాలలో సమానం. 'ప్రథమేతరవిభక్తివిధి నిరవకాశంబు గావున దీనిని బాధించెడిని' 'అనేసూరివివరణం' నిరవకాశా హి విధయ స్సావకాశాన్ విధీన్ బాధన్తే అనేసంస్కృతపరిభాష మూలంగా ఏర్పడిందే. నుక్, టుక్ అన్నపుడు ఆద్యన్తౌ టకితౌ అనేదీ, ప్రౌఢవ్యాకర్త చెప్పిన నుమ్ అనేచోట మి దచో కన్త్యా త్పరః అనేదీ, మొదలుగా సంస్కృతపరిభాషలు అక్కడక్కడ సమన్వయించినపుడే ఆవిధానాలు అర్థవంత మవుతాయి. 'ఇలాగే షష్ఠీస్థానే యోగా, 'యదాగమా స్తద్గుణీభూతా స్తద్గ్రహణేన గృహ్యన్తే' అని మొదలుగా

అభ్యాసం - 2

తెలుగు వ్యాకరణంపై సంస్కృత ప్రభావాన్ని తెలుపండి.

## 2.4 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

- ఆంధ్రభాషా భూషణం తెలుగులో రచించబడ్డ మొట్టమొదటి వ్యాకరణం
- ఆధునికాంధ్ర వ్యాకరణాలు కొన్ని ఆంగ్ల వ్యాకరణ ప్రభావానికి కూడా లోనయి రచింపబడ్డాయి.
- త్రిలింగశబ్దానుశాసనం, ఆంధ్రశబ్దచింతామణి, ఆంధ్రకౌముది, వైకృతచంద్రిక మొదలైన కొన్ని వ్యాకరణాలపై సంస్కృతంతోబాటు ప్రాకృత ప్రభావం కొంత కనిపిస్తుంది.
- వ్యాకరణ రచనావిధానంలో బాలప్రౌఢ వ్యాకరణాలపై సంస్కృత వ్యాకరణాల ప్రభావం ఉంది.

## 2.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి.

1. తెలుగు వ్యాకరణంపై ప్రాకృత ప్రభావాన్ని వివరించండి.
2. తెలుగు వ్యాకరణంపై సంస్కృత ప్రభావాన్ని తెల్పండి.

II. ఈ కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి

1. ఆంధ్రభాషాభూషణం గురించి తెలపండి.
2. ఆంగ్లవ్యాకరణం ప్రభావానికి లోనైన ఆంధ్ర వ్యాకరణాల గురించి తెలపండి.

BRAOU

### అభ్యాసాలకు జవాబులు

1. త్రిలింగశబ్దానుశాసనం, ఆంధ్రశబ్దచింతామణి సారస్వత త్రిలింగ శబ్దానుశాసనం, ఆంధ్రకౌముది వంటి కొన్ని వ్యాకరణాలలో ప్రాకృత ప్రభావం కనిపిస్తుంది. తెలుగు వ్యాకరణాల్లో చిన్నయసూరి ప్రాకృతమునకు వర్ణములు నలువది అని చెప్పటం ఈ ప్రభావం వల్లనేనని అర్థమవుతుంది.

   భాషావిభాగంలోనూ ప్రాకృత ప్రభావం చాలా కనిపిస్తుంది. కొన్ని ఆంధ్ర వ్యాకరణాలలో ప్రాకృత వ్యాకరణ సూత్రాలను యథాతథంగా స్వీకరించారు.

   చిన్నయసూరి సందర్భాన్ని బట్టి ప్రాకృతవర్ణాలను పేర్కొన్నప్పుడల్లా ప్రాకృతంలో ఉన్న అక్షరాలను, హ్రస్వాలను ప్రస్తావించటం జరిగింది.

   ఈ విధంగా తెలుగు వ్యాకరణంపై ప్రాకృత ప్రభావం ఎక్కువగానే ఉంది.

2. తెలుగు వ్యాకరణపై సంస్కృత ప్రభావం ఎక్కువగా ఉంది. చిన్నయసూరి ప్రాకృత సమాలుగా, ప్రాకృతభవాలుగా చెప్పి నిరూపించిన వాటిని ప్రౌఢవ్యాకర్త సంస్కృతభవాలుగా చూపాడు. వైకృతదీపిక అనేగ్రంథంలో తెలుగులోని

ఇంతెందుకు ? వ్యావహారిక భాష వ్యాకరణానికి విరుద్ధంగా ఉంటుంది అయినా దానికీ ఒక వ్యాకరణం (లక్షణం) ఉంటుంది. రాముణ్ణి అనే వ్యావహారిక ప్రయోగాన్ని అనుసరించే కృష్ణుణ్ణి హరుణ్ణి అనే రూపాలు కూడా ఒక నియమం ప్రకారం ఏర్పడతాయి. డువర్ణకం ఉండే పదాలన్నీ ఇలాగే ఉంటాయి. ఇకారాంత పదాలకు నువర్ణకం చేరిస్తే హరిని రవిని తండ్రిని వంటి రూపాలేర్పడతాయి. వీటన్నింటికీ ఒక నియమం ఉంటుంది. రాముణ్ణి ఉన్నట్లుగా హరిణ్ణి అంటే తప్పు రాముణ్ణి ఇత్యాది ప్రయోగాలలో చివరి డకారం ణకారంగా మారుతుంది. దాని మీద ఉన్న నకారం కూడా ణకారంగా మారుతుంది. ఇది ఒక నియమం. కాబట్టి వ్యావహారిక భాషకు కూడా వ్యాకరణం ఉంటుంది. లక్షణవిరుద్ధం కావడం వ్యావహారిక భాషలోనూ ఉంటుంది. భాషావేత్తలు కూడా వ్యావహారికభాషకు వ్యాకరణం అవసరం ఉందని గుర్తించారు. వ్యావహారిక భాషలోకూడా శిష్టవ్యవహారానికి విరుద్ధమైన ప్రయోగాలుంటే అవికూడా గ్రామ్యాలే. ఏ భాషకైనా నియమం ఉండడం సహజం. అసలు నియమమే లేకపోవడం అసహజం. ఇలా భాషలో సహజంగా ఉన్న లక్షణాలను వ్యాకరణం చెప్తుంది అంతేకానీ ఎవరైనాసరే భాషానియమాలకు వ్యతిరేకంగా తమతమ పాండిత్యంకొద్దీ ఇష్టంవచ్చినట్లు చెప్పడానికి వీలులేదు.

అసలు ఇలా ఒక భాషలోని లక్షణాలను చెప్పడం వల్ల ప్రయోజనమేమిటి ? అని ప్రశ్నించుకొంటే దానికి సమాధానంగా నిలిచేవే వ్యాకరణ ప్రయోజనాలు.

పతంజలి మహర్షి మహాభాష్యంలో "రక్షోహాగమ లఘ్వసందేహాః ప్రయోజనమ్" అని 1. రక్ష 2. ఊహ 3. అగమ 4. లఘు 5. అసందేహాలనే వ్యాకరణ ప్రయోజనాలను పేర్కొన్నాడు. ఈ ప్రయోజనాలు సంస్కృతభాషకే వర్తించినా, పతంజలి చెప్పిన ఈ ప్రయోజనాలు సాధుశబ్దనిరూపణం అనే ప్రయోజనం కిందికే వస్తాయి. అయితే ఆంధ్ర వ్యాకరణ ప్రయోజనాలకు వీటిని ఆంధ్రవైయాకరణులు ప్రస్తావించారు. వాటి ఆధారంగా ఆంధ్రభాషా వ్యాకరణాల ప్రయోజనాలను ఈవిధంగా వివేచన చేయవచ్చు.

BRAOU

### 3.2.2 భాష సులభత

భాషా స్వరూపాన్ని తెలియజేయడం వ్యాకరణ ప్రథమ ప్రయోజనం. లక్ష్యాలుగా నిలిచే కావ్యాలను చదివినా భాషా స్వరూపం తెలుస్తుంది. కానీ అది కష్టసాధ్యం ఈ పనిని సులభంగా వ్యాకరణంచేసి భాషాస్వరూపాన్ని తెలియజేస్తుంది. చిన్నయసూరి బాలవ్యాకరణం పీఠికలో "భాషాసమష్టికి లక్షణగ్రంథము కుదిరిన పక్షమందంత శ్రమ బడఁబనిలేదు తుదముట్ట సర్వలక్షణ పరిజ్ఞానము లక్ష్యపరిజ్ఞానము చేతనే సాధించుట మిక్కిలి దుష్కరము" అని పేర్కొన్నాడు. ప్రతి పదస్వరూపాన్నీ కావ్యాలనుండి తెలుసుకోవడం కష్టం సమాన లక్షణాలు కల పదాలను అనేకం ఒక చోటచేర్చి తెలుసుకోవడం సులభం. మొదట ఆవు లక్షణాలను తెలుసుకొని, ఆ లక్షణాలు కనిపించిన దానిని ఆవు అని గుర్తించడం సులభం. అంతేకానీ ప్రతి ఆవుదగ్గరకూ వెళ్ళి ఇది ఆవు ఇది ఆవు. అని ప్రత్యేకంగా తెలుసుకోవడం కష్టం. ఇటువంటి సులభమార్గాన్ని వ్యాకరణం ఏర్పరుస్తుంది. అందుకే ఆంగ్లభాషను కూడా నేర్పేటప్పుడు గద్యపద్యాలతో పాటు వ్యాకరణాన్ని కూడా బోధిస్తారు. ఏ భాషైనా ముందు లక్షణం తెలిస్తే సులభంగా అలవడుతుంది. పతంజలి చెప్పిన వ్యాకరణ ప్రయోజనాలలో నాల్గవది అయిన లఘు అనే ప్రయోజనం ఇదే

### 3.2.3. సందేహ నివారణ

శబ్దస్వరూపాలకు సంబంధించిన సందేహాలను నివారించడం ఇంకొకప్రయోజనం. సామ్యత మొదలైన వాటివల్ల పదస్వరూపం విషయంలో భ్రమకలిగి ఏది సాధువు ? ఏది అసాధువు ? ! అనే సందేహం కలుగుతుంది. తెలుగు పదాలలో మొదట యియీ యెయే, వువూ, వొవో వంటి వర్ణాలు ఉచ్చరింపబడుతున్నాయి. లేఖనంలోనూ ఉన్నాయి. ఏమి, ఉండదు. మొ॥ పదాలు యేమి వుండదు. గావ్యవహారంలో ఉన్నాయి ఈ దోషం తెలుగు భాషకేకాక

కంటిని అనే ఏకవచనోత్తమ పురుష ప్రయోగాన్ని బట్టి కంటిమి అనే బహువచన ప్రయోగాలను వీటి వ్యాకరణరీతులను బట్టి ఇతర ప్రయోగాలను సాధించడానికి వ్యాకరణం ఎంతగానో ఉపకరిస్తుంది. సాధు శబ్దాలను ఊహించి తెలుసుకోవడం కాబట్టి పతంజలి చెప్పిన ఊహా అనే వ్యాకరణ ప్రయోజనమిది.

### 3.2.7 సాధు శబ్ద వివేకం

శబ్ద సంస్కారం వ్యాకరణ ప్రయోజనం శబ్ద సంస్కారంవల్ల వ్యాకరణం సాధు అసాధు వివేకాన్ని కలిగిస్తుంది. కావ్యభాషకంటే వ్యావహారిక భాషకే ఈ ప్రయోజనం అత్యంతావశ్యకం.

కూతురులు కూఁతుళ్ళు, కూతురి వంటి రూపాలు గ్రామ్యాలు చేతురు, కోతురు ఇత్యాదులు అసాధువులు ఉంచి సాధుకవి ప్రయోగం కాదు. ఇత్యాదులను చిన్నయసూరి లోకవ్యవహారంలో ఉన్నవీ కొన్ని ఎడల కావ్యాలలోకి ఎక్కినవీ, అయిన శబ్దాలను కూడా ప్రామాణిక ప్రయోగాలను బట్టి అసాధువులుగా పేర్కొన్నాడు. అన్నరో మొదలైన వాటిని ప్రౌఢవ్యాకర్త కూడా అమోదించలేదు. ఈ విధంగా కావ్యప్రయుక్తం అయినా గ్రహించడానికి వీలులేకపోవడం వ్యవహారంలో ఉన్నప్పటికీ వాటికి ప్రయోగార్హతలేకపోవడం వంటి, పదాలను ఎక్కడ ఎలా ప్రయోగించాలో తెలుసుకోవడం వంటి సాధు అసాధు శబ్ద వివేకం కేవలం వ్యాకరణం చేతనే సిద్ధిస్తుంది.

చింతామణి చెప్పిన సంస్కారార్థోనియమః అనే లక్షణం భాషకు వ్యాకరణం అవసరం మాత్రమే కాక వ్యాకరణ ప్రయోజనాన్ని కూడా తెలియజేస్తుంది. అదే శబ్ద శుద్ధి. అసాధు శబ్దాలను తిరస్కరించి, సాధు శబ్దాలను నిరూపించడం వ్యాకరణానికి కల పరమ ప్రయోజనం. దుష్టపదప్రయోగం చేయకుండా ఉండేందుకు వ్యాకరణమే ఉపకరిస్తుంది. ఇదొక ప్రయోజనం. ఉదాహరణకు ఉత్వసంధి నిత్యమని తెలిస్తే అక్కడ యడాగమం రాదనే విషయం తెలుస్తుంది కదా ! అప్పుడు ఎల్లప్పుడూ ఉత్వసంధిని చేయడం ద్వారా వివేకాన్ని పొంది దోషాలు చేయడానికి అవకాశం ఉండదు. అలాగే ద్రుతప్రకృతికాల మీద యడాగమం చేయరుకదా! దుష్టపదాలను ప్రయోగించే కవి కవిత్వం ప్రామాణికం కాదు. పైగా పండితులు గౌరవించరు. లఘు అలఘు రేఫల యతిప్రాసమైత్రి లక్షణ విరుద్ధం (అస్యా అత్యంత దుష్టత్వాత్ దుష్కవిస్సః కథ్యతే) అది సాధు కవి ప్రయోగారూఢంబు కాదని యెరుంగునది అని చిన్నయసూరి చెప్పాడు. ప్రౌఢవ్యాకర్త కూడా దీనిని ప్రామాణిక ప్రయోగంబులందు.. మొదలుగాగల సూత్రంలో చెప్పడాన్ని గమనిస్తే వ్యాకరణ జ్ఞానం ఇటువంటి అగౌరవాలకు దూరంగా ఉండేందుకు దోహదం చేస్తుంది. శ్రీమద్రామాయణంలో హనుమంతుని మాట తీరును గురించి శ్రీరాముడు

నూనం వ్యాకరణం కృత్స్న మనేన బహుధాశ్రుత
బహువ్యాహరణేనేన నకించి దపభాషితమ్
అంటాడు

ఎంతగానో మాట్లాడిన హనుమంతుని మాటల్లో మచ్చుకైనా ఒక అపశబ్దం కూడా లేదని దాని వల్ల హనుమంతుని వ్యాకరణ జ్ఞానం తెలుస్తోందని శ్రీరాముని ప్రశంస

చక్కని శబ్ద ప్రయోగాలు స్పష్టోచ్చారణ ఎక్కువగా మాట్లాడడానికి కావలసిన భాషపై పట్టు వాక్చాతుర్యం వంటి వన్నీ వ్యాకరణ జ్ఞానం వల్లనే సిద్ధిస్తాయని శ్రీరాముని మాటల్ని బట్టి ఊహించవచ్చు.

సాధు శబ్దజ్ఞానం వల్ల దోషం లేని ప్రయోగాలను వాడి గ్రంధకర్త ప్రామాణికుడు, గౌరవ పాత్రుడూ అవుతాడు అగౌరవం, అప్రామాణికత వంటి వాటినుండి దూరం చేసే వ్యాకరణం ద్వారానే కృత్తులు తద్ధితాలు వాటి అర్థాలు, విభక్తులు వాటి ప్రయోగాలు, ప్రకృతి ప్రత్యయ విభాగాలు వంటి ఆంతరంగిక భాషా విషయాలు సిద్ధిస్తాయనడం నిస్సందేహం.

BRAOU

2. ఈ కింది వాటిలో ఒక్కొక్కదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి

1. పదస్వరూపాన్ని ఏవిధంగా గ్రహించవచ్చు

2. సాధు, అసాధు శబ్దాలను ఏవిధంగా గుర్తించవచ్చు ? ఉదాహరణతో తెలపండి

**అభ్యాసాలకు జవాబులు**

1. వ్యాకరణం ప్రయోగాన్ని అనుసరించి శబ్దాలకు లక్షణం చేస్తుంది. బాల ప్రౌఢ వ్యాకరణాలు కూడా కవి ప్రయోగాలను అనుసరిస్తూనే లక్షణం చేసాయి. వ్యావహారిక భాష జన వ్యవహారంలో అనేక మార్పును పొంది కావ్యభాష కంటే వేరుగా ఉంటుంది. వ్యవహారంలో రాముణ్ణి అనే ప్రయోగం ఉంటే కావ్యాలలో రాముడిని అనే ప్రయోగం ఉంటుంది. ఈ కావ్యప్రయోగాలను వ్యాకరణం ద్వారా తెలుసుకోవచ్చు వ్యావహారిక భాషకు భిన్నంగా ఉన్న కావ్య ప్రయోగాలను వ్యాకరణం లేకుండా తెలుసుకోవడం కష్టమే కాబట్టి ప్రామాణికమైన ఆంధ్ర భాషా స్వరూపాన్ని చక్కగా తెలుసుకోవడం ఇంకొక ప్రయోజనం ఇది పతంజలి చెప్పిన ఆగమ అనే వ్యాకరణం ప్రయోజనం. కావ్య భాషా స్వరూపాన్ని వ్యాకరణంలో తెలుసుకోవచ్చు.

2. పద స్వరూపాన్ని గ్రహించడం ఈ విధంగా చేయవచ్చు. కావ్యాలలో సందర్భోచితంగా ఆయాపదాలు ఆయా విభక్తులతో కూడి ప్రయోగింపబడుతాయి. వీటినిబట్టి ఇతర విభక్తులు ఇతర పురుష వచనాలతో ప్రయోగింపబడే రూపాలను ఊహించడానికి వ్యాకరణం ఉపకరిస్తుంది. రామునిని అనే ద్వితీయైక రచన పదప్రయోగాన్ని బట్టి రాముని చేత రాముని యందు మొ॥ ఇతర విభక్తుల రూపాలను కంటిని అనే ఏకవచనోత్తమ పురుష ప్రయోగాన్ని బట్టి కంటిమి అనే బహువచన ప్రయోగాలను వీటి వ్యాకరణ రీతులను బట్టి ఇతర ప్రయోగాలను సాధించడానికి వ్యాకరణం ఎంతగానో ఉపకరిస్తుంది. సాధుశబ్దాలను ఊహించి తెలుసుకోవడం కాబట్టి పతంజలి చెప్పిన ఊహ అనే వ్యాకరణ ప్రయోజనమిది దీనిని బట్టి పదస్వరూపాన్ని గ్రహించడం కూడా వ్యాకరణ ప్రయోజనాల్లో ఒకటిగా తెలుపవచ్చు.

BRAOU

## 4.2 వ్యాకరణం - భాషా చరిత్రల సంబంధాలు

వ్యాకరణం : వ్యాకరణం శబ్ద స్వరూపాన్ని నిరూపిస్తుంది. ఒక శబ్దం ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో, లక్షణం చేస్తుంది. ( వ్యాక్రియంతే శబ్దాః అనేన ఇతి వ్యాకరణం ) వ్యాకరణ వ్యాఖ్యానాలు కూడా శబ్ద స్వరూపాన్ని విశదం చేస్తాయి. కాబట్టి అవి కూడా వ్యాకరణాలే శబ్దశాసనం, శబ్దాను శాసనమనే వ్యవహారం వ్యాకరణానికి దీనివల్లనే వచ్చింది.

శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు కాలంలో ఉన్న కణ్వునితో తెలుగు వ్యాకరణ రచన ఆరంభమయ్యిందని భావిస్తారు కానీ క్రీ.శ 13వ శతాబ్దంలో వచ్చిన కేతన ఆంధ్ర భాషా భూషణం, త్రిలింగ శబ్దాను శాసనం వంటి వ్యాకరణాలతోనే తెలుగులో. వ్యాకరణ రచన ప్రారంభమయ్యిందనడానికి స్పష్టమైన ఆధారాలున్నాయి. తరువాత వ్యాకరణ రచన బహుముఖంగా విస్తరించి, కాలానుగుణమైన అవసరాలను పూరిస్తూ బాల వ్యాకరణాది గ్రంథాల ద్వారా ప్రామాణికతను సంతరించుకొంది.

### 4.2.1 భాషా చరిత్ర

భాష పుట్టుపూర్వోత్తరాలను తెలిపేది భాషా చరిత్ర, ఇది శాస్త్రం. పదాల పుట్టుక, కాలక్రమంగా వచ్చిన మార్పులు పరిశీలించే అధ్యయనాత్మకమైనది చారిత్రక వ్యాకరణం. ఒక భాషను సన్నిహిత భాషలతో పోల్చి పరిశీలించడం తులనాత్మక వ్యాకరణం.

భాషా శాస్త్ర బీజాలు శిక్ష ప్రాతిశాఖ్యలు, వేదకాలంనుండే కన్పిస్తాయి. నిరుక్తం, వ్యాకరణం వాటి ప్రయోజనాలు వేద స్వరూప సంరక్షణానికి ప్రధానంగా ఉద్దేశించబడినవి. క్రీ.శ. 17వ శతాబ్దినుండి పాశ్చాత్య దేశాలలో తులనాత్మక అధ్యయనం ప్రారంభమయ్యింది. అదే ఒక ప్రత్యేక శాస్త్రంగా రూపు దాల్చింది. ముద్రణ ద్వారా సంస్కృతం ఇతర దేశాలలో వ్యాపించిన తర్వాత 19 శతాబ్దం నుండి ఈ శాస్త్రం వికాస స్థితి నందుకుంది. ఆధునిక భాషా శాస్త్రం మొదట అమెరికాలో ప్రారంభమయ్యింది.

BRAOU

తెలుగు భాషకు సంబంధించినంతవరకూ కాల్డ్వెల్ పండితుడు రాసిన ద్రావిడభాషల తులనాత్మక వ్యాకరణం పుట్టుకతోనే భాషా చరిత్ర అభివృద్ధి చెందింది.

సంబంధం : - వ్యాకరణం, భాషా శాస్త్రం వేరైనా ఈ భేదంలో కూడా సామ్యం ఉంది. వ్యాకరణానికి తరువాత పుట్టిన భాషా చరిత్ర తను, పూర్వ సిద్ధమైన వ్యాకరణాలను ఆధారంగా చేసుకొని పూర్వోత్తర చరిత్రను ఊహిస్తుంది. ఈ రెండింటి సంబంధాన్ని ఇలా గుర్తించవచ్చు.

### 4.2.2 రెండూ వ్యాకరణాలే

భాషా శాస్త్రం కూడా భాషా లక్షణాన్నే చెప్తుంది కాబట్టి ఇదీ వ్యాకరణమే. అందుకే చారిత్రక వ్యాకరణం తులనాత్మక వ్యాకరణం అనే వ్యవహారాలున్నాయి.

భాషా శాస్త్రం చరిత్రకు అందుబాటులో లేని మూలభాషను గుర్తిస్తుంది. సమాన లక్షణాలున్న భాషలను పోల్చి చూస్తుంది. లక్షణాన్ని బట్టి భాషా కుటుంబాలను నిర్ధారిస్తుంది. ఈ పద్ధతిలోనే తమిళాది సోదర భాషలనుండి

పోతున్నాడు, పోతూ వంటి వ్యావహారికాల్ని కూడా గ్రహించి వర్తమానార్థంలో 'చు' తో పాటుగా 'తు' ప్రత్యయాన్ని కూడా భాషాశాస్త్రం పేర్కొంటుంది. దీనివల్ల మాండలిక భాషా స్వరూపం, చరిత్ర కూడా తెలుస్తాయి. నిఘంటువుల్లోచోటు నోచుకోని పదాల స్వరూపం కూడా తెలుస్తుంది. నిజానికి కావ్య భాష కూడా వ్యావహారిక భాషను సంస్కరించగా ఏర్పడిన్నదే. శిష్టులు అంగీకరించిన పదాలనే తరువాత వ్యాకరణం ప్రామాణికంగా తీసుకొని లక్షణం చేస్తుంది.

## 4.2.4 లక్షణ విధానం

వ్యాకరణమూ భాషా చరిత్ర రెండూ భాషా లక్షణం చెప్పేవే. శబ్దాలమధ్య సామ్యవైషమ్యాలను క్రోడీకరించి వాటి లక్షణాన్ని నిరూపించేవే.

శబ్దశాస్త్రమైన వ్యాకరణం ప్రాచీనం. సంస్కృత వ్యాకరణం క్రీ.పూ. నాటికే ప్రామాణిక స్థితిని పొందింది. తెలుగులోనూ వ్యాకరణం ముందే స్థిరపడింది. భాషా చరిత్ర అర్వాచీనం. ఆధునికంగా ప్రారంభమయ్యింది. ప్రామాణికమైన తెలుగు వ్యాకరణాలు సూత్రాలలో సంస్కృతంలోనూ తెలుగులోనూ సంస్కృత వ్యాకరణ సంప్రదాయాన్ననుసరించే ఏర్పడ్డాయి. ఇది భారతీయ శాస్త్ర సిద్ధాంతాలకు అనుగుణమై శాస్త్రంగా గుర్తింపు పొందింది. చారిత్రక వ్యాకరణం దీనికి భిన్నమైనది. పాశ్చాత్య దృక్పథంలో విమర్శనాత్మకంగా వచన రూపంలో ఆంధ్రాంగ్లభాషలలో వెలువడింది. ఆధునికమైన ఈ భాషా చరిత్రకు శాస్త్రం వ్యాకరణం అనే వ్యవహారం కొత్తగా ఏర్పడింది. కాబట్టి ప్రాచీన సంప్రదాయాన్ని బట్టి వ్యాకరణం భాషాచరిత్ర వేరు వేరని వ్యవహరిస్తున్నారు. సంబంధాన్ని బట్టి సామ్య భేదాలను గుర్తించాలి.

సంప్రదాయంలో వచ్చిన భేదాలమూలంగా రూపప్రక్రియ, విభక్తులు, తద్ధితాలు మొ॥ విషయాలలో భాషా లక్షణం చెప్పే విధానంలో వ్యాకరణానికి , భాషా చరిత్రకూ భేదం ఏర్పడింది.

ఉదాహరణకు -చేయునతడు, చేసెడు నతడు అని రూపాలున్నాయి. వీటి సాధనకు వ్యాకరణం "ఉదంతమగు తద్ధర్మార్థ విశేషణంబున కచ్చు పరంబగునపుడు నుగాగమంబగు అని నిగాగమాన్ని చెప్పింది. ఈ కొత్త వర్ణం ఎలా వచ్చిందనే విషయం వ్యాకరణానికి అనవసరం. దానిని చరిత్ర చెప్తుంది.

చేయును, చేసెడును అనేవి తద్ధర్మార్థక క్రియాపదాలు ఇవే క్రియావిశేషణాలు కూడా అవుతాయి. సోదరభాష అయిన తమిళంలో ఇప్పటికీ ఇలా ఉంది.చేయును అతడు అనే తీరుగ అజాది పదం పరంగా ఉన్నపుడు ఉచ్చారణ సౌకర్యం కోసం చేరిన ఉకారం పోయి 'చేయునతడు' అవుతుంది. ఇలాగే చేసెడునతడు, ఇక్కడ క్రియాపదం విశేషణం కావటం చారిత్రకంగా సత్యమే అయినా, సంస్కృతశబ్ద శాస్త్ర సంప్రదాయం ప్రకారం అది కుదరదు-అందుకని వ్యాకర్త నుగాగమం విశేషంగా విధిస్తాడు.

'నస్యాత్తద్ధర్మోథః' అనే సూత్రం వివరణంలో అహోబలుడు "తద్ధర్మపదేన తద్ధర్మక్రియా తజ్జన్య విశేషణం చగృహ్యేతే" అని క్రియా విశేషణాన్ని ద్రుతప్రకృతికంగా గ్రహించాడు. వెలయున్ + అతనికీర్తి అని ఉండగా సంధి నిషేధం చేత ద్రుతం పై అచ్చుతో కలిసి 'వెలయునతని కీర్తి' అని అవుతుంది.

అతనికీర్తి వెలయున్ 'ఇక్కడ' వెలయున్ 'తద్ధర్మక్రియ' వెలయున్ +అతని కీర్తి అంటే అదే శబ్దం క్రియావిశేషణం. ఇలా ప్రయోగస్థానాన్ని బట్టి శబ్దం విశేషణమౌతుందని చారిత్రక సిద్ధాంతం. అప్పుడు ఇక్కడ నకారాన్ని కొత్తగా వస్తున్నట్లు చెప్పనక్కర్లేదు.

అయినా అహోబలుడు చారిత్రక సిద్ధాంతాన్ని అనుసరించాడని చెప్పలేం. క్రియాపదం తిఙంతం. విశేషణం

BRAOU

చారిత్రకులు తమిళ కన్నడాది ద్రావిడ భాషా పదాలకు తెలుగుభాషలోని పదాలకు ఉన్న సంబంధాన్ని ప్రస్తావిస్తూ దేశ్య పదజాలాన్ని నిరూపించారు. సోదర భాషల సామ్యతను బట్టి అవి ఎలా ఏర్పడ్డాయో చెప్పారు. దీని వల్ల ద్రావిడ భాషలలో సమానపదాలు పట్టికలు తయారయ్యాయి.

### 4.2.6 ప్రకరణ విభాగం

వ్యాకరణంలో మొదటిది సంజ్ఞా పరిచ్ఛేదం, వ్యాకరణానికి సంబంధించిన మొదటి విభాగం సంధి. అందులోని ఉకార, అకార , ఇకార సంధులను ఆగమాదేశ సంధులను చరిత్ర యథాతథంగా స్వీకరించి పరిశీలించింది. ఆ తర్వాత పదప్రకరణం, విభక్తులు, సమాసం, తద్ధిత, క్రియ, కృత్ మొ॥ ఆయా ప్రకరణ విషయాలను చరిత్ర పరామర్శించింది.

చారిత్రక వ్యాకరణాలు ఆంగ్ల ప్రభావంతో విశేషంగా వాక్య చర్చ చేశాయి. ప్రాచీన వ్యాకరణాలలో కారకప్రస్తావనలో వాక్యార్థాన్నిచ్చే లక్షణాలు ఉన్నాయి కాని వాక్య నిర్మాణాలు, భేదాలవంటి విషయాలు లేవు. వీటిని భాషా చరిత్ర విస్తృతంగా చర్చించింది. దాని వల్ల 'ఊనిక' విషయం చరిత్ర గ్రంథాలలో ప్రస్తావనకు వచ్చింది. ఊనిక వల్ల వాక్యంలో అర్థభేదాలు ఏర్పడడాన్ని చరిత్ర నిరూపించింది. (అక్షరాలు, పదాలను వత్తి పల్కటం ఊనిక అనవచ్చు)

అలాగే వర్ణనిర్దేశంలోనూ వ్యాకరణం కంటే భిన్నంగా వ్యవహారం ఆధారంగా వివిధ ధ్వనులను ప్రమాణీకరించింది చరిత్ర. వచ్చాడు, కాఫీ వంటి చోట్ల అకారం, ఫకారం, సత్తి+అన (సత్తెన) బుచ్చి+అమ్మ (బుచ్చెమ్మ) తాటి + ఆకు వంటి సంధి స్థలాలలో ఉన్న స్వర విశేషం వంటి వాటిని వ్యాకరణాలు పేర్కొనలేదు.

వ్యవహారాన్ని బట్టి వర్ణాలను చరిత్ర ప్రమాణీకరిస్తుంది. వ్యవహారంలో ఉన్న ఖారం (కారం) నిఝంగా (నిజంగా) వంటి వాటిని వ్యాకరణం అంగీకరించదు.

BRAOU

కాబట్టి ఈ రెండూ భాషా స్వరూపాన్ని నిరూపిస్తాయి. అయితే వ్యాకరణం నిర్దిష్ట ప్రణాళికతో అప్పటికే ప్రసిద్ధమై ఉండుట చేత, తరువాత పుట్టిన భాషా చరిత్ర వ్యాకరణాన్ని అనుసరించడం అనివార్యం. అందుకే వ్యాకరణంలో చెప్పిన అంశాలు అలా ఎందుకు చెప్పబడ్డాయో చర్చించి, అందులోని ఔచిత్యాన్ని చారిత్రక వ్యాకరణాలు పరామర్శిస్తాయి.

### 4.2.7 ప్రక్రియావిధానం

సంధి, విభక్తి, సమాసం మొ॥ అంశాలలో మూలశబ్దం పొందిన క్రమ పరిణామాన్ని ఈ రెండు శాస్త్రాలూ నిరూపించాయి

తెలుగు వ్యాకరణాలు సంస్కృత సంప్రదాయాన్ని బట్టి తత్సమాలను ప్రమాణంగా తీసుకొని లక్షణం చేశాయి. ఇదే దేశ్యానికి వర్తిస్తుంది. ఎక్కడైనా భేదిస్తే విశేషంగా లక్షణం చెప్పాయి. చారిత్ర వ్యాకరణాలు దేశ్య శబ్దాలను ప్రమాణంగా తీసుకొని ఇతర ద్రావిడ భాషలను బట్టి లక్షణం చేశాయి. ఆ మార్పులు తత్సమ తద్భవాలలోనికి ఎలా చేరాయో వివరిస్తాయి.

తత్సమదృష్టిలోనే వ్యాకరణం పుంలింగ మహద్వాచక శబ్దాలకు డుజ్ విధించింది. తమ్ముడు వంటి దేశ్యరూప సాధనకు వాటిని పుంలింగతుల్యాలని చెప్పవలసి వచ్చింది. చారిత్రక వ్యాకరణం 'మగన' అనే దేశ్య శబ్దానికి గౌరవ వాచకంగా బహువచనం చేరి 'మగను' అని అయి, అకారం డకారంగా మారి మగండు అని అయి, ఆ తరువాత అనుచిత విభాగం చేత 'మగండు' అనేది ఏకవచనంగా భావింపబడడం చేత 'డు' ప్రథమైక వచన మయ్యిందని ఇదే తత్సమ శబ్దాలపై కూడా వస్తుందని నిరూపిస్తుంది. ముందున్న నకారం సున్నగా అరసున్నగా మారడంతో దానిని 35

## 4.4 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటిలో ఒక్కోదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి.

1. వ్యాకరణానికి, భాషా చరిత్రకు ఉన్న సంబంధాన్ని వివరంగా తెలపండి
2. భాషా లక్షణాలను ఏవిధంగా తెలుపవచ్చు

II. ఈ కింది వాటిలో ఒక్కోదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి.

1. భాషా చరిత్ర ఇతర సోదర భాషలకు కల సంబంధాన్ని చెప్పుతుంది నిరూపించండి
2. వ్యాకరణాలలో ప్రకరణ విభాగాన్ని వివరించండి

**అభ్యాసాలకు జవాబులు**

1. భాషా శాస్త్రం భాషా లక్షణాలనే చెప్తుంది. కాబట్టి ఇదీ ఒక విధంగా వ్యాకరణమే. భాషా శాస్త్రం చరిత్రకు అందుబాటులో లేని మూల భాషను గుర్తిస్తుంది. సమాన లక్షణాలున్న భాషలను పోల్చి చూస్తుంది. లక్షణాన్ని బట్టి భాషా కుటుంబాలను నిర్ధారిస్తుంది. ఈ పద్ధతి వల్లనే తమిళం మొదలగు భాషల నుండి భాషా శాస్త్రవేత్తలు మూల ద్రావిడ భాషను అంటూ ఒక ఊహాత్మక భాషను గుర్తించగలిగారు. కావ్యాలలో ఉన్న శబ్దాలను సంప్రదాయాన్ని బట్టి వర్ణిస్తుంది. కాబట్టి వీటిని వర్ణనాత్మక వ్యాకరణాలు అంటారు. శబ్దం ఎలా ఉందో చెప్పేది వ్యాకరణం. అలా ఉండడానికి కల కారణాల్ని చెప్పేది భాషా శాస్త్రం., అంటే శబ్ద పూర్వ స్థితిని భాషా శాస్త్రం అన్వేషిస్తుంది.

   ఉదాహరణకు తెలుగు వ్యాకరణాలలో ఉత్వసంధి నిత్యం అని ఉంది. అది ఎందుకు నిత్యమో భాషా చరిత్రను బట్టి తెలుస్తుంది. భాషా శాస్త్రం అట్లా ఉండేందుకు పూర్వ రంగాన్ని చెప్తుంది.

   భాష పుట్టే క్రమమూ, మార్పులు వంటి విషయాలు భాషా శాస్త్రం అధ్యయనం చేసే పద్ధతి అన్ని భాషలకూ ఒకే విధంగా ఉంటుంది.

   ఈవిధంగా రెండూ వ్యాకరణాలే అనే మాటను సమర్థించవచ్చు.

2. వ్యాకరణం భాషా చరిత్ర రెండూ తెలుగు భాషకు అన్య భాషలతో కల సంబంధాన్ని ప్రస్తావించాయి. జనని సంస్కృతంబె సర్వ భాషలకును అని భావించిన ప్రాచీన వైయాకరణులు తెలుగును ప్రాకృతప్వాయమని, ప్రాకృత భేదంగా గ్రహించారు. 'కొంత తాన గలిగె' అని దేశ్యాన్ని చెప్పారు. ఆధునికులు అన్య దేశ్యాలను ప్రస్తావించారు. సంస్కృత ప్రాకృతాలనుండి తెలుగులోనికి వచ్చినవి తెలుగులోని భాగాలుగానే భావించారు. అందువల్ల వ్యాకరణాలు తత్సమ తద్భవ పదచర్చ చేశాయి. దేశ్యభాష లక్షణాలు చాలా తక్కువగా ప్రస్తావించాయి.

   చారిత్రకుల ప్రకారం తత్సమ తద్భవాలు అన్య దేశ్యాలే. ఇప్పుడు ఇంగ్లీషు, హిందీ పదాల లాగా అప్పుడు సంస్కృత ప్రాకృత పదాలు వచ్చాయి.

   చారిత్రకులు తమిళ, కన్నడాలు, ద్రావిడ భాషా పదాలకు తెలుగుభాషతో ఉన్న సంబంధాన్ని ప్రస్తావిస్తూ దేశ్య పదజాలాన్ని నిరూపించారు. సోదర భాషల సామ్యతను బట్టి అవి ఎలా ఏర్పడ్డాయో చెప్పారు. దీని వల్ల ద్రావిడ భాషలలో సమాన పదాల పట్టికతో తయారయ్యాయి.

BRAOU

వ్యాకరణాన్ని రూపొందించిన వాడు చిన్నయసూరి. ఆయన మన వ్యాకరణంలో కొన్ని సూత్రాలను రూపొందించారు. ఆ సూత్రాలను అనుసరిస్తూ మన భాషా పాండిత్యాలు అభివృద్ధి చెందుతున్నాయి.

ఏ నియమాలకైనా లొంగకుండా భాష ఒక్కొక్కసారి దానంతటదే స్వతంత్ర నిర్ణయాలతో వ్యవహారికంలోకి వచ్చేస్తుంది. అలాంటప్పుడు ఒక్కొక్కటి వ్యాకరణ విరుద్ధంబగు అని సూత్రీకరణ చేసి వదిలి వెడతాడు. అంటే నియమాలకు లొంగని వాటన్నింటినీ సాధారణముగా ఈ సూత్రాలలోకి వర్తింపచేయవచ్చు.

ఈవిధంగా వ్యాకరణ సూత్రీకరణలు చేస్తూనే భాష నిరంతరం చలనశీలం. అని గ్రహించినవాడు కనుకనే, కొన్ని అపవాదాలు (Exceptions) అలాగే సూత్రీకరణల్లో మిగిల్చి ఉంచాడు. చిన్నయసూరి సూత్రాల యొక్క రచనా శిల్పాన్ని గురించి మనం ఇప్పుడు తెలుసుకుంటాం.

## 5.2. చిన్నయ సూరి సూత్ర రచనాశిల్పం

తెలుగు భాషకు క్రీ.శ. 13 వ శతాబ్దం నుండి ఆంధ్ర, సంస్కృత, ఆంగ్ల భాషలలో వ్యాకరణాలు వెలిశాయి. కొన్ని సంస్కృత సంప్రదాయాన్ని అనుసరించినవి. కొన్ని విద్యార్థుల సౌకర్యం కోసం ఉద్దేశించినవి. కొన్ని పాశ్చాత్య ప్రభావంతో రచించినవి, కొన్ని లఘు, సూత్ర పద్ధతులలో నిర్మించినవీ అయిన తెలుగు వ్యాకరణాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. కొన్ని వ్యాఖ్యాన గ్రంథాలుగా ఆవిర్భవించాయి. సంస్కృతంలో రాసిన ఆంధ్ర శబ్ద చింతామణి, వికృతివివేకం, అహోబల పండరీయం, బాలప్రౌఢ వ్యాకరణాలు తెలుగు భాషా స్వరూపాన్ని దాదాపుగా తెలుసుకోవడానికి దోహదం చేస్తాయి.

చిన్నయసూరి వ్యాకరణాలు : చింతామణి తర్వాత వ్యాకరణాలు ఎక్కువగా తత్సభావానికి లోనయ్యాయి. చిన్నయసూరి కూడా పద్యాంధ్రవ్యాకరణం (1836) అనే చింతామణికి అనువాద ప్రాయమైన వ్యాకరణాన్ని రచించాడు. 1842 లో సూత్రాంధ్ర వ్యాకరణం సూత్ర పద్ధతిలో కూర్చాడు. 1845 లో ఆంధ్ర శబ్దలక్షణ సంగ్రహం (1853) గ్రంథాలను కూడా సూత్రాత్మకంగానే రాశాడు. ఇలా అనేక వ్యాకరణ గ్రంథాలను రచించిన అనుభవంతో బాలవ్యాకరణాన్ని (1858) కూడా సూత్ర రూపంగానే రచించాడు. ఈ రచన సూరి వ్యాకరణ కృషికీ రచనా పరిణతికీ అద్దం పడుతుంది.

పద్యాలలో వ్యాకరణం సరికాదని పద్యాంధ్ర వ్యాకరణాన్ని పూర్తిగా రాయలేదు సంస్కృతంలో రాస్తే బాలురకు సుబోధం కాదని సూరి నిర్ణయానికి వచ్చాడు. ( బా.వ్యా. పీఠిక) అందుకే తెలుగులో సూత్ర పద్ధతిలో వ్రాశాడు.

తెలుగు భాషకు తెలుగులోనే సూత్ర పద్ధతిలో, సంస్కృత వ్యాకరణ సంప్రదాయాన్నినసరించి వ్యాకరణం రాయడమే సముచితమనే అభిప్రాయానికి వచ్చిన చిన్నయసూరి బాలవ్యాకరణాన్ని రచించాడు. ఈ పద్ధతిని అనుసరించిన వ్యాకరణాలే ప్రాచుర్యాన్ని పొందాయి కానీ, సంస్కృతంలోనో, పద్యరూపంలోనో వచ్చినవి ప్రాచుర్యాన్ని పొందలేదు. సూరి సంస్కృత సంప్రదాయాలననుసరించే సూత్ర నిర్మాణం చేశాడు. సంస్కృతంలో సూత్ర లక్షణం ఈ విధంగా ఉంటుంది.

### 5.2.1 సూత్ర లక్షణం :-

'సూత్రయతి అర్థం గ్రంథాతిదిత సూత్రమ్'

సూత్రానికి కొన్ని ప్రత్యేకలక్షణాలున్నాయి

"అల్పాక్షర మసందిగ్ధం సారవద్ విశ్వతోముఖమ్

అస్తోభ మనవద్యంచ సూత్రం సూత్ర విదో విదుః"

(ముగ్ధబోధవ్యాకరణం, సంజ్ఞా పాదాంతసూత్ర దుర్గాదాస వ్యాఖ్య)



BRAOU

ఈలక్షణం కోసం బాలురకు అర్థమయ్యే రీతిలో అంతకు ముందు తాను రాసిన వ్యాకరణాలకంటే సంస్కారవంతంగా బాలవ్యాకరణాన్ని తీర్చిదిద్దాడు. అనువృత్తి అపకర్షల వాడకాన్ని తగ్గించాడు. బాల వ్యాకరణ సూత్రాలన్నీ సాధారణంగా స్వయం సమగ్రాలు. సంధిపరిచ్ఛేదంలో అచ్చు పరంబగు నపుడు క్రియా పరిచ్ఛేదంలో 'ముత్తు పరంబగునపుడు 'మొ॥ బహువచన లక్షణాలలో చేరుతూ ఎల్లెడల ప్రయోగింపబడుతున్నా సూత్రాల అర్థావగతిలో అవరోధం లేనివై ఉండడం గమనించవచ్చు.

**6. అనవద్యం :-** అవద్యం అంటే చెప్పదగనిది అనవద్యం అంటే చెప్పదగినది. లక్ష్యాలను అన్నీ సాధించాలి కదా అని విశ్వతోముఖత్వం కోసం గ్రహింపదగని శబ్దాలను కూడా లక్షణం చేయరాదు. కూతురిని, చేతురు మొదలైన రూపాలను సూరి అసాధువులుగా చెప్పాడు. ప్రౌఢ వ్యాకర్త కూడా అన్నరో, ఏనుంగురో వంటి రూపాలను ఒప్పుకోలేదు. కాబట్టి కవి ప్రయోగాలనన్నింటినీ కాక సాధు కవి ప్రయోగరూఢాలను మాత్రమే లక్షణం సాధించాలి. ఇలాగే అతివ్యాప్తి అవ్యాప్తి దోషరహితమై సూత్రం అనింద్యం కావాలి.

## 5.2.2 బాలవ్యాకరణం - సూత్ర భేదాలు

'సంజ్ఞాచ పరిభాషాచైవ విధిర్నియమ ఏవచ
అతిదేశో2ధికారశ్చ షడ్విదం సూత్రలక్షణమ్"

**1. సంజ్ఞ :-** కూర్చిన పద అర్థాన్ని చెప్పేది సంజ్ఞ. ద్రుతాంతములైన పదములు ద్రుత ప్రకృతికములు అనే సూత్రంలో ద్రుతం అంటే నకారంబు ద్రుతంబు' అనే సూత్రం తెలియజేస్తుంది. ఇలాగే 'స్త్రీ తిర్యగ్జడభిన్నంబులును వాని విశేషణంబులను మహత్తులనంబడు' సూత్రంలో మహత్తు అనే సంజ్ఞను సూత్రం విధిస్తోంది. అలాగే పరుషాలు, సరళాలు మొదలైన సంజ్ఞలు బాలవ్యాకరణంలో ఉన్నాయి.

BRAOU

**2. పరిభాష :-** సప్రమాణంగా సందేహాన్ని పోగొట్టి అర్థాన్ని సంక్షిప్తంగా చెప్పేది పరిభాష. 'ఇట విశేషంబుత్సర్గంబునకు విభాషను బాధకంబగు ' ఉత్సర్గం అంటే సామాన్యవిధి' తన వర్ణకం త్వార్థంబునందగు అనే సూత్రంలో త్వార్థంలో అన్ని రకాల శబ్దాలకు 'తన' ప్రత్యయాన్ని సూత్రం విధిస్తోంది. కాబట్టి ఇది ఉత్సర్గం (సామాన్యవిధి) ఆ తరువాత సూత్రాలలో చిన్నాదులకు తికవర్ణంకబగు వంటివి విశేషంగా తిక మొ॥ ప్రత్యయాలను చెప్తున్నాయి. ఇక్కడ చిన్నాదులకు ఉత్సర్గంగా తన, విశేషంగా తిక ప్రాప్తిస్తుంటే దేనిని వర్తింప చేయాలి అనే సందేహం కలుగుతుంది. దీనికి సమాధానంగా 'ఇట విశేషంబుత్సర్గంబునకు విభాషను బాధకంబగు' అనే సూత్రం ఆ సందేహాన్ని నివారిస్తుంది. కాబట్టి ఇది పరిభాషా సూత్రం.

**3. విధి** "అప్రాప్తప్రాప్తకోవిధి" అప్పటివరకూ లేని కార్యాన్ని కలుగజేసేది విధి. రాముడు+అతడు. పూర్వ పదాంత, పరపదాది స్వరాలకు సంధి జరుగుతుంది. ఈ విషయం కవి ప్రయోగాల ద్వారా తెలుస్తుంది. కానీ లక్షణం చేత ప్రాప్తించడంలేదు. అప్పుడు సూత్రం 'ఉత్తునకచ్చు పరబగునపుడు సంధియగు' అని ఆ సంధిని ప్రాప్తింపజేస్తుంది. కావున ఇది విధి సూత్రం.

ఏఁగి+ఏఁగి ఇక్కడ 'అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తఱచుగనగు' అనే లక్షణం ప్రకారం సంధి రావాలి. ఆ సంధి లక్షణ సమ్మతం కాదు. కాబట్టి నిషేధించటం కోసం 'క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు' అనే నిషేధ రూపమైన విధి సూత్రాలని చిన్నయసూరి రచించాడు.

**4. నియమం :-** సామాన్య ప్రాప్తస్య విశేషావధారణం నియమః సామాన్యంగా ప్రాప్తిస్తున్న దానిని విశేషంగా కొన్ని చోట్ల మాత్రమే వస్తుందని నిశ్చయించేది నియమం

**అ) గ్రహణ ధారణ యోగ్యత :-** 'గ్రహణ ధారణ పటుర్బాలః' అనే లక్షణాన్ని అనుసరించి, లక్షణాన్ని గ్రహించడానికి ధారణ చేయడానికి యోగ్యంగా సూత్రాలను కూర్చాడని గ్రహించాలి. అందుకు సాధనాలయిన లక్షణాలను బాలవ్యాకరణంలో గుర్తించవచ్చు.

**ఆ) సుబోధకత : -** పీఠికలో 'నా నేర్పు కొలది సంస్కృత భాషలో సూత్ర గ్రంథమొకటి కావించితిని. ఆ గ్రంథము బాలురకు సుబోధము గాకుండుట వలన దాని యందలి సూత్రములు కొన్ని తెనిఁగించి ప్రకృత గ్రంథరూపముగా రచించినాను' అన్న సూరివచనాన్ని బట్టి సుబోధకతా లక్ష్యం స్పష్టం.

**ఇ) స్వయం సంపూర్ణార్థకత్వం :-** సంస్కృత సూత్ర గ్రంథం బాలురకు బాగా అర్థం కావడం లేదని బాలవ్యాకరణం రాస్తున్నాడు. దీనిని కూడా సూత్రాలలోనే రాస్తున్నాడు కదా ! మరి మార్పు ఏమంటే తెలుగులో వ్రాయడం. సంస్కృతం అందరికీ తేలికగా తెలీదు కాబట్టి తెలుగులో చెప్తున్నాడు. మరి ఆంధ్ర శబ్దాను శాసనం శబ్దలక్షణ సంగ్రహం తెలుగులో సూత్రాత్మకంగానే రాశాడు కదా ! అంటే వాటికంటే బాల వ్యాకరణం సుబోధకంగా రాశాడు.

సంస్కృతంబునకు వర్ణము లేఁబది ప్రాకృతమునకు వర్ణములు నలుబది తెనుంగునకు వర్ణములు ముప్పది యాఱు, ఈ మూడు సూత్రాలలో వర్ణములు అనే పదం ఉపయోగించాడు. మొదటి సూత్రంలో చెప్పి, తక్కిన వాటిలో చెప్పకపోయినా అర్థమవుతుంది. అయినా సుబోధకంగా ఉండేందుకు అలా చెప్పాడు. అలా అని అన్నిచోట్లా ఇలా చెప్పుకుంటూ పోతే విసుగుపుడుతుంది. అత్తునకు సంధి బహుళంబుగానగు, ఈ సూత్రంలో అచ్చుపరంబగునపుడు అనేది చెప్పలేదు. ఇంకా ఇకార సంధులలోనూ చెప్పలేదు. వీటికి కూడా ఉత్తునకు సూత్రం ద్వారా ఈ మాట వర్తిస్తుంది.

సూరి 'సంధి' పదాన్ని ప్రతి సూత్రంలోనూ చెప్పాడు. 'సంధిని' కూడా ఉత్తునకు, సూత్రం నుండి గ్రహించవచ్చు. కానీ 'సంధియగు' అనే పదాన్ని సూరి ప్రయోగించడానికి కారణం సూత్రార్థాన్ని సుబోధకరం చేయాలనే తలంపుతోనే.

శబ్దలక్షణం సంగ్రహంలో అత్తునకు (సంధి3) కిమాదులందిత్తునకు (సంధి. 5) అని పదే పదే సంధి పదాన్ని ప్రయోగించలేదు 'సంధి' ని మొదటి సూత్రమైన ఉత్తున కచ్చురా సంధియగు అనే సూత్రం నుండి గ్రహించాలి. కానీ బాలవ్యాకరణంలో లక్షణం స్పష్టంగా దేనికదే ఉండేవిధంగా చెప్పాడు.

సూరి తాను రచించిన పూర్వ వ్యాకరణాలలో అస్పష్టతలకు తావులుండే సందర్భాలను అనువృత్తి విధానాన్ని తగ్గించి చెప్పడం వల్ల బాలవ్యాకరణ సూత్రాలు స్వయంగా, స్పష్టంగా సమగ్రంగా అర్థాన్ని బోధిస్తున్నాయి.

**3. లక్షణ పరిమితి : -** సూరి రచించిన బాలవ్యాకరణేతర గ్రంథాలలో చింతామణి ప్రభావం స్పష్టం. 'సిద్ధిర్లోకాద్ధృశ్యా' అద్యాయాః పంచాశద్వర్ణాః వంటి సూత్రాలు సిద్ధిర్లోకతః (సూత్రాంధ్ర వ్యాకరణం) అద్యప్రకృతికి వర్ణంబు లేఁబది (ఆంధ్ర శబ్దానుశాసనం) ఉదాహరణలు.

బాలవ్యాకరణమూ చింతామణి ప్రభావం కలదే. కానీ పూర్వ వ్యాకరణాలలో లాగా యథాతథంగా అనువదించకుండా లక్షణాన్ని సుబోధంగా మార్పు చేసి చెప్పడం, ఆ చెప్పడంలో పరిణతి ఉంది. పై సూత్రాలనే బాల వ్యాకరణంలో త్రిలింగ దేశ వ్యవహార సిద్ధంబగు భాష దేశ్యంబు ' సంస్కృతమునకు వర్ణము లేఁబది అని స్పష్టంగా మార్చి రాశాడు. హలాస్యుఃప్రాణినః అని చింతామణి హల్లులను ప్రాణులని చెప్పగా, అచ్చు చేరని వాటికి ప్రాణి అనే సంజ్ఞ పొసగదని సూరి బాలవ్యాకరణంలో చెప్పలేదు. ఇలా సూరిపై చింతామణి ప్రభావం తగ్గి బాలురకు సుబోధకంగా ఉండే దిశగా వ్యాకరణ రచనకు పురికొల్పింది.

BRAOU

'ఋఋా లు లూ విసర్గ ... ఇత్యాది సూత్రంలో వర్ణాలను వర్ణమాల క్రమంలోనే అచ్చులను ఇచ్చి, హల్లుల విషయంలో క్రమాన్ని మార్చాడు. ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ జ ఞ శ ష లనే వర్గాన్ని బట్టి చెప్పడం లాలిత్యం కోసమే, శ్రుతి వేయం గ్రహణ ధారణ దీని ద్వారా సాధించాడు.

**7. అర్థలాలిత్యం :-** ఈ లాలిత్యాన్ని అర్థంలోనూ సూరి సాధించాడు. సంధి పరిచ్ఛేద ప్రారంభంలో నిత్యమైన ఉత్వసంధిని ముందుగా చెప్పి అత్వేత్వ సంధులను తరువాత చెప్పడం అర్థలాలిత్యం. తెలుగులో ఉత్వసంధి సార్వత్రికం. చింతామణిలో సంధి ర్నాచోఽచ్యనుతః అంటూ ఉత్తుకంటే వేరే అచ్చుకు సంధి లేదని నిషేధించింది. చిన్నయసూరి సంధి ప్రారంభంలోనే నిషేధించడమెందుకని పరిహరించాడు. ఉదాహరణలలో 'మేనల్లుడు పుట్టినిల్లు చేతుకుండెను' వాడు పూవులు దెచ్చె ఆకె సొమ్ములు దాల్చె వాడిల్లు వెడలె వంటి చోట్ల చమత్కారాల్ని కూడా వ్యాఖ్యాతలు సాధించారు.

**8. ఛందోబంధం :-** సూరి సూత్రాలు గద్యంలో ఉన్నా ఛందోబద్ధాలవలె ఉంటాయి. ఇటువంటి వాటిని 'వృత్తగంధి' అని లాక్షణికులు చెప్తారు. సూత్రాలు ఒక క్రమమైన మాత్రల వర్ణనియమంతో ఉండడం గమనించవచ్చు. 'తెనుఁగునకు వర్ణములు ముప్పది యాఱు' ఇది క్రమంగా ఛందోబంధంలా వినసొంపుగా ఉంటుంది. దాదాపుగా ఇలా అన్ని సూత్రాలు విశిష్టమయిన వర్ణ నియమంతో, పద్య వాసనలతో విద్యార్థికి సులభంగా ఉంటుంది.

విసర్గంబున కనుకరణంబున లోపంబగు ఇటితి వర్ణంబులు వక్ష్య మాణంబు లౌపవిభక్తికంబులు మొ॥సూత్రాలలో 'ంబు' విరళంగా ప్రయోగించడం, అటు ఇటూ మాత్రలు సరిగ్గా ఉండడం వల్ల సూత్ర పఠనంలో ఒక తూగు ఏర్పడుతుంది. ఇతర వ్యాకరణాలలో ఈ లక్షణం కన్పించదు దీని వల్ల ధారణ సులభమవుతుంది.

ఈవిధంగా సూరి సంస్కృత వ్యాకరణ సంప్రదాయం, స్వీయమైన ప్రత్యేకతలు మేళవించి బాలవ్యాకరణాన్ని రచించాడు.

BRAOU

**అభ్యాసం - 1**

బాల వ్యాకరణం లోని సూత్ర భేదాలను తెలపండి.

**అభ్యాసం - 2**

బాల వ్యాకరణ సూత్ర రచనా శిల్పాన్ని తెలపండి.

## ఖండం - 2 తెలుగు వ్యాకరణ స్వరూపం

ఈ ఖండంలో మీరు తెలుగు వ్యాకరణ స్వరూపాన్ని గురించి అధ్యయనం చేస్తారు.

భాగం-6 తెలుగు వ్యాకరణ పరిభాష

భాగం-7 తెలుగులో సంధి స్వరూపం

భాగం-8 తెలుగులో సమాస స్వరూపం

భాగం-9 తెలుగులో కృత్తద్ధితలు

భాగం-10 తెలుగులో క్రియాపద నిర్మాణం

BRAOU

# భాగం - 6 తెలుగు వ్యాకరణ పరిభాష

విషయక్రమం

6.0 ఉద్దేశం
6.1 ప్రవేశిక
6.2 పారిభాషిక పదనిర్వచనం
6.3 పరిభాషలు - వ్యాకరణ సంప్రదాయం
6.3.1 దేశివ్యాకరణ సంజ్ఞా పద్ధతి
6.3.2 మార్గవ్యాకరణ సంజ్ఞా పద్ధతి
6.3.3 ఆంధ్రశబ్దచింతామణి - సంజ్ఞలు
6.3.4 చింతామణి సంజ్ఞాకల్పన
6.4 బాలవ్యాకరణం - సంజ్ఞలు
6.4.1 అనువాద సంజ్ఞలు - విశిష్టసంజ్ఞలు
6.4.2 సంజ్ఞా కల్పనం
6.4.3 ఛందోవ్యాకరణశాస్త్ర సంజ్ఞలు తారతమ్యం
6.4.4 వ్యావహారిక భాషావ్యాకరణాలు - సంజ్ఞాపద్ధతి
అభ్యాసం - 1
అభ్యాసం - 2
6.5 ముఖ్యవిషయాలను గుర్తుంచుకుందాం
6.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
అభ్యాసాలకు జవాబులు

BRAOU

## 6.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తర్వాత కింది అంశాల్ని మీరు వివరించగల్గుతారు :

- పారిభాషిక పదాల సంప్రదాయపద్ధతులు.
- ఇతరభాషావ్యాకరణ సంజ్ఞల ప్రాచీనత - వాటి అనుసరణ.
- తెలుగువ్యాకరణ సంజ్ఞలు.
- ఇతరశాస్త్రసంజ్ఞలతో తేడా.

## 6.1 ప్రవేశిక

ప్రతిశాస్త్రం తనదైన నిర్వచనాలతో పదజాలాన్ని వ్యవహరించుకోవడం సంప్రదాయం. సంక్షిప్తతకోసం భాషలోసామాన్యంగా ఉపయోగించే పదాల్ని శాస్త్రంలో పారిభాషికపదాలు అంటారు. వీటినే "సంజ్ఞలూ సాంకేతికపదాలు" అనీ అంటారు.

"లఘ్వర్థం సంజ్ఞాకరణం" అని నిర్వచనం. చెప్పబోయే అంశాలకు సంకేతంగా సంగ్రహంగా కూర్చేపదాలు సంజ్ఞలు. "సంజ్ఞాకరణ వ్యవహారార్థం లోకే" లోకవ్యవహారంకోసం పేర్లు పెట్టుకున్నట్లే వ్యాకరణశాస్త్రవ్యవహారం కోసం కల్పించేవే పారిభాషికపదాలు.

సంస్కృతప్రాకృత సంజ్ఞలు. ఈ సంజ్ఞలు ఇతర భాషలతో తెలుగునకు గల సంబంధానికి సూచికలు.

సూత్రాలలోని అక్షరాలలో సూత్రాంతంలోని 'ఇత్' ను కలిపితే - ఆ అక్షరం నుంచి ఆ ఇత్ వరకు గల మధ్య అక్షరాలకు ఆది సంజ్ఞ అవుతుంది. ఇట్లా కల్పటాన్ని 'ప్రత్యాహారం' అంటారు.

వీటిలో అచ్, హల్ అనే సంజ్ఞలు సంస్కృతప్రత్యాహార సూత్రాలవల్ల ఏర్పడినవి.

అ ఇ ఉ ణ్, ఋ

క్, ఏఓఙ్, ఐఔచ్,

హయవరట్,

లణ్, ఞమఙణనమ్,

ఝ భ ఞ్ ఘ ఢ ధ ష్, జ బగడదశ్,

ఖ ఫ ఛ ఠ థ, చటతవ్, కపయ్, శషసర్, హల్,

అనేవి ప్రత్యాహార సూత్రాలు. వీటిల్లో చివరి పొల్లులకు 'ఇత్' లు ఇత్తులు అని పేరు, మొదటి నాల్గు సూత్రాల్లోని మొదటి అకారాన్ని చివరి చ్ కారాన్ని కలిపి అచ్ అని వ్యవహరిస్తారు అ ఇ ఉ ఋ () ఏ ఓ ఐ ఔ అక్షరాలన్ని అచ్ అనే సంజ్ఞతో పరిగణించబడుతాయి. దీనికి ప్రత్యాహారం అనిపేరు. పాణినీయ వ్యాకరణ సిద్ధ సంజ్ఞ. ఇది ఇలాంటిదే హల్ అనేసంజ్ఞ.

ఈ సంజ్ఞలు ఆంధ్రవర్ణమాల ప్రకారం కుదురుపడవు. వీటిని సంస్కృత సంజ్ఞతోనే వాడుకున్న ప్వటికీ తెలుగు వర్ణమాలననురించి 'ఆదులు స్వరములునచ్చులు, కాదులౌనిన్ వ్యంజనములు హల్లులు గాదుల్ నైదైదుకూర్పనగు వర్గంబుల్ (16) అని వివరించారు. స్వరములు, వ్యంజనములు, వర్గములు అనేవి కాతంత్రవ్యాకరణ సిద్ధ సంజ్ఞలు. ఆదులు అంటే అమొదలు అః వరకుగల అక్షరాలు కాదులంటే క మొదలు హ వరకు గల వర్ణాలు.

ఈ వ్యాకరణ వర్ణాలకు సంబంధించిన సంజ్ఞలను తెలుగు పదాలతోనే ఆ. భా. భూ. పేర్కొంది. నిడుపులు, కురుచలు, నాంతపదం జడ్డ మొ. వర్ణకాలను యఙ్ఞు, నుఙ్ఞు, డుఙ్ఞు, కుఙ్ఞు అనే అకారాంతాచ్చుల్ని అఙ్ఞంతాలు, ఇఙ్ఞంతాలు అని వ్యవహరించింది.

ఈ సంప్రదాయంలోనివే అయిన ప్రాసంగికవ్యాకరణాలు గుడుసు వట్రువసుడి, క్రారవడి, వలపలగిలక, కొమ్ముడి, తలకట్టు వంటి గుణింతాలునూ ప్రస్తావించాయి.

ప్రసిద్ధ సంజ్ఞలు సంప్రదాయవేద్యాలుకనక వివరణాపేక్షితాలుకావని ఆనాటి వారి భావన, ఇవి తెలుగు వ్యాకరణ సంజ్ఞల తీరులో ప్రథమదశ, సంస్కృత ప్రాకృతవ్యాకణానుసరణలకు ప్రబలనిదర్శనం

## 6.3.2 మార్గవ్యాకరణ సంజ్ఞాపద్ధతి

సంస్కృత ప్రాకృతవ్యాకరణ సంప్రదాయాన్ని పాటించే వ్యాకరణాలు మార్గవ్యాకరణాలు. ఇవి ప్రక్రియాప్రధానమైన వర్ణనాత్మక వ్యాకరణాలు. ఇవి శ్లోక సూత్రాత్మకాలు. సంస్కృతాంధ్రభాషావిరచితాలు.

ఈ వ్యాకరణాల్లో బహుళప్రచారం పొందినవి ఆంధ్రశబ్దచింతామణి, వికృతివివేకం, బాలవ్యాకరణం, ప్రౌఢవ్యాకరణం, వీటి వ్యాఖ్యానాలు ఇవి పరీక్షావిద్యావిధానప్రణాళికలో పాఠ్యగ్రంథాలుగా కొనసాగుతున్న వ్యాకరణాలు. ముఖ్యంగా కొన్ని బాలవ్యాకరణసూత్రాలు, సంజ్ఞలు పాఠశాలాస్థాయినుంచి ఏదోఒకవిధంగా పరిచయమవుతూ ఉన్నవే. ఈ వ్యాకరణాలు సంస్కృత సంజ్ఞలతో పాటు తెలుగు భాషాసహజంగా కొన్ని సంజ్ఞల్ని పరికల్పించుకున్నవే.

BRAOU

ప్రవర్తించకుండా ఉండడం. మరొక విధమయిన కార్యం ఇది బహుకార్యసాధనకు ఉపకరించే అతి సంక్షిప్తమైన సంజ్ఞ.

## 6.3.4 చింతామణి సంజ్ఞాకల్పన

ఆంధ్రశబ్దచింతామణి కొన్ని సంజ్ఞల్ని కల్పించుకుంది. సంస్కృత సంజ్ఞల ఉపయోగంలోని వ్యాకర్తల స్వాతంత్ర్యం ఒకరకమైతే వీటిల్లోని వ్యాకర్తల స్వాతంత్ర్యం మరొకరకం.

సంస్కృతంలోలేని తెలుగుకే చెందిన వాటికీ సంస్కృత సంజ్ఞలనే ఏర్పరచడం వీటిలోని ప్రత్యేకత.

ద్రుతం, ద్రుతప్రకృతికం, కళ, పరుషం, సరళం, స్థిరం వక్రం, వక్రతమం, స్త్రీ సమం మహత్తు, అమహత్తు, ధాతువు, ఉపకృతి, సంవృతి, పరిణతి, ఔపవిభక్తికం, వర్ణకం, తిఙ్మధ్యనామకం, సమాసకం, అనే వాటిని సూత్రరూపంలో నిర్వచించింది. అలాగే అచ్చుప్రాణములని, హల్లుల్ని ప్రాణులనే పర్యాయపదాలతో వ్యవహరించింది.

వీటిల్లో మహత్తు, అమహత్తు అనే సంజ్ఞాకల్పనంలోని ఔచిత్యాన్ని తెలుసుకుందాం.

మనం సామాన్య వ్యవహారంలో వాడే భాషాపదాలు వ్యాకరణాంశంగా మారే విధానాన్ని తెలిపే సంజ్ఞలు ఇవి. లోకసిద్ధికి వ్యాకరణం నిలుకడ కల్గిస్తుందని నిరూపించే సంజ్ఞలు ఇవి. ఇతర భాషల్లోని లింగనిర్ణయాన్ని కాదని వైరుధ్యం కల్గనిరీతిలో తెలుగుభాషతీరును పరికించి కల్పించిన సంజ్ఞలు ఇవి.

సంస్కృతభాషలో లింగనిర్ణయం శబ్దాశ్రితంగా ఉంటుంది. దారాః అనే పదం పుంలింగం. కళత్రమ్ అనేది నపుంసకలింగం. ఈ రెంటికీ అర్థం భార్య. ఇక్కడ శబ్దస్వరూపానికి అర్థానికి సంబంధం లేదు ఇలా కాకుండా తెలుగులో ఆం.శ.చిం. అర్థాశ్రితమైన వాచకనిర్ణయంలో తేటపరిచింది.

స్త్రీపశుజడాన్వినాన్యే మహదాఖ్యాస్త ద్విశేషణాశ్చాపి (అజంత...) అని చింతామణి సూత్రం స్త్రీ పశు జడవాచకాలు కాక మిగతావి, వాటి విశేషణాలు మహత్తులని స్త్రీ పశు జడవాచకాలు వాటివిశేషణాలు అమహత్తులని అర్థం. (వీటిలో ఇముడనివాటిని స్త్రీపుంలింగ సమాలు క్లీబసమాలుగా నిర్ణయించింది.)

దీన్నిబట్టి వ్యాకరణశాస్త్రం స్త్రీలను చేతనాలైనపశువాచకాల్లోకి, జీవం లేని జడవాచకాల్లోకి చేర్చిందనే అపవాదం ఉంది. ఇందుకు కేవలం శాబ్దికదృష్టేకారణం ఈ రెంటిక్రియాప్రత్యయం ది అనే ఉండడం. కాని స్త్రీలకు సంబంధించిన బహువచనం వి అన్న ప్రతయంతో కాక మహద్వాచకాన్ని (ఉదా. ఉన్నారు) పోలిఉంటుంది.

అట్లే అమహత్తులైన స్త్రీలింగాలకు స్త్రీలింగపుంలింగవిశేషణాలున్నట్లే తెలుగులో స్త్రీలనుగూర్చి తెలిపే విశేషణానికి అమహద్వాచక, మహద్వాచక విశేషణాలుండవు.

అహోబలపండితీయం అనే చింతామణి వ్యాఖ్య విడిగా మహతీవాచకాన్ని పేర్కొంది. కల్పతరువనే మరోవ్యాఖ్య మహచ్ఛబ్దవాచ్యులస్త్రీలకు అంటే దేవమనుష్యరాక్షసాది పురుషుల, స్త్రీలను తెలిపేశబ్దాలు మహత్ వాచకాలని వివరించింది. కాని వీటిని అమహత్తులోనే భాగంగా చేసింది.

మరికొన్ని వ్యాఖ్యలు ఆం.శ.చిం. మహత్తు - అమహత్తులని రెంటినే ఏర్పరిచిందని, మహత్తులో మహతి అంతర్భాగం అనీ, మహత్తు మనుష్యజాతివాచకమని భావించాయి. కాని జాతికి కాక వ్యక్తికి ప్రధాన్యం ఏర్పడినప్పటినుంచి మనుష్యజాతి వాచకమైన మహత్తు నుంచి మహతి వేరుపడి రూఢిచెందినదశకు సూచకంగా ఈ సంజ్ఞను చెప్పకోవచ్చు.



BRAOU

అ-ఏ-ఓ ఈ మూడును గుణంబులు నాబడు

ప్రాకృత నిర్వచనం :

1. ఇత్తు - యః కార్యార్థం సూత్రే అనుబధ్యతే నతుప్రయోగే దృశ్యతే సఇత్ (త్రివిక్రమశబ్దానుశాసనం)
- కార్యార్థము ప్రత్యయాదులందు నిబద్ధమై ప్రయోగించు నపుడు మానంబుడు వర్ణము ఇత్తునాబడు

**చింతామణి సంజ్ఞలు**

1. క చ ట త పః పరుషాఖ్యాః గ జ డ ద బాస్తుసరళాః
క చ ట త ప లు పరుషంబులనియు గ జ ద ద బ లు సరళంబులనియు వ్యవహరింతురు.
2. ఇతరే స్థిరాః - ఇతరములగు హల్లులు స్థిరములు
3. ఏ ఐ ఓ ఔ వక్రః వక్రమఐచ్
ఏ ఓ లు వక్రంబులనియు, ఐ ఔ లు వక్రతమంబులు
4. ద్రుతోభ్యోనః - నకారంబుద్రుతంబు
5. ప్రత్యయ ఇహ వర్ణకః - ప్రత్యయంబు వర్ణకంబని ప్రాచీనులు వ్యవహరింతురు.
ఇవి భాషాంతరీకరణ నిర్వచనాలు. ఒక విధంగా తత్సమరూప ఆంధ్రీకరణలు, వీటికి జోడించిన తెనిగింపువాక్యాలు ఇవి.
1. భూతత్వంచ విద్యమానధ్వంస ప్రతియోగి - ఆంధ్రీకరణ - ముందుండి అప్పటికి లేకుండునది - తెల్గింపు.
2. ప్రారబ్ధా పరిసమాప్తత్వం వర్తమానత్వం
వర్తమానంబునా బ్రారబ్ధాపరిసమాప్తంబు - భాషాంతరీకరణం - అప్పటికి ముగియకుండునది.
- తెల్గింపు

BRAOU

**కారకానువాదనైపుణ్యం**

సర్వవిభక్తిః సంస్కృతతుల్యా - అన్న చింతామణి సూచన మేరకు బాలవ్యాకరణం కారకవిధానానికి సంస్కృతవ్యాకరణాన్ననుసరించింది. ఏ అర్థంలో ఏ విభక్తి ప్రత్యయాన్ని వాడితే క్రియతో అన్వయించి వాక్యాన్వయానికి దోహదమవుతుందో తెలిపేదాన్ని వ్యాకరణ శాస్త్రంలో కారకం అంటారు వాక్యంతోని పరస్పర సంబంధ రూపమైన అవగాహనకు ఇది ముఖ్యం.

ఈ కారకవిధానంలో సంస్కృత వ్యాకరణమర్యాదల్ని అనువాద ప్రాయంగా మలచుకోవడంలోని వ్యాకర్త నిశితత్వాన్ని వ్యాఖ్యానాలు గమనింపచేశాయి. ముఖ్యంగా కర్త, కర్మ అపాదానం, శేషం అనే సంజ్ఞల అనువాదంలోని స్వాతంత్ర్యం వ్యాకర్తనిపుణతను పట్టిచూపిస్తుంది.

ఇంకా ప్రక్రియాకల్పనకోసం అనువర్తింపచేసుకున్న లకారాదుల్లో లట్, లజ్, వంటివి తెలుసుకోగలరు. నిర్వచనాలూ ఇలాంటి అనువాదాలే. వీటిని క్రియల్లో తెలుసుకోగలరు.
ఆ. తెలుగు భాషాస్వాభావికంగా నిర్వచించిన సంజ్ఞలు

**అథర్వణ సంజ్ఞలు**

1. స్వత్వంబనగా ద్రుతంబునకు ప్రకృతిభావంబు

ముత్తు న్నాబడు అని సంజ్ఞా సూత్రం.

ఆశీశ్శాప సంప్రార్థన విధుల్లో మధ్యమ పురుష ప్రత్యయాలైనవు - రులస్థానంలో వచ్చేవి. ము, ఢుజ్‌లనేవి జికారం ఇత్తుగాగల. జిత్తులు ధాతువు యొక్కచివరి ఉత్వానికి అత్వం కల్గడం ఈ ఇత్తు ప్రయోజనం కజి, పడుజి, నుజి, కుజి, పుజి, రుజిని, నిజి, లజి, మజి మొ॥ జిత్తులు. ఉదా - నన్నురక్షింపుము - నన్నురక్షింపుడు, వండడు, మొ॥. కుఱ్ఱుచ, చావు, నిడుద, జడ్డ మొదలైన అచ్చికసంజ్ఞల్ని ఈ వ్యాకరణం ఉపయోగించుకుంది.

## 6.4.3. ఛందోవ్యాకరణశాస్త్ర సంజ్ఞల తారతమ్యం

ఛందః శాస్త్రంలో వ్యాకరణశాస్త్ర విషయాలమాదిరి వ్యాకరణశాస్త్రంలో వళిప్రాస అనే ఛందః పారిభాషిక పదాల్ని అం.శం.చిం. బాలవ్యాకరణాలు ప్రసాదించాయి. వీటి వ్యాఖ్యలు ప్రత్యేక పరిచ్ఛేదాలుగా, ప్రత్యేక లక్షణాలతో వింగడించాయి.

ఈ రెండు శాస్త్రాల్లోనూ ఒకే పేరుతోవ్యవహరించేసంజ్ఞలు లఘువు - గురువు - గణం అనేవి. వీటిలోని శాస్త్రపరమైన విభిన్నత్వాన్ని వ్యాఖ్యలు విశదపరిచాయి.

ఛందః శాస్త్రంలో లఘువు అంటే ఏక మాత్రాకాలికం. హ్రస్వాక్షరాలన్ని లఘువులు (దీని సంకేతం 1). గురువు అంటే ద్విమాత్రాకాలికం. దీర్ఘాక్షర ద్విత్వ, సంయుక్తాక్షరాలకు ముందుండే హ్రస్వం పొల్లు, విసర్గ, నిండుసున్నలతో కూడి ఉండే వర్ణం గురువు (U). వ్యాకరణశాస్త్రంలో ఏకమాత్ర, ద్విమాత్రాకాల ఉచ్చారణగల వర్ణాలకు హ్రస్వం, దీర్ఘం, అనేకాని లఘువు - గురువు అనే వ్యవహారం లేదు.

BRAOU

లఘువనే సంజ్ఞ అంతస్థ వర్ణాల (య,ర,ల,వ) ఉచ్చారణకు సంబంధించిమాత్రమే వ్యాకరణ శాస్త్రంలో ప్రాచుర్యం పొంది. లఘువో లఘువశ్చేతిద్వేధాంతస్థాన్ వదంతిశాస్త్రారః అనేది అం.శ.చిం. సూత్రం. యరలవలు లఘువులనియు అలఘువులనియు ద్వివిధంబు అని బాలవ్యాకరణ సూత్రం.

లఘువు అంటే యస్యఉచ్చారణే జిహ్వాగ్రఉపాగ్ర మధ్య మూలానాం శైథిల్యం జాయతే సలఘూచ్చారణః - అని సిద్ధాంతకౌముది వివరణం. నాలుకకొసభాగం, దానిసమానభాగం, మధ్యభాగం, మూలభాగం జార్చబడి తేలికగా పలుకబడే వర్ణం లఘువు, ఇలా పలుకబడని వర్ణం అలఘువు. హరియతడు, పెరుగు, నెల అతడు వలికె అనే పదాల్లోనియరలవలు లఘువులు. కాయ, మెఱుగు, త్రాళులు, వంకాయ అనేపదాల్లోని యరలవలు అలఘువులు.

వ్యాకరణశాస్త్రంలో దీర్ఘాక్షరం, సంయుక్తాక్షరం ముందు వర్ణం మాత్రమే గురువు సంయోగేగురు - సంయోగేపరే హ్రస్వంగురుసంజ్ఞం స్యాత్ - దీర్ఘంచ - దీర్ఘం చగురు సంజ్ఞం స్యాత్ - అనేవి సూత్రాలు ఛందః శాస్త్రంలో మాదిరి పొల్లుతో కూడి ఉన్న హ్రస్వాక్షరం ఈ శాస్త్రంలో గురువుకాదు దీనిని లఘ్వేకాక్షర పూర్వక్రియాంతిమస్యానవయో భవేదిద్వా (చిం.క్రి.12) - గురువిరహితంబులయి యయాంతంబులైన యేకస్వర ద్విస్వరంబులు ఇంచుగ్వక్రంబులకి యడాగమంబు విభాషనగు (క్రి. 50) అనే సూత్రవివరణంలో బాలవ్యాకరణం గుర్తింపచేసింది. ఉదా- భుజ్ () ఇంచు () భుజియించు, భుజించు, భుజ్ఏక స్వరధాతువు. గురుమంతంకాదు. కనక ఇయుడాగమం ఈ రూపంలో వికల్పం. అర్ధమాత్రవ్యంజనం. కనక పొల్లు అక్షరం (క్, చ్, వ్ మొ॥) అర్ధంవ్యంజనం కనక 1 1/2 మాత్రాకాలంలో పలికేది (గన్, మొ॥) ఈ శాస్త్రంప్రకారంగురువుకాదని బాలవ్యాకరణ వ్యాఖ్యాతల అభిప్రాయం.

ఇలాంటిదే గణంకూడ. సముదాయం గుంపు అనే అర్థంలోనే ఈ రెండు శాస్త్రాల్లోనూ వాడుకఉంది గణం

ఈ అన్యభాషాసంపర్కంచే వచ్చిన అక్షరాల్ని (ఫ జ) అక్షర సమామ్నాయంలో చేర్చుకోవాలి. ఈ ప్రకారం ఆంగ్లేయభాషలోని ఫుల్ అనేశబ్దంలో విన్పించే (*f*) అనేదాని యొక్క రోజులనుచోట (Zone) అనేచేట వినబడే Z అనేదాని ఉచ్చారణం కల్గిఉంటుంది. వీటిమీద ఉచ్చారణభేదచిహ్నంగా బొట్టుంచాలి అని సూచించాయి.

**వాక్యం గూర్చి ముందు పాఠాల్లో తెలుసుకోగలరు**

ప్రాచీనవ్యాకరణాలు వాక్యం గూర్చిన అంశాలను వేరుగా ఉటంకించాయి. ప్రౌఢవ్యాకరణం వాక్యం గూర్చి ఒక పరిచ్ఛేదంలో పేర్కొంది. సాహిత్యదర్పణం లోని "వాక్యం స్యాద్యోగ్యతాకాంక్షా సత్తి యుక్తః పదోచ్చయః" అనే వాక్యాన్ని ఆంధ్రీకరణంగా నిర్వచించింది. వాక్యము నా యోగ్యతాకాంక్షాసహితంబగు నర్థముగల యాసత్తియుక్త పదసముదాయము అని ఆసూత్రం. వాక్యవిభజన రీతినంతాసంస్కృతం నుండి గ్రహించింది. ప్రౌఢవ్యాకరణానికి ప్రతిబింబ ప్రాయంగా వ్యావహారిక భాషావ్యాకరణంలో వాక్యం గూర్చిన విశేషాలు ప్రస్తావితమయ్యాయి. పూర్తిగా ఆంగ్లవ్యాకరణ ప్రభావంతో సూత్రపద్ధతిలో కాక ప్రసంగంగా ఆధునికప్రామాణికాంధ్ర వ్యాకరణం వాక్యాంశాన్ని వాక్యవిశ్లేషణను, వాక్యభేదాల్ని, వాక్యపరివర్తనల్ని గూర్చి వివరించింది. తగినంత సాహిత్యావగాహనతో సారంగా పరికించిన వివరణంకాదు. కాని అవి తెలుగు భాషా సహజంగా అతికి ప్రామాణికతను సంతరించుకోలేదు ఆం.శ. చిం. వైయాకరణుణ్ని వాక్యజ్ఞుడని పేర్కొంది. ఒక విధంగా వాక్యనిర్మాణ విధానంలో ఇమిడి ఉన్నశాస్త్రమే వ్యాకరణం వాక్యనిర్మాణ విధానాల్ని ఆయాప్రాచీనవ్యాకరణాలు పరోక్షంగా తెలియచెప్పాయి. వ్యాఖ్యానాలు ప్రస్తావించాయి.
వచన సాహిత్య సారాన్ని గ్రహించి రాసిన ప్రామాణిక గ్రంథం. చే.రా. గారి "తెలుగులో వాక్యం".

BRAOU

**అభ్యాసం - 1**

పారిభాషిక పదాలంటే ఏమిటో తెల్పండి

**అభ్యాసం - 2**

ప్రాచీన వ్యాకరణంలో "వాక్యం" అంటే ఏమిటో తెలపండి

## విషయాలను గుర్తుంచుకుందాం.

3 కరణాల్లో ఆంధ్రభాషాభూషణం పద్యాత్మకం ఆంధ్రశబ్దచింతామణి, వికృతివివేకం

2. ప్రాచీన వ్యాకరణాలు 'వాక్యం' గూర్చిన అంశాలను వేరు వేరుగా ఉటంకించాయి ప్రౌఢ వ్యాకరణం "వాక్యం" గూర్చి ఒక పరిచ్ఛేదంలో పేర్కొంది. సాహిత్యదర్పణం "లోని వాక్యం స్యాద్యోగ్యతా కాంక్షాసత్తి యుక్తః పదోచ్చయం అనే వాక్యాన్ని ఆంధ్రీకరణంగా నిర్వచించింది. "వాక్యము నా యోగ్యతాకాంక్షా సహితంబగు నర్థముగల యాసత్తి యుక్త పద సముదాయము" అని ఆ సూత్రం. వాక్య విభజన రీతినంతా సంస్కృతం నుండే గ్రహించింది. ప్రౌఢ వ్యాకరణానికి ప్రతిబింబ ప్రాయంగా వ్యావహారిక భాషా వ్యాకరణంలో వాక్యం గూర్చిన విశేషాలు ప్రస్తావితమయ్యాయి. పూర్తిగా ఆంగ్ల వ్యాకరణ ప్రభావంతో సూత్ర పద్ధతిలో కాక ప్రసంగంగా ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణా వాక్యాంశాన్ని తగినంత సాహిత్యావగాహనతో సారంగా పరిశీలించి వివరించారు. వాక్య నిర్మాణ విధానంలో ఇమిడి ఉన్న శాస్త్రమే వ్యాకరణం.

BRAOU

మరొక అక్షరానికి వ్యవధి అర్థమాత్ర కాలికమే ఉంటుంది. ఉచ్చారణ సౌలభ్యంకోసం అక్షరం పదాన్ని తగ్గించి పల్కడం సహజం. ఈ పలికే విధానాన్నే శాస్త్రం 'సంహిత' అంటుంది. ఈ సన్నికర్ష (దగ్గరతనం) చెవికి ఇంపుగా ఉంటుంది. ఏవర్ణంతో ఏవర్ణాన్ని సన్నిహిత పరిస్తే ఏ వర్ణం ఎలా ఉంటుందో తెలిపే విధానమే సంధి విధానం. సంధించినపుడు పదాల్ని విడదీసి నప్పటి రూపాలతోనే ఉంచాలి. అసలు రూపంతో (అంటే ఎలాంటి మార్పులు పొందకుండా) పదాలు అవ్యవధానంగా ఉన్నదాన్ని ప్రకృతి భావం అంటారు.

## 7.2 సంధి నిర్వచనం

సమ్ పూర్వక 'ధా' ధాతువుకి 'కూడు' లేక 'చేరు' అని అర్థం. సంధి అంటే 'కూడిక' అని అర్థం. రెండు వర్ణాల పదాల కూడిక సంధి అని భావం.

సంధి కలిగే పదాల్లో మొదటి పదాన్ని 'పూర్వపదం' అనీ, రెండవ పదాన్ని 'పరపదం' (ఉత్తరపదం) అనీ అంటారు. పూర్వ పరవర్ణాల్లో పూర్వపదం చివరి + ఉత్తరపదాది మొదటి వర్ణాల కలయికను ఆ కలయికలో కల్గే స్వరవ్యంజనాల్లోని మార్పుల్ని తెలిపేది 'సంధి' విధానం.

'పూర్వ పదాంత్యోక సంధిః' అని పాణినీయనిర్వచనం. పూర్వ పదాంత పరపదాల వర్ణాల అతిశయితమైన సన్నిధిలోనే సంధి ఏర్పడుతుందని దీని భావం.

తెలుగు వ్యాకర్తలు 'సంధి' అనే సంస్కృత సంజ్ఞను పద మాత్రంగా గ్రహించారు. తెలుగు భాషా స్వభావాలనుసారంగా పర రూపత్వాన్ని (పరవర్ణరూపాన్ని) సంధిగా నిర్వచించి ప్రత్యేకతను కనబరిచారు.

ఆద్యంతవర్ణయోరైక్యం సంధిరిత్యుచ్యతేబుధైః
పూర్వస్యపరరూపత్వం అత్రైవ నియతం భవేత్ (వికృతివివేకం)

ఈ వికృతి వివేక నిర్వచనానుసారంగా చిన్నయ సూరి 'పూర్వ పరస్వరంబులకు పరస్వరంబేకాదేశంబగుట సంధి యనంబడు' నని వివరించాడు.

తెలుగులో 'పూర్వరూప పరరూపాలకు బదులుగా పర రూపనియతకలది సంధి' అని సారాంశం. రెండు వర్ణాలకు బదులుగా ఒక వర్ణం రావడాన్ని 'ఏకాదేశం' అంటారు. ఈ విధానం సంస్కృత సంధుల్లోనూ ఉన్నప్పటికీ తెలుగులో పదాంతస్వరం మీద ఊనిక ఉత్తరపదాదిస్వరం మీదనే ఉంటుంది అందుకని పూర్వపదాంతస్వరం పోతుంది. ఉత్తరపదాలస్వరమే మిగిలిఉంటుంది.

సూరి మూలానుసారం 'వర్ణం' అనక స్వరం అని సవరించి రెండచ్చులకు బదులు పరపదాచ్చు ఏకాదేశం కావడం ఆదేశం. ఒక వర్ణాన్నితొలగించి మరొకవర్ణం ఆస్థానంలోరావటం ఏకాదేశం. రెండు వర్ణాల స్థానంలో ఒకే వర్ణం ఆదేశంగా రావటం తెలుగు సంధి లక్షణంగా స్పష్ట పరిచారు. తర్వాత వ్యాకర్తలంతా ఈ నియమాన్నే ప్రమాణీకరించారు. సూరి సంధి శబ్దార్థాన్ని అచ్చులకే పరిమితం చేయడం తెలుగు అజంతత్వ నిరూపణార్థమే. సంధికాని చోట్ల వర్ణాల సన్నికర్షలో కలిగే వర్ణలోపాగమా దేశ కార్యాలన్నీ సంధితో సమానమైన కార్యాలవుతాయి. ఈ రెండూ సంధికి సంబంధించినవే కనుక సంధి పరిచ్ఛేదంలోనే స్థానం కల్పించబడ్డాయి. వీటన్నిటిని సంధి సూత్రాలనే వ్యవహరిస్తారు.

ఈ పర రూపనియమం 'శకం ధ్వాదిషుటేః పర రూపం వాచ్యం' అని వరరుచినాటికే ఉంది. ఇది సంస్కృత భాషలో సకృత్తుగా తెలుగు భాష లో నియతంగా ఉంది. పర రూపనియమం తెలుగులో క్రొత్తగా ఏర్పడింది కాదు.



BRAOU

విశేషించి తఱచు వినవచ్చే మాటలు. వీటితో పాటు 'పరమవడం' అనే పదం సంధి పరం చెవిన పడేమాటా. పరమవడం అంటే 'తర్వాత పదంగా వచ్చేది' అని అర్థం.

సంధి కల్గడం కన్న కల్గక పోవడమే తెలుగు భాషా సహజలక్షణం. శ్రుతిహితం, అర్థస్ఫూర్తి లోపించే చోట సంధి జరుగదని భావం. ఈ దశలో విడివిడిగా ఉండే వర్ణాల సన్నిహితోచ్చారణలోని సౌలభ్యం కోసం కొన్ని వర్ణాలు చేరుతుంటాయి. సందర్భాన్ని బట్టి ఉచ్చారణను బట్టి వీటిలో ప్రధానమైనవి యకార, నకారంతాలు. తెలుగులోని పదవిభజన ఈ రెంటినే ఆధారం చేసుకుని ఉంటుంది. సంధితో ముడివడిన వీటిని పూర్వులు సంధి పరిచ్ఛేదంలోనే వివరించాడు. ఆ తర్వాత సంప్రదాయజ్ఞులు యకారం చేరిన వాటిని కళలనీ, నాంతాలను ద్రుత ప్రకృతికాలనీ పేర్లు కల్పించి సంజ్ఞామాత్రంగా సంజ్ఞాపరిచ్ఛేదంలోనూ కార్య విశేషాలతో సంధి పరిచ్ఛేదంలోనూ వివరించాడు.

రెండు అచ్చుల్ని సంధానించటానికి వీలు కానపుడు ఉచ్చారణ సౌకర్యార్థం 'న' కారంతో కలుపుకోవడం సంస్కృతంలోనూ (న+ ఆదరః = అనాదరః 'న' అజాద్యి పదాలముందు "అన్" గా మారుతుంది) ఉన్నప్పటికి తెలుగులో ఎక్కువ. వ్యావహారిక భాషలో దీనికన్న 'య' కారాగమమ్మే ఎక్కువ.

ఈ యకార, నకారాంతాల తేడాను గుర్తింప చేయడానికి సంస్కృత వ్యాకరణంలోని ఇత్సంజ్ఞా మర్యాదను తెలుగువ్యాకర్తలు వాడుకున్నారు. మొదటి దాన్ని టిత్తుగా (యట్) రెండవదాన్ని కిట్ (నుక్‌గా నియమించారు) మొదటిది 'ఆగమికి ఆద్యవయవంగా చేరుతుంది. రెండవది అంత్యావయవంగా చేరుతుంది. 'హరియతడు' ఇట్టి చోట్ల 'సంధి వశంబున' వచ్చిన యకారంగా వ్యాకర్తలు భావించడంచేత ఇది యడాగమసంధిగా రూఢి కెక్కింది. ఏ పదానికి ఇవి ఆగమంగా చెప్పబడతాయో అది 'ఆగమి') ఆగమం = పదానికి (ప్రత్యయాలు) చివర చేరటం హరి + అతడు = హరి + య్ + అతడు = ఇక్కడ య్ (ట్) 'అతడు' కు ముందు చేరింది య్ + అ = య ఇది సర్వత్ర ప్రవర్తిస్తుంది. రెండవది క్వాచిత్కంగా ప్రవర్తిస్తుంటుంది. ఇలాంటివే టుక్, దుక్ దుక్, అవక్, అనిక్ అనేవి. టిత్తులకన్న కిత్తులే ఎక్కువ. టిత్తును ఒక్కటిగా మాత్రమే విధించి దీని ప్రత్యేకతను తెలిపారు వ్యాకర్తలు., ఈ నాంతం ఈ నుగాగమం సమాసంలో కాక వ్యస్తంలో ఉన్నది. ఉన్నట్టుగా ఉండిపోతే దాన్ని 'ప్రకృతి భావం' (5-35) గా అప్పకవీయం పేర్కొంది సూరి 'స్వత్వం' అని పరికల్పించాడు. దీన్ని కేవలం సంజ్ఞామాత్రంగానే కాని ఒక సంధిగా స్వీకరించలేదు. వర్ణాల కలయికలో ఈ నకారం కనబడనిదవుతుంది. అందుకే వ్యాకర్తలు 'ద్రుతం' అనే సార్థకసంజ్ఞను కల్పించారు. ద్రుతం అంతంగా గలవాటిని ద్రుత ప్రకృతికం అంటారు. వీటికి యడాగమంకల్గదు. దీనికి సంధి ఒకటి రెండు చోట్ల వైకల్పికంగా జరుగుతుంది. సంధి పొందనపుడు తర్వాతి అచ్చుతో కలిసిపోతుంది. అందువల్ల యడాగమ నుగాగమాలు రెండూ విభిన్నాలు.

ఈ కళాద్రుతప్రకృతిక విభాగం తెలుగు భాషా పదవిభాగపు ప్రత్యేకత. అందువల్ల వీటి పరిజ్ఞానం భాషా విద్యార్థికి అవసరం.

ఒకొకసారి వర్ణాల కలయికలో ఒక వర్ణం స్థానంలో మరోవర్ణం గాని, ఆ వర్ణానికి అదనంగా మరొకటి గాని చోటుచేసుకుంటుంది. ఒకొకసారి ఒకొక వర్ణం కనబడనిదవుతుంది. ఇలాంటి వాటిని ఆగమాదేశ లోపసంధులంటారు.

అచ్చులకు సంబంధించిన సంధులను ప్రాణ. స్వరం అజంత / అచ్సంధులని వ్యవహరిస్తారు. హల్లులకు సంబంధించిన సంధులను ప్రాణి / వ్యంజన / హలంత / హల్సంధులని వ్యవహరిస్తారు. వీటిల్లోని అవాంతర అచ్‌సంధులు అకార, ఇకార, ఉకార సంధులు యడాగమ, నుగాగమ, రుగాగమ టుగాగమ, దుగాగమాది సంధులు ఆగమ సంధులు. ద్విరుక్తట కార పుంపులు గసడదవదలు మొదలైనవి అదేశంగా వచ్చే సంధులు ఆదేశ సందులు / హల్సంధు లుగా వ్యవహరిస్తారు. వీటన్నిటిని అప్పకవి 'పదసంధులు' గా పేర్కొన్నాడు.



BRAOU

చేరిస్తే ఆ అక్షరం ఎంత ఎట్లా పలుకబడితే అంతే గ్రహించాలి. ఉదా. ఉత్ అంటే హ్రస్వఉకారం అని గ్రహించాలి 'ఊత్' అంటే దీర్ఘ ఉకారమే. ఉకారమంటే హ్రస్వ ఉకార మయినా కావచ్చు దీర్ఘ ఉకారమైనా కావచ్చు తెలుగులో దీర్ఘాచ్చులకు సంధి ఉండదు. పూర్వ పదం చివరన ఉండే అచ్చుని బట్టి ఆయా సంధిగా (అత్వ, ఇత్వ, ఉత్వ సంధులుగా) వ్యవహరిస్తారు అ, ఇ, ఉ, లకే తెలుగులో సంధి తరుచుగా కల్గుతుంటుంది.

## 7.3.2 ఉత్వసంధి

అక్షరాల వరుస తప్పించి అంటే మొదటి అచ్చు అకారంతో కాక ఉకారంతో సంధి ప్రకరణాన్ని ప్రారంభించడం ఒక వ్యాకరణ సంప్రదాయం. ఉదంతత్వం గల భాషా తత్వాన్ని బట్టి ఎక్కువ రూపాల్లో సంధి కల్గేది ఉకారమే కావడం దీనికి కారణం. హ్రస్వ ఉకారం అజంతతాపరిణామంలో చేరిన ఆగమం కనుక అదిలోపించినా అర్థ స్ఫూర్తికి భంగం రాదు కనుక దీనికి సంధినిత్యం.

'ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధియగు' అనేది ఉత్వసంధి సూత్రం. ప్రథమావిభక్తి మీది హ్రస్వఉకారానికి అచ్చుపరంగా ఉంటే సంధి ఎపుడూ ఏర్పడుతుంది. (నిత్యం)

రాముడు + అతడు = రాముడతడు

సోముడు + ఇతడు = సోముడితడు

అతడు + ఎక్కడ = అతడెక్కడ

ఇతడు + ఒకడు = ఇతడొకడు

దేశము + అందు = దేశమందు

తరువు + ఎక్కి = తరువెక్కి

పాదములు + అంటి = పాదములంటి

ప్రథమేతరవిభక్త్యుల్లోని చివరి ఉకారానికి (నున్, కొఱకున్, కున్, అందున్), శత్రర్థక చువర్ణం (చున్) లోని చివరి ఉకారానికి సంధి ఒకసారి జరుగుతుంది. ఒకసారి జరుగదు అంటే ఒక రూపం ఉత్వసంధితో మరోరూపం ద్రుత రూపంలో (స్వత్వం = ప్రకృతి భావం) ఉంటుందని అర్థం. సంధి అయినపుడు ద్రుతం లోపిస్తుంది. రానపుడు నకారాన్ని తరువాతి అచ్చు కలుపుకుంటుంది.

నా కొఱకున్ + ఇచ్చె = నా కొఱకిచ్చె, నా కొఱకునిచ్చె (కు(న్)+ఇచ్చె కొరకిచ్చె ఉత్వసంధి)

అందున్ + ఉంటివి = అందుంటివి, అందునుంటివి

(కున్)+ఇచ్చె కొరకునిచ్చె నకారం తరువాత అచ్చుతో కలిసింది)

నాకున్ + ఆ దరువు = నాకాదరువు, నాకునాదరువు

విభక్త్యుల్లోని ఉకారానికి చెందిన సంధిగా దీన్ని 'విభక్తి సంధి'/ అనీ అంటారు.

చూచుచున్ + ఏగెను = చూచుచేగెను, చూచుచునేగెను

వచ్చుచున్ + ఉంటివి = వచ్చుచుంటివి, వచ్చుచునుంటివి

(చున్ శత్రర్థచువర్ణం సంస్కృతంలో "శతృచ్" ప్రత్యయం వచ్చే తీరులో చున్ తెలుగులో వస్తుంది)

ఇది వర్తమానార్థ శత్రర్థకచువర్ణానికి చెందిన సంధికాబట్టి దీన్ని 'వర్తమాన క్రియాసంధి' గాను కొంతమంది పేర్కొంటారు.

అనుదంత శబ్దాలకు సంధిరాకపోవడం భాషా సహజం

(అనుదంతాలు = ఉదంతాలుకానిని)

BRAOU

ఏమి + ఏమి = ఏమేమి, ఏమియేమి

మఱి + ఏమి = మఱేమి, మఱియేమి

వచ్చితిమి + ఇపుడు = వచ్చితిమిప్పుడు, వచ్చితిమియిప్పుడు

**అభ్యాసం - 2**

సంధి అంటే ఏమిటి ?

## 7.4 కార్య విధాయక సంధులు

సంధి కల్గినపుడు సంస్కృత 'వ్యాకరణం ప్రకృతి భావసంధి' గా పరిగణించింది. కూడికగల ఆ రెండచ్చుల ఉచ్చారణ కనువుగా వ్యాకర్తలు కల్పించుకున్న కార్య విధానాలు ఆగమాదేశలోపాదులు.

ఉచ్చారణలో ఆ రెండక్షరాల కంటే అదనంగా చేరినవర్ణాన్ని శాస్త్రంలో 'ఆగమం' అంటారు. ఉచ్చారణలో ఒక వర్ణం స్థానంలో మరో వర్ణం చోటు చేసుకుంటే దాన్ని 'ఆదేశం' అంటారు. వర్ణాలసంధానసమయంలో కన్పించని దానిని లోపం అంటారు. ప్రధానంగా ఏ అక్షరం ఆగమాదేశ లోప రూపం పొందుతుందో ఆ అక్షరంతో ఆ ఆగమ, ఆదేశ లోప సంధులుగా పేర్కొంటారు. ఈ సంధికార్యాలు 'హల్' రూపంలో ఉంటాయి. కనుక వీటిని 'హల్' సంధులుగా వ్యవహరిస్తారు. సమస్తం (సమాసరూపం) లోను వ్యస్తంలోనూ ఈకార్య విశేషాలు నిత్యంగా కల్గుతుంటాయి.

BRAOU

### 7.4.1 ఆగమసంధులు

**1. యడాగమసంధి** : టిత్తు (యట్ + ఆగమ = యడాగమ)

'సంధి లేని చోట స్వరంబుకంటె పరంబైన స్వరంబునకు యడాగమంబగు' - అనేది ఈ సంధి సూత్రం. 'య్' ఆగమంగా కల్గే సంధి కాబట్టి దీనికీ పేరు ఏర్పడింది. ఉచ్చారణానుసారం దీన్ని 'యశ్రుతి' అంటారు.

హరి + అతడు = హరియతడు

మా + అమ్మ = మాయమ్మ

మీ + ఊరు = మీయూరు

ఎల్ల + అసురులు = ఎల్లయసురలు

అర్థానికి భంగం కల్గేచోట ఈ యడాగమం కల్గుతుంది. అందువల్ల ఆగమ విధాన కార్యాల్లో ఇది బహుళ ప్రాచుర్యం పొందింది. ఆధునిక వ్యవహారంలో ఎక్కువగా విన్పించేది వకారాగమం. మీ వూరు నా వుంగరము మొ॥. అనుచిత విభాగ దోషంవల్ల దీనికి ప్రాచుర్యం తక్కువ. వ్యాకరణ శాస్త్రం అనుకరణ సంధిలో 'వుగాగమ' కార్యంలో ఇది కన్పిస్తుంది. ఉదా : ఇయంధేనువనె

'యట్' లోని టకారం ఇత్ సంజ్ఞాకం, యకారంలోని అకారం ఉచ్చారణార్థం చేరింది 'య్' అనేది ఆగమం. ఇది అద్యవయవంగా చేర్తుంది. కనుక హరి + య్ + అతడు = అని సూచించాలి

ఉదా : కఱకు + అమ్ము , కఱకుట్ + అమ్ము = కఱకుటమ్ము

చిగురు + ఆకు = చిగురుట్ + ఆకు = చిగురుటాకు

పైవాటికి భిన్నంగా మరికొన్నిటికీ ఈ ఆగమం కల్గుతుంటుంది.

దుక్కి + ఎద్దు = దుక్కిట్ + ఎద్దు = దుక్కిటెద్దు

తేనె + ఈగ = తేనెటీగ మొ॥

## 4. రుగాగమసంధి :

ఇద్ది కర్మధారయసమాసంలో కల్గే సంధికార్యం. పేర్వాది శబ్దాలకు, తత్సమశబ్దాలకు, ఆలు శబ్దంపరంగా ఉన్నపుడు 'రుక్' ఆగమంగా చేర్తుంది. కనుక దీనికి 'రుగాగమసంధి' అని పేరు.

పేద + ఆలు = పేదర్ + ఆలు = పేదరాలు

దీర + ఆలు = ధీరర్ + అలు = ధీరుర్ + ఆలు = ధీరురాలు

'ధీర' అనేది తత్సమ శబ్దంకనుక దీని అంతంలోని అకారం = ఉత్వాన్నిపొందుతుంది

సమాసంలో ఆలు అనేపదానికి స్త్రీ అని మాత్రమే అర్థం.

## 5. దుగాగమసంధి :

యుష్మద్, అస్మద్, ఆత్మార్థకాలకు ఉత్తర పదంపరంగా ఉన్నపుడు దుగాగమం విభాషగా వస్తుంది.

నీ + కరుణ = నీదు + కరుణ = నీదుకరుణ

నా + నేరిమి = నాదు + నేరిమి = నాదునేరిమి

ఈ నుగాగమ, టుగాగమ, రుగాగమ, దుగాగమ సంధులు ఆగమాలన్ని 'క్' ఇత్తుగాగలవి. అంతావయవంగా ఆగమంకల్గడం ఈ ఇత్తు ప్రయోజనం. ఉచ్చారణార్థం చేరిన ఉకారం పోగా న్, ట్, ద్, దు అనేవి ఆగమవర్ణాలు.

BRAOU

## 7.4.2 ఆదేశ సంధులు

కచట తపల స్థానంలో గ, స, డ, ద, వ, ళు, గ, జ, డ, ద, బ కర్మధారయంలో మువర్ణం స్థానంలో పుంపులు, అడలస్థానంలో ద్విరుక్తటకారం ఆదేశంగా వచ్చే సంధులు ఇవి. ఆ యా ఆదేశాల నుబట్టి ఆయా ఆదేశ సంధులుగా వ్యవహరిస్తుంటారు. ఈ ఆదేశాలు 'సమాసగతపదాలకే ఎక్కువ కల్గుతుంటాయి కాబట్టి వీటిని 'సమాస సంధుల'నీ అంటారు.

### 1 గసడదవాదేశ సంధి

ప్రథమావిభక్తిమీది, కళలైన క్రియాపదాలమీది పరుషాలకు (క, చ, చ, ట, త, ప) గసడదవలు యథా క్రమంలో ఆదేశ మవుతాయి.

నిద్రవోయె, ఇట్టిచోట సంధివశంబున వచ్చిన పాదేశవకారం అనే వివరణ వాక్యం దీనిని సంధిగా నిరూపించే సూత్రం వంటిది.

అపుడు + చనియె = అపుడుసనియె

చిలుకలు + పలికె = చిలుకలు వలికె

వత్తురు + పోదురు = వత్తురు వోదురు

రారు + కదా = రారుగదా

### 7.4.3 లోప సంధులు

రెండు అచ్చులు గాని అచ్చులు హల్లులుగాని చేర్చి పలికేప్పుడు ఒక వర్ణం దర్శనం (అదర్శనం లోపః) అయ్యేకార్యాన్ని 'లోపసంధి' గా వ్యవహరిస్తారు. లోపించిన అక్షరం మిగిలిన దానిలో లీనమయిందని భావం.

1. పడ్వాదులు పరంగా ఉన్నపుడు ముపర్ణంలోపిస్తుంది కాబట్టి కార్య కారణాల్ని బట్టి దీన్ని ముపర్ణలోప సంధి, పడ్వాది సంధి అని వ్యవహరిస్తారు. పడ్వాదులు తప్ప మిగతా క్రియలు చెందు పొందు కలుగు మొ॥ పరంగా ఉన్నా ఈ లోపకార్యం కలుగదు.
భయము + పడు = భయపడు
భ్రమము + పడి = భ్రమపడి
కర్త్రర్థానికి భంగం కల్గినపుడు ఇది లోపించదు
గజము పడియె ॥ గజ పడియె అని కాదు

2. ఆమ్రేడితం పరంగా ఉన్నపుడు విభక్తికి, ఇంచుక, నాడు మొదలైన వాటిలోని అంతిమాక్షరానికి లోపకార్యం కల్గుతుంది.
ఊరన్ + ఊరన్ = ఊరూరన్
ఇంచుక + ఇంచుక = ఇంచు + ఇంచుక = ఇంచించుక
అప్పటికిన్ + అప్పటికిన్ = అప్పటి + అప్పటికిన్ = అప్పటప్పటికిన్

3. మధ్యమ పురుష ముపర్ణకానికి హల్లు పరంగా ఉన్నా ఆ ముపర్ణకం అవసానంలో చివరకు ఉన్నా లోపకార్యం వైకల్పికంగా కల్గుతుంది.
చూడుము + నన్ను = చూడునన్ను
ఇటు + చూడుము = ఇటు చూడు (అవసానం)
(అవసానం = చివర వాక్యంచివర అని తాత్పర్యం)

4. సమాసంలోని, అవసానంలోని, సరళ స్థిరాలు పరంగా ఉన్నా గానీ ద్రుతం లోపిస్తుంటుంది.
ఎల్లన్ + కలుషములు = ఎల్లకలుషములు
వాడువచ్చెన్ = వాడువచ్చె
వచ్చెను గోవులు = వచ్చెగోవులు
మెఱసెను ఖడ్గము = మెఱసె ఖడ్గము

5. సమాసం 'వృత్తి' లో అది, అవి శబ్దాల హ్రస్వ అకారానికి లోపం బహుళం
నా + అది = నాది
కాపు + అది = కాపుది
చేసెడి + అది = చేసెడిది మొ॥
వీటికి లోప సంధులుగా కన్న పడ్వాది, ఆమ్రేడిత, ద్రుత, సంధికార్యాలు గానే గుర్తింపు ఎక్కువ

### 7.4.4 ఇతర సంధులు

**1. అనుకరణ సంధి** : సంస్కృత పదాల్ని, వాక్యాల్ని అనుకరించడాన్ని తెలిపే 'అను' అనేది పరమయ్యేటపుడు కల్గేకార్యాలకు 'అనుకరణ సంధి' అని పేరు.



BRAOU

గౌరమాంబ, సీతామ్మవారు మొదలైన తెలుగు పదాల్లో సవర్ణదీర్ఘసంధి ప్రవర్తించింది. 'తెప్పోత్సవం' వంటి తెలుగులో గుణ సంధి రూపాలు.

'నావి (నా + అవి), వచ్చెడివి (వచ్చెడి + అవి), చంటిది (చంటి + అది), దాసీది (దాసే/దాసి + అది = దాసీది, దాసిది) అనే రూపాలు 'పూర్వ రూప సంధి' రూపాలని కొందరు పేర్కొన్నారు.

పదాంతంలోని ఏ ఓ లకు అచ్చుపరంగా ఉంటే పూర్వ రూపం రావడం సంస్కృత పూర్వ రూప సంధి' లక్షణం. తెలుగులో పూర్వా పరాచ్చుల్లో పూర్వాచ్చు ఉండే సామ్యాన్ని బట్టి 'పూర్వ రూప సంధి' అన్నారు. మరికొంత మంది వృత్తిలోని అత్తులోప విధిగా పేర్కొన్నారు.

### 7.4.6 సంధి దోషాలు

సంధి దోషాలు నాల్గు రకాలు. అవి విసంధి, మహావిసంధి, కుసంధి, దుస్సంధి అనేవి

సంధిని పాటించక పోవడం విసంధి పొల్లులతో అచ్చులకు సంధి కూర్చక పోవడం మహావిసంధి. సంధి చేయ వీలుకాని చోట సంధి కూర్చడం కుసంధి. ద్రుత ద్విత్వ సంధిని చేయడం దుస్సంధి. (సర్వమున్ + అతని = సర్వమున్నతని)

సంస్కృతంలో వాక్యంలో సంధి వివక్షాధీనం. తెలుగులో వాక్యావసానంలో సంధి వివక్షాధీనం. వాక్యమధ్యంలో సంధి లేమి దోషం.

ఇవి వ్యాకరణ సంప్రదాయంలో సంధి దోషవిధాయకాలు

కాని మాట్లాడే మాదిరిగా రాసే ఈనాటి వచనరచనల్లోని 'తెలివుంటే, అక్కడిగింది, ఒక పుత్తరం, చెయెత్తి' వంటి అర్థ బేధకమైన అనుచిత విభాగానికి అస్కారమిచ్చే సంధి రూపాల్లో విసంధిని పాటించడం ఉత్తమం, అలాగని అన్నిటిలో సంధిని పాటించక నిలిపిరాయడం తెలుగు భాషా పద్ధతి కాదు.

BRAOU

## 7.5 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

- పరరూపత్వం, పొందడం, పొందకపోవడమే తెలుగు సంధి లక్షణం.
- ఉచ్చారణ సౌకర్యం, అర్థస్ఫురణ, శ్రుతిహితం సంధికి ప్రధాన గుణాలు
- తెలుగులో సంధి జరిగిన వాటికన్న జరుగని రూపాలే ఎక్కువ. సంధి జరిగినవి. వ్యస్తంలోనూ సంధి కల్గుతుంది.
- తెలుగులో అ, ఇ, ఉ అనే అచ్చులకే సంధి తఱచుగా జరుగుతుంది. దీర్ఘాచ్చులకు (ఆమ్రేడితం పరంగా ఉన్నపుడు తప్ప) ఎ, ఒ లకు సంధి లేదు.
- కార్యపరంగా లోపసంధులని పేరే గాని వాటికి పడ్వాది, ఆమ్రేడిత ద్రుత సంధి కార్యాలనే వ్యవహారమే ఎక్కువ.
- స్వరసంధులతో పాటు వర్ణలోపాగమాదేశాదికార్యాలకు తెలుగులో సంధులనే వ్యవహారం ఉంది.
- ప్రకృతి భావం తెలుగు భాషా సహజం కాదు.

## 7.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I) ఈ కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 40 పంక్తుల్లో సమాధానాలు రాయండి

1. తెలుగులో సంధి జరుగని రూపాలను కూర్చి వివరించండి
2. సమాసపదాల్లోని సంధి కార్యాల్ని విశదపరచండి

సూత్రాలనే వ్యవహరిస్తారు.

ఈ పర రూపనియమం 'శకం ధ్వాదిషుటేః పర రూపం వాచ్యం' అని పరరుచినాటికే ఉంది. ఇది సంస్కృత భాషలో సకృత్తుగా తెలుగు భాష లో నియతంగా ఉంది. పర రూపనియమం తెలుగులో కొత్తగా ఏర్పడింది కాదు. దీన్ని అప్పకవీయం "స్వరసంధి" (5-38) లక్షణంగా పేర్కొంది.

BRAOU

## 8.2 సమాస నిర్వచనం

సమసనం సమాసః అని వ్యుత్పత్తి. సమ్ అనేది ఉపసర్గ. అస్ క్షేపణే అనే ధాతువుకు భావార్థంలో ఘఞ్ ప్రత్యయం చేరిస్తే సమాసపదం ఏర్పడుతుంది. సమ్యక్ అస్యంతే పదాని అస్మిన్నితి సమాసః అని వ్యుత్పత్తి. చక్కగా పదాలు దీంట్లో కూర్చబడి ఉంటాయి. కాబట్టి సమాసం అని పేరు. సమ్ లెస్సగా అస్ = ఉండడం, కలసి పోవడం అని అర్థం.

మొదలి పదంబు విభక్తులంబుచ్చి మీఁది పదంబులతోఁడు సమ్యక్సంసక్తం బగుటంచేసి సమాసంబులయ్యె అని ఆంధ్ర భాషా భూషణం నిర్వచించింది. ఆం.శ.చిం. దీన్ని నిర్వచింపలేదు. బాలవ్యాకరణం, పాణినీయ సూత్రపు ఆంధ్రీకరణగా నిర్వచించింది. 'సమర్థః పదవిధిః' పాణినీయసూత్రం. 'సమర్థంబు లగు పదంబు లేక పదంబగుట సమాసంబు' అనేది బాలవ్యాకరణ నిర్వచనం. సమ్+అర్థం = సమర్థం అంటే ఏకార్థం అని అర్థం. కార్యోత్పాద్యయోగ్యం అని భావం. ఏకీభూతమైన అర్థం అని భావం. సబద్ధః అర్థ ః అనే నిర్వచనం ప్రకారం పరస్పరాపేక్షగలది అని అర్థం. ఏకీభూతమైన అర్థాన్ని బోధించే పదాలకు సమాసాదులు ప్రవర్తిస్తాయని భావం. సంయోగదశయందు కలిగే విభక్తి లోపాత్మక పదస్వరూప సంగ్రహం సమాసం అని ప్రౌఢ వ్యాకర్త నిర్వచనం సమాసానికి ప్రాకృతంలో 'స' అని సంజ్ఞ.

సంధిలోనూ పదాలు కలసి పోయినా అర్థభేదం కల్గించవు. సమాసంలో అర్థభేదం కల్గిస్తాయి. అర్థం ద్వారా అన్వయం ఉంటుంది సమాసంలో అర్థవత్సమాసః.

సమర్థవచనాన్ని ఏకార్థం చెప్పడాన్ని సామర్థ్యం అంటారు. ఇది రెండు రకాలు 1. పృథగ్భూతంబులగు నర్థంబుల కేకార్థంబునందు వృత్తి సామర్థ్యము. దీన్ని 'వ్యపేక్షారూప సామర్థ్యం' అని అంటారు.

విశిష్టా అపేక్షా వ్యపేక్ష అవుతుంది. సమాసంలోని పదాలకు వాటి అర్థం కల్గిఉన్నా ఆకాంక్షాదుల వలన ఒక దానితో ఒకదానికి కల్గే అన్వయాన్ని వ్యపేక్షా రూపసామర్థ్యం అంటారు. ఇదే తెలుగులో ఎక్కువగా అనుసరించ బడే ముఖ్య లక్షణం.

2. పృథక్ప్రసిద్ధార్థాలైన పదాల కేకార్థంలో వృత్తి సామర్థ్యం, దీన్ని ఏకార్థీభావ సామర్థ్యం అంటారు. ప్రక్రియదశలోనే ఇది వర్తిస్తుంది. ప్రత్యేకార్థంగల పదాలకు సముదాయ శక్తి ఏకార్థాన్ని ఆపాదిస్తుంది. నిష్పత్తి ప్రక్రియకి తెలుగులో అంత ప్రాముఖ్యంలేదు.

**అభ్యాసం - 1**

1. సమాసం అంటే ఏమిటో వివరించండి ?

## 8.3 సమాస నిర్మాణం

ప్రతి సమాసానికి పూర్వోత్తర పదాలుంటాయి. సమాసంలోని మొదటి పదాన్ని 'పూర్వపదం' అంటారు.

BRAOU

### 8.4.1.3. మిశ్ర సమాసాలు :

సంస్కృత + తెలుగు, అన్యదేశ్య పదాలు కలసి ఏర్పడే సమాసాన్ని 'మిశ్రసమాసం' అంటారు.

ఉదా: చెఱువు నుదకం

దినవెచ్చం మొ॥

కేవలం సంస్కృతశబ్దం వికృతి (తెలుగు) శబ్దంతో సమసించడం తెలుగు భాషా సహజం కాదు. ఇలాంటి వాటిని దుష్ట సమాసాలు, వైరి సమాసాలు గ్రామ్య సమాసాలు అంటారు. ఉదా: అల్పదండు అనేక మాఱులు, పద్మాకర తావి మొ॥ జీవగఱ్ఱ ప్రాణ గొడ్డము మొదలైన సమాసాలు మహా కవి ప్రయుక్తాలు కాబట్టి గ్రాహ్యాలు అన్నారు.

అభ్యాసం - 2

ఆచ్ఛిక సమాసాల గురించి రాయండి

## 8.5 పదార్థ ప్రాధాన్య సమాసాలు

ఈ సమాసాల్లో ఒక పదం యొక్క అర్థం ప్రధానంగా కలని ఉన్నాయి. రెండు పదాల అర్థాలూ ప్రధానంగా కలవీ ఉన్నాయి. అర్థ ప్రాధాన్యాన్ని బట్టి ఏ సమాసానికి ఆ సమాసానికి పద నిర్ణయం ఉంటుంది. ఈ పదనిర్ణయాన్ని బట్టే సమాసం ఏర్పడుతుంది. పూర్వోత్తర పదాలకుండే భిన్న సంబంధాల్ని బట్టి సమాస భేదాలు కల్గుతుంటాయి. వీటిల్లో సంస్కృత పదాలకుండే భిన్న సంబంధాల్ని బట్టి సమాసభేదాలు కల్గుతుంటాయి.

వీటిల్లో సంస్కృత వ్యాకరణ మర్యాదల్ని అనువర్తింప చేసుకున్న విశేష సమాసాలు కొన్ని, సంస్కృత లక్షణం పట్టని సమాసాలు కొన్ని, విశేష సమాసాల్లో ఏక పదార్థ ప్రాధాన్యంగల సమాసాలు మూడు, ఉభయ పదార్థ ప్రాధాన్యంగల సమాసం ఒకటి.

### 8.5.1 ఏక పదార్థ ప్రాధాన్య సమాసాలు

ఇవి మూడు రకాలు (1) అవ్యయీ భావ సమాసం (2) తత్పురుష సమాసం (3) బహువ్రీహి సమాసం

**1. అవ్యయీభావ సమాసం :** పూర్వ పదార్థం ప్రాధాన్యంగా గల సమాసం. అంటే పూర్వ పదం యొక్క అర్థం క్రియతో అన్వయిస్తుందని భావం

ఉదా : పెడతల, (తల యొక్క పెడ భాగం )

అరగన్ను - (కన్ను యొక్క అరభాగం )

పూర్వ పదార్థం ఉత్తర పదార్థ భాగం అవుతుంది కాబట్టి దీన్ని 'ఏకదేశసమాసం' అనీ అంటారు దీన్ని 'సమానాధికరణ తత్పురుష' గా పేర్కొన్నారు

అచ్చికపదాల్లో అవ్యయపూర్వ పదసమాసాలు లేవు కాబట్టి ఈ సమాసాన్ని కొంతమంది సమాస భేదంగా పరిగణించరు.

**2. తత్పురుష సమాసం :** తస్య పురుషః తత్పురుషః అని వ్యుత్పత్తి వానికి చెందిన పురుషుడని అర్థం. కనుక ఇది అన్వర్థమైన సమాస సంజ్ఞ కాదు. ఇది ఉత్తర పదార్థం ప్రధానంగా గల సమాసం. అవిధమైన ఒక సమాసాన్నే పేరుగా. 

రాజు అనే విశేష్యం మంచి అనే విశేషణంతో సమసించింది కనుక కర్మ ధారయ సమాసం. ఈ సమాసంలో త్రిక ( అ - ఈ - ఏ అనే సర్వనామాలు ) స్త్రీ సమ, ముగంత, ధాతుజ విశేషణాలు, పూర్వపదంగా ఉంటాయి. అచందం, వాడి మాట, బెడిదపుటడిదం, మడిసెడుదడుములు తమ్ముగుజ్జులు మొ॥

ఈ ఉదాహరణల్లో ఒక పదం విశేషణం మరొక పదం విశేష్యంగా ఉండడం స్పష్టంగా ఉంది. సమాసంలో విశేషణ విశేష్య పదాల తీరును బట్టి ఆ 'కర్మధారయంగా' పిల్వబడింది. విశేషణం పూర్వపదంగా ఉంటే విశేషణ పూర్వ పద కర్మధారయం, విశేషణం ఉత్తర పదంగా ఉంటే విశేషణ ఉత్తర పదకర్మధారయం, విశేష్యం, పూర్వ పద కర్మధారయ, ఉత్తర పదంగా ఉంటే విశ్లేష్య ఉత్తరపద కర్మధారయం అవుతుంది. రెండూ విశేషణ పదాలే ఉంటే విశేషణోభయ పద కర్మధారయం అవుతుంది.

విశేషణం సంఖ్యా రూపంలో ఉంటే దాన్ని 'ద్విగుసమాసం' అంటారు. 'సంఖ్యా పూర్వోద్విగుః' - 'సంఖ్యా పూర్వంబు ద్విగువు' అని నిర్వచనం. ద్విగువు అంటే రెండు గోవులు అని సామాన్యార్థం ఉదా : ముజ్జగములు, నలుదెసలు, నల్దిక్కులు మొదలైన వాటిల్లో ఇది మిశ్రద్విగువు. ఈ మిశ్రద్విగువు ఏకవచనంలో ఉంటుందని (ముమ్మూహుర్తం) కొందరు బహువచనంలో ఉంటుందని కొందరి వాదం.

సంస్కృత లక్షణం పట్టని సమాసాలు : (1) ఉపమానపూర్వపద కర్మధారయం. చిగురు కేలు, జుంటిమోవి అనే కర్మధారయ సమాసాల్లో పూర్వపదం ఉపమానం. ఉపమానం ఉత్తరపదంగా ఉంటే ఉపమానోత్తర పద కర్మధారయం. ఉదా: ముఖ పద్మము, చరణకమలములు, దీన్నిఉపమిత సమాసం అని కొంతమంది పేర్కొంటారు.

సంజ్ఞావాచకం పూర్వపదంగా ఉండే సంభావనా పూర్వ పద కర్మధారయంగా, అవధారణార్థంగల పదం పూర్వపదంగా ఉంటే అవధారణ పూర్వ పద కర్మధారయం అని మరికొన్ని భేదాలు ఈ సమాసంలో ఏర్పడ్డాయి.

ఈ సమాసాన్ని ఆశ్రయించుకుని రుగాగమ (పేదరాలు) టుగాగమ (చెక్కుటద్దం). ని, టి వర్ణాలు వర్ణాగమ = (తెల్లని కోక = తెల్లటి కోక) అర్థ స్పష్టత కోసం 'అట్టి' అనేపదం (వచ్చినట్టిరాముడు) = పజ్ పవర్ణాదేశాది నాపచేను కనుపపులు) కార్యాలు కలుగుతూ ఉంటాయి. (నాము + చేను = నాపచేను కనుము + పులు = కనుపపులు)

ఈ సమాసంలో మధ్యమ పదంలోపం వస్తుంటుంది. గాజుల సెట్టి ( గాజులమ్మే సెట్టి) పిల్లలతల్లి (పిల్లలు కల తల్లి) మొ॥. ఈ సమానాధికరణ సమాసంలో ఒకొకసారి విభక్తిలోపించదు. కావలుడు రావణుడు అనే శబ్దాలు సమసిస్తే పదంలోని భాగం అయిన 'డు' ప్రత్యయం లోపించవలసి వస్తుంది. ఇది తెలుగు తత్వానికి తగనిది.

ఈ సమానాధికరణ సమాసంలో 'విశేషణ విశేష్యభావం' స్పష్టంగా ఉంటుంది. తత్పురుషలో ఉండదు. కనకనే రెంటిని విడివిడిగా వ్యవహరించడం జరుగుతుంది.

### 3. బహువ్రీహి

బహు: ఎక్కువైన, వ్రీహి = ధాన్యం కలది (పొలం). ఈ శబ్దార్థం సమాసపరంగా ఇది సార్థకం కాదు. అన్య పదార్థ ప్రధానోబహువ్రీహిః 'అన్య పదార్థ ప్రధానము బహువ్రీహి' అనేవి సంస్కృతాంధ్ర నిర్వచనాలు.

సమాసపదాల అర్థం అప్రధానమై వీటికి సంబంధంలేని మరో పదం యొక్క అర్థాన్ని బోధింపచేసేది బహువ్రీహి సమాసం.

ఈ సమాసంలోని పదాలు రెండూ స్త్రీ సమాలుగానే ఉంటాయి. 'స్త్రీ సమఘటితంబ యొకొ, నొకండు బహువ్రీహి చూపెట్టడు' అనేది సమాస నిర్మాణ సూత్రం ఉదా : చలివెలుగు - (చంద్రుడు)

BRAOU

ద్విపదేతర యోగ ద్వంద్వం, బహుపదేతరేతర యోగద్వంద్వం, ద్విపద సమాహార ద్వంద్వం (ఎరుపు తెలుపువన్నె, తీయపుల్లని పండు మొ॥) బహుపద సమాహారద్వంద్వం (కమ్మని వెచ్చని తెలియోగిరము మొ॥) సమాస భేదాలు సంస్కృత ప్రభావంతో - ఏర్పడినవే

ఏకశేషద్వంద్వం = రెండు పదాలలో చివరిపదం ఒకటే మిగలటం

ఉదాః- మాతృ పితృ - పితరులు

ఈ పాఠంలోని ఈ సమాసానుశీలనం 'సంస్కృత సమాస విధానాలు ప్రాథమికంగా పదార్థ ప్రాధాన్యంగాను, ఆ తర్వాత నామ మాత్రంగాను, ఆ తర్వాత పరివర్తనమాత్రం గాను తెలుగులోకి ప్రవేశించిన తీరును తెలుపుతుంది. ఒక వైపు సంస్కృత భాషా ప్రభావాన్ని మరో వైపు తెలుగు సమాసపు ప్రత్యేకతను ఇది వెల్లడి చేస్తుంది.

### 8.5.3 ఇతర సమాసాలు

రూపక, మతుప్పమాసాలను కొంత మంది పేర్కొన్నారు కాని ప్రాచుర్యం పొందినవి కావు. ఇవి ప్రాచీన సమాసాలే.

రూపకసమాసం : పూర్వ పదార్థం పై ఉత్తర పదార్థ ధర్మారోపణం జరిగిందాన్ని రూపక సమాసం అంటారు.

ఉదా : - మోముచందురుడు, సంసారసాగరం (మోము అనే చందురుడు, సంసారం అనే సాగరం)

**అభ్యాసం - 3**

ద్వంద్వ సమాసం గురించి రాయండి

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 8.6 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

- పూర్వోత్తర పదాల్లో క్రియతో అన్వయించే పదాన్ని సమాస నిరూపణంలో 'ప్రాధాన్యం' అంటారు. ఈ పదాల్లోని భాషా ప్రాధాన్యాన్ని బట్టి, అర్థ ప్రాధాన్యాన్ని బట్టి సమాస భేదాలు ఏర్పడ్తుంటాయి.
- తత్పురుష, ద్విగువు, బహువ్రీహి సమాసాలు సార్థకాలు కావు
- పూర్వపద నిర్దేశిత విభక్తితో వ్యవహరించే సమాసం వ్యధికరణ తత్పురుష. ఇది భిన్నాశ్రితమైన పదాలతో ఉంటుంది.
- విశేషణ విశేష్య భావం స్పష్టంగా ఉండేది సమానాధికరణం. లేనిది వ్యధికరణం
- విభక్తిలోపించే సమాసాన్ని లుక్సమాసములంటారు. లోపించని సమాసాన్ని అలుక్స మాసం అంటారు
- తెలుగు సమాసాలు కర్మధారయానికి చెందినవి. ఇవి 8 విధాలు
- సమాసాంతంలో జరిగే ఆగమాదేశ నిపాత కార్యాల్ని 'సమాసాంతకార్యాలంటారు'
- సమాసాశ్రయంగా కలిగే లోప ఆగమాదేశాది కార్య విధానాన్ని సమాశ్రయ విధులంటారు
- కేవలం సంస్కృత పదం వికృతి పదంతో సమసిస్తే దాన్ని 'వైరిసమాసం' అంటారు
- భావసంక్షిప్తత, శబ్ద సౌందర్యం, సమాసాల ప్రయోజనం.



BRAOU

# భాగం - 9 తెలుగులో కృత్తద్ధితలు

విషయక్రమం

9.0 ఉద్దేశం
9.1 ప్రవేశిక
9.2. కృత్తద్ధితల నిర్వచనాలు
అభ్యాసం - 1
9.3 కృత్ప్రత్యయాలు
9.3.1 కార్య, అర్థ పరమైన విశేషాలు
9.3.2 కృత్ప్రత్యయ విశేషాంశాలు
9.3.3 సాంస్కృతిక కృత్ప్రత్యయాలు
9.4 తద్ధిత ప్రత్యయాలు
9.4.1 భావార్థ ప్రత్యయాలు
9.4.2 స్వార్థ ప్రత్యయాలు
9.4.3 మతుబర్థ ప్రత్యయాలు
9.4.4 మానార్థకాది ప్రత్యయాలు
9.4.5 సాంస్కృతిక తద్ధిత ప్రత్యయాలు
అభ్యాసం - 2
9.5 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం
9.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
అభ్యాసాలకు జవాబులు

BRAOU

## 9.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తర్వాత కింది అంశాల్ని మీరు వివరించగల్గుతారు :

- కృత్తద్ధితల నిర్వచనాలు
- కృత్తద్ధితలకు గల వ్యత్యాసాలు
- ఆయా ప్రత్యయాల చేరికవల్ల కలిగే శబ్దలాఘవం
- కృత్తద్ధిత ప్రత్యయాల వల్ల కలిగే అర్థాలు

## 9.1 ప్రవేశిక

ధాతువులపై చేరే ప్రత్యయాన్ని కృతప్రత్యయాలంటారు. నామవాచకాల మీద వాటి విశేషణాల మీద చేరే ప్రత్యయాల్ని 'తద్ధితప్రత్యయాలంటారు' కృతత్థిత సమాసాశ్చ' అనే నియమాన్ని బట్టి కృదంత, తద్ధితాంతాలు ప్రాతిపదికలవుతాయి వీటి మీద ప్రథమాది విభక్తులు చేర్తుంటాయి. 'కృత్తద్ధిత రూప పదోద్దేశకమై విధి ఏకార్థీభావద్యోతకమైన వ్యాపారానికి ఆశ్రయమైతే వాటిని కృద్వృత్తి తద్ధిత వృత్తి అంటారు. విపులార్థాన్ని లఘు మార్గంలో తెలిపే విధానాన్ని వృత్తి అంటారు. లఘ్వర్థం కల్గించడమే కృత్తద్ధితల ప్రయోజనం. ఇలాంటి లఘ్వర్థాల కోసమే,

అడకువ) ఆడ్వాదులకు 'ట' వర్ణకం ( అడు + ట = ఆట ) అవులించులోనగువానికి తవర్ణకం (అవులించు+త = అవలింత ) తిరియ్యాదులకు 'ప' వర్ణకం (తిరియు+ప+తిరిపు) మాయ్యాదులకు 'పు' వర్ణకం (మాయు+పు = మాపు) అంజ్వాదులకు ఇక వర్ణకం (నమ్ము + ఇక = నమ్మిక) మాన్వాదులకు 'వు' వర్ణకం (కాచు + వు = కావు) వీటన్నింటిలో ధాత్వంతవర్ణానికి లోపం కల్గింది. అప్పాదులకు నబ్ (అప్ప+న = అప్పన) ఏల్వాదులకి 'బడి' వర్ణకం (ఏలు + బడి = ఏలుబడి) చేర్వాదులకు 'గడ' వర్ణకం (చేరుగడ, పన్నుగడ), కోర్వాదులకు 'ఇకి' (కోరు+ఇకి = కోరికి) వర్ణకం, గీఱ్వాదులకు 'అ'వర్ణకం (గీఱు+ అ = గీఱ) మాఱ్వాదులకు 'అక' వర్ణకం. (అద్దు + అక = అద్దకం) ఆఱ్వాదులకు 'డు' వర్ణకం (ఆఱుడు) అడుక్వాదులకు 'ఉ' వర్ణకం (అడుకు+ఉ = అడుకు) మొదలైనవి.

ఇంకా ఇడి (తోపిడి) మతి (దిగుమతి) వలి (కావలి) ఎన (ఈర్పెన) అవ (చొరవ) అరం (దాపరం) అమి (కూటమి) ఇంత (వెక్కిరింత) తల / దల (ఒప్పుదల) ఇత (పొగిడిత) అన (వర్ధన) ఇద (తప్పిదం) బాటు (నగుబాటు) మొదలైన ప్రత్యయాలు కృత్ప్రత్యయాలే ఆధునికాంధ్రవ్యాకృతులు వీటిని పేర్కొన్నాయి.

### 9.3.1 కార్య, అర్థపరమైన విశేషాలు

పైన పేర్కొన్న కృత్ప్రత్యయాల్లోని కార్యపరమైన విశేషాలు : కగతపవ ఇమి అనే కృత్ప్రత్యయాలకు కల్గదు.

అలుగు+ క = అలుక (గవర్ణలోపించింది )

అలుగు + కజ్ = అలుగక (వర్ణం లోపించనిది)

ఆగమకార్యం = చేరుగడ, ఏలుబడి, అప్పన, నగుబాటు మొ॥

సంధికార్యం = నమ్మిక, కోరిక, అద్దకం మొద॥

అర్థవిశేషాలు : కర్తృ కర్మ భావాది విశేషార్థాల్లో నామవాచక కృత్ప్రత్యయం (ట) కేవలం భావార్థంలోనే విహితమైనది.,

ట :- ఉదా : ఆడు + ట = ఆట = కర్మార్థం = క్రీడ అని అర్థం

- అడు + ట = అడుట = భావార్థం = క్రీడించుట అని అర్థం

- ఊరు + ట = ఊట కర్త్రర్థం

- వేసరు+ ట = వేసట భావార్థం

| | | | |
|---|---|---|---|
| ఇక : | ఏలు + ఇక = ఏలిక | = కర్త్రర్థం | = పాలకుడు |
| | కోరు + ఇక = కోరిక | = కర్మార్థం | = కోరబడింది |
| | ఆడు + ఇక = ఆడిక | = భావార్థం | = నింద |
| | కోరు + ఇక = కోరిక | = భావార్థం | = వాంఛ |

ఇలా ఒకే ప్రత్యయం చేరిన ధాతు రూపాలకు కలిగే విభిన్నార్థాన్ని మహాజన వ్యవహారానుసారంగా గ్రహించుకోవాలి

### 9.3.2 కృత్ప్రత్యయ విశేషాంశాలు

1. ఒకే ధాతువు మీద విభిన్న ప్రత్యయాలు చేరి కృదంత రూపాలు ఏర్పడడం

ఉదా :

కాను -క= కానుక

ఇక - = కానిక

వు = కానువు

### 9.3.3. సాంస్కృతిక కృత్ప్రత్యయాలు

సంస్కృతంలోని అనట్, అ, న, తి, అ అనే కృత్ప్రత్యయాలు చేరిన శబ్దాలు తత్సమాలుగా తెలుగులో వ్యవహరించబడ్తున్నాయి.

ఉదా : పఠన, శయన - భయ, నిద్రా, యత్న, స్వప్న, నీలి, ఉక్తి - భిక్ష, రుష మొ॥

ఇంకా ధాతువు మీద చేరిన త, తవ్య, య అనే ప్రత్యయాల చేరిక గల కృదంతాలు కృత, కర్తవ్య, కార్య అనే విశేషణాలుగా మారుతుంటాయి.

## 9.4 తద్ధిత ప్రత్యయాలు

'తన' వర్ణకం కల్గే భావార్థంలో 'ఇక' మొదలైన వర్ణకాలు కల్గే స్వార్థంలో కలవాడు, కలది అనే అర్థాలనిచ్చే మతుబర్థంలో, 'బంటి' కొలది వర్ణకాలు కల్గే దఘ్నార్థంలో నామవాచకాలపై వాటి విశేషణాలపై చేరే ప్రత్యయాలు తద్ధిత ప్రత్యయాలు. ఈ పాఠం చదివాక ప్రత్యయాంతాన్ని బట్టి ఆయా శబ్దాలకు తగిన అర్థాన్ని నిర్ధారించుకోగల్గుతారు.

### 9.4.1 భావార్థ ప్రత్యయాలు

BRAOU

- తనవర్ణకం : 'త్వ' అనే సంస్కృత ప్రత్యయార్థంలో వచ్చే తెలుగు తద్ధితప్రత్యయం. తన అనే వర్ణకం, త్వార్థంబనగా భావంబు - ప్రకృతి జన్య బోధంబునందు ప్రకారంబు భావంబు' అని భావార్థం ఇది ' ప్రకృతిజన్య బోధే ప్రకారోభావః' అనే సంస్కృత సూత్రానికి అనువాద రూపం. ప్రకృతి అంటే ప్రాతిపదికం అని అర్థం. ప్రాతిపదికం వల్ల కలిగే అర్థ బోధలో విశేషంగా తోచేది 'భావ' మని అర్థం. 'త్వార్థే తనశ్చవికృతౌ స్యాత్' తన వర్ణకంబు త్వార్థంబు నందగు అనేవి మూల సూత్రాలు.

ఉదా : దొరతనం, సీతతనం - విశేష్యం

సరసపుదనం, తెల్లదనం - విశేషణం

దొరప్రకృతి - దొరలో విశేషంగా తోచే ధర్మం దొరత్వం ఇది భావార్థం. దొరతనంలో 'తనం' విశేష్యం మీద చేరిన త్వార్థం. దొర అనే ప్రాతిపదికకు 'తన' చేరి భావార్థాన్ని కల్గిస్తుంది దీని తత్సమరూపం దొరతనం.

'తిక' వర్ణకం, చిన్న మొదలైన ప్రాతిపదికలకు 'తిక' అనే తద్ధిత ప్రత్యయం కల్గుతుంది. 'చిన్నాదులకు తిక వర్ణకంబగు' అని సూత్రం.

ఉదా: చిన్నతికం, కన్నెతికం

- 'ఇమి' వర్ణకం : పేర్వాదులకు ఇమివర్ణకంబగు

పేరు యొక్క భావం, అనే అర్థంలో పేరు అనే ప్రకృతికి 'ఇమి' అనే తద్ధిత ప్రత్యయం చేరి 'పేరిమి' అనే రూపం ఏర్పడుతుంది.

'న' వర్ణకం : గుణవాచకాలకు 'న' అనే తద్ధితప్రత్యయం చేర్తుంది.

నవర్ణకంబు గుణవచంబు నల్లాదులకగు' అని సూత్రం

ఉదా : నల్లన, పచ్చన

'ఇక' వర్ణకం, అగ్గలాదులకు 'ఇక' వర్ణకం చేరి తద్ధింతం అవుతుంది ఉదా : అగ్గలిక, ఒమ్మిక

ఈ భావార్థంలో ఈ ప్రత్యయాలు కల్గినపుడు 'తన' వర్ణకం కల్గుతుంది. చిన్నతనం, నల్లదనం, అగలంపు

ఆడి : ఇది బహువచనాంతాల మీద వచ్చే ప్రత్యయం

ఛన్నెలాడి, చిన్నెలాడి, వన్నెలు కల స్త్రీ అని అర్థం

## 9.4.4 మానార్థకాది ప్రత్యయాలు

అ. పరిమాణం / కొలతను తెలిపే శబ్దాలకు 'ఎడు' ప్రత్యయం చేర్తుంది. అందువల్ల వీటిని పరిమాణార్థకాలు, మానార్థకాలు అని వ్యవహరిస్తారు.

ఉదా : తూమెడు మూరెడు మొ॥

తూము పరిమాణంగల ద్రవ్యాన్ని తెలిపేది కనక దీనికి 'ఎడు' ప్రత్యయం చేరింది.

ఆ. సంస్కృతంలోని 'దఘ్నచ్' అనే ప్రత్యయార్థంలో అంటే ప్రమాణార్థంలో వచ్చే ప్రత్యయాలు 'బంటి, కొలది' అనేవి.

మోకాలిబంటి = మోకాలి లోతు కలది అని అర్థం. ఈ ప్రత్యయం తత్సమపదాల మీదా కన్పడ్తుంది. కటిబంటి మొ॥

ఇంకా తాచ్ఛీల్యార్థంలో మారి (మాటలమారి) పోతు (పొగరుబోతు) అనేవి, మతుబర్థంలో అ (అడప) అము (పెండ్లాము) అనేవి తద్ధితప్రత్యయాలే.,

దాసు (పేకాటదాసు) గొండి ( లంచగొండి) గిరి (దాదాగిరి, మాష్టరు గిరి) కోరు (దగాకోరు) మొదలైనవి అన్యదేశ్యాలకు చెందిన నవీన తద్ధిత ప్రత్యయాలు.

## 9.4.5. సాంస్కృతిక తద్ధిత ప్రత్యయాలు

అపత్యార్థం గోత్రార్థం, భావార్థం, స్వార్థం సంబంధార్థం, మతుబర్థాదుల్లో వచ్చే ఇ, ఆయన, య, అ, ఇ, క, ఇ, మత్ మొదలైన ప్రత్యయాలు తెలుగులో చేరినవి తక్కువ. కాని ప్రాచుర్యార్థంలోని మయట్ ప్రత్యయం, భావార్థంలోని తత్ప్రత్యయాల రూపాలు తెలుగులో కన్పిస్తుంటాయి.

తనమయం, నీళ్లమయం, మానవత్వం, దానవత్వం మొ॥

తద్ధితలు తెలిసినవాడే వైయాకరణుడనీ, తెలియనవాడు మూఢుడు అనే ఆర్యోక్తి వీటి ప్రాశస్త్యాన్ని తెలియ చేస్తుంది. అర్థ బోధకంలో ఈ ప్రత్యయాలు ప్రధానమైనవి.

**అభ్యాసం - 2**

మతుబర్థ ప్రత్యయాలను గూర్చి వివరించండి.

## 9.5 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

- ధాతువుల మీద (అచ్చతెలుగు / తత్సమ) చేరే వికృత్తులు. నామవాచకాలమీద చేరేవి తద్ధితలు. ఇవి అంతంగా గలవి కృదంతాలు తద్ధితాంతాలు.

BRAOU

ఇడి : 'లేనివాడు' అనే అర్థంలో ముక్కు మొదలైన వాటికి చేరే వర్ణకం. ముక్కిడి, ముక్కు లేనివాడని అర్థం.
ఆ : వగ మొదలైనవానికి చేరే ప్రత్యయం
వగలాడు, చిన్నెలాడు
ఇంకా దారు (వ్యవసాయదారు) వాలా (జట్కావాలా) మొదలైనవి మతుబర్థక ప్రత్యయాలే.

ఆ. స్త్రీత్వ ప్రత్యయాలు :
కత్తె / కత్తియ : ఆలుకత్తియ, బేరకత్తియ సొగసుకత్తె

BRAOU

ఇది సంస్కృత సిద్ధ సంజ్ఞ. సంస్కృతంలో క్రియకు 'ఆఖ్యాతమ్' అనే నామాంతరం ఉంది.

'క్రియా ధాతుః' అని ఆం. శం చిం తెలుగులో క్రియ, ధాతువు పాక్షికంగా పర్యాయపదాలు. ధాతువు అంటే క్రియా మూలరూపం. ఇది ప్రత్యయం చేరనిది. ప్రయోగార్హం కానిది. ప్రత్యయాలు చేరినది క్రియాపదం.

తెలుగులో ధాతువులను ఉదంతాలుగ స్వీకరించడం సంప్రదాయం. ఇవే ఒకొకసారి అర్థవంతాలైన క్రియా రూపాలుగానూ వ్యవహరించబడ్డాయి. కొట్టు, తిను, విను, పడు, చెప్పు, ఆడు, రా, పో, తే మొ॥ వీటి చివర క్రియా ప్రత్యయాలు చేరి క్రియాపదాలు ఏర్పడుతుంటాయి. అందువల్ల తెలుగులో క్రియా రూప విధానంలో 'ధాతువు' అధికారం పొందింది. అధికార సూత్రంఅంటే ఒక చోట నియమితమై అర్థబోధక శక్తితో తర్వాతి సూత్రాల్లోకి అనువర్తించి సంపూర్ణార్థ బోధను కల్గించేది అని అర్థం.

## 10.3 క్రియా స్వరూప నిరూపణం

నిఉదంత ధాతువు మీద చేరే కార్య విధానాలను బట్టి ఆయా కాలాలు నిర్దేశించడం కేతన కాలం నాటిది కాదు. కేతన సిద్ధ రూపాలతోనే కాలాదులను బోధించాడు. వేటికి వాటికి ప్రత్యయాలను నియమించాడు. 'ప్రయోగమూలమ్ వ్యాకరణమ్' కాబట్టి ప్రయోగాల్లో క్రమానుసారంగా పరిణమిస్తున్న దశలను గుర్తించి ఆ తర్వాతి వ్యాకర్తలు ప్రక్రియా పద్ధతిలో క్రియాపదాలను సిద్ధింపచేశాడు.

కేవలం శాస్త్ర ప్రక్రియ లాఘవం కోసం మార్గ పద్ధతిలో కాలసూచకం గా లట్ఆది సంజ్ఞల్ని కల్పించుకున్నారు. 'కాల' అనే శబ్దంలోని లకారమే ఈ సంజ్ఞకు హేతువు. తెలుగులో ఈలకారాలు ఆరు, వర్తమాన క్రియావర్ణకం = 'లట్', భూత క్రియావర్ణకం = 'లిట్' భావిక్రియావర్ణకం = 'ల్యట్', ఇవి కాల సూచకాలు. అర్థ సాంకర్యం ఉన్న చోట అర్థ బోధక లకారాలను ఆంధ్ర శబ్ద చింతామణి కన్న బాలవ్యాకర్త ఎక్కువ కల్పించాడు. తద్ధర్మాదిక్రియావర్ణకం = 'లాట్' ఆశీశ్శాప సంప్రార్థన విధి క్రియా వర్ణకం 'లూట్' వ్యతిరేక క్రియా వర్ణకం లజి అనే కార్థాలను ఒక లకారంలో ఇమిడ్చిన సూత్రకారుడి సూక్ష్మేక్షికకూ నిదర్శనాలు ఇవి.

సంస్కృతంలోని లకారాదులకు 'తిజ్' ప్రత్యాహార పద్ధతి వలె తెలుగులో ఈ లడాది లకారాలకు 'డుజ్' అనే ప్రత్యాహారంతో క్రియా ప్రత్యయాదుల్ని ఆదేశింపచేయడం తెలుగు వ్యాకరణ సంప్రదాయం. దురు, వురు, నుము అనేవి ఈ ప్రత్యాహారవర్ణాలు. 'లకారంబునకుడుఱురువురును ముజ్గు' అనేది ఈ ప్రత్యాహార సూత్రం. వీటిలో రు - ము లు బహువచనాలు. మిగతావి ఏకవచనాలు.

ఈ ప్రత్యయాలను రెండింటిని కలిపి 'పురుష' అంటారు. ఈ పురుషలు ప్రథమ - మధ్యమ - ఉత్తమ' అని మూడు రకాలు. ఇవి నామ యుష్మదస్మదర్థాల్లో ఉంటాయి.

నామార్థంలో అంటే తనను, ఎదుటి వారిని కాక మిగతావారిని తెల్పునది ప్రథమపురుష వాడు - వారు అనే సర్వనామాల్లోని డు - రు అనేవి ఈ పురుష ప్రత్యయాలు. ఈ పురుష క్రియలు మహత్తు, మహతి, అమహదర్థాల్లో ఉంటాయి.

యుష్మదర్థంలో అంటే ఎదుటి వాడు చేసే పనిని తెలిపేది మధ్యమ పురుష, నీవు - మీరు అనే యుష్మదర్థక సర్వనామాల్లోని వు - రు అనేవి ఈ పురుష ప్రత్యయాలు

అస్మదర్థంలో అంటే తాను చేసే పనిని గూర్చి తెలిపేది ఉత్తమ పురుష. నేను మేము అనే అస్మదర్థక

వండుచున్నాడు

| | |
|---|---|
| వండు+ఉన్న+డు | వండుధాతువుకు 'ఉన్న' అనుబంధం |
| వండు+చు+ఉన్న+డు | ఉన్న పరంగా ఉన్నప్పుడు ధాతువు చివర చు |
| మండు+చు+ఉన్నాడు | 'ఉన్న' అనుబంధానికి డు పరమైనపుడు చివర దీర్ఘం |

| | | ఎ | బి |
|---|---|---|---|
| ప్ర. మ - | మహత్తు | వండుచున్నాడు | వండుచున్నారు |
| | మహతి | వండుచున్నది | వండుచున్నారు |
| | అమహత్తు | వండుచున్నది | వండుచున్నవి |
| మ.ప్ర | | వండుచున్నావు | వండుచున్నారు |
| ఉ.ప్ర | | వండుచున్నాను | వండుచున్నాము |

**కార్యవిశేషాలు :** ఉండు ధాతువు మీద ఉన్నాను బంధం చేరినపుడు ఉండు ధాతువు లోపించి ఉన్నాడు. అనే రూపం ఏర్పడ్తుంది. ఉన్నాడు - ఉన్నారు , ఉన్నది - ఉన్నవి, ఉన్నావు - ఉన్నారు , ఉన్నాను - ఉన్నాము

ధాతుజ విశేషణంలో 'ఉన్న' వర్ణకం పరంగా ఉన్నపుడు ఉండు ధాతువులోపిస్తుంటుంది. ఉండు+ ఉన్న+ వాడు = ఉన్నవాడు తచ్ఛబ్ద (వాండు) వకారంలోపించి ఉన్నాడు అనే రూపం ఏర్పడ్తుంది.

చువర్ణకం పరంగా ఉన్నపుడు అనుధాతువులోని ఉత్వం లోపించిగాని, నుస్థానంలో బిందువుగా గాని వచ్చి కొన్ని క్రియాపదాలు ఏర్పడ్డాయి.

ఉదా : అన్చున్నాడు, అంచున్నాడు

'ఉండడం' అనే అర్థంలో కలుగు ధాతువుకి లట్ పరంగా ఉండే 'కల' ఆదేశం అవుతుంది. ఉదా : కలఁడు - కలరు, కలదు - కలవు, కలవు - కలరు, కలను - కలము మొద॥

వర్తమానార్థంలోపడు అనుబంధ రూపాలు కొట్టబడుచున్నాడు. కొట్టబడుచున్నది మొ॥

## భూత క్రియలు

ముందుండి అప్పటికి లేకుండే క్రియ - అంటే జరిగి పోయిన కాలాన్ని తెల్పేది భూత క్రియ అనిఅర్థం. జరిగిన కాలాన్ని తెలుపుతూ జరుగుతూ ఉన్న కాలంలో లేనిది భూతార్థం. దీనిని 'అతీతార్థం' అనీ అంటారు.

ఈ లకార క్రియల్లో లిడాదేశం అయిన ప్రథమ పురుష ఏకవచనం డుబ్ స్థానంలో 'ఎను' ఆదేశం అవుతుంది. ఉదా: వండెను. (వండు + లిట్, వండు + డుబ్, వండు + ఎను = వండెను) వండడం అనే పని ఇది చెప్పక మునుపే జరిగి ఉంది కనుక ఇది భూతార్థ క్రియ.

ప్రథమ పురుష బహువచన రూపం నుంచి ఉత్తమపురుష బ.వ.దాకా 'వండు' ధాతువుకి 'ఇ' ఆగమంగాను, మధ్యమ పురుషనుంచి 'అ' వర్ణకం కల్గడం, దీని మీది క్రియ విభక్తిలోని ఉకారానికి ఇకారం కల్గడం ఈ లిట్ ప్రక్రియా విశేషాలు మధ్యమపురుషలోని భూతకాల క్రియా రూపాలు ఇవి.

ప్ర. పు వండెను - వండిరి

మ.పు వండితిని - వండితిరి

వండిరి

ఉ.పు వండితిని - వండితిమి

తెలుగులో భూత క్రియను గుర్తింపచేసేవి 'ఎను' ఆదేశం, ఇగాగమం తివర్ణకాలు

**కార్యవిశేషాలు :** అగు, పోవు, ధాతు, భూతార్థ క్రియల ఇగాగమం, 'ఎను' పరంగా ఉన్నపుడు కడ వ్రాలు 'య' కారం

ప్రక్రియ : వండు + ల్రుట్, వండు + కలజీ + ల్రుట్, వండు కలజీ + రు, వండి + ్లరు , వండన్ కల+రు, ద్రుతకార్యాలు వండగలరు అని ఏర్పడ్తుంది. అన్ని ప్రత్యయాలకు ఇదే విధానం. అమహత్తులో 'డుజ్ స్థానంలో 'ను' 'రు' స్థానంలో వుఅనే వాటితో రూపాలు ఏర్పడ్తాయి.

క్రియా ప్రత్యయం కాక సర్వనామం అనుప్రయుక్తమైతే వండగలవాడు. వండలాడు అనే భావిక్రియాజన్య విశేషణ రూపం ఏర్పడ్తుంది. ఈ క్రియలను గుర్తింపచేసే ముఖ్య సంకేతం 'కలజీ' అనుబంధం.

## తద్ధర్మాది క్రియలు

తస్యధాతో: ధర్మః తద్ధర్మః - ధాతువు యొక్క ధర్మం అని సామాన్య అర్థం. తచ్ఛీల సంభావన సాతత్య వర్తమాన భావ్యా శీరాదులుదీని విశేషార్థాలు దీన్ని శాస్త్ర వ్యవహారంలో 'లాట్టు' అంటారు. విభిన్నార్థాల్ని అంతర్గతం చేసుకున్న లకారాల్లో ఒకటి ఇది.

'భూతాద్యర్థత్రయ విలక్షణః తద్ధర్మః' అని బాలసరస్వతీయ నిర్వచనం. వర్తమాన భూత భవిష్యత్తులకంటే విలక్షణమైన అర్థం కల్గింది తద్ధర్మం అని మరో నిర్వచనం. తద్ధర్మక్రియను 'ధర్మక్రియ' అంటారు.

ఉదా: కులాలుడు కుండలు చేయును, కుండలు చేయడం కులాలుడి ధర్మం. తచ్ఛీలం = దాని యొక్క స్వభావం అని అర్థం. ఉదా : అగ్ని జ్వాలలు ఉప్పరం బెగయును, పైకి ఎగయడం మంటల స్వభావం. సంభావన = ఊహ అని అర్థం. ఇపుడు వాడింటనుండును, వాడు ఇంటిలో ఇపుడు ఉండి ఉండవచ్చునని ఊహ. సంప్రశ్నం = సమాధానం అపేక్షింపని ప్రశ్న. ఉదా.: ఉందునా పోదునా సాతత్యం = ఎల్లపుడూ ఉండేది ఉదా : సర్వంబీశ్వరుని యందుండును. వర్తమానం = ఉదా : మేననిపుడుం బులకలు పొడమెడును, గగుర్పాటులు కల్గుతూ ఉన్నాయని భావం. భావి జరుగబోయే దాన్ని తెల్పేది. ఉదా : వాడు తేపు వచ్చును ఇపుడు తేపు అను పదాలు వర్తమాన భావ్యర్థ సూచకాలు ఆశీస్సు = దీవన ఉదా : శుభంబగును మొ॥

ఇవి ప్రథమ పురుష ఏక వచనంలో 'డుజ్' స్థానంలో 'ను' ఆదేశమైన రూపాలు. ఈ 'ను' వర్ణం పరమవుతుంటే ఎడుక్ ఆగమం పొందిన రూపం పొడమెడు మనేది దీనికి ఎడిక్ ఆగమము కల్గుతుంది. పొడమెడిని, వండెడిని అయ్యెడిని మొ॥ పోవు ధాతువుకి ఈ ఆగమాలు పరమైతే కడ వ్రాయికి య కారం కల్గుతుంది. (పోయెడిని)

ఈ లకారంలో ప్రథమ పురుష బహువచనం నుంచి దుగాగమ, ఎదగాగమ రూపాలు ఏర్పడ్తుంటాయి. దుగాగమం పరంగా ఉన్నపుడు 'అను' ధాతువు 'ను' స్థానంలో బిందువు, ఈ బిందువు మాది 'ద' కారానికి డకారం. ఉండు ధాతువులో 'డు' లోపం, దకారం డకారం కల్గిన రూపాలు ఏర్పడ్తూంటాయి.

ఉదా : అందురు, అండురు, ఉందును, ఉందురు, ఉండును పోవు ధాతువు పరంగా ఉన్నప్పుడు 'వు' లోపంకల్గుతుంది. ఉదా : పోదురు, పోవుదురు మొ॥

చువర్ణంతో కూడిన దుగాగమ దకారానికి తకారం వస్తుంటుంది. ఉదా : నిలుచుదురు - నిలుతురు, పోషించుదురు. పోసింతురు సున్నతో కూడి ఉన్నపుడు ఈ తకారం మీది ఉత్వం లోపిస్తుంటుంది.

పోషింతురు - పోషింత్రు - పోషింత్రు మొదలైనవి ఈ లకార విశేష కార్యాలు. కేతన వండును, వండుదురు అనే క్రియారూపాలను భావ్యర్థ క్రియలుగా పేర్కొన్నాడు.

ఈ నాలుగు లకారాల్లో లిట్ లాట్టుల పరంగా వ్యాకర్తల ప్రక్రియా లాఘవానికి ఒకటి రెండు లక్ష్యాలు.



BRAOU

పొదము, పొవదము

తమున్నర్థక అన్నంత రూపాలమీద 'వలయు' మొదలైనవి చేరి విధ్యర్థాన్ని తెలుపుతుంటాయి.

వాజి చూడగావలయు (చూడన్ = తుమున్నర్థము, 'అన్' చివర ఉన్నరూపం)

ఓర్వవలయు మొ॥ ఇవి ఈ లకార కార్య విశేషాలు

## వ్యతిరేక క్రియలు

క్రియా ప్రయోజనానికి అనుకూలం కానిది వ్యతిరేకం. ధాతువు యొక్క అర్థానికి విరుద్ధమైందని దీని భావం. దీనికి వ్యాకరణ శాస్త్ర సంజ్ఞ 'లజీ' ఇది 'జీ' ఇత్తుగా గలది. ఈ ఇత్సంజ్ఞతో తెలుగు వ్యాకర్తలు వ్యతిరేకార్థానికి ప్రత్యేకించి 'అత్వాదేశం' విధించి శాస్త్రత్వం కల్పించారు. దీని మీద ఆయా పురుషల్లో ఆయా విభక్తి ప్రత్యయాలు చేరి వ్యతిరేక క్రియసిద్ధి స్తాయి. ఈ క్రియలు కాలత్రయ బోధకాలు. నిర్దిష్ట కాలాన్ని పురుషల్ని సూచించడానికి ఈ క్రియలపై అగుధాతు క్రియారూపాన్ని చేర్చుతుంటారు.

ఉదా: అది రాదయ్యెను - అవి రావయ్యెను
వారు రారయిరి - మీరు రాయితిరి
మేము రామయితిమి మొ॥
అగు దేరడు

దీనిని 'ప్రతిషిద్ధక్రియ' అనీ అంటారు. సంస్కృతంలో వలె నఙ్ సహాయం విశేషణ విశేష్యాలకు స్వతంత్రంగా క్రియా పదాలకు అత్వాదేశం విధించడం తెలుగు వ్యాకరణ సంప్రదాయవిశేషం. ధాతువు తుది ఉత్వానికి ఈ విధి వర్తిస్తుంది.

1. అత్వా దేశ వ్యతిరేక క్రియలు :

| | | |
|---|---|---|
| ప్ర.పు | వండఁడు వండరు | |
| | వండదు | వండవు |
| మ.పు | వండవు | వండరు |
| ఉ.పు | వండను | వండము |

వండు+ లజి + ప్రత్యయం + అత్వాదేశం అనే క్రమంలో క్రియారూపాలు ఏర్పడ్తాయి.

వ్యతిరేక క్త్వార్థ, భావార్థ, తృవర్ణకార్థ, ప్రార్థనార్థకాల్లో వరుసగా కజి, మిజ్, నజ్, కుజ్ చేరి వండక వండమి, వండని వండకుము అనే రూపాలు ఏర్పడ్డాయి.

2. అత్వాదేశం లేని వ్యతిరేక క్రియలు : లూణ్మధ్యమ పురుష ముడుజ్ లు 'లజి' వ్యతిరేక క్రియా రూపాలు రెంటికీ కలిపి తెలుగు వ్యాకర్తలు 'ముత్తు' అనే సంజ్ఞను కల్పించారు. ఇవి పరంగాఉన్నప్పుడు మూలధాతువుకి భిన్నంగా రా, కా, పో, తే , ఈ లే, నా వంటి ఏకాక్షర వ్యతిరేక రూపాలు ఏర్పడ్తాయి. వీటికి ఆయా క్రియా విభక్తి ప్రత్యయాలు చేరి వ్యతిరేక క్రియలు ఏర్పడుతుంటాయి. అగు దాతువుకి కా, వచ్చు ధాతువుకు రా, పోవు ధాతువుకి పో, తెచ్చు ధాతువుకి తే, ఇచ్చు ధాతువుకు ఈ , అస్త్యర్థంలోకలుగు ధాతువుకి 'లే' అనుధాతువుకి 'నా' అనే విసర్గాదేశమైన క్రియా రూపాలు సిద్ధిస్తాయి.

ఉదా : కాఁడు, రాఁడు, పోఁడు, తేఁడు, ఈఁడు, లేఁడు నాఁడు మొ॥ ఇట్లే మిగతా ప్రత్యయాల్ని రాక రాని, రామ, రాకుము మొ॥ ఆయా వ్యతిరేక రూపాలు

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు | లేఁడు | లేరు | వ్యతిరేకక్త్వార్థం లేక |
| | లేదు | లేవు | " భావార్థం లేమి |
| మ.పు | లేవు | లేరు | " తృవర్ణకార్థం లేని |
| ఉ.పు | లేను | లేము | " ప్రార్థనం - లేకుము మొ॥ |

BRAOU

ధాతువు తుది ఉత్వం అత్వం పొందుతుంది. దీనిని 'అక' ప్రత్యయాంత అవ్యయంగా కొంతమంది పేర్కొంటారు.

## తుమున్నర్థం

సంస్కృతంలో తుమున్ ప్రత్యయం భావార్థకంగా ఉంది. చిన్నయసూరి ఈ అర్థంలో నుజీని విధించి ఆ పేరునే స్వీకరించాడు. ఇది జిత్తుకాబట్టి ధాతువు చివరి ఉత్వానికి అత్వం ప్రాప్తిస్తుంది. ఈ రెంటిని కలిపి దీన్ని 'అన్' అంతంగా గల క్రియగా పేర్కొంటారు. ఇది భావ్యర్థ అసమాపకక్రియ.

ఉదా : చైత్రుండు వండనుబోయెను

వండుట, పోవుట అనేవి భావార్థక క్రియలు, 'పోవుట' అనే ప్రధాన క్రియకు కారణభూతమైంది. వండు ధాతువు దానికి 'నుజి' కలిగి 'వండను' అనే తుమున్నర్థకాన్ని కల్గిస్తుంది.

అగు ధాతును జంత రూపం 'కాను' క్రియావిశేషణాలకు అనుప్రయుక్తమవుతుంది. లెస్సగాను, లెస్సగను మొ॥

## భావలక్షణం

'భావ ప్రధానమ్ అఖ్యాతమ్' భావం అంటే క్రియ మరొక క్రియకు లక్ష్యం అయిన క్రియను 'భావ లక్షణం' అంటారు. అన్యక్రియకు లక్షణ భూతంబగు క్రియ భావలక్షణ క్రియ.

ఉదా : మైత్రుండు వండనతిథి వచ్చెను.

వండడం అనే పనికి లక్షం అతిథి రావడం. వండు ధాతువుకి 'నుజ్' చేరి ఉత్వానికత్వం అయి 'వండన్' అను నుజ్యంత (అన్నంత) అసమాపక క్రియ ఏర్పడుతుంది.

ఈ నుజ్యంత రూపం మీద అగు ధాతునుజ్యంతరూపం 'కాను' విభాషగా అనుప్రయుక్తమ వుతుంది. చూడఁగాను, చూడఁగను; చూడకుము.

BRAOU

## చేదర్థం

సంస్కృతంలోని 'చేత్' అనే అవ్యయం బోధించే అర్థంలో తెలుగులో 'నన్' అనే ప్రత్యయం కల్గినదాన్ని 'చేదర్థం' అంటారు. ఇది భూత భవిష్యదర్థాల్లో ఉంటుంది. ఏని, ఆ, అయినచో,చో అనేవి ఈ చేదర్థ బోధకాలే. 'చేదర్థంబునందు వృత్తంబగు భావలక్షణంబు నందు నవర్ణకము ద్రుతాతంబగు' అని నియమం. ఒక క్రియ ఈ కారణమైన మరొక క్రియ ఉత్పత్తి సందేహంగా ఉండడం అంటే కారణమైన క్రియ అప్పటికి పుట్టనిది చేదర్థం. దీన్ని 'ఇన్నంత' క్రియ అనీ అంటారు.

ఉదా : వానలు కురిసిన బంటలు పండును

పంటలు పండడానికి హేతువు వానలు కురియడం. కారణభూతమైన క్రియ సందిగ్ధంగా ఉంది. కనుక చేదర్థం. వానలు కురిస్తే పంటలు పండుతాయని అర్థం.

'ఉండినను' అనే రూపంలోని చేదర్థనాంతానికి (ఉండిన) 'ఉన్న' అనేది ఆదేశమై 'ఉన్నను' అనే రూపాంతరం కల్గుతుంది.

'అ ఋషీశ్వరుండు వచ్చెనా ఫలించు కార్యములె' అనే వాక్యంలో చేదర్థంతో కూడి ఉన్న భవిష్యత్క్రియ (వచ్చునేని) భూతార్థ క్రియతో ఉంటుంది.

మొ॥

6. తృవర్ణకార్థంలో ఎడి, ఎడు వర్ణకాలు లోపించిన మూలధాతువే సర్వనామం చేరికతో తద్ధర్మార్థకధాతుజ విశేషణం అవుతుంది.

ఉదా : కలుగు వాడు - కలవాడు (కలుగుధాతువుకి కలాదేశరూపం) వండువాడు, చూచువాడు మొ॥

7. వ్యతిరేకార్థకధాతుజవిశేషణం

వ్యతిరేకత త్రర్థంలో 'నిజ' చేరి విశేసణం అవుతుంది. అత్వాదేశం వ్యతిరేక సూచకం వండని వాడు -కొట్టబడనివాడు మొ॥

### 10.4.3. అనుప్రయుక్తధాతు రూపాలు

**1. శబ్ద పల్లవ క్రియలు:**

ధాతువుకి ధాతువుగాని, నామవాచకానికి ధాతువుగాని కూడి భిన్నార్థాన్ని బోధించే క్రియాపదం శబ్దపల్లవం.

పల్లవం వంటి శబ్దంకనక దీనికి 'శబ్దపల్లవం' అని పేరు. పల్లవం అంటే చిగురాకు. అది కొమ్మనుండి పుట్టినా దాని గట్టితనం రంగు చిగురుటాకుకి కల్గక దాని కంటే విలక్షణం అయిన ఎరుపురంగు ఏర్పడినట్లు ధాతువుకి ధాతువు అనుప్రయుక్తమైనపుడు విలక్షణార్థాన్ని కలుగ చేసే దానికి శబ్దపల్లవం అనే పేరు తగి ఉంది. దీనిని కొంత మంది ధాతుపల్లవం అనీ అంటారు.

ఉదా : కూరుచుండు ఆ కొను మొ ॥

కూరుచుధాతువు. ఉండు అను ప్రయుక్త ధాతువు. ఈ రెంటికంటే భిన్నమైన అర్థాన్ని బోధిస్తుంది ఇది. ఆకలి అనే నామంపై కొనుధాతువు అను ప్రయుక్తమై ఆకలిపొందు అనే అర్థాన్నిస్తుంది కనుక శబ్ద పల్లవం.

BRAOU

**2. తెంచుధాతు రూపాలు:**

అగు, నడచు, పఱచు, వీచు, పోవు, చొచ్చు మొదలైన ధాతువులకు తెంచు ధాతువు అను ప్రయుక్తమవుతుంది. ఈ దశలో తకారం దకారంగా మార్తుంది.

అగు దెంచు, పోవుదెంచు, నెగయుదెంచు మొ॥

అరుగ్వాదులకు తెంచు ధాతువనుప్రయుక్తమైనపుడు 'గు' వర్ణం ఒకొకసారి లోపిస్తుంటుంది.

అరుదెంచు, అరుగు దెంచు, ఏతెంచు, ఏగుదెంచు మొ॥

ఒకొకసారి చువర్ణంలోపిస్తుంటుంది.

చొచ్చు + తెంచు = చొత్తెంచు

పుచ్చు + తెంచు = పుత్తెంచు మొ॥

**3. ఆత్మనేపద క్రియలు :**

క్రియాఫలం ఫలవంతం అయ్యేటపుడు కర్తనే ఆశ్రయించినట్లుండే క్రియకు 'కొను' ధాతువు అనుప్రయుక్తమవడాన్ని అత్మనే పదార్థం అంటారు.

అతడు అన్నము వండుకొనుచున్నాడు. వండుకొనుట క్రియాఫలం. అతడు అనే కర్తను ఆశ్రయించడం చేత వండుధాతువుకి 'కొను' అనుప్రయుక్తమై ఆత్మనే పదార్థం అయి క్రియా ప్రత్యయాంత రూపాలు ఏర్పడ్డాయి.

కొనుధాతువు పరంగా ఉంటే మూలధాతువు మీద ఇగాగమం, మూలధాతువులోని యకారం నిత్యంగా సకారం కావడం జరుగుతుంది.

ఉదా: వండికొనియె, చేసికొనియె మొ॥ ఈ కొనుధాతువు స్వార్థంలోనూ ఉంటుంది.

ఉదా : చేకొను, పండుకొను మొదలగులుబాణ్మధ్యమపురుషలో కొనుధాతువుకి 'కో' ఆదేశమవుతుంది.

ఆదేశకార్యాలు :

లఘూపధం అయిన ధాతువు చివరి అక్షరానికి ముందు వర్ణాలు ఇ, ఉ, ఋ, అనే లఘు వర్ణాలుంటే వాటికి వాటి గుణాక్షరాలు ఏ, ఒ, అర్ అనేవి ఆదేశాలవుతాయి.

(ఉపధ చివరి అక్షరానికి ముందరి అక్షరం. అది లఘ్వక్షరమవుతే లఘూపధం)

ఛిద్ + ఇంచు = ఛేద్ ఇంచు = ఛేదించు

పుష్ + ఇంచు = పోష్ ఇంచు = పోషించు

వృష్ + ఇంచు = వర్ష్ ఇంచు = వర్షించు మొ॥ (వృష్ +అర్ = వర్ష్ + ఇంచు)

ఈ గుణాదేశం స్పృశ్ ధాతువులో వికల్పం - స్పర్శించు, స్పృశించు మొ॥

'లిఖ' మొదలైన ధాతువులకు గుణం రాదు - లిఖించు

సృజ్ ధాతువు మీద 'నిర్మితి' (నిమిచటం) అనే అర్థంలో తప్ప మిగతా అర్థాల్లో గుణాదేశరూపాలు ఏర్పడ్తాయి. సృజించు. విసర్జించు మొ॥

## నామధాతువులు

ధాతుత్వవివక్షలో సంస్కృత నామ వాచకాల మీద 'ఇంచుక్' ఆగమం చేరి ఏర్పడిన అర్థ తత్సమధాతువుల్ని నామధాతువులు అంటారు. ఇది కొన్ని ధాతువుల్లో మాత్రమే ప్రవర్తిస్తుంది.

శయన + ఇంచు = శయనించు = శయనించుచున్నాడు

నుతి + ఇంచు = నుతించు = నుతింపు చున్నాడు

గుగాగమ కార్యం ఓర + ఇంచు = ఓరగించు = ఓరగించుచున్నాడు

అప్ప + ఇంచు = అప్పగించు = అప్పగించుచున్నాడు

ఉపసర్గ సహిత ధాతువులు

ప్రాదులతో (ప్ర - పర - అప - సమ్ - అను - అవ - విస్ - నిర్ మొ॥) సమసించిన భూ, స్మృ, కృ, రేకృ, పచి, లప మొదలైన సంస్కృత ధాతువులకు ఇంచుగాగమం చేరడం వల్ల తత్సమధాతురూపాలు ఏర్పడుతాయి ధాతువులోని అర్థ విశేషాన్ని విశదీకరిస్తాయి.

ప్ర + భూ + ఇంచు = ప్రభవించు (ప్ర + భూ + అవ్ + ఇంచు)

ప్ర + లప్ + ఇంచు = ప్రలపించు మొ ॥

## 10.4.5 ప్రేరణార్థక్రియలు

సంస్కృత ధాతువులకు, తత్సమదేశ్య నామధాతువులకు ఇంచుక్, చుక్, పుగాగమాల కూడికతో ఏర్పడే క్రియారూపాలు ఇవి. వీటిమీద క్రియావిభక్తి ప్రత్యయాలు చేరి క్రియాపదాలు ఏర్పడుతుంటాయి.

ప్రేరణం అంటే ప్రేరేపించడం అని అర్థం. ఒక పనిని మరొకరి చేత చేయించడం ప్రేరణం. ఈ అర్థంలో వచ్చే క్రియ ప్రేరణ క్రియ సంస్కృతంలో ఈ అర్థ బోధక ప్రత్యయం ణిచ్, అందువల్ల దీనికి 'ణ్యర్థం' 'ణిజర్థం' అని వ్యవహరిస్తారు. ఇవి సకర్మక క్రియలు. ప్రేరణక్రియారూపనిర్మాణం ఆగమాలు.

ఇంచుక్ (1) స్వార్థేంచుక్కుచేరిన తత్సమధాతువుల మీద, మిగతాఅన్ని ధాతువులమీద ప్రేరణంబున ఇంచుక్కు చేరి ఏర్పడ్తుంటాయి. ఈ ఇంచుక్కుకి 'ప్రేరణేంచుక్' అని వ్యవహారం. ఇది పరంగా ఉన్నపుడు చకారానికి పకారం వస్తుంది. (స్వార్థేంచుక్ = స్వార్థంలో వచ్చే ఇంచుక్)



BRAOU

వెలువడు + ఇంచు = వెలువరించు

వెలువడు + చు = వెలువఱుచు

ప్రేరణేంచుక్కుపరంగా ఉన్నపుడు స్వార్థేంచుక్కు లోపిస్తుంది. రంజించు + ఇంచు= రంజించు

## 10.4.6 క్రియా ప్రయోగ విశేషాలు

లకారాదులు సకర్మకాలు అకర్మకాలు అని రెండు విధాలు కర్మాకాంక్షోత్థాపకాలు సకర్మకాలు. కర్మకాంక్షానుత్థాపకాలు అకర్మకాలు. ('కర్మ' నుతెలుసు కోవాలనే వారికి కలిగించేవి కర్మ అక్షాంక్షా ఉత్థాపకాలు. అక్షాంక్షకల్గనిచనివి అనుత్థాపకాలు) కర్తృకర్మాదుల్లో సకర్మాలకు, కర్త్రర్థంలో అకర్మకాలకు లకారాదులు వర్తిస్తాయి.

కర్త ప్రథమలో ఉంటే కర్త్రర్థకం. కర్మ ప్రథమలో ఉండే కర్మార్థకం. క్రియకు సంబంధించిన పురుషలు, వచనం లింగం కర్తను అనుసరిస్తే కర్తరి ప్రయోగం.

ఉదా : మైత్రుండు వంటకమును వండెను

అవి కర్మననుసరిస్తే కర్మణిప్రయోగం. ఈ ప్రయోగంలో 'పడుభ్' అనుబంధం చేర్తుంది. ఇది పరంగా ఉంటే కర్త తృతీయా విభక్తిలో ఉంటుంది. ఈ అనుబంధం లేనపుడు కర్మాకాంక్ష కల్గదు వీటిని కొంతమంది 'కర్మ పురుష క్రియ' లంటారు.

మైత్రుని చేత వంటకము వంటబడియె

ఈ అనుబంధం ఒకొకపుడు స్వార్థంలోను అనుప్రయుక్తమవుతుంటుంది. చొరఁబడు నిలువబడు, కూడఁ బడు మొ॥

ఈ కర్తృకర్మణి ప్రయోగాలు సకర్మకంలో ఆత్మనే పద ప్రేరణార్థాల్లో ఉంటాయి.

కర్తరి ప్రయోగాలు :మైత్రుడు వంటకమును వండుకొనియె

చైత్రుడు మైత్రుని చేత వంటకమును వండించెను

చైత్రుడు మైత్రుని చేత వంటకమును వండించుకొనియె

కర్మణి ప్రయోగాలు : మైత్రునిచేత వంటకము వండుకొనబడియెను.

చైత్రుని చేత మైత్రుని చే వంటకమును వండించుకొనియె

చైత్రునిచేత మైత్రునిచే వంటకమును వండించుకొయె

కర్త్రర్థక అకర్మక ప్రేరణ క్రియలు :

చైత్రుడు మైత్రుని మనిచెను, చైత్రుండు మైత్రుని మనుచుకొనియె,

చైత్రునిచేత (మను = బ్రతుకు, - రక్షి) మైత్రుడు మనుపబడియె,

చైత్రునిచేత మైత్రుండు మనుచుకొనబడియె మొ॥

BRAOU

**అభ్యాసం -1**

క్రియ అంటే ఏమిటి ?

## అభ్యాసాలకు జవాబులు

1. 'క్రియతే ఇతి క్రియా' - చేయబడేది క్రియ అని అర్థం. ఆశ్రిత క్రమరూపాలను సాధ్యంగా, చెప్పబడేది క్రియ. ఇది సంస్కృత సిద్ధ సంజ్ఞ, సంస్కృతంలో క్రియకు 'ఆఖ్యాతమ్' అనే నామాంతరం ఉంది.

'క్రియా ధాతుః' అని ఆం. శం చిం తెలుగులో క్రియ, ధాతువు పాక్షికంగా పర్యాయపదాలు. ధాతువు అంటే క్రియా మూలరూపం. ఇది ప్రత్యయం చేరినిది. ప్రయోగార్హం కానిది. ప్రత్యయాలు చేరినది క్రియాపదం.

తెలుగులో ధాతువులను ఉదంతాలుగ స్వీకరించడం సంప్రదాయం. ఇవే ఒకొకసారి అర్థవంతాలైన క్రియా రూపాలుగానూ వ్యవహరించబడ్డాయి. కొట్టు, తిను, విను, పడు, చెప్పు, ఆడు, రా, పో, తే మొ॥ వీటి చివర క్రియా ప్రత్యయాలు చేరి క్రియాపదాలు ఏర్పడ్తుంటాయి. అందువల్ల తెలుగులో క్రియా రూప విధానంలో 'ధాతువు' అధికారం పొందింది. అధికార సూత్రంఅంటే ఒక చోట నియమితమై అర్థబోధక శక్తితో తర్వాతి సూత్రాల్లోకి అనువర్తించి సంపూర్ణార్థ బోధను కల్గించేది అన్న అర్థం.

2. లకారాదులు సకర్మకాలు అకర్మకాలు అని రెండు విధాలు కర్మాకాంక్షోత్థాపకాలు సకర్మకాలు. కర్మకాంక్షానుత్థాపకాలు అకర్మకాలు. ('కర్మ' నుతెలుసు కోవాలనే వారికి కలిగించేవి కర్మ ఆకాంక్షా ఉత్థాపకాలు. అక్షాంక్షకలగిన్చినవి అనుత్థాపకాలు) కర్తృకర్మాదుల్లో సకర్మాలకు, కర్త్రర్థంలో అకర్మకాలకు లకారాదులు వర్తిస్తాయి.

కర్త ప్రథమలో ఉంటే కర్త్రర్థకం. కర్మ ప్రథమలో ఉండే కర్మార్థకం. క్రియకు సంబంధించిన పురుషలు, వచనం లింగం కర్తను అనుసరిస్తే కర్తరి ప్రయోగం.
ఉదా : మైత్రుండు వంటకమును వండెను
అవి కర్మననుసరిస్తే కర్మణిప్రయోగం. ఈ ప్రయోగంలో 'పడుబ్' అనుబంధం చేర్తుంది. ఇది పరంగా ఉంటే కర్త తృతీయా విభక్తిలో ఉంటుంది. ఈ అనుబంధం లేనపుడు కర్మాకాంక్ష కల్గదు వీటిని కొంతమంది 'కర్మ పురుష క్రియ' లంటారు.
మైత్రుని చేత వంకము వంటబడియె

ఈ అనుబంధం ఒకొకపుడు స్వార్థంలోను అనుప్రయుక్తమవుతుంటుంది. చొరఁబడు నిలువబడు, కూడఁ బడు మొ॥

BRAOU

## ఖండం - 3 తెలుగు వాక్యం

ఈ ఖండంలో మీరు తెలుగు వాక్యాన్ని గురించి అధ్యయనం చేస్తారు.

భాగం-11 కారకనిర్మాణం - సరళవాక్యం

భాగం-12 తెలుగు వాక్య నిర్మాణ విధానం

భాగం-13 సంయుక్త, సంశ్లిష్ట వాక్య నిర్మాణం

భాగం-14 ద్రుత ప్రకృతిక వివేకం

భాగం-15 సర్వనామాలు - సంఖ్యావాచకాలు

BRAOU

# భాగం - 11 కారక నిర్మాణం - సరళవాక్యం

విషయ క్రమం


11.0 ఉద్దేశం

11.1 ప్రవేశిక

11.2 కారకం : నిర్వచనాదికాలు

11.3 కారకత్వ భేదాలు

11.3.1 కర్తృకారకం, కర్మకారకం

11.3.2 కరణ కారకం

11.3.3 సంప్రదాన కారకం

11.3.4 అపాదాన కారకం

11.3.5 అధికరణ కారకం

11.3.6 సంబంధ కారకం

11.3.7 కారకం - విభక్తి

అభ్యాసం 1

11.4 కారకం - సరళవాక్యం

11.4.1 వాక్యం : నిర్వచనాదికాలు

11.4.2 సరళవాక్యం

11.4.3 సరళవాక్యంలో కారకాలు

11.4.4 సరళవాక్యంలో క్రియ

అభ్యాసం 2

11.5 సరళవాక్య నిర్మాణం - విభక్తులు

11.5.1 ప్రథమావిభక్తి

11.5.2 ద్వితీయా విభక్తి

11.5.3 తృతీయా విభక్తి

11.5.4 చతుర్థీ విభక్తి

11.5.5 పంచమీ విభక్తి

11.5.6 షష్ఠి విభక్తి

11.5.7 సప్తమీ విభక్తి

11.5.8 అనుస్థానులు

11.6 సరళవాక్య స్వరూపం

11.6.1 పదక్రమం

11.6.2 వాక్య నిర్మాణ ప్రక్రియ

అభ్యాసం 3

11.7 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

11.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

అభ్యాసాలకు జవాబులు


BRAOU

ఉంటై, కనుక భాషలో ఆ వస్తువులునూ, పనులన్నూ, వాటిని ఆశ్రయించికొని ఉన్న గుణాలనూ తెలిపే 'మాటలు' ఉంటై. వాటినే వ్యాకరణంలో నామాలు, క్రియలు, విశేషణాలు, క్రియావిశేషణాలు అంటారు. ప్రస్తుత చర్చనునామాలకూ, క్రియలకూ మాత్రమే పరిమితంచేద్దాం.

| | |
|---|---|
| లోకంలో | భాషలో |
| ద్రవ్యం ( వస్తువులు-జంతువులు- మనుషులు) | నామవాచకం (దీన్ని కారణం అని కూడా అంటారు) |
| క్రియ | క్రియాపదం |

దీన్ని కొంచెం వివరంగా చెప్పుకుందాం.

భావ ప్రకటనలో చెప్పబడే మాట్లాడేవారి అనుభవాలన్నీ లోకంలోని ఘటనలే. ఘటన అనేది ఒక గతి (కదలికతో కూడినది) కావచ్చు. ఒక స్థితి (ఒక నొక విధంగా ఉండటం) కావచ్చు. ఉదాహరణకు, ఒక బొమ్మ ఉంది. ఆ బొమ్మ మన అనుభవంలోకి వచ్చేసరికి అది ఒక ఘటన. ఉండటం అనేది స్థితి, కనుక అది స్థితి రూపమైన ఘటన. అదేవిధంగా ఒక అబ్బాయి పరిగెత్తటం చూశాం. ఇది కూడా కదలికతో కూడినదే. అమ్మాయి కదలిక, పువ్వుల కదలిక ఇందులో ఇమిడి ఉంది. కనుక గతి రూపమైన ఘటన. దీన్ని బట్టి ఘటనలు వస్తువుల యొక్క గతి రూపంలోనూ ఉండవచ్చు. స్థిర రూపంలోనూ ఉండవచ్చు అని మనం గ్రహిస్తాం. ఈ ఉదాహరణలలోని ఘటనలలో ఒకటి కంటె ఎక్కువ అంశాలు ఇమిడి ఉండటం గుర్తించవచ్చు. అని

బొమ్మ - ఉండటం : ఇందులో బొమ్మ ఒక వస్తువు 'ఉండటం' ఒక స్థితి

అబ్బాయి - పరిగెత్తటం : ఇందులో అబ్బాయి ఒక వ్యక్తి పరిగెత్తటం ఒకగతి

అమ్మాయి - పువ్వులు-కొయ్యటం :ఇందులో అమ్మాయి ఒక వ్యక్తి, పువ్వులు వస్తువు, కొయ్యటం గతి

పై ఘటనలలోని బొమ్మ, అమ్మాయి, అబ్బాయి, పువ్వులు అనేవి లోకంలోని 'ద్రవ్యం' ఉండటం పరిగెత్తటం, కొయ్యటం అనేవి ఆ ద్రవ్యం యొక్క స్థితి వల్లా, గతి వల్లా తెలియదగిన 'క్రియ'.

BRAOU

ఇక్కడ గతి ( కదలికతో కూడినది) క్రియ కావచ్చు కాని, స్థితి అనేది క్రియ ఎట్లా అవుతుంది అనే ప్రశ్న కలగవచ్చు. ప్రస్తుతం మన చర్చకు స్థితి కూడా క్రియయే 'బొమ్మ ఉన్నది' అంటే బొమ్మ ఉండటం అనే పని చేస్తున్నది అని గ్రహించాలి.

ఈ ద్రవ్యమూ క్రియా రెండూ ఒక దానిలో ఒకటిగా లేదా, ఒక దాన్ని ఆశ్రయించుకొని ఒకటిగా ఉంటై. అంటే -- బొమ్మనూ, ఉండటాన్నీ వేరుగా చూపలేము. చూడలేము. అట్లాగే అబ్బాయినీ పరిగెత్తటాన్నీ వేరుచేసిచూడలేము, చూపలేము, అమ్మాయినీ, కొయ్యటాన్ని వేరు చేసి చూపలేము, చూడలేము, పువ్వులనూ, కొయ్యటాన్నీ వేరుచేసి చూపలేము, చూడలేము.

ఇప్పుడు ఘటనలోని ద్రవ్యం ముఖ్యమా? క్రియా ముఖ్యమా? అనే ప్రశ్నలు సమాధానాలు చెప్పుకోటానికి ఈ కింది ఘటనలను పరిశీలిద్దాం.

ఘటన 1 : 'రాముడు అనే పిల్లవాడు నడవటం' అనే ఘటనను చూసినవారికి అది ఒక అనుభవంగా మనస్సులో నిలుస్తుంది. దాన్ని ఇతరులకు తెలపవలసి వచ్చినప్పుడు అది ఒక సమాచారం అవుతుంది. ఇప్పుడు ఆ సమాచారం రాముడ్ని గురించా ? లేక నడవటం గురించా ? అని కొంచెం ఆలోచిస్తే రాముడు లేకుండా నడవటం అనేది లేదు అని తెలుస్తుంది. కనుక నడవటం అనే పని జరగటానికి లేదా ఏర్పడటానికి రాముడు అనే వ్యక్తి ఉండాలి అని అర్థమౌతుంది. ఇక్కడ వక్త చెప్తున్నదానిలో రాముడు ముఖ్యమా ? నడవటం ముఖ్యమా? అని ప్రశ్నించుకుంటే నడవటమే ముఖ్యం. అది కూడా రాముడు'నడవటం' అని గ్రహించగలుగుతాం.

నడవటం అనే క్రియ ఎట్లా జరిగింది / ఏర్పడింది ? అని ఆలోచిస్తే ఆ పనికి 'కారకుడు' రాముడు అని వ్యక్తి అని తెలుస్తుంది. ఇదంతా లౌకికమైన ఘటన. ఇది 'భావప్రకటన' రూపంలో అంటే భాషలో

అదే విధంగా క్రియాన్వయత్వం కారకత్వం అంటే క్రియతో అన్వయం పాటించేది కారకం అని భావం. వాక్యంలోని (నామ-క్రియా) పదాల మధ్య ఉండే సంబంధాన్ని తెలిపేది కారకం అని అర్థం.

ఉదాహరణకు రాముడు నడుస్తున్నాడు అనే వాక్యంలో రాముడు అనే పదం 'క్రియాపదం తెలిపే పనిని చేసేది (కర్త)' అనే విధంగా నడుస్తున్నాడు అనే క్రియాపదంతో అన్వయాన్ని పొంది ఉంది.

రాముడు కత్తితో మామిడిపండును కోశాడు అనే వాక్యంలో కూడా

రాముడు అనే పదం కోశాడు అనే క్రియాపదంతో ఆ పని చేసేది (కర్త)' అనే అన్వయాన్ని పొంది ఉంది.

కత్తి అనే పదం క్రియాపదంతో 'ఆ పని చేయటానికి కర్తకు ఉపకరించే పరికరం (కరణం)' అనే అన్వయాన్ని పొంది ఉంది. (ఇక్కడ ఉపకరించటం అంటే ఆ పరికరం లేకపోతే కోయ్యటం అనే పని చెయ్యలేడు అన్నంతగా ఉపకరించటం. అందువల్లనే కారణకారకానికి ఇచ్చే నిర్వచనంలో 'క్రియ ఏర్పడటానికి / పుట్టటానికి కర్తకి మిక్కిలి తోడ్పడేది' అని చెప్పుకుంటాం. చూ. 11.3.2)

మామిడిపండు అనే పదం క్రియాపదంతో ' ఆ క్రియాపదం తెలిపే పనికి గురి అయ్యేది (కర్మ)' అనే అన్వయాన్ని పొంది ఉంది.

కనుక ఈ రెండు నిర్వచనాలూ పరస్పర విరుద్ధాలు కావు అని గ్రహించాలి. ఒకటి (క్రియాజనకత్వం అనేది) అర్థ స్థాయికి చెందినది, రెండవది (క్రియాన్వయత్వం) వాక్యస్థాయికి చెందినది.

BRAOU

## 11.3 కారకత్వ భేదాలు

పై చర్చలో ఇచ్చిన ఉదాహరణ వాక్యాలలో 1. రాముడు నడుస్తున్నాడు అనే వాక్యంలో క్రియ ఒకే ఒక కారకంతో ఏర్పడింది. అది ' ఆపని చేసేది (కర్త)' అనే అన్వయాన్ని పొంది ఉన్న 'రాముడు' అనే నామం

2. రాముడు కత్తితో మామిడిపండును కోశాడు అనే వాక్యంలోని క్రియ మూడు కారకాలతో ఏర్పడింది. అని క్రియాపదం తెలిపే పని..

(1) చేసేది (కర్త) : రాముడు

(2) చేయటానికి కర్తకు ఉపకరించే సాధనం (కరణం) : కత్తి

(3) క్రియాపదం తెలిపే పనికి గురి అయ్యేది (కర్మ) : మామిడికాయ

దీన్ని బట్టి ఒక్కొక్క క్రియకు ఒకటి కంటె ఎక్కువ కారకాలు అవసరం అయ్యే అవకాశం ఉంది అని మనం గ్రహించవచ్చు.

ఈ కింది ఉదాహరణ వాక్యాలు చూద్దాం

3. రవి గిరికి పిల్లిని ఇచ్చాడు

4. కొమ్మ నుంచి పండు రాలింది.

5. కుండలో నీరు ఉన్నది.

వీటిలో మూడవ వాక్యంలో 'రవి', 'పిల్లి' గిరి, అనే మూడు నామవాచకాలు 'ఇవ్వటం' అనే క్రియ పుట్టటానికి (ఏర్పడటానికి / జరగటానికి) 'కారకాలు' అవుతున్నై.

4వ వాక్యంలో కొమ్మ పండు అనే నామవాచకాలు 'రాలటం' అనే క్రియ పుట్టటానికి / ఏర్పడటానికి 'కారకాలు' అవుతున్నై.

5వ వాక్యంలో కుండ, నీరు అనే నామవాచకాలు ఉండటం అనే క్రియ పుట్టటానికి / ఏర్పడటానికి కారకాలు అవుతున్నై.

అదేవిధంగా, 'తిను' అనే ధాతువు యొక్క 'ఫలం' పైన చెప్పినట్లుగా నోటిలోకి పోవటం, నలగటం, గొంతు దిగటం. ఈ పనుల సముదాయం అంటే 'ఫలం' అన్నాన్ని అంటిపెట్టుకొని (ఆశ్రయించుకొని) ఉన్నదన్నమాట కనుక 'అన్నం' కర్మ.

బాలవ్యాకరణం దీన్ని 'ధాత్వర్థ వ్యాపారాశ్రయము కర్త నాఁబడు" (బాల, కారక 2) అని, "ధాత్వర్థ ఫలాశ్రయము కర్మము నాఁబడు" అని చెప్పింది ( బాల, కారక 3 )

6వ ఉదాహరణ వాక్యంలోని క్రియాధాతువు యొక్క వ్యాపారాశ్రయం అయిన 'పాప' కర్త, ఫలాశ్రయం అయిన 'అన్నం' కర్మ.

మరొక ఉదాహరణ వాక్యం చూద్దాం

**7. రాజు బల్లను నెట్టాడు**

నెట్టు
↗ వ్యాపారం → బలాన్ని ఉపయోగించటం, ఒత్తిడి కలిగించటం (దీనికి ఆశ్రయం ఐనది 'రాజు')
↘ ఫలం → అవతలి వైపుకు కదలటం (దీనికి ఆశ్రయం ఐనది 'బల్ల')

ఇక్కడనెట్టు అనే ధాతువు యొక్క వ్యాపారం 'బలాన్ని ఉపయోగించటం, ఒత్తిడి కలిగించటం' అనే చర్యలకు ఆశ్రయం రాజు (అంటే బలాన్ని ఉపయోగించేది రాజు). కనుక రాజు కర్త. ఫలం 'అవతలి వైపుకు కదలటం' అనే చర్యలకు బల్ల ఆశ్రయం (అంటే అవతలికి కదిలేది బల్ల) కనుక బల్ల 'కర్మ'.

ఇప్పుడు 1వ ఉదాహరణ వాక్యంలోని క్రియను చూద్దాం. దీనిలో ఒక విశేషం ఉంది. దీనిలోని క్రియ 'నడుచు' దీనిలోని వ్యాపారాన్నీ ఫలాన్నీ నిరూపిద్దాం.

BRAOU

**1. రాముడు నడుస్తున్నాడు.**

నడుచు
↗ వ్యాపారం → అంగలు వెయ్యటం (దీనికి ఆశ్రయం అయినది 'రాముడు')
↘ ఫలం → ముందుకు పోవటం ( దీనికి ఆశ్రయం అయినది కూడా 'రాముడు)

ఇక్కడ వ్యాపారం ఎవరి యందు ఉంది ( అంటే ఎవరిని ఆశ్రయించుకొని ఉంది)? ఫలం ఎవరి యందు ఉంది ? రెండూ కూడా రాముని యందే ఉన్నై అని చెప్పగలం కదా ! అంగలువేసేది రాముడే, ముందుకు పోయేది రాముడే. కనుక ఈ క్రియకు కర్త, కర్మ రాముడే అని చెప్పవలసి ఉంటుంది. అంటే 'నడుచు' అనేది కర్మ వేరుగా లేని క్రియ. ఇటువంటి క్రియలను అకర్మక క్రియలు అంటాం. నవ్వు, తిరుగు, జరుగు, ఊగు మొదలైన క్రియలు అకర్మక క్రియలు. వీటి వ్యాపార ఫలాలు నిరూపిస్తే రెండూ ఒక వ్యక్తిని / వస్తువును ఆశ్రయించుకొని ఉండటం గుర్తిస్తాం. పైన వివరించిన 'నెట్టు' వెంటి క్రియలు సకర్మక క్రియలు. అంటే కర్త కర్మలు వేరువేరుగా ఉండు క్రియలు అన్నమాట. చదువు, వండు, పాడు, ఆడు, మొదలైన క్రియలు సకర్మక క్రియలు.

## 11.3.2 కరణ కారకం

కరణం అంటే క్రియ ఏర్పడటంలో / పుట్టటంలో (కర్తకు) మిక్కిలి తోడ్పడేది. "క్రియా సిద్ధిం బ్రకృష్టోపకారకంబు కరణంబు" (బాల. కారక4)

5 ఇంతకు ముందు పేర్కొన్న రెండు వుదాహరణ వాక్యం చూద్దాం.

↗ వ్యాపారం → (వస్తువును ఇతరు కొరకు) వదులుకోటం (శాశ్వతంగానూ, తాత్కాలింగానూ )
ఇచ్చు
↘ ఫలం → (వస్తువు) ఇతర వ్యక్తిని / జంతువును చేరటం

పై ఉదాహరణ వాక్యంలోని ఇచ్చు ధాతువు యొక్క అర్థంలో ఇమిడి ఉన్న వ్యాపారం (పిల్లిని) వదులుకోటం. ఇది రవి అనే నామవాచకాన్ని ఆశ్రయించి ఉన్నది. కనుక రవి 'కర్త'

'ఇచ్చు' ధాతువు యొక్క అర్థంలో ఇమిడి ఉన్న ఫలం (పిల్లి) మరొకిరిని చేరటం. ఇది పిల్లి అనే నామవాచకాన్ని ఆశ్రయించి ఉన్నది. కనుక పిల్లి 'కర్మ'.

రవి పిల్లిని ఎవరి 'కొరకు' (ఎవరిని ఉద్దేశించి) వదులుకున్నాడో అతడు గిరి. కనుక గిరి అనే నామవాచకం 'సంప్రదానం'

పాణినిని అనుసరించి దీన్ని మరింత సులభంగా చెప్పవచ్చు. 'కర్మ ఎవరిని /దేనిని చేరుతుందో అది సంప్రదానం' ఇక్కడ కర్మ అయిన 'పిల్లి' గిరిని చేరింది కనుక 'గిరి' అనే నామవాచక 'సంప్రదానం'.

"కర్మణా యనుభిప్రైతి సంప్రదానం" (అష్టాధ్యాయి 1 - 4-82 )

**9. బాలుడు పిల్లికి పాలు పోస్తున్నాడు.**

ఈ వాక్యంలో కూడా కర్మ అయిన పాలు పిల్లిని చేరుతున్నై. కనుక పిల్లి సంప్రదానం

తెలుగు పద్ధతి ప్రకారం, సమాచారాన్ని మరొకరికి అందజేసేటప్పుడు సమాచారం చేరే (పొందే) నామవాచకం కూడా సంప్రదానమే అవుతుంది. ఈ సంప్రదానం 'చెప్పటం' అనే అర్థం ఇచ్చే క్రియలకు అముఖ్యకర్మగా పనిచేస్తుంది. ఇక్కడ 'సమాచారం' అంటే ఎదుటివారికి తెలియాలని చెప్పే విషయం అని తీసుకోవాలి.

↗ వ్యాపారం → (సమాచారాన్ని) అందజేయటం
చెప్పు
↘ ఫలం → (సమాచారం) ఇతర వ్యక్తిని / జంతువును చేరటం / తెలియటం

BRAOU

**10. తాతయ్య పిల్లలకు కథలు / పాఠం / అడ్రసు చెప్పున్నాడు.**

ఇక్కడ కూడా కర్మ అయిన 'కథలు / పాఠం / అడ్రసు' పిల్లలను చేరటం ఉంది. కర్మ ఎవరిని/దేనిని చేరుతుందో అది అంటే 'పిల్లలు' సంప్రదానం అనే వివరణ ఇక్కడ కూడా సరిపోతుంది.

## 11.3.4 అపాదాన కారకం

అపాదానం అంటే అప్పటి దాకా కలిసి ఉన్న రెండు వస్తువులు వేరుపడినప్పుడు కదలకుండా ఉన్నది. అటువంటి నామవాచకం అపాదాన కారకం. ఈ కింది ఉదాహరణ వాక్యం చూద్దాం.

4. కొమ్మ నుంచి పండు రాలింది.

పండుకొమ్మను అంటిపట్టుకొని ( అంటే కలిసి) ఉండగా, పండు తన 'పట్టు' వదిలి కిందపడిపోయింది. అంటే కొమ్మ, పండు వేరుపడటం జరిగింది. అప్పుడు కొమ్మ కదలకుండా అక్కడే ఉంది. పండు వేరుపడిపోయింది. పండూ కొమ్మ వేరుపడగా కదలకుండా ఉన్న కొమ్మ అపాదానం.

అదేవిధంగా, రాజు ఆఫీసు నించి వచ్చాడు' అనే వాక్యంలో కూడా అప్పటి దాకా రాజు, ఆఫీసుతో కలిసి ఉన్నాడు. ఇప్పుడు రాజు వేరుపడి వచ్చేశాడు. ఆఫీసు 'అక్కడే' ఉంది. రెండు 'వస్తువులు' (రాజు - ఆఫీసు వేరుపడగా కదలకుండా ఉన్నది (ఆఫీసు) అపాదానం. కనుక ఈ వాక్యంలో 'ఆఫీసు' అపాదాన కారకంలో ఉంది.

## 11.3.6 సంబంధ కారకం

ఒక నామవాచకానికి మరొక నామవాచకంతో సంబంధాన్ని తెలిపే వాక్యాలలో ఏ నామవాచకంతో సంబంధం చెప్పబడుతున్నదో అది సంబంధం కారకం.

బాలవ్యాకరణం దీనికి ఇచ్చిన ఉదాహరణలు

"రాముని యొక్క గుణములు, నా యొక్క మిత్రుండు; వాని యొక్క తమ్ముఁడు.
నాకుందమ్ముఁడు; నీకు నెచ్చెలి" ( బాల, కారక 15)

ఇక్కడకారకానికి ఉండవలసిన క్రియాజనకత్వానికి గాని, క్రియాన్వయత్వానికి గాని అవకాశం లేకపోవటం వల్ల సంబంధం అనేది కారకం ఎట్లా అవుతుంది అనే చర్చ వైయాకరణులలో ఉంది. దీనికి వాక్యపదీయంలో భర్తృహరి ఇట్లా చెప్పాడు.

'తక్కిన కారకాల కంటె వేరైన ఈ సంబంధం క్రియా పూరక పూర్వకమే. ప్రస్తుత వాక్యంలో క్రియకు కారకం కాకపోయినా (క్రియను పుట్టించేది కాకపోయినా) పూర్వం ఇది క్రియకు కారకమైనదే. ఇప్పుడు క్రియ వినిపించినా వినిపించకపోయినా ఆ కారకత్వం వెల్లడి (వ్యక్తం) అవుతూనే ఉంటుంది.

"సంబంధఃకారకేభ్యోఽన్యఃక్రియాకారకపూర్వకః
శ్రుతాయా మశ్రుతాయాం వా క్రియాయాం సోఽభిధీయతే॥" (వాక్యపదీయం 3-7-156)

ఇక్కడ భర్తృహరి అన్నమాటలలో 'సంబంధఃక్రియాకారక పూర్వకః' అనేది బాగా ఆలోచించ దగినది.

పై ఉదాహరణలలో 'రాముని యొక్క గుణములు' అనేదాన్ని ఈ మాటలతో అన్వయించుకుని చూస్తే 'పూర్వం' అంటే ' ఈమాటలు అనక పూర్వం' అని చెప్పుకోవలసి వస్తుంది. వక్త 'రాముని యొక్క గుణములు' అనటానికి ముందు అతని మనసులో 'రామునికి చెందిన గుణములు' వంటి మాటలూ, అంతకు ముందు

**13. ఈ గుణములు రామునికి చెందును**

వంటి వాక్యం ఉండి, అదే 'రాముని యొక్క గుణములు' అని వెలువడింది అని చెప్పవలసి ఉంటుంది. కనుక ఈ పూర్వ వాక్యాలలోని 'సంబంధం' క్రియా సంబంధమే అని నిరూపణ అవుతున్నది. ఈవిధంగా 13వ వాక్యంలో చెందటం అనే క్రియ పుట్టటానికి / ఏర్పడటానికి రాముడు అనే నామవాచకం సంబంధ కారకంగా పనిచేస్తున్నది కనుక 'సంబంధం' క్రియాజనకత్వాన్ని, క్రియాన్వయత్వాన్ని కలిగి ఉన్నది అని చెప్పవచ్చు.

అదే విధంగా, బాలవ్యాకరణం చూపిన "నీకుందమ్ముఁడు, నాకు నెచ్చెలి" అనే వాక్యాలలో కూడా
'అతడు నీకు తమ్ముడు అగును, నాకు నెచ్చెలి అగును"

అనే పూర్వ వాక్యాలను కలిగి 'అగును' అనే క్రియతో అన్వయాన్ని కలిగి ఉన్నది అని చెప్పవచ్చు.

ఇటువంటి 'పూర్వ సంబంధాన్ని' నిరూపించే వాక్యాలు ఆధునిక భాషాశాస్త్రంలో వచ్చిన పరివర్తన వ్యాకరణ సిద్ధాంతంలో గుర్తించబడిన గుప్త నిర్మాణంలో ప్రతిపాదించబడే వాక్యాలవంటివి అని చెప్పవచ్చు.

## 11.3.7 కారకం - విభక్తి

ఇంత వరకు చెప్పుకున్న విషయాన్ని బట్టి కారకత్వం వాక్యంలోని నామవాచకాలకూ క్రియకూ గల అర్థపరమైన అనీ, అది నామాలకు (నామవాచకాలకు) గల క్రియాజనకత్వాన్ని లౌకికమైన ద్రవ్యం - క్రియ సంబంధంగా అనీ తెలుసుకున్నాం.

BRAOU

## 11.4 కారకం - సరళవాక్యం

వాక్యంలోని పదాల మధ్య గల ఆర్థికమైన (అరపరమైన) సంబంధాలను నిరూపించేది కారకం అనీ, వాక్యంలోని భౌతికమైన లక్షణాలతో నిరూపించేది విభక్తి అని ఇంత వరకు చెప్పుకున్న దాన్ని బట్టి గ్రహించవచ్చు. ఇప్పుడు ఈ కారకత్వ నిరూపణ ద్వారా వాక్య నిర్మాణాన్ని వివరించటంలో భాగంగా తెలుగులో సరళ వాక్యాల స్వరూపాన్ని గురించి తెలుసుకుందాం.

### 11.4.1 వాక్యం : నిర్వచనాదికాలు

లోకంలోని ఘటనల నుండి మనకు ఏర్పడిన ఒక అనుభవాన్ని తెలిసిన విషయాన్ని అందిన సమాచారాన్ని ఇతరులకు తెలపటానికి కొంత సేపు మాట్లాడుతాం. మాట్లాడేటప్పుడు అందిస్తున్న సమాచారాన్ని చిన్న చిన్న మాటల గుంపులుగా విడగొడ్తూ మాట్లాడతాం. అట్లాంటి మాటల గుంపులనే వాక్యాలు అంటాం ఆ విధంగా భాషలోని వాక్యాలన్నీ లోకంలోని ఘటనలను తెలిపే పదాల గుంపులే. లోకంలో ఘటన అనేది ద్రవ్యం ద్వారా తెలియదగిన వ్యాపారమే అని 11.2 లో చెప్పుకున్నాం. కనుక వాక్యంగా వెలువడిన మాటల గుంపులో తప్పనిసరిగా కనీసం ఒక క్రియాపదం ఉంటుంది.

క్రియాపదం ఉన్నంత మాత్రాన కొన్ని పదాల గుంపు వాక్యం అనిపించుకుంటుందా ? ఈ ప్రశ్నకు భాషను గురించి చింతన చేసిన ప్రాచీన భారతీయ వైయాకరణులు, అలంకారికులు, తార్కికులు మొదలైన వారు చెప్పిన దాన్ని క్రోడీకరిస్తూ ప్రౌఢవ్యాకరణము ఇట్లా సూత్రీకరించింది.

'వాక్యము నా యాగ్యతాకాంక్షా సహితంబు వర్థము గల యాసత్తి యుక్త పద సముదాయంబు" (ప్రౌఢ వాక్య పరిచ్ఛేదము 1 )

దీన్ని కొంచెం వివరంగా చూద్దాం.

BRAOU

యోగ్యత ఆకాంక్ష ఆసత్తి అనే లక్షణాలు కల అర్థవంతమైన పదాల గుంపు వాక్యం అవుతుంది. ఈ లక్షణాలు లేకపోతే ఆ పదాలు 'పదాల గుంపు' మాత్రమే అవుతుంది కాని 'వాక్యం' కాజాలదు. ఇప్పుడు ఈ లక్షణాలను గురించి తెలుసుకుందాం.

**(1) యోగ్యత**

యోగ్యత అంటే కలిసి ఉండే లక్షణం. పదాలు ఒకదానితో ఒకటి కలిసి రావటం. అంటే పదాల మధ్య అర్థానికి సంబంధించిన పొందిక అనవచ్చు. 'అతడు నిప్పుతో తడుపుతున్నాడు' అన్నాం అనుకోండి. 'నిప్పుతో' అనే పదం 'కాలుస్తున్నాడు' అనే పదంతో కలిసి ప్రయోగించబడగలదు కాని 'తడుపుతున్నాడు' అనే పదంతో కలిసి ప్రయోగించటానికి వీలు పడదు. అంటే 'నిప్పుతో తడుపుతున్నాడు' అనేది ఒక ఘటనగా చెప్పటానికి కుదరదు - అంటే అర్థపరంగా 'అతడు' అనే మాట, నిప్పుతో (నిప్పు + తృతీయావిభక్తి) అనే మాట, 'తడుపుతున్నాడు (తడుపు + వర్తమానకాలం) అనే మాట - ఏ మాట కా మాటగా - సరైనవే. కాని 'తడుపుతున్నాడు' అనే క్రియను 'కరణం' గా (కరణకారంలో) అంటే సాధనంగా రావటానికి 'నిప్పు' అనే మాటకు 'యోగ్యత' లేదు. ఆ కారణంగా అతడు నిప్పుతో తడుపుతున్నాడు అనే పదాల గుంపు వాక్యం కాజాలదు.

యోగ్యతలేని - అకారణంగా వాక్యం కాజాలని - మరి కొన్ని మాటల గుంపులను చూడండి

కొండ సుగుణను వండుతున్నది

పిల్లలు వేడి బడితో పువ్వులు పూస్తున్నారు

గాలి పాలు తాగి ఆలోచిస్తున్నది

'అతడు', 'మోహన్' వంటి నామాలు కూడా ప్రయోగించినప్పుడే ఆకాంక్ష శమించి 'అతడు చెప్పాడు' అని వాక్యం అవుతుంది. అప్పుడు కూడా ఏం చెప్పాడు? ఆ చెప్పిన విషయం ఏమిటి? అనే ఆకాంక్ష బయలు దేరుతుంది. అప్పుడు 'కథ' ఒక విషయం వంటి నామాలు రావాల్సి ఉంటుంది. అప్పుడు 'అతడు కథ చెప్పాడు' అనే విధంగావాక్యం ఏర్పడుతుంది. మళ్ళీ ఎవరికి చెప్పాడు? అనే ఆకాంక్ష బయలుదేరుతుంది. అప్పుడు 'నాకు' అని గానీ, 'రవికీ' అని గాని మరొక నామం రావలసి ఉంటుంది. ఆ విధంగా 'అతడు నాకు కథ చెప్పాడు' అనే వాక్యం ఏర్పడుతుంది.

ఈవిధంగా వాక్యం అందజేస్తున్న విషయాన్ని బట్టి ఆయా పదాల కొరకు కలిగే ఆకాంక్ష శమించే విధంగా పదాలు వచ్చినప్పుడు ఆ పదాలు ఒక వాక్యం అవుతై.

**(3) ఆసత్తి**

ఆసత్తి అంటే దగ్గరగా ఉండటం. అంటే కాల పరంగానూ, స్థల పరంగానూ దగ్గరగా ఉండటం అని చెప్పుకోవాలి. రవి వచ్చాడు అనే మాట పైన చెప్పుకున్న యోగ్యత ఆకాంక్ష అనే లక్షణాలు కలిగి వాక్యం అవుతై అని సులభంగా గుర్తించవచ్చు. కాని ఈ పదాలను వెంటవెంటనే ఉచ్చరించకపోతే ఇవి కావాలనుకున్న అర్థాన్ని వినేవారికి అందించవు కనుక వీటికి వాక్యం అనే గుర్తింపును ఇవ్వలేము. రవి అనే మాటను ఇప్పుడు పలికి, ఒక గంట తర్వాత వచ్చాడు అని పలికితే ఈ పదాల మధ్య ఆసత్తి అనే లక్షణం లోపించి, వీటిని వాక్యం అనటానికి వీలు కలుగదు. అదేవిధంగా, రవి అనే మాటను మొదటి పుటలో రాసి తర్వాత ఎక్కడో మరోపుటలో వచ్చాడు అని రాసినా వాటిని వాక్యం అనటానికి వీలు ఉండదు.

## 11.4.2 సరళవాక్యం

BRAOU

వాక్యాలలోని పదాలు లోకంలోని ద్రవ్యాన్ని వ్యాపారాన్ని, వాటిని అంటిపెట్టుకొని (ఆశ్రయించుకొని) ఉన్న గుణాలనూ తెలిపే నామాలు, క్రియలు, గుణవాచకాలైన విశేషణాలు, క్రియా విశేషణాలు అయి ఉంటై అని ఇంతకు ముందు చెప్పుకున్నాం. అటువంటి వాక్యాలలో ఒకే క్రియ ఉండే వాక్యాలు సరళవాక్యాలు. వీటిని సామాన్య వాక్యాలు అని కూడా అనవచ్చు.

**16. రాముడు పిల్లిని పెంచుతున్నాడు**

**17. పిల్లి రాముడి చేత పెంచబడుతున్నది**

**18. గోపి పాప చేత బల్లను జరిపిస్తున్నాడు.**

**19. గోపి ఇంటికి వెళ్ళాడు**

మొదలైన వాక్యాలన్నీ సరళవాక్యాలు. ఈ వాక్యాలన్నిటిలోనూ ఒకే ఒక క్రియాపదం ఉండటం చూడవచ్చు.

లోకంలోని ఘటలన నుండి మనకు ఏర్పడిన ఒక అనుభవాన్ని తెలిసిన విషయాన్ని అందిన సమాచారాన్ని ఇతరులకు తెలపటానికి కొంత సేపు మాట్లాడతాం. అనీ మాట్లాడేటప్పుడు అందిస్తున్న సమాచారాన్ని చిన్న చిన్న మాటల గుంపులుగా విడగొడుతూ మాట్లాడతాం అనీ, అట్లాంటి మాటల గుంపులనే వాక్యాలు అంటాం అనీ ముందు చెప్పుకున్నాం. అట్లాంటి మాటల గుంపులో ఒకే ఒక క్రియ ఉండవచ్చు. లేదా అనేక (ఒకటి కంటె ఎక్కువ) క్రియలు కూడా ఉండవచ్చు. ఇది వక్త యొక్క ఇచ్ఛను (ఇష్టాన్ని) బట్టి ఉంటుంది. ఒకే ఒక క్రియ ఉంటే అది సరళవాక్యం.

వక్తయొక్క ఇచ్ఛను (ఇష్టాన్ని) బట్టి ఒక ఘటనను ఒక క్రియతో గాని, అనేక ఘటనలను అనేక క్రియలతో గాని చెప్పవచ్చు. సాధారణంగా ఎన్ని క్రియలు ఉంటే అన్ని ఘటనలు అనటంలో ఇబ్బంది ఉండదు. ఉదాహరణకు,

**20. బాలుడు గిన్నెలోనించి పిల్లికి పాలు గరిటెతో చిప్పలో పోస్తున్నాడు.**

దీన్ని ఒక ఘటనగా మనస్సులో అనుకుంటే 'బాలుడు, గిన్నె, పిల్లి, చిప్ప, గరిటె' పాలు అనే ద్రవ్యం ఈ ద్రవ్యం అంతటా వ్యాపించి ఉన్న ఒకానొక 'పని' (క్రియ) లోకంలో ( మన కళ్ళ ఎదుట) ఏర్పడటం తెలుస్తుంది. ఈ పని పైన చెప్పిన ద్రవ్యం అంతటా ఎట్లా వ్యాపించి ఉందో చూసే ముందు 'పోయు' ధాతువులోని వ్యాపారాన్ని ఫలాన్ని నిరూపిద్దాం (వ్యాపార ఫల నిరూపణ గురించి చూ. 11.3.1)

↗ వ్యాపారం → ఒక చోటునుంచి కిందికి పారేలా చేయటం (దీనికి ఆశ్రయం బాలుడు)

పోయు

↘ ఫలం → కిందికి పారటం (దీనికి ఆశ్రయం పాలు)

కిందికి పారేలా చేయటం బాలుడి యందు వ్యాపించి ఉంది. కిందికి పారటం పాల యందు వ్యాపించి ఉంది. కిందికి పారేలా చేయటానికి కర్తకు మిక్కిలిగా తోడ్పడటం గరిటె యందు వ్యాపించి ఉంది. పోయటానికి చోటు చిప్ప యందు వ్యాపించి ఉంది. కర్మ యందున్న 'కిందికి పారటం' అనే ఫలానికి మూలం (సోర్స్) గిన్నె యందు వ్యాపించి ఉంది; పోసినప్పుడు పాలను కర్త ఎవరికోసం వదులుకుంటున్నాడు అనేది పిల్లి యందు వ్యాపించి ఉంది.

ఈవిధంగా ఈ ద్రవ్యాలు అన్నీ ఆయా విధాలుగా కారకత్వాన్ని వహించి ఉన్నై. ఆ కారకత్వ భేదాలను ఈకింది పట్టికలో చూడవచ్చు.

| ద్రవ్యం | పోయు అనే క్రియ పుట్టటానికి ద్రవ్యం ఏం చేస్తున్నది? (ఎట్లా కారకం అవుతున్నది ?) | ఆ కారకత్వాన్ని ఏమంటాం ? |
|---|---|---|
| బాలుడు | ఒక చోటునించి కిందికి పారేలా చేయటం (వ్యాపారానికి ఆశ్రయం కావటం) | కర్త |
| పాలు | కిందికి పారటం (ఫలం ) | కర్మ |
| గరిటె | క్రియ ఏర్పడటంలో కర్తకు తోడ్పటం | కరణం |
| పిల్లి | కర్మ (పాలు) చివరికి చేరటానికి గమ్యంగా ఉండటం | సంప్రదానం |
| గిన్నె | పాలు 'కిందికి పారక ముందు' ఉన్న చోటు, ఇది కదలలేదు, పాలు వేరైనై | అపాదానం |
| చిప్ప | పని జరిగే చోటు | ఆధారం |

BRAOU

మాట్లాడేటప్పుడు ఇన్ని కారకాలలో వాక్యాలు రావటం కొంచెం అసహజమే. కాని ఇటువంటి వాక్యాన్ని ఎవరైనా వాడినా, రాసినా తప్పు అనలేం.

## 11.4.4. సరళవాక్యంలో క్రియ

ఇంతరకు క్రియ ఏర్పడటంలో ద్రవ్యం యొక్క కారకత్వాన్ని స్థూలంగా చెప్పుకున్నాం. ఆయా ద్రవ్యాలు వాక్యంలో నామాలుగా తమ కారకత్వాన్ని ఎట్లా వెల్లడి చేస్తే అనేది 11.3.7 లో చెప్పుకున్నాం. దీనికి సంబంధించిన మరి కొన్ని వివరాలు 11.5 లో చెప్పుకుంటాం. ఇప్పుడు వాక్యానికి ముఖ్యమైన క్రియపదం గురించి కొంత తెలుసుకుందాం. లోకంలో కేవలం ద్రవ్యం ఘటన కాజాలదు. అది ఒక క్రియ పుట్టటానికి కారకం అయినప్పుడు మాత్రమే ఘటన అవుతుంది. అదే వాక్యంగా వెలువడుతుంది. కనుక వాక్యంలో క్రియా పదం ముఖ్యమైనది అని చెప్పవలసి వస్తుంది.

క్రియ అంటే ఏమిటి ? ద్రవ్యంలో క్షణ క్షణం కలిగే మార్పే క్రియ. దీన్ని సినిమా ఫిల్మ్ రీలుతో పోల్చవచ్చు. కదులుతున్న మనిషిని ఫిల్మ్ మటీద మూవీ కెమేరాతో చిత్రిస్తే కదలని బొమ్మలు కొన్ని ఫ్రేములలో చిన్న చిన్నమార్పులతో

భాషా శాస్త్రాన్ని అనుసరించి నేటి వాడుక భాషలోని నామవాచకాలు అన్నీ ప్రథమావిభక్తిలో ఉన్నట్లే పరిగణిస్తారు. కనుక, 'రాముడు, పుస్తకము, ధేనువు, ఆవులు' వంటి పదాలలోని డు, ము, వు అనేవి ప్రాతిపదికలో భాగం. 'ఆవులు' లోని 'లు' బహువచన ప్రత్యయం, కనుక 'ఆవులు', బహువచన ప్రాతిపదిక ఈ కారణాల వల్ల వీటిలోని ప్రథమా విభక్తి ప్రత్యయం 'శూన్యం' కనుక ఆధునికుల పద్ధతిని బట్టి ప్రథమావిభక్తిలో ప్రత్యయాలు ఉండవు. ప్రాతిపదికనే ప్రథమా విభక్తిలో ఉన్నట్లు పరిగణించాలి.

ఇప్పుడు మళ్ళీ పైన చెప్పుకున్న 16వ వాక్యంతో పాటు మరి రెండు వాక్యాలను కూడ చూద్దాం.

**16.రాముడు పిల్లిని పెంచుతున్నాడు**

**17. పిల్లి రాముడి చేత పెంచబడుతున్నది.**

**18. గోపి పాపచేత బల్లను జరిపిస్తున్నాడు.**

16వ వాక్యంలో 'పెంచుతున్నాడు' అనే క్రియ 'రాముడి'ని చెప్తున్నది. కనుక 'రాముడు' ఉక్తార్థం, అందువల్ల ప్రథమావిభక్తి. అదే విధంగా 17వ వాక్యంలో 'పిల్లి' ఉక్తార్థం. కనుక ప్రథమావిభక్తి. 18వ వాక్యంలో గోపిఉక్తార్థం. కనుక ప్రథమా విభక్తి.

దీన్ని బట్టి, తెలుగులో, ఒక సరళవాక్యంలో ఒకే ఒక క్రియ ఉండగా, అది సమాపక క్రియ అయి ఉంటుంది. (సమాపక క్రియ అంటే వాక్యాన్ని పూర్తి చేసే క్రియ. అది లేకపోతే, వాక్యం పూర్తి కాదు, పూర్తి కానిది వాక్యమే కాదు. కనుక ఒక వాక్యంలో తప్పని సరిగా సమాపక క్రియ ఉంటుంది)

వాక్యంలోని సమాపక క్రియ చేత చెప్పబడిన నామవాచకం ఉక్తార్థంలో ఉన్నట్లుగా చెప్పబడుతుంది. ఉక్తార్థంలో ప్రథమావిభక్తి వస్తుంది. లేదా ఉక్తార్థం అయిన నామవాచకం ప్రథమా విభక్తిలో ఉంటుంది.

BRAOU

సాధారణంగా కర్త క్రియ చేత చెప్పబడినది అయి ప్రథమలో ఉంటుంది.

పైన చూపిన 16వ ఉదాహరణ వాక్యంలో 'రాముడు' పెంచటం అనే పనికి (వ్యాపారానికి) ఆశ్రయం కనుక కర్త. ఇది క్రియచేత చెప్పబడి, ప్రథమలో ఉంది. అదే విధంగా 21, 22, 23 ఉదాహరణ వాక్యాలలో పాప 'నవ్వటం' అనే వ్యాపారానికి, పిల్లలు 'ఆడటం' అనే వ్యాపారానికి కొత్త విద్యార్థులు 'కలిసిపోవటం' అనే వ్యాపారానికి ఆశ్రయాలు కనుక కర్తలు. అవి (పాప, పిల్లలు, కొత్త విద్యార్థులు, అనేవి) క్రియ చేత చెప్పబడుతున్నై కనుక ప్రథమలో ఉన్నై.

16. రాముడు పిల్లిని పెంచుతున్నాడు.

21. పాప నవ్వుతున్నది

22. పిల్లలు బంతితో ఆడుతున్నారు

23. కొత్త విద్యార్థులు పాత విద్యార్థులతో బాగా కలిసిపోయారు

కర్మ కూడా ఒక్కొక్కప్పుడు (కర్మణీ ప్రయోగంలో) క్రియ చేత చెప్పబడి ప్రథమలో ఉంటుంది. ఉదాహరణ వాక్యం చూండి.

17. పిల్లి రాముడు చేత పెంచబడుతున్నది.

ఇక్కడ పెంచటం అనే క్రియ యొక్క ఫలానికి (పెంచబడటం, పోషణ పొందటం) ఆశ్రయం అయిన పిల్లి కర్మ కాని ఇది క్రియ చేత చెప్పబడుతున్నది కనుక ప్రథమలో ఉంది.

ఈ రకమైన అసమాపక క్రియలకు కర్త అయిన నామాలకు ప్రథమ వస్తుంది. అని బాలవ్యాకరణం "భావార్థాది యోగంబునం గర్తకుం బ్రథమ యగు" (బాల. కారక 32) అనే సూత్రంలో చెప్పి.

"రాముడు వచ్చుట, రాముడు రాఁగా లక్ష్మణుఁడు, గాంచె; రాముఁడు విల్లందినం ద్రిలోకంబు లాకులంబు; రాముండు పట్టిన ప్రతిన వారింపందరంబు గాదు"

(5) కాలం,దూరం, కొలతలు తెలిపే పదాలకు కూడా సాధారణంగా ప్రథమ వస్తుంది.దీన్ని బాలవ్యాకరణం అనే సూత్రంలో తెలిపింది.

వాడు నిన్న వచ్చాడు

మీరు ఒక గంట నడిచారు

అతను ఆదివారం వస్తాడు

నేను ఒక మైలు నడిచాను.

దాని పొడవు నాలుగు అడుగులు

## 11.5.2 ద్వితీయావిభక్తి

ద్వితీయావిభక్తి ప్రత్యయం 'ను', ఇది చివర ఇకారం ఉన్న ప్రాతిపదికకు చేరిప్పుడు 'ని' గా మారుతుంది. (ఈ ప్రత్యయం ద్రుతంగా చెప్పబడింది. కనుక ద్రుతానికి సంబంధించిన వర్ణ పరమైన, సంధి పరమైన మార్పులు దీనికి, దీని వల్ల ఇతర వర్ణాలలోనూ ఏర్పడుతై. ద్రుతం గురించిన చర్చకు 14వ భాగం చూడవచ్చు)

వాక్యంలో కర్మ అయిన నామం ద్వితీయావిభక్తిలో ఉంటుంది.

"కర్మంబున ద్వితీయ యగు" (బాల. కారక 2 )

అట్లా ద్వితీయా విభక్తిలో ఉండటానికి ద్వితీయా విభక్తి ప్రత్యయం 'ను' సూచిస్తుంది.

7. రాజు బల్లను నెట్టాడు

16. రాముడు పిల్లిని పెంచుతున్నాడు.

BRAOU

ధాతువు యొక్క అర్థంలో ఇమిడి ఉన్న ఫలానికి ఆశ్రయం అయిన ద్రవ్యం కర్మ అని (చూ.11:3.1) ఇంతకు ముందు చెప్పుకున్నాం.

7వ వాక్యంలో 'బల్ల' నెట్టటం అనే ధాత్వర్థ ఫలం అయిన 'అవతలి వైపుకు కదలటానికి' (చూ. 11. 3.1) ఆశ్రయం కనుక కర్మ. దానికి ద్వితీయా విభక్తిలో 'ను' ప్రత్యయం చేరింది.

అదే విధంగా 16 వాక్యంలో కూడా 'పిల్లి' కర్మ. అది ద్వితీయా విభక్తిలో 'ను' ప్రత్యయం చేరింది. పిల్లి ఇకారాంతం కనుక 'ని' గా మారి 'పిల్లిని' అయింది.

↗ వ్యాపారం → పెంచటం, పోషణను ఇవ్వటం

పెంచు

↘ ఫలం → పోషణను పొందటం

ద్వితీయా విభక్తి ప్రత్యయం అప్రాణి వాచకాలైన నామాల మీద వికల్పంగా లోపిస్తుంది. ఆ కారణంగా

7. రాజు బల్ల నెట్టాడు

24. పిల్లలు బండి లాగుతున్నారు

25. మేస్త్రీ గోడ కడుతున్నాడు

మొదలైన వాక్యాలలో కర్మ ద్వితీయా విభక్తి ప్రత్యయం లేకుండానే కనిపిస్తుంది.

## 11.5.3 తృతీయావిభక్తి

తృతీయావిభక్తిలో చేతన్, తోడన్, అనే ప్రత్యయాలు వస్తై. చేతన్ అనే దానికి చేన్ అని, తోడన్ అనేదానికి తోన్ అని రూపాంతరాలు ఉన్నై. ఆధునిక వ్యవహారంలో చేత, తో అనే ప్రత్యయాలు మాత్రమే వస్తై.

చేత చెప్పబడుతున్నది కనుక 'గోపి' ప్రథమలోఉంది.

ఈ వాక్యంలోని క్రియ 'జరిపించు' లో ఒక విశేషం ఉంది. ఇందులో రెండు వ్యాపారాలు ఉన్నై. అవి

(1) బలం ఉపయోగించి కదలిక తేవడం (అంటే జరపటం అనే అసలు పని )

(2) అందుకు (అంటే జరపటానికి ) మరొకరిని ప్రయోగించటం (అంటే ఆ పనిలో పెట్టటం)

ఇటువంటి క్రియలను ప్రేరణార్థక క్రియలు అంటారు. ఈ జరిపించు అనే ప్రేరణార్థక క్రియకు వ్యాపార ఫలాల నిరూపణను చూద్దాం.

వ్యాపారం1 → బలం ఉపయోగించి కదలిక తేవటం
వ్యాపారం ↗ ↘
జరిపించు ↗ ↘ వ్యాపారం2 1కి ఇతరులను ప్రయోగించటం
ఫలం → జరగటం

పై నిరూపణలో వ్యాపారం 1కి ఆశ్రయం భౌతికంగా 'కదిలించటం' అనే పని చేసే వ్యక్తి. ఇదే అసలు కర్త. కాని ఇది క్రియలోని మార్పు కారణంగా (ప్రేరణార్థకంగా వాడటం వల్ల) ప్రయోజ్య ( ప్రయోగించబడినది) కర్తగా చెప్పబడుతుంది. పై వాక్యంలో 'పాప' అసలు కర్త. ఇక్కడ ( ఈ వాక్యంలో) ప్రయోజ్య కర్త. వ్యాపారం 2కు ఆశ్రయం అయిన వ్యక్తిని 'ప్రేరక కర్త' అంటారు. సాధారణంగా ప్రేరణార్థక క్రియ ప్రేరక కర్తనే చెప్తుంది. (అభిహితం చేస్తుంది). కనుక ప్రేరక కర్త (గోపి) క్రియ చేత అభిహితం అయి (చెప్పబడి) వాక్యంలో ప్రథమలో ఉంది అసలు కర్త (ప్రయోజ్య కర్త) క్రియచేత చెప్పబడదు కనుక వాక్యంలో తృతీయ వచ్చి, 'చేత' అనే ప్రత్యయాన్ని పొందింది.

(2) తో (గ్రాంథిక భాషలో తోడన్ / తోన్)

తో ప్రత్యయం ప్రదానంగా రెండు అర్థాలలో ఉపయోగిస్తారు. (అ) కరణాన్ని తెలపటానికి (ఆ) సహార్థంలో (అ) కరణకారకం (11.3.2) అయిన నామవాచకాన్ని (అంటే కరణాన్ని) తెలపటానికి వాక్యంలో తో అనే ప్రత్యయం చేరుతుంది. 2వ ఉదాహరణ వాక్యం చూడండి.

2. రాముడు కత్తితో మామిడి పండును కోశాడు

ఈ వాక్యంలో రాములు కత్తి కరణం. కనుక వాక్యంలో తో ప్రత్యయం చేరింది. ఇటువంటివే ఈ కింది వాక్యం కూడా

**26. బాలుడు పెన్సిలుతో ఉత్తరం రాస్తున్నాడు.**

**27. రవి గొడ్డలితో కట్టెలు కొడుతున్నాడు.**

కాని, ఈ కింది ( 28వ) వాక్యంలోని కరణంలో ఒక విశేషం ఉంది.

**28. రవి కాయితంతో బొమ్మ తయారుచేస్తున్నాడు**

ఈ వాక్యంలో తో ప్రత్యయం చేరిన నామం 'కాయితం' కూడా కారణమే. కాని ఇది 2వ వాక్యంలోని కరనం వంటిది కాదు. ఈ 25వ వాక్యంలోని తయారుచేయు అనే ధాతువు అర్థంలోని వ్యాపారం. ఫలాలను చూద్దాం.

↗ వ్యాపారం → లేని ఒక వస్తువుకు రూపాన్ని ఇవ్వటం
తయారుచేయు
↘ ఫలం → అప్పటిదాకా లేని రూపం ఏర్పడుతుంది.

ఈ వాక్యంలో వ్యాపారానికి ఆశ్రయం 'రవి' కనుక కర్త. ఇది క్రియచేత చెప్పబడి ప్రథమలో ఉంది. ఫలానికి ఆశ్రయం 'బొమ్మ' ఇది కర్మ ( ఇది కర్త ఊహా లోకంలో ఉంది. దానికి అతడు రూపం ఇవ్వాలనుకోవటమే తయారుచెయ్యటం అంటే) ఇది ద్వితీయంలో ఉండి దీనిని 'ను' ప్రత్యయం చేరాలి. కాని 'బొమ్మ' అప్రాణి వాచకం కనుక ' ను' ప్రత్యయం చేర్చకపోయినా పరవాలేదు. ద్వితీయలో ఉన్నట్లే.

ఈ వాక్యంలో 'తో' ప్రత్యయం చేరిన 'కాయితం' కర్తకు క్రియ తెలిపే పనిలో మిక్కిలి తోడ్పడేది కనుక కరణం (చూ.11.3.2) కాని ఈ కరణమే 'బొమ్మ' రూపాన్ని పొందుతున్నది. కర్మ అయిన 'బొమ్మ' ఏర్పడిన తర్వాత కరణం తన గుర్తింపును కోల్పోతున్నది. కాని, 2వ ఉదాహరణ వాక్యం.

BRAOU

(3) వాడుక భాషలో చతుర్థి

ఆధునిక భాషలో 'కొఱకు' అనే ప్రత్యయం 'కోసం' అనే రూపాంతరంతో 'ప్రయోజనాన్ని (పర్పస్) తెలిపే విభక్తి ప్రత్యయంగా కనిపిస్తుంది. ఇది బాల వ్యాకరణం "ఉద్దేశ్య మాత్రంబునకు" కొఱకు వస్తుంది. అని "పురుషార్థంబు కొఱకుఁ బ్రయత్నించవలయును" వంటి వాక్యాలలోని 'కొఱకు' వంటిది. ఇక్కడ ఉద్దేశ్యం అంటే దీన్ని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తామో అది. దీని ప్రయోజనార్థకం. అందాం.

పురుషార్థం కొరకు / కోసం ప్రయత్నించాలి.

రవి ఉద్యోగం కొరకు / కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు

వాడుక భాషలో కొరకు కంటె కోసంఎక్కువగా కనిపిస్తుంది

రవి కోసం / కొరకు ఎవరో వచ్చారు

పోలీసులు దొంగల కోసం / కొరకు వెతుకుతున్నాడు

వాడుకభాషలో సాధారణంగా కొరకు కంటె కోసం అనేదే ఎక్కువగా కనిపిస్తుంది.

## 11.5.5 పంచమీ విభక్తి

వలనన్, కంటెన్ పట్టి అనేవి పంచమీ విభక్తి ప్రత్యయాలుగా బాలవ్యాకరణం చెప్పింది. (బాల, తత్సమ 5) కాని , భాషలో 'రావటం' , 'పోవటం' అనే అర్థం ఇచ్చే (గమనార్థక) క్రియలు వాడినప్పుడు 'అపాదానం' (బయల్దేరే చోటు (సోర్స్) అనే అర్థంలో వచ్చే నామానికి వలన ప్రత్యయం బదులుగా 'నుండి' అనే ప్రత్యయం వాడడమే తెలుగు భాషకు సహజమైన పద్ధతిగా కనిపిస్తుంది. ఈవిధంగా వలన బదులుగా నుండి అనేది వస్తుంది అనే సమాచారాన్ని బాలవ్యాకరణం కారక 10, 11 సూత్రాలలో పొందుపరచింది.

ఈ 'నుండి' అనేది చారిత్రకంగా 'ను' అనే ద్వితీయా విభక్తి ప్రత్యయం మీదకాని, (అ) న్, అనే సప్తమీ విభక్తి ప్రత్యయం మీది కాని 'ఉండి (ఉండు ధాతువు యొక్క క్త్వార్థ రూపం) చేరి ఏర్పడి కాలక్రమంలో 'నుండి' అనే ప్రత్యయంగా స్థిరపడిపోయింది. దానితో ఇందులో 'ఉండు' అనే ధాతు రూపం ఉంది అనే ఎరుక (స్పృహ) మాట్లాడేవారిలో తొలగిపోయింది. అయినప్పటికి బాలవ్యాకరణం కారక 10, 11 సూత్రాలలో ఈ సమాచారం అందించింది. ఈ కింది వాక్యాన్ని చూడండి.

'రవి ఇంటనుండి వచ్చెను' అనే వాక్యాన్ని చూస్తే మాట్లాడేవారి మనస్సు లోపలి పొరలలో 'రవి ఇంతవరకు ఇంట్లో ఉండి ఇప్పుడు వచ్చాడు' అనే భావం ఉండి ఉంటుంది అని మనం భావించవచ్చు. ఇక్కడ సప్తమీ ప్రత్యయమే సమంజసమై ఉండగా, ద్వితీయ 'ను' సప్తమి, 'అన్' ప్రత్యయాలలోని నకారం వల్ల వీటిలోని పోలిక కారణంగా ఇక్కడ ద్వితీయ, సప్తమి ప్రత్యయాలు రెండూ రావటానికి కారణం అయి ఉండవచ్చు.

'అపాదానాని'కి (బయల్దేరే చోటు (సోర్స్)కు ద్వితీయతో గాని, సప్తమితో గాని కలిసివచ్చే 'ఉండి' శబ్దానికి ఈ కింది ఉదాహరణలు బాలవ్యాకరణం చూపింది.

వనమునుండి వచ్చెను; వనమందుండి వచ్చెను

ఊరినుండి వచ్చెను; ఊరనుండి వచ్చెను

(1) వలనన్ అనే ప్రత్యయం వచ్చే సందర్భాలు

"అపాయ భయ జగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరామాంతర్ధి వారణంబు లెద్దాన నగు దానికి వలన వర్ణకం బగు" (బాల. కారక 9)

BRAOU

(3) 'పట్టి'

'పట్టి' ప్రత్యయం హేతువులైన గుణాలకు, క్రియలకు వస్తుంది ( చూ. బాల కారక 14) ఈ ప్రత్యయం చేరే ముందు ప్రాతిపదికకు సుగాగమం వస్తుంది ( దీన్ని బాలవ్యాకరణం చెప్పలేదు. కాని ఉదాహరణలలో చూపింది).

జ్ఞానముఁబట్టి ముక్తుఁడగును

పనిని బట్టి జీతం వస్తుంది

ఇది నీ మాటలను బట్టి తెలుస్తుంది.

కొన్ని చోట్ల 'పట్టి' కి బదులుగా 'వలన' (వాడుకభాషలో 'వల్ల') కూడా వస్తుంది

జ్ఞానము వలన ముక్తి లభిస్తుంది. ఇది నీమాట వల్ల తెలుస్తున్నది

## 11.5.6 షష్ఠి విభక్తి

కు, యొక్క లోపల అనేవి షష్ఠి విభక్తి ప్రత్యయాలుగా బాలవ్యాకరణం చెప్పింది (బాల తత్సమ 6) కు ప్రత్యయం ఇకారాంత ప్రాతిపదికల మీద కి గామారుతుంది కు, లోపల ద్రుత ప్రకృతికాలు.,

(1) 'యొక్క'

ఈ ప్రత్యయం సంబంధంలో వస్తుంది. కొన్ని చోట్ల దీని బదులుగా 'కు' ప్రత్యయం వస్తుంది.

రాముని యొక్క గుణములు

వాడు నాయొక్క తమ్ముడు / వాడు నాకు తమ్ముడు

చాలచోట్ల 'యొక్క' కు లోపం వస్తుంది. (అంటే ప్రయోగంలో యొక్క కనిపించదు)

రాముని గుణములు, నా తమ్ముడు మొదలైనవి.

(2) 'లోపల'

'లోపల' తో బాటుగా 'లో' అనే ప్రత్యయం కూడా ఉంది. ఇది లోపల వర్ణకానికి మూల రూపం. దీనికి 'పల' అనే శబ్దం చేరి లోపల అయింది. ఈ 'పల' శబ్దం వెలుపల, డాపల, వలపల అనే శబ్దాలలో స్థలవాచకంగా కనిపిస్తున్నది 'లో' కూడా ద్రుతప్రకృతికమే

నిజానికి 'లో (పల)' సప్తమీ విభక్తిలో రావలసిన ప్రత్యయం. కాని ఇది నిర్ధారణ షష్ఠికి కూడా వస్తుంది. నిర్ధారణ అంటే ఒక గుంపులోని కొంత భాగం (ఏకదేశం) చూ. బాల కారక 16)

విద్యార్థులలో రవి సమర్థుడు : జంతువులలో ఏనుగు బలమైనది.

దీనికి సప్తమి కూడా వస్తుంది

విద్యార్థుల యందు రవి సమర్థుడు, జంతువులయందు ఏనుగు బలమైనది.

విద్యార్థులలో రవి సమర్థుడు, జంతువులలో ఏనుగు బలమైనది.

(3) 'కు'

'కు' ప్రత్యయం తెలుగులో విరివిగా (విస్తృతంగా) వాడుకలో ఉంది. ఇది చాలా అర్థాలలో వస్తుంది. ఇతర విభక్తి అర్థాలలో కూడా ఇది వస్తుంది. ఆయా విభక్తుల దగ్గర ఈ సంగతి ఉదాహరణలతో వివరించటం జరిగింది. ఇక్కడ 'కు' ప్రత్యయం వచ్చే మరి కొన్ని ముఖ్యమైన అర్థాలను చూద్దాం.

| | |
|---|---|
| గమ్యార్థంలో (గమ్యం ఒక చోటు అయినపుడు) | : గోపి ఇంటికి వెళ్ళాడు, రాజు కొట్టుకు వెళ్ళాడు. |
| గమ్యార్థంలో (గమ్యం కాలంలో ఒక బిందువు అయినపుడు) | : రవి ఆరు గంటలకు వస్తాడు |
| ఆశ్రయార్థంలో ('ఉండు' క్రియ చేత చెప్పబడే నామానికి ఆశ్రయమైనది అనే అర్థంలోనూ | : రాజుకు ఇల్లు ఉంది. రవికి ఇద్దరు కొడుకులు |



BRAOU

ఇది ద్వితీయ మీద చేరుతుంది

నేను రవిని గురించి చెప్పాను.

(2) తోబాటు (along with / beside)

సుగుణతో బాటు పిల్లలందరూ వచ్చారు

అతనికి కారుతో బాటు డ్రైవర్ని కూడా ఇచ్చారు

(3) లోకి, లోనించి

పాప గదిలోకి వెళ్ళింది. కిటికీ లోనించి చూస్తున్నది. రవి సమస్యల లోనించి బయటపడ్డాడు

(4) గుండా; ద్వారా

వాళ్ళు కొంత దూరం ఒక సన్నని మార్గం గుండా ప్రయాణించారు

వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చు

(5) దాకా; వైపు

రవి బడి దాకా వెళ్ళాడు, రాజు బడివైపు వెళ్ళాడు

(6) స్థల వాచకాలైన శబ్దాలు: పక్కన; ముందు; వెనక; కింద; మధ్య: దగ్గర

మేక చెట్టు పక్కన ఉంది; చెట్టు కింద ఉం. ద 'ర ఉంది; నా దగ్గర ఆ పుస్తకం లేదు

బల్ల వెనుక కుర్చీ ఉంది, లం పుస్తకాల మధ్య ఉ ది.

## 11.6 సరళవాక్య స్వరూపం

BRAOU

ప్రస్తుతం సరళవాక్యాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే వాక్యంలోని పదక్రమాన్ని గురించి చెప్పుకుందాం. పదక్రమాన్ని, వాక్య నిర్మాణ ప్రక్రియను పరిశీలిస్తూ సరళ వాక్య స్వరూపాన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిద్దాం.

### 11.6.1 పద క్రమం

తెలుగు వాక్యాన్ని (వాక్యంలోని విషయాన్ని) 'ఉద్దేశ్యం, విధేయం' అని రెండు భాగాలు చెయ్యవచ్చు. ఉద్దేశ్యం ముందు వస్తుంది, దాని తర్వాత విధేయం వస్తుంది. ఆంగ్లంలో ఉద్దేశ్యాన్ని subject అని , విధేయాన్ని Predicate అని అంటారు. ఉద్దేశ్యం వక్తకూ శ్రోతకూ తెలిసి ఉంటుంది. విధేయం వక్తకు మాత్రమే తెలిసి శ్రోతకు తెలియజేస్తున్న అంశం అయి ఉంటుంది. కనుక విధేయం ఉద్దేశ్యానికి సంబంధించిన వివరణ అని చెప్పవచ్చు (చూ. ప్రౌఢ వాక్య 5, 6)

వాక్యం → (ఉద్దేశ్యం + విధేయం)

(వక్తకూ శ్రోతకూ తెలిసినది) (వక్తకు మాత్రమే తెలిసినది, ప్రస్తుత వాక్యం ద్వారా శ్రోతకు తెలపబడుతున్నది)

↓ ↓

16. రాముడు పిల్లిని పెంచుతున్నాడు.

రాముడు ఉద్దేశం. రాముడు ఎవరో వక్తకూ శ్రోతకూ తెలుసు. (శ్రోతకు రాముడు ఎవరో తెలిసి ఉండకపోతే వాక్యాన్ని రాముడు అని మొదలు పెట్టడానికి వీలు ఉండదు. అప్పుడు 'రాముడు అనే కుర్రవాడు ఉన్నాడు' అనే రాముడిని గురించిన పరిచయ వాక్యం ముందుగా రావలసి ఉంటుంది )

ఇది శ్రోతకు, ఈ వాక్యం ద్వారా కొత్తగా తెలుస్తున్న సమాచారం ఇందులో 'పెంచుతున్నాడు' అనే క్రియ ముఖ్యమైనది

ఉద్దేశ్యంగా వస్తె

రాజుకు ఇల్లు ఉంది. రవికి ఇద్దరు కొడుకులు, మొ॥ మరిన్ని ఉదాహరణ వాక్యాలకు చూ.11.5.6)

సాధారణంగా తెలుగు వాక్యంలోని పదక్రమం చాలా వరకు వక్త ఇచ్ఛ మీద ఆధారపడి ఉంటుంది. అందువల్ల వాక్యంలో పదక్రమం ఈవిధంగానే ఉంటుంది అని నిక్కచ్చిగా చెప్పలేం. అయినప్పటికీ వాక్యంలో మొదటిది ఉద్దేశ్యం. చివరిది క్రియ, క్రియకు ముందు కర్మ అనే క్రమం మిక్కిలి సాధారణమైనది అని మాత్రం చెప్పవచ్చు.

పదక్రమం గురించి మరొక అంశాన్ని కూడా నిక్కచ్చిగా చెప్పగలం. ఆయా నామవాచకాలకు చెందిన విశేషణాలు తప్పనిసరిగా ఆ నామవాచకానికి ముందు వస్తె.

బొమ్మ : చిన్నబొమ్మ మిత్రుడు : పాతమిత్రుడు రంగు : ఎర్రరంగు

విశేషణాలు ఒకటి కంటె ఎక్కువ ఉన్నప్పుడు వాటి ప్రాధాన్య క్రమం ఈ విధంగా ఉంటుంది

రంగును తెలిపే విశేషణం - గుణవాచకం - సంఖ్యావాచకం - సార్వనామికం (గుణవాచకాలు ఒకటి కంటె ఎక్కువ ఉన్నప్పుడు వాటిని ఏది ముందు వాడాలో వక్త ఇచ్ఛను బట్టి ఉంటుంది )

పైన చూపిన క్రమంలోని విశేషణాలలో రంగులు తెలిపే విశేషణం నామానికి అంటిపెట్టుకొని దానికి ముందు వస్తుంది. దానికి ముందు గుణవాచకం వస్తుంది. గుణవాచకానికి ముందు సంఖ్యావాచకం వస్తుంది. సంఖ్యా వాచకానికి ముందు సార్వనామికం వస్తుంది.

ఎర్ర పుస్తకాలు

పెద్ద ఎర్ర పుస్తకాలు

రెండు పెద్ద ఎర్ర పుస్తకాలు

నా రెండు పెద్ద ఎర్ర పుస్తకాలు

### 11.6.2 వాక్య నిర్మాణ ప్రక్రియ

కారక ప్రక్రియ వాక్యనిర్మాణ ప్రక్రియయే. ఇది వాక్యం యొక్క ఉత్పాదననూ (జనరేషన్) విశ్లేషణనూ (అనాలిసిస్) సాధ్యం చేస్తుంది. కారక సిద్ధాంతానికి మూలం అయిన పాణినీయానికి ఆధునిక ఉత్పాదక వ్యాకరణానికి పోలికలు ఉన్నై అని ఆధునిక భాషా శాస్త్రవేత్తలు గుర్తించారు. (చూ. పి.యస్. సుబ్రహ్మణ్యం గారిన పాణినీయం శాస్త్ర లక్షణాలు అనే గ్రంథంలో మొదటి అధ్యాయం )

లోకంలో జరిగిన ఒక ఘటనను వాక్యంగా వెలువరించటానికి వక్త ఆ ఘటనలో ఇమిడి ఉన్న ద్రవ్య వ్యాపారాలను గుర్తిస్తాడు. ఆ వ్యాపారం పుట్టటానికి ద్రవ్యం ఎటువంటి కారకత్వాన్ని పూని ఉంది అనే విచారం అతడి మెదడులో జరుగుతుంది. అప్పుడు వక్త చేసే కాల వివక్షతో క్రియా పదం ఏర్పడుతుంది. క్రియా పదం ఏర్పడేటప్పుడు వక్త వాక్యంలో చెప్తున్న 'విషయానికి' ఉద్దేశ్యం అయిన నామం ముందు వెలువడి ఆ నామం యొక్క లింగ వచనాలతో క్రియాపదం రూపుదిద్దుకుంటుంది. అప్పుడు ఆయా కారకాలకు (అంటే నామాలకు ) తగిన విభక్తి ప్రత్యయాలను చేర్చి తగిన పదక్రమంలో వాక్యంగా చెప్పటం జరుగుతుంది. ఇది వాక్యం పుట్టుకనూ లేదా ఉత్పాదననూ (జనరేషన్) నిరూపించే దశ. కారకానికి ఇచ్చిన 'క్రియా' జనకత్వం కారకత్వం' అన్న నిర్వచనం ఈ ప్రక్రియను ప్రతిబింబిస్తుంది.

ఉదాహరణకు ఒక బాలుడు, కుంచె, కాయితం అనే ద్రవ్యాలు - బొమ్మ వెయ్యటం అనే ఘటన ఉండగా, వక్త కాలవివక్ష చేసి, బాలుడు అనే ఉద్దేశ్యాన్ని ఏర్పరచుకుంటాడు. దాన్ని క్రియ ఉక్తం చేసేవిధంగా 'వస్తాడు' అనే క్రియా పదం వస్తుంది. దానితో పాటు గానే దాని కారకాలు కూడా వెలువడుతై. వ్యాపారాశ్రయం అయిన కర్త ఉక్తం అయి ప్రథమలో వెలువడుతుంది. ఫలాశ్రయమైన కర్మ 'బొమ్మ' ద్వితీయలో ఉండాలి. ఇది అప్రాణి వాచకం కనుక ద్వితీయలోఉన్నా విభక్తి ప్రత్యయం రాదు. కరణం అయిన 'కుంచె' తృతీయా విభక్తిలో 'తో' అనే ప్రత్యయాన్ని పొంది వెలువడుతుంది. పదాల ప్రాధాన్యాన్ని బట్టి, వక్త ఇచ్ఛను బట్టి ఉండదగిన పదక్రమంతో కూడిన



BRAOU

- సంస్కృత భాష పద్ధతిని అనుసరించి తెలుగులోని విభక్తులు ఏడుగా విభజించబడినై కాని తెలుగు భాష పద్ధతిని అనుసరించి మరికొన్ని విభక్తులను గుర్తించవచ్చు. వాటిని వ్యక్తం చేయటానికి కొన్ని అనుస్థానులను ఉపయోగించటం జరుగుతుంది.
- తెలుగు వాక్యంలోని విషయాన్ని ఉద్దేశ్యం విధేయం అని రెండు విభాగాలుగా గుర్తించవచ్చు. ఉద్దేశ్యం వాక్యం మొదట వస్తుంది. క్రియ విధేయంలో చివరి పదంగా ఉంటుంది. కర్త ఉద్దేశ్యంగా రావటం ఎక్కువగా కనిపిస్తుంది. కర్మ విధేయంలో క్రియకు ముందు స్థానంలో వస్తుంది. తక్కిన కారకాలు కర్తకూ కర్మకూ మధ్య వస్తే వాటి క్రమం కర్త ఇచ్చను బట్టి ఉంటుంది.

## 11.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 40 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి

1. సరళవాక్యంలో కారకాన్ని గురించి సోదాహరణంగా వివరించండి
2. సరళవాక్య నిర్మాణాన్ని గురించి రాయండి

II. కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 20 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి

1. కారకం - విభక్తి వీటి మధ్య గల సంబంధాన్ని వివరించండి
2. తెలుగులో విభక్తులు ప్రవర్తిల్లే తీరును గురించి రాయండి

BRAOU

**అభ్యాసాలకు జవాబులు**

1. వ్యాకరణంలో కారకం అంటే క్రియాపదం సూచించే పని జరగటానికి కారణభూతం అయిన వస్తువును, లేదా వ్యక్తిని తెలిపే నామవాచకం. నామవాచకం క్రియ ఏర్పడటానికి ఎన్నో విధాలలో కారకం అవుతుంది. వాటినే కారకత్వం భేదాలు అంటారు అవి.

| | | |
|---|---|---|
| కర్త : ధాత్వర్థ వాపారాశ్రయం | : | ఉదా : రాముడు నవ్వాడు |
| కర్మ : ధాత్వర్థ ఫలాశ్రయం | : | రాముడు పండు కోశాడు |
| కరణం : క్రియ ఏర్పడటంలో కర్తకి మిక్కిలి తోడ్పడేది | : | రాముడు కత్తితో పండు కోశాడు |
| సంప్రదాయం : కర్మ ఎవరిని చేరుతుందో అది | : | రాముడు హరికి పండు ఇచ్చాడు |
| అపాదానం : వేర్పాటులో కదలకుండా ఉండేది | : | కొమ్మనుండి పండు రాలింది |
| అధికరణం : ఆధారమైనది | : | రవి గదిలో ఉన్నాడు |
| సంబంధం : మరొక నామవాచకంతో అన్వయించేది | : | వాడు రవికి బంధువు / వాడు రవి బంధువు |

2. వాక్యం యోగ్యత, అకాంక్ష, ఆసత్తి అనే లక్షణాలు కల పదాల గుంపు. మనం మాట్లాడేటప్పుడు కొన్ని కొన్ని పదాలుగా ఆపి ఆపి మాట్లాడుతాం. అట్లా ఆపి ఆపి మాట్లాడే పదాల గుంపే వాక్యం అని కూడా చెప్పవచ్చు. ఆ పదాలకు యోగ్యత ఆకాంక్ష, ఆసత్తి అనే లక్షణాలు ఉంటాయి. యోగ్యత అంటే రెండు పదాలు కలిసి రాగల లక్షణం బల్ల ఆలోచించింది' అనే మాటల గుంపులో ఇట్లా కలిసి రాగల లక్షణం లేదు. ఆలోచించటం అనే క్రియకు కర్తగా రాగల శక్తి బల్లకు లేదు. కనుక యోగ్యత లేని ఈ పదాలు రెండూ కలిసి వాక్యం కాలేవు. ఆకాంక్ష అంటే ఒక పదం చెప్పగానే దానితో అన్వయించిన గల మరొక పదం కొరకు కలిగే కోరిక. క్రియ చెప్పిన వెంటనే నామవాచకాల కొరకు,నామవాచకాలు చెప్పిన వెంటనే క్రియ కొరకు కోరిక కలుగుతుంది. ఆ పదాలుచెప్పినప్పుడే అనిమొత్తం కలిసి వాక్యం అవుతై. ఆసత్తి అంటే పదాల మధ్య ఎక్కువ వ్యవధి లేకుండా

# భాగం - 12 తెలుగు వాక్య నిర్మాణ విధానం

విషయ క్రమం


12.0 ఉద్దేశం

12.1 ప్రవేశిక

12.2 వాక్యభేదాలు

12.3 వాక్యాల స్వరూప విభజన

12.3.1 క్రియా రహితవాక్యాలు

12.3.1.1 అధ్యాహారం వల్ల క్రియ వాడని వాక్యాలు

12.3.1.2 సమీకరణ వాక్యాలు

12.3.1.3 సమీకరణ వాక్యాల లోని ప్రత్యేకత

12.3.1.4 సమీకరణ వాక్యాలు : నామ బంధాలు

12.3.1.5 నామ్నీకృత విశేషణాలు

12.3.1.6 సమీకరణ వాక్యాల నిర్మాణం

12.3.1.7 సమీకరణ వాక్యాలలో అనుభక్తి

12.3.2. క్రియా సహిత వాక్యాలు

12.4 వాక్యాల స్వరూప విభజన : సామాన్య - సంశ్లిష్ట - సంయుక్తవాక్యాలు

12.4.1 వాక్య నిర్మాణం

12.4.1.1 సమాపకక్రియ - అసమాపక క్రియ

12.4.1.2 క్రియా పదాల సంఖ్యను బట్టి వాక్యాల గుర్తింపు

12.4.2 సామాన్య వాక్యం ( సరళవాక్యం)

12.4.3 సంశ్లిష్ట - సంయుక్త వాక్యాలు

అభ్యాసం - 1

12.5 వాక్యం : స్వభావ విభజన

12.5.1 నిశ్చయార్థక వాక్యాలు

12.5.2 ప్రశ్నార్థక వాక్యాలు

12.5.3. విధ్యర్థక వాక్యాలు

12.5.3.1 నిర్ధారక విధ్యర్థక వాక్యాలు

12.5.3.2 వ్యతిరేక విధ్యర్థక వాక్యాలు

12.5.4 నిర్బంధార్థక వాక్యాలు

12.5.5 నిషేధార్థక వాక్యాలు

12.5.6 శక్యార్థక వాక్యాలు

12.5.7 అనుమత్యర్థక వాక్యాలు

12.5.8 సంభావనార్థక వాక్యాలు

12.5.9 సందేహార్థక వాక్యాలు

12.5.10 ఉభయ ప్రార్థనార్థక వాక్యాలు

12.5.11 ఆశీర్వార్థక వాక్యాలు

అభ్యాసం - 2

12.6 పదం : తత్సమ, అచ్చికాది భేదాలు

12.6.1 తత్సమాలు


BRAOU

విభజన అని వాక్యార్థ పరమైన విభజనను స్వ'భావ' అని చెప్పుకుందాం. పైన చెప్పిన సామాన్య (Simple) సంశ్లిష్ట, (complex) సంయుక్త compound) వాక్యాలు అనే విభజన వాక్యం యొక్క స్వరూపాన్ని బట్టి చేసింది. అట్లాగే స్వరూపాన్ని బట్టి వాక్యాలను క్రియ ఉన్న వాక్యాలు (క్రియా సహిత వాక్యాలు), క్రియ లేని వాక్యాలు (క్రియారహిత వాక్యాలు ) అనే విభజన కూడా చెయ్యవచ్చు. ( ఇక్కడ సహితవాక్యాలు) క్రియ లేని వాక్యాలు (క్రియారహిత వాక్యాలు) అని క్రియ వాడని వాక్యాలు లేదా క్రియ పైకి కనిపించని వాక్యాలు అవి 12,3.1. లో తెలుసుకుంటారు).

ఈ వాక్యాలన్నింటినీ (అంటే సామాన్య, సంశ్లిష్ట సంయుక్త, క్రియారహిత, క్రియా సహిత వాక్యాలను ) అని ఇచ్చే అర్థాన్ని బట్టి నిశ్చయార్థక వాక్యాలు (assertive sentences) , ప్రశ్నార్థక వాక్యాలు (interrogative sentences ) , నిర్బంధార్థక వాక్యాలు (imperative sentences ), నిషేధార్థక వాక్యాలు (obligatory sentences), శక్యార్థక వాక్యాలు (prohibitive sentences ), అనుమత్యర్థక వాక్యాలు (abilitative sentences ), సంభావనార్థక వాక్యాలు (permissive sentences ), సందేహార్థక వాక్యాలు (probabilistic sentences), ఉభయ ప్రార్థన వాక్యాలు (dubitative sentences), ఆశీర్వార్థక వాక్యాలు (hortative sentences) లు (optitative sentences ) అనే విభజనను కూడా చూడవచ్చు.

ఇది సమగ్రమైన విభజన కాకపోయినప్పటికీ, తెలుగులోని వాక్య స్వరూపాన్ని అర్థం చేసుకోటానికి ఉపయోగపడుతుంది. ఈ విభజనను ఈ క్రింది రేఖా చిత్రంలో చూద్దాం.




BRAOU

పై రేఖాచిత్రాన్ని బట్టి తెలుగులో వాక్యాలను 'వాక్యం ఎట్లా కనిపిస్తున్నది' అనేదాన్ని బట్టి 'స్వరూపం' విభజన

ఉదాహరణలు చూడవచ్చు.

రవి బాగా ఈదుతాడు, గిరి కూడా.

ఇక్కడ రెండవ వాక్యంలో 'బాగా ఈదుతాడు' అనే పదాలు అధ్యాహారం అయినై

"ఎక్కడికి వెళ్తున్నారు?" "ఇంటికి"

ఇక్కడ జవాబులో క్రియాపదం 'వెళ్తున్నాను' అధ్యాహారం అయింది

ఇదే విధంగా ఈ కింది ప్రశ్నలు, వాటికి సమాధానాలు చూడండి.

"రవి పాఠం చదువుతున్నాడా ?" "ఆ!"

"రవి ఏం చదువుతున్నాడు?" "పాఠం"

"పాఠం ఎవరు చదువుతున్నారు ? " "రవి"

ఇక్కడి సమాధానాలు అన్నీ వాక్యాలే. ఎందుకంటే అనివాక విషయాన్ని తెలుపుతూ రెండు పూర్ణ విరామాల మధ్య వెలువడినై. కాని వాటిలో క్రియాపదం లేదు. నిజంగా లేదు అనటానికి వీలు లేదు. ఉన్నది. అది అధ్యాహారం అయి ఉన్నది. కనుక ఇవి క్రియారహిత వాక్యాలు కావు. ఇవి క్రియ అధ్యాహారం అయిన వాక్యాలు.

క్రియ అధ్యాహారం అయిన వాక్యాలలో అధ్యాహారం అయిన క్రియ ఇది అని తెలుస్తుంది. పై సమాధానాలు చూడండి (బ్రాకెట్‌లో ఇచ్చినది అధ్యాహారం అయిన క్రియ అని మనకు తెలుస్తుంది).

"రవి పాఠం చదువుతున్నాడా ?" "ఆ! (చదువుతున్నాడు)"

"రవి ఏం చదువుతున్నాడు? "పాఠం (చదువుతున్నాడు)"

"పాఠం ఎవరు చదువుతున్నారు? "రవి (చదువుతున్నాడు)"

ఇంతవరకు చూసిన ఉదాహరణ వాక్యాలన్నీ ముందు వాక్యంలో వచ్చిన పదం అధ్యాహారం అయిన వాక్యాలు. తెలుగులో కొన్ని సందర్భాలలో 'ఉండు' క్రియాపదాన్ని వదిలేస్తాం. దాన్ని వినేవారు ఊహించుకోగలరు.

పద్మనాభానికి ఇద్దరు పిల్లలు.

నాకు టీ అలవాటు

గిరికి జ్వరం

BRAOU

## 12.3.1.2 సమీకరణ వాక్యాలు

సహజంగా క్రియ లేనట్లు కనిపించే వాక్యాలు ఇవి. అందువల్ల వీటిని క్రియ కనిపించని వాక్యాలు అనవచ్చు. వీటి నిర్మాణంలోనే ఒక తేడా ఉంది. తక్కిన వాక్యాలతో పోలిస్తే ఇవి ఒక ప్రత్యేకతను కలిగి ఉంటై అదేమిటో చూద్దాం.

రవివడ్రంగి

ఇక్కడ రవి ఉద్దేశం, వడ్రంగి విధేయం, ఉద్దేశ్యం విధేయం రెండూ కూడా ఒకే ఒక వ్యక్తిని తెలుపుతున్నై అదే దీనిలోని ప్రత్యేకత. అందువల్ల వీటిని సమీకరణ వాక్యాలు అని అంటారు. దీన్ని గురించి మరింత వివరంగా తర్వాత 12.3.1.3 లో చెప్పుకుందాం.

ఈ వాక్యంలో క్రియ లేదు. పోనీ, క్రియ ఏమైనా అధ్యాహారం అయిందా అంటే అదేదీ కనిపించదు. ఫలానా క్రియ అధ్యాహారం అయింది అని చెప్పటానికి కూడా ఇక్కడ ఏమీ లేదు. మరి క్రియ లేకుండా వాక్యం ఉండదు అని ఇంతకు ముందు చెప్పుకున్నాం కదా ! క్రియ లేని ఈ పదాల గుంపు వాక్యం ఎట్లా అయింది? నిజానికి ఇది క్రియ లేని వాక్యం అని చెప్పలేం.

ఎందుకంటే ఈ వాక్యాన్ని వ్యతిరేకించి చెప్పవలసివస్తే..

రవి వడ్రంగి కాడు లేదా రవి వడ్రంగి కాదు

అని చెప్తాం. ఇక్కడ వ్యతిరేకత 'కాడు / కాదు' వల్ల వచ్చింది. ఇవి క్రియాపదాలా ? కొంచెం నిదానించి చూస్తే ఇవి క్రియాపదాలే అని తెలుస్తుంది.

6 రవి ఇంటికి వెళ్ళడు.

3(c) నేను మంత్రిని×.*( మంత్రిని అయిన నేను) — నేను మంత్రిని కాను.( మంత్రిని కాని నేను)
3(d) నువ్వు రైతువి×.*( రైతుని అయిన నేను) — నువ్వు రైతువి కావు (రైతువి కాని నువ్వు)

4(a) రవి అన్నం తింటాడు×.*(అన్నం తినే రవి) — రవి అన్నం తినడు (అన్నం తినని రవి )
4(b) గోపి ఉత్తరం రాస్తాడు×.*(ఉత్తరం రాసే గోపి) — గోపి ఉత్తరం రాయడు ( ఉత్తరం రాయని గోపి)
4(c) సీత టీ తాగుతుంది×.*(టీ తాగే సీత) — సీత టీ తాగదు (టీ తాగని సీత)
4(d) గీత పాట పాడుతుంది×.*(పాట పాడే గీత) — గీత పాట పాడదు (పాట పాడని గీత)

* ఈ వాక్యాలలో క్రియ కనిపించటం లేదు అని చూపటానికి × గుర్తు పెట్టాం.

ఈ వాక్యాలన్నిటికీ బ్రాకెట్‌లలో ఇచ్చినవి ఆ వాక్యాలనించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణాలతో కూడిన నామవాచక రూపాలు. (ఇవి ఏర్పడే విధానాన్ని నామ్నీ కరణం అని చేకూరి రామారావు గారు అన్నారు. దాన్ని గురించి 13వ భాగంలో చెప్పుకుందాం) వీటిలోని క్రీగీటు గల రూపాలన్నీ క్రియాజన్యవిశేషణాలు ఇవి ఆయా వాక్యాలలోని క్రియాపదాలనించి ఏర్పడినవి.

అయిన : × నించి ఏర్పడిన క్రియాజన్య విశేషణం
కాని : 'కాదు / కారు / కాను / కావు' అనే క్రియాపదాల నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణం
తినే : 'తింటాడు' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్మ విశేషణం
రాసే : 'రాస్తాడు' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణం
రాయని : 'రాయడు' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణం
తాగే : 'తాగుతుంది' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణం
తాగని : 'తాగదు' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణం
పాడే : 'పాడుతుంది' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేషణం
పాడని : 'పాడదు' అనే క్రియాపదం నించి ఏర్పడ్డ క్రియాజన్య విశేసణం

BRAOU

పై నిరూపణలో క్రియాజన్య విశేషణాలన్నిటికీ వాక్యంలో ఒక క్రియాపదం ఉండటం చూడవచ్చు. కాని 'అయిన' అనే క్రియాజన్య విశేషణానికి వాక్యంలో ఎటువంటి క్రియాపదమూ లేకపోవటాన్ని కూడా చూడవచ్చు. ఇది ఒక లోటుగా కనిపిస్తుంది. నిజానికి ఇది లోటు కాదు. తక్కిన క్రియాజన్య విశేషణాలకు వలెనే దీనికి ('అయిన'కు) కూడ అక్కడ క్రియాపదం ఉండేది అని చెప్పటం తెలుగు భాషా నిర్మాణ పద్ధతికి వ్యతిరేకం కాదు. కనుక అక్కడ ( ×స్థానంలో) 'అగు' ధాతువు యొక్క రూపాలు తప్పనిసరిగా ఉండి ఉంటై అని చెప్పగలుగుతాం.

అందువల్ల ఈ వాక్యాలలో కూడా క్రియ ఉన్నది అని, అది కనిపించకుండా ఉన్నది అని చెప్పటం సరిగా ఉంటుంది.

### 12.3.1.3 సమీకరణ వాక్యాలలోని ప్రత్యేకత

12.3.1.2 లో మొదట సమీకరణ వాక్యాలను గురించి చెప్పి, 'రవి వడ్రంగి' అనే వాక్యం దగ్గర ఇటువంటి వాక్యాలలో ఒక ప్రత్యేకత ఉన్నది అని చెప్పుకున్నాం. దీన్ని కొంచెం వివరంగా చూద్దాం.

11వ భాగంలో వాక్యంలో 'ఉద్దేశ్యం' 'విధేయం' అనే రెండు భాగాలు ఉంటై అని ఉద్దేశ్యం చెప్పేవారికి వినేవారికి ఇద్దరికీ తెలిసినదని, విధేయం వక్తకు మాత్రమే తెలిసినదని అది 'ఉద్దేశ్యం' గురించి ఆ వాక్యం ద్వారా శ్రోతకు తెలియజేస్తున్న వివరణే అని చెప్పుకున్నాం (చూ. 11.6.1)

ఉంటై. 1వ గుంపులోని వాక్యాలకు ఆంగ్ల వాక్యాలు చూడండి. వాటిలో is, are, am వంటి 'be' forms ఉంటై తెలుగులో అట్టి వాక్యాలలో is, are, am వంటి క్రియలు ఉండవు.

| | | | |
|---|---|---|---|
| రవి వడ్రంగి | Ravi <u>is</u> a carpenter | మీరు పిల్లలు | You <u>are</u> children |
| నేను మంత్రిని | I <u>am</u> a minister | నువ్వు రైతువి | You <u>are</u> a farmer |

### 12.3.1.4 సమీకరణ వాక్యాలు : నామబంధాలు

సమీకరణ వాక్యంలోని ఉద్దేశ్యంలో ఒక నామబంధం (noun phrase) ఉంటుంది. ప్రస్తుత చర్చకు ఈ క్రింది వాటిలో ఏదైనా నామబంధమే.

| | |
|---|---|
| నామం ( నామవాచకం) | : చెట్టు, పులి, నేల, తమ్ముడు, రవి మొ॥ |
| సర్వనామం | : నువ్వు, నేను, అతను, ఆమె, అది మొ॥. |
| విశేషణం / విశేషణాలు + నామం | : ఆ బాలిక మంచి విద్యార్థి ఒక పెద్ద ఇల్లు రెండు మంచి ఎర్ర కలాలు మొద॥ |
| నామీకృత విశేషణం* | : మంచిది, పెద్దవి, చిన్నవాడు, పెద్దవాళ్ళు, నీది అతనివి, మీవాళ్ళు, రాముడిది, ఇంటివి ఊరివాళ్ళు మొ॥ |
| విశేషణం + నామ్నీకృత విశేషణం* | : ఆ కొత్తది, ఇద్దరు కొత్తవాళ్ళు |
| విశేషణాలు + నామ్నీకృత విశేసణం * | : ఆ ఇద్దరు కొత్తవాళ్ళు |
| * నామ్నీకృత విశేషణం | : నామంగాచేయబడిన విశేషణం (చూ.12.3.1.5) |

BRAOU

### 12.3.1.5 నామ్నీకృత విశేషణాలు

విశేషణం నామవాచకాన్ని విశేషించి చెప్తుంది కదా ! అంటే నామవాచకం యొక్క ప్రత్యేకతను చెప్తుంది అన్న మాట.

మంచి పుస్తకం అన్నప్పుడు ఆ పుస్తకం యొక్క ప్రత్యేకత '<u>మంచి</u>' పుస్తకం అయి ఉండటం, అందువల్ల 'మంచి' విశేషణం. 'నా పుస్తకం' అన్నప్పుడు ఆ పుస్తకం ప్రత్యేకత '<u>నా</u>' పుస్తకం అయి ఉండటం. 'మన మనిషి' అన్నప్పుడు ఆ మనిషి యొక్క ప్రత్యేకత '<u>మన</u>' మనిషి అయి ఉండటం. 'తమ్ముడి పుస్తకాలు' అన్నప్పుడు ఆ పుస్తకాల ప్రత్యేకత '<u>తమ్ముడి</u>' పుస్తకాలు అయి ఉండటం. 'ఇంటి ఇల్లాలు' అన్నప్పుడు ప్రత్యేకత '<u>ఇంటి</u>' ఇల్లాలు అయి ఉండటం కనుక 'మంచి' ఏవిధంగా విశేషణమో 'నా' , 'మన', 'తమ్ముడి' , 'ఇంటి' అనేవి కూడా అదే విధంగా విశేసణాలే అయితే.

మంచి : అసలు సిసలు విశేషణం. అంటే గుణవాచకమైన విశేసణం. మామూలుగా దీన్ని విశేషణం (adjective) అంటాం. ఇటువంటివే పెద్ద, చిన్న కొత్త మొదలైనవి.

నా, మన : సార్వనామిక విశేషణాలు (pronominla adjectives) ఇటువంటివే, మా, మీ, వాడి, అతని, దాని, వాళ్ళ మొదలైనవి.

తమ్ముడి, ఇంటి : నామిక విశేషణంలో (nominal adjectives) ఇటువంటివే. ఊరి, కంటి, రాముడి, స్నేహితుడి, మనవరాలి, మొదలైనవి.

*ఇవన్నీ ఒపవిభక్తిక రూపాలే. సర్వనామాల, నామవాచకాల ఔపవిభక్తిక రూపాలే విశేషణాలుగా పనిచేస్తే. ఈ విశేషణాలు + అవి విశేషించి చెప్పే నామవాచకాలు కలిసి నామబంధాలు (noun phrases) అవుతై. కనుక పైన పేర్కొన్న 'మంచి పుస్తకం' 'నా పుస్తకం', 'మన మనిషి', 'తమ్ముడి పుస్తకాలు', 'ఇంటి ఇల్లాలు' అనేవి అన్నీ నామబంధాలే.

అన్ని నామవాచకాల వలెనే ఇవి ( అంటే నామ్నీకరణం చెందిన విశేషణాలు) కూడా సమీకరణ వాక్యాలలో ఉద్దేశ్యంగానూ, విధేయంగానూ వస్తై. చూ. 12.3.1.6.

## 12.3.1.6 సమీకరణ వాక్యాల నిర్మాణం

నామ బంధం అంటే ఏమిటో పైన చెప్పిన వివరణను బట్టి అయా రకాల నామబంధాలు ఉద్దేశ్యంగానూ, విధేయంగానూ వచ్చి సమీకరణవాక్యాలు ఏర్పడతై, ఈ కింది పట్టికలో సమీకరణ వాక్యాలకు కొన్ని ఉదాహరణలు చూడవచ్చు. ఈ పట్టిక నుండే ఉద్దేశ్య విధేయాలలో వాడిన నామ బంధాలు ఎటువంటివో కూడా తెలుసుకోవచ్చు. ఆవిధంగా సమీకరణ వాక్యం (సామాన్య సమీకరణ వాక్యాల) నిర్మాణాన్ని ఈ కింది పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.

| | ఉద్దేశం | విధేయం | |
|---|---|---|---|
| నామవాచకం → | రవి | వడ్రంగి | ← నామవాచకం |
| సర్వనామం → | అది | పుస్తకం | ← నామవాచకం |
| సర్వనామం → | వాడే | వీడు | ← సర్వనామం |
| విశేషణం+నామం → | ఆ అమ్మాయి | అరుంధతి | ← నామవాచకం |
| విశేషణాలు+నామం → | ఆ కొత్తనటి | గీతావాణి | ← నామవాచకం |
| నామవాచకం → | నారాయణ | అతను | ← సర్వనామం |
| నామవాచకం → | సుబ్రహ్మణ్యం | నా తమ్ముడు | ← విశేషణం+నామవాచకం |
| నామవాచకం → | విద్యాసాగర్ | నా పెద్ద తమ్ముడు | ← విశేషణాలు+నామవాచకం |
| నామవాచకం → | రాజారావు | మనవాడు | ← నామ్నీకృత విశేషణం |
| నామవాచకం → | పద్మావతి | మంచిది | ← నామ్నీకృత విశేషణం |
| విశేషణం+నామ్నీకృత విశేషణం → | ఆ తెల్లవి | నావి | ← నామ్నీకృత విశేషణం |
| విశేషణం+నామ్నీకృత విశేషణం → | ఈ కొత్తవి | మా తమ్ముడివి | ← విశేషణం+నామ్నీకృత విశేషణం |

పై ఉదాహరణ వాక్యాలలోని ఉద్దేశ్య విధేయాలు రకరకాల నామబంధాలతో ఏర్పడినట్లు గ్రహించవచ్చు. వ్యతిరేక సమీకరణ వాక్యాలలో అగు ధాతురూపాలే కాను, కాము, కావు, కారు, కాడు, కారు, కాదు,కావు అనే విధంగా ఉంటై.

ఉత్తమ పురుష (ఏక/బహు) : నేను డ్రైవర్ని కాను : మేం విద్యార్థులం కాము
మనం పిల్లలం కాము

మధ్యమ పురుష (ఏక/బహు) : నువ్వు వడ్రంగివి కావు : మీరు డాక్టర్లు కారు

ప్రథమ పురుష (మనుష్యవాచకాలు) : అతను / వాడు విద్యార్థి కాడు ఆమె విద్యార్థిని కాదు
వాళ్ళు పిల్లల కారు

ప్రథమ పురుష (అమనుష్య వాచకాలు) : అది కుక్క కాదు : అవి పుస్తకాలు కావు:

సాధారణమైన వాడుక భాషలో ఈ కాను -కాము-కారు-కావు-కాడు మొదలైన రూపాలకు బదులుగా 'కాదు' అనే రూపమే కనిపిస్తూ ఉంటుంది.

నేను డ్రైవర్ని కాదు : మేం విద్యార్థులం కాదు; మనం పిల్లలం కాదు; నువ్వు వడ్రంగివి కాదు; మీరు డాక్టర్లు కాదు; అతను / వాడు విద్యార్థి కాదు; ఆమె విద్యార్థిని కాదు; వాళ్ళు పిల్లలు కాదు; అది కుక్క కాదు; అవి పుస్తకాలు కాదు.

BRAOU

### 12.3.2 క్రియాసహిత వాక్యాలు

ఒకనొక పని 'జరగటం' గురించి క్రియా పదాన్నిఉపయోగించి తెలిపే వాక్యాలన్నీ క్రియా సహిత వాక్యాలే. ఇవే కాకుండా, 'ఉండటం' గురించి తెల్పిపే వాక్యాలు కూడా సహిత వాక్యలే. వీటిలోని సమాపక క్రియ కాలబోధక రూపాలలోనూ, లేదా , ఆయా అర్థకాలలో - నిశ్చయార్థకం, విధ్యర్థకం, శక్యార్థకం, మొదలైన రూపాలలోనూ ఉంటుంది.

రవి అన్నం తింటున్నాడు; రవి అన్నం తినటం లేదు; రవి అన్నం తిన్నాడు; రవి అన్నం తినలేదు; రవి అన్నం తింటాడు; రవి అన్నం తినడు మొదలైన కాలబోధక రూపాలు.

గోపి బడికి వెళ్ళాలి? మీరు కూర్చోండి; మీరు వెళ్ళండి; వాడు ఈ పని చెయ్యగలడు; కుక్కలు చెట్లు ఎక్కలేవు మొదలైన నిశ్చయార్థకాది అర్థకాలలో వచ్చే వాక్యాలు.

క్రియా సహిత వాక్యాలే. క్రియా రహిత వాక్యాలు అనే విభాగంలో కాక తక్కిన అన్ని విభాగలలోనూ చర్చకు వచ్చే వాక్యాలన్నీ చాలా వరకు క్రియా సహిత వాక్యాలే.

**ఉద్దేశ్య-షష్ఠి వాక్యాలు** (Sentences with Dative subject)

తెలుగులో ఒక ప్రత్యేకమైన తరగతికి చెందిన వాక్యాలు ఉన్నై. వాటిలో క్రియ ఉంటుంది; కాని అది మామూలుగా తక్కిన క్రియాపదాల లాగా ఏర్పడినది కాదు. ఈ వాక్యాలలోని క్రియల లాగ తక్కిన క్రియాపదాలు ఏర్పడవు. తక్కిన క్రియాపదాలకు ఈవిధమైన వాడకం కనిపించదు. ఈ క్రియలను అపక్వ క్రియలు (defective verbs) అనవచ్చు.

అటువంటి అపక్వ క్రియలు గల వాక్యాలలో ఉద్దేశ్యం షష్ఠి విభక్తిలో ఉంటుంది. గుర్తింపు కోసం వీటిని ఉద్దేశ్య షష్ఠి వాక్యాలు (Sentences with Dative subject) అందాం. ఈ కింది ఉదాహరణలు చూండండి.

| నిర్ధారక వాక్యాలు | వ్యతిరేక వాక్యాలు |
|---|---|
| రవికి పళ్ళు కావాలి | సుగుణకు టీ అక్కర్లేదు / రమకు టీ వద్దు |
| అతనికి తెలుగు వచ్చు | నాకు ఫ్రెంచి రాదు<br>అతనికి పద్యాలు రావు |
| రవికి గీత తెలుసు | మోహన్‌కు రవి తెలియదు<br>నాకు అవిషయాలు తెలియవు |
| రవికి పదిరూపాయలు చాలు | నాకు ఈ టీ చాలదు<br>నాకు పదిరూపాయలు చాలవు |

BRAOU

## 12.4. వాక్యాల స్వరూప విభజన : సామాన్య - సంశ్లిష్ట-సంయుక్త వాక్యాలు

భాషలో వెలువడిన వాక్యాలన్నీ ఈ మూడింటిలో ఏదో ఒక విభాగానికి చెంది ఉంటై. మాట్లాడేటప్పుడు వాక్యాలను కొన్నింటిని కలిపి పెద్ద వాక్యంగా వెలువరించటం చాలా సహజం. ఉదాహరణకు :

**రవి ఇంటికి వెళ్ళి అన్నం తిన్నాడు.**

అనే వాక్యంలో రెండు పనులు జరిగినట్లుగా చెప్పబడింది. రెండు పనులూ రెండు ఘటనలు : ఇంటికి వెళ్ళటం, అన్నం తినటం. ఇవి 'రవి ఇంటికి వెళ్ళాడు; రవి అన్నం తిన్నాడు' అని రెండు వాక్యాలుగా చెప్పదగినవి. కాని, ఇట్లా రవి ఇంటికి వెళ్ళి అన్నం తిన్నాడు అని ఒకే వాక్యం వెలువడింది.

నేను తెచ్చిన పుస్తకం రవికి ఇచ్చాడు.

వాక్యాన్ని ఒకే వాక్యంగా చెప్పామన్నమాట.

(అ), (ఈ) వాక్యాలలోని అసమాపక క్రియను సమాపక క్రియగా మార్చి వాడితే

(అ) రవి అన్నం తింటూ : రవి అన్నం తింటున్నాడు

(ఈ) రవి అన్నం తిని : రవి అన్నం తిన్నాడు

ఈ వాక్యాలలోని అదే క్రియా రూపాన్ని మార్చి వాక్యం పూర్తి చేశాం.

### 12.4.1.2 క్రియాపదాల సంఖ్యను బట్టి వాక్యాల గుర్తింపు

ఒక వాక్యంలో ఎన్ని క్రియాపదాలు ఉంటే ఆ వాక్యంలో అన్ని వాక్యాలు ఇమిడి / కలిసి ఉన్నై అని చెప్పవచ్చు. ఇక్కడ క్రియాపదాలు అంటే సమాపక క్రియలు, అసమాపక క్రియలు, క్రియాజన్య విశేషణాలు, లౌకికంగా ఎన్ని ఘటనలు జరిగినట్లు చెప్తున్నామో భాషలో అన్ని క్రియలు వాడతాం. ఆ క్రియలను ఒక్కొక్కటి ఒక్కొక్క వాక్యంలో చెప్తే అవి సామాన్యవాక్యాలు, ఒకటి కంటె ఎక్కువ క్రియలను ఒక వాక్యంలో పెట్టి చెప్తే అవి సంశ్లిష్ట లేదా సంయుక్తవాక్యాలు. కనుక వాక్యాల కలయిక వల్ల సంశ్లిష్ట వాక్యాలు, సంయుక్త వాక్యాలు ఏర్పడుతున్నై దీన్ని ఇట్లా వివరించవచ్చు.

### 12.4.2 సామాన్య వాక్యం ( సరళ వాక్యం)

ఒకే ఒక క్రియ ఉన్నది సామాన్య వాక్యం. అంటే ఒకే ఒక క్రియ ఉండటం అనేది సామాన్య వాక్యాలను గుర్తించటానికి కొండ గుర్తు అన్నమాట. ఒకే ఒక క్రియ ఉన్నప్పుడు అది తప్పనిసరిగా సమాపక క్రియ అయిఉంటుంది. ఎందుకంటే ఒక వాక్యంలో తప్పనిసరిగా ఒక సమాపక క్రియ ఉండాలి కనుక., అ ' ఒకే ఒక క్రియ' క్రియా సహిత వాక్యాలలో అయితే కనిపిస్తుంది. కాని క్రియారహిత వాక్యాలలో అయితే క్రియ అధ్యాహారం అయి ఉంటుంది. లేదా కనిపించకుండా అన్వయాన్ని కలిగి ఉంటుంది.

ఉదా : **నేను ఉత్తరం రాశాను.** **మీరు ఆ కొండ ఎక్కాలి**

**రవి చెట్టు ఎక్కగలడు.** **ఇవ్వేళ వానరావచ్చు**

మొదలైన ఒకే ఒక క్రియ కలిగిన క్రియా సహిత వాక్యాలు.

**నా స్నేహితుడికి ఇద్దరు పిల్లలు** **అతను నా స్నేహితుడు**

మొదలైన క్రియాజన్య విశేషణం లేని క్రియారహిత వాక్యాలు సామాన్య వాక్యాలు

వాక్యార్థాన్ని బట్టి వాక్యాలను కొన్ని విభాగాలకు చెందినవిగా చెప్పవచ్చు అని 12.2. (వాక్య భేదాలు) లో చెప్పుకున్నాం. అక్కడ ఒక పట్టికలో ఆ విభాగాలను కూడా చూపించాం. ఆ పట్టికలో వాక్యార్థాన్ని బట్టి చేసే స్వభావ విభజనను చూడండి. వాటిలో చూపిన వాక్య భేదాలన్నింటిలోనూ సామాన్య వాక్యాలు ఉంటై. వాటిని 12.5లో చూడవచ్చు.

### 12.4.3 సంశ్లిష్ట - సంయుక్త వాక్యాలు.

వీటి గురించిన వివరణ, ఇవి ఎట్లా ఏర్పడేది 13వ భాగంలో చెప్పుకుందాం. ఇప్పటికి స్థూలంగా రెండు మూడు ఉదాహరణలతో చూద్దాం.

**(1) సంశ్లిష్ట వాక్యం**

ఒకే ఒక సమాపక క్రియ, కొన్ని* అసమాపక క్రియలు, లేదా కొన్ని* క్రియాజన్య విశేషణాలు ఉన్న వాక్యాలు సంశ్లిష్టవాక్యాలు ( *కొన్ని అంటే ఒకటి లేదా అంతకంటె ఎక్కువ.) ఒక వాక్యం మరొక వాక్యంలో ఇముడ్చబడి సంశ్లిష్ట వాక్యం ఏర్పడుతుంది.

BRAOU

క్రియారహిత వాక్యాలు కూడా ఉంటై. ముందే చెప్పినట్లుగా సామాన్య వాక్యాలలోనూ, సంశ్లిష్ట వాక్యాలలోనూ, సంయుక్త వాక్యాలలోనూ ప్రకటనార్థక వాక్యాలు ఉంటై.

ప్రకటనార్థక వాక్యాలు నిర్ధారక ( affirmative ) వాక్యాలుగానూ, వ్యతిరేక (negative) వాక్యాలుగానూ ఉండవచ్చు. వ్యతిరేక వాక్యాలలో క్రియాపదం వ్యతిరేక రూపంలో ఉంటుంది.

| | నిర్ధారకం | వ్యతిరేకం |
|---|---|---|
| క్రియాసహిత వాక్యం | పాప పాలు తాగుతున్నది | పాప పాలు తాగటం లేదు |
| | రమకు బొమ్మ కావాలి | రమకు బొమ్మ వద్దు |
| | సుగుణకు ఫ్రెంచి వచ్చు | లతకు గుజరాతీ రాదు |
| క్రియారహిత వాక్య (సమీకరణ వాక్యం) | ఇది పాప బొమ్మ | ఇది పాప బొమ్మకాదు |
| క్రియారహిత వాక్యం (క్రియ అధ్యాహారం) | రవి వచ్చాడు, గిరి కూడా | రవి రాలేదు, గిరి కూడా (రాలేదు) |
| | రవికి ఇద్దరు పిల్లలు | రవికి పిల్లలులేరు |

### 12.5.2 ప్రశ్నార్థక వాక్యాలు (Interrogative sentences)

ప్రశ్నించే వాక్యాలు ప్రశ్నార్థక వాక్యాలు, ఏ భాషలోనైనా ప్రశ్నలు రెండు రకాలు. ఈ విభజన రాబట్టే సమాధానాన్ని బట్టి ( కొత్త) సమాచారాన్ని కోరి అడిగే ప్రశ్నలు. ఉన్న సమాచారం ఒప్పో తప్పో / అవునో కాదో తెలుసుకోగోరే ప్రశ్నలు. వీటిని (1) సమాచార ప్రశ్నలు (2) ధ్రువీకరణ ప్రశ్నలు అందాం. ధ్రువీకరణ ప్రశ్నలు మూడు రకాలు. సమాచార ధ్రువీకరణ ప్రశ్నలు, పూర్వానుమాన ధ్రువీకరణ ప్రశ్నలు. సమ్మతి ధ్రువీకరణ ప్రశ్నలు. వీటిని వివరించే ముందు ఉదాహరణలు చూద్దాం.

1. సమాచార ప్రశ్నలు : రవి ఎవరు ? అక్కడ ఎవరు ఉన్నారు ? గీతం ఏం చేస్తున్నది? మొ॥
2. ధ్రువీకరణ ప్రశ్నలు :
   (అ) సమాచార ధ్రువీకరణ ప్రశ్నలు :
   రవి డాక్టరా ? అక్కడ రవి ఉన్నాడా ? గీతా కారు నడుపుతున్నదా ? మొద॥
   (ఆ) పూర్వానుమాన ధ్రువీకరణ ప్రశ్నలు :
   నాకోసం ఎవరైనా వచ్చారా ? ఇటువంటి తోట ఎక్కడైనా ఉందా ?
   రవి ఏమైనా వచ్చాడా ?
   (ఇ) సమ్మతి ధ్రువీకరణ ప్రశ్నలు :
   రవి డాక్టరు కదా ! (కాదూ!) అక్కడ రవి ఉన్నాడు కదా ! (కదూ!)
   గీత కారు నడుపుతున్నది కదా (కదూ!)

ఈ భేదాలను ఒక రేఖాచిత్రంలో చూద్దాం.

ప్రశ్న వాక్యాలు

| సమాచార ప్రశ్న వాక్యాలు | ధ్రువీకరణ ప్రశ్న వాక్యాలు |
|---|---|
| అతను ఎవరు? అక్కడ ఏం ఉంది ?<br>గీత ఏంచేస్తున్నది ? మొ॥ | |

| సమాచార ధ్రువీకరణ ప్రశ్నలు | పూర్వానుమాన ధ్రువీకరణ ప్రశ్నలు | సమ్మతి ధ్రువీకరణ ప్రశ్నలు |
|---|---|---|
| రవి డాక్టరా ? | ఎవరైనా వచ్చారా? | రవి డాక్టరు కదా/కదూ! |
| అక్కడ రవి ఉన్నాడా? | రవి ఎక్కడికైనా వెళ్ళాడా? | అక్కడ రవి ఉన్నాడు కదా/కదూ! |
| గీత కారునడుపుతున్నదా ? | ఇక్కడికి రవి ఏమైనా వచ్చాడా? | గీత కారు నడుపుతున్నది కదా/కదూ! |

BRAOU

## వాక్యం మొత్తం మీద సమాచార ధ్రువీకరణ ప్రశ్న

ఈ ప్రత్యయం వాక్యం చివర చేరుతుంది కనుక సాధారణంగా ధ్రువీకరణ ప్రశ్న విధేయం మీద గురిపెట్టబడి ఉంటుంది. (ఉద్దేశ్యానికి వివరణే కదా విధేయం ! కనుక వాక్యంలో చెప్పబడేది విధేయమే! అందుకని విధేయాన్ని ప్రశ్నించటం అంటే వాక్యాన్ని ప్రశ్నించటం వాక్యాన్ని ప్రశ్నించటం అంటే విధేయాన్ని ప్రశ్నించటం! అందువల్ల వీటి సమాధానాలలో విధేయంలోని క్రియాపదమే ఉంటుంది. సమీకరణ వాక్యంలో అయితే విధేయం లోని నామబంధం ఉంటుంది)

ఈ కింది ఉదాహరణ వాక్యాలు చూడండి :

| | | |
|---|---|---|
| రావు ఇంటికి వచ్చాడు | : రావు ఇంటికి వచ్చాడా? | ప్రశ్న 'ఇంటికి రావటం' మీద |
| పాప పాలు తాగాలి | : పాప పాలు తాగాలా? | ప్రశ్న 'పాలు తాగటం' మీద |
| అతను సుబ్బారావు | : అతను సుబ్బారావా ? | ప్రశ్న 'సుబ్బారావు' మీద |
| అతను వడ్రంగి కాడు | : అతను వడ్రంగి కాడా/కాదా? | ప్రశ్న 'వడ్రంగి కాడు'అనేదాని మీద |

## వాక్యంలోని నామబంధాల మీద సమాచార ధ్రువీకరణ ప్రశ్న

ధ్రువీకరణ ప్రశ్న మొత్తం వాక్యం మీద కాక వాక్యం లోని ఏదో ఒక నామబంధం మీద కూడా గురిపెట్టి ఉండవచ్చు. ఆ నామబంధం 'ఉద్దేశ్యం' లోది కావచ్చు. విధేయంలోది కూడా కావచ్చు. ఈ ప్రశ్నార్థక ప్రత్యయం 'ఆ' ఆ నామబంధానికి చేరుతుంది. అప్పుడు ప్రశ్న కేవలం ఆ నామబంధాన్ని ధ్రువీకరించటానికి వాడినట్లు. ఆ విధంగా ఆ ప్రశ్నార్థక ప్రత్యయం చేరుతున్న నామబంధం తప్ప తక్కిన వాక్యం అంతా నామ్నీకృతం అవుతుంది. అట్లావాక్యం నామ్నీకృతం కావటానికి ఆ వాక్యంలోని ముఖ్యపదం అయిన సమాపకక్రియ క్రియాజన్య విశేషణంగా మారగా దానిమీద నామిక ప్రత్యయం (12.3.1.5) ది చేరుతుంది. (దీన్ని చేకూరి రామారావు తచ్ఛబ్ద నామ్నీకరణం అన్నారు. తెలుగువాక్యం పు.57). క్రియలేని సమీకరణ వాక్యాలలో ఈ నామ్నీకరణం ఉండదు.

BRAOU

తచ్ఛబ్ద నామ్నీకరణానికి ఈ కింది ఉదాహరణలు చూడండి :

| క్రియాపదం | క్రియా జన్య విశేషణం | తచ్ఛబ్ద నామ్నీకరణం జరగగా |
|---|---|---|
| వచ్చాడు | వచ్చిన | వచ్చినది = వచ్చింది |
| తాగాలి | తాగాల్సిన | తాగాల్సినది = తాగాల్సింది |
| కాడు / కాదు | కాని | కానిది |

క్రియా సహిత వాక్యాలలో నామబంధం ధ్రువీకరణ ప్రశ్నకు గురి అయి, తచ్ఛబ్ద నామ్నీకరణం జరిగిన ఈ కింది ఉదాహరణ వాక్యాలు చూడండి.

| | ఉద్దేశ్యం మీద ప్రశ్న | విధేయంలోని నామబంధం మీద ప్రశ్న |
|---|---|---|
| రావు వచ్చాడు; | రావా ఇంటికి వచ్చింది? | రావు ఇంటికా వచ్చింది ? |
| పాప పాలు తాగింది | పాపా పాలు తాగింది? | పాప పాలా తాగింది ? |

క్రియలేని సమీకరణవాక్యం (నిర్ధారక సమీకరణ వాక్యం) - ఇందులో క్రియలేకపోవటం వల్ల నామ్నీకరణం జరగదు.

మన గొంతు తీరు (కాకువు) కూడా కొంత పనిచేస్తుంది.

## 12.5.3 విధ్యర్థక వాక్యాలు (Imperative sentences)

క్రియ విధ్యర్థకంలో ఉండే వాక్యాలు విధ్యర్థక వాక్యాలు. శ్రోతకు ఒక సూచన, లేదా ఒక సలహా, లేదా ఒక ఆదేశం ఇస్తున్నట్లు చెప్పే వాక్యాలు ఇవి. వీటిలో నిర్ధారక, వ్యతిరేక భేదం ఉంటుంది. ఒక్కొక్క దానిలో ఏకవచన, బహువచన భేదం కూడా ఉంటుంది. విధ్యర్థక వాక్యాలలో కర్త మధ్యమ పురుష సర్వనామం (నువ్వు / మీరు / తమరు) అయి ఉంటుంది. సాధారణంగా అది (కర్తగా వచ్చే సర్వనామం) అధ్యాహారం అయి ఉంటుంది.

### 12.5.3.1 నిర్ధారక విధ్యర్థక వాక్యాలు

ఏకవచనం : ధాతువు ఏ ప్రత్యయమూ లేకుండానే నిర్ధారక విధ్యర్థకంగా పనిచేస్తుంది.

(నువ్వు) ఈ మామిడి పండును కత్తితో కొయ్యి

(నువ్వు) త్వరగా ఇంటికి వెళ్ళు

విధ్యర్థక ఏకవచనంలో వాడుతున్నప్పుడు

(1) నడుచ్, కలుస్ వంటి ధాతువుల హల్లు ( చకార సకారం) లోపిస్తుంది.

(నువ్వు) రవిని కలు ( నువ్వు) త్వరగా నడు (నువ్వు) లతను పిలు

(2) కొను ధాతువు చేరి ఏర్పడిన ఆత్మనేపది క్రియలకు చివర చేరిన -కొను ధాతువు - కో గా మారుతుంది

(నువ్వు) ఈ పుస్తకం తీసుకో (నువ్వు) ఈ ఉంగరం పెట్టుకో

**బహువచనం (ఏక వచన గౌరవార్థకం కూడా)** : ధాతువుకు అండి అనే ప్రత్యయం చేరి విధ్యర్థక బహువచన రూపాలు ఏర్పడతై. ఇవి ఏకవచన గౌరవార్థక రూపాలుగా కూడా పనిచేస్తై.

(మీరు) ఇంటికి వెళ్ళండి (మీరు) ఈ కలం తీసుకోండి

(మీరు) సాయంత్రం రాండి / రండి (మీరు) తొందరగా నడవండి

### 12.5.3.2 వ్యతిరేక విధ్యర్థక వాక్యాలు

ఏకవచనం : ధాతువు మీద అకు అనే ప్రత్యయం చేరి వ్యతిరేక విధ్యర్థక క్రియారూపాలు ఏర్పడతై

(నువ్వు) రేపు అక్కడికి వెళ్ళకు (నువ్వు) సాయంత్రం ఇక్కడికి రాకు

(నువ్వు) ఈ కలం తీసుకోకు (నువ్వు) ఆ దారిలో నడవకు

బహువచనం :(ఏక వచనం గౌరవార్థం కూడా) : ధాతువుకు అకండి అనే ప్రత్యయం చేరి విధ్యర్థక బహువచనం రూపాలు ఏర్పడతై. ఇవి ఏకవచన గౌరవార్థకరూపాలుగా కూడా పనిచేస్తై.

(మీరు) ఇంటికి వెళ్ళకండి (మీరు) ఈ కలం తీసుకోండి

(మీరు) సాయంత్రం రాకండి (మీరు) తొందరగా నడవకండి

## 12.5.4 నిర్బంధార్థక వాక్యాలు (Obligatory sentence)

క్రియా సహితవాక్యాలలోనే ఉంటై. కర్తక్రియ తెలిపి పనిని చేయటంలో నిర్బంధతను ఈ వాక్యాలు వ్యక్తం చేస్తై. వీటిలోని క్రియాపదం నిర్బంధార్థక రూపంలో ఉంటుంది. ధాతువుకు - అలి - వాలి అని రెండు రూపాలలో ఉండే ప్రత్యయం చేరటం వల్ల నిర్బంధార్థక రూపాలు ఏర్పడతై.

నిర్బంధార్థకం → క్రియాధాతువు + -అలి/-వాలి

ధాతువు దీర్ఘాచ్చుతో అంతం అయితే - వాలి చేరుతుంది. తక్కిన ధాతువులకు -అలి చేరుతుంది.

రా + వాలి = రావాలి తీసుకో + వాలి = తీసుకోవాలి పో+వాలి = పోవాలి

BRAOU

ఈ కింది ఉదాహరణ వాక్యాలు చూడండి:

| | |
|---|---|
| నేను నాలుగు చపాతీలు తినగలను | నేను పది చపాతీలు తినలేను. |
| మేం / మనం ఈ కొండ ఎక్కగలం | మేం/మనం ఆ కొండ ఎక్కలేము. |
| నువ్వు కొంత దూరం నడువగలవు | నువ్వు అంతదూరం నడవలేవు, |
| మీరు ఈ పని చెయ్యగలరు | మీరు ఆ పని చెయ్యలేరు |
| అతను బాగా నడవగలడు | అతను పరిగెత్తలేడు |
| సుగుణ పాట పాడగలదు | రమ వీణ వాయించలేదు |
| వాళ్ళు బాగా నటించగలరు | వీళ్ళు నటించలేరు |
| ఆ కుక్క బాగా పరిగెత్త గలదు. | ఈ కుక్క పరిగెత్తలేదు |
| కుక్కలు ఈదగలవు | చేపలు నేలమీద బతకలేవు |

మొదలైనవి

### 12.5.7 అనుమత్యర్థక వాక్యాలు (Permissive Sentences)

క్రియ తెలిపే పనిని చేయటానికి కర్తను అనుమతించటాన్ని తెలిపే వాక్యాలు అనుమత్యర్థక వాక్యాలు. వీటిలో అనుమతించటం క్రియచేత చెప్పబడుతుంది. కనుక ఇవి క్రియాసహితవాక్యాలు అయి ఉంటై. అనుమత్యర్థక క్రియ రూపం ధాతువు యొక్క అన్నంతం మీద వచ్చు అనే సహాయక్రియ చేరి ఏర్పడుతుంది.

అనుమత్యర్థకం → అన్నంతం + వచ్చు

చెప్ప-వచ్చు; వెళ్ళ-వచ్చు; రా-వచ్చు; తీసుకో-వచ్చు

ఈ కింది ఉదాహరణ వాక్యాలు చూడండి

| | |
|---|---|
| రవి లోపలికి రావచ్చు | మీరు వెళ్ళవచ్చు |
| మనం ఇక్కడ కూర్చోవచ్చు | ప్రజలు ఇటువైపు నడవచ్చు |

### 12.5.8 సంభావనార్థక వాక్యాలు (Probabilistic Sentences)

క్రియ తెలిపే పని జరిగే అవకాశాన్ని తెలిపే వాక్యాలు సంభావనార్థక వాక్యాలు. ఇవి కూడా క్రియాసహిత వాక్యాలే. ఈ వాక్యాలలో నిర్ధారక వ్యతిరేక భేదం ఉంది. నిర్ధారక వాక్యాలలోని క్రియ అనుమత్యర్థకంలో వలెనే అన్నంతం మీద వచ్చు అనే సహాయక్రియ చేరి ఏర్పడుతుంది. వ్యతిరేక వాక్యాలలోని క్రియ క్రియాధాతువు మీద అకపోవచ్చు అనే ప్రత్యయం చేరి ఏర్పడుతుంది.

నిర్ధారక సంభావనార్థక క్రియ → అన్నంతం + వచ్చు

వ్యతిరేక సంభావనార్థక క్రియ → ధాతువు + అకపోవచ్చు

వెళ్ళ+వచ్చు; కురవ+వచ్చు; జరగ+వచ్చు; రా+వచ్చు

వెళ్ళు+అకపోవచ్చు = వెళ్ళకపోవచ్చు;

కురుస్ + ఆకపోవచ్చు = కురవకపోవచ్చు

రా + అకపోవచ్చు = రాకపోవచ్చు (దీర్ఘాచ్చు మీద చేరే ప్రత్యయం మొదటి అకారం లోపిస్తుంది)

ఈ కింది ఉదాహరణ వాక్యాలు చూడండి:

| | |
|---|---|
| ఇవ్వేళ వాన రావచ్చు / కురవవచ్చు | ఇవ్వేళ వాన రాకపోవచ్చు / కురవకపోవచ్చు |
| మనకు ఈ నీళ్ళు సరిపోవచ్చు | మనకు ఈ నీళ్ళుసరిపోకపోవచ్చు |
| ఈ వర్షంతో చెరువులు నిండవచ్చు | ఈ వర్షంతో చెరువులు నిండకపోవచ్చు |

BRAOU

## 12.6 పదం : తత్సమ, అచ్చికాది భేదాలు

తెలుగులోని పదాలను వాటి పుట్టుకను బట్టి దేశ్యాలు, ఆదత్తపదాలు అని రెండు విభాగాలు చెయ్యవచ్చు. ఆదత్తపదాలను మళ్ళీ సంస్కృత ప్రాకృత భాషలనుంచి వచ్చిన పదాలు, అన్య భాషలనుంచి వచ్చిన పదాలు అని రెండు విభాగాలు చెయ్యవచ్చు.




పై రేఖాచిత్రాన్ని బట్టి తెలుగులోని పదాలను తత్సమాలు, అచ్చికాలు, అన్యదేశ్యాలు అని మూడు ప్రధాన భేదాలుగా చెప్పవచ్చు. అచ్చికాలలోకి తద్భవాలు దేశ్యాలు వస్తై. అచ్చికాలు అంటే అచ్చతెలుగు రూపాలే. ఇక్కడ పుట్టుకతో తెలుగు పదాలు, తెలుగు ఉచ్చారణను అనుసరించి మారిన తద్భవాలు అచ్చతెలుగు పదాలుగా గ్రహించటం జరిగింది అన్నమాట. అచ్చ తెలుగు కావ్యాలలో అంతటా దేశ్య శబ్దాలు, తద్భవాలూ కనిపిస్తై.

BRAOU

### 12.6.1 తత్సమాలు

"సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమంబు" అని బాలవ్యాకరణం తత్సమాన్ని గురించి చెప్పింది (బాల. సంజ్ఞా 19) ఇక్కడ భాష అంటే శబ్దాలు అని గ్రహించాలి. సంస్కృత, ప్రాకృతాలలోని ప్రాతిపదికలను తెలుగు ప్రత్యయాలతో వాడినప్పుడు అవి తత్సమాలు అవుతై. అట్లా వాడినప్పుడు ఆ మాటలలోని సంస్కృత ప్రాకృత వర్ణాలు తెలుగులో లేకపోయినా వాటిని అట్లాగే వాడటం జరుగుతుంది.

ఉదా : ఋషి, తృణము, పితౄణము, సుఖము, సంఘము, వాంఛ, ఝషము, పాఠము, ప్రౌఢ, రథము, ధనము, ఫలము, ఢక్క, భయము, ఆజ్ఞ, వాఙ్మయము, శరీరము, మొదలైన మాటలలో కనిపించే 'ఋఋూ'లు మహాప్రాణ వర్ణాలు, 'ఙఞ', ఊష్మాలు (శ ష హ) తెలుగులో లేవు. అయినప్పటికీ ఆ పదాలలోని ఆ వర్ణాల ఉచ్చారణలో మార్పు లేకుండా తీసుకొని ఆ మాటలను తెలుగులో వాడటం జరిగింది. అందువల్ల ఇవి సంస్కృత తుల్యాలు, ఇటువంటివే ప్రాకృతంలోని ఠవిర (సంస్కృతం, స్థవిర), ఠాణ (సంస్కృతం, స్థాన) అనే పదాల నుంచి ప్రాకృత తుల్యాలుగా వచ్చిన ఠవర, ఠాణ అనే మాటలు. ఈవిధంగా వచ్చిన సంస్కృత ప్రాకృత తుల్యాలు అయిన శబ్దాలు తెలుగులో తత్సమాలుగా పరిగణించబడతై.

ఈవిధంగా సంస్కృత ప్రాకృత శబ్దాలు తత్సమాలుగా తెలుగులోకి రావటం వల్ల తెలుగులో లేని 'ఋఋూ' లు మహాప్రాణ వర్ణాలు, (ఖఛఠథఫఘఝఢధభ); విసర్గ తత్సమ శబ్దాలతో కూడిన తెలుగు భాషలోకి ప్రవేశించి వర్ణమాలలో చోటుచేసుకున్నై. (వీటితో పాటు హ్రస్వ దీర్ఘాలైన స్వర లకారాలు కూడా) చూ. బాల. సంజ్ఞా 4.

3. ఆవ, అవులు వికల్పంగా ఔగానూ అయి ఐగానూ మారటం

| | | |
|---|---|---|
| కపట | కవడ | కవుడు/ కౌడు |
| చతుః | చఉ/చవు | చవు/చౌ |
| ప్రయాణమ్ | పయాణం | పయనము / పైనము |
| మదన | మయణం | మనయనము / మైనము |

4. తాలవ్య హల్లుమీద అకారం ఎకారంగా మారటం

| | | |
|---|---|---|
| చక్రికా | చక్కియ | చెక్కెము |
| జలూక | జలూగ | జెలగ |
| త్యక్త | చత్త | చెత్త |

5. రెండవ అచ్చు 'అ' అయినపదాలలోని మొదటి అచ్చు 'ఇ' 'ఎ' గానూ 'ఉ' 'ఒ' గానూ మారటం

| | | |
|---|---|---|
| కుమార | | కొమరుడు |
| తుండ | తుండ | దొండ |
| దిశ | దిసా | దెస |
| మృగ | మిగ | మెగము /మొకము |
| శిఖా | సిఖా | సెక |

6. పదాది హకార లోపం

| | | |
|---|---|---|
| హనుమ | హణుమ | అనుమడు |
| హరణమ్ | హరణం | అరణము |
| హర్ష | హరుస | అరుసము |

7. బిందు లోపం కొన్ని రూపాలలో, బిందువు చేరటం కొన్ని రూపాలలో

| | | |
|---|---|---|
| అమంత్రణ | ఆమంతణ | ఆమెత |
| ఏకాంత | ఏక్కంత | ఏకతము |
| కూష్మాండ | కుమ్మాండ | గుమ్మడి |
| పల్యంకికా | పల్లంకిఆ | పల్లకి |
| మండక | మండగ | మండెంగ |
| మూలక | మూలగ | ముల్లంగి |
| వర్ధక | వడ్డగ | వడ్రంగి |
| చంపక | చంపగ | సంపెంగ |

7. పదాది శ్వాస స్పర్శానికి (పరుషానికి) నాదస్పర్శం (సరళం) రావటం

| | | |
|---|---|---|
| కూష్మాండమ్ | కుమ్మాండ | గుమ్మడి |
| కుంతీ | కొంతీ | గొంతి |
| చక్రవాకీ | చక్కవాఈ | జక్కవ |
| చాలనీ | చాలణీ | జల్లెడ |
| తుండ | తుండ | దొండ |
| తూణ | తూణ | దొన |
| పంక్తి | పన్తి | బంతి |

8. సకారానికి చకారం రావటం (కొన్ని రూపాలలో)

| | | |
|---|---|---|
| కాంశ్యః | కంసోత | కంచు |
| శర్కరా | సక్కరా | చక్కెర |
| శ్యామల | సామణ | చామన |
| శిక్య | సిక్కి | చిక్కము |

BRAOU

### 12.6.4.1 పర్షియా అరబిక్ పదాలు, టర్కిష్, ఉర్దూ పదాలు

పర్షియన్ పదాలు : ఎకమీడు (హకీమ్ = యజమాని) కలంకారీ, కాగితం, కితాబు, కురాను, కుశ్కీ (ఎండినది) కొత్వాలు, ఖర్చు, ఖురాసాని, జేబు, త్రాసు, దర్జీ, దివాను, దుకాణం, నకలు, నౌకరు, పాదుషా, ఫర్మానా, సిపాయి, సుల్తాను, హుషారు, మొదలైనవి.

అరబిక్ పదాలు : అమానతు (=తాకట్టు) , కితాబు, కిమ్మత్తు, ఖాళీ, జమా, జరీ, జిల్లా, వసూలు, మొదలైనవి

టర్కిష్ పదాలు : కుర్చీ, తాయిత్తు మొదలైనవి

ఉరుదు పదాలు : కబ్జా, కాబు (=పెద్ద పాత్ర) ఖరీదు, గరీబు, ఘరానా, జమీందారు, జగీర్దారు, జోడు, తనఖా, ఫకీరు, ఫిర్యాదు, హజారామ్, హవల్దారు, హవేలీ, హుషారు, మొదలైనవి.

### 12.6.4.2. యూరోపియన్ భాషల పదాలు

పోర్చుగీసు పదాలు : అనాస, అల్పి, అల్మారా, ఇస్త్రీ, కప్తాను, కమాను, కమీజు, కాజా, కోస్తా, గిడ్డంగి, గోదాము, టమాటో , తపేలా, తురుపు (=పల్లకి), తువ్వాలు, పటాలం, పీపా, బంకు, బాల్చీ , బిస్కోతు (బిస్కెట్) బొంగు, బొత్తం, బొప్పాయి, మేజా, మేస్త్రీ, సగ్గు (బియ్యం) మొదలైనవి.

డచ్చిపదాలు : బత్తాయి

ఫ్రెంచి పదాలు : కుంఫినీ, గిడ్డంగి పంపర పనస, పరాసు

ఆంగ్ల పదాలు : కలెక్టరు, కారు, క్లాసు, గ్లాసు, టెలివిజన్, టెలిఫోన్, డాక్టరు, పెన్ను, ఫ్యాను, బస్సు, స్కూలు స్టేషను, రేడియో , రోడ్డు మొదలైనవి.

### 12.6.4.3 సరిహద్దు భాషల పదాలు

తమిళ పదాలు : ఆపం, తిరుచూర్ణం, తిరుమంజనం, సాపాడు, మొదలైనవి

కన్నడ పదాలు : అప్ప, ఓశిగలు, కంతు, కొట్టడి, తిక్కు, దుడ్డు, బేడలు, మొదలైనవి

మరాఠీ పదాలు : కచేరీ, కాగడా, కొజ్జా, కొరడా, గారడి, చౌక, చౌదరి, జాబు, పటేలు, రావు మొదలైనవి

ఒరియా పదాలు : కంబారు (నౌకరు) బేగి, బేసి, పన్నె, మొదలైనవి.

BRAOU

**అభ్యాసం - 3**

తెలుగులోని అన్యదేశ్యాలను గురించి 10 వాక్యాలలో వివరించండి.

## 12.7 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం.

- తెలుగులోని వాక్యాలను రూపపరంగా క్రియా సహిత, క్రియా రహిత వాక్యాలనీ, సామాన్య సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలనీ విభజించవచ్చు.
- క్రియారహిత వాక్యాలు నిజంగా క్రియా రహితాలు కావు. కొన్ని వాక్యాలలో క్రియ అధ్యాహారం అయి ఉండటం వల్ల క్రియ వాడబడదు. కాని వాటిలో క్రియ ఉన్నట్లే. మరొక రకం వాక్యాలు సమీకరణ వాక్యాలు. వీటిలో నిర్ధారక వాక్యాలలో క్రియ కనిపించదు; కాని వ్యతిరేక వాక్యాలలో క్రియ ఉంటుంది. వీటిలో (సమీకరణ

లే' అనే సహాయక్రియలు చేరి, వాటి మీద పురుష ప్రత్యయాలు చేరి ఏర్పడే క్రియారూపాలు ఈ వాక్యాలలో వాడుతారు. పురుష ప్రత్యయాలుగా ఉత్తమ పురుషులలోను / ము, మధ్యమ పురుషలో వు / రు, ప్రథమ పురుషులలో డు / దు / రు / వు చేరతై.

నేను చెప్ప గలను / లేను, మేం / మనం ఈదగలము / లేము; నువ్వు ఈదగలవు / లేవు; మీరు చదవల గలరు / లేరు; వాడు / అతను చదవగలడు / లేడు; ఆమె / రమ రాయగలదు / లేదు; అది నడవగలదు / లేదు; అని ఈదగలవు / లేవు మొదలైన వాక్యాలు శక్యార్థక వాక్యాలు.

3. వేరు వేరు భాషల ప్రజలతో సాహచర్యం వల్ల ప్రతిభాషలోకి ఇతర భాషలలోనించి ఎన్నో పదాలు వచ్చి చేరుతూ ఉంటై. సంస్కృత, ప్రాకృత భాషలలోనించి కాక, ఇతర భాషలలోనించి వచ్చిన పదాలను అన్యదేశ్యాలు అంటారు. అవి మూడు రకాలుగా విభజించవచ్చు.

(1) మహమ్మదీయుల పాలనా కాలంలో తెలుగులోకి వచ్చిన పర్షియా - అరబిక్, టర్కిష్, ఉరుదూ పదజాలం కొత్వాలు (పర్షియన్), ఖాళీ (అరబిక్), కుర్చీ (టర్కిష్), ఖరీదు ( ఉరుదు) మొ॥

(2) ఐరోపా భాషల వారి వలస కాలంలో ప్రధానంగా ఆంగ్లేయుల పాలన కాలంలో వచ్చిన ఐరోపా భాషల పదజాలం అనాస (పోర్చుగీసు), బత్తాయి (డచ్చి), గిడ్డంగి (ఫ్రెంచి), కలెక్టరు కారు ( ఆంగ్లం) మొ॥

(3) తెలుగు ప్రాంతానికి పరిహద్దులలో ఉన్న సరిహద్దు భాషల నుంచి వచ్చిన పదజాలం సాపాడు (తమిళం), అప్ప (కన్నడం), కచేరి (మరాటీ), బేగి (ఒరియా), మొ॥

BRAOU

ఏర్పడుతుంది. అట్లా రెండు వాక్యాలు కలిసేటప్పుడు వాటిని కలిపేందుకు ఒక్క 'అతుకు' లేదా సహబంధనం (conjection) వాడబడుతుంది. సమాన స్థాయివాక్యాలు కలిసి ఏర్పడే సంయుక్తవాక్య నిర్మాణంలో సహవర్తనం (co-ordination) అనే విధానం కనిపిస్తుంది. ఒక ఎక్కువ స్థాయి వాక్యంలో ఒకటి లేదా కొన్ని తక్కువ స్థాయి వాక్యాలు ఇమిడ్చినప్పుడు సంశ్లిష్టవాక్యం ఏర్పతుడుంది. ఇందులో ఉపవర్తనం (subordination) అనే విధానం కనిపిస్తుంది.

## 13.2 వాక్యం - వాక్యభాగాలు : వాక్యభాగాలు ఏర్పడే ప్రకియలు

ఈ విభాగంలో వాక్యం గురించి ఇంతకు ముందు చెప్పుకున్న అంశాలు ఒకసారి స్థూలంగా చెప్పుకొని వాక్యంలోని భాగాలను, అవి ఏర్పడే ప్రక్రియలను పరిచయం చేసుకుందాం. ఈ అంశాలన్నీ సంశ్లిష్ట సంయుక్త వాక్యాలు ఏర్పడే విధానం తెలుసుకోటానికి తోడ్పడతై.

### 13.2.1. వాక్యం

వాక్యం యోగ్యత అకాంక్ష, అసత్తి అనే లక్షణాలు గల పదాల సముదాయం అని ప్రాచీనులు చెప్పినట్లుగా ఇంతకు ముందు భాగాలలో చెప్పుకున్నాం (11.4.3). అదే విధంగా, ఆధునికుల నిర్వచనం ప్రకారం, వాక్యం రెండు పూర్ణ విరామాల మధ్య వెలువడి ఒక విషయాన్ని తెలిపే పదాలు గుంపు అని చెప్పుకున్నాం (12.1). వాక్యంలో క్రియ ముఖ్యమైన పదం అని కూడా చెప్పుకున్నాం. క్రియ ఉండటం లేక పోవటం అనే దాన్ని బట్టి క్రియారహిత క్రియాసహిత వాక్యాలు అని వాక్యాలు రెండు రకాలు అని కూడా చెప్పుకున్నాం (12.3.1, 12.3.2). దీన్నే, మరొక విధంగా చెప్తే, ఒక పని జరగటాన్ని గురించి చెప్పే వాక్యాలు (క్రియాసహిత వాక్యాలు), సమీకరణ వాక్యాలు (ఉద్దేశ్య నామబంధం, విధేయ నామబంధం ఒకే వస్తువును / వ్యక్తిని వెల్లడి చేసే వాక్యాలు) అని కూడా తెలుసుకున్నాం. సమీకరణవాక్యాలు నిర్ధారకం (affirmative) అయితే క్రియ కనిపించదు అని, వ్యతిరేకం (negative) అయినప్పుడు క్రియ (కాదు మొదలైన రూపాలలో) ఉంటుంది అని కూడా తెలుసుకున్నాం. క్రియ కనిపించినా, కనిపించకపోయినా సమీకరణవాక్యాలలో ఉద్దేశ్య విధేయాలను సమం (ఒకటే) అని తెలిపే సమీకరణ క్రియ (copula) ను గుర్తించవలసి ఉంది. - అది తెలుగులో 'అగు' ధాతురూపం అయి ఉంటుంది అని కూడా తెలుసుకున్నాం.

BRAOU

ఇక క్రియ ఉన్న వాక్యాలలో క్రియ ప్రధానం (head) అయి ఉంటుంది. పదాలన్నీ క్రియతో నేరుగా గానీ, మరొకపదం ద్వారా గానీ అన్వయాన్ని పొంది ఉంటై. నామవాచకాలు నేరుగా క్రియకు కారకాలుగా అన్వయం పొంది ఉంటై. విశేషణాలు వాటి ముఖ్యపదాలు (heads) అయిన నామాలతో నామబంధాలుగా ఏర్పడి ఆ నామబంధాలు కారకాలుగా క్రియతో అన్వయిస్తై. క్రియా విశేషణాలు, స్థలవాచక కాలవాచకాలూ (ఇవి కూడా క్రియావిశేషణాలే) నేరుగా క్రియతో అన్వయిస్తై. ఈ కింది వాక్యాన్ని చూచండి.

**1. నిన్న మా స్నేహితుడు రహస్యంగా రవికి ఒక మంచి ఆలోచన చెప్పాడు.**

ఈ వాక్యంలో క్రియ 'చెప్పాడు' వాక్యం మొత్తానికీ ముఖ్యమైనది (head)

నిన్న (కాలబోధక క్రియావిశేషణం) రహస్యంగా (రీత్యర్థక క్రియావిశేషణం) క్రియావిశేషణాలు. ఇవి నేరుగా క్రియతో అన్వయిస్తున్నై. క్రియకు ఇవి ఉపవర్తులు (subordinates)

'మా' అనేది సార్వనామిక విశేషణం 'ఇది' స్నేహితుడు. అనే నామాన్ని విశేషించి చెప్తున్నది.

మా 'స్నేహితుడు' అనేది మా అనే విశేషణం ముఖ్యమైనది (subordinates) గానూ, స్నేహితుడు అనే నామం ముఖ్యమైనది (head) గానూ ఏర్పడ్డ నామబంధం (noun phrase) ఈ నామబంధం కర్తృ కారకత్వంలో నేరుగా క్రియకు ఉపవర్తి అయి*, క్రియతో అన్వయిస్తున్నది.

## 1. పదబంధం (Phrase)

ఆంగ్లంలో phrase అని పిలిచే వాక్యభాగాన్ని తెలుగులో పదబంధం / బంధం అంటారు. పదబంధంలో కొన్ని పదాలు కలిసి ఉంటై. మన చర్చకు ఇప్పటికి నామబంధం (noun phrase) క్రియాబంధం (verb phrase) అనే వాటిని గురించి తెలుసుకుందాం.

## 2. నామబంధం (Noun phrase)

నామం ముఖ్యం (head) గా ఉన్న పదబంధాన్ని నామబంధం అంటారు.

మంచి మాట : అనేది ఒక పదబంధం. ఇందులో 'మంచి' విశేషణం, 'మాట' నామం. వీటిలో విశేషణం అయిన మంచి ఉపవర్తి (subordinate). నామం అయిన మాట ముఖ్యం (head). నిజానికి సంస్కృత వాక్యకర్తలు విశేషణం విశేష్యం అనే పదాలను subordinate, head అనే అర్థంలోనే వాడారు (విశేషం= head, విశేషణం = subordinate) ఇప్పుడు ఆ మాటలకు adjective, noun అనే అర్థాలు స్థిరపడి పోవటం వల్ల మనం ఈ ఉపవర్తి, ముఖ్య అనే మాటలు వాడుకుందా.

నామబంధంలో అన్ని రకాల విశేషణాలు ఉపవర్తులు (subordinates) గా వస్తై. కొన్ని నామబంధాలను చూద్దాం.

| | | |
|---|---|---|
| మంచిమాట, పెద్ద కుర్చీ, కొత్త ఇల్లు | : | గుణావాచక విశేషణం + నామం |
| ఆ చెట్టు, ఈ పండు | : | నిర్దేశన విశేషణం + నామం |
| రెండు చక్రాలు, ఒక కాయితం | : | సంఖ్యావాచక విశేషణం + నామం |
| మన దేశం, నా తల్లి | : | సార్వనామిక విశేషణం + నామం |
| ఇంటి పేరు, రవి తమ్ముడు తమ్ముడి పుస్తకం | : | నామిక (nominal) విశేషణం + నామం |
| మా తమ్ముడి స్నేహితుడు, మల్లె పూల దండ | : | నామబంధ విశేషణం + నామం |
| నా పెద్ద పుస్తకం, రెండు కొత్త బొమ్మలు | : | అనేక విశేషణాలు + నామం |
| ఎవరి పేరు, ఏకుర్చీ, ఎన్ని బొమ్మలు, ఎంత దూరం | : | ప్రశ్నార్థక సార్వనామిక విశేషణం + నామం |
| నచ్చిన చీర, నడుస్తున్నరైలు, ఆడుకునే పిల్లలు | : | క్రియాజన్య విశేషణం + నామం |

BRAOU

ఇంతవరకూ చూసిన నామబంధాలన్నీ ఉపవర్తులు (subordinates) ముఖ్యులు (heads) కలిసి ఏర్పడ్డవి. అంటే ఒకటి ఎక్కువ హోదా కలది, తక్కినవి తక్కువ హోదా కలవి అయిన పదాలు కలిసి ఏర్పడ్డ పదబంధాలన్నమాట. అన్నీ సమాన హోదా కలిగిన భాగాలతో ఏర్పడే నామబంధాలు (అంటే ఉపవర్తులు లేని నామబంధాలు) కూడా ఉంటై. వాటిలో ఉండేవి అన్నీ సహవర్తులు (co-ordinates) మాత్రమే. అంటే అన్నీ నామాలూ, లేక నామబంధాలూ ఉంటై. ఈ కింది ఉదాహరణలు చూడండి

| | | |
|---|---|---|
| అమ్మా, నాన్నా | : | నామం + నామం |
| అన్నదమ్ములు | : | నామం + నామం |
| పెద్దమ్మాయీ చిన్నబ్బాయీ<br>(విశేషణ + నామం) + (విశేషణ + నామం) | : | నామబంధం + నామబంధం |
| పాలూ పెరుగూ పంచదారా | : | అనేక నామాలు |

ఇంతవరకూ నామబంధాలు అంటే ఏమిటో చూశారు నామబంధాలు వాక్యంలో నామాలు చేసే పనినేచేస్తై. నామాలు ఆయా విభక్తులలో వచ్చి క్రియకు కారకాలుగా అన్వయిస్తై. నామబంధాలుకూడా అదేవిధంగా ఆయా విభక్తి ప్రత్యయాలను పొంది వాక్యంలో కారకాలుగా క్రియతో అన్వయిస్తై.

ఒక మంచి వ్యక్తి అనేది నామబంధం. ఇది ఈ కింది వాక్యంలో ఎట్లావాడబడిందో చూడండి.

నేను (ఒక మంచి వ్యక్తి) ని చూశాను.

(2) వాక్యంలో మరొక వాక్యాన్ని ఇమిడ్చి చెప్పడం

అనే రెండు వాక్య నిర్మాణ విధానాలు అదనంగా ఉన్నట్లు (అదనంగా అంటే 11వ భాగంలో చెప్పుకున్న క్రియతో కారక సంబంధాలతో కూడిన సరళవాక్య నిర్మాణ విధానం కాక అదనంగా అని) తెలుసుకోవాలి.

మొదటి విధానం వల్ల ఏర్పడే వాక్యాలు సంయుక్తవాక్యాలు (compound sentences); రెండవ విధానం వల్ల ఏర్పడే వాక్యాలు సంశ్లిష్ట వాక్యాలు (complex sentences). దీని గురించి మరింత వివరంగా సంయుక్త వాక్య నిర్మాణం (13.3) సంశ్లిష్ట వాక్య నిర్మాణం (13.4) అనే విభాగాలలో చెప్పుకుందాం.

ఒక వాక్యంతో మరొక వాక్యం కలిసినప్పుడు ఆ కలిసిన వాక్యాలు కూడా కొత్తగా ఏర్పడిన పెద్దవాక్యంలో (సంయుక్తవాక్యంలో) భాగాలు అవుతై. అదే విధంగా, ఒక వాక్యంలో మరొక (లేదా కొన్ని) వాక్యాలను ఇమిడ్చి చెప్పినప్పుడు ఆ వాక్యంతో పాటు అందులో ఇమిడ్చిన వాక్యాలు కూడా కొత్తగా ఏర్పడిన పెద్దవాక్యంలో (సంశ్లిష్టవాక్యంలో) భాగాలు అవుతై. ఇట్లా ఒక వాక్యంలో భాగం అయిన వాక్యాన్నే వాక్యకం (clause) అంటారు.

వాక్యకాలు రెండు విధాలుగా ఉంటై. అవి ముఖ్య వాక్యకాలు (main clauses) ఉప(వర్తి) వాక్యకాలు (subordinate clauses) స్వతంత్రంగా నిలవ గలిగేది ముఖ్య వాక్యకం, ముఖ్యవాక్యకం కంటె తక్కువ హోదా (స్థాయి) కలిగి ముఖ్యవాక్యకం మీద ఆధారపడి ఉండేది ఉపవర్తి వాక్యకం.

కొన్ని సందర్భాలలో తక్కువ హోదా కలిగి ఉండటం, లేదా ఆధారపడి ఉండటాన్ని క్రియాపదాన్ని బట్టి తెలుసుకోవచ్చు. అసమాపక క్రియ ఉన్న వాక్యకం సమాపక క్రియ ఉన్న వాక్యకం కంటె తక్కువ హోదా కలిగి ఉంటుంది. నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం కూడా సమాపక క్రియ ఉన్న వాక్యకం కంటె తక్కువ హోదా కలిగి ఉంటుంది.

ఒక వాక్యాన్ని మరొక వాక్యంలో ఇమిడ్చినప్పుడు ఇమిడిన వాక్యం తక్కువ హోదా కలిగి ఉంటుంది. అదే ఉప(వర్తి) వాక్యకం మరొక వాక్యాన్ని తనలో ఇముడ్చుకున్న వాక్యం ముఖ్యవాక్యకం. అదే విధంగా ఒక వాక్యంతో మరొక వాక్యాన్ని సహబంధనం (conjection) తో కలిపినప్పుడు రెండు సమానమైన హోదా కలిగి ఉంటై. కనుక రెండూ ముఖ్యవాక్యకాలే.

BRAOU

**2. వర్షం కురిసింది, అయినావేడి తగ్గలేదు.**

ఇందులో **2అ. వర్షం కురిసింది, 2ఆ. వేడి తగ్గలేదు** అనే రెండు వాక్యకాలు ఉన్నై అవి 'అయినా' అనేమాటతో కలపబడినై.

ఈ రెండింటిలోనూ సమాపక క్రియలు ఉన్నై. అంటే అవి స్వతంత్ర వాక్యాలుగా కూడా రాగలవు. స్వతంత్రంగా వస్తే వాక్యం. ఒక పెద్ద వాక్యంలో భాగంగా వస్తే వాక్యకం. వాక్యంలో భాగంగా వచ్చినై కనుక ఇవి వాక్యకాలు. వీటిలో ఏది ముఖ్య వాక్యకం (main clause) ఏది ఉపవర్తి వాక్యకం (subordinate clause) అని చూస్తే రెండు వాక్యకాలూ సమానమైన హోదాలో ఉన్నై అని చెప్పవచ్చు. ఈ విధంగా వాక్యంలో సమానహోదాలో ఉన్న వాక్యాకాలను సహ (వర్తి) వాక్యకాలు (co-ordinate clauses) అంటారు.

**3. రవి అన్నం తిని బడికి వెళ్ళాడు.**

ఈ వాక్యంలో కూడా రెండు వాక్యకాలు ఉన్నై. అవి :

రవి అన్నం తిని : అసమాపక క్రియ ఉంది కనుక ఇది ఉపవర్తి వాక్యకం (subordinate clause)

బడికి వెళ్ళాడు : సమాపక క్రియ ఉంది కనుక ఇది ముఖ్యవాక్యకం (main clause)

దీన్ని ఇంతకు ముందు చెప్పుకున్న వాక్యం 1తో పోల్చి చూడండి. అది దీని కంటె పెద్దవాక్యమే. కాని అందులో **ఒకే ఒక క్రియాపదం (సమాపక క్రియ) ఉంది. కనుక అది సామాన్య లేదా సరళ వాక్యం. అదే వాక్యం, అదే**

7

ఇందులో మూడు క్రియాపదాలు ఉన్నై. అవి వెళ్ళి, చూడకుండా, వచ్చాడు అనేవి.ఇక్కడ మనం బండ గుర్తుగా ఒక సూత్రం పంటిది చెప్పుకోవచ్చు. అదేమిటంటే

వాక్యంలో ఎన్ని క్రియాపదాలు ఉంటయ్యో అన్ని వాక్యాలు అందులో ఇమిడి ఉంటై, లేదా కలిసి ఉంటై.

అదే విధంగా మరొక బండగుర్తు సూత్రం.

**ఒక వాక్యంలో అసమాపక క్రియలు ఉన్న వాక్యకాలన్నీ ఆ వాక్యంలోని సమాపక క్రియ ఉన్న వాక్యకానికి ఉపవర్తులు (subordinates)**

ఇప్పుడు ఆరవ వాక్యంలోని క్రియాపదాలను బట్టి ఎన్ని వాక్యాలు ఉన్నయ్యో, అవి ఎటువంటి వాక్యకాలుగా ఉన్నయ్యో చూడండి.

రవి ఆగ్రా వెళ్ళి : సమాపక క్రియ ఉంది కనుక ఉప(వర్తి) వాక్యకం.

తాజమహల్ **చూడకుండా** : అసమాపక క్రియ ఉంది కనుక ఉప(వర్తి) వాక్యకం.

**వచ్చాడు*** : సమాపక క్రియ కనుక ముఖ్యవాక్యకం.

* ఇది ఒకే పదం అయినప్పటికీ అది క్రియాపదం కనుక దానికి అదే వాక్యకం. పైగా, క్రియకు కర్తో, మరొక కారకమో ఉంటుంది. ఇక్కడ ఉండవలసిన కర్త ప్రస్తుతం లోపించింది. కనుక ఇది కేవలం ఒకే పదం అనటానికి వీలు లేదు.

**2. సహవర్తనం (Co-ordination)**

BRAOU

సహవర్తనంలో రెండు సమాన హోదాలో ఉన్న అంగాలు కలుస్తై. వాటిని కలిపేందుకు ఒక అతుకు లేదా సహబంధనం (conjunction) ఉంటుంది. ఆ అతుకు కొన్ని సందర్భాలలో పైకి కనిపించకపోవచ్చు.

ఉదా : **7. వాడు వచ్చాడు; వీడు వెళ్ళాడు.** (రెండు వాక్యాలు కలిసిన సహవర్తనం)

**8. మోహన్, డేవిడ్ వచ్చారు** (రెండు నామాలు కలిసిన సహవర్తనం)

కొన్ని ప్రయోజనాలను ఆశించి ఈ సహబంధనం ప్రయోగించబడుతుంది. ఆ ప్రయోజనాన్ని బట్టి సహబంధనాలు (conjunction) వేరువేరుగా ఉంటై.

పైన చూపిన 5వ వాక్యంలో కనిపించే ...వర్తనం కూడా పదబంధస్థాయిలో కనిపించేదే. సహవర్తనంలో పాల్గొనే అంగాలు అన్నీ సహవర్తులు (coordinates) గా ఉంటై.

తెలుగులో సహవర్తనం కల పదబంధంలో అనేక (ఒకటి కంటె ఎక్కువ) నామాలు సమాస హోదాలో ఉంటై. అన్నదమ్ములు, కూరగాయలు, వంటి ద్వంద్వ సమాసాలు, గ్రామ నదీ తటాకాలు వంటి బహుపద ద్వంద్వ సమాసాలూ సహవర్తన పదబంధాలే. వీటి విగ్రహవాక్యాలు అయిన అన్నా తమ్ముడూ, కూరలూ కాయలూ, గ్రామం తటాకం మొదలైనవి కూడా సహవర్తి (coordinate) పదబంధాలే.

వాక్యస్థాయిలో సహవర్తనం (coordination) వాక్యకాల మధ్య ఉంటుంది. ఈ కింది వాక్యం చూడండి.

**9. రవి అన్నం తిన్నాడు; బడికి వెళ్ళాడు.**

ఇవి రెండు ఘటనలు, రెండు సమాపక క్రియలు కూడా ఉన్నై. కనుక రెండు వాక్యాలు. అవి ఏవో స్పష్టమే. కాని రెండవ వాక్యం అయిన 'బడికి వెళ్ళాడు' లోకర్త వాడలేదు. మొదటి వాక్యంలో కర్తే రెండవ వాక్యానికి కూడా కర్త.

'రవి అన్నం తిన్నాడు' తర్వాత పూర్ణ విరామంలేదు. కనుక ఇవి రెండు వాక్యాలు అయినా ఒక వాక్యంగా కలప

ఎటువంటి వాళ్లు ? (ఎటువంటి పాప ? ఎటువంటి బాబు ?) అని ప్రశ్నించుకోండి. అప్పుడు సమాధానం ఏం చెప్తాం ? ఫలానా పని చేసిన పాప అని, ఫలానా పని చేసిన బాబు అని విశేషణాలు తగిలించి చెప్తాం. అంటే

**(1అ) పిల్లికి పాలుపోసిన పాప**

**(2అ) పిల్లిని పట్టుకున్న బాబు**

అని చెప్తాం. ఈ మాటలు ఏం చెప్తున్నై ? పనిని గురించి చెప్పున్నయ్యా ? వ్యక్తులను గురించి చెప్పున్నయ్యా ? (1), (2) వాక్యాలు పనులను గురించి చెప్తున్నై. (1అ), (2అ) వ్యక్తులను గురించి చెప్తున్నై. (1), (2) లలో క్రియాపదాలు ముఖ్యమైనవి (heads); (1అ) (2అ) లలో నామవాచకాలు ముఖ్యమైనవి (heads) నామవాచకాలు ముఖ్యమైనవి గల పదాల గుంపును నామబంధం (noun phrase) అంటారని 13.2.2. లో చెప్పుకున్నాం.

ఇప్పుడు (1)నీ, (1అ)నీ పోల్చి చూడండి. అట్లాగే (2)నీ, (2అ)నీ పోల్చి చూడండి.

(1)నే కొంచెం మార్చి చెప్తే (1అ) అయిందనీ, (2)నే కొంచెం మార్చి చెప్తే (2అ) అయిందనీ చెప్పగలం. దీన్నే నోవామ్ ఛామ్‌స్కీ సిద్ధాంతం ప్రకారం (1) (1అ)గా పరివర్తన (transformation) చెందింది అనీ, (2) (2అ)గా పరివర్తన చెందింది అని చెప్తాం. ఇక్కడ జరిగిన పరివర్తన ఈ కింది విధంగా చూపవచ్చు. (ఈ సిద్ధాంతంలో రెండు గీతల బాణం గుర్తును పరివర్తనను సూచించటానికి వాడ్తారు)

**పాప పిల్లికి పాలు పోసింది ⇒ పిల్లికి పాలు పోసిన పాప**

**బాబు పిల్లిని పట్టుకున్నాడు ⇒ పిల్లిని పట్టుకున్న బాబు**

ఇక్కడ జరిగిన పరివర్తననే **నామ్నీకరణం** అంటారు.

మరొక ఉదాహరణ కొరకు 1, 2 వాక్యాలు మళ్ళీ చూద్దాం.

**(1) పాప పిల్లికి పాలు పోసింది.**

**(2) బాబు పిల్లిని పట్టుకున్నాడు.**

ఈ ఘటనలను రవి చూశాడు అనుకోండి. అప్పుడు.

**రవి దేన్ని చూశాడు ?**

అనే ప్రశ్న వేసుకోండి. సమాధానం ఏం చెప్తారు.

పాపను చూశాడు అని చెప్తారా ? పిల్లిని చూశాడు అని చెప్తారా. బాబును చూశాడు అని చెప్తారా ?

రవి చూసింది కేవలం పాపను కాదు, పిల్లిని కాదు, బాబును కాదు.

**(3) రవి 'పాప పిల్లికి పాలు పొయ్యటాన్ని' చూశాడు**

**(4) రవి 'బాబు పిల్లిని పట్టుకోటాన్ని' చూశాడు.**

ఇట్లా సమాధానం చెప్తాం. ఈ వాక్యాలలో 'చూశాడు' క్రియ. ఇది సకర్మకక్రియ. మరి దీనికి కర్మ ఏది ?

**(1అ) పాప పిల్లికి పాలు పొయ్యటం**

అనేది 3వ వాక్యంలోని క్రియ 'చూశాడు' కు కర్మ.

**(2అ) బాబు పిల్లిని పట్టుకోటం**

అనేది 4వ వాక్యంలోని క్రియ 'చూశాడు' కు కర్మ.

అవి కర్మ కావటం వల్లనే వాటికి 3, 4 వాక్యాలలో ద్వితీయావిభక్తి ప్రత్యయం - ని చేరింది. మరి కర్మ కారకంలో ఉండాలన్నా, విభక్తి ప్రత్యయం పొందాలన్నా అది నామం అయి ఉండాలి కదా, ఈ కింది వాక్యంలో లాగా!

**రవి <u>పులిని</u> చూశాడు.**

కనుక కర్మకారకంలో ఉండి. ద్వితీయావిభక్తి ప్రత్యయం పొందిన

**'పాప పిల్లికి పాలు పొయ్యటం'**

**'బాబు పిల్లిని పట్టుకోటం'**



BRAOU

మార్పు వస్తుంది.

రాజూ అన్నం తిన్నాడు. రవి అన్నం తిన్నాడు.

రాజూ రవీ అన్నం తిన్నారు.

**అభ్యాసం 1**

నామబంధం, నామ్నీకరణం - వీటిగురించి పది వాక్యాలు రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 13.3 సంయుక్త వాక్య నిర్మాణం

తెలుగులో వాక్యస్వరూపాన్ని గురించి ప్రామాణికమైన పరిశోధన చేసిన చేకూరి రామారావుగారు తెలుగు వాక్యం (ప్రథమ ముద్రణ 1975, మూడవ ముద్రన 2002) అనే గ్రంథంలోనూ, ఇతర వ్యాసాలలోనూ చెప్పిన అంశాలనే చాలావరకు ఇక్కడ మన మాటలలో, మన ప్రణాళికలో చెప్పుకుంటున్నాం. కనుక దీని గురించిన సమగ్రమైన అవగాహన కొరకు ఆ గ్రంథం, వాక్యవివేచన గురించి వారి ఇతర వ్యాసాలు చూడవచ్చు.

సంయుక్త వాక్యాలను ఆంగ్లంలో compound sentences అంటారు.

BRAOU

రెండు సమానమైన ప్రతిపత్తి (హోదా) కలిగిన వాక్యాలు కలిస్తే సంయుక్త వాక్యం ఏర్పడుతుంది. రెండూ ముఖ్యవాక్యాలు అయి ఉండటం ఇక్కడ మనం ఉద్దేశిస్తున్న సమాన ప్రతిపత్తి. సమాన ప్రతిపత్తి కలిగిన రెండు అంగాలు కలిసి పనిచెయ్యటమే ఇంతకు ముందు చెప్పుకున్న సహవర్తనం (coordination) అనే విధానం. కనుక సంయుక్త వాక్యంలోని వాక్యాలు సహవర్తులు (coordinates) అయి ఉంటై.

సంయుక్త వాక్యంలో కలిసే వాక్యాలు ఆ సంయుక్త వాక్యంలో భాగాలు అయి ఉంటై కనుక వాటిని ప్రస్తావించేటప్పుడు వాక్యకాలు (clauses) అనవచ్చు. కనుక రెండు సమాన హోదాలో ఉండే వాక్యకాలు కలిసి ఏర్పడేది సంయుక్త వాక్యం. ఈ రెండూ ముఖ్యవాక్యకాలే అయి ఉంటై. సంయుక్తవాక్యంలోని వాక్యకాలు సహవర్తులు (coordinates) అయి ఉంటై కనుక వాటిని సహ(వర్తి) వాక్యకాలు (co-ordinate clauses) అని కూడా అనవచ్చు.

సంయుక్త వాక్యంలోని సహవాక్యకాలు (co-ordinate clauses) ఒక అతుకు లేదా సహబంధనం (conjunction) తో కలపబడి ఉంటై. ఆ సహబంధనం కొన్ని సందర్భాలలో కనిపించకపోవచ్చు.

సహవర్తిగా ఒక వాక్యంతో మరొక వాక్యం కలిసినప్పుడు వాటి మధ్య అర్థపరంగా మూడు రకాల సంబంధాలకు అవకాశం ఉంటుంది. అవి :

(1) సంకలనం లేదా అన్నింటినీ కలుపుకుపోవటం (Inclusion)

రవి అన్నం తిన్నాడు, నిద్రపోయాడు.

రవి ఇల్లూ కట్టాడు, చెల్లెలి పెళ్ళీచేసాడు.

రవి క్రికెట్ ఆడ్తాడు, హాకీ కూడా ఆడ్తాడు.

(2) వికల్పం లేదా ఒకటి మాత్రమే తీసుకొని తక్కిన వాటిని వదిలివేయటం (exclusion)

1ఈ. లో సహవర్తనం పదబంధాల (క్రియాబంధాల) మధ్య కుదురుకొని ఉంది.

అటువంటి సందర్భాలలో సహబంధనం (conjunction) నామపదాల చివరి అచ్చు దీర్ఘం కావటంగా కనిపిస్తుంది. అయితే ఈ పదాల చివర దీర్ఘాచ్చు ఉంటే (ఉదాహణకు రీటా, రంగా వంటి నామాల లాగా) వాటికి అదనంగా వచ్చే దీర్ఘత ఉండదు. మోహన్ వంటి హలంత నామాల విషయంలో హల్లునే కొంచెం సాగతీసి ఉచ్చరించటం జరుగుతుంది. అదే విధంగా అనుస్వారంతో (సున్నతో) అంతమయ్యే మాటలను కూడా 'సున్న' యొక్క అనునాసిక ఉచ్చారణకు సాగదీసి పలకటం జరుగుతుంది. కాని ఈ సాగదీసి ఉచ్చరించటాన్ని రాతలో చూపలేం. ఈ దీర్ఘత రూపంలో ఉండే సంకలన ప్రత్యయం సహవర్తనంలో ఎన్ని వాక్యకాలు పాల్గొంటున్నయ్యో అన్నింటిలోని క్రియాబంధాలలో ఉన్న నామానికి చేరుతుంది.

**2. రవి <u>ఇల్లూ</u> కట్టాడు, <u>పొలం</u> కొన్నాడు, చెల్లెలి <u>పెళ్లీ</u> చేశాడు, బ్యాంకులో డబ్బు <u>నిలవా</u>చేశాడు**

ఇదంతా కర్త ఒకరే అయి, క్రియలు వేరువేరు అయినప్పుడు; కర్తలు వేరువేరు అయి, క్రియ ఒకటే అయినప్పుడు కూడా సంకలన ప్రత్యయం అయిన 'దీర్ఘత' కనిపిస్తుంది.

**రవీ, రాజూ, రీటా, గోపాల్ పోటీలో పాల్గొంటున్నారు.**

వాక్యం 1ఉ.లో సహవర్తనం సంకలన శబ్దం కూడా రూపంలో కనిపిస్తుంది.

ఈ కింది వాక్యంలో చూడండి.

**3అ. రాజు మట్టితో బొమ్మలు చేస్తాడు.**

**3ఆ. రాజు సిమెంటుతో బొమ్మలు చేస్తాడు.**

**3ఇ. రాజు మట్టితో బొమ్మలు చేస్తాడు, సిమెంటుతో బొమ్మలు చేస్తాడు.**

**3ఈ. రాజు మట్టితోనూ సిమెంటుతోనూ బొమ్మలు చేస్తాడు.**

**3ఉ. రాజు మట్టితో బొమ్మలు చేస్తాడు, సిమెంటుతో కూడా బొమ్మలు చేస్తాడు.**

సహవర్తనంలో పాల్గొనే నామాలుతో, లో అనే ప్రత్యయాలను కలిగి ఉన్నప్పుడు నూ అనేది సంకలన ప్రత్యయంగా (సముచ్చయంగా) వస్తుంది.

మరి కొన్ని ఉదాహరణలు చూడండి.

**4అ. రవి అన్నం తిన్నాడు.**

**4ఆ. గీత అన్నం తిన్నది.**

**4ఇ. రవీ గీతా అన్నం తిన్నారు.**

**4ఈ. రవి అన్నం తిన్నాడు, గీత కూడా తిన్నది.**

ఇక్కడ అన్నం రెండింటిలోనూ సమాన కారక నామం. వాటిలో ఒకటి లోపించింది.

**5అ. రవి మట్టితో బొమ్మలు చేస్తాడు.**

**5ఆ. రాజు మట్టితో బొమ్మలు చేస్తాడు.**

**5ఇ. రవీ రాజూ మట్టితో బొమ్మలు చేస్తారు.**

ఇక్కడ మట్టితో అనే కరణ కారక నామం సమాన నామం. అదే విధంగా 'బొమ్మలు' అనే కర్మకారక నామంకూడా. సంయుక్త వాక్యంలో రెండు సనామబంధనలోపాలు జరిగినై.

పై 4, 5 ఉదాహణలలో ఉపవాక్యకాలలోని క్రియాపదాలు కూడా సమానమే. వాటిలో ఒకటి లోపించింది. వాడబడిన క్రియాపదంలో తగిన విధంగా పురుష ప్రత్యయంలో మార్పువచ్చింది.

**తింటాడు + తింటాడు = తింటారు**

**చేస్తాడు + చేస్తాడు = చేస్తారు.**

వేరు వేరు నామబంధాలు ఒకే క్రియతో అన్వయించేలా సంయుక్త వాక్యం ఏర్పడితే నామ బంధాలు కలిసి ఒకే పదబంధంగా వస్తై. అవసరాన్ని బట్టి వాటికి బహువచన ప్రత్యయం చేరుతుంది.

BRAOU

సహవర్తనం. ఇది వాక్యస్థాయిలో అంటే రెండు వాక్యాల (వాక్యకాల) మధ్య పనిచేస్తుంది.

1. అతను వచ్చాడు, కాని మాట్లాడలేదు.

ఇక్కడ వక్త ఉద్దేశం వచ్చిన అతను మాట్లాడాలని. అందుకు విరుద్ధగా జరిగింది కనుక ఈ రెండు వాక్యాలను వైరుధ్య సహవర్తనంలో కలిపి చెప్పటం జరిగింది.

**వైరుధ్య సహబంధనం (Oppositional conjunction)**

వైరుధ్య సహబంధనంగా 'కాని' అనే పదకల్పం వస్తుంది. ఇది రెండు వాక్యాల (వాక్యకాల) మధ్య వస్తుంది. వికల్ప సంబంధంలో సహబంధనం (conjunction) గా వచ్చే 'గాని' అనే పదకల్పం, విరుద్ధ సహబంధనం (Oppositional conjunction) గా వచ్చే 'కాని' అనే పదకల్పం నిజానికి ఒకే శబ్ద రూపాలు. గసడదవాదేశం వచ్చిన రూపం గాని, గసడవాదేశం రాని రూపం 'కాని'.

సహవర్తివాక్యాల మధ్య వచ్చే 'కాని' వైరుధ్యాన్ని తెలిపి సహబంధనంగా పని చేసే పదకల్పం.

సహవర్తి నామబంధాలు అన్నింటి మీద వచ్చే 'గాని' ఆ నామబంధాల మధ్య వికల్ప సంబంధాన్ని తెలిపే వికల్ప సహబంధనం (exclusive conjunction) ఒక విధంగా దీన్ని విచ్ఛిన పదకల్పం (disjunct particle) అనవచ్చు.

**రాజు <u>గాని</u>, రవి <u>గాని</u> వస్తారు** : వికల్ప సహబంధనం (exclusive conjunction)

**రాజు వస్తాడు, <u>కాని</u> రవి రాడు** : విరుద్ధ సహబంధనం (Oppositional conjunction)

## 13.3.4 సంయుక్త వాక్య నిర్మాణంలో పాల్గొనే వాక్యాలు

రెండు లేదా కొన్ని సమాన ప్రతిపత్తి గల వాక్యాలు కలిసి సంయుక్తవాక్యాలు ఏర్పడతై అని చెప్పుకున్నాం. సంయుక్త వాక్యనిర్మాణంలో పాల్గొనే ఈ వాక్యాలు ఎటువంటి వాక్యాలు అయి ఉండవచ్చు అనే ప్రశ్నకు అవకాశం ఉంది. అవి సామాన్య వాక్యాలు కావచ్చు, సంశ్లిష్టవాక్యాలు కావచ్చు, సంయుక్తవాక్యాలు కూడా కావచ్చు.

ఈ కింది ఉదాహరణలు చూడండి.

సామాన్యవాక్యం + సామాన్య వాక్యం

**రవి వచ్చాడు, శర్మ కూడా వచ్చాడు**

సామాన్యవాక్యం + సంశ్లిష్టవాక్యం

**రవి వచ్చాడు, పుస్తకం ఇచ్చి వెళ్ళాడు**

సామాన్యవాక్యం + సంయుక్తవాక్యం

**రవి బావిలోనించి నీళ్ళు తోడాడు, బిందెలూ గంగాళాలూ నింపాడు.**

సంశ్లిష్టవాక్యం + సామాన్య వాక్యం

**రవి నేనిచ్చిన పుస్తకం చదివాడు, సంతోషించాడు**

సంశ్లిష్టవాక్యం + సంశ్లిష్టవాక్యం

**రవి నేనిచ్చిన పుస్తకం చదివాడు, సంతోషించి నన్ను మెచ్చుకున్నాడు.**

సంశ్లిష్టవాక్యం + సంయుక్తవాక్యం

**రవి నేను కొత్తగా తవ్వించిన బావిలోనించి నీళ్ళు తోడాడు. బిందెలూ గంగాళాలూ నింపాడు.**

సంయుక్తవాక్యం + సామాన్యవాక్యం

**రవి పాటలూ పద్యాలూ నేరుచుకున్నాడు, ప్రశంసలు పొందాడు**

సంయుక్తవాక్యం + సంశ్లిష్టవాక్యం

**రవి పాటలూ పద్యాలూ నేరుచుకున్నాడు, జనం మెచ్చి ఇచ్చిన పారితోషికాలు పొందాడు**

BRAOU

ఈ విధంగా వాక్యంలో వాక్యాన్ని లేదా వాక్యాలను ఇమిడ్చినప్పుడు ఏర్పడే వాక్యం సంశ్లిష్ట వాక్యం. ఈ కింది వాక్యాలను చూడండి.

**1. రాజు పుస్తకం కొన్నాడు.** **2. రాజు పుస్తకం రవికి ఇచ్చాడు.**

ఈ రెండు వాక్యాలలోని రాజు అనే వ్యక్తి ఒకడే అయి, పుస్తకం ఒకే వస్తువు అయినప్పుడు ఈ వాక్యాలను రెండింటిని కలిపి ఒకే వాక్యంగా వెలిబుచ్చటమే సహజం. అట్లా వెలువడిన వాక్యం ఈ కింది విధాలుగా ఉండవచ్చు.

**3. రాజు పుస్తకం కొని రవికి ఇచ్చాడు.**

**4. రాజు పుస్తకం కొన్నాడు, రవికి ఇచ్చాడు.**

వాక్యం 4లో వాక్యం 1, వాక్యం 2 కలిసిన విధానం చూడండి. అవి రెండూ ముఖ్యవాక్యకాలుగా ఉండి సహవర్తులుగా కలిసినై. అందువల్ల ఇది (వాక్యం4) సంయుక్త వాక్యం అని చెప్పగలరు. మన చర్చ సంశ్లిష్ట వాక్యాలను గురించి కనుక దీన్ని పక్కన ఉంచుదాం.

ఇప్పుడు వాక్యం 3ను చూడండి. ఇందులో రెండు క్రియా పదాలు ఉన్నై. వాటిలో ఒకటి మామూలుగా ఉండే సమాపక క్రియ, రెండవది అసమాపక క్రియ. చూడంగానే చెప్పెయ్యవచ్చు - సమాపక క్రియ కంటె అసమాపక క్రియ తక్కువ స్థాయిది అని. ఎందుకంటే, అసమాపకక్రియ వాక్యాన్ని పూర్తి చెయ్యలేదు గదా! కేవలం సమాపకక్రియ మాత్రమే వాక్యాన్ని పూర్తిచెయ్యగలదు. అందువల్ల సమాపక క్రియ ఎక్కువ స్థాయిది, అసమాపక క్రియ తక్కువస్థాయిది.

వాక్యం 1, 2లను చూడండి. వాక్యం3లో, వాక్యం2 ముఖ్య వాక్యకంగా ఉంది. ఎందుకంటే, వాక్యం 2లోని సమాపక క్రియ వాక్యం 3లో అట్లాగే వచ్చేసింది. కాని వాక్యం 1లోని కొన్నాడు అనే క్రియాపదం అసమాపక క్రియగా (కొని) గా మారింది.

ఈ విధంగా 2వ వాక్యం ముఖ్య వాక్యకంగా ఉండగా, వాక్యం 1 దానిలో ఉపవర్తి (subordinate) గా ఇముడ్చబడింది. అంటే వాక్యం 2 ముఖ్యవాక్యకం అయింది. వాక్యం 1 దానికి ఉపవర్తి (subordinate) అయింది. అట్లా ఒక వాక్యం మరొక వాక్యంలో ఉపవర్తిగా ఇముడ్చటం వల్ల వాక్యం 3 ఏర్పడింది.

ఈ విధంగా ఒకవాక్యంలో మరొక వాక్యం ఇమిడ్చినప్పుడు వెలువడే వాక్యం సంశ్లిష్టవాక్యం. కనుక వాక్యం 3 సంశ్లిష్టవాక్యం.

BRAOU

1వ వాక్యం: రాజు పుస్తకం కొన్నాడు : ఇముడ్చబడుతున్న వాక్యం: గర్భవాక్యం (embedded sentence)
2వ వాక్యం: రాజు పుస్తకం రవికి ఇచ్చాడు : ఇముడ్చుకుంటున్న వాక్యం:గర్భివాక్యం (embeding sentence)

ఒక వాక్యం మరొకవాక్యంలో ఇముడ్చబడేటప్పుడు సనామబంధలోపం జరుగుతుంది. వాక్యం 1లోనూ వాక్యం 2లోనూ ఉన్న 'రాజు' 'పుస్తకం' అనేవి సమాన నామాలు. ఎందుకంటే వాక్యం 1లోని రాజు, వాక్యం 2లోని రాజు ఒకే వ్యక్తిని తెలిపే నామాలు, అదే విధంగా వాక్యం 1లోని పుస్తకం వాక్యం 2లోని పుస్తకం ఒకే వస్తువును తెలిపే నామాలు. రాజు, రాజులలో ఒక రాజు లోపిస్తుంది. 'పుస్తకం', 'పుస్తకం'లలో ఒక పుస్తకంలోపిస్తుంది. ఆ విధంగా వాక్యం 3.

**రాజు పుస్తకం కొని రవికి ఇచ్చాడు.**

అనే సంశ్లిష్టవాక్యం ఏర్పడుతుంది. లేదా, వాక్యం1 వాక్యం2లో చేరి (ఇమిడి) ఆ రెండూ వాక్యం 3గా పరివర్తన చెందుతై.

ఇంతవరకు చెప్పుకున్న దాని ప్రకారం సంశ్లిష్ట వాక్యనిర్మాణంలో ఉపవర్తనం ప్రధాన పాత్ర వహిస్తుంది అని గ్రహించవచ్చు. ఈ ఉపవర్తనం (ఒక వాక్యాన్ని మరొక వాక్యానికి ఉపవర్తిగా చెయ్యటం) పదబంధ స్థాయిలో జరుగుతుంది, వాక్యక స్థాయిలో జరుగుతుంది. అంటే, ఒక వాక్యం మరొక వాక్యానికి ఉపవర్తి అయ్యేటప్పుడు అది నామబంధం గానో, ఉపవాక్యకంగానో పరివర్తన చెందుతుందన్నమాట. అంతే కాని అది వాక్యంగానే ఉండి మరొక వాక్యానికి ఉపవర్తి కాజాలదు. రెండు వాక్యాలు వాక్యాలుగానే ఉండి ముఖ్య ఉపవర్తులు కాజాలవు. అప్పుడు అవి సహవర్తులు

ప్రక్రియలో మూడు విధానాలను అనుసరిస్తుంది.

1. వాక్యంలోని నామాలలో ఒక నామాన్ని ముఖ్యం (heads) చెయ్యటం
2. క్రియనే ముఖ్యంగా ఉంచుతూ నామంగా మార్చటం.
3. వాక్యం మొత్తాన్నీ ఏ మార్పులూ చెయ్యకుండా ఒక నామకాన్ని (నామకం = nominalizer) చేర్చి నామంగా మార్చటం.

ఈ మూడు ప్రక్రియలనూ వివిధ నామ్నీకరణాలుగా చేకూరి రామారావు గారు నిరూపించారు. ఈ మూడు విధానాలనూ కొంచెం వివరంగా చెప్పుకుందాం.

### 1. వాక్యంలోని ఒక నామాన్ని ముఖ్యం చెయ్యటం : లుప్తవిభక్తిక నామ్నీకరణం

ఇది నామ్నీకరణలో ఒక విధానం. వాక్యానికి ముఖ్యం క్రియ. వాక్యంలోని నామాలన్నీ క్రియకు ఉపవర్తులు. అవి ఆయాకారకాలలో క్రియతో అన్వయిస్తూ ఉంటై. అటువంటి వాక్యాన్ని ఒక నామబంధంగా మార్చటానికి ఆ వాక్యంలోని ఒక నామాన్ని ముఖ్యం చెయ్యటం జరుగుతుంది. అట్లా చేసే క్రమంలో క్రియ ఆ తలవరి నామానికి విశేషణంగా మారుతుంది. విశేషణం అంటే విశేషానికి ఉపవర్తి (subordinate) అని అర్థం. అట్లా విశేషణంగా మారిన క్రియను క్రియావిశేషణం అంటాం. వాక్యానికి ముఖ్యం అయిన క్రియ నామానికి ఉపవర్తి అయిన విశేషణంగా మారినప్పుడు ఆ వాక్యంలోని తక్కిన నామాలు, ఇతర పదాలు ఏమవుతై ? అవి అప్పటివరకు క్రియకు ఉపవర్తులుగా ఉన్నవే కదా! అవి ఇప్పుడు కూడా క్రియకు ఉపవర్తులుగానే ఉంటై. తలవరి అయిన నామానికి ఉపవర్తి అయిన క్రియావిశేషణానికి ఉపవర్తులుగా ఉంటై అన్నమాట. 13.2.3.3లో చెప్పుకున్న వాక్యం 1, దాన్ని నామ్నీకరించి తయారుచేసిన నామబంధం చూడండి (చూ. 13.2.3.3)

**(1) పాప పిల్లికి పాలు పోసింది ⇒ (1అ) పిల్లికి పాలు పోసిన పాప**

ఈ వాక్యంలోని క్రియ 'పోసింది' భూతకాలంలో ఉంది. అందువల్ల దాన్ని భూతకాల క్రియజన్య విశేషణం 'పోసిన' గా మార్చాం అని గుర్తించాలి.

పోసింది (భూతకాల క్రియ) పోసిన (భూతకాల క్రియాజన్య విశేషణం)

ఇప్పుడు వాక్యం (1)లోని ఒక్కక్క నామాన్ని ముఖ్యంగా చేస్తూ జరిగే నామ్నీకరణాలను ఒక పట్టికలో చూద్దాం.

| వాక్యం | | నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం |
|---|---|---|
| **(1) పాప పిల్లికి పాలు* పోసింది** | ⇒ | **(1అ) పిల్లికి పాలు పోసిన <u>పాప</u>** |
| **(1) పాప పిల్లికి పాలు* పోసింది** | ⇒ | **(1ఆ) పాప పాలు పోసిన <u>పిల్లి</u>** |
| **(1) పాప పిల్లికి పాలు* పోసింది** | ⇒ | **(1ఇ) పాప పిల్లికి పోసిన <u>పాలు</u>** |

ఈ నామ్నీకరణం జరిగినప్పుడు వాక్యంలోని ఆయా భాగాలలో ఏం జరిగిందో చూద్దాం.

వాక్యంలో సమాపక క్రియ ఉంది. అది వాక్యానికి ముఖ్యం. వాక్యంలోని నామాలన్ని ఆ క్రియకు ఉపవర్తులై అన్వయిస్తున్నై. అవి కర్త, కర్మ, సంప్రదానం అనే కారకాలలో ఉన్నై. ఆ కారకాలను తెలిపే విధంగా విభక్తి ప్రత్యయాలు వాటికి చేరినై.

ముఖ్యం ఒక్కొక్క నామబంధంలో ఒక్కొక్క నామం ముఖ్యం (head) గా ఉంది

<u>లుప్తవిభక్తిక నామ్నీకరణం</u> : **ముఖ్యం అయిన నామం తన విభక్తిని వదులుకొని ప్రాతిపదికగా # మిగిలిపోయి ఉంది. కాని దాని కారకత్వాన్ని నిలుపుకునే ఉంది. ఇట్లా విభక్తులు లోపించటం వల్లనే చేకూరి రామారావు గారు ఈ నామ్నీకరణాన్ని <u>లుప్తవిభక్తిక నామ్నీకరణం</u> అన్నారు.**

క్రియాజన్య విశేషణం అన్ని నామబంధాలలోనూ క్రియ క్రియాజన్యవిశేషణంగా మారి ఉన్నది.

వాక్యంలో తలవరి అయిన క్రియ నామబంధాలలో ఒకనామాన్ని తలవరిని చేసి తాను ఆ తలవరి నామానికి ఉపవర్తి (subordinate) గా ఉంది.



BRAOU

మరొక వాక్యంలో దాని కారకానికి తగిన విభక్తిలో వాడుకోవచ్చు. ఇట్లా వాడటాన్ని అంటే ఒక వాక్యాన్ని నామబంధంగా మార్చి మరొకవాక్యంలో వాడటాన్ని ఒకవాక్యాన్ని మరొక వాక్యంలో పొదగటం లేదా ఇముడ్చటం (embedding) అంటారు.

ఇట్లా పొదగబడిన వాక్యాన్ని embedded (ఇమిడ్చిన వాక్యం) అనీ, దాన్ని ఏ వాక్యంలో పొదుగుతామో అది embedding sentence (ఇముడ్చుకునే వాక్యం) అనీ అంటారు. వీటిని చేకూరి రామారావు గారు గర్భివాక్యం (embedding sentence) గర్భవాక్యం (embedded sentence) అన్నారు.

ఈ కింది రేఖా చిత్రం చూడండి




## 2. లుప్త విభక్తిక నామ్నీకరణం జరిగేటప్పుడు గుర్తించదగిన అంశాలు

1. లుప్తవిభక్తిక నామ్నీకరణం జరిగే టప్పుడు వాక్యంలోని ఒక నామం తలవరిగా మారుతుంది.

**బాలిక ఈటెతో తోడేలును చంపింది** ⇒ **ఈటెతో తోడేలును చంపిన బాలిక**
కర్తృకారకంలో ఉన్న 'బాలిక' తలవరిగా
నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం

⇒ **బాలిక ఈటెతో చంపిన తోడేలు**
కర్మ కారకంలో ఉన్న 'తోడేలు' తలవరిగా
నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం

⇒ **బాలిక తోడేలును చంపిన ఈటె**
కరణ కారకంలో ఉన్న 'ఈటె' తలవరిగా
నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం.

**గీత పెట్టెలో పుస్తకాలు దాచింది** ⇒ **గీత పుస్తకాలు దాచిన పెట్టె**
అధికరణ కారకంలో ఉన్న 'పెట్టె' తలవరిగా
నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం.

**పాప పిల్లికి పాలు పోసింది.** ⇒ **పాప పాలు పోసిన పిల్లి**
సంప్రదాన కారకంలో ఉన్న పిల్లి తలవరిగా
నామ్నీకరణం జరిగి ఏర్పడిన నామబంధం



BRAOU

పిల్లి → ముఖ్యం (head)
↑
పోసిన → పిల్లికి ఉపవర్తి (subordinate)
↑ ↖
పాప పాలు → 'పోసిన' అనే క్రియాపదానికి కారకత్వం సంబంధం కల నామాలు - ఆ విధంగా అవి 'పోసిన' అనే క్రియాపదానికి ఉపవర్తులు (subordinates)

ఇది మొత్తం 'పిల్లి' అనే నామ ప్రాతిపదికతో సమానం. ఎందుకంటే, వాక్యం నామ్నీకరించబడినప్పుడు వాక్యంలోని ఏ నామం ముఖ్యమైనదిగా వస్తున్నదో దాని విశేషణాలతో సహా - అంటే దాని ఉపవర్తులతో సహా అది తన విభక్తిని వదులుకుని ప్రాతిపదికగా మారుతున్నది. ప్రాతిపదికగా ఎందుకు మారుతున్నదంటే అది మరొక వాక్యంలో వక్త కోరుకున్న విభక్తిలో వాడబడటానికి. విభక్తి ప్రత్యయాన్ని ప్రాతిపదికకు చేర్చగలమే కాని ప్రథమావిభక్తి రూపానికి కాదుకదా ! కనుక ఈ విధంగా విభక్తిని వదులుకున్న నామాన్ని ప్రాతిపదిక అనుకోవాలేగాని, ప్రథమావిభక్తి రూపం అనుకోకూడదు. (తెలుగులో చాలా నామాలకు ప్రాతిపదిక రూపానికీ, ప్రథమావిభక్తి రూపానికీ తేడా కనిపించదు కనుక దీన్ని జాగ్రత్తగా గమనించాలి)

నామ్నీకరణం జరిగి విభక్తి వదులుకుని ప్రాతిపదికగా మారిన నామబంధం మొత్తాన్ని కావలసిన విభక్తిలో వేరే వాక్యాలలో ఇమిడ్చిన ఈ కింది ఉదాహరణలు చూడండి.

(పాప పాలు పోసిన పిల్లి) ని నేను చూశాను.
(పాప పాలు పోసిన పిల్లి) ఎలుకను పట్టింది.
(పాప పాలు పోసిన పిల్లి) వల్ల పెద్ద తంటా వచ్చింది.
(పాప పాలు పోసిన పిల్లి) కోసం రవి వెతుకుతున్నాడు.
ఇవే సంశ్లిష్టవాక్యాలు

BRAOU

4. కొన్నికొన్ని అర్థాలలో విభక్తి ప్రత్యయాలు గల నామాలు ముఖ్యమైనవిగా నామ్నీకరణం చెయ్యటానికి వీలు లేదు. కింది ఉదాహరణలలో # గుర్తు పెట్టినవి వేమూరి రామారావు గారి వాక్యాలు.

# సుబ్బారావు కలంతో పరీక్ష రాశాడు ⇒ సుబ్బారావు పరీక్ష రాసిన కలం
# సుబ్బారావు జ్వరంతో పరీక్షరాశాడు ⇒ *సుబ్బారావు పరీక్ష రాసిన జ్వరం
# నేను సరళతో చెప్పాను ⇒ *నేను చెప్పిన సరళ
నేను సరళను గురించి చెప్పాను ⇒ నేను చెప్పిన సరళ
# వాళ్ళు సినిమాకు వెళ్ళారు ⇒ వాళ్ళు వెళ్ళిన సినిమా
# పక్కింటామె పంచదారకు వచ్చింది ⇒ *పక్కింటామె వచ్చిన పంచదార
# గోపి పుస్తకంకోసం వచ్చాడు ⇒ *గోపి వచ్చిన పుస్తకం
# ప్రసాదు ఊరికి వెళ్ళాడు ⇒ ప్రసాదు వెళ్ళిన ఊరు
# ప్రసాదు మద్రాసు(కు) వెళ్ళాడు ⇒ *ప్రసాదు వెళ్ళిన మద్రాసు
గోపి ఆఫీసు నుంచి వచ్చాడు ⇒ *గోపి వచ్చిన ఆఫీసు
గోపి ఆ కొమ్మ నుంచి పండ్లు కోశాడు ⇒ గోపి పండ్లు కోసిన కొమ్మ

* గుర్తు పెట్టిన నామ్నీకరణాలు వ్యాకరణ పరంగా సమ్మతం కావు. కనుక వాడుకలో ఉండవు.

5. ముఖ్యమైనదిగా వచ్చే నామం కాక తక్కిన నామాలు తమతమ విభక్తి ప్రత్యయాలను నిలుపుకుంటై. 2లో చెప్పినట్లుగా వాటి కారకత్వ సంబంధంలో మార్పు ఉండదు.

నామం. కనుక ఈ పదబంధం నామం తలవరిగా కల పదబంధం. కనుక ఇది నామబంధం.

నామ్నీకరణం అంటే వాక్యాన్ని నామబంధంగా మార్చటం. వాక్యంలోని క్రియకు ఉపవర్తులు అయిన నామాలలో ఒక నామాన్ని తలవరిని చేసి, క్రియను దానికి విశేషణం (ఉపవర్తి) చేయటం చేత ఆ వాక్యం నామబంధంగా మారుతుంది. ఉదా. బాలుడు మొక్కను నాటాడు అనే వాక్యంలోని మొక్క అనే నామాన్ని తలవరి చేసి క్రియను దానికి విశేషణం చేస్తే బాలుడు నాటిన మొక్క అనే నామబంధం ఏర్పడుతుంది. ఈ ప్రక్రియను నామ్నీకరణం అంటారు. ఇట్లా నామ్నీకృతం చేసిన వాక్యాన్ని నామంగా మరొక వాక్యంలో ఇముడ్చటం వల్ల సంశ్లిష్ట వాక్యం ఏర్పడుతుంది.

2. సహవర్తనంలో రెండు అంగాలు సమానమైన ప్రతిపత్తి కలిగి ఉంటై. సహవర్తులుగా రెండు వాక్యాలు కలుస్తున్నప్పుడు వాటి మధ్య అర్థపరంగా మూడు రకాల సంబంధాలకు అవకాశం ఉంటుంది. అవి (1) సంకలన సంబంధం, వికల్ప సంబంధం, వైరుధ్యం.

సంకలన సంబంధంలో రెండింటినీ కలుపుకు పోవటం ఉంటుంది. ఉదా. పాప పాలు తాగింది., నిద్రపోయింది. ఈ రెండు వాక్యాలలోని విషయాలూ కలిసి ఒక సమాచారంగా ఏర్పతున్నది.

వికల్ప సంబంధంలో కొన్ని వాక్యాలలో చెప్పబడిన విషయాలలో ఏదో ఒకటే తీసుకోవలసి ఉంటుంది. ఉదా. పాపను ఎత్తుకోండి లేదా ఆడించండి. ఈ రెండు వాక్యకాలలోని విషయాలలో ఏదో ఒకటి మాత్రమే జరగాలి అని చెప్పటం దీనిలోని వికల్ప సంబంధం వల్ల తెలుస్తుంది.

వైరుధ్యంలో రెండు వాక్యాలలో రెండవ వాక్యంలో వక్త ఉద్దేశానికి భిన్నమైన విషయం చెప్పబడుతుంది. రవి చాలా ఆకలిగా ఉన్నాడు. కాని అన్నం తినటంలేదు. మొదటి వాక్యం లోని విషయం ప్రకారం వక్త ఆశించే దానికంటె భిన్నమైన విషయం రెండవ వాక్యంలో చెప్పబడింది.

BRAOU

తెలుగులో ద్రుతానికి ప్రత్యేకత ఉంది. అది మూడు విధాలుగా ఉంది.

(1) ద్రుతానికి గ్రాంథిక భాషలోని సంధి ప్రక్రియలో విశేషమైన పాత్ర ఉంది.

(2) ఇతర సోదర భాషలలో లేని ఈ ద్రుతం కేవలం తెలుగులో మాత్రమే ఉంది.

(3) అజంత భాష అయిన గ్రాంథికాంధ్రంలో ద్రుతం వల్లనే కొన్ని హలంత శబ్దాలు కనిపిస్తున్నాయి.

ఈ అంశాల వల్ల తెలుగులో ద్రుతం ఒక ఆసక్తికరమైన వర్ణంగా కనిపిస్తుంది. ఆంధ్ర శబ్ద చింతామణి మొదలుకొని అన్ని సంప్రదాయ వ్యాకరణాలూ ద్రుతాన్ని గురించి, దాని వల్ల ఏర్పడే ప్రక్రియ గురించి వివరించాయి. అయినప్పటికీ సంప్రదాయ వ్యాకరణా లన్నిటిలోకి ప్రమాణమైనదిగా గుర్తించదగిన బాలవ్యాకరణంలో కూడా ద్రుతం ఏది అన్న విషయంలో కొద్దిగా అస్పష్టత ఉన్నట్లుగానే కనిపిస్తుంది. అలాగే బాల వ్యాకరణం ద్రుతాన్ని ఒక రకంగా వివరిస్తే ప్రౌఢవ్యాకరణం మరొక రకంగా అంటే కొంత సవరణతో - వివరిస్తుంది. బాలవ్యాకరణం, ప్రౌఢవ్యాకరణం ద్రుత ప్రకృతికాలను, ద్రుతకార్యాన్ని నిరూపించిన విధానం ఈ భాగంలో చర్చించటం జరుగుతుంది.

## 14.2 ద్రుత నిరూపణ - బాలవ్యాకరణం

ఈ విభాగంలో బాలవ్యాకరణంలో ద్రుత నిరూపణ విధానాన్ని పరిచయం చేసుకుందాం.

### 14.2.1 బాలవ్యాకరణంలో ద్రుతం

బాలవ్యాకరణం 'నకారంబు ద్రుతంబు' అని సూత్రీకరించింది (బాల. సంజ్ఞాపరిచ్ఛేదం 11) నకారం అంటే కేవలం హల్లు అయిన పొల్లు నకారం. ఆంధ్ర శబ్ద చింతామణి కూడా "ద్రుతాఖ్యోనః" అని పొల్లు నకారాన్నే ద్రుతం అని చెప్పింది. కాని బాలవ్యాకరణంలోని కొన్ని ఇతర సందర్భాలలో (సంధి పరిచ్ఛేదం, సూత్రాలు 16, 17, 18, 19, 23) చెప్పినదాన్ని బట్టి ఉత్వంతో కూడిన నకారమే (అంటే 'ను) ద్రుతం అని గ్రహించవచ్చు. అయితే, 'ను' అన్న, 'న్' అన్నా ప్రక్రియా పరంగా ఇబ్బంది లేకుండా బాలవ్యాకరణంలో 'ను' అక్కరలేని చోట 'న్' గా వచ్చే అవకాశం కలిగేలా ఈ కింది సూత్రం వంటివి ఉపయోగిస్తాయి.

'అవసానంబు నందు ద్రుతస్వరంబునకేని ద్రుతంబునకేని లోపంబు బహుళంబుగా నగు' (బాల. సంధి 20) (అంటే పదం చివరి 'ను' లోని అచ్చు లోపించవచ్చు. లేదా నకారమే లోపించవచ్చు. దీని ప్రకారం 'వాఁడు వచ్చెను' అనేది 'వాఁడు వచ్చెన్' అని కాని, 'వాడు వచ్చె' అని కానీ 'వాఁడు వచ్చెను' అని కానీ ఉండవచ్చు)

ఈవిధంగా 'ను', 'న్' అనే రెండింటికీ అవకాశం ఉండటం వల్ల చిన్నయసూరి తన సూత్రాంధ్ర వ్యాకరణంలో ఉత్వంతో కూడిన నకారాన్నే (అంటే 'ను) ద్రుతంగా గ్రహించినప్పటికి బాలవ్యాకరణంలో పొల్లు నకారాన్నే ద్రుతంగా గ్రహించారనే అంశాన్ని దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారు తమ'రమణీయము' లో వివరించారు.

"సూరి తొలుత" విభక్త్యా గమచార్థో నుః ద్రుతః" ప్రత్యయాగమావ్యయాత్మకమయిన 'ను' వర్ణము ద్రుతమని సూత్రాంధ్ర వ్యాకరణమున ద్రుత స్వరూపమును నిర్దేశించెను, పిమ్మట, ద్రుతము 'ను' వర్ణ రూప మన్నను వ్యంజనమాత్ర మన్నను బాలవ్యాకరణ ప్రక్రియలో భేదము లేదని తలంచి కావలయును 'నకారంబు ద్రుతంబ'ని యిందు నిరూపించెను (రమణీయము పుట. 174)

BRAOU

(7) వలెన్ / వలెను, ఎంతయున్ / ఎంతయును, పోలెన్ / పోలెను, అయ్యున్ / అయ్యును మొదలైన అవ్యయాలు.

### 14.2.3 ద్రుతానికి స్వత్వం

ఈ ఉదాహరణల ద్వారా న్,ని, ను లలో ఏదైనా ద్రుతమే అని మనం అర్థం చేసుకోవచ్చు. కాని, ద్రుతానికి ప్రకృతి భావం లేదా స్వత్వం లేదా అసలు రూపం ఉత్వంతో కూడిన నకారమే ('ను') అని ఈ కింది బాలవ్యాకరణ సూత్రాల / వివరణల వల్ల తెలుస్తుంది.

1. 'సమాసంబునందు ద్రుతంబునకు స్వత్వంబు లేదు" (బాల. సంధి 26)

2. "ఉదంత స్త్రీ సమంబులకును బుంపులకు నదంత గుణవాచకంబులకును దనము పరంబగునపుడు నుగాగమంబగు" (బాల. సంధి 35)

వీటిలో సూత్రం 2 ( బాల. సంధి 35) ప్రకారం

సొగసు తనము, సరసపు + తనము , తెల్ల + తనము

మొదలైన సమాసాలలో

సొగసునుదనము, సరసపునుదనము, తెల్లనుదనము

వంటి రూపాలు రావలసి ఉండగా సూత్రం 1 (బాల సంధి 26) వల్ల 'ను' (ద్రుతం యొక్క స్వత్వం ) పరిహరించబడి

సొగసుందనము, సొగసుఁదనము

సరపుందనము, సరసపుఁదనము

తెల్లందనము, తెల్లఁదనము

అనే రాఊపాలు మాత్రము ఉంటై (చూ. బాల. సంధి 35)

### 14.2.4 ద్రుత విషయమై సందిగ్ధం

BRAOU

బాలవ్యాకరణం ద్రుత ప్రకృతికంగా గుర్తించిన రూపాలలోని 'కను' (కన్ను) శబ్దంలోని 'ను' ప్రత్యయమూ కాదు, ఆగమం కూడా కాదు. ఇది పదగతమైన 'ను' దీన్ని కూడా బాలవ్యాకరణం ద్రుతంగా పరిగణించినట్లు బాలవ్యాకరణ సంధిపరిచ్ఛేదం 19, 20 సూత్రాల వల్ల తెలుస్తుంది.

'వర్గయుక్ సరళములు పరములగునపు డొకానొకచో ద్రుతమునకుఁ బూర్ణ బిందువును గానంబడియెడి" (బాల. సంధి 19)

వచ్చెను + ధాత్రీపతి = వచ్చెం ధాత్రీపతి

పాడెను + గంధర్వుడు = పాడెం గంధర్వుఁడు

కన్ + దోయి = కందోయి

"అఁట యిఁక, చుఁడు శబ్దంబులం దప్ప నుడి తొలి హ్రస్వంబు మీఁద ఖండబిందువును ద్రుతంబునకు లోపంబును లేవు" (బాల సంధి 22)

ముంగొంగు, క్రొంబసిఁడి, కన్దోయి

ఈ సూత్రాలను వ్యాఖ్యానిస్తూ దువ్వూరి వెంకటరమణ శాస్త్రీగారు (రమణీయము పు. 207-211) 'కను' శబ్దంలోని ద్రుతాన్ని గురించి సుదీర్ఘమైన చర్చ చేశారు. వారి చర్చను బట్టి చిన్నయ సూరి 'కను' శబ్దం లోని నకారం ద్రుతమే నని భావించాడని మనం గ్రహించవచ్చు. అయినప్పటికి - బాలవ్యాకరణంలోని ద్రుత నిరూపణను బట్టి గాని ప్రక్రియా రీతులను బట్టి గాని కను శబ్దాన్ని ద్రుత ప్రకృతికం అనటానికి అవకాశం లేదని వారు తీర్మానించారు (చూ. రమణీయము పుటలు 207-211)

ఉదాహరణలు

| | | |
|---|---|---|
| ప్రత్యయాత్మకమైన నకారం | : | తాను, నేను, ధనమును, వనమును, చదువుచున్నాను, చదువఁగలను, మొదలైనవి |
| అగమాత్మకమైన నకారం | : | నన్నును, నాచేతను, చదువుచును, చదువుదును మొ॥ |
| అవ్యయాత్మకమైన నకారం | : | అన్నయును, తమ్ముండును, మఱియును, ఏనియును మొ॥ |

అట్లాగే "వలయుచో నీ ద్రుతంబు నందలి యుకారంబునకు లోపం బగు. ఉన్నాను ఇత్యాదుల యందు ద్రుతంబు నందలి యుత్వమునకు లోపంబు గలుగదు (ప్రౌఢ సంజ్ఞా 7) అని చెప్పింది. ఈ విధంగా 'ఉన్నాను' వంటి పదాలలో తప్ప ద్రుతం చివరి ఉకారానికి లోపం వస్తుందని కూడా చెప్పి అవసరం లేని చోట్ల ద్రుత స్వరానికి లోపం వస్తుందని చెప్పిన బాలవ్యాకరణ మార్గంలోనే ప్రౌఢవ్యాకరణం కూడా 'న్' 'ను' లను (సందర్భాలను అనుసరించి 'ని' కూడా) ద్రుతంగా అంగీకరించింది. సూత్రంలో నకారాన్ని (అసాధారణమైన నకారాన్ని) ద్రుతంగా పేర్కొని వివరణలో మాత్రమే ఉత్వ విశిష్ట నకారాన్ని ద్రుతం అని పేర్కొన్నది. ఇట్లా చెప్పటం వల్ల ద్రుతానికి అసలు రూపం (స్వత్వం) 'ను' అని సూచనా ప్రాయంగా చెప్పిన బాలవ్యాకరణం అభిప్రాయంతో ప్రౌఢవ్యాకరణం కూడా ఏకీభవించినట్లే మనం గ్రహించాలి.

## 14.3.2 బాల ప్రౌఢ వ్యాకరణాల మధ్య ద్రుత నిరూపణలో భేదం

"ద్రుతాఖ్యోనః" అని చెప్పిన ఆంధ్ర శబ్ద చింతామణి మతాన్ని అనుసరించి బాలవ్యాకరణం కూడా 'నకారంబు ద్రుతంబు" (బాల. సంజ్ఞా 11) అని సూత్రీకరించి కేవలం నకారాన్ని మాత్రమే ద్రుతం అన్నది. కాని ప్రౌఢ వ్యాకరణం అసాధారణమైన నకారం ద్రుతం ( 'నకారం బసాధారణంబు ద్రుతంబు' ప్రౌఢ, సంజ్ఞా 7) అని సూత్రీకరించింది. వివరణలో పదగతమైన నకారం మాటే ఎత్తకుండా కేవలం ప్రత్యయం, లేదా ఆగమం, లేదా అవ్యయం లోనినకారమే ద్రుతం అని స్పష్టంగా చెప్పింది. ఈ విధంగా ద్రుతం యొక్క అసాధారణత్వానికి 'పదగతం కాని నకారం' అనే వివరణను సూచనగా చేసినట్లయింది.

BRAOU

బాలవ్యాకరణం 'తాను', 'నేను' పదాలను ద్రుత ప్రకృతికాలకు ఉదాహరణలుగా చూపి పదగతమైన నకారాన్ని ద్రుతం అని అంగీకరించింది. కాని ప్రౌఢవ్యాకరణం 'తాను', 'నేను' లలోని 'ను' ను ద్రుతం అయిన ప్రత్యయ నకారానికి ఉదాహరణగా చూపి పదగత నకారానికి ద్రుతంగా ఉదాహరణలలో చోటు కల్పించలేదు. ఆవిధంగా అది (ప్రౌఢవ్యాకరణం) పదగత నకారాన్ని ద్రుతంగా ఒప్పుకోనిది అయింది.

ద్రుతం అనేది సాధారణ నకారమా, అసాధారణ నకారమా అన్న విషయంలో మౌనం వహించిన బాలవ్యాకరణం 'కను' శబ్దంలోని నకారాన్ని అయా తావులలో ద్రుతంగా ప్రదర్శించి పదగత నకారాన్ని కూడా ద్రుతమే నని మౌనంగా ఒప్పుకున్నది అయింది.

ఈ భేదం ఇట్లా ఉండగా, బాలవ్యాకరణంలో తనకు సమ్మతం కాని ఎన్నో విషయాలకు సవరణలను ప్రతిపాదించిన ప్రౌఢవ్యాకరణం 'కను' శబ్దం ద్రుతప్రకృతికం అనే బాలవ్యాకరణ నిరూపణను ఎక్కడా ఖండించలేదు. కాబట్టి 'కందోయి' 'కన్దోయి' సమాసాలలోని ద్రుత కార్య ప్రక్రియ ప్రౌఢవ్యాకరణానికి సమ్మతమే అని మనంభావించాలి. అటువంటప్పుడు పదగతమైన నకారం అసాధారణం కాదు కనుక ద్రుతం అనటానికి వీలులేదు. ఈ కారణంగా అసాధారణమైన నకారమే ద్రుతం అన్న ప్రౌఢవ్యాకరణం కొంచెం సమర్థించుకోలేని స్థితిలో పడింది అని చెప్పవలసి వస్తుంది.

చేసెను + టక్కులు = చేసెను డక్కులు
సెగడెను + తమములు = సెగడెను దమములు
మొగిడెను + పద్మము = మొగిడెను బద్మము
ఈ రకమైన మార్పును సూచిస్తూ బాలవ్యాకరణం ఈ కింది సూత్రాన్ని ఇచ్చింది.
'ద్రుతప్రకృతికము మీఁది పరుషములకు సరళము లగు" (బాల. సంధి 16)

### 14.4.2 ద్రుతకార్యం : ఇతర వర్ణాల వల్ల ద్రుతానికి కలిగే మార్పులు

ఇంత వరకు చూసింది ద్రుతం వల్ల ఇతర వర్ణాలలో కలిగే మార్పు. ఇప్పుడు ఇతర వర్ణాల వల్ల ద్రుతంలో కలిగే మార్పును కూడా చూద్దాం.

(1) బాలవ్యాకరణం సంధి 17 వ సూత్రం ఇట్లా ఉంది
"ఆదేశ సరళమునకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాష నగు "

ఇక్కడ ఆదేశ సరళాలు అంటే పై 16వ సూత్రంలో చెప్పిన విధంగా ఆదేశంగా (కచటతపలను తొలగించి) వచ్చిన గజడదబలు. ఇవి ఆదేశంగా రావటానికి కారణం ద్రుతమే. ద్రుతం యొక్క నాదత కారణంగా ఇవి వచ్చినై. ఇప్పుడు వీటి ప్రాభావం వల్ల ద్రుతానికి బదులుగా - అంటే 'ను' ను తొలగించి బిందువు ( అంటే నిండుసున్న గాని, అరసున్న గాని ) వస్తుంది. లేదా ద్రుతంలోని ఉకారం పోయి కేవలం పొల్లు నకారం (న్) మిగిలి, తర్వాతి హల్లుతో కలిపి రాయబడుతుంది (అంటే సంశ్లేషం పొందుతుంది)

ఈ మార్పు కూడా ధ్వని పరమైన మార్పే. బిందువు అంటే సున్న. నన్నయకు ముందు కాలంలో కొన్ని చోట్ల ఈ సున్నను తేల్చి పలకటం మొదలైనంది. అట్లా తేల్చి పలకబడిన సున్న స్థానంలో అరసున్న రాయటం తర్వాత వాడుకలోకి వచ్చింది. అంటే ఇక్కడ పూర్వం సున్న ఉండేది అని తెలపటానికి అరసున్న రాయటం మొదలుపెట్టారన్నమాట. (గ్రాంథిక భాషలో అరసున్న ఉన్న పదాలను తమిళనాడు తెలుగులో ఇప్పటికీ నిండుసున్నతో పలుకుతారు. తోఁక = తోంక ; కోఁతి = కోంతి; వాఁడు = వాండు, అఁకలి = అంకలి మొదలైనవి)

పద్యాలలో ఛందస్సు ప్రకారం గురువు కావలసిన చోట నిండుసున్న వాడటం లఘువు కావలసిన చోట అరసున్న రాయటం ఎక్కువగా కనిపిస్తుంది. (ఉదా. రాముండు/ రాముఁడు ఇఁక / ఇంక, తెలుఁగు , తెలుంగు మొదలైనవి)
కనుక బిందువు అంటే నిడుసున్న లేదా అరసున్న అనే వాడుక వ్యాకరణంలో చోటుచేసుకున్నది. కనుక ఈ సూత్రంలో బిందువు అంటే నిండుసున్నగాని, అరసున్న గాని అని అర్థం చెప్పుకోవాలి.,

సున్న అనేది కూడా అనునాసికమే. అయితే పలకటంలో అది ఙకారం కావచ్చు., ఞకారం కావచ్చు ణకారం కావచ్చు, నకారం కావచ్చు, మకారం కావచ్చు, సున్నను కఖగఘ ముందు ఙకారం గాను, చఛజఝల ముందు ఞకారం గానూ, టఠడఢల ముందు ణకారంగానూ, తథదధల ముందు (దంత్య) నకారం గానూ, పఫబభల ముందు మకారంగానూ పలుకుతాం కనుక అచ్చు లోపించిన ద్రుతం అంటే పొల్లు నకారం (న్) కంఠ్యం అయిన గకారం ముందు కంఠ్యానునాసికం అయిన ఙకారం గానూ, తాలవ్యమయిన జకారం ముందు తాలవ్యానునాసికం అయిన ఞకారం గానూ, మూర్ధన్యం అయిన డకారం ముందు మూర్ధన్యానునాసికం అయిన ణకారం గానూ, దంత్యం అయిన దకారం ముందు దంత్యానునాసికం అయిన కారంగానూ, ఓష్ఠ్యం అయిన బకారం ముందు ఓష్ఠ్యానునాసికం అయిన మకారం గానూ ఉచ్చరించబడటం ఉచ్చారణ సౌలభ్యంతో కూడిన ధ్వని మార్పుకు అనుగుణమైన సహజ పరిణామమే. ఆవిధంగా సవర్గీయమైన అనునాసిక ఉచ్చారణను సున్నతో రాయటం తెలుగు లిపి సంప్రదాయం.

ఈ రకంగా ద్రుతం స్థానంలో సున్న రాగా , ఆ సున్న ఉచ్చారణలో జారిపోయిన తావులలో అరసున్న



BRAOU

"ద్రుతంబునకు సరళ స్థిరంబులు పరంబులగునపుడు లోని సంశ్లేషంబులు విభాష నగు" (బాల. సంధి 18)

"వర్గయుక్ సరళములు పరంబులగు నపు డొకానొకచో ద్రుతంబునకు బూర్ణబిందువు గానంబడియెడి" (బాల సంధి 19)

స్థిరాలు అంటే పరుష సరళాలు కాని హల్లులు. అవి ఖ ఘ జ ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ న ఫ భ మ య ర ల వ శ ష స హ ళ అనేవి (చూ. బాల సంజ్ఞా 6) వర్గయుక్కులు అంటే వర్గీయ హల్లుల లోని రెండవ నాలుగవ హల్లులు, అంటే మహాప్రాణ హల్లులు ( ఖఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ )

పై సూత్రాలలో 18వ సూత్రం వల్ల పరుషాలు, స్థిరాలు పరమైనప్పుడు ద్రుతానికి లోపంగాని, సంశ్లేషం గాని విభాషగా (కొన్ని చోట్ల రాకపోవటం, కొన్ని చోట్ల వికల్పం కావటం) వస్తుంది.

వచ్చెను + గోవులు = వచ్చెగోవులు (ద్రుతానికి లోపం రాగా )

వచ్చెన్గోవులు (ద్రుతానికి సంశ్లేషం రాగా)

వచ్చెను గోవులు ( ఈ సూత్రంలో చెప్పిన మార్పు వికల్పం కాగా )

పై ఉదాహరణ సరళాలు పరమైన సందర్భానికి కాగా, స్థిరాలు పరమైన సందర్భానికి ఈ కింది ఉదాహరణను గ్రహించవచ్చు.

మెఱసెను + ఖడ్గము = మెఱసె ఖడ్గము (ద్రుతానికి లోపం రాగా )

మెఱసెన్ఖడ్గము (ద్రుతానికి సంశ్లేషం రాగా )

మెఱసెను ఖడ్గము ( ఈ సూత్రంలో చెప్పిన మార్పు వికల్పం కాగా)

18వ సూత్రం ప్రకారం సరళాలు పరమైనపుడు, మహాప్రాణహల్లులు (వర్గయుక్కులు) పరమైనప్పుడు ద్రుతానికి నిండుసున్న రాకూడదు. అంటే వచ్చెంగోవులు, మెరసెం ఖడ్గము అనే రూపాలు సాధువులు కావు. కాని కొన్ని సందర్భాలలో (చాలా తక్కువగా) ఈ తావులలో నిండు సున్న వస్తున్నది. అట్లాంటి ప్రయోగాలను నిరూపించటానికి 19వ సూత్రం పనిచేస్తుంది.

వచ్చెను + ధాత్రిపతి = వచ్చె ధాత్రీపతి (18వ సూత్రంలో చెప్పినట్లు ద్రుతానికి లోపం రాగా)

వచ్చెన్ధాత్రీపతి (18వ సూ.లో చెప్పినట్లు ద్రుతానికి సంశ్లేష రాగా)

వచ్చెను ధాత్రీపతి (18వ సూ.లో చెప్పిన మార్పు వికల్పం కాగా)

వచ్చెం ధాత్రీపతి ( 19వ సూ.లో చెప్పిన నిండుసున్న రాగా)

పాడెను+గంధర్వుడు= పాడె గంధర్వుడు (18వ సూ.లో చెప్పినట్లు ద్రుతానికి లోపం రాగా)

పాడెన్గంధర్వుండు (18వ సూ.లో చెప్పినట్లు ద్రుతానికి సంశ్లేష రాగా)

పాడెను గంధర్వుడు (18వ సూ. లో చెప్పిన మార్పు వికల్పం కాగా)

పాడెం గంధర్వుడు (19వ సూ. లో చెప్పిన నిండుసున్న రాగా)

కనుఁదోయి* = కన్దోయి (18 సూ.లో చెప్పినట్లు ద్రుతానికి సంశ్లేష రాగా )

కనుదోయి (18వ సూ.లో చెప్పిన మార్పు వికల్పం కాగా)

కందోయి (19వ సూ.లో చెప్పిన నిండుసున్న రాగా )

(18 వ సూ.లో చెప్పినట్లు ద్రుతానికి లోపం రావలసి ఉండగా రాబోయే 22వ సూత్రం వల్ల పదం యొక్క మొదటి అచ్చు మీద ద్రుతానికి లోపంరాదు. అందువల్ల 'కదోయి' అనేరూపం ఉండి.)

### 14.4.3 ద్రుతకార్యం : ఆయా స్థానాలలోనూ శబ్దాలలోనూ ద్రుతానికి కలిగే మార్పులు

ఇరు వర్గాల వల్ల కాకుండా, ద్రుతానికి ఆయా పదాలలోని కొన్ని స్థానాలలో రావటం వల్ల కొన్ని మార్పులు, సమాసాలలో కొన్ని మార్పులు, ద్రుతానికే స్వయంగా కొన్ని మార్పులు రావటం కూడా కనిపిస్తుంది. వాటిని ఇక్కడ చూద్దాం.

BRAOU

మీద (ద్రుతానికి) లోపాన్ని నిషేధిస్తున్నది. కనుక కందోయి అనే రూపమే ఉంటుంది.

(4) ద్రుతకార్యంలో రావలసిన నిండుసున్న దీర్ఘాచ్చు మీద రాకపోవటం

ద్రుతకార్యం వల్ల నిండునున్న అరసున్న రావలసి ఉన్న సందర్భాలలో దీర్ఘాచ్చు మీద నిండుసున్న రాదు అనే విషయాన్ని బాలవ్యాకరణం సంజ్ఞాపరిచ్ఛేదం 15వ సూత్రంలో తెలిపింది.

'దీర్ఘము మీద సాధ్య పూర్ణము లేదు " (బాల . సంజ్ఞ 15)

కాన్ + పట్టి = కాబఁట్టి (కాంబట్టి అనేరూపం సంధి 17 వల్ల రావలసి ఉండగా ఈ సూత్రం దాన్ని నిషేధిస్తున్నది)

ఇది భాషలోని వర్ణాలకు చెందిన వ్యవస్థలో చారిత్రకంగా వచ్చిన మార్పు. నన్నయకు పూర్వం వాడుకలో ఉన్న భాషలో దీర్ఘాచ్చు మీద నిండుసున్న ఉండేది. కాలక్రమంలో భాషలో వచ్చిన మార్పు వల్ల ఈ సున్నను (దీర్ఘాచ్చు మీద ఉన్న సున్నను) తేల్చి పలకటం మొదలైంది. ఇప్పటికీ తమిళనాడులో శతాబ్దాలనించీ నివసిస్తున్న తెలుగువారి వాడకంలో వాండు, తోంక, అండుబిడ్డ వంటి పదాలు ఉన్నాయి. ఇటువంటి పలుకు బళ్ళలోని నిండుసున్నను తేల్చి పలకటం మొదలైన తర్వాత పూర్వం ఇక్కడ సున్న ఉండేది అని తెలపటానికి రాతలో అరసున్న వాడకంలోకి వచ్చింది.

(5) తాను, నేను పదాలలోని ద్రుతానికి పొల్లు నకారం రాదు. ఆ కారణంగా తర్వాతి హల్లుతో సంశ్లేష ఉండదు. దీన్ని బాలవ్యాకరణం సంధి 23 వ సూత్రంలో వివరించింది.

'తాను నేను పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబు లేదు" (బాల సంధి 23)

తాను + చదివె ; నేను + చదివితిని అనే పలుకుబళ్లలో బాల. సంధి 16, 17 లలో చెప్పిన ద్రుతకార్యం ప్రకారం ద్రుతానికి రావలసిన సంశ్లేషను, నిండు సున్నను ఈ సూత్రం ఆ సంశ్లేషను నిషేదిస్తున్నది. అందువల్ల 'తాన్జదివె, నేన్జదివితిని' అని రావలసి ఉన్న రూపాలు రావని గ్రహించాలి.

ఇదే ప్రక్రియ (ద్రుతకార్యం సూ.17) వల్ల ద్రువతానికి నిండుసున్న వచ్చి 'తాంజదివె, నేంజదివితిని' అని రావలసి ఉన్న రూపాలు కూడా బాల. సంజ్ఞ 15వ సూత్రంలో చెప్పినట్లుగా (దిగువన వివరించబడింది) దీర్ఘాచ్చు మీద వ్యాకరణ ప్రక్రియ వల్ల రావలసిన నిండుసున్న నిషేధించబడింది కనుక ఈ నిండు సున్న రూపాలు రావని గ్రహించాలి.

అదేవిధంగా, ద్రుతానికి సరళ స్థిరాలు పరమైనపుడు బాల. సంధి 18లో చెప్పిన (పైన వివరించబడింది) రావలసిన సంశ్లేష వల్ల తాను + వినె = తాన్విన్నె,నేను + వింటివి = నేన్వింటిని అనే రూపాలు ప్రస్తుత సూత్రం చేత నిషేధించబడినై.

ఇక ఈ తాను, నేను పదాలలో వచ్చే ద్రుత కార్యం ఈ దిగువ విధంగా ఉంటుంది.

తాను + చదివె = తాను జదివె, తాఁజదివె.

నేను + చదివితివి = నేను జదివితిని, నేఁజదివితిని

తాను + వినెను = తాను వినెను, తా వినెన

నేను + వింటిని = నేను వింటిని , నే విం

సమాసాలలో ద్రుతం

...న్ని సమాసాలలో ద్రుతానికి లోపం ఉండదు. మరి కొన్ని

కొన్ని సమాసాలలో ద్రుతానికి లోప...బాల, సంధి 24, 26, 27 సూత్రాలలో వివరించబడినై.

ద్రుతానికి స్వత్వం ఉండదు...ర్థాలు

సమాసంలో ద్రుతానికి ...తప్రకృతికం. అంటే ఎల్లన్ అని దీని రూపం. ఈ అవ్యయంతో

...ర్థంలో వాడే ...యాన్ని బాల, సంధి 24 వ సూత్రంలో చూడవచ్చు

...నికి

BRAOU

ఏకాదేశం కావటం అని గ్రహించటమే సముచితంగా ఉంటుంది. కనుక సంధి అంటేరెండు స్వరాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చినప్పుడు ఆ రెండింటి స్థానంలో రెండవ అచ్చు ఏకాదేశంగా రావటం (ఏకాదేశం అంటేరెండిరటిని తొలగించి ఒకటే రావటం ) దీన్ని ఈ కింది విధంగా సూచించవచ్చు.

అచ్చు$_1$ + అచ్చు$_2$ = అచ్చు$_2$

కాని, ద్రుతప్రకృతికానికి అచ్చు పరమైనప్పుడు అచ్చుకు అచ్చు పరం కావటం అనే సందర్భం కనిపించదు.

నన్నున్ + అడిగెను

ఇక్కడ ద్రుత నకారానికి అచ్చు పరమైంది కాని, అచ్చుకు అచ్చు పరం కాలేదని స్పష్టమే. కాని ద్రుతప్రకృతికానికి అచ్చుపరమైనపుడు ద్రుతాన్ని లెక్కలోకి తీసుకోకుండా అచ్చుకు అచ్చు పరమైనట్లుగానే తీసుకోవాలి. దీన్ని బట్టి సంధి జరిగే చోట్ల ద్రుతం లోపించి దానికి ముందున్న అచ్చు, పరమైన అచ్చు సంధిలో పాల్గొంటై అంటే ఆ రెండింటి స్థానంలో పరమైన అచ్చు ఉండిపోతుంది. సంధి జరగని సందర్భంలో ద్రుతం అట్లాగే మిగిలిపోయి తర్వాతి అచ్చుతో కలిపి రాయబడుతుంది.

ఉదా. నన్నున్ + అడిగెను

ఈ ఉదాహరణలో బాల, సంధి 2 వ సూత్రం వికల్పంగా సంధి జరుగుతుంది. కనుక దీనికి సంధి జరిగిన రూపం, జరగని రూపం రెండూ ఉంటై

(1) నన్నున్ + అడిగెను = నన్నడిగెను ( ఇది సంధి జరిగిన రూపం )

(2) నన్నున్ + అడిగెను = నన్నునడిగెను ( ఇది సంధి జరగని రూపం )

ఇప్పుడు పైన పేర్కొన్న రెండు సూత్రాలను చూద్దాం

(2) ప్రథమేతర విభక్తి శత్రర్థ చువర్ణంబులం దున్న యుకారమునకు సంధి వైకల్పికముగా నగు" (బాలసంధి 2)

ప్రథమేతర విభక్తులలోని (అంటే ద్వితీయావిభక్తి నుంచి తక్కిన విభక్తులలో ఉన్న) ఉకారాంతాలు అన్నీ ద్రుత ప్రకృతికాలే

ద్వితీయ: నున్

చతుర్థి : కొఱకున్

షష్ఠి : కున్

సప్తమి : అందున్ (ఇందున్, ఎందున్ కూడా గ్రహించాలి)

శత్రర్థం : చున్

వీటికి అచ్చు పరమైనపుడు సంధి వికల్పంగా జరుగుతుంది. అని సూత్రం చెప్తున్నది. సంధి అంటే ముందు చెప్తూవున్నట్లుగా పూర్వాచ్చు పరమైన అచ్చు రెండింటి స్థానంలోనూ పరమై అచ్చు రావటం ( దీని తాత్పర్యం పూర్వాచ్చు లోపించి పరమైన అచ్చు మిగలటమే)

| | సంధి వచ్చిన రూపం | సంధి రాని రూపం |
|---|---|---|
| నన్నున్ + అడిగెను | నన్నడిగెను | నన్నునడిగెను |
| నాకొఱకున్ + ఇచ్చెను | నాకొఱకిచ్చెను | నాకొఱకునిచ్చెను |
| నీకున్ + ఆధారము | నీకాధారము | నీకునాధారము |
| నాయందున్ + ఆశ | నాయందాశ | నాయందునాశ |
| ఎందున్ + ఉంటివి | ఎందుంటివి | ఎందునుంటివి |
| చూచుచున్ + ఏగెను | చూచుచేగెను | చూచుచునేగెను |

(3) "ఇంకాదులకు తప్ప ద్రుతప్రకృతికములకు సంధి లేదు " (బాల. సంధి 9)

"ప్రథమేతర విభక్తి విధి నరవకాశంబు గావున దీనిని బాధించెడిని" (పై సూత్రానికి వృత్తి)

(అ) వచ్చున్+ ఇపుడు = వచ్చునపుడు

చూడన్ + అయితిని = చూడనయితిని

ఉండెడిన్ + అతఁడు = ఉండెడినతఁడు

BRAOU

నెరవేరిన తర్వాత ఆ ఇత్ తొలగిపోతుంది.

ఆగమ నువర్ణం ద్రుతం కనుక ఈ నువర్ణానికి ఇంతకు ముందు వివరించిన ద్రుతకార్యాలన్నీ వర్తిస్తై.

బాలవ్యాకరణం నుగాగమాన్ని మూడు సందర్భాలలో పేర్కొన్నట్లుగా గుర్తించవచ్చు. అని సమాసాలలో నుగాగమం, ప్రత్యయాల మీద నుగాగమం, ప్రాతిపదిక ప్రత్యయం మధ్య నుగాగమం.

(1) సమాసాలలోనూ, తనము పరమైన తద్ధిత రూపాలలోనూ నుగాగమం :

(అ) "సమాసంబుల నుదంతంబులగు స్త్రీ సమంబులకుం బుంపులకుం బరుష సరళంబులు పరంబు లగునపుడు నుగాగమం బగు ' (బాల. సంధి 25)

'ఉదంత స్త్రీ సమంబులకును బుంపులకును నదంత గుణవాచకంబులనకును దనంబు పరంబగునపుడు నుగాగమంబగు ' (బాల సంధి 35)

ఉదంతాలు = హ్రస్వ ఉకారం చివర ఉన్న పదాలు

స్త్రీసమాలు = మువర్ణకం చివర లేని అచ్చతెలుగు పదాలు

పుంపులు = పు, ంపు అనే వర్ణాలు చివర ఉన్నపదాలు. (కర్మధారయ సమాసంలో మొదటి పదం చివరి మువర్ణకానికి ఆదేశంగా పు, పుంపులు వస్తై అని బాలవ్యాకరణం సంధి 32వ సూత్రంలో చెప్పబడింది. ఉదా. సరసము + వచనము = సరసపు వచనము / సరసంబు వచనము. ఇప్పుడు మనం వివరిస్తున్న సూత్రంలో పుంపులు అంటే బాల. సంధి 32 వ సూత్రంచేత 'పుంపులు ' అదేశంగా వచ్చిన పదాలు అని గ్రహించాలి)

అదంత గుణవాచకాలు = హ్రస్వ అకారం చివర కల 'తెల్ల' 'నల్ల' వంటి గుణవాచక శబ్దాలు

తనము = తద్ధిత ప్రత్యయం అయిన తనము

ఉదంతాలైన స్త్రీ సమాలకు, పుంపులు ఆదేశంగా వచ్చిన పదాలకు కచటతపగజడదబ - లు చేరిపన్పుడు వీటికి 'తెల్ల', 'నల్ల' వంటి అదంతాలయిన గుణవాచక శబ్దాలకు 'తనము' అనే తద్ధిత ప్రత్యయం చేరినప్పుడు మొదటి పదం చివర ను ఆగమంగా వస్తుంది అని ఈ రెండు సూత్రాలు చెప్తున్నై.

ఈ పరిస్థితిలో బాల సంధి 16, 17, 18 లో చెప్పినట్లుగా (ఇంతకు ముందు చెప్పుకున్నాం) ద్రుతకార్యం జరిగి ద్రుతానికి విభాషగా ఆదేశ సరళాల ముందు బిందు సంశ్లేషలు (అరసున్న, నిండుసున్న, మీది హల్లుతో కలిపిరాయబడటం) వచ్చి మూడు రూపాలు ఏర్పడతై. సరళాలముందు కూడా లోప, బిందు (నిండుసున్న మాత్రమే), సంశ్లేషలువచ్చి మూడు రూపాలు ఏర్పడతై.

చిగురు + కయిదువు = చిగురు -ను - కయిదువు =

చిగురుంగయిదవు / చిగురుఁగయిదువు / చిగురున్గయిదువు

తళుకు+గజ్జెలు = తళుకు-ను-గజ్జెలు = తళుకు గజ్జెలు / తళుకుం గజ్జెలు / తళుకున్గజ్జెలు

సింగపు+కొదమ = సింగపు -ను-కొదమ = సింగపుంగొదమ / సింగపుఁగొదమ/సింగపున్గొదమ

ఉన్నతంపు+గొడుగు = ఉన్నతంపు గొడుగు / ఉన్నంతపున్గొడుగు / ఉన్నతంపుం గొడుగు

ఈ అగమం ఒకానొక చోట స్థిరం పరం అయినప్పుడు కూడా వస్తుంది అని చెప్పబడింది

గజువపున్మురువు ( గజువము+మురుపు = గజువపు+మురుపు = గజువపున్మురువు)

సొగసు + తనము = సొగసు-ను-తనము = సొగసుందనము / సొగసుఁదనము /సొగసున్దనము

సరసపు + తనము = సరసపుందనము / సరసపుఁదనము / సరసపున్దనము

తెల్ల + తనము = తెల్ల-ను-తనము = తెల్లందనము / తెల్లఁదనము / తెల్లన్దనము

ఈ రూపాలలో ద్రుతకార్యం వల్ల రాదగిన సంశ్లేష రాదు. అట్లా సంశ్లేష రాకపోవటాన్ని 'ఆదేశ సరళ' సూత్రం (సంధి 17) లో ఇది విభాషగా వస్తుంది అని చెప్పటం వల్ల అని సమర్థించుకోవాలి. విభాషలో నిషేధం కూడా ఇమిడి ఉంది ( న + వా = ఇతి విభాషా = నవేతి విభాషా = విభాష అనగా నిషేధమూ, వికల్పమునూ) ఆ నిషేధం ఇక్కడ సంశ్లేషకు అని చెప్పుకోవాలి.

పై ఉదాహరణలలోని

ప్రాఁగెంపు, లేఁగొమ్మ, పూఁదోఁట, మీఁగడ - లలో ద్రుతానికి నిండు సున్న రాదు. చూ. బాల సంజ్ఞా 15 'దీర్ఘము మీఁద సాధ్య పూర్ణము లేదు'

కెందామర, చెందొవ అనే వాటిలో ద్రుతానికి అరసున్నరాదు. చూ. బాల. సంధి 22, అఁట, ఇఁక, చుఁడు, శబ్దములందప్పు నుడి హ్రస్వంబు మీఁద ఖండబిందువును ద్రుతంబును లోపంబును లేవు'.

(ఇ-3) ప్రాఁతాదులవంటిదే క్రొత్త శబ్దం. దీనికి ప్రాఁతాదులలో వలె (బాల.సంధి 36) మొదటి అచ్చు మీది వర్ణాలకు లోపం రాగా మిగిలిన భాగానికి సరళం పరమయినప్పుడు కూడా కొన్ని సందర్భాలలోనుగాగమం వస్తుంది. కొన్ని సందర్భాలలో తరువాత వచ్చే హల్లుకు (అంటే పరమయ్యే పదం మొదటి హల్లుకు) ద్విత్వం వస్తుంది. కింది ఉదాహరణలలో అన్నింటికి క్రొత్త శబ్దానికి మొదటి అచ్చు మీద వర్ణాలకు లోపంరాగా, కొన్నింటికి నుగాగమం కొన్నింటికి తర్వాతి హల్లుకు ద్విత్వం రావటం చూడవచ్చు)

క్రొత్త+పసిఁడి=క్రొ-పసిఁడి = (నుగాగమం రాగా) క్రొ-ను-పసిఁడి = (ద్రుతకార్యంవల్ల) క్రొంబసిఁడి
క్రొత్త+చెమట=క్రొ-చెమట = (నుగాగమంరాగా) క్రొ-ను-చెమట = (ద్రుతకార్యంవల్ల) క్రొంజెమట
క్రొత్త+చాయ= క్రొ-చాయ = (నుగాగమంరాగా) క్రొ-ను-చాయ = (ద్రుతకార్యంవల్ల) క్రొజాయ
క్రొత్త+కారు=క్రొ-కారు (మీది హల్లుకు ద్విత్వం రాగా ) క్రొక్కారు
క్రొత్త+తావి=క్రొత-తావి (మీది హల్లుకు ద్విత్వం రాగా ) క్రొత్తావి

పరుషాలు కాని ఇతరవర్ణాలు పరమైతే ఆ పరమైన వర్ణాలకు ద్విత్వం వస్తుంది. ఇక్కడ నుగాగమం రాదు
క్రొత్త + గండి = క్రొ-గండి = (మీది హల్లుకు ద్విత్వం రాగా) క్రొగ్గండి
క్రొత్త + నన = క్రొ-నన = (మీది హల్లుకు ద్విత్వం రాగా ) క్రొన్నన
క్రొత్త+ మావి = క్రొ-మావి = (మీది హల్లుకు ద్విత్వం రాగా) క్రొమ్మావి

BRAOU

సూత్రంలో నుగాగమం వస్తుంది అని చెప్పని 'కెంధూళి, కెంజడలు' అనే ప్రయోగాలు ఉన్నై. అదే విధంగా 'క్రొత్త కుండలు' వంటివి ఈ సూత్రాలు పని చేయని ప్రయోగాలు కూడా కనిపిస్తున్నై. సూత్రాలలో చెప్పని విధంగా కనిపించే క్రీఁగడుపు, క్రీంగాలు, క్రీందొడ వంటివి కూడా ఉన్నై పైన పేర్కొన్న 'సమాసంబునం బ్రాఁతాదుల ..." (బాల సంధి 36) సూత్రంలో ఈ మార్పు 'బహుళం' గా వస్తుంది అని చెప్పటం ఇటువంటి రూపాలను సాధించటం కొరకే అని వృత్తిలో సూచించటం జరిగింది. చూ.బాల. సంధి 38 వ సూత్రానికి వృత్తి (బహుళం అనే విధానంలో 'చెప్పినదాని కన్న వేరుగా ఉండటం' అనేది కూడా ఇమిడి ఉంది)

(ఇ-4) ఇట్లా మొదటి అచ్చు మీది వర్ణాలకు లోపం జరిగి. నుగాగమం వచ్చే రూపాలు మీది హల్లుకు ద్విత్వం వచ్చే రూపాలు కూడా కొన్ని ఉన్నై చూ. బాల సంధి 39 ') అన్యంబులకు సహిత మిక్కార్యంబులు కానంబడియెడి" (కింది ఉదాహరణలలో అన్నింటికి మొదటి శబ్దం మొదటి అచ్చు మీద వర్ణాలకు లోపం రాగా మొదటి నాల్గింటిలో నుగాగమం తక్కిన వాటిలో తర్వాతి హల్లుకు ద్విత్వం రావటం చూడవచ్చు)

| | |
|---|---|
| పది +తొమ్మిది = పందొమ్మిది | తొమ్మిది + పది = తొంబది |
| వంక +చెఱకు = వంజెఱఁగు | సగము +కోరు = సంగోరు |
| నిండు+ వెఱు = నివ్వెఱ | నిండు+వెఱఁగు = నివ్వెఱఁగు |

రామునందును (రాము + అందును) , విష్ణునందును ( విష్ణు+అందును); విధాతృవనందును (విధాతృ +అందును) అనే ఉదాహరణలను చూపింది.

**అభ్యాసం 3**

సమాసాలలోనూ, సంధిలోనూ, ద్రుతం ప్రవర్తిల్లే తీరును 10 వాక్యాలలో వివరించండి.

## 14.5 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

- ప్రత్యయం చివరి నకారం, అవ్యయాల చివరి నకారం, కను, నేను తాను వంటి కొన్ని పదాల చివరి నకారం, ఆగమ నకారం, ఈ మూడింటిని ద్రుతం అంటారు. ఇక్కడ నకారం అంటే కేవలం పొల్లు నకారమే కాక, ఉకారంతో కూడిన నకారం కూడా ద్రుతమే.

ద్రుతం చివర ఉన్న పదాలు ద్రుతప్రకృతికాలు. వీటిలో కొన్ని విభక్తి రూపాలు అయిన నామవాచకాలు, కొన్ని క్రియాపదాలు, అవ్యయాలూ ఉన్నై కను, శబ్దం వంటివి కొన్ని ద్రుతప్రకృతికాలుగా చెప్పబడినప్పటికీ వీటిని ...త ప్రకృతికాలు అనటంలో కొన్ని ఇబ్బందులు ఉన్నై.

...దుల ద్రుతానికి అచ్చులు పరమైనపుడు సంధి వికల్పంగా జరుగుతుంది. అట్లాగే, ఉకారాంతాలైన ప్రథమేతర ...త్యయాలకూ, శత్రర్థ ప్రత్యయానికి (చున్) అచ్చు పరమైనపుడు కూడా సంధి నికల్పం. తక్కిన ద్రుత ...కు సంధి లేదు.

...రుషాలు పరమైతే సరళాలుగా మారతై. అప్పుడు ద్రుతానికి బిందువు (అరసున్న, నిండుసున్న) ...గా వస్తై. ద్రుతానికి సరళాలు గాని, స్థిరాలుగాని పరమైతే ద్రుతం లోపించటం గాని, సంశ్లేష ... విభాషగా జరుగుతుంది.

...న్ అనే అవ్యయంలో ఏర్పడే సమాసాలలో ద్రుతం లోపిస్తుంది. తలంబ్రాలు, తోడఁబుట్టువు, ...లలోని ద్రుతానికి లోపం లేదు. సమాసాలలోఆగమ ద్రుతానికి కూడా లోపం ఉండదు. ...ంచని ద్రుతానికి స్వత్వం (ను వర్ణం)ఉండదు.

## ...శా ప్రశ్నలు

...క్కోదానికి 40 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి

...ఏమిటి . ద్రుతాన్ని గురించి బాల ప్రౌఢ వ్యాకరణాలు ఏంచెప్తున్నాయో ...?

...ంగా వచ్చే సందర్భాలను సోదాహరణంగా వివరించండి

... ఒక్కోదానికి 20 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి

...ణం ద్రుతాన్ని గురించి చెప్పిన అంశాలను వివరించండి

...పరుషేతర వర్ణాలు పరమైనపుడు ఏం జరుగుతుందో వివరించండి

BRAOU

లేఁగొమ్మ వంటి) సమాసాలలోనూ ద్రుతానికి లోపం ఉండదు. సమాసంలో లోపించని ద్రుతానికి స్వత్వం (నువర్ణం) ఉండదు.

సంది విషయంలో కూడా ద్రుతానికి కొన్ని విశేషాలు ఉన్నై. ఇక్కడ హల్లులు పరమైనపుడువచ్చే మార్పులను అచ్చులు, పరమైనపుడు వచ్చే మార్పులను వేరు వేరుగా చెప్పవలసి ఉంటుంది.

ద్రుతానికి అచ్చు పరమైనపుడు ఇఁకాదులలోనూ, ప్రథమేతర విభక్తులలోని చివరి (ద్రుతం ముందున్న) ఉకారానికి శత్రర్థం అయినచున్లఓని ఉకారానికి సంధి (పూర్వపర స్వరాలకు పరస్పరం ఏకాదేశం కావటం) వికల్పం. తక్కిన ద్రుతప్రకృతికాలకు సంధి జరగదు

ఇఁకన్ + ఏమి = ఇఁకేనేమీ, ఇఁకేమి

వచ్చుచున్ + ఆగెను = వచ్చుచాగెను / వచ్చుచునాగెను

నన్నున్ + అడిగెను = నన్నడిగెను / నన్నునడిగెను

నాకున్ + ఆదరువు = నాకదరువు/నాకు నాదరువు

ద్రుతానికి హల్లులు పరమైన సందర్భాలలో, పరమైనవి పరుషాలయితే వాటికి సరళాలు ఆదేశంగా వస్తై. అప్పుడు ద్రుతానికి, బిందు సంశ్లేషలు విభాషగావస్తై తక్కిన హల్లులు పరమైతే ఆ హల్లులో ఏ మార్పులు జరగవు. కాని ద్రుతానికి మాత్రం లోప సంశ్లేషలు విభాషగా వస్తై.

తోఁచెను + చుక్కలు = తోఁచెఁజుక్కలు, తోఁచెంజుక్కలు, తోఁచెను జుక్కలు

వచ్చెను + బాలుఁడు = వచ్చె బాలుఁడు, వచ్చెన్బాలుడు, వచ్చెను బాలుఁడు

మెఱసెను + ఖడ్గము = మెఱసె ఖడ్గము, మెఱసెన్ఖడ్గము, మెఱసెను ఖడ్గము.

BRAOU

రామునందును (రాము + అందును) , విష్ణునందును ( విష్ణు+అందును); విధాతృవనందును (విధాతృ +అందును) అనే ఉదాహరణలను చూపింది.

**అభ్యాసం 3**

సమాసాలలోనూ, సంధిలోనూ, ద్రుతం ప్రవర్తిల్లే తీరును 10 వాక్యాలలో వివరించండి.

## 14.5 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

- ప్రత్యయం చివరి నకారం, అవ్యయాల చివరి నకారం, కను, నేను తాను వంటి కొన్ని పదాల చివరి నకారం, ఆగమ నకారం, ఈ మూడింటిని ద్రుతం అంటారు. ఇక్కడ నకారం అంటే కేవలం పొల్లు నకారమే కాక, ఉకారంతో కూడిన నకారం కూడా ద్రుతమే.
- ద్రుతం చివర ఉన్న పదాలు ద్రుతప్రకృతికాలు. వీటిలో కొన్ని విభక్తి రూపాలు అయిన నామవాచకాలు, కొన్ని క్రియాపదాలు, అవ్యయాలూ ఉన్నై కను, శబ్దం వంటివి కొన్ని ద్రుతప్రకృతికాలుగా చెప్పబడినప్పటికీ వీటిని ద్రుత ప్రకృతికాలు అనటంలో కొన్ని ఇబ్బందులు ఉన్నై.
- ఇకాదుల ద్రుతానికి అచ్చులు పరమైనపుడు సంధి వికల్పంగా జరుగుతుంది. అట్లాగే, ఉకారాంతాలైన ప్రథమేతర విభక్తి ప్రత్యయాలకూ, శత్రర్థ ప్రత్యయానికి (చున్) అచ్చు పరమైనపుడు కూడా సంధి వికల్పం. తక్కిన ద్రుత ప్రకృతికాలకు సంధి లేదు.
- ద్రుతానికి పరుషాలు పరమైతే సరళాలుగా మారతై. అప్పుడు ద్రుతానికి బిందువు (అరసున్న, నిండుసున్న) సంశ్లేష విభాషగా వస్తై. ద్రుతానికి సరళాలు గాని, స్థిరాలుగాని పరమైతే ద్రుతం లోపించటం గాని, సంశ్లేష పొందటం గాని విభాషగా జరుగుతుంది.

సమాసాలలో ఎల్లన్ అనే అవ్యయంలో ఏర్పడే సమాసాలలో ద్రుతం లోపిస్తుంది. తలంబ్రాలు, తోడఁబుట్టువు, మొదలైన సమాసాలలోని ద్రుతానికి లోపం లేదు. సమాసాలలోఆగమ ద్రుతానికి కూడా లోపం ఉండదు. సమాసాలలో లోపించని ద్రుతానికి స్వత్వం (ను వర్ణం)ఉండదు.

## 14.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 40 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి

1. ద్రుతం అంటే ఏమిటి . ద్రుతాన్ని గురించి బాల ప్రౌఢ వ్యాకరణాలు ఏంచెప్తున్నాయో, వివరించండి ?
2. ద్రుతం ఆగమంగా వచ్చే సందర్భాలను సోదాహరణంగా వివరించండి

II. కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 20 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి

1. బాలవ్యాకరణం ద్రుతాన్ని గురించి చెప్పిన అంశాలను వివరించండి
2. ద్రుతానికి పరుషేతర వర్ణాలు పరమైనపుడు ఏం జరుగుతుందో వివరించండి

BRAOU

- సర్వనామాలు అంటే ఏమిటి
- తెలుగులోని సార్వనామికాలలోని వైవిధ్యం
- సార్వనామికాలలోని భేదాలు
- తెలుగులో సంఖ్యావాచకాలు ఏర్పడేవిధానం

## 15.1 ప్రవేశిక

భాషలలో సూచికా వ్యవస్థ (deixis) అనేది ఒకటి పని చేస్తూ ఉంటుంది. ఏదో ఒకదాన్ని సూచిస్తూ (చూపిస్తూ) ఉండటం దీని పని. అటువంటి సూచికా వ్యవస్థలో కొన్నికొన్ని తరగతులకు చెందిన అన్ని మాటలనూ సూచించే పదాలు ఒక భాగం. వాటిలోనివే సర్వనామాలు (pronouns). ఇవి భావప్రకటనలో ఒక సులువును సమకూర్చ గలవు. సర్వనామాలు లేని భాషలు లేవు. అదే విధంగా సంఖ్యావాచకాలు కూడా. నిజానికి సంఖ్యా వాచకాలు కూడ సర్వనామాల లోకే వస్తై. స్పష్టత కోసం వాటిని మనం విడిగా చెప్పుకుందాం. ఈ భాగంలో తెలుగులోని సర్వనామాలు, సంఖ్యావాచకాలను గురించి తెలుసుకుంటారు.

## 15.2 సర్వనామాలు - సార్వనామికాలు (Pronominals)

సూచికా వ్యవస్థను గురించి, భాషణ సందర్భంలో భాగస్వామ్యాని ఇప్పుడు మీరు తెలుసుకుంటారు.

BRAOU

### 15.2.1 సూచికా వ్యవస్థ (Deixis)

భాషలో వాక్యాలు ఉంటై. అవి ఒక విషయాన్ని తెలుపుతై. ఆ తెలిపే విషయం లోకంలోని ద్రవ్యానికీ, దాన్ని అంటిపెట్టుకొని ఉండే వ్యాపారానికీ, గుణాలకు సంబంధించినది అయి ఉంటుంది అని ఇంతకు ముందు చెప్పుకున్నాం. అయితే, వాక్యాలలో వాడే పదాలు అన్నీ నేరుగా ఆయా ద్రవ్యాలలో గుణాలనో తెలిపేవిగా ఉండవు. ఇక్కడ నేరుగా తెలపటం అంటే ఆ అర్థాన్ని ఇవ్వటం అని తీసుకోవాలి. ఉదాహరణకు ఈ వాక్యం చూడండి.

**1. పోస్టుమన్ ఉత్తరం ఇచ్చాడు.**

ఈ వాక్యంలోని పోస్టుమన్ అనే మాట ఎందరో వ్యక్తులలో ఫలానా వ్యక్తిని తెలుపుతున్నది అని చెప్పగం. ఉత్తరం అనే మాట ఎన్నో వస్తువులలో ఫలానా వస్తువును తెలుపుతున్నది అని చెప్పగలం. కాని,

**2. అతను అది ఇచ్చాడు**

అనే వాక్యం 'అతను అనే మాట ఏ వ్యక్తిని తెలుపుతున్నది ? 'అది అనే మాట ఏ వస్తువును తెలుపుతున్నది? మనం కళ్ళు మూసుకొని ఈ వాక్యం విన్నప్పుడు మనకు అతను ఎవరో అది ఏమిటో తెలుస్తుందా ? అదే, పై వాక్యంలో అయితే కళ్ళు మూసుకొని విన్నా తెలుస్తుంది. పోస్టుమన్ అంటే ఎవరో, ఉత్తరం అంటే ఏమిటో. ఎందుకంటే అతను అది అనే మాటలు విని అర్థం చేసుకునేవి కాక, చూసి అర్థం చేసుకునేవి అన్నమాట. దీన్నిబట్టి 1వ వాక్యంలో మాటలు అర్థాన్ని నేరుగా తెలిపే మాటలు కాగా, రెండవ వాక్యంలోని మాటలు అర్థాన్ని సూచించే (చూపించే మాటలు అని చెప్పగలం.

రెండో వాక్యం వాడినప్పుడు వక్త శ్రోతకు 'అతను' ఎవరో 'అది' ఏమిటో చూపించటం జరుగుతుంది. అప్పుడు మాత్రమే ఈ వాక్యం అర్థం అవుతుంది. ఇప్పుడు ఈ కింది వాక్యాల జంటను చూడండి

3 (అ) పోస్టుమన్ ఉత్తరం తెచ్చాడు 3 (ఆ) అతను అది చాలా జాగ్రత్తగా తెచ్చాడు.

ఇక్కడ 3(ఆ)లోని అతను పోస్టుమన్ అని తెలుస్తుంది. అది ఉత్తరం అని కూడా తెలుస్తుంది. కళ్ళు మూసుకొని విన్నా కూడా! కారణం ఏమిటి ? మళ్ళీ అదే సమాధానం ఇవి అర్థాన్ని తెలిపే మాటలు కావు అర్థాన్ని సూచించే మాటలు అని వాక్యం 2లో ఆ మాటలు సూచించే వ్యక్తిని, వస్తువును వక్త చూపించటం వల్ల శ్రోతకు అర్థం అవుతుంది. కాని 3

భాషను ఉపయోగించే వారందరూ వక్తగానూ, శ్రోతగానూ ప్రాతధారణ చేయగలరు. ఆ విధంగా వక్త పాత్రలో ఉన్నవారందరనీ సూచించేది. నేను అనే సర్వనామం. శ్రోత(ల) పాత్రలో ఉన్నవారందరినీ సూచించేది నువ్వు, మీరు అనే సర్వనామాలు. వక్త తనతో ఇతరులను కూడా (వక్తల హోదాలో) కలుపుకొని వారి పక్షాన ఉమ్మడిగా మాట్లాడినప్పుడు ఆ వక్తల గుంపును సూచించేది మేం అనే సర్వనామం. వక్త శ్రోత(ల) ను కూడా కలుపుకున్నప్పుడు భాషణ సందర్భంలోని క్రియాశీల భాగస్వాము (active participants) లందరినీ సూచించేది 'మనం' అనే సర్వనామం. భాషణలో వచ్చే విషయంలో లోకంలోని ఏ వస్తువైనా, ఏ వ్యక్తి అయినా 'ప్రస్తావితం' కావచ్చు. అట్లా ప్రస్తావితం అయ్యే నామాలు ఉదాసీన భాగస్వాములు (passive participants) ఆ నామాలన్నింటినీ సూచించేవి అతను, వాడు, ఆయన, ఆమె, అది, వారు, వాళ్ళు, అవి మొదలైన సర్వనామాలు. వక్త(ల)ను సూచించే సర్వనామాలు ఉత్తమ పురుష సర్వనామాలు శ్రోత(ల)ను సూచించే సర్వనామాలు మధ్యమ పురుష సర్వనామాలు. ప్రస్తావితాలను సూచించే సర్వనామాలు ప్రథమ పురుష సర్వనామాలు.

వక్త, శ్రోత క్రియాశీల భాగస్వాములు కనుక ఆ విధంగా వక్త ఎవరో శ్రోతకు, శ్రోత ఎవరో వక్తకు తెలుసుకనుక వారి లింగ భేదానికి తెలుగు భాషలో గుర్తింపు లేదు. అందువల్ల ఉత్తమ మధ్యమ పురుష సర్వనామాలలో లింగభేదం లేదు. (చాలా భాషలలో ఇదే పరిస్థితి ఉంది. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వల్ల పరోక్ష శ్రోతలతో దూరవాణి / ఆకాశవాణి మొదలైన సాధనాల ద్వారా మాట్లాడే అవకాశాలు ఏర్పడినా స్థిరపడిపోయిన ఈ లక్షణం మీద అవి ప్రభావాన్ని చూపించవు). కాని ఉదాసీన భాగస్వాములైన ప్రథమ పురుష సర్వమాలలో అవి సూచినిచే నామాలకు గల లింగ భేదం పాటించబడుతుంది. అదే విధంగా అన్ని నామాలకూ సమానంగా అనుసరించే వచన భేదం అన్ని సర్వనామాలలో కూడా పాటించబడుతుంది.

నిజానికి తెలుగులో కేవలం పురుషేయ సర్వనామాలు (personal pronouns) అనదగినవి వక్త శ్రోతలను సూచించే ఉత్తమ పురుష, మధ్యమ పురుష సర్వనామాలు మాత్రమే. ప్రథమ పురుష సర్వనామాలను మాట వరసకు ప్రథమ పురుష అంటున్నామే కాని అవి కేవలం పురుషేయ సర్వనామాలు కావు. వాటి ప్రాథమిక లక్షణం నిర్దేశనం (demonstration) ఆంగ్లంలో *he, she, it* అనే సర్వనామాలు ఉన్నై. అవి వక్త, శ్రోతకాని కేవలం ప్రస్తావితాలను మాత్రమే సూచిస్తై. కనుక అవి ప్రథమ పురుష సర్వనామాలు. కాని తెలుగులో *he* అనటానిక వాడు అని దూరంగా ఉన్న మనిషి నిగానీ, వీడు అని దగ్గరగా ఉన్న మనిషి గానీ నిర్దేశనాత్మకంగా చెప్పగలమే కాని, కేవలం నువ్వు నేను కాని మనిషి అనే అర్థం వచ్చేలా - *he* లాగ ఒక తటస్థమైన మాటతో చెప్పలేము. అయినప్పటికీ, ఆనవాయితీ ప్రకారం వీటిని మనం ప్రథమ పురుష సర్వనామాలు అనే అందాం.

మొత్తం మీద భాషణ సందర్భంలో పాల్గొనే రెండు రకాల భాగస్వాములలో ఒకరు క్రియాశీల భాగస్వాములు, రెండవవారు ఉదాసీన భాగస్వాములు అని తెలుసుకున్నాం. క్రియాశీల భాగస్వాములు మాట్లాడుకునే వారు (వక్త శ్రోతలు) ఉదాసీన భాగస్వాములు భాషణలో ప్రస్తావించబడేవారు (మాటలలో వచ్చేవారు) ఈ భేదం ఇట్లా ఉండగా, ఉదాసీన భాగస్వాములలో కూడా కొన్ని విభాగాలు చెయ్యవచ్చు. వాటిలో ఒకటి భాషణ సందర్భంలో అప్పుడు-అక్కడ ఉండటం ఉండకపోవటాన్ని బట్టి చేసే విభాగం.

మాట్లాడేవారు, వినేవారు (వక్త-శ్రోత) భాషణ సందర్భంలో అప్పుడు-అక్కడ ఉండటం సహజమే (ఆధునిక యుగంలో సాంకేతికత వల్ల వచ్చిన దూరవాణి, ఆకాశవాణి, దూరదర్శని, అంతర్జాలం (internet) మొదలైన సదుపాయాల వల్ల భాషణం జరిగే చోట శ్రోత ఉండక పోవచ్చు. కాని ఆ 'సమయం'లో ఉండక తప్పదు. ఇది ఒక అసాధారణ సందర్భం. మనం సాధారణ సందర్భాలకు పరిమితమై చెప్పుకుంటున్నాం) కాని భాషణం లో ప్రస్తావించబడే వారు / ప్రస్తావించబడేవి (ప్రస్తావితాలు ((referents) భాషణ సందర్భంలో అప్పుడు-అక్కడ ఉండవలసిన పని లేదు. దీన్ని కొంచెం వివరంగా చెప్పుకుందాం.

BRAOU

అట్లా, ఇట్లా, ఎట్లా (అలా, ఇలా, ఎలా) అనేవి రీత్యర్థక క్రియావిశేషణాలను సూచిస్తై.

అందుకు, ఇందుకు ఎందుకు అనేవి హేత్వర్థక క్రియావిశేషణాలను సూచిస్తై:

అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు అనేవి కాలవాచక క్రియావిశేషణాలను సూచిస్తై.

అక్కడ, ఇక్కడ, ఎక్కడ అనేవి స్థలవాచక క్రియావిశేషణాలను సూచిస్తై.

అంత, ఇంత, ఎంత, అన్ని, ఇన్ని, ఎన్ని అనేవి పరిమాణార్థక విశేషణాలను సూచిస్తై.

అటువంటి, ఇటువంటి, ఎటువంటి వంటి గుణవాచక విశేషణాలను సూచిస్తై.

ఈ విధంగా నామాలను, విశేషణాలనూ, క్రియావిశేషణానూ సూచించే పదాలను అన్నింటిని కలుపుకు పోయే విధంగా వీటిని సర్వనామాలు అని కాక సార్వనామికాలు (pronominals) అందాం.

**అభ్యాసం 1**

సర్వనామాల లోని పురుష భేదాన్ని గురించి పది వాక్యాలు రాయండి.

## 15.3 సార్వనామికాల వర్గీకరణ

సార్వనామికాలను నాలుగు విభాగాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. సర్వనామాలు, 2. విశేషణ సార్వనామికాలు (Adjectival Pronominals) 3. క్రియావిశేషణ సార్వనామికాలు (Adverbial Pronominals) 4. విధేయ సార్వనామికాలు (Predicative Pronominals)

BRAOU

### 15.3.1. సర్వనామాల వర్గీకరణ

సర్వనామాలు భాషణ సందర్భంలో భాగస్వామ్యం ఆధారంగా క్రియాశీల భాగస్వాములు, ఉదాసీన భాగస్వాములు అని రెండు విభాగాలు చెయ్యవచ్చు అని 15.2.2.లో చెప్పుకున్నాం. క్రియాశీల భాగస్వాములైన వక్త శ్రోతలు భాషణ సందర్భపు స్థల-కాల సహవర్తులు (spatio-temporal co-ordinates) అని, వక్త, శ్రోతలలో కేవలం ఉత్తమ-మధ్యమ పురుష భేదమే ఉంటుంది. కాని ఉదాసీన భాగస్వాములైన ప్రస్తావితాలలో - అంటే ప్రథమ పురుష సర్వనామాలలో నిర్దేశనం, అనిశ్చితి, ప్రశ్నార్థక, సందేహార్థకత, పూర్వానుమానం, సంఖ్య, ఆత్మార్థకత, మొదలైన భేదాలు ఉంటై అని కూడా చెప్పుకున్నాం. వాటిని ఇక్కడ ఒక పట్టికలో చూద్దాం.

సర్వనామాలలో చాలావాటికి విభక్తి ప్రత్యయాల ముందు రూపంలో మార్పు వస్తుంది. ఈ మారిన రూపాలను ఔపవిభక్తిక రూపాలు అంటారు. ఈ కింది రేఖా చిత్రాన్ని చూడండి. ఔపవిభక్తిక రూపాలను కుండలాలలో చూడవచ్చు.




BRAOU

### 15.3.3 క్రియావిశేషణ సార్వనామికాలు (Adverbial Pronomials)

క్రియావిశేషణాలను సూచించేవీ, క్రియావిశేషణాలుగా పనిచేసేవీ అయిన సార్వనామికాలు క్రియావిశేషణ సార్వనామికాలు (Adverbial Pronomials) ఇవి కూడా అన్ని క్రియా విశేషణాలనూ సూచించగలవి కనుక వీటియందు సార్వనామిక ధర్మం (అన్నింటిని సూచించే ధర్మం) ఉంది. కనుక వీటిని సార్వనామికాలు అని చెప్పుకుంటున్నాం. ఇవి క్రియాశేషణాలుగా కూడా పనిచేస్తై. అంటే వాక్యంలోని క్రియాపదంతో నేరుగా అన్వయిస్తూ దానికి (క్రియకు) ఉపవర్తులు (subordinates) గా ఉంటైఅన్నమాట. అందువల్ల వీటిని క్రియావిశేషణ సార్వనామికాలు అంటున్నాం.

క్రియావిశేషణాలలో ఉండే రీత్యర్థక స్థలార్థక, కాలార్థక, హేత్వర్థక భేదాలతో పాటుగా, వీటిలో (క్రియావిశేషణ సార్వనామికాలలో) దిశార్థక (directional) భేదం కూడా ఉంది.

అట్లాగే సర్వనామాలకు ఉండే నిర్దేశన, ప్రశ్నార్థక, అనిశ్చిత భేదం ఈ విశేష సార్వనామికాలు అన్నింటిలోనూ ఉంది. నిర్దేశన విభాగంలో దూర-సమీప భేదం ఉంది.

ఈ భేదాలన్నిటిని ఈ కింది రేఖా చిత్రంలో చూడవచ్చు.

## 15.4 సర్వనామాలు

భాషణ సందర్భంలో భాగస్వామ్యం ఆధారంగా సర్వనామాలలో పురుషభేదం ఏర్పడింది అని ఇంతకు ముందు చెప్పుకున్నా (15.2.2) సర్వనామాలలోని భేదాలను కూడా 15.3.1 లో చెప్పుకున్నాం. ఆ భేదాలను గురించి వివరంగా ఇక్కడ చెప్పుకుందాం.

### 15.4.1 ఉత్తమ పురుష సర్వనామాలు

ఉత్తమ పురుష సర్వనామాలలో ఏకవచన బహువచన భేదం ఉంది. బహువచనంలో సశ్రోతృక-విశ్రోతృక భేదం ఉంది. అంటే ఉత్తమ పురుష బహువచనంలో వక్తతో పాటుగా శ్రోతను కూడా కలుపుకుని వక్త-శ్రోతలను ఉమ్మడిగా సూచించే సర్వనామం అని అర్థం. మరొక విధంగా చెప్పాలంటే భాషణ సందర్భంలో క్రియాశీల భాగస్వాములను ఉమ్మడిగా సూచించే సర్వనామం ఇది.

ఉత్తమ పురుష ఏకవచన సర్వనామం. నేను (ఔపవిభక్తిక రూపం, నా)

ఉత్తమ పురుష బహువచన విశ్రోతృక సర్వనామం మేం (ఔపవిభక్తిక రూపం, మా)

ఉత్తమ పురుష బహువచన సశ్రోతృక సర్వనామం మనం (ఔపవిభక్తిక రూపం. మన)

### 15.4.2. మధ్యమ పురుష సర్వనామాలు

మధ్యమ పురుష సర్వనామాలలో ఏకవచన బహువచన భేదం ఉంది. ఏకవచనంలో మూడు అంతరువుల మాన్యతా భేదం ఉంది.

మధ్యమ పురుష ఏకవచన నీచార్థక సర్వనామం నువ్వు (ఔపవిభక్తిక రూపం: నీ)

మధ్యమ పురుష ఏకవచన గౌరవార్థక సర్వనామం : మీరు (ఔపవిభక్తిక రూపం మీ)

మధ్యమ పురుష ఏకవచన పూజ్యార్థక సర్వనామం : తమరు (ఔపవిభక్తిక రూపం తమ)

మధ్యమ పురుష బహువచన సర్వనామం : మీరు (ఔపవిభక్తిక రూపం మీ)

### 15.4.3. ప్ర[థ]మ పురుష సర్వనామాలు

భాష[ణ] సందర్భంలో ఉదాసీన భాగస్వాము లైన ప్రస్తావితాలను సూచించే పదాలను ప్రథమ పురుష సర్వనామాలు అంటారు. వాటి[లో] భాషణ సందర్భపు స్థల-కాల సహవర్తులు అయినవి, కానివి ఉంటై అని 15.2.2లో చెప్పుకున్నాం. తేడా వల్లనే తెలుగు[లో] ప్రథమ పురుష సర్వనామాలలో (ప్రస్తావితాలలో) దూర-సమీప భేద నిర్దేశనం (demonstration) బలంగా పాతుకుపో[యి] కనిపిస్తుంది. ప్రథమ పురుష సర్వనామాలలోని ఈ నిర్దేశనం వాడు-వీడు, అది-ఇది, ఆమె-ఈమె, వారు-వీరు, వాళ్ళు-వీళ్ళు మొదలైన దూర-సమీప సర్వనామాలలో చూడవచ్చు.

ఉదాసీన భాగస్వాముల (ప్రథమపురుష సర్వనామాల) లోని మరొక భేదం నిశ్చితం-అనిశ్చితం అనేది. వక్త శ్రోతలు మాట్లాడుకునేటప్పుడు వారి మాటలలో ప్రస్తావితాలైన ఇతర నామాలలో (వ్యక్తులలోనూ వస్తువులోనూ) గుర్తింపు ఇవ్వవలసినవి ఉంటై, గుర్తింపు ఇవ్వనక్కర లేనివి ఉంటై. దీని వల్ల ప్రథమ పురుషలో నిశ్చిత సర్వనామాలు (definte) అనిశ్చిత సర్వనామాలు (indefinte) అనే భేదం ఏర్పడింది పైన పేర్కొన్న నిర్దేశన సర్వనామాలు అన్నీ నిశ్చిత సర్వనామాలు కాగా, ఒకడు, ఒకతె, ఒకటి మొదలైన ఏక సంఖ్య నుండి ఏర్పడ్డ సర్వనామాలు అనిశ్చిత సర్వనామాలుగా కూడా పనిచేసేవిగా వాడుకలోకి వచ్చినై. వీటితో పాటు కొన్ని కొంత, కొంతమంది మొదలైనవి కూడా అనిశ్చిత సర్వనామాలే. అదే విధంగా ఎవరు, ఏది వంటి ప్రశ్నార్థక సర్వనామాలు, ఎవరో, ఏదో వంటి సందేహార్థక సర్వనామాలు, ఎవరైనా, ఏదైనా వంటి పూర్ణానుమాన సర్వనామాలు, ఒకడు, ఒకతె, ఒకటి, రెండు, మూడు వంటి సంఖ్యావాచక సర్వనామాలు, తాను, తాము వంటి ఆత్మార్థక సర్వనామాలు, అనే భేదాలు ప్రస్తావితాలు (referants) అన బడే ప్రథమ పురుష సర్వనామాలలో కనిపిస్తై.



BRAOU

నిర్దేశన పురుషేయ సర్వనామాలలో వ్యక్తివాచక-పరిమాణ వాచక భేదం ఉంది. వ్యక్తివాచకాలు ఏకవచన - బహువచన భేదంతో కూడిన వ్యక్తులను (మనుషులు, జంతువులు, మూర్తామూర్త వస్తువులు, భావనలు, మొదలైనవాటిని) సూచిస్తే, పరిమాణవాచకాలు అందరు- ఇందరు, అన్ని-ఇన్ని, అంత-ఇంత అనే సమూహవాచక, రాశివాచక సర్వనామాలు.

వ్యక్తి వాచకాలలోని ఏకవచన మహద్వాచక, మహతీవాచక సర్వనామాలలో నాలుగు అంతరువుల మాన్యతా భేదం ఉంది. ఈ లింగ-వచన-మాన్యతా భేదాలతో కూడిన వ్యక్తివాచక నిర్దేశన సర్వనామాలను ఈ దిగువ చూద్దాం.

## నిర్దేశన మహద్వాచక ఏకవచన సర్వనామాలు

నిర్దేశన మహద్వాచక ఏకవచన సర్వనామాలు

- దూరం
  - నీచార్థకం: వాడు (వాడి)
  - సమానార్థకం: అతను (అతని)
  - గౌరవార్థకం: ఆయన
  - పూజ్యార్థకం: వారు (వారి)
- సమీపం
  - నీచార్థకం: వీడు (వీడి)
  - సమానార్థకం: ఇతను (ఇతని)
  - గౌరవార్థకం: ఈయన
  - పూజ్యార్థకం: మీరు, వీరు

## నిర్దేశన మహతీ వాచక ఏకవచన సర్వనామాలు

నిర్దేశన మహతీవాచక ఏకవచన సర్వనామాలు

- దూరం
  - నీచార్థకం: అది (దాని)
  - సమానార్థకం: ఆమె
  - గౌరవార్థకం: ఆమె/ఆవిడ
  - పూజ్యార్థకం: వారు (వారి)
- సమీపం
  - నీచార్థకం: ఇది (దీని)
  - సమానార్థకం: ఈమె
  - గౌరవార్థకం: ఈమె/ఈవిడ
  - పూజ్యార్థకం: వీరు (వీరి)

## నిర్దేశన అమహద్వాచక సర్వనామాలు

నిర్దేశన అమహద్వాచక సర్వనామాలు

- ఏకవచనం
  - దూరం: అది (దాని)
  - సమీపం: ఇది (దీని)
- బహువచనం
  - దూరం: అవి (వాటి)
  - సమీపం: ఇవి (వీటి)

## నిర్దేశన మహన్మహతీ వాచక బహువచన సర్వనామాలు

నిర్దేశన మహన్మహతీ వాచక బహువచన సర్వనామాలు

- దూరం: వాళ్ళు (వాళ్ళ)
- సమీపం: వీళ్ళు (వీళ్ళ)

## 15.4.5 అనిశ్చిత సర్వనామాలు (Indefinite Pronouns)

అనిశ్చిత సర్వనామాలలో కూడా నిర్దేశన సర్వనామాలలోని ప్రధాన భేదాలన్నీ ఉన్నై. అవి పురుషేయ అపురుషేయ భేదం, అపురుషేయ సర్వనామాలలో స్థల-కాల బేధం, పురుషేయ సర్వనామాలలో వ్యక్తి వాచక-పరిమాణ వాచక భేదం, పరిమాణ వాచకాలలో గణ్య-రాశి భేదం, గణ్య వాచకాలలో మనుష్య-అమనుష్య (మహన్మహతీ) భేదం, వ్యక్తి వాచకాలలో వచనంలో కూడిన లింగ భేదం.

'నిర్దేశనం' వల్ల ఏర్పడే దూర-సమీప బేధం అనిశ్చిత సర్వనామాలలోనూ, ప్రశ్నార్థక సర్వనామాలలోనూ ఉండదు. ఏకవచన మహద్వాచక, మహతీ వాచక రూపాలలో రెండు అంతరువుల మాన్యతా భేదం (సమానార్థక-గౌరవార్థకం) ఉంటుంది.

అనిశ్చిత సర్వనామాలోని ఏకవచన రూపాలన్నీ మౌలికంగా సంఖ్యావాచక సర్వనామాలే. వీటిలో కొంత అనిశ్చితార్థం కూడా ఉండటం వల్ల అనిశ్చిత సర్వనామాలుగా కూడా ఉపయోగ పడుతున్నై. ఇంతకు ముందు చెప్పుకున్న విశేషణ సార్వనామికాలలోనూ (15.3.2) క్రియావిశేషణ సార్వనామికాలలోనూ (15.3.2) ఉన్న అనిశ్చిత రూపాలు 'ఒక' అనే సంఖ్యా వాచకం పదం ఆధారంగా ఏర్పడ్డవే




BRAOU

## 15.4.6 ప్రశ్నార్థక సర్వనామాలు (Interrogative Pronouns)

అనిశ్చిత సర్వనామాలలో కనిపించే భేదాలే ప్రశ్నార్థక సర్వనామాలలో కూడా కనిపిస్తై.



గీత తాను ఈ పని చెయ్యలేను అనుకుంటున్నది.

ఈ వాక్యంలో తాను అంటే 'గీత'

ఆత్మార్థక సర్వనామాలు

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| తాను (తన) | తాము (తమ) |

ఈ సర్వనామాలు వక్తగా చెప్పబడుతున్న నామాలను ఆత్మార్థంలో సూచించటానికి ఉపయోగపడతై కనుక వీటిని ఆత్మార్థక సర్వనామాలు అంటున్నాం. ఈ కింది వాక్యం చూడండి.

లత : రవి తానే ఈ పని చేశాను అని చెప్పాడు.

ఈ వాక్యాన్ని లత పలుకుతున్నది. ఇందులో ఆమె రవి అన్న మాటలను తెలుపుతున్నది. రవి ఏం అని ఉంటాడు లేదా రవి పలికిన వాక్యం ఏమై ఉంటుంది అని చూస్తే, 'నేను ఈ పని చేశాను'. అనేది రవి వాక్యం అయి ఉంటుంది. అని చెప్పగలుగుతాం. ఇక్కడ 'నేను' అంటే రవి. మరి లత రవి అన్న ఈ వాక్యంలోని 'నేను' ను ఎందుకు 'తాను'. అని మార్చింది ? ఇట్లా మార్చకుండా రవి అన్న మాటలను ఆమె యథాతథంగా పలికి ఉంటే లత వాక్యం ఇట్లా ఉండాలి

రవి, 'నేను ఈ పని చేశాను' అని చెప్పాడు




BRAOU

ఈ వాక్యంలో 'నేను' అంటే ఎవరో కొంచెం ఆలోచించండి. ఈ నేను లత కావచ్చు, రవి కావచ్చు అనిపిస్తుంది కదా! కాని లత అనటానికే ఎక్కువ మొగ్గు చూపిస్తాం. ఎందుకంటే 'నేను' అనే సర్వనామం భాషణ సందర్భపు క్రియాశీల భాగస్వామి అయిన వక్తను సూచిస్తుంది. ఇక్కడ ఈ వాక్యానికి వక్త లత. రవి వాక్యంలోని వాక్యానికి వక్త. అంటే భాషణ సందర్భంలో ఉదాసీన భాగస్వామి. అతడి వాక్యం యొక్క భాషణ సందర్భం ఇప్పటిది కాదు. అది లత వాక్యంలో ప్రస్తావితం. కనుక మొదటి స్థానం ఇప్పటి భాషణ సందర్భం అయిన లత వాక్యం యొక్క వక్తదే. అందువల్లనే ఈ వాక్యంలోని 'నేను' లతను సూచిస్తుంది. మరి పనిచేసినది రవి కదా! అంధువల్ల 'నేను' కు బదులుగా వాక్యంలో ప్రస్తావితం అయిన పరోక్షభాగస్వామి రవిని సూచించటానికి ఆత్మార్థక సర్వనామం 'తాను' వాడటం జరిగింది.

లత వాక్యం రవి తాను ఈ పని చేశాను అన్నాడు

ఈ వాక్యంలో రవి వాక్యాన్ని యథాతథంగా వాడలేదు. లత రవి చెప్పిన వాక్యాన్ని తన మాటలలో చెప్పింది. అంటే పరోక్షభాషణ (indirect speech) ద్వారా చెప్పింది అన్నమాట

### 15.4.10 సంఖ్యావాచక సర్వనామాలు (Numeral Pronouns)

సంఖ్యా వాచక పదాలన్నీ సార్వనామికాలే. ఇవి సర్వ నామాలలోల్గా అన్ని వస్తువులనూ సూచిస్తాయి. సంఖ్యా వాచక సర్వనామాల గురించి విపులంగా 15.5 విభాగంలో మీరు పరిశీలించవచ్చు.

సర్వనామాలలో ఉండే వచనంతో కూడిన లింగ భేదం సంఖ్యావాచక సర్వనామాలలో కూడా ఉంటుంది. కాని ఒక చిన్న భేదం ఉంది. సంఖ్యావాచకాల్లో సహజంగా ఒకటి సంఖ్య మాత్రమే ఏకవచనం, రెండు నుండి బహువచనం. కనుక ఏకవచనంలో ఉండే లింగ భేదం ఒకటి సంఖ్యకూ, బహువచనంలో ఉండే లింగభేదం రెండు నుండి తక్కిన సంఖ్యలకూ ఉంటుంది. ఏక వచన మహద్వాచక, మహతీ వాచకాలలో సమానార్థక, గౌరవార్థక భేదం ఉంది. ఈ భేదాలను ఈ కింది రేఖాచిత్రంలో చూవచ్చు.




* ఇద్దరు, ముగ్గురు, నలుగురు, ఆరుగురు, ఏడుగురు. తర్వాతివి ఎనిమిది, తొమ్మిది మొదలైన సంఖ్యావాచకాల మీద 'మంది' అనే మనుష్యవాచక ప్రత్యయం చేరుతుంది. ఎనిమిదిమంది, తొమ్మిదిమంది, పదిమంది, పదకొండుమంది, ఇరవైమంది, నూరుమంది, వెయ్యిమంది, మొదలైనవి.

\# తెలుగులోని సంఖ్యావాచక పదాలన్నీ ఇక్కడ చూపవచ్చు.

BRAOU

## 2. సంఖ్యావాచకాలు ఏర్పడే విధానం

సంఖ్యావాచకాలు ఏర్పడే విధానం గురించి చెప్పుకునే ముందు మనం వాడబోయే కొన్ని పదాలను పరిచయం చేయాల్సిన అవసరం ఉంది అవి :

| | | |
|---|---|---|
| ఏకార్థక సంఖ్య | : | 1 విలువ కల సంఖ్య |
| అనేకార్థ సంఖ్యలు | : | 2 నుండి పై సంఖ్యలన్నీ |
| ఏకకాలు / ఏకక సంఖ్యాలు | : | 1 నుండి 9 వరకు గల సంఖ్యలు |
| దశమం / దశ సంఖ్య | : | 10 విలువ కల సంఖ్య |
| దశోపరి సంఖ్యలు | : | 11 నుండి 19 వరకు గల సంఖ్యలు |
| దశకం / దశకసంఖ్యలు | : | 20, 30, 40, 50, 60, 70, 80, 90 |
| శతం / శత సంఖ్యలు | : | 100 |
| శతోపరి సంఖ్యలు | : | 101 నుండి 199 వరకు గల సంఖ్యలు |
| శతకాలు / శతక సంఖ్యలు | : | 200, 300, 400, 500, 600, 700, 800, 900, 1000, 1100, 1200, 1300, 1400, 1500, 1600, 1700, 1800, 1900... 9900 |
| సహస్రం / సహస్ర సంఖ్య | : | 1000 |
| సహస్రోపరి సంఖ్యలు | : | 1001 నుండి; 1999 |
| సహస్రకం / సహస్రక సంఖ్యలు | : | 2000, 3000, 4000, 5000... 99,000 |
| లక్ష, కోటి | : | 1,00,000, 1,00,00,000 |

| ఏకక సంఖ్య | స్వతంత్ర ఏకక సంఖ్యా రూపం | నిబద్ధ ఏకక సంఖ్యా రూపం | | నిబద్ధ ఏకక రూపం వచ్చే సందర్భం | వాడుక |
|---|---|---|---|---|---|
| | | సంకలనంలో | గుణకారంలో | | |
| 1 | ఒకటి | -కొండు | | దశక రూపం పద-మీద | పదకొండు |
| 2 | రెండు | -నెండు | | దశక రూపం పన్-మీద | పన్నెండు |
| | | | ఇర- | దశక రూపం - వై ముందు | ఇరవై |
| 3. | మూడు | - మూడు | | దశక రూపం పద-మీద | పదమూడు |
| | | | ముప్ - | దశక రూపం ఫై ముందు | ముప్ఫై |
| 4. | నాలుగు | - నాలుగు | | దశక రూపం పధ్ - మీద | పద్నాలుగు |
| | | | నల | దశక రూపం - భై ముందు | నలభై |
| 5. | ఐదు | - హేను | | దశక రూపం పది - మీద | పదిహేను |
| | | | యా - | దశక రూపం - భై ముందు | యాభై |
| 6. | ఆరు | -హారు | | దశక రూపం పది - మీద | పదహారు |
| | | | ఆరు - | దశక రూపం - వై ముందు | అరవై |
| 7. | ఏడు | -హేడు | | దశక రూపం పది - మీద | పదిహేడు |
| | | | డెబ్ | దశక రూపం భై ముందు | డెబ్భై |
| 8. | ఎనిమిది | - ఎనిమిది | | దశక రూపం పద్ధ్ - మీద | పద్ధెనిమిది |
| | | | - ఎన | దశక రూపం -భై ముందు | ఎనభై |
| 9. | తొమ్మిది | -ధొమ్మిది | | దశకరూపం పం - మీద | పంధొమ్మిది |
| | | | -తొం | దశక రూపం - బై ముందు | తొంబై |

BRAOU

పైన చెప్పిన నిబద్ధ ఏకక సంఖ్యా రూపాలలో దశ సంఖ్యా రూపాల మీద వచ్చేవి సంకలన రూపాలు. ఇవి వాడినప్పుడు వీటి విలువ పదికి కూడబడుతుంది.

పన్-నెండు = పన్ + నెండు = 10 + 2 = 12

పధ్- ఎనిమిది = పధ్ + ఎనిమిది = 10 + 8 = 18

దశ సంఖ్యా రూపాలకు ముందు వచ్చే నిబద్ధ ఏకక సంఖ్యా రూపాలు గుణకార రూపాలు. ఇవి వాడినప్పుడు వీటి విలువతో పదిని హెచ్చవేయటం జరుగుతుంది.

ఇర-వై = ఇరు x వై = 2 x 10 = 20

ముప్-ఫై = ముప్ x ఫై = 3 x 10 = 30

2. దశ సంఖ్యా రూపాలు

'పది' అనే అర్థం వచ్చే రూపాలను దశ సంఖ్యారూపాలు అందాం. దశ సంఖ్యా రూపాలు కూడా రెండు విధాలుగా ఉంటై.

(అ) స్వతంత్ర దశసంఖ్యా రూపం (స్వతంత్ర రూపం)

ఉదా: పది

(ఆ) నిబద్ధ దశసంఖ్యా రూపాలు (అనిబద్ధ రూపాలు)

పద-, పన్-, పం-, -వై, -భై, మొదలైనవి.

స్వతంత్రంగా వచ్చే రూపాలు స్వతంత్ర రూపాలు. ఏకక రూపంతో కలిసి వచ్చేవి. నిబద్ధ రూపాలు, ఈ కింది పట్టిక చూడండి.

దశోపరి సంఖ్య → నిబద్ధదశ సంఖ్య + నిబద్ధఏకకం

| నిబద్ధ దశసంఖ్య | + నిబద్ధ ఏకకం | = దసోపరిసంఖ్య |
|---|---|---|
| పద | + కొండు | = పదకొండు |
| పన్ | + నెండు | = పన్నెండు |
| పద | + మూడు | = పదమూడు |
| పధ్ | + నాలుగు | = పధ్నాలుగు |
| పది | + హేను | = పదిహేను |
| పది | + హారు | = పదహారు |
| పది | + హేడు | = పదిహేడు |
| పద్ధ్ | + ఎనిమిది | = పద్ధెనిమిది |
| పం | + థొమ్మిది | = పంథొమ్మిది |

**5. సంయుక్త సంఖ్యలు**

సంయుక్త సంఖ్య అయితే రెండు స్వతంత్ర సంఖ్యలు కలిపి ఏర్పడే సంఖ్యాపదం / పదబంధం

ఏకకసంఖ్యలు, దశసంఖ్యలు, దశోపరి సంఖ్యలు తప్ప తక్కిన సంఖ్యలన్నీ సంయుక్త సంఖ్యలే. తెలుగులోని సంయుక్త సంఖ్యలు ఈ కింది విధంగా ఏర్పడతై.

1. సామాన్య సంఖ్య + సామాన్య సంఖ్య

సామాన్య సంఖ్య అంటే ఇంకొక సంఖ్యతో కలవని సంఖ్య. సంశ్లిష్ట సంఖ్య అంటే రెండు నిబద్ధ సంఖ్యలు కలిసి ఒక స్వతంత్ర సంఖ్యగా ఏర్పడినది. దీనిలో బహువచన సంఖ్య వాడినా బహువచన ప్రత్యయంతో పని ఉండరు.

ఉదా. ఇరు-వై = రెండు పదులు) = ఇరవై (బహువచన ప్రత్యయం అక్కరలేదు)

ఉదా. రెండు వందలు, పదివేలు, ఇరవై లక్షలు, మూడు కోట్లు, మొదలైనవి

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా. | రెండు | + వందలు | = రెండు వందలు | (200) |
| | మూడు | + వేలు | = మూడు వేలు | (3,000) |
| | నాలుగు | + లక్షలు | = నాలుగు లక్షలు | (4,00,000) |
| | ఐదు | + కోట్లు | = ఐదు కోట్లు | (5,00,00,000) |
| | నూట | + పది | = నూటపది | (110) |
| | వెయ్యిన్నీ | + నాలుగు | = వెయ్యిన్నీ నాలుగు | (1004) |
| | లక్షా | + ఎనిమిది | = లక్షా ఎనిమిది | (1,00,008) |
| | కోటీ | + పది | =కోటీపది | (1,00,000,010) |

2. సంశ్లిష్ట సంఖ్య + సామాన్య సంఖ్య

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా. | ఇరవై | + రెండు | = ఇరవైరెండు | (22) |
| | ముప్పై | + ఒకటి | = ముప్పై ఒకటి * | (31) |
| | యాభై | + ఆరు | = యాభైఆరు * | (56) |
| | అరవై | + ఏడు | = అరవైఏడు * | (67) |
| | ఎనభై | + ఐదు | = ఎనభైఐదు * | (85) |
| | తొంబై | + ఎనిమిది | = తొంబై ఎనిమిది | (98) |
| | ముప్పై | + వేలు | = ముప్పై వేలు | (30,000) |

8. సంయుక్త సంఖ్య + సంశ్లిష్ట సంఖ్య

ఉదా. ఇరవై ఆరు వందల + నలభై = ఇరవై ఆరు వందల నలభై (2640)

రెండు వేల + పధ్నాలుగు = రెండువేల పధ్నాలుగు (2014)

మూడు లక్షల + ఇరవై =మూడు లక్షల ఇరవై (3,00,020)

9. సంయుక్త సంఖ్య + సామాన్య సంఖ్య

ఉదా. ఇరవై ఆరు వందల + నాలుగు = ఇరవై ఆరువందల నాలుగు* (2604)

రెండువేల ఆరువందల + నాలుగు = రెండువే ఆరువేల ఆరువందల నాలుగు* (2604)

మూడు వేల + ఎనిమిది = మూడు వేల ఎనిమిది (3008)

మూడు లక్షల + వెయ్యి = మూడు లక్షల వెయ్యి (3,01,000)

రెండు కోట్ల మూడు లక్షల + పది = రెండు కోట్ల మూడు లక్షల పది (2,03,00,010)

* ఇటువంటి సంఖ్యలను ఈ రెండు విధాలుగా అనే అవకాశం ఉంది.

## 6. సంయుక్త సంఖ్యలలో వచ్చే సంయోజకాలు (Conjunctions)

1. - ఆ బహువచన సంఖ్యలైన వందలు, వేలు, లక్షలు, కోట్లు అనే ఏకకాలు మరొక సంఖ్యను కలుపుకుని సంయుక్త సంఖ్యగా ఏర్పడేటప్పుడు - అ అనే సంయోజక ప్రత్యయం చేరుతుంది.

రెండు వందలు + అ + పది + రెండువందల పది

మూడు వేలు + అ + నూటనాలుగు = మూడువేల నూటనాలుగు

2. - న్నీ : వెయ్యికి ఇతర సంఖ్యలు చేర్చినప్పుడు - న్ని అనే సంయోజన ప్రత్యయం వస్తుంది.

వెయ్యిన్నీ అరు, వెయ్యిన్నీనలభై

3. చివరి అచ్చుకు దీర్ఘం : వెయ్యి, లక్ష, కోటి అనే ఏకక సంఖ్యల మీద ఇతర సంఖ్యలు చేర్చినప్పుడు ఈ ఏకక సంఖ్యల చివరి అచ్చు దీర్ఘం అవుతుంది.

వెయ్యి + నలభై = వెయ్యానలభై (పైన 2లో చెప్పినట్లు వెయ్యిన్నీ నలభై అని కూడా ఉండవచ్చు)

లక్ష + నలభై వేలు = లక్షా నలభై వేలు

కోటి + నలభై లక్షలు = కోటీ నలభై లక్షలు

## 7. సంఖ్యా వాచక విశేషణాలు

ఏకార్థక సంఖ్యావాచక పదానికి మాత్రమే సర్వనామం విశేషణం అనే భేదం ఉంటుంది. అనేకార్థక (రెండు, అంతకు మించిన) సంఖ్యావాచక పదాలు ఏ మార్పు లేకుండా విశేషణాలుగానూ, సర్వనామాలుగానూ పని చేస్తై.

| | సర్వనామ రూపాలు | విశేషణ రూపం |
|---|---|---|
| ఏకార్థక సంఖ్య | ఒకడు / ఒకతె / ఒకరు / ఒకటి | ఒక |
| అనేకార్థక సంఖ్యలు | రెండు / ఇద్దరు | రెండు / ఇద్దరు |
| | మూడు / ముగ్గురు | మూడు / ముగ్గురు |
| | పది / పదిమంది | పది / పదిమంది |
| | కోటి / కోటిమంది | కోటి/కోటిమంది |
| | మొదలైనవి | |

### 15.5.2 పూరణార్థకాలు

పూరణార్థక సంఖ్యావాచకాలు ఒక వరుసలోని వస్తువుల / వ్యక్తుల స్థానాన్ని సూచిస్తై. ఇవి సూచించేవి స్థానాలను కనుక ఇవి అమహద్వాచకంలోనే వస్తై. ఇవి (పూరణార్థక సంఖ్యావాచకాలు) విశేషణాలుగా పనిచేస్తై. కనుక

BRAOU

ప్రస్తావించ బడే వారు కొందరు లేదా కొన్ని వస్తువులు ఉంటై. వాటిని ప్రస్తావితాలు అంటారు. ఈ ప్రస్తావితాలు భాషణ సందర్భంలో ఉదాసీన భాగస్వాములు. భాషణ సందర్భంలోని ఈ భాగస్వామ్యమే సర్వనామాలలోని పురుష భేదానికి ఆధారం. వక్త ఉత్తమ పురుష శ్రోతమధ్యమ పురుష; ప్రస్తావితాలు ప్రథమ పురుష.

- భాషణ సందర్భంలో అక్కడ-అప్పుడు ఉండేవారిని స్థల-కాల సహవర్తులు అంటారు. స్థల-కాల సహవర్తులు అయినవారు / అయినవి. కానివారు / కానివి అనే తేడా వల్ల సర్వనామాలలో నిర్దేశనం అనే లక్షణం వచ్చింది. దానివల్ల దూర-సమీప భేదం ఏర్పడి, వాడు, వీడు, అదీ, ఇది వంటి సర్వనామాలు ఏర్పడినై.
- ఉదాసీన భాగస్వాములను సూచించే ప్రథమ పురుష సర్వనామాలలో నిర్దేశనం లాగానే అనిశ్చితి, ప్రశ్నార్థకత, సందేహార్థకత, పూర్వానుమానం, సంఖ్య ఆత్మార్థకత అనే భేదాలు కనిపిస్తై.
- ప్రథమ పురుష సర్వనామాలలో వచనంతో కూడిన లింగ భేదం ఉంటుంది.
- తెలుగులో సంఖ్యావాచకాలలో అవి ఏర్పడే విధానాన్ని బట్టి సామాన్య-సంశ్లిష్ట-సంయుక్త భేదాన్ని గుర్తించవచ్చు.

## 15.7 మాదిరి పరీక్షా పశ్నలు

1. కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 40 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి
   1. సర్వనామాలు అంటే ఏమిటో తెలిపి వాటిలో పురుష భేదాన్ని గురించి రాయండి
   2. తెలుగులోని సంఖ్యావాచకాలను గురించి వివరించండి.

2. కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 20 వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయండి.
   1. సర్వనామాలలోని లింగ భేదాన్ని గురించి రాయండి
   2. తెలుగులోని సంయుక్త సర్వనామాలను గురించి రాయండి

BRAOU

**అభ్యాసాలకు జవాబులు**

1. భాషను వాడే సందర్భాన్ని భాషణ సందర్భం అంటారు. భాషణ సందర్భం ఏర్పడాలి అంటే మాట్లాడేవారు (వక్త), వినేవారు (శ్రోత), వారి మాటలలో ప్రస్తావించబడే వ్యక్తులు/వస్తువులు/జంతువులు (ప్రస్తావితాలు) తప్పనిసరిగా ఉండాలి. వారిలో వక్త-శ్రోతలు భాషణ జరుగుతున్న అప్పుడు-అక్కడ ఉంటారు. ఒక భాషణ సందర్భంలో ఈ వక్త, శ్రోతల పాత్రలు చాలా వేగంగా మారిపోతూ ఉంటై. వక్త అన్న మాటలను శ్రోత వినటం జరుగుతుంది. విని దానికి బదులు చెప్పటమూ జరుగుతుంది. దానితో, అప్పటిదాకా శ్రోత అయిన వ్యక్తి వక్త అవుతాడు / అవుతుంది. ఇతడు/ఈమె మాట్లాడేటప్పుడు ఇందాక వక్త అయిన వ్యక్తి ఇప్పుడు శ్రోత. ఈ విధంగా వక్త-శ్రోతల భాషణ సందర్భంలో వక్త-శ్రోత ప్రత్యక్షభాగస్వాములు,. అక్కడ-అప్పుడు ఉన్నా లేకపోయినా వారి మాటలలో ప్రస్తావించబడేవారు, ప్రస్తావించబడేవి ఉదాసీన భాగస్వాములు. వక్తను సూచించే సర్వనామం (తెలుగులో నేను) ఉత్తమ పురుష శ్రోతను సూచించే సర్వనామాలు మధ్యమపురుష, ఉదాసీన భాగస్వాములను (ప్రస్తావితాలను) సూచించే సర్వనామాలు ప్రథమ పురుష.

2. ఉత్తమ మధ్యమ పురుష సర్వనామాలు భాషణ సందర్భంలో ప్రత్యక్ష భాగస్వాములైన వక్తను, శ్రోత(ల)ను సూచిస్తై. తెలుగులోనూ, ఇంకా చాలా భాషలలోనూ ఉత్తమ మధ్యమ పురుష సర్వనామాలలో లింగ భేదం లేదు. వచన భేదం మాత్రం ఉంది. మాట్లాడే వారు సాధారణంగా ఒక్కరే అయి ఉంటారు. ఒకరినే సూచించే సర్వనామం ఏకవచనం. కాని ఆ ఒక్కరు తనతో పాటుగా ఇతరులను కూడా చేర్చుకొని వారిపక్షాన కూడా కలుపుకొని మాట్లాడినప్పుడు ఉత్తమ పురుష బహువచనంలో సశ్రోతృక విశ్రోతృక భేదం ఏర్పడుతుంది.

3. తెలుగు సంఖ్యా వాచక పదాలలో అవి ఏర్పడే విధానాన్ని బట్టి వాటిలో సామాన్య-సంశ్లిష్ట సంయుక్త భేదం కనిపిస్తుంది. ఇంకొక సంఖ్య కలవకుండా ఏర్పడే సంఖ్యాపదం సామాన్య సంఖ్యాపదం. రెండు నిబద్ధ

## ఖండం - 4 ఛందస్సు

ఈ ఖండంలో మీరు ఛందస్సు వృత్తాలను గురించి, యతి ప్రాసలను గురించి అధ్యయనం చేస్తారు.


భాగం-16 ఛందోమార్గము, దాక్షిణాత్య ఛందోరీతులు

భాగం-17 ఛందస్సు - సంస్కృతాంధ్ర ఛందోరీతులు

భాగం-18 కొన్ని ప్రసిద్ధ వృత్తాలు

భాగం-19 యతి ప్రాసలు - ప్రయోజనం - పరిణామం

భాగం-20 మాత్రా ఛందోరీతులు


BRAOU

# భాగం - 16 ఛందోమార్గము, దాక్షిణాత్య ఛందోరీతులు

విషయ క్రమం

16.0 ఉద్దేశం

16.1 ప్రవేశిక

16.2 ఛందస్సు - స్థూలపరిచయం

16.3 దాక్షిణాత్య ఛందోరీతులు

16.3.1 తమిళ - ఛందోరీతులు

16.3.2 కన్నడ ఛందోరీతులు

16.3.3 తెలుగు ఛందోరీతులు

16.3.4 మలయాళ ఛందోరీతులు

అభ్యాసం - 1

అభ్యాసం - 2

16.4 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

16.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

అభ్యాసాలకు జవాబులు

## 16.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తర్వాత ఈ కింది అంశాలను వివరించగలుగుతారు :

- ఛందశ్శాస్త్ర పరిచయం
- దాక్షిణాత్య ఛందోరీతులు
- తెలుగు - మిగతా దాక్షిణాత్య భాషల్లోని ఛందో భేద సాదృశ్యాలు

BRAOU

## 16.1 ప్రవేశిక

ఛందస్సు సంస్కృత భాషాపదం. 'ఛద్' అనే ధాతువు నుండి 'ఛందస్' అన్న పదం పుట్టింది. ఛందో విధానానికి శాస్త్రీయతను సంస్కృతమే సాధించింది. 'ఛద్' అన్న ధాతువుకు ఆహ్లాదము అని అర్థం. వ్యక్తి లయానుగుణంగా మాట్లాడే ప్రయత్నం చేస్తుంటాడు. ఛందస్సుకు, లయకు, కవిత్వానికి దగ్గరి సంబంధం ఉంది. ఛందస్సు పరిణామ వికాసాలను, దక్షిణాది భాషల ఛందోరీతులను, సంస్కృతం తెలుగు భాషలకు భేద సాదృశ్యాలను ఈ భాగంలో తెలుసుకోవచ్చు. అందుకు ముందుగా ఛందఃశాస్త్రాన్ని స్థూలంగా పరిచయం చేసుకుందాం.

దక్షిణ భారత భాషావేత్తలను అనుసరించి 20 కి పైగా భాషలు ఉన్నా సాహిత్య స్థాయి కలిగినవి నాలుగే. తమిళ, మలయాళ, కన్నడ, తెలుగు భాషలు దాక్షిణాత్య భాషలు. ఈ భాషల్లోని ఛందస్సుల గురించి తెలుసుకునే ముందు ఛందస్సు గురించి స్థూలంగా చెప్పుకుందాం.

కూడా ఉంది. నాలుగు భాగాల సమష్టి ద్వారానే ఒక సమగ్రత ఏర్పడుతుంది. అంటే పద్యం అనేది నాలుగు పాదాల సమష్టిగా ఏర్పడుతుంది. ఒక్కొక్క పాదం ఒక్కొక్క పంక్తి. ఈ పంక్తులు ఒకేతీరైనవి నాలుగు కలిస్తేనే అది పద్యమవుతుంది. పాదసమష్టి పద్యం. కాగా పాదం ఛందస్సులో అత్యంత కీలకాంశం. ఈ పాదవిభజన వేదకాలంలో అక్షరక్రమంలో కాకస్వరం ప్రధానంగా ఉండింది. తర్వాత పాద పరిమాణాన్ని ఎట్లా కొలవాలి ? నిర్ధారించాలి ? ఇందుకు సౌకర్యంగా పూర్వులు ఒక కచ్చితత్వం సాధించేందుకు అక్షర సంఖ్యను ప్రమాణంగా స్వీకరించారు. అంటే పాదానికి ఇన్ని అక్షరాలుంటాయని ఒక నిర్ధారణ చేశారు. నియతమైన అక్షరాల క్రమం పాదం అవుతుంది. ఈ అక్షర క్రమం గురు (ద్విమాత్రకాలంలో ఉచ్చరింపదగింది) లఘు (ఏక మాత్రాకాలంలో పలుక గలిగింది) మయంగా కలగాపులగంగా ఉంటుంది.

అక్షర సంఖ్యను గుర్తించేందుకు వీలుగా సౌకర్యంగా ఏర్పడిందే గణవిధానం. గణమంటే కచ్చితంగా మూడక్షరాలే ఉంటాయి (గల - హగణం, లగం - హగణం దీనికి అపవాదం) గణం - అంటే గుంపు అనిఅర్థం. ఛందో విధానంలో అక్షరాల గుంపును గణమని అంటారు. ఛందః పరిభాషలో మూడక్షరాల గుంపునే గణమని అంటారు. ఈ మూడక్షరాలలో అన్నీ లఘువులే కావచ్చు లేదా అన్నీ గురువులే కావచ్చు. గురు, లఘువుల కలగలుపు కూడా కావచ్చు. మూడు అనేది ఒకటి, రెండు, మూడు అనే వరుసను సూచిస్తుంది. ఈ స్థానాలు రకరకాల మార్పిడులతో ఎనిమిది రకాల గణాలు ఏర్పడుతాయి. గుర్తుంచుకోవటం కోసం ఈగణాలను మ, న, భ, జ, స, యరత అక్షరాలతో సంకేతించారు.

వ్రాతలో I లఘువుకు, U గురువుకు గుర్తులు

UUU మగణం - మూడూ గురువులు

III నగణం - మూడూ లఘువులు

ఈ గురులఘువుల స్థానాల మార్పుతో మిగతా ఆరుగణాలు ఏర్పడతాయి.

UII భగణం - ఆదిగురువు

IUI జగణం - మధ్యగురువు

IIU సగణం - అంత్య గురువు

IUU యగణం - ఆదిలఘువు

UIU రగణం - మధ్య లఘువు

UUI తగణం - అంత్యలఘువు

ఈ విధానమంతా సంస్కృత ఛందస్సుకు సంబంధించింది వీటిని అక్షర గణాలు అంటారు.

ఛందఃశ్శాస్త్రంలో పాదములు, గణములు, గురులఘువులు, పద్య భేదములు చెప్పడం ప్రధాన, భాగం. యతి ప్రాసలు పద్యములను అనుసరించిన భాగములు. ఇది ఒక విధంగా సంస్కృత భాష నుంచీ దేశీయ భాషలకు వచ్చినదని చెప్పావచ్చు ఏ భాషలో రచించబడిన ఛందో గ్రంథమైనా ప్రధానంగా ఈ అంశాలనే చర్చిస్తున్నది.

1) మాత్రానియమం, గురులఘువులు
2) గణముల వ్యవస్థ
3) పాద వ్యవస్థ
4) పద్య నియమాలు
5) యతులు
6) ప్రాసలు

మొదటి నాలుగు ప్రధాన భాగాలుకాగా చివరి రెండు నియమాలననుసరించిన భాగాలు

ఈ క్రమాన్ని అనుసరించి దాక్షిణాత్య భాషల్లోని ఛందో రీతులను తెలుసుకోవచ్చు.

BRAOU

'ఛట్' అనే (సంస్కృత) ధాతువునుండి 'ఛందస్' అనే పదం నిష్పన్నమయింది. ధాతువులు అనేకార్థకాలు. ఛద్‌ధాతువుకు అచ్ఛాదనమనీ, సంవరణమనీ (చక్కగా ఆవరించుకొని ఉండేది) అనీ, అహ్లాదమనీ వివిధార్థాలు. జ్ఞాపకం ఉంచుకొనేందుకు ఉపయోగపడేదనీ అంటారు.

'ఛందాంసి ఛాదనాత్' (మంత్రాన్నీ, మంత్రదేవతనీ కప్పివేసేది) అని 'నిరుక్తం' అంటున్నది. 'ఛందతి-హ్లాదంకరోతి దీప్యతే ఇతివా' (ఛందస్సు అహ్లాదంకలిగిస్తుందనీ, ప్రకాశింపజేస్తుందనీ) జయదేవుని 'ఛందస్సు' కు 'వివృతి' రచించిన హర్షటుడు ఛందస్సును నిర్వచించాడు. అయితే ఈ అర్థాలూ, నిర్వచనాలూ ఛందః ప్రయోజనాలను ప్రధానీకరించుకొని చెప్పబడినవే తప్ప అసలు 'ఛందస్సు' అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించటం లేదు. 'అధర్వణ బృహత్సర్వానుక్రమణిక' లోమనకు స్పష్టమయిన నిర్వచనం లభిస్తున్నది.

'ఛందోక్షర సంఖ్యావచ్ఛేదక' ముచ్యతే (అక్షర సంఖ్యయొక్క అవచ్ఛేదన ఛందస్సు అని చెప్పబడుతున్నది) అంటే - ఇన్నిన్ని అక్షరాలు అని అక్షర సంఖ్యను బట్టి ఏర్పాటు చేయట మని తాత్పర్యం. ఛందశ్శాస్త్రానికి 'వృత్తి' (సంగ్రహ వివరణ) రచించిన హలాయుధభట్టుకూడా - 'ఛందశ్శబ్దేన అక్షరసంఖ్యానచ్ఛేదః అత్ర అభిధీయతే - (ఇక్కడ - ఈ శాస్త్రంలో అక్షరసంఖ్యలో విభజన చెప్పబడుతున్నది) అని అన్నాడు. అక్షరసంఖ్యతో విభజించినప్పుడు కొన్ని భాగాలు ఏర్పడుతాయి. ఆ భాగాలే పాదాలని వ్యవహరించబడినాయి. ఎన్ని అక్షరాలుగా విభజించాలన్నదీ ఒక సమస్యే. దీన్ని పరిష్కరించటానికే కావచ్చు - జైమినీయ మీమాంస - తేషాం ఋక్ యత్ర అర్థవశేన పాద్వవస్థా' (సూత్రం 2-1-35) అని ఒక పద్ధతిసూచించింది. ఋక్‌లలో అర్థాన్నిబట్టిపాదవ్యవస్థ అంటే అర్థం ఎక్కడ విరుగటానికి వీలుంటుందో అక్కడికి ఒక పాదం. అంటే మొత్తంగా ఎక్కడ అర్థం ఏయే విరామాలతో ప్రవర్తిస్తుందో ఆ విరామాలూ వాటిలోని అక్షర సంఖ్యను బట్టి పాద విభజన అని తాత్పర్యం.

BRAOU

పాదం అంటే నాల్గవ భాగమని అర్థం. నాలుగు భాగాలు కలిస్తే ఒక సమగ్రత ఏర్పడుతుంది. అందువల్ల నాలుగు పాదాలతో ఏర్పడేది పద్యం. వేదవిషయంగా 'పద్య' మన్న వ్యవహారం లేదు. అక్కడ 'మంత్ర' మనే అంటారు.'మంతారం త్రాయతే ఇతి మంత్ర' మని వ్యుత్పత్త్యర్థం. మననం చేసేవాడిని రక్షిస్తుంది కాబట్టి మంత్రం. కాగా, పద్యమన్నది పాద విభజన తరువాత లౌకిక సాహిత్యంలో వ్యవహారానికి వచ్చిన పదం. పద్యం. శ్లోకం అని కూడా సంస్కృతంలో ప్రసిద్ధవ్యవహారం. శ్లోకమంటే కీర్తి అని అర్థం (పుణ్యశ్లోకుడు - పుణ్యంవల్లకీర్తి పొందినవాడు) మంత్రాలు అనేకం దేవతాస్తోత్రాలు, కీర్తిస్తోత్రాలు కావటం వల్ల కావచ్చు - శ్లోకమన్నపదం వ్యవహారంలోకి వచ్చింది. ఇది 'మంత్ర' వ్యవహారం తరువాతిది లౌకికసాహిత్యాన్ని ప్రారంభించిన రామాయణం వేదస్వరూపంగా భావించబడడంవల్ల (వేదః ప్రాచేతసాదాసీత్ సాక్షాత్ రామాయణాత్మనా - వేదం వాల్మీకి ద్వారా రాయయణాత్మకుగా వచ్చింది) శ్లోకపదం రామాయణం నాటికి ప్రసిద్ధంగా వ్యవహారానికెక్కింది.

'పాదబద్ధోఽక్షరసమః । తంత్రీలయ సమన్వితః
శోకార్తస్య ప్రవృత్తామే । శ్లోకోభవతునాఽవ్యథా'

అన్నాడు వాల్మీకి (పాదబద్ధంగా అక్షరసంఖ్యాసమత్వం కలిగి, తంత్రీలయతో కూడికొని శోకార్తుడినయిన నాకు (నానుండి) ప్రవర్తించిన ఈ రచన శ్లోకమే తప్పమకొకటి కాదు) క్రౌంచపక్షిమరణం/వధ వల్ల శోకార్తుడయిన వాల్మీకి ముఖతః అప్రయత్నంగా

'మా నిషాద ప్రతిష్టాం త్వం । అగమశ్శాశ్వతీస్సమాః
యత్క్రౌంచ మిధునా దేకం । అవధీః కామమోహితమ్

అనే మాటలు వెలువడినాయి. అవి పాదబద్ధంగా ఉన్నాయి తంత్రీలయ సమన్వితంగా ఉన్నాయి అంటూ వాల్మీకి తననుతానే విశ్లేషించుకోగా అదంతా కలిసి 'శ్లోక' మేనని నిర్ధారణకు వచ్చాడు. కాగా, తొలుత శ్లోకమని వ్యవహార మున్నదానికే లౌకిక సాహిత్యంలో 'పాదబద్ధ' మన్నది ఆధారంగా 'పద్య' మన్నది వ్యాప్తికి వచ్చింది. అయితే శ్లోకమన్నది అతివిస్తృతంగా పద్యమన్నది అతితక్కువగా సంస్కృతంలో ఉండగా తెలుగులో కేవలం పద్యమన్నదే వ్యవహారంలో

| | | |
|---|---|---|
| గగగ | UUU | మ గణం |
| లలల | III | న గణం |
| గలల | UII | భ గణం |
| లగల | IUI | జ గణం |
| లలగ | IIU | స గణం |
| లగగ | IUU | య గణం |
| గలగ | UIU | ర గణం |
| గగల | UUI | త గణం |

ఈ గణాలను గుర్తు పెట్టు కోవటానికి ఒక శ్లోకం
అదిమధ్యావసానేషు । యరతాయాంతిలాఘవమ్
భజసా గౌరవంయాంతి । మనౌతుగురు
అది - మధ్య - అవసానాలలో లఘువులుంటే వరుసగా య-ర-త గుణాలు

గురువులుంటే భ - జ - స గణాలు. అన్నీ గురువులే అయితే మగణం. అన్నీ లఘువులయితే నగణం. గణంలో మూడే అక్షరాలు కాబట్టి అది (ఒకటవ అక్షరం) మధ్య (రెండవ) అవసానం (మూడవ) అని తాత్పర్యం.

ఈ గణాలలో పద్యపాదలక్షణం చెప్పటం, గుర్తుంచుకోవటం సులభం ఉదా. మాణవక వృత్త పాదగణాలు భతలగ అని లక్షణం కాగా భ (UII) త (UUI) లగ (IU) పాదం 8 అక్షరాలలో ఈ విధమయిన గురులఘు అక్షరాల క్రమంలో ఆ పద్యం ఉంటుంది.

'గణం' అంటే మూడక్షరాలే అయినా గల (UI) IU (లగ) అనే రెండు అక్షరాలను కలిపి వరుసగా 'హ' 'వ' గణాలని అంటారు. పయ మాణవకంలో గణాల పద్ధతి చెప్పగా చివరకు రెండే అక్షరాలు (IUలగ) మిగిలినాయి వాటిని చెప్పేందుకు ప్రతిసారి రెండేసి అక్షరాలు చెప్పటంకన్నా రెండక్షరాలను 'హ' 'వ' అని చెప్పటం సులభం. లక్షణంచెప్పటంలోని సౌలభ్యం కోసం వీటిని 'గణా'లుగా గుర్తిచారు. తప్ప ఇవి అచ్చంగా గణాలుకావు.

భ-ర-త మొదలయిన వాటిని అక్షరగణాలంటారు. ఇవిగాక మాత్ర (లఘువులు - వాటి సంఖ్య) లతో ఏర్పడే వాటిని మాత్రా గణాలంటారు. నాలుగు మాత్రలతో ఏర్పడే గణమే సంస్కృతంలో ప్రధానమయింది. నాలుగు మాత్రల (చతుర్మాత్రా) గణం IIII, UII, IUI, IIU UU ఉన్న తీరులో ఉండవచ్చు. చతుర్మాత్రాగణం అంటే వీటిలో ఏరకాన్నయినా, రకాలన్నీ ఉపయోగించవచ్చు, 'ఆర్య' కు వరుసగా ఏడుచతుర్మాత్రా గణాలన్నప్పుడు నాలుగు మాత్రలలో ఏర్పడే దేన్నయినా, ఎన్నిసార్లయినా ఉపయోగించవచ్చునని తాత్పర్యం

ఉదా. శాంతమి । దమాత్ర । మపదం
ఇది ఒకపాదం ఇందులో చతుర్మాత్రాగణాలు UII IUI IIU అన్న తీరుల్లో ఉన్నాయి. సంస్కృతంలో మాత్రాగణపద్యాలు ఆర్యాగీతివైతాళీయాలు.

అక్షరగణాలతో ఏర్పడే పద్యాలను 'వృత్తాలు' అంటారు.
మాత్రాగణాలతో ఏర్పడే పద్యాలను 'జాతులు' అంటారు.
పద్యపాదంలో ఒక నిర్దిష్టస్థానంలో పదం విరగటాన్ని (పదం పూర్తి కావటాన్ని) యతి అంటారు. మందాక్రాంత వృత్తంలో పాదానికి 17 అక్షరాలు కాగా 4, 10, 17 అక్షరాల తరువాత యతి. ఉదా.
కశ్చిత్కాంతా । విరహగురుణా । స్వాధికారాత్ప్రమత్తః



BRAOU

ఒక హ్రస్వము + వ్యంజనం - కన్
ఒక దీర్ఘము + వ్యంజనం - కాన్
నిరై అశైలో హ్రస్వము + హ్రస్వము = కక
హ్రస్వము + దీర్ఘము = కకా
హ్రస్వము + దీర్ఘము + వ్యంజనం - కకాన్
హ్రస్వము + హ్రస్వము + వ్యంజనం - కకాన్

3) శీర్ - ఇది తెలుగులో 2 గణముల విభాగానికి సరిపోతుంది. తెలుగులో మూడక్షరగణములు సాంస్కృతిక సంప్రదాయానుసారము గ్రహింపబడినవి. తమిళంలో సంస్కృత నిరపేక్ష గణ విధానాన్ని 'శీర్' సూచిస్తుంది. దీనిని దేశీ గణ విధానమని చెప్పవచ్చు. నేర్, నిరై (లఘు, గురు) సంయోగం వలన శీర్లు ఏర్పడతాయి. ఇవి నాలుగు రకాలు "ఓర్శైచ్చీర్ (2) ఈర్శైచ్చీర్ (3) మూవశైచ్చీర్ (4) నాల్శైచ్చీర్ వీటిని అనుసరించి పద్యలక్షణాన్ని తమిళ లాక్షణికులు చెబుతారు. గ - ల అనునవి ఓర్శైచ్చీర్లు.

ఈర్శైచ్చీర్లు నాలుగు గణములు కలవి

U U UU
4 - నేర్ నేర్ తేమా - 4
4 - నిరై నేర్ పుళిమా
II U IIU -4

మూవశైచ్చీర్లు 8 గణాలు గలవి, నాల్శైచ్చీర్లు 16 గణాలు కలవి. ఇవి తెలుగులో చంద్ర ఇంద్ర గణాలతో సరిపోలుతాయి.

BRAOU

4) తళై - గణములలో గణముల కలుపుట 'తళై'. తళై అంటే బంధము అని అర్థం. తళై అని అంటే నేర్ నిరైల కూడినది. తమిళంలో అడి అంటే పద్యపాదం. పాదంలో ఒకటి గానీ ఎక్కువ గానీ 'తళైలు' వచ్చును. అంటే గణ బంధాలు వస్తాయి,.

5) అడి - పాదము(అడుగు) పద్యపాదమని అర్థం తమిళంలో పద్య పాదాలు ఐదు రకాలుగా ఉంటాయి. అవి (1) నెఱులడి (2) సిందడి (3) అళవడి (4) కుడిలడి (5) కళినెడిలడి. రెండు శీర్లు కలది కుఱలడి. 4 నుండి 6 వరకు ఛందోక్షరాలు కలది. సిందడి మూడు శీర్లు కలది 7-9 ఛందోక్షరాలు కలది. అళవడి నాలుగ శీర్లు కలది. 10-14 ఛందోక్షరాలు కలది. నెడిలడి ఐదు శీర్లు కలది 15-17 ఛందోక్షరాలు కలది. కళినెడిలడిలో ఆరు శీర్లుంటాయి. ఏడు శీర్లుంటే ఎళుశీర్ కళిలనెడియడి అంటారు. ఇట్లా పాదానికి 32 శీర్లున్నవి కూడా ఉన్నాయి. అక్షర గణ బద్ధములైన సంస్కృత వృత్తాలు తమిళంలో లేనివి. ప్రాచీన తమిళ కవిత్వంలో మూడేసి, నాలుగేసి పాదాలు గల పద్యాలే ఎక్కువ. తొల్కాప్పియర్ కాలంలో 2 - 12 వరకు పాదము వరకు గల పద్యాలున్నాయి. ప్రాచీన లాక్షణికులు పాదాల్లో అక్షరసంఖ్యకు, తర్వాతి లాక్షణికులు గణముల సంఖ్యకు ప్రాధాన్యం ఇచ్చారు.

6) మోనై దీన్ని తెలుగులో యతి అంటారు. తమిళంలో యతి మోనైత్తొడై అని వ్యవహరిస్తారు. త్తొడైని కొందరు ద్వి, త్రి, అంత్య సాదులుగా చెబుతారు. తమిళంలో సంస్కృతంలో లాగా విచ్ఛేదక రూపము కాదు. అక్షరమైత్రికి సంబంధించింది. ఈ మైత్రి లాక్షణిక నియమానుసారంగా కవి ఇచ్చననుసరించి పాటించబడుతుంది. అంటే తమిళ లాక్షణికులు పద్యములకు యతిస్థానము చెప్పలేదని అభిప్రాయ పడవచ్చు. తమిళంలో యతి మోనై విభేదాల్లో చేరుతుంది.

## 16.3.2 కన్నడ ఛందోరీతులు

తెలుగులో కంటే కొంచెం ముందే కన్నడంలో కావ్యరచన తద్వారా ఛందః ప్రయోగము కూడా ప్రారంభమైంది. అందువలన పొరుగు భాష కన్నడ భాష యొక్క ఛందోవిధానము అనుకరించడం కూడా తెలుగులో సహజమే కావచ్చు. అయితే ఇందులో సామ్య, వైషమ్యాలు రెండూ ఉన్నాయి. కాగా ఈ ఉభయభాషలపైన సంస్కృత ఛందో రీతుల ప్రభావం ఉంది.

1) మాత్రానియమం :- కన్నడ ఛందో గ్రంథాలలో మాత్రలను గూర్చి ప్రత్యేకంగా ఎక్కడా వివరణ లేదు. కానీ నాగవర్మ ఛందోంబుధిలోని 4 వ అధికారానికి మాత్రా గణ వృత్త ప్రకరణమని వ్యవహరించాడు. కానీ మాత్రా స్వరూపాన్ని విశదీకరించలేదు దీన్ని సంస్కృత మర్యాదననుసరించే గ్రహించారు.

2) లఘు గురునియమం :- కన్నడంలో లఘు గురు నిర్ణయం స్వతంత్రం కాదు సంస్కృతాన్ని అనుసరించిందే. బిందు విసర్గలతో చేరిన వ్యంజనకు ఒత్తక్షరమునకు పూర్వాక్షరములు, పద్యముల పూర్వార్ధ, ఉత్తరార్ధముల అంత్యాక్షరములు గురువులుగా చెప్పారు. గురు లఘు నియమ సందర్భాలలో గుణ చంద్రుడనేవాడు మాత్రం పాదాంతమున గల అక్షరము లఘువైనా వానిని గురువుగా తలచాలన్నాడు.

3) లఘుగురు సంజ్ఞలు - సంస్కృత విధానాన్ని అనుసరించి 1 లఘువు U - గురువుగా నిర్ణయించారు.

అరుహవ నామం గురువిగె

బరువుదు వెంబువల్లి యతిగళనామం అని పై సంజ్ఞలను విధించారు.

4) గణ నియమము - ఛందోంబుధిలో నాగవర్మ 'కర్ణాటక విషయజాతు' లనేపేర కన్నడంలో పది దేశీ పద్యాలను చెప్పాడు. (1) అక్కర (2) ఛందోవతంస (3) చౌపది (4) మదనవతి (5) అక్కరిక (6) ఏల (7) ఉత్సాహ (8) గీతిక (9) త్రిపది (10) షట్పది. ఇందులో అక్కర ఐదు విధాలు. ఈయన లక్షణం మేరకు రెండు, మూడు నాలుగు గురువులను ప్రస్తరించడం వలన బ్రహ్మ, విష్ణు, రుద్ర గణాలు ఏర్పడతాయి. ఇవి తెలుగులోని సూర్య ఇంద్ర, చంద్ర గణాలతో సమానమైనవి.

బ్రహ్మ గణాలు (4) UU - గ, గ
IIU - స
UI - గల
III - న

విష్ణు గణాలు - (8) UUU - మ
IIUU - సగ
UIU - ర
IIIU - నగ
UUI - త
IIUI - సల
UII - భ
IIII - నల

రుద్ర గణాలు - (16)

| | |
|---|---|
| UUUU - మగ | UUUI - మల |
| IIUUU - సగగ | IIUUI - సష |
| UIUU - రగ | UIUI - రల |
| IIIUU - నగగ | IIIUI - నహ |
| UUIU - తగ | UUII - తల |
| IIUIU - సవ | IIUII - సలల |

BRAOU

### 16.3.3 తెలుగు ఛందోరీతులు

తెలుగు ఛందస్సు ఆవిర్భావం 'పాట' నుంచి పుట్టింది పాటకు నియమం ఏర్పరచే క్రమంలో ఛందో విధానం ఒకటి ఏర్పడింది. అదే తర్వాతి కాలంలో ఛందశ్శాస్త్రంగా అభివృద్ధినందింది. ఈ క్రమంలోనే గణనియమాలను యతి ప్రాసలను, జాత్యుపజాతులను, వృత్తాలను, ఇంద్ర, చంద్ర, సూర్యాది గణ భేదాలను తెలుగు ఛందో గ్రంథాలు ప్రస్తావించాయి. ఈ క్రమంలో తెలుగు ఛందస్సుకు ఒక నియమం, పద్ధతి, రీతి ఏర్పడ్డాయి. తెలుగు లాక్షణికులకు సంస్కృతం, తమిళం, కన్నడ భాషలలోని, ఛందో గ్రంథాలన్నీ ఉపయోగపడ్డాయి.

మాత్రానియమం :- కమనీయ వృత్తములు గణ
సమక నిబద్ధములు శేష జాతులు మాత్రా
సమక నిబద్ధమ్ములు నొ
క్కమాత్రలఘువై ద్విమాత్రకము గురువయ్యెన్ అని కవిజనాశ్రయం పేర్కొంది. ఏకమాత్ర లఘువు. ద్విమాత్ర గురువు అన్నది సంస్కృత లాక్షణికుల నియమం. అదే పద్ధతిని తెలుగువారు కూడా అనుసరించారు.

**లఘుగురునియమం :** గురులఘు చర్చ తమ గ్రంథాల్లో చాలా వరకు సంస్కృతాన్నే తెలుగు అనుసరించింది. ఆంధ్ర శబ్ద చింతామణిలో దేశ్య పద స్వరూప ననుసరించి గురు లఘు విభాగము జరిగింది. తెలుగులో లఘ్వంతమైన తెలుగు పదానికి సంయుక్తాక్షరం ఆదిగాగల సంస్కృత పదం పరమైతే గురుత్వము (తెలుగు పదమునకు గల చివరి లఘువునకు) సంభవించదు. ఇది తెలుగు భాషకు ప్రత్యేక లక్షణము. తెలుగులోని ఛందో గ్రంథాల్లో గురు, లఘు చిహ్నములు విభిన్న రీతిలో కన్పించేవి. కవిజనాశ్రయం గురువును 'n' గుర్తుకు సూచించింది. కానీ తర్వాతి కాలంలో U I గుర్తులే ఈ గురు లఘు సంజ్ఞలయ్యాయి.

BRAOU

**గణనియమం :** తెలుగులో వృత్త నియమాలన్నీ సంస్కృత గణ పద్ధతిని అనుసరించినవే. సూర్య, ఇంద్ర, చంద్రగణాలు దేశీయగణాలు. రెండు, మూడు, నాలుగు గురువులను పెట్టి ప్రస్తరించగా వరుసగా నాలుగు సూర్యగణాలు, ఎనిమిది ఇంద్ర గణాలు, పదహారు చంద్ర గణాలు వస్తాయి. అనంతుడు ప్రతివర్గము నందు మొదటి రెండేసి గణములను తొలగించిన తర్వాత ఏర్పడ్డ వర్గాలకే సూర్య ఇంద్ర, ఛంద్ర గణాలని పేరు పెట్టాడు.

గల నగణము లను డింద్రుడు
నల నగ సల భరత లింక నగగ సహసలా
భల భగురు మలఘు సవ సహ
తల రల నవ నలల రగురు తగ లిందుడజా అని పేర్కొన్నాడు.
UI - గల, III - న సూర్యగణాలు
IIII - నల, IIIU నగ, IIUI సల, UII భ, UIU ర UUI త - ఇంద్రగణాలు
IIIUU - న, గగ, IIIUI - నహ, IIUII - సలల, U.IIభల
UIIU - భగ UUUI - మల, IIUIU - సవ, IIUUI - సహ
UUII - తల UIUI - రల UIUU - రగురు, UUIU తగ
IIIIU నవ, IIIII - నలల చంద్రగణాలు
సూర్యగణాలు - 2 ఇంద్రగణాలు - 6, చంద్రగణాలు - 14

**పద్యపాదనియమం :** తెలుగు ఛందస్సులో పాదనియతి లేదనవచ్చు. ద్విపద, త్రిపద, చౌపద, షట్పది, సప్తపది, అష్టపది వంటి దేశీయ ఛందస్సులు పాద సంఖ్యను బట్టి ఏర్పడ్డాయి. తెలుగు పద్యాల్లో సంస్కృత ప్రభావం వలన దేశీయ రచనలకు పాదనియమమేర్పడింది. అందుకే నాల్గు పాదాల కంటే ఎక్కువ ఉన్నవి 'మాలిక' అన్న పదం చేరి

లేకపోలేదు. హ్రస్వమునకు ఒక మాత్ర, దీర్ఘమునకు రెండు మాత్రలనుట సామాన్య నియమము కానీ దీర్ఘ ముండవలసిన చోట రెండు హ్రస్వములను,రెండు హ్రస్వములుండవలసిన చోట నొక దీర్ఘము నిలుపుటను మళయాళ లాక్షణికులు సమ్మతించారు. పాదము లందు మాత్రల సంఖ్య తక్కువ. అయితే అందులోని అక్షరములను సాగదీసే ప్రాధాన్యం ఇవ్వడం దీనికి కారణమని పరిశోధకులు భావిస్తున్నారు. మొత్తం మీద, సంగీత శాస్త్రానికి అనువైన మాత్రా పద్ధతి మళయాళంలో ఉన్నాయి.

**లఘుగురునియమం :** మళయాళ లాక్షణికులు సంస్కృతంలోని లఘు గురు సంజ్ఞలను యథాతథంగా తమ గ్రంథాల్లో స్వీకరించారు. కానీ లఘు గురు చిహ్నముల విషయంలో కొంత భేదం కనిపిస్తుంది. గురు చిహ్నము లఘు చిహ్నములు వృత్తమంజరి అన్న ఛందో గ్రంథంలో (గురు) (లఘు) గా కనిపిస్తున్నది. గురువును 'గ' గా లఘువు 'ల' గా సంక్షిప్తీకరించారు.

**గణనియమము :** మళయాళంలో అక్షర గణాలు, తాళ గణాలు ఉన్నాయి. తాళ గణాలే దేశియ గణాలు అవుతాయి. లయకు లోబడునది తాళమను సిద్ధాంతముతో శ్రీవారియార్ తాళగణాన్ని కల్పించారు. గగ, గలల, లగల, లలగ, లలలల, వీటిని క్రమంగా గగ, భగణము, జగణము, సగణము, నల, గణములుగా పేర్కొనవచ్చును. దీన్ని బట్టి మళయాళంలో చతుర్మాత్రా గణాలకు ప్రచార మెక్కువ అని తెలుస్తుంది.

**పద్య పాదనియమం :** తమిళంలో 'పాద' మునకు 'అడి' అని పేరు. మళయాళంలో కూడా ఇదే పేరు. 'విరుత్తం' అన్న మాట వృత్త శబ్ద భవమని కొందరు భావించారు. కేక రెండు పాదాల మళయాళ పద్యం. ఒక్కొ పాదంలో 3-2, 2-3, -2-2 వరుసలో 14 అక్షరాలుంటాయి. ఇదే విధంగా రెండు పాదాలు గలది అన్ననడ,రెండు లేక నాలుగు పాదాలున్నది శంకర చరితం, మల్లికా, హంసప్లుతం వంటివి ఉన్నాయి. నాలుగు పాదాల్లోగల ఆశిరిత్తుత్తై రెండు పాదాల చిన్న పద్యం కాకళి, మణికాంచి వంటివిఉన్నాయి. ఈ పద్యాలన్నిటికి మాతృకలు అటు సంస్కృతంలోనూ ఇటు దక్షిణాది భాషల్లోనూ ఉన్నాయి. అందుకే మళయాళ పద్యాలను తమిళ మాతృక కలవి, సంస్కృత మాతృక కలవి, దేశీయ మాతృక కలవి అని మూడు రకాలుగా విభజిస్తారు. అనియత పాదం మళయాళంలో ఉంది.

BRAOU

**యతి :** మళయాళంలో యతి, మోనై అనే పదాలు లక్షణ గ్రంథాల్లో కనిపిస్తాయి. సంస్కృత ఛందో రీతుల సందర్భంలో 'యతి' వా అని, దేశిఛందో రీతులను విస్తరించి చెప్పే సందర్భంలో 'మోనై' అని ప్రయోగించారు. తమిళంలో ప్రస్తావితమైన లక్షణాలే మళయాళంలోనూ అనుసరించారు. అయితే మళయాళంలో కన్నడంలో లాగా ప్రాసకు ప్రాధాన్యం ఉంది. ఒక్క 'కలకాంచి' అన్న ఛందో విశేషంలో మాత్రం 'మోనై' నియతంగా పాటించాలని చెప్పారు.

**ప్రాస :** మళయాళంలో యతికంటె ప్రాసముఖ్యం దీన్ని మళయాళంలో 'ఎదుక' అంటారు. యతి, ప్రాసలను పాటించక పోవడం దోషమని భావించారు. ప్రాస నియమంలో ప్రాసమైత్రి విషయంలో తమిళ పద్ధతిని ఎక్కువగా అనుసరించారు.

**అభ్యాసం - 1**

ఛందస్సు అనే పదానికున్న అర్థాలేమిటి ?

## 16.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి
   1. తమిళ ఛందో పద్ధతిని పరిచయం చేయండి
   2. తెలుగు ఛందస్సు ప్రత్యేకతను వివరించండి

II. ఈ కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 20 పంక్తుల్లో జవాబులు రాయండి
   1. మలయాళ ఛందో వ్యవస్థను వివరించండి
   2. దాక్షిణాత్య ఛందో రీతుల ప్రత్యేకతలు వివరించండి

**అభ్యాసాలకు జవాబులు**

1 'ఛద్ అనే ధాతువు నుండీ ఛందస్ అన్న పదం నిష్పన్నమయింది. ఈ 'ఛద్' ధాతువుకు ఆహ్లాదము అని అర్థం. అమరకోశము ఛందస్ శబ్దమును వేద పరంగా, అభిప్రాయపరంగా ఛందశ్శాస్త్ర పరంగా అర్థాన్ని చెబుతున్నది. దీని ప్రకారం "ఆహ్లాదం కలిగించే వాక్య సమూహమే ఛందస్సు" అని చెప్పవచ్చు. ఛందస్సుకు ఆహ్లాదం అన్న అర్థం కవిత్వంతో సమన్వయం సాధించడానికి ఏర్పడింది.
వేదానికి ఛందస్సు అని పేరు. ప్రపంచంలో తొలి కవితారూపం ఋగ్వేదం. 'ఋక్' అనేది ఛందో రూపం. ఋగ్వేదంలో వైదిక ఛందస్సు. వాల్మీకి మానిషాద అన్న దానిలో అనుష్టుప్ శ్లోకంతో లౌకిక ఛందస్సు ప్రారంభమయ్యాయి. ఛందస్సుకు ఆచ్ఛాదమనీ, సంవరణం (చక్కగా ఆవరించుకుని ఉండేది) అనీ ఆహ్లాదపరిచేది అనీ అర్థాలు చెప్పబడుతున్నాయి. అయితే వీటన్నిటికంటే ఛందో విషయాన్ని స్పష్టంగా చెప్పేది. 'పాదవిభజన చేసేది' అనే అర్థం మాత్రమే.

BRAOU

2. తెలుగు ఛందస్సు ఆవిర్భావం పాట నుంచి పుట్టింది. పాటకు నియమం ఏర్పరచే క్రమంలో ఛందో విధానం ఒకటి ఏర్పడింది. ఇదే తర్వాతి కాలంలో ఛందశ్శాస్త్రంగా అభివృద్ధి చెందింది. ఈ క్రమంలో గణ నియమాలు, యతి ప్రాసలు, గీతి, ఉపజాతి, వృత్తాలు, సూర్య, చంద్ర, ఇంద్రాది గణాలను తెలుగు ఛందో గ్రంథాలు ప్రస్తావించాయి. తెలుగు ఛందో గ్రంథాలను సంస్కృతంతో బాటు తమిళ, కన్నడ ఛందో గ్రంథాలు కూడా ఒక పద్ధతిని ఛందస్సులో నిర్మించుకోడానికి తోడ్పడ్డాయి. మాత్రానియమాన్ని సంస్కృతం నుండీ గ్రహించింది. లఘుగురు చర్చకూడా సంస్కృతాన్నే అనుసరించింది. ఆంధ్రశబ్ద చింతామణిలో దేశ్య పద స్వరూపాన్ని అనుసరించి గురు లఘు విభాగం జరిగింది. తెలుగులో లఘ్వంతమైన తెలుగు పదానికి సంయుక్తాక్షరం ఆదిగా గల సంస్కృత పదం పరమైతే గురుత్వము (తెలుగు పదానికి చివరడిన్న లఘువుకు) రాదు. వృత్త నియమం కూడా సంస్కృత గణ పద్ధతిని అనుసరించిందే తెలుగు ఛందస్సులో పాదనియతి లేదనవచ్చు. అయితే ద్విపద త్రిపద, చౌపద, షట్పది, సప్తపది, అష్టపది వంటి దేశీయ ఛందస్సులు పాద సంఖ్యను బట్టి ఏర్పడ్డాయి. ఇది సంస్కృత ప్రభావ ఫలితాలని చెప్పవచ్చు. తెలుగులో యతి సరూపాక్షయతి. అయితే తెలుగు పై సంస్కృత ప్రభావం ఎక్కువ. ఉండడం చేత కొన్ని యతి భేదాలు పెరిగాయి. ఋత్వ సంబంధయది. వృద్ధియతి వంటివి. పద్యపాదం లో ద్వితీయాక్షరం ప్రాస. రేచన దృష్టిలో శబ్దాంకారాలే ప్రాసలు. కవిజనాశ్రయంలో అలంకారాలే ప్రాసలు. ప్రాసమైత్రి విషయాలు ఈ గ్రంథాల్లో లేవు. ప్రాస స్థానంలో తుల్యాక్షరం ఆవృతము కావాలన్న నియమాన్ని బట్టి శ్రుతి సాదృశ్యము, భాషా పరిణామం, సంధికార్యం వంటి వాటి వలన ప్రాసభేదాలు తెలుగులో పెరిగాయి. ఖండా అఖండ ప్రాస వంటివి. దాక్షిణాత్య భాషలైన తమిళ కన్నడాలతో సంబంధాన్ని ఛందో విషయంలో కలిగి ఉంటూనే సంస్కృత పద్ధతిని అనుసరిస్తూనే తన ప్రత్యేకతను ఛందో విషయంలో తెలుగు భాష తన ప్రత్యేకతను నిలుపుకుంది.

## 17.2.1 సంస్కృత ఛందోరీతులు

లక్ష్యభూతమైన ఛందో రచనలలో ప్రాచీనమైనవి వేదములు. ఇవి పరంపరగా మౌఖిక ప్రచారంలో ఉండడం చేత శ్రుతులయ్యాయి. లిపి ఏర్పడ్డా కూడా ఇవి శ్రుతులుగానే ఉన్నాయి. వేదములోని ఋక్కుల ఉచ్చారణలోని పౌనః పున్యము కూడా ఫల ప్రదంగా భావించబడుతుంది. అక్షరంలో మాత్ర ఉచ్చారణ లోపం జరిగినా పాపహేతువుగా భావించబడుతుంది. ధారణ యోగ్యం కావడానికి, లోపాలు కలగ కుండడానికి వేదాలు ఛందస్సు నాశ్రయించాయి. ఛందో బద్ధ రచనలో స్వరాల ఉదాత్త, అనుదాత్త, స్వరితాది లక్షణాలు సుస్థిరతకు కారణం. 'ఛందః పాదౌతు వేదస్య' అనడం ఛందః ప్రాధాన్యాన్ని చెబుతుంది. అదే సందర్భంలో ఛందస్సు వేదాలవలెనే శ్లోకాల నడకకు సంబంధించినదని అర్థమవుతుంది. పాదాలు 'గమనానికి' సంకేతాలు గమనంలో అడుగులు (పాదాలు) ఒక పరిమాణంలో సమకాలంలో పడుతుంటాయి. నడకలో ఒక సమత్వం దీని వల్ల కలుగుతుంది. ఒక అడుగు తీసి మరో అడుగు వేయటంలో స్థలమూ సమయమూ సమంగా ఉంటాయనేది అంధరికీ తెలిసిందే. ఈ సమత్వమే ఛందస్సు లోనూ పాద విభజన విషయంలో మౌలికాంశంగా గ్రహించబడింది.

పాదం అంటే నాల్గవ భాగం అనే అర్థం ఉంది. పద్యం అనేది నాలుగు పాదాల సమష్టిగా ఏర్పడుతుంది. ఒక్కొక్క పాదం ఒక్కొక్క పంక్తి ఈ పంక్తులు ఒకే తీరైనవి నాలుగు కలిస్తే అది పద్యమవుతుంది. పాద సమిష్టియే పద్యం. 'పాదం' ఛందస్సుకు కీలకాంశం. పాద పరిమాణాన్ని కొలవడానికి అక్షర సంఖ్యను ప్రమాణంగా తీసుకున్నారు. పాదానికి ఇన్నేసి అక్షరాలుంటాయని నిర్ధారణ చేసారు. నియతాక్షర క్రమం పాదమవుతుంది. ఈ అక్షరం క్రమం గురు లఘుమయంగా కలగలుపుగాఉంటుంది. పద్యము (శ్లోకము) వర్ణమాత్ర నియమబద్ధమైంది. పాద యుక్తమైంది - వర్ణాలు గురువు, లఘువులుగా విభక్తములవుతాయి. పింగళుడు మొదలైన సూత్ర భాష్యకర్తలు లౌకికమైన ఛందస్సును మాత్రాఛందస్సు, వర్ణఛందస్సు అని రెండుగా విభజించారు. మరికొందరు గణములతో, అక్షరములతో, మాత్రలతో కూడినదని మూడు రకాలుగా విభజించారు.

అక్షరాలన్నీ గురువు లఘువులుగా ఛందస్సులో విభజింపబడ్డాయి. అక్షర ఉచ్చారణ స్థితి గురు లఘు నిర్ణయము చేస్తుంది. అందువల్ల ముందు లఘువు గురువులనబడే అక్షరాల స్వరూప స్వభావాలను తెలుసుకోవడం అవసరం.

లఘువు : తేలికైనదని సామాన్యార్థం. ఛందస్సులో హ్రస్వాక్షరం లఘువు. ఏకమాత్రా కాలికమైన ఉచ్చారణ కలది లఘువు. ఉదా : అ - క -

లఘువు సంక్షిప్త రూపం - ల - దీనికి 'l' ఇది సంకేత రూపం

గురువు : ద్విమాత్రాకాలికమయినది. రెండు మాత్రల కాలంలో ఇమిడే ఉచ్చారణ కలది. ఇది రకరకాలుగా ఉంటుంది. దీర్ఘాక్షరాలు, అనుస్వారం, విసర్గలతో కూడిన అక్షరాలు, సంయుక్త ద్విత్వాక్షరాలకు ముందున్న అక్షరాలు గురువులుగా పరిగణింపబడతాయి. గురువు సంక్షిప్త రూపం గ - దీనికి 'U' ఇది సంకేత రూపం

గణం : గణ మంటే గుంపు అని అర్థం. ఛందో విధానంలో అక్షరాల గుంపును గణం అంటారు. పింగళుడు పాదంలో ఉండే గురువు లఘువులను బట్టి గాక సౌలభ్యం కొరకు గణముల పద్ధతి ఏర్పాటు చేశాడు. గణానికి మూడు అక్షరాలుంటాయి.

UUU మ - అన్నీ గురువులే

III న - అన్నీ లఘువులే

ఈ గురులఘువులు స్థానాల మార్పులతో

ఆరు గణాలు ఏర్పడుతాయి

విస్తృతినీ చెబుతుంది. ఒక్కొక్క ఛందం నుంచి పుట్టినవే వృత్తాలవుతాయి.

పద్యసంఖ్య, గురులఘుక్రమం మొదలయిన వాటిని తెలిపేవి షట్ ప్రత్యయాలు. వాటిని గూర్చి వివరంగా చివరకు తెలుసుకుంటారు.

ఇవి

(1) సమవృత్తాలు - నాలుగు పాదాల్లోనూ ఒకే లక్షణం ఉంటుంది.

(2) అర్థ సమ వృత్తాలు - రెండు పాదాల్లో ఒకటి మరో రెండు పాదాల్లో మరొకటి వృత్త లక్షణాలు ఉంటాయి.

(3) విషమవృత్తాలు - నాలుగు పాదాల్లోనూ భిన్న వృత్తాల లక్షణాలు ఉంటాయి

## 17.2.2 తెలుగు ఛందోరీతులు

తెలుగు భాషలో పాట పుట్టినపుడే తెలుగు ఛందస్సుకూడా ఆవిర్భవించింది. పాట యొక్క పుట్టుక మనుష్యుల జీవన గమనంలో భాష ఉదయించిన తరువాత కొద్దికాలానికే భావాభివ్యక్తి స్థాయిలో పాట రూపొందింది. భాష లేకుండా లయానుగుణమైన స్వర వికాసం సంగీతానికి మూలం కావచ్చు. ఆ స్వర ప్రసారాన్ని భాషకు అన్వయించడంతో పాట పుట్టింది. పాడేది / పాడ బడేది పాట. ఈ మౌఖిక విషయమైన పాట 'రచన' అన్న భావనతో విద్యావికాసం వల్ల పాటల్లో ప్రయోగాలు వచ్చాయి. ఈ ప్రయోగాలకు వ్యవస్థ రూపొందించే క్రమమే ఛందో విధానం. 'ఛందస్సు' అన్న మాటకు ఏ అర్థ తాత్పర్యాలున్నాయో అర్థతాత్పర్యాలున్న పదం తెలుగులో లేదు. అందువల్ల అన్ని రకాలు పాటలు 'పాట' అన్న పేరుతో ఉన్నాయి. అయితే పాడుకునే సమయ సందర్భాలను సంబోధనను బట్టి వెన్నెల పాటలు, తుమ్మెద పాటలు, ఇలా అనేక మైనపేర్లు వచ్చాయి. అందువల్ల తొలి రోజుల్లో 'పాట' ఛందస్సుకు ప్రత్యామ్నాయ పదం. పాటలన్నీ ఒకే మూసలో ఉండవు. అనేక రకాల లయలు, రక రకాల గతులు ఉంటాయి. వీటికి ఒక వ్యవస్థ ఏర్పరచే క్రమంలో లాక్షణికులకు సంస్కృత ఛందో విధానం మార్గదర్శకంగానూ నేపథ్యంగానూ సహకరించింది. లయ కొన్ని కాలఖండాలను క్రమంలో కూర్చడం ద్వారా ఏర్పడుతుంది. కాల ఖండాల పరిమాణ మేమిటి ? రక రకాల పాటలను అనుశీలించటం ద్వారా ప్రధానంగా నాలుగు పరిమాణాలను గుర్తించారు.

BRAOU

(1) మూడు మాత్రల కాలఖండం

(2) నాలుగు మాత్రల కాలఖండం

(3) అయిదు మాత్రల కాలఖండం

(4) ఏడు మాత్రల కాలఖండం

వీటికే త్రిస్రగతి, చతురస్రగతి, ఖండగతి, మిశ్రగతి అన్న పేర్లను సంగీతశాస్త్ర నేపథ్యంతో నిర్దేశించుకున్నారు. వీటిలో అక్షర సమత్వం ముఖ్యం కాదు. మాత్రా సమత్వమే వీటిలో ముఖ్యం. అక్షర ఛందస్సుకూ, మాత్రా ఛందస్సుకూ మౌలికంగా భేదమిదే. ఈ రకంగా లాక్షణికులు ఈ పాటలను రక రకాల తీరుల్లో సాగిన ప్రయోగాలను వ్యవస్థీకరించడంతో రగడ, ద్విపద, సీస పద్యాలు రూపుదిద్దుకున్నాయి. ఇవి 'దేశి' పద్యాలు. మౌఖికమైన పాటల నుంచి నిష్పన్నం చేయబడ్డవి లిఖిత సాహిత్యంలో ప్రాచుర్యం పొందాయి.

తెలుగులో ప్రాచీన లిఖిత సాహిత్యం గురించి శాసనాల ఆధారంగానే తెలుసుకోవాలి. అద్దంకి శాసనంలోని తరువోజ పద్యం, కందుకూరు శాసన సీసపద్యం, బెజవాడ శాసనంలోని మధ్యాక్కర వంటివి గమనిస్తే ద్విపద, తరువోజ, సీసం, ఆటవెలది, తేటగీతి, మధ్యాక్కర మొదలైన దేశీ పద్యాలు 9వ శతాబ్దానికి ఎంతో ముందు కాలంనుంచే ఉపయోగంలో ఉండి ఉంటాయని తెలుస్తుంది. పదకొండవశతాబ్ది ఆరంభదశలో చంపకమాల, ఉత్పలమాల పద్యాలు శాసనాల్లో కనిపిస్తున్నాయి. కామసాని శాసనంలోని చంపకమాల తొలి సంస్కృతీయ ఛందః ప్రయోగం. ఇక్కడి నుంచీ

| | |
|---|---|
| 8. సంస్కృతంలో అక్షరమైత్రీ రూపమగు యతి లేదు | 8. యతి మైత్రి ఉంది |
| 9. ప్రాసను ఛందోంగంగా భరతుడు చెప్పలేదు. కానీ సంస్కృతాలంకార గ్రంథాల్లో అనుప్రాస చర్చ ఉంది జయకీర్తి ప్రతిపాదమునందు వచ్చు ద్వితీయ వర్ణము అనుప్రాస మన్నాడు. | 9. ప్రథమ పాద ద్వితీయాక్షరం ప్రాస అని, ప్రాసకువ్యంజన సామ్యమే ముఖ్యమని స్వర సామ్యం అక్కర లేదని చెప్పారు. |

ఈ క్రమాన్ని చూసినపుడు సంస్కృత ఛందోరీతుల అనుసరణం ఎంతగా తెలుగు లాక్షణికులు చేసారో తెలుస్తుంది. అదే సందర్భంలో భేదం కూడా తెలుస్తుంది. ఈ క్రింది రేఖా చిత్రం తెలుగు ఛందో రీతిని స్పష్టపరుస్తుంది.




BRAOU

ఇది తెలుగు ఛందస్సు యొక్క సంగ్రహ రూపం. మార్గ దేశి ఛందస్సులు తెలుగులో కలసి నడుస్తున్నాయి. సంస్కృతం నుంచి వచ్చిన పాదబద్ధ అక్షర సమాలయిన వృత్తాలు, పాదబద్ధత లేని దండకాలు, తెలుగు కవులు ఉపయోగించుకున్నవి. దేశి ఛందంలోని వాటిని జాతి, ఉపజాతి గా గుర్తించుకుని రచిస్తున్నారు.

**అభ్యాసం -2**

తెలుగు ఛందం పుట్టుకను పరిచయం చేయండి ?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## 17.4 ముఖ్యవిషయాలను గుర్తుంచుకుందాం

- సంస్కృత భాష నుండే అనేకమైన శాస్త్రాలు ఉద్భవించాయి.
- స్వరం నుంచి అక్షరానికి అక్షరాలనుంచీ గణాల వ్యవస్థకు ఛందశ్శాస్త్రం క్రమంగా వికసించింది.
- అక్షర ఉచ్ఛారం స్థితి గురులఘు నిర్ణయము చేస్తుంది. లఘువు గురువు లనబడే అక్షరాల

# భాగం - 18 కొన్ని ప్రసిద్ధ వృత్తాలు

విషయ క్రమం

18.0 ఉద్దేశం

18.1 ప్రవేశిక

18.2 వృత్తములు

18.3 వృత్త భేదములు

18.3.1 సమవృత్తములు

18.3.2 అర్ధ సమవృత్తములు

18.3.3 విషమవృత్తములు

అభ్యాసం - 1

18.4 వృత్తముల మాతృకలు

అభ్యాసం - 2

18.5 కొన్ని ప్రసిద్ధ వృత్తములు

18.6 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

18.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

అభ్యాసాలకు జవాబులు

BRAOU

## 18.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తర్వాత ఈ కింది విషయాలను వివరించగలుగుతారు :

- వృత్తములు, వృత్తమాత్ర.
- వృత్తముల మాతృకలు ఏర్పడే క్రమం.
- కొన్ని ప్రసిద్ధ వృత్తాల లక్షణాలు.

## 18.1 ప్రవేశిక

ఛందశ్శాస్త్రంలో సామూహికంగా పద్యానికి వృత్తమని పేరు. చతుష్పాద వ్యవస్థతో అక్షర సంఖ్య, త్ర్యక్షర గణ నిర్మితములైన పద్యాలను వృత్తాలని అంటారు. 26 ఛందములనుండీ కొన్ని కోట్ల వృత్తాలు పుట్టాయి. 1వ ఛందంలో 2 , 2వ ఛందంలో 4, 3 వ ఛందంలో 8, 4వ ఛందంలో 16 ఇలా సంఖ్య పెరుగుతూ 26 ఛందాలలో కొన్ని కోట్ల వృత్తాలు పుట్టాయి. ఇదంతా సంస్కృత భాషలోని ఛందోవిషయం. ఇన్నికోట్ల వృత్తాలు నిజానికి ప్రచారంలో లేవు. మొత్తం మీద రెండువందల వృత్తాలు మాత్రమే ఇంచుమించుగా ప్రచారంలో ఉన్నాయి. వృత్తం పద్యం రెండూ ఒకటే కానీ తెలుగులో పద్యం అన్న మాటను జాతులు, ఉప జాతులు, వృత్తాలు అన్నిటికి కలిపి ప్రయోగిస్తున్నాం. 'వృత్తం' అంటే పద్యమే అయినా సంస్కృతం నుంచీ వచ్చినవి అని తెలియడం కోసం 'వృత్తం' అన్న వ్యవహారం స్థిరపడింది.

మొదటిదయిన 'ఉక్త' ఛందము నుండి రెండు ఏకాక్షరవృత్తాలు ఏర్పడ్డాయి. ఒకటి గురువులో, మరొకటి లఘువులో- మొత్తం రెండు. ఉదా. శ్రీ । శ్రీన్ । జే । యున్ - ఇదిగురువులలో ఏర్పడేవృత్తం. 'సి । రి । ద । య' ఇది లఘువులలో ఏర్పడేవృత్తం. ఇట్లా 2వ ఛందంలో 4, 3వ ఛందంలో 8 రెట్టింపు సంఖ్యలో 26 ఛందం దాక పెరుగుతాయి. ఇట్లా మొత్తం 26 ఛందాలలో ఏర్పడే వృత్తాలు 13,42,17,726. (పదమూడుకోట్ల నలభైరెండులక్షల పదహేడు వేల ఏడువందల ఇరువైఆరు) ఏ ఛందంలో ఎన్నెన్ని వృత్తాలు, వాటిపాదాల గురు-లఘుక్రమం వంటి వివరాలను తెలుసుకొనే విధానాలను 'షట్ ప్రత్యయాలు' అంటారు.

### షట్ ప్రత్యయాలు

'ఉక్త' మొదలయిన వేరువేరు ఛందాల్లో నిష్పన్నమయిన వృత్తాలు, వాటి స్వరూపం, సంఖ్య మొదలయిన విషయాలు తెలుసుకోవటానికి ఛందశ్శాస్త్రం కొన్ని పద్ధతులను ప్రదర్శించింది. అవి ఆరు.

| | | |
|---|---|---|
| 1. ప్రస్తారము | 2. నష్టము | 3. ఉద్దిష్టము |
| 4. వృత్తసంఖ్య | 5. లగక్రియ | 6. అధ్వము |

వీటిని 'షట్' ప్రత్యయాలు అంటారు. ఛందస్సును గూర్చిన అంశాలను తెలిపేవి కాబట్టి ఇవి ప్రత్యయాలు. 'ప్రత్యయ' మంటే తెలివిడి.

### 1. ప్రస్తారము

ఏయే ఛందములో ఎన్నెన్ని వృత్తాలు ఏర్పడుతాయో వాటి పాదాల గురు-లఘువర్ణక్రమమెట్లా ఉంటుందనేది 'ప్రస్తారం' ద్వారా తెలుస్తుంది దానితీరు -

ఎన్నవ ఛందాన్ని ప్రస్తరించాలను కుంటామో అన్ని గురువులను ఒకదాని ప్రక్క ఒకటి రాయాలి. ఇది మొదటి (అడ్డ) వరుస రెండవవరుసలో పై (మొదటి) వరుసలోని మొదటి గురువు కింద మాత్రం లఘువు రాసి తరువాత వాటిని యథాతథంగా రెండవ వరుసలోకి దించుకోవాలి. మూడవ వరుసలో పై (రెండవ) వరుసలోని మొదటి గురువు కింద లఘువు రాసి తరువాతి వాటిని యథాతథంగా (మూడవ వరుసలోకి) దించుకోవాలి. అట్లాగే పై వరుసలోని గురువును ముందు పైవరుసలో లఘువు ఉంటే దాని కింద గురువు రాయాలి. తరువాతి (నాల్గవ) వరుసలో తొలిగురువు కింద లఘువు రాసి తరువాతి వాటిని యథాతథంగా దించుకోవాలి. అయిదవ వరుసలో పై వరుసలోని తొలి గురువు కింద లఘువు రాసి, దానికి ముందున్న లఘువు । లఘువులను గురువు । గురువులుగా మార్చి రాయాలి. ఈ విధంగా అన్నీ లఘువులే ఏర్పడే వరుస దాకా రాయాలి.

ఇట్లా 4వ ఛందంలో 16 వృత్తాలు (వరుసల) ఏర్పడుతాయి. ఉదాహరణగా 4వ ఛందం ప్రస్తారం ఈ కింద చూడవచ్చు

ఉదా . నాలుగవ ఛందం ప్రస్తారం

| | | |
|---|---|---|
| U U U U | - | 1 |
| I U U U | - | 2 |
| U I U U | - | 3 |
| I I U U | - | 4 |
| U U I U | - | 5 |
| I U I U | - | 6 |
| U I I U | - | 7 |
| I I I U | - | 8 |
| U U U I | - | 9 |

BRAOU

గురు లఘు క్రమాన్ని అడ్డపు వరుసగా మొదట రాయాలి. ఆ తరువాత మొదటి అక్షరం కింది 1, రెండవదాని కింద 2, మూడవదాని కింద 4, నాల్గవదాని కింద 8, - ఇట్లా రెట్టింపుగా చివరి అక్షరందాకా వేయాలి. ఆ తరువాత లఘువుల కింది అంకెలను కూడి వచ్చిన సంఖ్యకు 1 చేర్చగా వచ్చె సంఖ్య 'ఆ' క్రమంగల వృత్త సంఖ్య అవుతుంది.

ఉదా :

I U I I ఉద్దేశించిన గురు-లఘు క్రమం నాలుగు అక్షరాలు కాబట్టి ఇది 4వ ఛందానికి చెందింది కాగా

I U I I

1 2 4 8 లఘువుల క్రిందివి కూడితే 13. దీనికి 1 చేర్చితే 14. కాగా ఈ క్రమం నాల్గవ ఛందంలోని 14వ వృత్తం (ప్రస్తారంలో సరిచూడండి)

## 4. వృత్త సంఖ్య

ఏ ఛందంలో ఎన్ని వృత్తాలు ఏర్పడుచున్నాయో తెలిసికొనేందుకు - ప్రస్తారంకన్నా సులభమయిన పద్ధతి వృత్త సంఖ్య. ఏ ఛందంలోని వృత్త సంఖ్య తెలుసుకోవాలంటే అన్ని గురువులు వరుసగా రాసి, ఒక్కొక్క గురువు కింద 1, 2, 4, 8 అని రెట్టిస్తూ అంకెలు వేసి చివరి గురువు కింది సంఖ్యను రెట్టిస్తే ఆ ఛందం వృత్తాలసంఖ్య తెలుస్తుంది.

ఉదా : 4వ ఛందం.

U U U U

1 2 4 8 8x2 = 16

నాల్గవ ఛందంలోని వృత్తాల సంఖ్య 16

దీన్నీ మరొక విధంగానూ చేస్తారు. ఛందం సంఖ్యకు అన్నిసార్లు 2 తో గుణించినా వృత్త సంఖ్యవస్తుంది

4వ ఛందం

2, 2, 2, 4 - $2^4$ - 16

## 5. లగక్రియ

ఒక ప్రత్యేక ఛ్ఛందంలో నిష్పన్నమయ్యే వృత్తాల్లో లఘువుల / గురువుల స్థితిని గూర్చి తెలుసుకొనే పద్ధతిని 'లగక్రియ' అంటారు. ఇది తెలుసు కోవటం రెండు విధాలుగా ఉంటుంది.

1. ప్రత్యేక ఛ్ఛందంలో ఒకటి నుండి ఎన్నేసి లఘువులుగల వృత్తాలు ఎన్నెన్ని ఉంటాయో తెలుసుకోవటం ఇందుకోసం ఉపయోగించేది "మేరు చక్రం"

2. ఒక ప్రత్యేక ఛ్ఛందంలో ఒకటి నుండి ఎన్నేసిలఘువులు వృత్తాలు ఏయే సంఖ్యలవో తెలిసికోవటం. ఇందు ఉపయోగపడేది 'శకట చక్రం'

మేరు చక్రం

1 1

1 2 1

1 3 3 1

1 4 6 4 1

1 5 10 10 4 1

ఈ చక్రం వేసే పద్ధతి

మొదటి రెండు గడులు ప్రక్క ప్రక్కగా వేయాలి. ఆ తరవాత దాని కింద మూడు, ఆ తరువాత నాల్గు, ఆ

BRAOU

చివరిగడికి అడ్డపువరుసగా గడులు ఏర్పడవు. అ చివరుగడి సంఖ్యా వృత్తాలమొత్తం సంఖ్యకాబట్టి దానికి రెట్టింపు ఏర్పడదు (మొట్టమొదటి నిలువు గడికి గూడా అడ్డపు వరుసగడులు ఉండవు) మొదటి (నిలువురుసలోని) గడిలోని సంఖ్య పాదంలో అన్నీ గురువులే (లఘువులు అసలేలేని) వృత్త సంఖ్యను తెలుపుతుంది. మొదటి అడ్డపు వరుసగడులలోని సంఖ్యలు పాదానికొక్కటే లఘువు (మిగిలినవి గురువులు) గల వృత్తము లేవేవో తెలుపుతాయి. మూడవ అడ్డవరుసగడులలోని రెండేసి లఘువులుగ వృత్తాలను తెలుపుతాయి. ఇట్లా అడ్డవరుసలు ఒక్కొక్క లఘువును పెంచుతూ ఉంటాయి. నిలువులో చిట్ట చివరగడి సంఖ్య అన్నీ లఘువులే గల వృత్త సంఖ్యను తెలుపుతుంది. పై నుంచి కింది వరకు లఘువుల సంఖ్య పెరుగగా, కింది నుంచి మీదికి గురువులు గలవృత్తాలు తెలుస్తాయి (అందు వల్ల ఈ చక్రం 'లగక్రియ'లోని భాగమే)

పై చక్రం 4వ ఛందానికి వేయబడింది దాన్ని బట్టి1వ వృత్తం అసలే లఘువులు లేనిదని, 2,3, 5, 9వ వృత్తాలు పాదానికి ఒకే లఘువుగలవని, 4,7, 13, 6, 11, 10వ వృత్తాల్లో రెండేసి లఘువులు, 8,15, 14, 12వ వృత్తాల్లో 3 లఘువులు, 16వ వృత్తంలో అన్నీ లఘువులే అని తెలుస్తుంది.

ఈ విధంగా ఏఛందం వరకైనా శకట చక్రం వేయవచ్చు

ఈ చక్రం ద్వారా పాదాని కెన్నెన్ని లఘువులున్న వృత్తాలేవో తెలియటమే కాక ఆయా గడులలోని సంఖ్యను బట్టి అవి ఎన్నో గూడ తెలిస్తుంది.

(ఈ అంశాలను 'ప్రస్తారం' ద్వారా సరిచూసుకోవచ్చు)

BRAOU

### 6. అధ్వము

ఒక ప్రత్యేక ఛందాన్ని ప్రస్తారం చేసేందుకు ఎన్ని అంగుళాల వెడల్పు, వెడల్పుగల స్థలం అవసరమో తెల్పేది 'అధ్వము' ప్రస్తారానికి అవసరమయిన మార్గం కొలతలను తెల్పేదిగాబట్టి దీన్ని 'అధ్వము' అన్నారు. అధ్వము = మార్గము.

ఒక ప్రత్యేక చ్ఛందస్సు సంఖ్యను రెట్టించి ఒకటి తగ్గిస్తే అన్ని అంగుళాలు వెడల్పు, ఛందస్సులోని వృత్త సంఖ్యను రెట్టించి ఒకటి తగ్గిస్తే అన్ని అంగుళాల పొడవు స్థలం 'ఆ' ప్రస్తారానికి అవసరమవుతుంది.

ఉదా: ఛంద స్సంఖ్య - 4 అందులోని వృత్తాల సంఖ్య 16

వెడల్పు 4x2 = 8 - 1 = 7 అంగుళాలు

పొడవు 16x2 = 32 - 1 = 31 అంగుళాలు

అధ్వమునే అధ్వభాగమనీ అంటారు.

ఈ షట్ప్రత్యయాలు సాధారణ చ్ఛందోజ్ఞానానికి అంతగా అవసరపడకున్నా, ఛందస్సులో 'ప్రయోగాలు' చేయాలనీ, బంధ గర్భకవిత్వం రచించాలనీ ఉత్సాహ పడే వారికి మిక్కిలిగా ఇవి ఉపయోగపడతాయి.

చతుష్పాద వ్యవస్థతో అక్షర సంఖ్య, త్ర్యక్షరగణ నిర్మితములైన పద్యములను వృత్తమని అంటారు. ఇది సామూహికంగా పద్యానికుండే పేరు. తిరిగి ఒక్కో లక్షణమున్న వృత్తానికి ప్రత్యేకమైన పేరు ఉంటుంది. ఇలా వచ్చినవే ఉత్పలమాల చంపకమాల, శార్దూలం మొదలైనవి. వర్తించుటచే దీనికి వృత్త మన్న అర్థమున్నది. ఒక పాద లక్షణము మిగతా మూడు పాదాలలోనూ వర్తించడం వలన, నాలుగు పాదాలతో భావము సంపూర్ణావృత్తి అవడం వలన వృత్తమన్న పేరు ఏర్పడింది. అక్షర గణ నిబద్ధములూ సంస్కృత ఛందోతములూ అయినవి వృత్తములు. ఈ వృత్తాలన్నీ నాలుగు పాదాలతోనే నడుస్తాయి. పాదానికి ఒకే అక్షరం ఉన్న వృత్తం మొదలుకొని ఇరవై ఆరు అక్షరాలు గల వృత్తం వరకు పద్యాలు నిర్దిష్టమై ఉన్నాయి. పాదానికి ఒకే అక్షరం ఉన్న వృత్తాలు రెండు ఉంటాయి. రెండు అక్షరాల వృత్తాలు నాలుగు ఉంటాయి ( గగ, గల, లగ, లల) మూడక్షరాల వృత్తాలు ఎనిమిది, నాలుగు అక్షరాల వృత్తాలు పదహారు ఇట్లా క్రమంగా వృత్తాల సంఖ్య అక్షర సంఖ్యాభివృద్ధితో రెట్టింపు అవుతూ వస్తుంది. ఇవి ఇరవై ఆరు ఛందో జాతములు. ఈ పద్ధతిలో మొత్తం పదమూడు కోట్ల నలభై రెండు లక్షల పదిహేడు వేల ఏడు వందల ఇరవై రెండు ( 13,42,17,722) వృత్తాలు పుడుతాయి. ఇదంతా సంస్కృత భాషలోని ఛందశ్శాస్త్ర విషయము. ఈ వృత్తాలన్నీ ప్రచారంలో లేవు. కొన్ని

పాదము ఒక పద్య లక్షణము. మిగిలిన మూడు పాదాలు మరొక పద్య లక్షణములతో వృత్తము నిర్మించిన విషమ వృత్తమగును. నాలుగు భిన్న వృత్తములు భిన్న ఛందో జాతములతో కూడా రాయవచ్చును. దీనిని సర్వ పరస్థాన విషమ వృత్తమంటారు.

ఇవి శాస్త్ర విస్తృత దృష్టితో సిద్ధపరచినవి. కాని కవులు వీటిని క్వాచిత్కముగానే వాడారు.

**అభ్యాసం -1**

వృత్త భేదాలను వివరించండి

## 18.4 వృత్తముల మాతృకలు

1 నుండీ 26 వరకున్న ఛందములు అనేక వృత్తములకు మాతృకలై ఉన్నాయి. (ఒక) అక్షరముతోనే ఒక పాదంగా మొదలై 26 అక్షరములకొక పాదముగా వృత్తాలు ఏర్పడే ఛందములు పేర్లు:

| | | | | |
|---|---|---|---|---|
| (1) ఉక్త | (2) అత్యుక్త | (3) మధ్య | (4) ప్రతిష్ఠ | (5) సుప్రతిష్ఠ |
| (6) గాయత్రి | (7) ఉష్ణిక్ | (8) అనుష్టుప్ | (9) బృహతి | (10) పంక్తి |
| (11) త్రిష్టుప్ | (12) జగతి | (13) అతిజగతి | (14) శక్వరి | (15) అతిశక్వరి |
| (16) అష్టి | (17) అత్యష్టి | (18) ధృతి | (19) అతిధృతి | (20) కృతి |
| (21) ప్రకృతి | (22) ఆకృతి | (23) వికృతి | (24) సంకృతి | (25) అభికృతి |
| (26) ఉత్కృతి | | | | |

BRAOU

26 అక్షరాల కంటే మించిన అక్షరాలు కలిగున్న పాదాలు గల ఛందములను ఉద్ధుర మాలా వృత్తాలంటారు. 27 అక్షరముల ఛందమును భూః అని, ఆపైన భువః అని, సువః, మహః అని ఇత్యాది పేర్లు తెలుగులో పొత్తపి వెంకట రమణకవి పేర్కొన్నాడు. సంస్కృతంలో ఈ పేర్లు లేవు.

**వృత్తాల మాతృకలు-వివరణ :**

ఉక్త ఛందమున రెండు వృత్తములు పుట్టును అంటే ఒక అక్షరము ఒక పాదముగా 4 పాదముల వృత్తము. ఇందులో రెండు వృత్తాలన్నాం కదా. ఒకటి 1 గురువుతో మరొకటి ఒక లఘువుతో ఉంటాయి. అక్షరాలు పెరిగిన కొలది గురు లఘువులు పెరుగుతూ, గురువులు లఘువులు వరుసలు కూర్చి (వచ్చినది రాకుండునట్లు గరిష్ఠ స్థాయి) వృత్తాలు ఏర్పడతాయి.
వీటిని ప్రస్తారం చేయడం వలన తెలుస్తుంది.

ప్రస్తారము అంటే ఒక ఛందములో ఎన్ని వృత్తాలు ఏర్పడతాయో ఆయా వృత్తాలలో గురు లఘు క్రమం ఏమిటో తెలిపే విధానం.

ఉదా : శ్రీవృత్తం శ్రీ, శ్రీన్, జే, యున్ - పాదానికి ఒక్క గురువు.

2వ ఛందము - అత్యుక్త :

పాదమునకు రెండు అక్షరముల చొప్పున 4 వృత్తములు పుట్టును

ఉదా : స్త్రీ వృత్తం - స్త్రీ రూ

పారున్

ఘోరా

ఘోరీ

3వ ఛందము మధ్య పాదమునకు మూడు అక్షరముల చొప్పున 8 వృత్తములు పుట్టును

ఉదా : వినయవృత్తం - పాదమునకొక సగణము చొప్పున ఉంటాయి

వినయం

బొనరిం

తునసం

తునకున్

4వ ఛందము. ప్రతిష్ఠ

ఇందులో 16 వృత్తాలు పుడుతాయి. పాదానికి నాలుగు అక్షరాలుంటాయి -U I I - U

ఉదా : బింబ వృత్తము - శ్రీ కవితా

స్తోక భవత్

పై కొను బిం

బాకృతిన్ - భగణము మీద ఒక గురువు ప్రతి పాదానికి ఉంటాయి

5వ ఛందము సంప్రతిష్ఠ ఇందులో 32 వృత్తాలు ఏర్పడతాయి. పాదానికి ఐదు అక్షరాలుంటాయి UII IU

ఉదా : అంబుజ వృత్తము — పాదానికి ఒకభగణం

పంబి భలగా — వగణం (వ - లగ ) ఉంటాయి

డంబరముగా

నంబుజముచె

ల్వంబగుహరీ

6వ ఛందము గాయత్రిలో పాదానికి ఆరు అక్షరాలుంటాయి. ఇందులో 64 వృత్తాలు పుడుతాయి. U U I I U U త + య

ఉదా : మధ్య వృత్తము

గౌరీ తనుమధ్యన్ — త + య గణము ప్రతి పాదంలో గమనించవచ్చు

స్వారింగొని సింహం

బారాననలందున్

7వ ఛందమైన ఉష్ణిక్‌లో పాదమున కేడక్షరములుంటాయి. ఇందు నుండి 128 వృత్తాలు పుట్టాయి

ఉదా : మధుమతి వృత్తము - I I I I I I U - న + న + గ

మధురిపుడనినన్ - ప్రతిపాదంలోనూ న + న + గ

మధురపు ననగల్ గణాలను గమనించవచ్చు

మధురుములగుచున్

మధుమతి నమరున్



BRAOU

భుజంగేశ పర్యంక పూర్ణాను రాగున్ - ప్రతి పాదంలో య గణాలు
భుజంగ ప్రయాతాఖ్య బూరించు చోటన్ - 8వ అక్షరం యతి కావడాన్ని గమనించవచ్చు

13వ ఛందమైన అతి జగతీ ఛందంలో పాదానికి 13 అక్షరాలుంటాయి 8వ అక్షరం యతి స్థానం.

ఉదా : మత్తమయూరము

U U U U U I I U U I U U

భోజాధీ, శుండంచు, బ్రభూతాత్మకుడం, చున్

భ్రాజిష్ణుండంచున్ యతి బాగొ గిరి సంజ్ఞన్. ఇందులో మ, త య, స, గ గణాలుంటాయి 8వ అక్షరం యతి.

14వ ఛందమైన శక్వరీలో పాదానికి 14 అక్షరాలుంటాయి. 8వ అక్షరం యతి

ఉదా : వసంత తిలక - ఇందులో త, భ, జ. జ గ, గ గణాలుంటాయి.

U U I, U I I, I U I U I U, U

గౌరీ నితాంత జపకారణ నామధేయున్

దూరీకృత ప్రణత దుష్కృయ నంబుజాక్షున్

15వ ఛందమైన అతిశక్వరీలో పాదానికి పదిహేను అక్షరాలుంటాయి. 9వ అక్షరం యతి

మణిగణ నికరము న, న, న, న, స గణాలు - కనకపు వలు వలుక రకట, కములున్

16వ ఛందమైన యష్టిలో 16 అక్షరాలుంటాయి. 10వ అక్షరం యతి

ఉదా : పంచచామర వృత్తము జ, ర, జ, ర, జ, గ - గణములు

జరేఫలున్ జరే ఫలున్ జసంయుతంబులై తగన్

గురూప రిస్థితిం బొసంగి గుంఫనం బెలర్ప గా

I U I, U I U, I U I U I U, I U I, U

17వ ఛందం అత్యష్టి ఇందులో పదిహేడు అక్షరాలుంటాయి

ఉదా : శిఖరిణి వృత్తం. య, మ, న, స, భ వ యతి 13వ అక్షరం

గజేంద్రా పధ్వంసిన్ ముదిర సదృశుం కంజ నయనున్

భజింతుం దాతృర్యం బున ననినచో భాస్కర యతి

I U U, U U U, I I I, I I U, U I I, I I

ఇదే ఛందంలో మందా క్రాంతమన్న వృత్తం ఉంది. ఇందులో మ, భ, వ, త, త, గ , అన్నవి గణాలు 11వ అక్షరం యతి.

చెందెంబాదాంబుజ రజముచే స్త్రీత్వ మారాతికింజే

యందెంజాపం బిరుతునుకలై యద్భుతం బావహిల్లన్

U U U, U I I, I I U, U U I, U I U U

18. వ ఛందం ధృతి. ఇందులో 18 అక్షరాలుంటాయి

ఉదా : మత్తకోకిల అన్నవృత్తం. రసజజభర గణాలు. యతి 11వ అక్షరము

ఒక్కచేత సుదర్శనంబును నొక్క చేతను శంఖమున్

ఒక్క చేత పయోరుహంబును నొక్క చేత గదందగన్



BRAOU

గోప నికరముల నేలిక వానిన్ గోవృష దనుజుల నడచిన వానిన్
గోపికలను భ్రమయించిన వానిన్ గుబ్జకు విలసన మొసగిన వానిన్
U I I, I I I, I U I, I U U, U I I, I I I, I I I, I I U, U

26 ఉత్కృతి ఛందం ఇందులో 26 అక్షరాలుంటాయి

ఉదా : మంగళ మహశ్రీ వృత్తము భ, జ, స, న, భ, జ, స, న, గ గ
యతి - 17, 19 అక్షరాలు
చిత్తముల జాపులను జిత్తజుని తండ్రివయి చెందిగజదంతి యతులొందన్
నృత్తముల తోడ తరుణీమణుల గానరుచు లింపుగను మంగళ మహశ్రీ
U I I, I U I, I I U, I I I, U I I, I U I, I I U, I I I, U U

26 కంటే ఎక్కువ ఉన్నవి ఉద్ధుర మాలా వృత్తాలు

ఇవన్నీ సంస్కృత సంప్రదాయం నుంచీ తెలుగులో వచ్చినవి. ఈ ఛందాలనుండే అనేక రకాల వృత్తాలు పుట్టాయి. అవి కొన్ని కోట్లు అయ్యాయి. ప్రతి ఛందంలోనూ భిన్నమైన వృత్తాలుంటాయి. వాటికి భిన్న గణాలు, యతులు ఉంటాయి. ఉండడానికి అనేక వృత్తాలున్నా ప్రయోగాల్లో కనిపించేవి మాత్రం రెండు వందలకు మించవు. ప్రయోగాల్లో ఎక్కువగా కనిపించేవే ప్రసిద్ధ వృత్తాలయ్యాయి. వాటినే అనేకులు అనుసరించడం కూడా కనిపిస్తుంది. ఇప్పుడు కొన్ని ప్రసిద్ధ వృత్తాలను చూద్దాం.

**అభ్యాసం - 2**

వృత్తముల మాతృకల విధానాన్ని వివరించండి

BRAOU

## 18.5 కొన్ని ప్రసిద్ధ వృత్తములు

ఇరవై ఆరు ఛందాలలో పుట్టిన కోట్ల వృత్తాలలో కొన్ని ప్రసిద్ధమైనవని ముందే చెప్పుకున్నాం. ప్రసిద్ధమైన వృత్తాలను కొన్ని జంటలుగా కూడా చెప్పవచ్చు. శార్దూలమత్తేభాలు. మత్తకోకిల తరలములు, స్రగ్ధరా మహాస్రగ్ధరలు, మానినీ కవిరాజవిరాజితాలు జంట వృత్తాలనవచ్చు. జంట వృత్తాలుగా నిర్ణయించడానికి అవకాశం కలిగించేఆయా వృత్తాలగణాలే. శార్దూలంలోని పాదంలో మొదటి గురువును రెండు లఘువులు చేస్తే మత్తేభం అవుతుంది. మత్తేభంలోని మొదటి రెండు లఘువులను ఒక గురువు చేస్తే శార్దూలమవుతుంది

**1. చంపకమాల :** సుప్రసిద్ధ పద్యాలలో (వృత్తాలలో) చంపకమాల ఒకటి . ప్రతి పాదంలోనూ న, జ, భ, జ, జ జ ర అన్న గణాలుంటాయి 21 అక్షరాలు ప్రతి పాదానికీ ఉంటాయి. ప్రాస నియమం ఉంది. యతి మైత్రి 1 - 11 అక్షరానికి చెల్లుతుంది. ప్రాసయతి చెల్లదు

నజ భజజల్ జరేఫలంబెనంగి దిశాయతి తోడగూడినన్

కొలిచెం బ్రోత్సాహ వృత్తిం గుతలగగనముల్ గూడ రెండం ఘ్రులందా
బరి బా తాళంబు చేరం బ నిచె గ డమకై బాపురే వామనుం డై
I I U, U U I, U U I, I I I, I I U, U I U, U I U, U

9. మానినీ : ప్రతి పాదంలోనూ 7 భగణములు ( భ, భ, భ, భ, భ, భ, భ ) ఒక 'గ' గణాలుంటాయి. 1 - 7 - 13 - 19 అక్షరాలకు యతి. ప్రాసనియతి ఉంది ప్రాసయతి చెల్లదు.

క్రొన్నెల పువ్వును గోఅల పాగయు గూర్చిన గెంజడ గోవునకున్
వన్నె యొ నర్చిన వాహిని యాతని వామ ప దంబున వ్రాలెన నన్
U I I, U I I, U I I, U I I, U I I, U I I, U I I, U

10. కవిరాజవిరాజితము : 1 - 8 - 14 - 20 అక్షరాలకు యతి. న, జ,. జ, జ, జ, జ, వ అన్న గణాలు ప్రతి పాదంలోనూ ఉంటాయి. ప్రాస నియమం ఉంది. ప్రాస యతి చెల్లదు.

కమల దళంబుల కైవడి జెన్నగు కన్నులు జారుముఖ ప్రభలున్
సమధి క వృత్త కుచంబు లు నొప్పగ శైల రసర్తు విశాల యతిన్
I I I, I U I, I U I, I U I, I U I, I U I, I U I, I U

11. భుజంగ ప్రయాతము : భుజంగ ప్రయాతంలో ప్రతి పాదంలో 4 యగణాలుంటాయి. ప్రత్యేకంగా నాలుగు 'య' గణాలుండడం విశేషం. యతి ఎనిమిదవ అక్షరం. ప్రాసనియతి ఉంది 12 అక్షరాలు ప్రతిపాదంలో ఉంటాయి.

జగద్గీతకీర్తి భుజంగ ప్రయాతం
బగున్రే చనాయ ద్వయ ద్వం ద్వ మైనన్
I U U, I U U, I U U, I U U

12. పంచచామరము : ప్రతిపాదంలో 16 అక్షరాలుంటాయి. జ, ర, జ, ర, జ, గ అన్న గణాలుంటాయి. పదవ అక్షరం యతి. ప్రాస నియతి ఉంది.

జరల్ జరల్ జగంబుగూడ సన్నుతిన్ రచింపగా
బరాజి తాం ధ రవీర పంచబా మరం బ గున్
I U I U I U I U I U I U I U I U

13. మాలినీవృత్తము : ప్రతి పాదంల్లోనూ న, న, మ, య, య, అన్న గణాలుంటాయి. యతి తొమ్మిదవ అక్షరము 15 అక్షరాలు ప్రతి పాదంలోనూ ఉంటాయి. ప్రాసనియతి ఉంది.

న, న, మ, య, య యుతంబై నాగ విశ్రాంతమై యి
ట్లను ప మ గు ణ మాలి న్యా హ్వయంబ య్యె ధాత్రిన్
I I I, I I I, U U U, I U U, I U U

14. మందాక్రాంత వృత్తము : ప్రతి పాదంలోనూ మ, భ, న, త, త, గ, గ అన్న గణాలుంటాయి. 11 వ అక్షరం యతి 17 అక్షరాలున్న పాదం ఇది. ప్రాస నియమం ఉంది

కాంతా కాంతా మభన తతగా కాంతి సంక్రాంతి మందా
క్రాంతం బయ్యెన్ విరతి దశమా క్రాంతి విశ్రాంత మైనన్
U U U, U I I, I I I, U U I, U U I, U U



BRAOU

అర్థసమవృత్తాలు ఒకే ఛందస్సులో పుట్టినవైతే స్వస్థానార్థ సమవృత్తాలని అంటారు. వీటిలో అన్ని పాదాలలోనూ అక్షరసంఖ్య సమంగా ఉంటుంది. వేరే వేరే ఛందస్సుల్లో పుట్టిన వృత్తములతో అర్థసమ వృత్తము నిర్మిస్తే పరస్థాన అర్థసమవృత్తమంటారు. వీటిలో భిన్న ఛందో జాతులు వాడితే అక్షర సంఖ్య భిన్నంగా ఉంటుంది. అయితే మరీ ఎక్కువగా తేడా ఉండదు.

నాలుగు పాదాలలో వేరే వేరే వృత్త గణాలలో సమముగాక, అర్థ సమముగాక పద్య రచన చేయాలి. ఒక పాదము ఒక పద్య లక్షణము మిగిలిన మూడు పాదాలు మరొక పద్య లక్షణముతో వృత్తము నిర్మిస్తే విషమవృత్తం అవుతుంది. నాలుగు భిన్న వృత్తములు భిన్న ఛందోజాతములతో కూడా రాయవచ్చును. దీనిని సర్వపరస్థాన విషమ వృత్తమంటారు.

2. చతుష్పాద వ్యవస్థలో అక్షర సంఖ్య, త్ర్యక్షరగణ నిర్మితములైన పద్యాలను వృత్తమని అంటారు. ఒక పాద లక్షణము మిగతా మూడు పాదాలలోనూ వర్తించడం వలన నాలుగు పాదాలతో భావము సంపూర్ణాన్వితి అవడం వలన వృత్తమని పేరు ఏర్పడింది. అక్షరగణ నిబద్ధములైన సంస్కృత ఛందో జాతముల వృత్తములు. పాదానికి ఒకే అక్షరం ఉన్న వృత్తం మొదలుకొని ఇరవై ఆరు అక్షరాలు గల వృత్తం వరకు పద్యాలు నిర్దిష్టమై ఉన్నాయి. పాదానికి ఒకే అక్షరం ఉన్న వృత్తాలు రెండు ఉంటాయి. రెండు అక్షరాల వృత్తాలు నాలుగుంటాయి. మూడక్షరాల వృత్తాలు ఎనిమిది, నాలుగు అక్షరాల వృత్తాలు 16 ఉంటాయి. ఇలా రెండింతలు అవుతూఉంటాయి. ఇలా 26 అక్షరాల వృత్తాల వరకు ఉన్నాయి. వీటిలో మొత్తం వృత్తిలో సంఖ్య ( 13, 42, 17, 726) పదమూడు కోట్ల నలభై రెండు లక్షల పదిహేడు వేల ఏడ వందల ఇరవై ఆరు వృత్తాలవుతాయి.
ఉదా : ఒకటి రెండు ఛందాలను చూడండి
మొదటి ఛందానికి 'ఉక్త' అని పేరు. ఇందులో రెండు వృత్తాలుంటాయి. ఒక అక్షరము ఒక పాదంగా 4 పాదాల వృత్తము. ఇందులోని రెండు వృత్తాలలో ఒకటి గురువుతో మరొకటి లఘువుతో పుడతాయి

| | |
|---|---|
| ఒకటవ ఛందంలో | U - 4 పాదాలలో గురువుతో ఒక వృత్తం |
| | I - 4 పాదాలలో లఘువుతో ఒక వృత్తం |

ఇలాగే రెండవ ఛందం

దీనికి అత్యుక్త అని పేరు పాదమునకు రెండు అక్షరాల చొప్పున 4 వృత్తాలు పుడతాయి

| | |
|---|---|
| U U | ఈ క్రమంలో ఉంటాయి అంటే అన్ని పాదాల్లో గురువున్నది ఒక వృత్తం |
| I U | అలాగే లఘువు గురువున్నది ఒక వృత్తం గురువు లగువున్నది ఒక వృత్తం |
| U I | వీటికిభిన్నమైన పేర్లుంటాయి. |
| I I | |

అక్షరాలు పెరిగే కొలది గురువు లఘువులు పెరుగుతూ గురువు లఘువులు వరుసల కూర్చిచే (వచ్చినవి రాకుండా) వృత్తాలు ఏర్పడుతాయి.

BRAOU

## 19.2 యతి ప్రాసలు - పరిచయం

"ఆద్యోవళిః ద్వితీయో వర్ణః ప్రాసోత్ర పాదపాదేషు" పాదపు తొలి వర్ణము యతి అని రెండవ వర్ణము ప్రాస అని ఆంధ్ర శబ్ద చింతామణి చెబుతున్నది. పాదం మధ్య ఒకానొక నిర్దిష్ట స్థలంలో పాదాద్యక్షరాన్ని నిబంధించడం యతి. ప్రాస అన్ని పాదాల్లో ద్వితీయాక్షరంగా ఉంటుంది. యతిలో అచ్చుకు హల్లుకూ ప్రాధాన్యం ఉంటుంది. యతిలో మిత్రాక్షరాలనూ ఉపయోగించ వచ్చు మొదటి పాదంలో ప్రాస పూర్వ స్థానంలో గురువో లఘువో ఉపయోగించితే తరువాతి మూడు పాదాల్లోనూ మొదటి పాదం నియమాన్నే పాటించాలి. హల్లుకు మాత్రమే ప్రాధాన్యం తొలిపాదంలో రెండవ అక్షరం ఏదో అదే తరువాత పాదాల్లోనూ ప్రయోగించటం ప్రాస చెల్లించడం.

ప్రాసను పాదంలో అది ఉండే స్థానాన్ని బట్టి దాన్ని ఆది ప్రాస, అంత్య ప్రాస అంటారు. యతి స్థానంలో ప్రాసకు ఉపయోగించడాన్ని ప్రాసయతి అంటారు. పాద ప్రథమాక్షరం ద్వితీయాక్షరం యతి ప్రాసలు. యతి స్థానం తర్వాత ప్రాస స్థానంలో అక్షరాన్ని ఇక్కడ కూడా ప్రయోగించడాన్ని ప్రాస యతి అని అంటారు. యతి తెలుగులో అన్ని పద్యాలకు (జాతులు, ఉపజాతులు) సర్వ సామాన్య నియమం. ప్రాస తెలుగులో వృత్త జాతి పద్యాలకు మాత్రమే తప్పనిసరి. ఉపజాతులలో కాదు. యతి అక్షరం ప్రతిపాదానికి మారవచ్చు. సీస పాదములో, ప్రాసాక్షరము పాద నియమం లేని ద్విపద, త్రిపద, చౌపద, షట్పద, వంటి వానిలో గాని చతుష్పాదవ్యవస్థ గల వృత్తాల్లోగానీ అధిక పాదాలు వ్రాసే మాలికల్లో గానీ మారదు.

### 19.2.1 యతి స్వరూపం - స్వభావం

యమ్ ధాతువుకు 'తి' ప్రత్యయం చేరడం వలన వచ్చిందే 'యతి' అన్న పదం. యతి అంటే విచ్ఛేదము. "నియతః పద విచ్ఛేదః యతరిత్యభి సంజ్ఞితః" అని భరతుడు నాట్యశాస్త్రంలో పేర్కొన్నాడు. పద్య పాదము చదువుతున్నప్పుడు విశ్రాంతి కొరకు నియతమైన స్థానంలో పదవిచ్ఛేదము యతి. 'యతిర్విచ్ఛేద సంజ్ఞికా' అని మరొక నిర్వచనం. యతి నియమం తెలుగుకు ప్రాచీన కాలంనుండే పాటలలో సహజంగా ఉండింది. విచ్ఛేదకమంటే పదం విరిగి (ఆగి) పోవటం. 'యతి' అన్న మాటకు నియమనము అన్న అర్థం కూడా ఉంది. ప్రత్యేక స్థానంలో పదమును నియమించుట అనగా పూర్తి చేయుట అన్న ఉద్దేశంలో ఛందశ్శాస్త్రంలో విరామమనే దానికి పర్యాయపదమైంది.

౧౦.

**పాదాంత విశ్రాంతి**

యతి పాద మధ్యంలోనే గాక పాదాంతంలో విచ్ఛేద రూప యతి పాటించడం సంస్కృతంలో ఉంది. ఇది పాద మధ్యలో కన్నా తప్పనిసరి నియమం పాదాంతంలో విశ్రాంతి ఉంటుంది.

తప స్స్వాధ్యాయ నిరతం
తపస్వీ వాగ్విదాం వరమ్
నారదం పరివప్రచ్ఛ
వాల్మీకి ర్ముని పుంగవమ్

ఇందులో పాదాంత విచ్ఛేదం గమనించవచ్చు. పాద సమాప్తి దీని ద్వారా తెలుస్తుంది. తెలుగులో ఇది చాలావరకు దేశి ఛందస్సులలో తప్ప సంస్కృత వృత్తాలలో దాదాపుగా పాటింపబడలేదు.

BRAOU

ఈ గ్రంథాల్లో వడి, వళి అన్న మాటలను గమనించవచ్చు వడు అంటే మార్గము అని అర్థం వడి అన్న మాటకు తెలుగులో వేగమని అర్థం గూడా ఉన్నది. మార్గము అన్న అర్థాన్ని చెప్పిన గిడుగు సీతాపతిగారు "మొదటి భాగము యొక్క ప్రథమాక్షరముతో (అనగా పాదాద్యక్షరముతో) రెండవ భాగము మొదటి అక్షరము మైత్రి గలదిగా ఉండవలెనన్న విషయము ఆచారమై ఉన్నది. రెండవ భాగంలోని మొదటి అక్షరానికి మైత్రి వల్ల ఒక మార్గం ఏర్పడుతున్నది. అందువల్ల వారు మార్గమన్న అర్థాన్ని భావించినారు. ఇదే మాటకు వేగమన్న అర్థాన్ని ఊహించిన కోవెల సంపత్కుమారాచార్య పాదమందలి పూర్వోత్తరార్థములు విరామము ననుసరించి విడిపోయినపుడు ప్రథమార్థము నుండి ద్వితీయార్థమునకు విడివడుతనము కలుగకుండునట్లుగా వేగమును సాధించుటకు గాను తిరిగి ప్రథమార్థాద్యక్షరమునే ఉపయోగించుట జరిగినది. వడి (వేగము) సాధించుటకు తిరిగి ఉపయోగింపబడుచు వేగమును సూచించుచున్నది. కావున పాద ప్రథమాక్షరమునకు వడియన్న పేరు కలిగినదని భావించవచ్చును" అన్నారు. వ్యాకరణ నియమానుసారం, ళ, డ లకు అభేద దృష్టిలో 'వళి' యన్న పేరు కూడా వాడుకలోకి వచ్చినది.



BRAOU

1) యతి స్థానం - వృత్తాలలో అక్షరానువృత్తి, దేశిపద్యాల్లో గణానువర్తి
2) గణానువర్తి జాతి ఉపజాతి అని రెండు విధాలు
3) జాతులు విచ్ఛేద్యత కలిగిన అక్షరానువృత్తి కేవల, సదృశాక్షర అనువృత్తి అని రెండు విధాలు
4) ఉపజాతులలో యతి ప్రాసయతి
5) యతి విచ్ఛ్యేత కల సదృశాక్షరం, కేవల సదృశాక్షరం
6) ప్రాసయతి విచ్ఛ్యేత కల సదృశాక్షరం. కేవల సదృశాక్షరం

## 19.2.2 ప్రాస స్వరూపం - స్వభావం

'ద్వితీయోవర్ణః ప్రాసః" అంటే ప్రతిపాదంలో రెండవ అక్షరం - ప్రాస. పద్యంలో ఎన్ని పాదాలుంటే అన్నింటే రెండవ అక్షరం ఒకే విధంగా ఉండాలి. ప్రాసలో హల్లు మైత్రి మాత్రమే ప్రధానం. అచ్చుమైత్రి నియతు కాదు. యతి 

కల్గిస్తుంది. యతి ఎక్కడెక్కడ పాటించాలన్న నియమాలను, పింగళుని ఛందస్సూత్ర వ్యాఖ్యలో హలాయుధుడు యత్యుపదోదేశోపనిషత్తు' లో నుంచి కొన్ని శ్లోకాలు ఉదహరించాడు.

యతి స్సర్వత్ర పాదాంతే శ్లోకార్థేమ విశేషతః
సముద్రాది పదాంతేచ వ్యక్తా వ్యక్త విభక్తికే
క్వచిత్తు పదమధ్యేపి సముద్రాదౌ యతిర్భవేత్
యది పూర్వాపరాభాగౌ నస్యాతామేకవర్ణకౌ
పూర్వాంత వత్స్వరస్సంధౌ క్వచిదేవ పరాదివత్
ద్రష్టవ్యో యతి చింతాయాం యణాదేశః పదాదివత్

ఈ శ్లోకాలవలన యతి లయను అనుసరించటానికే గాక స్పష్టత కొరకు కూడా ఎక్కెడెక్కడ ఉపయోగించాలో చెబుతున్నట్టు తెలుస్తుంది. శ్లోకార్థేతు విశేషతః' అనటం వలన తర్వాత చెప్పిన స్థానాల కన్నా ముఖ్యంగా శ్లోకార్థంలో ఉండాలని తెలుస్తున్నది. 'స్పష్టత' యతి యొక్క ప్రయోజనంగా ఈ శ్లోకాలవలన తెలుస్తుంది.

తెలుగులో శబ్ద స్వరూప నిర్ణయం చేయడంలో ఉపయోగపడేవి యతి ప్రాసలు. తెలుగులోని యత్యక్షరము సరూపాక్షరము కనుక ఈ విచ్ఛేద సౌందర్యమునకు బదులు అనుప్రాస సౌందర్యం కలుగునని కొందరు భావించారు. కాని దండి చెప్పినట్లు 'నాతి దూరాంతరశ్రుతిం' అని చెప్పినట్లు దూరము కానపుడు శబ్దాలంకార శోభ పొందును. ఈ సదృశాక్షరమునకు విచ్ఛేదము తోడైనపుడు సౌందర్య ప్రయోజనము ద్విగుణీకృతమగును.

నీళ్ళలోన మొసలి నిగిడిఏనుగుపట్టు
బయట కుక్క చేత భంగపడును

అన్న చోట నీ - ని, బ - భ లకు యతి మైత్రి సౌందర్యా పాదకమే.

నుతజల పూరితంబులగు నూతులు నూఱిటి కంటె సూ నృత
వ్రత ! యొక బావి మేలు - ఈ పద్యంలో 'త' ప్రాసాక్షరం 'త' ప్రాసవల్ల రెండవ పాదంలోకి

ప్రవేశి-చినట్లు తెలుస్తుంది.

యతి, ప్రాసల స్థానములో వాడిన పదముల వలన ఆ పదముల సుస్వరూపము వ్యాకరణ శాస్త్ర, శబ్ద చరిత్రలకు ఉపయోగపడతాయి. ఎందుకంటే అవి మార్చడం అసాధ్యము. కారణము అవి మార్చిన యతి ప్రాసలు భంగమవుతాయి. శబ్ద సాధుత్వమును యతి, ప్రాస స్థానంలోఉండే శబ్దాన్ని బట్టి నిర్ధారణ చేయవచ్చు. శబ్ద స్వరూప నిర్ణయానికి యతి ప్రాసలు ప్రబల ప్రమాణసాధనాలు. తెలుగులో శబ్దాల నిర్ణయం చేసేటప్పుడు యతి ప్రాసస్థల స్థిత ప్రయోగములనే ఆధారంగా ప్రమాణంగా ఇప్పటికీ గ్రహిస్తున్నారు. తెలుగు వ్యాకరణాలు కూడా యతి ప్రాస స్థలప్రయుక్త శబ్ద రూపములనే శాసిస్తున్నాయి. లఘురేఫ, (ర) శకట రేఫ (ఱ) సార్థబిందుక శబ్ద నిర్ధారణమునకు యతి ప్రాస స్థానాలే ప్రధానాధారములనుట విద్వాంసులకు తెలిసినదే

వళి, ప్రాసలు లేకపోయినా సంస్కృత భాషా శబ్ద స్వరూపమును వేద కాలమునుండి నేటికీ ఎక్కువ చక్కగా నిర్ణయింపవచ్చును అని కొందరు భావిస్తారు. సంస్కృతంలో పాణినీయాదుల వంటి వ్యాకర్తల చేత, వేద వేదాంగాది సమస్త వాఙ్మయము శ్రుతులగుట చేత కర్ణాకర్ణిగా మారకుండా నిలచి ఉంది. తెలుగు వాఙ్మయము సంస్కృత సాహిత్యంలాగా శ్రుతిపరంపరగా అధ్యాపన అధ్యయనాలతో రాలేదు. పూర్వమున్న, నేడున్న, రాబోవు గ్రంథాల్లో వళి ప్రాసలు శబ్ద సాధుత్వానికి తోడ్పడతాయి. నిఘంటువులకు కూడా ఇవే ప్రమాణాలు. సంస్కృతము మారని భాష. తెలుగు మార్పుకు లోనవుతున్న భాష కావడం చేత, అనేక మాండలికాలుండటం చేత భాషా వ్యవహారంలోనూ, శబ్ద సాధుత్వ నిర్ణయంలోనూ వళి ప్రాసలు ఉపయోగపడతాయి.

BRAOU

సరయతులు, ఎక్కటివడి వంటి తొలినాళ్ళ ప్రాథమికమైన యతి మైత్రి నియమాలు తరువాత విస్తృతమైనాయి. ప్రాథమిక దశలో యతికి అదే అక్షరము వాడి, తర్వాతి కాలంలో దానికి మైత్రి గల మరో వర్ణం వాడటం వెసులుబాటు ఫలితంగా చెప్పవచ్చు.

పొన్న చెట్టు వెనుక పొడిచెనే సూరీడు - తొలిదశగా ఉదహరించినచో

పొన్న చెట్టు వెనుక పుట్టేనే సూరీడు - తర్వాతి దశలో వచ్చిన మార్పు పొ.పొ. నుండి పొ.పు. అన్న వెసులుబాట యతిలో పుట్టినది అంటే యతిలో కాలక్రమంలో వచ్చిన వెసులు బాటు అని ఈ ఉదాహరణలు చెబుతున్నాయి. జానపదగేయ సంప్రదాయంలో పాటలోని అంశం మారకుండా పదముల మార్పిడి కూడా సహజమై అక్షరముల మైత్రికి ఎన్నో వెసులుబాట్లు కల్పించి ఉంటుంది. ఇలా ధ్వని సామ్య, వర్ణోత్పత్తిస్థాన సామ్యమనే కారణంగా ఇవి విస్తరించాయి.

పైన పేర్కొన్న గ్రంథ కర్తలు చెప్పిన యతులు స్వరయతులు, వ్యంజనయతులు, ఉభయయతులు అని మూడు విధాలు. అయితే కొందరు లక్షణ కర్తలు యతులను ఈ క్రింది విధంగా విభజించారు.

1) స్వరజలు, వర్గజలు, ఇతరేతర వర్గజలు, ఏకతరజలు - విన్నకోటపెద్దన

2) స్వరయతులు - వర్గయతులు - సరసయతులు - సంయుక్తయతులు - ప్రత్యేకయతులు - అనంతుడు

3) స్వరయతులు - వ్యంజనయతులు - ఉభయయతులు - ప్రాసయతులు - అప్పకవి

అప్పకవి చేసిన విభాగములే అన్ని యతి భేదాలను సమన్వయ పరుస్తున్నది.

BRAOU

యతులు సంఖ్య పెరగడానికి అక్షరమైత్రి కూడా కారణమే. వర్ణోత్పత్తి స్థానములు సంస్కృత వ్యాకరణాలు చెప్పిన తీరులో ఈ మైత్రి వర్ణముల సంఖ్య పండితుల చేతిలో పెరుగటానికి దోహదపడింది.

వర్ణోత్పత్తి స్థానాలు

| | | |
|---|---|---|
| కంఠము | - | అ, క, ఖ, గ, ఘ, హ, ః (విసర్గ) |
| తాలువు | - | ఇ, చ, ఛ, జ, ఝ, య, శ |
| మూర్ధము | - | ఋ, ట, ఠ, డ, ఢ, ర, ష |
| దంతములు | - | ఌ, త, థ, ద, ధ, ల, స |
| ఓష్ఠ్యములు | - | ఉ, ప, ఫ, బ, భ ఉపధ్మానీయము |
| నాసిక | - | ఙ, ఞ, ణ, న, మ |
| కంఠ + తాలువు | - | ఏ, ఐ |
| కంఠ + ఉష్ఠ్య | - | ఓ, ఔ |
| దంత్య + ఓష్ఠ్య | - | వ |

జిహ్వామూలము - జిహ్వామూలీయం.

ఈవిధంగా ఆయా వర్ణాల ఉత్పత్తి స్థానాన్ని సంస్కృతం నిర్దేశించింది. వ్యవహారంలో ఆయాస్థానముల సమానత్వాన్ని బట్టి ఆయా వర్ణములు మరొక వర్ణములుగా మారుటకు వీలు కలదని స్పష్టమవుతుంది. కవర్గలోని కభగఘులు కంఠ్యాలు కనుక వీటికి మైత్రి చెల్లించటం తప్పుగాదని పండితులు భావించి ప్రయోగించారు. తదనంతర లాక్షణికులు తమ లక్షణాలతో వీటికి ఒక విధిని ఏర్పరచారు.

వర్గ నాల్గక్షరాల సమత్వం, ఏ, ఐ లు అకారంతో, ఏ వర్గతో వకారం, చ, శలకు ఏకస్థానీయత వంటి సమత్వాలను పైన చూపిన క్రమంలో గమనించవచ్చు. ఈ దృష్టితో చూస్తే, యతికొక అక్షర సమానత్వము అధికముగా వర్ణోత్పత్తి స్థానములను బట్టియే ఏర్పడినదని తలపవచ్చును. అయితే యతి నిర్దేశం పూర్తిగా ఇదొక్క అంశం అధారంగానే జరిగిందని భావించకూడదు.

అనుప్రాసము (7) అంత్య ప్రాసము. అప్పకవి చెప్పిన ఏడు రకాలివి. రేచన చతుష్ప్రాసం చెప్పలేదు. విన్నకోట పెద్దన కూడా చెప్పలేదు. అనంతుడు సుకర ప్రాసం చెప్పలేదు. చిత్రకవి పెద్దన కూడా చెప్పలేదు. అనంతుడు చెప్పిన దానిని కూడ అప్పకవి కలుపుటచే ఏడయినవి. కస్తూరి రంగకవి అనుప్రాసను చెప్పక తిరిగి షడ్విధ ప్రాస సంప్రదాయమునే అవలంబించినాడు. విడిగా లాటాను ప్రాసమును పేర్కొనినాడు. దీని వలన షడ్విధ ప్రాసలన్న సంప్రదాయం స్థిరంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ప్రాసల సంఖ్య - వివిధ లక్షణ కర్తలు

| | | | |
|---|---|---|---|
| 1) | కావ్యాలంకార చూడామణి | - | 1 |
| 2) | అనంతుని ఛందము | - | 12 |
| 3) | లక్షణసార సంగ్రహము | - | 12 |
| 4) | అప్పకవీయము | - | 17 |
| 5) | ఆనంద రంగ రాట్ఛందము | - | 12 |

ఇక్కడ కూడా యతి భేదాలవలె ప్రాస భేదాలను ఎక్కువగా చెప్పినవాడు అప్పకవియే. మిగతా నలుగురు సంఖ్య విషయంలో ఒకే విధంగా ఉన్నా కొంత భేదం ఉంది. అప్పకవి ఎవరూ చెప్పని కొత్త భేదాన్ని చెప్పాడు.

యతిలో ఊత ఉంటుంది. ఊతకు పదాదిలోని అచ్చు కారణము అచ్చుల వల్ల మైత్రి వర్ణము కూడా ఎక్కువై యతి భేదములు ఎక్కువైనవి. (చూ, అ, య, హ, ల కు యతి మైత్రి) పాద ద్వితీయాక్షరం ప్రాస కాబట్టి ఉనికి లేదు. యతి (ప్రథమాక్షరం) హ్రస్వము లేదా లఘువైనపుడు ద్వితీయాక్షరము (ప్రాస) మీద ఊనిక ఉండవచ్చు. కాని తెలుగులో మొదటి గణం వగణం, జగణం ఉండటం తక్కువ. కాబట్టి ప్రాసలో ఊనిక లేదు. అందువల్ల దీని కొరకు ప్రాస పూర్వాక్షరము లఘువైతే నాలుగు పాదాల్లో లఘువే, గురువైతే నాలుగు పాదాల్లో గురువే ఉంచాలనే ప్రాస పూర్వాక్షర నిర్ణయము చేసినారు. దీనిని ప్రాస యతికి, ఆది ప్రాస, మధ్య ప్రాస, అంత్య ప్రాసలకు వర్తింపచేశారు. ప్రాస హల్ ప్రధానం. అచ్ మైత్రి లేకున్నా ఇబ్బంది లేదు. రెండు అచ్చుల మధ్య గల హల్సముదాయము ప్రాస. అచ్చులతో ప్రాసాక్షరము కూర్చలేము. కాని ఒకటి రెండు పద్యాల్లో అచ్చు ప్రాసలతో ఉన్నవి.

అ ఆ లైఔలకు మరి

ఇ ఈ లు ఋకార సహితమె ఏలకునౌ

ఉ ఊ ల్దమలో నొడబడి

ఒ ఓ లకు వళ్లగున్ నయోన్నత చరితా  ఇది కవి జనాశ్రయం లోని పద్యం ఇది ప్రత్యేక పరిస్థితులలో రాయబడ్డదే. అచ్చు ప్రాసలో గల మరొక పద్యం ఉంది.

ఆ ఋషి పుత్రుడు గట్టిన

చీరలు మృదులములు నవ్యశిష్టములు మనో (ఆదిపర్వం నన్నయ్య 3-104) ఇక్కడి తొలి పాదపు ప్రాసలోని అచ్చును ధ్వని సామ్యముచే నన్నయ హల్లుగానే భావించాడు. నన్నయ హృదయమును గుర్తుపట్టి చిన్నయ సూరి బాల వ్యాకరణంలో పదాద్యంబులు ఋలు వర్ణంబులు రల తుల్యంబులని సూత్రీకరించినాడు. ఈవిధమైన నియమం కేవలం 'ఋ' కార విషయంగానే కవులు స్వీకరించారు.

యతి వలె మిత్రాక్షరమును అంగీకరించక అదే హల్లుతో, అవే సంయుక్తాక్షరములతో ఉండవలసిన ప్రాస నియమం సైతము మిత్రాక్షరములను ధ్వని సామ్యము గల అక్షరములను తదనంతర కాలంలో అంగీకరించినది. ద ధ లు, భిన్న వర్ణాలే ఐనా ధ్వని సామ్యం చే ప్రాసకు అంగీకరించబడి "కాదనకిట్టిపాట యపకారము తక్షకుడే కవిప్రసంగ బోధన చేసే వంటి పద్యాల్లో కనిపిస్తుంది. ప్రాస భేదాల పేరుతో భిన్న వర్ణాలకు గల మైత్రిని వాటి క్రమాభివృద్ధిని 12 భేదములతో అప్పకవి వివరించాడు.

కవిజనాశ్రయం నుంచీ ఆనందరంగ రాట్ఛందము వరకున్న ఐదు గ్రంథాల్లో 54 ప్రాసలు చెప్పబడ్డాయి. 

BRAOU

ఇదే విధంగా ఇ - ఈ, ఇ - ఎ, ఇ - ఏ వంటి వానిని గుర్తించవచ్చు.
ఇదే పద్ధతిలో ఉ - ఊ, ఉ - ఒ, ఊ - ఓ వంటి వానిని గుర్తించవచ్చు.

2) స్వరప్రధానవడి - యతి స్థానంలో స్వరసంధి గతమైన అక్షరము ఉన్నపుడు సంధి విడదీసి పర పదాద్యచ్చునకే యతి చెప్పుకోవలెను. దేవాలయం అనే పదంలో 'వా' యతి స్థానంలో ఉంటే ఇక్కడ సంధి విడదీసి (దేవ + ఆలయం) పరపదాది అచ్చైన ఆలయములోని 'ఆ' కు యతి చెప్పవలెను.

అతులగుణ ధామ భాను వంశాబ్ధి సోమ (వంశ + అబ్ధి) అయితే ఇటువంటి సందర్భంలో స్వరమైత్రి ఉన్న అక్షరాలనే గ్రహించాలి.

3) లుప్త విసర్గక స్వరవడి - సంస్కృత సమాసంలోని విసర్గాంతపద్యానికి అకారాది పదానికి మధ్యగల సంధికి సంబంధించిన యతి ఇది. తొలి పదం చివరః (విసర్గ), పరపదం మొదట అ (ః+అ) ఉన్నప్పుడు 'అ' స్థానంలో ఓ ఆదేశంగా వస్తుంది. (తమః + అర్క = తమో ర్క)

ఉదా : అంబుద శ్యామ తనకింక రోషహ మనగ (కిరికరః + అహం)
యామినీ చర గర్వ తమోర్క యనగ (తమః + అర్క)

కింకరోహం, తమోర్క మొ॥ లైన చోట్ల సంధి గతమైన 'అ' కారానికి పాదాద్యక్షర మైన అకారానికి యతి చెల్లింది.

4) ఋవళి - ఋకారమునకు విడిగా గాని, హల్లుతో గూడినపుడుగాని ర, రె, రే లనే అక్షరాలతో మైత్రి చెల్లుతుంది. ఋ - కృ - శృ- బృ వంటి వాటితో రి, రే, రె, రే అనే అక్షరాలకు మైత్రి చెల్లుతుంది.
ఉదా: ఋత్విజుండని విచారించి పూజించితే

కృతి ఖేచర కులలలామ రిపు జన భీమా

5) ఋత్వ సంబంధవళి - హల్లులో ఉన్న ఋ (వట్రు సుడి - ృ) అంటే కృ - బృ - శృ - ధృ - వంటి వానికి ఇ, ఈ, ఋ, ఎ, ఏ లతో మైత్రి. అదే విధంగా ఇ, ఈ, ఋ, ఎ, ఏ లు కల య, హలతో కూడా వట్రుసుడికి మైత్రి చెల్లుతుంది.

ఉదా :- ఐన తనూభవుండు - ప్రుషదశ్వసుతునేసె
ఋభునదీసుతుండు - కృష్ణునేసె
ఏమి చెప్పనగును - దృఢ శక్తి శల్యుండు
హీన బలుని చేసి - వృష్ణి కులుని

6) ఋత్వసామ్యవళి - అన్ని హల్లులను (పరస్పరం మైత్రి లేనివి కూడా ) (వృ - కృ) ఋత్వము ఉన్నపుడు పరస్పరము యతి మైత్రి ఉండును.

ఉ:- వృష్టి వంశాబ్ధి సోముడై - పృథివి బుట్టి
మృతుని గావించె కంసుని - కృష్ణుడునగ
గృహసమ్మార్జ నమో జలాహరణమో శృంగార పల్యంకికా
వహనంబో

7) వృద్ధివళి - వృద్ధి సంధిలోని అక్షరము యతి స్థలములో ఉన్నపుడు 'ఆదేశము' వచ్చిన వృద్ధి స్వరమునకు గాని (ఐ, ఔ) పర పదాద్యచ్చునకు గాని ( ఏ - ఓ ) హాటి, వాటి మిత్రాక్షరములతో సంధి చేయవచ్చును. సంస్కృతంలో అకారానికి ఏ ఓ లు పరమైతే ఐ, ఔ లు వరుసగా ఆదేశముగా వస్తాయి. దీనిని వృద్ధిసంధి అంటారు.
లోక + ఏక = లోకైక

BRAOU

3) బిందుయతి : అయా వర్గాల్లోని ( క, చ, ట, త, ప ) తొలి నాలుగు అక్షరాలు బిందు పూర్వకమైనపుడు ఆయా వర్గాల అనునాసికాక్షరాలతో యతి చెల్లుతాయి. బిందు వంటే నిండు సున్న (అనుస్వారం) దీనికి అనుస్వార యతి అను మరో పేరు.

1) ంక, ంఖ, ంగ, ంఘ = ఙ = వీటికి యతిమైత్రి చెల్లుతుంది
2) ంచ, ంఛ, ంజ, ంఝ = ఞ = అనుస్వారయుక్తంగా ఆయావర్గంలోని
3) ంట, ంఠ, ండ, ంఢ, = ణ = తొలి నాలుగు అక్షరాలుంటేనే
4) ంత, ంథ, ంద, ంధ, = న = అనునాసికంతో యతిమైత్రి
5) ంప, ంఫ, ంబ, ంభ = మ = చెల్లుతుంది

4) అనుస్వార సంబంధయతి : బిందు పూర్వక ట వర్గంలోని తొలి నాలుగు అక్షరాలు (ంట, ంఠ, ండ, ంఢ), బిందు పూర్వకమైన తవర్గలోని తొలినాలుగు అక్షరాలతో (ంత, ంథ, ంద, ంధ ) యతి చెల్లడం. దీన్ని అనుస్వార సంబంధయతి అంటారు.

చంద్రాలన్ పండు, నొకప్పుడుందరు గందింటం బాడియున్ బంటయున్ ఈ పద్యంలో 'ద' బిందు పూర్వక టకారానికి యతి మైత్రి కుదిరింది.

5) అనునాసికాక్షరయతి : ట వర్గలోని తొలినాలుగు వర్ణాలు బిందు పూర్వకములైనపుడు 'న' కారానికి అట్లాగే, త వర్గం లోని తొలినాలుగు వర్ణాలు బిందు పూర్వకములయినపుడు 'ణ' కారానికి యతి చెల్లుతాయి.

ఉదా॥ మను సంతతి మండన భం
డన నిర్జిత కార్త వీర్య నరనాయనకం
డన పంక్తి స్యందన నం
దన చందన చక్రవారణ లసత్కీర్తి

BRAOU

6) తద్భవ వ్యాజయతి :- జ్ఞ కారం తద్భవాల్లో నకారంగా మారుతూ ఉంటుంది. జ్ఞ కారం ఈవిధంగా నకారంగా మారటం నెపంగా చెప్పబడిన యతిని తద్భవ వ్యాజయతి అంటారు.

ఉదా॥ జ్ఞాని చేతో2ంబుజాత శోణ కరయనంగ
జ్ఞాతి విద్వేషి నృపనాశన కరయనంగ

7) విశేషయతి :- జ్ఞ కారానికి క, ఖ, గ, ఘ లకు నిజానికి యతి చెల్లవు కానీ ఇట్లాంటి యతి చెల్లింపు తిక్కన గారిలో కనిపిస్తుంది. అసాధారణ మైన ఈ ప్రయోగాన్ని ప్రమాణీకరించడం కోసం ఈ తీరును విశేష యతి పేర అప్పకవి ఒక యతి భేదంగా పరిగణించాడు.

ఉదా: జ్ఞానము కేవల కృప న
జ్ఞానికి నుపదేశ విధి బ్రకాశము సేయన్

8) ము విభక్తి యతి :- తెలుగులో 'ము' అనేది ప్రథమా విభక్తి ప్రత్యయాలలో (డు, ము, వు, లు) ఒకటి. ఈ ప్రథమా విభక్తి ముకారానికి ఉత్వం, ఓత్వం, గల ప, ఫ, బ, భ ( పు, పూ, పొ, పో) లకు యతి చెల్లుతుంది. 'ము' కారం విభక్తి కాబట్టి 'ము' విభక్తి యతి. 'ము' విభక్తి పూర్వ రూపం బు, ంబు, మ్ము అని మార్పు చెందింది. యతుల పరిగణనంలో ఇక్కడ భాషా పరిణామం ఆధారమైంది.

ఎట్టి విశేష కులంబున
బుట్టిన న సద్వివేకములు గలిగినదా

వంటివి) ఇట్లాంటి చోట ఏ హల్లుకు యతి చెల్లించవలసి ఉంటుందనే సందేహం కలుగుతుంది. ఆ సందేహం తీర్చేందుకు ఈ యతి చెప్పబడింది. సంయుక్తంలోని ఏ హల్లుకైనా యతి చెల్లించవచ్చు.

ఉదా:- శ్రీ యన గౌరి నా బరను (చ)ల్వకు చిత్తము పల్లవింప - ఇక్కడ పాదాదిలో సంయుక్తాక్షరం ఆ తర్వాత యతి స్థానంలో సంయుక్తాక్షరం లోని 'శ' కారానికి యతి చెల్లించబడింది.

పాదాదిలో సంయుక్తాక్షరం లేకపోయినా యతి స్థానంలో సంయుక్తాక్షరం ఆధారంగా యతి చెల్లించవచ్చు.

కొలదుల్ మీరిన నారసింహ ఖగరాట్కో డాశ్వ శాఖామృగం

ఒకటి కంటే ఎక్కువ చోట్ల యతి స్థానాలున్న స్రగ్ధర వంటి పద్యాల్లో తొలిసారిగా సంయుక్తంలోని ఏ హల్లుకు యతి చెల్లిస్తామో తరువాత అంతటా అదే హల్లుకు యతి చెల్లించవలసి ఉంటుంది.

శ్రీ లీలా గాఢ కాంతి స్మిత వదనరుచి ప్రీతు నాగేంద్రకేతున్ (శకారానికే యతి చెల్లించబడింది)

16) భిన్నయతి : తెలుగులో ధరించు - ధరియించు, చలించు - చలియించు వంటి ఉభయ రూపాలు గలవి కొన్ని ఉన్నాయి. 'ఇంచు' అనే ప్రత్యయం చివర చేరడం వలన (చల + ఇంచు = చలించు) వంటి ఏర్పడుతున్నాయి. ఇట్లాంటి రూపాంతరాలున్న చోట అంటే చలించు అని ఉన్నపుడు 'లి' కే యతి చెల్లించాలి. అంతే తప్ప చలించుటలో యికే యతి చెల్లించాలి. ఇకారానికి యతి చెల్లించరాదు

చిత్తజుడల్లి తూపు మొన చేసిన చేయగ నిమ్ము పై ధ్వజం

బెత్తిననెత్తనిమ్ము వచియించెదగల్గిన మాట చక్కగా

(ధ్వజంబు + ఎత్తిన) = వచియించెద లోని 'యి' కారానికి యతి చెల్లింది.

17) ప్రత్యేకయతి : అవి అది అనే పదాలకు జరిగే సంధి వికల్పం

ఉదా:- చేతి + అది = చేతిది చేతియది నా + అది = నాది, నా యది మొదలైన ఉభయ రూపాలున్నపుడు సంధి జరిగిన రూపంలోని 'తి' అనే దానికే యతి చెల్లించవలసి ఉంటుంది. కాని లోపించిన అకారానికి చెల్లించకూడదు

అరయ శార్ఙంబు హరి చేతి యది యనంగ

దివ్య చాపంబు శూలి చేతిది యనంగ

18) వికల్పయతి : అను నాసిక సంధిలో పూర్వపదాంత హల్లుకు వికల్పంగా ఆదేశమయిన అను నాసికాక్షరానికి యతి చెల్లిస్తే అది వికల్పయతి

వాక్ + మూర్తి = వాగ్ + మూర్తి = వాఙ్మూర్తి, వాగ్మూర్తి

వాక్ + మయం = వాఙ్మయం - వాగ్మయం - ఇట్లా రెండు రూపాలు. వికల్ప రూపానికి యతి చెల్లించినపుడు వికల్పయతి.

19) అంత్యోష్మ సంధియతి : హల్లు అక్షరాలయిన క్, చ్, ట్, త్, ప్ అనే వాటికి సంధిలో హ కారం పరమైనపుడు ఆయా వర్గాల నాల్గవ అక్షరాలు ఆదేశమవుతాయి. వాక్ + హరి, వాగ్ + హరి - వాఘ్ + హరి, వాగ్ఘరి, ఈవిధమైన సంధి రూపంలో గకారానికి కాక 'మ' కారానికి యతి చెల్లించ వచ్చును.

కైరవ కామధుగ్ఘర వాహ కలికుందా

హైరణ్య గర్భ వాగ్ఘరి స బృంద

20) అభేదయతి : సంస్కృతంలో వ- బ, ల - డ, ల - ళ, ళ - ఢ, లకు అభేదం చెప్పబడింది. అందువల్ల వీటికి వీటితో యతి చెల్లించవచ్చును.

BRAOU

ఉదా:- 1) నగినగి మేనియున్ విను జనార్ధన యెన్నడు బొంకుబల

2) త్యగణిత నిర్మలాత్మకా

యరుచిర తాభ్ర మంజిన జనార్ధన కైటభదైత్య మర్దనా. తొలి ఉదాహరణలో హల్లుకు యతి చెల్లింది. రెండవ ఉదాహరణలో అచ్చుకు యతి చెల్లింది. (జన+అర్ధన )

4) **దేశ్య నిత్య సమాసయతి** : రూపఱు + రూపు + అఱు, పెంపఱు. పెంపు + అఱు వంటి దేశీయ పద బంధాలు దేశ్యనిత్య సమాసాలుగా భావించబడతాయి. ఇట్లాంటి సందర్భాల్లో హల్లుకు, అచ్చుకూ యతి చెల్లవచ్చు.

చి / చ్చఱపిడుగున్ వడిందొలుగు చాడ్పున నంబర వీధి నుగ్రమై

చె / చ్చఱముని వర్గ వాహనుడవై చనుదెమ్మను మంత దీరెడున్

తొలిపాదంలో హల్లుకు, మలిపాదంలో అచ్చుకు యతి చెల్లించారు తిక్కన

5) **నామాఖండయతి** : అమ్మ, అప్ప, అయ్య వంటివి వ్యక్తి నామాల చివర తెలుగులో చేరటం సాధారణ విషయం. సీత + అమ్మ, సీతమ్మ రామ + అయ్య = రామయ్య, వంటివి. ఇట్లాంటి సందర్భాల్లో హల్లుకూ అచ్చుకూ యతి చెల్లవచ్చు. అమ్మ అయ్య వంటివి నామాల (పేర్లలో) విడదీయరానిగా ఉంటాయి. ఇదే నామఖండయతి. నామము అఖండంగా ఉండడం.

మహి నయోధ్యరాజు రామయ్య యనగ - హల్లుయతి

అతని పట్టపు దేవి సీతమ్మ యనగ - అచ్చుయతి

6) **పరరూపయతి** :- శక + అంధు = శకాంధు అని సవర్ణ దీర్ఘ సంధి కావాలి. కానీ శకం ద్వాదిషు పరరూపం వాచ్యం అన్న సూత్రం చేత పరరూపసంధి ప్రకారం 'శకంధు' వవుతుంది. పరరూపసంధి అంటే ఉత్తర పదాద్యచ్చును బట్టి సంధి జరగడం. (తెలుగులోనివి దాదాపు పరరూప సంధులే) సంస్కృతంలో పరరూప సంధి జరిగినపుడు హల్లుకు, అచ్చుకు యతి చెల్లుతుంది.

BRAOU

7) **పంచమీ విభక్తియతి** :- తెలుగు పదాల చివర పంచమీ విభక్తి ప్రత్యయం. కన్నన్ ( కు + అన్నన్) చేరినపుడు క కారానికీ అకారానికీ యతి చేయవచ్చు. కన్నన్ కంటెన్ చేరడం ద్వారా సోమునికన్నన్, సోమునికంటెన్ వంటి పదాలు ఏర్పడతాయి.

కం నిన్ను చెఱగొన్న హైహయు

కన్నన్ దోర్వీర్యమెక్కుడగు భార్గవు లీ - అచ్చులకు యతి

లన్నిర్జించిన రాముని

కన్నన్ శూరుండు ముజ్జగంబుల గలడే - హల్లులకుయతి

8) **విభాగయతి** : పరిమాణార్ధకమైన ఏసి అనేది పదం చివర చేరినపుడు గంపెడు + ఏసి = గంపడేసి (మాడేసి) ఏసి లోని 'ఏ' కే కాక హల్లుకు కూడా యతి చెల్లించవచ్చు. ఒక వస్తురాశి నుండి 'ఏసి' అనేది విభజిస్తున్నది కాబట్టి ఇది విభాగయతి.

ఉదా :-

ఉ / పేంద్రుడిచ్చు గంపడేసి యనగ

9) **నిత్యయతి** : ఉల్లాసం, ఉజ్జ్వలం, సచ్చిత్ వంటివి సంస్కృతంలో నిత్యసంధులు (ఉత్+ లాసం, ఉత్ + జ్వలం, సత్ + చిత్ వంటివి) ఇట్లాంటి సందర్భాల్లో ఆదేశాలుగా వచ్చిన హల్లులే గాక పూర్వ పదాంతంలో ఉండిన హల్లుకు 'త్' కు కూడా యతి చెల్లించవచ్చు. నిత్య సంధిని బట్టి వచ్చింది కాబట్టి నిత్య యతి.

వే, శలంతాంతాయుధ సంగరంబునకును ల్లాసము కల్పించు (ఉ + లాసంబు) గా దానిలో

విస్ఫుర ల్లీలన్ నివ్వరిముంటి చందమునవెంతే పచ్చనైసూక్ష్మమై

(విస్ఫురత్ + లీలన్) తకారానికి

పద్య పాదంలోని తొలి అచ్చు మలి అచ్చులనడుమ ఉండేహల్లు లేదా హల్సముదాయం ప్రాస. అదిని బ్రహ్మ అని పద్యం మొదలైనపుడు 'అ' పాదంలోని తొలి అచ్చు. దకారంమీది ఇకారం రెండవ అచ్చు. ఈ రెండింటి నడిమి హల్లు 'ద' కారం ఇది ప్రాసాక్షరం. ఈ అంశాల నేపథ్యంగా ప్రాసనియమాలను గుర్తించవలసి ఉంటుంది.

1) తొలి పాదంలోని ప్రాసాక్షరమే పద్యంలోని మిగిలిన మూడు పాదాల్లోనూ ప్రాసాక్షరంగా ప్రయోగించబడవలసి ఉంటుంది.

2) ప్రాసాక్షరం తొలిపాదంలో బిందు పూర్వకం లేదా అర్థబిందు పూర్వకం ద్విత్వం / సంయుక్తం అయితే తరువాతి పాదాల్లోనూ అట్లాగే ఉండవలసి ఉంటుంది.

3) ప్రాస ప్రయోగంలో ప్రాసాక్షరం మీది అచ్చుకు ప్రాధాన్యం ఉండదు. అంటే అన్ని పాదాల్లోని ప్రాసాక్షరాల మీద ఒకే విధమైన లేదా అచ్ మైత్రిగల అచ్చు ఉండనక్కర లేదు. మారవచ్చు.

శ్రీరాముల - - - -
ఆరూఢిగ - - - -
ధారాళ - - - - -
నోరూరగ - - - - -- ఇక్కడ అచ్చులు మారినాయి. తప్ప ప్రాసగా హల్లు మారలేదు.

4) ప్రాసకు పూర్వాక్షరం తొలిపాదంలో గురువైతే మిగిలిన పాదాల్లోనూ గురువే. లఘువుంటే లఘువే ఉండడం తప్పనిసరి.

సంస్కృతంలో తెలుగువంటి ప్రాసనియమం లేదు. అనుప్రాస ఒకటి ఉంది. కాని అది శబ్దాలంకారం. తెలుగులో ప్రాస శబ్దాలంకారం కాదు. ఒకనియతి. తెలుగులో వృత్తాలకు జాతులకు ప్రాస నియతంగా ఉంటుంది. నిజానికి ప్రాసలో భేదాలు ఉండే అవకాశం లేదు. కానీ వర్ణోచ్చారణ, సామ్యాదులు కవి ప్రయోగాలను బట్టి లాక్షణికులు ప్రాస భేదాలను కొన్నింటిని గుర్తించారు. అందరి కన్నా ఎక్కువ గుర్తించినవాడు అప్పకవి. ఆయన పదిహేడు ప్రాస భేదాలను గుర్తించాడు. వీటిలో ప్రాస నియమాలు, భేదాలు ఉన్నాయి.

1. అర్థబిందు ప్రాసము : ప్రాసాక్షరం అర్థ బిందు పూర్వకమయితే అంతటా (మిగిలిన మూడు పాదాల్లోను) అర్థ బిందు పూర్వకంగానే ఉండటం అర్థ బిందు ప్రాస.

ఉదా :- వీఁక బంక్తిముఖుని దాఁకి కోసల వల్ల
భుఁడు బలాసురాంత కుఁడు సెలంగ

ప్రాసాక్షరం అర్థ బిందు పూర్వకం

2. పూర్ణ బిందు ప్రాసము : ప్రాసాక్షరం పూర్ణబిందు పూర్వకమైతే అంతటా పూర్ణ బిందు పూర్వకంగా ఉండటమే పూర్ణబిందు ప్రాస.

ఉదా :- పొందింపవలయునెల్లెడ
బృందావనచారి పూర్ణబిందు ప్రాసం
బిందీ వరాక్షి భీష్మక
నందన జే కొనియె నంద నందనుడనగన్

ఇక్కడ సర్వత్రా పూర్ణబిందు పూర్వక దకారం ప్రాసగా గమనించవచ్చు. నిజానికి ఆ రెండూ ప్రాస నియమాలే తప్ప ప్రాస భేదాలు కావు

BRAOU

నొక్కి పలక్కుండా తేల్చి పలుకుతాం. అందువల్ల ప్రాస చెల్లింపులో ఇట్లాంటి వాటికి ఇట్లాంటి వాటినే చెల్లించవలసి ఉంటుంది. తప్ప విగ్రహము - విద్రుచు అన్నట్లు ప్రయోగించరాదు.

ఉదా :- విద్రిచె వినతాత్మజుడు దిక్కు లద్రువనగ

8. వికల్ప ప్రాసము : అనునాసికాక్షరాలు పరమైనపుడు పొల్లులైన కచటతపలకు వరుసగా ఙ, ఞ, ణ, న, మ అనే అనునాసికలు వికల్పంగా ఆదేశమవుతాయి. ఇది జశ్త్వసంధి తరువాత ఈ ఆదేశాలు వస్తాయి జరుగుతుంది.

ఉదా:- ప్రాక్ + నగము

ప్రాగ్ + నగము

ప్రాఙ్ + నగము మొ- ప్రాఙ్నగము - పాగ్నగము అని రెండు రూపాలు.

ప్రాఙ్నగంబుపై రవిదోచె నగ్నివోలె

ప్రాఙ్ముఖుండై నుతించెనీ వాగ్మియనగ వికల్ప సంధికి సంబంధించిన ప్రాసకాబట్టి వికల్ప ప్రాస అయింది.

9. ఉభయప్రాసము : పాణినీయ సూత్రాలను బట్టి ప్ర () అన వి () సమ వంటిచోట్ల న, సలకు ణ, షలు ఆదేశమవుతాయి. అప్పుడు ప్రాణ, విషమ మొదలగు రూపాలేర్పడుతాయి. ఇట్లాంటి సందర్భాల్లో ఆదేశంగా వచ్చిన 'ణ' కారానికి సహజ 'న' సామ్యాన్నిబట్టి నకారానికి కూడా ప్రాస చెల్లుతుంది.

క్షోణీధురుడెత్తె నేనుగు - ప్రాణయనగ

దానవారాతి వ్రేతలు - ప్రాణయనగ

ఋషకేత ద్విషునకు గి

ల్విష పర్వత వృషున కమృత విషనిధి జామా

త్రిషునకు ఋషి పూజితునకు

విషమాక్షున కింద్ర ముఖ దివిజ పక్షునకున్ - తొలి మూడు పాదాల్లో సహజ 'ష' కారం నాల్గవ పాదంలో ఆదేశంగా వచ్చిన 'ష' కారం.

10. అనునాసిక ప్రాసము : బిందు పూర్వక నకారము ద్విత్వ న (న్న) కారానికి బిందు పూర్వక మకారం (ంమ) ద్విత్వ మకారా(మ్మ) నికే చెల్లటం అనునాసిక ప్రాస.

ఉదా:- మిన్నేఱు పాదమున ధా

తన్నాభిని గుసుమశరు నెదంగాంచినవీ

సాం నిధ్యము దొరకుటకై

సంనుతి సేయుదురు నిన్ను సనకాదులజా

తమ్ములను మల్లికాకుసు

మమ్ముల మరువాది పత్రమాలికలను

భక్తిమ్మర హరుపూజలు

సంముదన సలుపగలుగు సకలార్థంబుల్

తొలి పద్యంలో ద్విత్వ బిందు పూర్వక నకారాలు. మలిపద్యంలో ద్విత్వ బిందు పూర్వక మకారాలకు ప్రాస చెల్లినది. న, మ లు అనునాసికాలు అందువల్ల ఇది అనునాసిక ప్రాస.

11. ప్రాస మైత్రి ప్రాస : ద్విత్వ మకారానికి బిందు పూర్వక బకారానికి (మ్మ - ంబ) ప్రాస చెల్లుతుంది ఇలా చెల్లటాన్ని అప్పకవి ప్రాసమైత్రి ప్రాస అన్నారు.

ఉదా:- కమ్మతావులు వెదజల్లు నంబుజములు

శంబ రారాతి చేతి వాలమ్ములనగ



BRAOU

'వ' సంధి గతంగా సహజ వకారానికి మొదట పాదంలో ప్రాస చెల్లింది. ఇక మధురలోనన్ + కరి అన్నప్పుడు ద్రుత సంధి ప్రకారం 'మధురలోనంగరి' అయింది. ఇక్కడి గకారం సంధి గతంగా వచ్చింది. దీనికి సహజ గకారానికి ప్రాస చెల్లింది. అయితే సంధి గతమయిన దానికీ కాని దానికీ ఉచ్చారణలో గానీ, స్వరూపంలో గానీ తేడా లేదు. ఇది కూడా స్పష్టప్రతిపత్తి కోసమే చెప్పబడినట్లు కనిపిస్తుంది.

## షడ్విధ ప్రాసలు - స్వరూప స్వభావాలు

లాక్షణికులు తెలుగు ఛందస్సుకు చెందిన ప్రాస భేదాలను చెప్పి చివరకు షడ్విధ ప్రాసలు అని ఆరువిధాలైన ప్రాస రూపాలను ప్రదర్శించారు. అనంతుడు వీటిని 'శబ్దాలంకార విశేష రూపములయిన ప్రాసంబులు' అన్నాడు. అప్పకవి 'శబ్దాలంకారంబులగు విశేష ప్రాసంబులు' అన్నాడు. తెలుగు ఛందస్సుకు ప్రాస నియతం. ఇవి అనియతాలు. శబ్దాలంకారాలని ఆలకారికులు చెప్పిన వాటి వంటివి. అయితే ఇవి కేవలం ప్రాసమీద ఆధారపడినవని కాబట్టి విశేషములయినవి సంస్కృత శబ్దాలంకరాలలో ఇవి లేవు.

షడ్విధ ప్రాసలు

1) సుకరప్రాసము 2) దుష్కర ప్రాసము 3) ద్విప్రాసము

4) త్రిప్రాసము 5) చతుష్ప్రాసము 6) అంత్య ప్రాసము

వీటి స్వరూపాన్ని వరుసగా తెలుసుకుందాం.

**1. సుకరప్రాసము :** సులభాక్షరాలతో ప్రాస సుకరప్రాస. ద్విత్వ, సంయుక్తాక్షరాలు, క్లిష్టమైనవి కాకుండా ప్రాసోపయోగంలో ఇబ్బంది కలిగించకుండా చాలా విరివిగా భాషలో ప్రయోగంలో ఉండేవి అని స్థూలంగా చెప్పవచ్చు.

కమలములు నీరుబాసిన
కములాప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
దమ దమ నెలవుల దప్పిన
దమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ !

**2. దుష్కరప్రాసము :** విషమాక్షరాలను ప్రాసలో పెట్టి చెప్పేది దుష్కర ప్రాసము. సుకరప్రాసానికి వ్యతిరేకమైంది. క్లిష్టమైన ద్విత్వ, సంయుక్తాక్షరాలు విసర్గ, పూర్వాక్షరాలు, బిందుపూర్వక యకారం వంటివి ఇబ్బంది కలిగిస్తాయి. ఈ దుష్కరత్వాన్ని అధిగమించడం ప్రౌఢిగా భావించబడుతుంది.

స : కాంతా సమమోషిదు
ర : కృతరతి చిహ్న దుష్కర ప్రాసంబా
వి : కృతమగు నిట్లు సుప్ర
త్స : కుల దీప యనంగ దగుచు మహాత్మా -

ప్రాస స్థానంలో విసర్గ పూర్వక కకారంతో పద్యం నడిపించడం క్లిష్టతరం.

**3. ద్విప్రాసము :** ప్రాసాక్షరంతోబాటు దాని తరువాతి అక్షరాన్ని కూడా గ్రహించి అంటే రెండవ మూడవ అక్షరాలను ప్రాసగా ఉపయోగించడం ద్విప్రాస. రెండక్షరంబులు ప్రాసంబడి చెప్పనది.

అకటా నన్నితడేలిన
నాకటా నచ్చికము లేక యుండగ వచ్చున్
నికటా మృతధారలు మరు
నికటారి మెరుంగు లీతని కటాక్షంబుల్ దీన్నే అనంతుడు మరికొందరు ఛందోకర్తలు ద్వంద్వ ప్రాసమన్నారు.

**4. త్రిప్రాసము :** ద్విప్రాసలో రెండయితే ఇందులో మూడు అక్షరాలు ప్రాస

యాచనక వినుత వనితా

- యతి సంఖ్యతో పోలిస్తే ప్రాసల సంఖ్య ఎక్కువ
- యతి స్థానంలో ప్రాసనుపయోగిస్తే ప్రాసయతి
- పద్యంలోని తొలి పాదంలోని రెండవ అక్షరాన్ని సంకేతిస్తుంది.
- పద్యం తొలిపాదంలోని తొలి అచ్చు మలి అచ్చులనడుమ ఉండే హల్లు లేదా హల్సముదాయం ప్రాస.

## 19.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 40 పంక్తుల్లో జవాబు రాయండి.

1. యతి ప్రాసలు స్వరూప స్వభావాలను వివరించండి.
2. యతి ప్రాసల ప్రయోజనం వివరించండి

II. ఈ కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 20 పంక్తుల్లో జవాబు రాయండి.

1. వ్యంజన యతులను వివరించండి
2. యతి ప్రాసల వికాసాన్ని వివరించండి

### అభ్యాసాలకు జవాబులు

1. తెలుగు పద్యానికి అనువృత్తిని లయను కలిగించడంలో యతి ప్రాసలు ప్రాణ భూతంగా నిలిచాయి. ఒక భావానుగుణమైన లయ సామంజస్యాన్ని ఛందస్సు కలిగిస్తుంది. అందుకు ప్రధానంగా కవికి యతి ప్రాసలు సాధనాలుగా ఉపయోగపడతాయి.

సంస్కృతయలు వలన దీర్ఘ పాదాలున్న వృత్తాలున్న ఉచ్చారణ సౌలభ్యం ఉన్న చిన్న పాద ఖండాలుగా విడిపోతాయి. పరిమితన ఉచ్ఛ్వాస నిశ్వాసాల పరిమితులకు మించి ఉచ్చరించినపుడు ఆయాస పడకుండా ఉండేందుకు ఎక్కువ విశ్రాంతులు ఉపయోగపడతాయి. యతి వలన లయ సాధించబడుతుంది. శ్రుతి సుభగత్వానికి యతి అవసరం.

గేయ వాఙ్మయంలో యతి ఉపయోగం ఎక్కువ. స్పష్టత యతి యొక్క ప్రయోజనము. శబ్ద స్వరూప నిర్ణయం చేయడానికి ఇవి ఉపయోగపడతాయి. యతి ప్రాసల స్థానంలో వాడిన పదాలవలన అపదములకు స్వరూపము యథాతథంగా వ్యాకరణ శాస్త్ర శబ్ద చరిత్రలకు ఉపయోగపడతాయి. శబ్ద సాధుత్వాన్ని నిర్ణయించడంలో ఇవి ఉపయోగపడతాయి. నిఘంటువులకు కూడా యతి ప్రాసల స్థానంలోని శబ్దాలే ఉపయోగపడుతున్నాయి. కాగా తెలుగులో శబ్ద స్వరూప నిర్ణయానికి యతి ప్రాసలకు మించిన సాధనం లేదు.

2. యతులను స్వర, వ్యంజన, ఉభయ యతులు అని లాక్షణకులు విభజించారు. స్వరయతులు ఏడు రకాలు. స్వరం అంటే అచ్చులు. అచ్చులకు సంబంధించిన యతులు కాబట్టి స్వరయతులు. స్వర మైత్రి వళి, స్వర ప్రధాన వడి, లుప్త విసర్గక స్వరవళి, ఋవళి, ఋత్వ సంబంధ వళి, ఋత్వ సామ్య వళి, వృద్ధి వళి అని స్వర యతులు ఏడువిధాలు.

స్వరమైత్రి వళిలో 14 అచ్చులను మూడు వర్గాలుగా విభజించారు.

(1) అ, ఆ, ఐ, ఔ (2) ఇ, ఈ , ఋ , ౠ , ఎ, ఏ ( 3) ఉ ఊ, ఒ , ఓ అని మూడు వర్గాలు. ఈ వర్గాలలోనివి ఏ వర్గానికి ఆ వర్గంగా పరస్పరం మైత్రిని పొందుతాయి.



BRAOU

# భాగం - 20 మాత్రా ఛందోరీతులు

విషయక్రమం


20.0 ఉద్దేశం

20.1 ప్రవేశిక

20.2 మాత్రా ఛందోరీతులు

20.2.1 సంస్కృత మాత్రా ఛందోరీతులు

20.2.2 తెలుగు మాత్రా ఛందోరీతులు

20.2.2.1 జాతులు

20.2.2.2 ఉపజాతులు

అభ్యాసం - 1

అభ్యాసం - 2

20.3 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

20.4 మాదిరి పరీక్షా ప్రశ్నలు

అభ్యాసాలకు జవాబులు


## 20.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తర్వాత మీరు కింది అంశాలను వివరించగలుగుతారు :

- మాత్రా ఛందస్సు
- దేశీ ఛందస్సులైన అక్కర, రగడలు
- గతి నియమాలు పద్ధతులు
- ముత్యాలసరాల లక్షణాలు

BRAOU

## 20.1 ప్రవేశిక

అక్షరాలకు ప్రాధాన్యమున్న ఛందోరీతి వృత్తాల్లో కనిపిస్తుంది. అక్షరాలకు కాకుండా మాత్రలకు ప్రాధాన్య మిచ్చేది మాత్రా ఛందస్సు. మాత్ర అంటే ఒక చిటిక వేసేంత కాలంలో పలుకబడే అక్షరం. దీర్ఘమైతే రెండు చిటికలు వేసేంత కాలంలో పలుకబడేది. ఇక మాత్రా కాలంలో పలుకబడేది లఘువు, ద్విమాత్రాకాలంలో పలుకబడేది గురువు. అక్షర నియమాన్ని అనుసరించి కాకుండా మాత్రల, సంఖ్య ననుసరించి సాగేది మాత్రా పద్యం.

## 20.2 మాత్రా ఛందోరీతులు

వృత్తాలలో వాడబడే అక్షర గణాల విధానాన్ని బట్టి అవి అక్షర ఛందస్సులు అవుతాయి. వాటిలో అక్షరాల గురు లఘు క్రమానికి ప్రాధాన్యం ఉంటుంది. ఒక వృత్తంలోని తొలిపాదంలో మూడవ అక్షరం గురువు అయితే అన్ని పాదాల్లోనూ మూడవ అక్షణ్ గురువే కావలసి ఉంటుంది. వీటిని య, ర, త, భ, జ, స, మ, న వంటి త్ర్యక్ష రగణాలతో కొలుస్తారు. ఆ గణాలలో అక్షర (గురు, లఘు) క్రమం నిర్దిష్టమై ఉంటుంది. కానీ కాల ఖండంలో కొలవబడే జానపద గీతాలలో అక్షరాలకు గాక మాత్రలకు వాటి సమూహానికి ప్రాధాన్యం ఉంటుంది. అంటే 5

కందం, చౌపర, షట్పద వంటివి మాత్రా గణ నిర్మితములే అయినా వాటికి ఆ వ్యవహారం అంతగా రాలేదు. సంస్కృతంలో ఇటువంటి వాటిని వైతాళీయాలని వ్యవహరిస్తారు. తెలుగులో సంస్కృత లక్షణకానుసారం వైతాళీయాల ప్రస్తావన ఉంది కానీ వైతాళీయాలు ప్రయోగాల్లో కనిపించవు.

అప్పకవిని అనుసరించి ఆరు కందములు, ఉత్సాహము మాత్రాగణాలు కలవి.

## 20.2.1 సంస్కృత మాత్రా ఛందోరీతులు

సంస్కృతంలో ముఖ్యమయిన మాత్రా చందస్సులు ఆర్యలు, గీతులు వైతాళీయములు.

'ఆర్య' సంస్కృతంలో బహుళ ప్రచారంలో ఉన్నది. జాతి పద్యం ఇది. జాతి పద్యం అంటే మాత్రా ఛందస్సుకు సంబంధించినదన్నమాట. మౌలికమైన ఆర్యలో కొన్ని చిన్న మార్పుల వల్ల కొన్ని భేదాలేర్పడ్డాయి.







BRAOU

**1) పథ్యార్య :-** ఆర్యా భేదాలన్నింటికి ఇదే మూలం. ఆర్య నాలుగు పాదాల జాతిపద్యం. మొదటి రెండు పాదాల్లో మొత్తం ఏడు చతుర్మాత్రాగణాలు + 1 గురువు. ఈ ఏడింటిలో బేసి గణం (1, 3, 5, 7) గా జగణం (చతుర్మాత్రా గణమే అయినా) ఉపయోగించకూడదు. కానీ ఆరవగణంగా జగణంగానీ, నలంగానీ తప్పక ఉపయోగించాలి. ఉత్తరార్థం కూడా పూర్వార్థం లాగే ఉంటుంది గానీ ఆరవ గణం స్థానంలో (జ, నల స్థానంలో) ఒకే లఘువు ఉంటుంది. ఉత్తరార్థంలో అయిదవ గణం నలమయితే నాల్గవ గణం తర్వాతయతి. అట్లా కాకపోతే పూర్వార్థంలో ఏడవ గణాద్యక్షరమే యతి స్థానం. దీన్నే పథ్యార్య అంటారు.

ఉదా : - ఎప్పుడో చేసిన కర్మం
బెప్పుడో ఘటియి ల్లననుట మృషయగు నో
ఇప్పుడు చేసిన కర్మ
బిప్పుడె ఫలియింప ఋజువిది గో

**2) విపులార్య :-** సంస్కృతంలో పాదాంతయతి నియతం, అంటే పూర్వార్థంలోని రెండు పాదాలు. వీటి చివర పదం విరిగిపోవలసిందే. ఒకే పదం రెండు పాదాల్లో వ్యాపించి ఉండరాదు. అట్లా వ్యాపించి ఉండేట్టు రచించడం విపులార్య. మిగతా అంతా పథ్యార్యాలక్షణమే ఉంటుంది.

**3) చపలార్య :-** పథ్యార్య ఒకటి మూడు పాదాల్లో రెండవ గణంగా 2వ, 4వ పాదాల్లో మొదటి గణంగా జగణాన్ని ప్రయోగిస్తే దాన్ని చపలార్య అంటారు. ఈ జగణాలకు ముందు, తరువాత గూడా ఒక గురువుండవలెను.

ఉదా:- అనణీ వినీల నేత్రాం
తముగ్ధలోచిర్వసారణమ్మందున్
విమలీ కృతాత్మభాన
ప్రమావిభూతిగని రాణించెన్

మాత్రలచే ఏర్పడే గణాలు. వీటికే మాత్రాగణాలని పేరు. ఈ గణాల్లో ఏవైనా ఉండవచ్చు. రెండు పాదాల్లో మొత్తం (3+5) 8 గణాలు, చివరి రెండు పాదాల్లోనూ 8 గణాలే ఉంటాయి. ఆరవ గణం నలం గానీ, జగణం గానీ తప్పక ఉండాలి. సరిపాదాల తుదకు గురువు ఉండాలి. అంటే ఎనిమిదవ గణము గురువుతో అంతమై ఉండాలి. అది సగణమో, గగమో అయి ఉండాలన్నది గమనించాలి. 1, 3, 5, 7 గణాల్లో జగణం ఉండరాదు. బేసి పాదాల్లో యతి ఉండదు. 2, 4, పాదాల్లో ఆ పాదాద్యక్షరములకు మూడవ గణంపై అంటే నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి నిచెల్లించాలి.

ఉదా :

| 1 | 2 | 3 |
|---|---|---|
| భ | నల | భ |
| కం ద ము | త్రిశ ర గ | ణం బు ల |
| U I I | I I I I | U I I |

| 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|
| భ | భ | నల | నల | గా |
| నం ద ము | గా భ జ | స న ల ము | ల ట వ డి | మూ ట న్ |
| U I I | U I I | I I I I | I I I I | U U |

**ఉత్సాహ :-** పాదానికి ఏడు సూర్యగణాలు. చివర నొక గురువు గలది ఉత్సాహ. ఐదవ గణం మొదటి అక్షరం యతి. ఇలా నాలుగు పాదాలు. నగణము హగణము అనే రెండు సూర్యగణాలు (మాత్రా గణాలు). ఈ రెండు కల గలపుగా ఏడు గణాలుంటాయి. కేవలం నగణములతో గానీ కేవలం హగణములతో గానీ వ్రాసిన ఉత్సాహము కాదు. (అది వేరేవృత్తం కావచ్చు)

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| UIUI | UI | UI | UI | UI | III | III | U |
| సాహ | చర్య | పద్మ | మిత్ర | సప్త | కంబు | గురువు | ను |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| UIUI | UI | III | UI | III | III | UI | U |
| త్సాహ | వృత్త | మునకి | చెట్ల | జలజ | దళవి | లోచ | నా |

ద్విపద :- ద్విపదకు ఒక్కొక్క పాదంలో మూడింద్ర గణాల మీద ఒక సూర్య గణముటుంది. తక్కిన పద్యములకు వలె గాక దీనికి పాదములు రెండే ఉంటాయి. మూడవ గణము మొదటి అక్షరము యతి. రెండేసి పాదాలకు ఒక ప్రాస కూర్చవలెను.

| | | | |
|---|---|---|---|
| UI I | III U | II IU | III |
| ఇంద్ర గ | ణములు మూ | డిన గణం | బొకటి |
| | | (మూడు+ఇన) | |

| | | | |
|---|---|---|---|
| U U I | I I I I | I I UI | UI |
| చంద్రాస్య | ద్విపదకు | జను చెప్ప | రేచ |

మొదటి పాదంలో ఇ - ఇ కారాలకు రెండవ పాదంలో చ - జ లకు యతి. పాదం రెండవ అక్షరం ద్ర - ప్రాస.

**తరువోజ :-** ద్విపద రెండు పాదాలు ఒకే పాదమయితే తరువోజ అవుతుంది. అనగా 3 ఇంద్ర గణములు + 1 సూర్యగణము. 3 ఇంద్రగణములు + 1 సూర్యగణము మొత్తం 8 గణాలుంటాయి. రెండేసి గణముల మీద యతులు మూడుచోట్ల ఉంటాయి. ప్రతిపాదంలోనూ పాదంలోని మూడవ గణం మొదటి అక్షరం, ఐదవగణం

BRAOU

ఒక చంద్ర గణము అధికంగా ఉంటుంది.

ఇం + ఇం

ఇం + ఇం

ఇం + ఇం + చం. ఇది పూర్వార్థము. ఇట్లే 3 పాదములు ఉత్తరార్థముగా ఉండును. ప్రాస ఉండును. యతి ఉండదు. యతి లేని తెలుగు పద్యం ఇది ఒక్కటే. మాత్రా సమకగణ నిర్మితమైన ఈ 'పద' ఛందమును అక్షర గణములతో కొలుచుటచే సూర్యంద్ర గణ వ్యవస్థ ఏర్పడిన దనుటకు ఈ పదచ్ఛందస్సు ఆధారం.

U I U   U U I

భృంగినై ఓంకార - ఇం 2

U I I   U I I

శృంగిము శాసన - ఇం. 2

U I I   U I I   U U I I

మింగిత ప్రాభవ మెచ్చించగ - ఇం.2 1 చంద్ర

శరషట్పది, కుసుమషట్పది, భోగ షట్పది, భామినీ షట్పద, పరివర్థిని షట్పద, వార్ధక షట్పద, తల షట్పద, జలషట్పద, విషమషట్పద, ప్రౌఢ షట్పద, వంట భేదములతో కన్నడంలో షట్పద భేదములు విస్తృత ప్రయోగలో ఉన్నాయి. చతురస్ర ఖండ, మిశ్ర సంకీర్ణ గతుల్లో ఇవి నడుస్తాయి.

**అక్కరలు :-**

ఇది అక్షర శబ్ద భవము. కన్నడంలో ఈ ఛందస్సులకు అక్షర అని పేరు. తెలుగులో అక్కరలన్నారు జానపద గీతాలలోవలె ప్రతి గణము నకొకమారుగా విచ్ఛేదము ఉండునని 'పాదే పాదే ప్రతిగణమపి యతిర్లక్ష్యతే సర్వేషాం మక్షరాణాం' అని చెప్పడం వలన ఇవి జానపద గీత జన్యములని తెలియుచున్నది. అక్కరలో చంద్ర గణముల ఉపయోగముండును. (మధ్యాక్కరలో తప్ప) ప్రాచీన శాసన సాహిత్యంలో నన్నయ భారతంలో మధ్యాక్కర మాత్రం కన్పిస్తుంది తప్ప పూర్వసాహిత్యంలో అక్కరల ప్రయోగం కన్పించదు. కన్నడ తెలుగులో ఏక భాషగా ఉన్న కాలం నుండే అక్కర ఛందస్సులుండి ఉంటాయి.

మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర అంతరాక్కర, అల్పాక్కర అని ఇది ఐదు విధాలు. వరుసగా, 7, 6, 5, 4, 3 గణములొక్కదానికి పాద పాదమునకుండును.

| ఒక్కో పాదానికి | సూర్య | ఇంద్ర | చంద్ర | మొత్తముగణములు | యతి |
|---|---|---|---|---|---|
| 1) మహాక్కర | 1 | 5 | 1 | 7 | 4 గ. మీద |
| 2) మదురాక్కర | 1 | 3 | 1 | 5 | 4 గ. మీద |
| 3) అంతారక్కర | 1 | 2 | 1 | 4 | 3వ గణ చివరిఅక్షరం |
| 4) అల్పాక్కర | - | 2 | 1 | 3 | 2 గ. మీద |
| 5) మధ్యాక్కర | 2 ఇంద్ర | +1 సూర్య | + 2 ఇంద్ర | + 1 సూ. | 3 గ. మీద యతి |

**1) మహాక్కర :-** ఒక పాదానికి 1 సూ, గ + 5 ఇంద్ర గణాలు + 1 చంద్రగణము యతి 4 గణముల మీద, ప్రాస నియమం ఉంది. ఇట్లా నాలుగు పాదములు రాస్తే మహక్కర అగును. దీనిని ప్రాచీన తెలుగు కవులు వాడలేదు. ఉదా:- వారి ఙాప్పుండు పంచేంద్ర గణములు పన జారియును గూడి వెలయు చుండ

**2) మధ్యాక్కర :-** మధ్యలోకి విరిచిన సమద్విఖండన లక్షణము కలది గనుక మధ్యాక్కర అనిపేరు. నన్నయ,



BRAOU

ఇక్కడ లేదు. మాత్రా సంఖ్య మాత్రమే ఇక్కడ ప్రధానం. నవవిధ రగడ భేదాలలో హయప్రచార (3 మాత్రలు) మధురగతి ( 4 మాత్రలు) ద్విరదగతి ( 5 మాత్రలు) హరి గతి ( 7 మా) గణాల రగడలు ఏర్పడుతాయి. జానపద గేయాలనుండే స్వీకరించినా తద్భిన్నంగా ఉండడానికి వీటికి అదిప్రాస అంత్య ప్రాసలు నియతం చేశారు. పాదాంత విచ్ఛేదము పాటించబడుతుంది. అంటే మొదటి పాదం చివరి పదం రెండవ పాదంలోకి చొరబడదు. ఇవిగాక 'ఉదాహరణ' కావ్యాలలో కనపడే కళిక, ఉత్కళికలు రగడ భేదములే, తాళ రగడ లేక విషమరగడ (హరిగతికి రెట్టింపు) పేరుతో శ్రీనాథుడు, హంసగతి కళిక ( ఉదాహరణ కావ్యంలో ప్రయుక్తములు) అని చిత్ర కవి పెద్దన, మంజుల రగడ ( ప్రాసలేని మధురగతి రగడ) అని అయ్యలరాజు నారాయణామాత్యుడు ప్రయోగములుచేసినా ప్రసిద్ధంగా రగడలు నవవిధాలే.

రగడలు మాత్రా సమక గణములతో నిర్మించినపుడు గణముల వాడకం విషయంలో స్వేచ్ఛ ఉన్నా, ఎదురు నడకలు గల లగ, జగణములు నిషిద్ధము అంటే లఘువు అపై గురువు ( ఆరోహణక్రమము) కలవి. గతి తప్పించునని ఛందశ్శాస్త్రంలో నిషేధిస్తారు. ఐనా ఒకటి రెండు ప్రయోగాలు ఈ నిషేధాలు పాటించనవి కనిపిస్తాయి.

యతి సమద్విఖండన రూపంలో ఉంటుంది. అంటే పాదములోని మొత్తము గణాలలో సగభాగము పిదప యతి స్థలము ఉంటుంది. రగడలను స్వతంత్ర కావ్యంగా ప్రత్యేకంగా ఏక ఛందస్సులో లఘుకృతులు వ్రాయటం అన్న విధానం శివకవులతో ప్రారంభమైంది. శ్రీనాథుని కాశీఖండంలోని మణికర్ణిక రగడ సుప్రసిద్ధం. ఆయనకాలంనుండి కావ్యాల్లో రగడలు చోటుచేసుకొన్నవి. పింగళి గద్దను లేఖ కొరకు పాడినాడు. (చూ. ప్రభావతీ ప్రద్యుమ్నం)

రగడ అతిప్రాచీనమైన ఛందస్సు. కన్నడంలో కూడా తెలుగులో లాగే దీని లక్షణం, ప్రయోగాలు ఉన్నాయి. ప్రధాన రగడలు 4 మాత్రమే 1. హయప్రచార 2. మధురగతి 3. ద్విరదగతి 4. హరిగతి. వీటి రెట్టింపులో మరి నాలుగు. హయప్రచార రెట్టింపునకు రెట్టింపు మొత్తం 9 వాటి వివరాలు

| రగడ పేరు | గతి | గణాలు | మొత్తం మాత్రలు | నిషిద్ధగణం మాత్రలు |
|---|---|---|---|---|
| 1) హయప్రచార | త్ర్యస్ర | 3 × 4 | 12 | లగ |
| 2) తురగవల్గన | త్ర్యస్ర | 3 × 8 | 24 | లగ |
| 3) విజయమంగళ | త్ర్యస్ర | 3 × 16 | 48 | లగ |
| 4) మధురగతి | చ | 4 × 4 | 16 | జ |
| | | 4 × 8 | 32 | జ |
| 5) హరిగతి | | 5 × 4 | 20 | జల, య |
| | | 5 × 8 | 40 | జల, య |
| | | 7 × 2 | 14 | లగ, జల |
| | | 7 × 4 | 28 | లగ, జల |

మిగిలినవి 7 × 2 అం (3+4) + (3+4) అని

BRAOU

5 మాత్రల ( భల, నగ, సల, ర, త, నలలు) గణములు (జల, యగణం నిషిద్ధం) నాలుగు ఒక పాదానికి కలవు. 2 గణముల మీద (తృతీయ గణాద్యక్షరం) యతి ఆద్యంత్యప్రాసలతో ఖండగతి నడకలు కలది.

**7) విజయభద్రరగడ :** ద్విరద గతికి రెట్టింపు. పాదానికి 8 పంచమాత్రగణాలు, 2 గణముల కొక మారు యతి అంటే 3, 5, 7 గణాద్యక్షరములకు యతి. ఆద్యంత్య ప్రాసలు కలవు.

UIU IIIU IIUI II UI
దారిప్ర క్కనధరా ధరకోణ ఘన శిలా
త్త వితర్ది కాపరి స్తరణర మ్యంబైన

**8) హరిణగతిరగడ :** సప్త మాత్రా గణాలు రెండు పాదాలకు ఉంటాయి. ఒక గణము తర్వాత యతి. ఆద్యంత ప్రాసలు కలవు. సప్త మాత్రా గణమునకు 3 + 4 లేదా 4 + 3 మాత్రల రెండు గణములు వాడవచ్చును. ( లగ, జ గణములు నిషేధం )

3 + 4 3 + 4
విషధి కన్యా వినుత సార్థము
వృషభ గతిలో వెలయు నర్థము

**9) వృషభగతిరగడ :**

3 + 4 3 + 4 3 + 4 3 + 4
కొమ్మ వేగిర మేటికేకొన గోరగోరట విరులు గిల్లను
తమ్మి పువ్వుల మీద జలములు దారదారక యుండజల్లుము

ఇది హరిణగతికి రెట్టింపు సప్తమాత్రాగణములు నాలుగు. 2 గణముల మీద ఆద్యంత్య ప్రాసలు కలవు. ఇవి రెండు మిశ్రగతి నడకలు కలవి.

BRAOU

**కళికోత్కళికలు :-** ఇవి రగడ భేదములే. ఉదాహరణకావ్యము లందు రగడలను, కళిక, ఉత్కళిక లందురు. కళికకు సగము ఉత్కళిక. 8 పాదములు అనగా ఆది ప్రాస గల రెండేసి పాదములు ( ప్రాసాక్షరము మారవచ్చును) నాలుగు జంటలుగా వ్రాయవలయును. కళికలోని గణములకు ఉత్కళికలోనిపాదం సగం ఉంటుంది. నడకలు మాత్రము రెండూ ఒకేలా ఉండాలి పైన చెప్పిన త్రస్రాది గణములే.

కళిక - వెండియు త్రిభువన వినుతిస మేతుడు
మండిత సద్గుణ మహిమో పేతుడు.

ఉత్కళిక - భువనోపకార
భవమోదవీర

కళికలో 4 గణములు. ఉత్కళికలో 2 గణములు పాదానికి ఉంటాయి. ఒకే నడక (చతురస్ర) గలది. ఇవి ఎనిమిదేసి పాదములుండును. గతిని బట్టిపై నవ విధ రగడలలో ఇవి అంతర్భవించును.

## 20.2.2.2 ఉపజాతులు

జాతులలాగే ఉపజాతులు కూడా దేశ్యఛందములే. వీటికి ప్రాస నిర్బంధము లేకపోవడం వలన గేయ ఛందస్సులకు మరింత దగ్గరివిగా సహజమైనవిగా భావింపబడ్డాయి. ప్రాస నిర్బంధము అనంతర పరిణామం ఉపజాతులు కూడా తెలుగు మాత్రాగణాలైన సూర్యేంద్ర గణ నిర్మితాలు. యతి తప్పనిసరి ఇక్కడ ఆది ప్రాస నియతి లేకుండుట వలన ప్రాసయతిని యతి స్థలంలో యతికి బదులుగా వాడుకోవచ్చు. సీసం, ఆటవెలది, తేటగీతి, మంజరీద్విపదలు ఉపజాతులుగా ఛందః కర్తలు చెప్పారు.

3) అక్కలివడి సీసము :- వడి సీసానికి భిన్నమై ప్రత్యేకార్థమునకు ఒక్కొక్క అక్షరము పై గీతి పాదములందు కూడా ప్రత్యేక అర్థమునకు ఒక్కొక్క అక్షరము యతికి వాడవలెను. ప్రాసయతి నిషిద్ధము దీనికే అవకలివడి సీసమని పేరు.

శబ్ద సంస్కారమెచ్చటను జాఱగనీక - శ సమసీసంలోప్రాసయతి చెల్లించము
పదమైత్రి యర్థ సంపదల బొదలు - ప దీనిలో చెల్లించరాదు. అదే తేడా
దలవెల్ల నక్లిష్టతను ప్రదీపితముగా - ద
బునరుక్తి దోషంబు పొందబోక - పు

4) అవకలిప్రాస సీసము :- ప్రాసయతిని నిర్బంధముగా వాడుతూ నాలుగు పాదములలోని ఎనిమిది అర్థముల్లో ఎత్తుగీతి నాలుగు పాదాల్లో మొత్తం12 చోట్ల ప్రాసయతిని వేర్వేరు అక్షరాలతో వాడితే అది అవకలి ప్రాస సీసము. పద్యమంతా ప్రాసయతియే ఉంటుంది.

నిజ మహీ మండల ప్రజప్రీతి బెంచుచు
బర మండలంబుల ధరణి పతులు ప్రాసాక్షరంలో యతి

5) సర్వతః ప్రాస సీసము :- సమసీసంలోనే ప్రతి పాద ప్రత్యర్థముల్లో పైన ఎత్తుగీతి పాదపాదానికి (రెండేసి చోట్ల) ప్రాసయతి ఒకే అక్షరము (24 చోట్ల ఒకే అక్షరం) వాడాలి. సరూపాక్షర యతి ఉండదు.

రామాంఘ్రి భక్తుండు హేమాద్రి ధీరుండు
భూమిజాశోకతమోమిహికుండు
శ్రీమాణ వకలోక సోముండు పుజ్యుండు
భీమ పరాక్రమ శ్రీమహితుడు మకారం
యతి స్థానంలో ప్రాస ప్రతి పాదంలోనూ వాడాలి. అలా వాడటం సర్వతః ప్రాస సీసము.

6) ప్రాస సీసము :- యతి ఉండగనే వృత్తములో వలె ప్రాసాక్షరము సీసపాదములు నాల్గింటిలో ఎత్తుగీత బేసి పాదాలైన 1, 3 ఒకే ప్రాసాక్షరము పెట్టవలెను.

భామిని చే నున్నపట్టు తోరముజూచి
ప్రల్లదంబున ద్రెంచి పారవైచి
యామిని........
భూమి .........
స్వామి ...........
తే. ప్రేముడించు .......
పాముపై ............ ప్రాసాక్షరంగా 'మ' కారం

7) అక్కిలి ప్రాససీసము :- ప్రతి అర్థము నందు గీతి నాలుగు పాదములందు మొత్తం పన్నెండు చోట్ల వృత్తాల్లో లాగా ప్రాస చెల్లించడం

ఉరగ తల్పుని గాని యుల్లంబులో నిల్ప
శరధి తల్పుని గాని సన్నుతింప - ఇలా అర్థపాదంలోనూ
ప్రాసనుపయోగించడం ఉంటుంది.

BRAOU

**ముత్యాల సరము :** మాత్రా ఛందస్సులలో ఆధునిక కవులు రక రకాల ప్రయోగాలు చేసారు. వీటిలో ప్రధానం చెప్పుకోవలసిన ప్రయోగం ముత్యాలసరం. గురజాడ అప్పారావుగారి ప్రయోగం. ఇది ఒక జాతి పార్సీ గజలు యొక్క నడక ముత్యాల సరములో తెచ్చుటకు ప్రయత్నించితినన్నారాయన. కానీ ఆ గజలు ఏదో చెప్పలేదు. దానితో అనంతర పరిశోధకులు పార్సీ గజలు కోసం వెదికే ప్రయత్నం చేసారు. కొందరు పరిశోధకులు దీన్ని జానపద గేయ ఛందస్సులలోనే ఉందని భావించారు.

గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకుని తేటైన మాటల
క్రొత్త పాతల మేలు కలయిక
క్రొమ్మెరుంగులు చిమ్మగా

ఈ గేయ (పాద) పద్యంలో మొదట మూడు పాదాల్లో పద్నాలుగు మాత్రలు, నాల్గవ పాదంలో పన్నెండు మాత్రలు ఉండాలని చెప్పారు గురజాడ. కానీ మాత్రా గణాలను గాని ఎన్నెన్ని మాత్రలకు విరుపులు ఉండాలనో గానీ చెప్పలేదు. నిజానికి గురజాడ చెప్పిన మాత్రా సంఖ్యను మాత్రమే ఆధారంగా చేసుకుంటే ముత్యాలసరానికి ఒక స్పష్టమయిన నడక కుదరదు. అప్పారావు గారు చెప్పిన లక్షణం కన్నా శ్రీశ్రీ (ముత్యాలసరం-ఒకకృషి) చెప్పిన లక్షణం మరింత స్పష్టంగా ఉందని చెప్పాలి.

"ఈ ఛందస్సుకు (ముత్యాలసరం) కు నాలుగు పాదాలు. మొదటి మూడు దీర్ఘపాదాలు ఒక్కొక్క పాదానికి పధ్నాలుగేసి మాత్రలు, నాల్గవది హ్రస్వపాదం దీని స్వరూపంలో చాలా భేదాలున్నాయి. ఏ ముత్యాలసరంలోనైనా దీర్ఘ పాదాలలో దేనినైనా తీసుకుని పరీక్షించినా చాలును.

విరిగి పెరిగితి పెరిగి విరిగితి
III IIII III IIII 3 + 4 + 3 + 4 = 14
కష్ట సుఖముల పార మెరిగితి 3 + 4 + 3 + 4 = 14
UI IIII UI IIII

ఇలా త్రిపుట తాళంలో నడుస్తుంది. ఈ తాళం తప్పితే మాత్రల సంఖ్య సరిపోయినా పాదం నడవదు. ముత్యాలసరం అనగా త్రిపుటలో నడిచే (3 + 4) (3 + 4) మొత్తం పద్నాలుగు మాత్రలు గల పాదాలు మూడున్నూ, నాల్గవది హ్రస్వ పాదం గల గేయం. ఇక చూడవలసింది నాల్గవదైన హ్రస్వ పాదం. ఇందులో సాధారణంగా తొమ్మిది మాత్ర లుంటుంది. సంస్కృత సంప్రదాయాన్ననుసరించి అంత్య లఘువును గురువుగా పాటించి ఎనిమిది మాత్రలు కూడా చేయవచ్చును. ఏదైనా సరే 3 + 4 + 3 + 4 గా విరుగక తప్పదు.

1) తాటివనమున దాగి చంద్రుడు
తాను చెవి యొగ్గన్ 3 + 4 + 2 = 9 (లవణరాజుకల)
UI II UU

2) చెట్ల పళ్ళను విలువలెరుగక
పాద రక్షల మట్టితిన్ 3 + 4 + 3 + 2 = 12 (లంగరెత్తుము)
UI UII UIU

చివరిపాదంలో తక్కువగా, ఎక్కువగా మాత్రలు వాడబడటాన్ని గమనించవచ్చు. నాలుగో పాదంలో కూడా 14 మాత్రలున్న పాదాలు గురజాడ రచించారు. మొదట మూడు పాదాలు మిశ్రగతి (3 + 4 = 7) లో నడవడం గమనించవచ్చు. స్పష్టత లేనిది నాలుగో పాదమే".

BRAOU

రాయప్రోలు - శ్రీ లు పొంగిన జీవ గడ్డయి

..............................

..............................

భక్తి పాడర తమ్ముడా 12 మాత్రలు

| | | |
|---|---|---|
| విశ్వనాథ - | చివురులూ కొమ్మలా చివరా | - 5 + 5 + 4 = |
| కోకిలమ్మపెండ్లి | గుబురులూ గుబురులా చివరా | - 5 + 5 + 4 = |
| | పూవులూ నాలుగూ వైపులా | - 5 + 5 + 4 = |
| | బుగులు కొన్నాయీ | - 3 + 4 + 2 = |

ఇది మిశ్రగతిలో లేదు

ముత్యాల సరంలో యతిప్రాసల నియమంలేదు ఐ అయితే గురుజాడ చాలాచోట్ల మొదటి మూడు పాదాలకు అదిప్రాస నాల్గవ పాదానికి మూడవ పాదం తొలి అక్షరంతో యతిప్రయోగించారు

ఉదా <u>పాట</u> పాడెను చెట్లు ఊగెను

<u>కోటి</u> చెవులను గ్రోలి యలరగ

<u>తాటి</u> వనమున నాగి చంద్రుడు

<u>తా</u>ను చెవి యొగ్గన్

ముత్యాలసరం విషయాన్ని ఈ విధంగా చెప్పవచ్చు.

1) 3 + 4 మాత్రల పంపిణీ మీద తొలి మూడు పాదాలు అదే పంపిణీ మీద 9 నుండి 12 మాత్రలదాకా చివరి పాదం ఉంటుంది.

2) యతి ప్రాసలు ఐచ్ఛికం

3) యతి ప్రాసలను ఉపయోగించినట్లయితే మొదటి మూడు పాదాలకు ఆదిప్రాస, మూడు నాలుగుపాదాల అద్యక్షరాలకుయతి

**అభ్యాసం - 1**

ఆర్యలు గురించి పదివాక్యాలలో పరిచయం చేయండి

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

**అభ్యాసం - 2**

ముత్యాలసరం గురించి పది వాక్యాలలో వివరించండి

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

BRAOU

జగణం ప్రయోగిస్తే దాన్ని చపలార్య అంటారు. చపలార్య లక్షణాన్ని పూర్వార్థంలో మాత్రమే పాటిస్తే దాన్ని ముఖచపలార్య అంటారు. చపలార్యలక్షణాన్ని ఉత్తరార్థంలో పాటిస్తే జఘన చపలార్య అవుతుంది.

2. ముత్యాలసరం గురజాడ అప్పారావు ప్రసిద్ధిలోకి తెచ్చిన మాత్రాఛందోరీతి. ఇది పార్సీగజల్ నుంచి తెచ్చుకున్నది గురజాడ అప్పారావు చెప్పినా దీని మూలాలు జానపద ఛందస్సులో ఉన్నట్లు పరిశోధకులు భావిస్తున్నారు. ఈ ఛందస్సుకు నాలుగు పాదాలు. మొదటి మూడు దీర్ఘ పాదాలు ఒక్కొక్క పాదానికి 14 మాత్రలు. నాలుగవది హ్రస్వపాదం దీని స్వరూపంలో చాలాభేదాలున్నాయి. చివరిదైన నాలుగవ పాదంలో 7 నుంచీ 14 మాత్రల వరకు ఉండవచ్చు. ఇది మిశ్రగతిలో (3+4=7) నడవడం గమనించవచ్చు. మొదటి మూడు పాదాల విషయంలో పెద్దగా ఇబ్బందులు లేకపోయినా చివరి పాదంలోనే స్పష్టత లేకుండా పోయింది. శ్రీశ్రీ ప్రకారం 9 నుంచి 13 మాత్రలు చివరి పాదంలో ఉండవచ్చు. చివరి పాదం విషయంలో అప్పారావుగారే చాలాచోట్ల 7-14 లోపు మాత్రలు వాడారు. ఇందులోయతి ప్రాసల నియమం లేదు. ఇది ఐచ్ఛికం యతి ప్రాసలను ఉపయోగించినట్టయితే మొదటి మూడు పాదాలకు అదిప్రాస మూడు నాలుగు పాదాల అద్యక్షరాలకు యతి కూర్చారు.

BRAOU

## ఖండం - 5 అలంకారాలు

ఈ ఖండంలో మీరు ప్రసిద్ధ అలంకారాల గురించి, అలంకార పరిణామ క్రమాన్ని గురించి అధ్యయనం చేస్తారు.

భాగం-21 ప్రముఖ సంస్కృత తెలుగు ఆలంకారికుల స్థూల పరిచయం
భాగం-22 అలంకార స్వభావం - ప్రయోజనం
భాగం-23 అలంకార పరిణామక్రమం
భాగం-24 ప్రసిద్ధ శబ్దార్థాలంకారాలు
భాగం-25 అలంకారాలు, ప్రతీకలు, భావచిత్రాలు - భేద సామ్యాలు

BRAOU

# భాగం-21 ప్రముఖ సంస్కృత తెలుగు ఆలంకారికుల స్థూల పరిచయం

విషయక్రమం


21.0 ఉద్దేశం

21.1 ప్రవేశిక

21.2 అలంకార శాస్త్ర నిర్వచనం - పరిధి

అభ్యాసం -1

21.3 అలంకార శాస్త్ర వికాసానికి దోహదం చేసిన ప్రముఖ ఆలంకారికులు

21.3.1 భరతుడు

21.3.2 భామహుడు

21.3.3 దండి

21.3.4 వామనుడు

21.3.5 ఆనందవర్ధనుడు

21.3.6 అభినవగుప్తుడు

21.3.7 కుంతకుడు

21.3.8 జగన్నాథుడు

అభ్యాసం - 2

21.4 ముఖ్యవిషయాలను గుర్తుంచుకుందాం

21.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

అభ్యాసాలకు జవాబులు


BRAOU

## 21.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ కింది విషయాలను వివరించగలుగుతారు :

- అలంకారశాస్త్ర పరిధి
- అలంకార శాస్త్రాన్ని సంబోధించే ఇతర వ్యవహారపదాలు
- అలంకార శాస్త్రాన్ని సుసంపన్నం చేసిన ఆలోచనా విధానాలు - తాత్త్విక భావనలు

## 21.1 ప్రవేశిక

సాహిత్య పఠనం వల్ల మనోవికాసం, ఆనందం కలగటం అనుభవంలోనివే. ఈవిధమైన మనోవికాసానికి ఆనందానికి మూలమైన అంశాలు సాహిత్యంలో ఏమున్నాయి? అవి ఎలా వుంటాయి అన్న జిజ్ఞాస నుండి రూపొందింది అలంకారశాస్త్రం. సాహిత్య విద్యార్థులు స్నాతకోత్తర స్థాయి అధ్యయనంలో ఉత్తమ సంస్కారాన్నిఅలవరచుకొనటానికి అలంకారశాస్త్రం చదవటం తప్పనిసరి అవసరం. సాహిత్య అధ్యయన క్రమంలో అనుభవాన్ని అనుభూతిని విశ్లేషించుకొని సాహిత్యం యొక్క విలువను అంచనా వేయటానికి ఇది ఉపకరిస్తుంది. అందువలన అలంకారశాస్త్రం అంటే ఏమిటో అది ఇంకా ఏరకమైన పేర్లతో వ్యవహరించబడుతున్నదో దాని క్రమ వికాసమెటువంటిదో, అలంకార శాస్త్రం ఎన్ని అంశాలను ఆవరించుకొని వున్నదో - ఈ భాగంలో స్థూలంగా పరిచయం చేయటం జరుగుతున్నది.

దండి, వామనుడు, రాజశేఖరుడు తదితరులు కావ్య శాస్త్ర భావనకు పరిపోషించారు. భోజుడు, కుంతకుడు వంటి వారు మాత్రం సాహిత్య శాస్త్ర దృష్టిని కనబరిచారు. ఎవరి మొగ్గు ఎటువైపైనా, ఎవరి దృష్టి ప్రత్యేకత వారిదైనా అయా రచనలు చేసిన వాళ్ళందరూ స్థూలంగా ఆలంకారికులు గానే ప్రస్తావించబడ్డారు. భారతీయ అలంకార శాస్త్రమనే వాడుకే స్థిరపడింది.

భారతీయ అలంకార శాస్త్ర చరిత్ర క్రీస్తు పూర్వం ఒకటి రెండు శతాబ్దులలో ఎప్పుడో ప్రారంభమై క్రీస్తు శకం పదిహేడవ శతాబ్దం వరకు కొనసాగింది. భరతుడి నాట్యశాస్త్రం మొదటి రచనగానూ, జగన్నాథ పండితరాయలు రసగంగాధరం చివరి రచనగాను వున్నాయి. ఈ మధ్యకాలంలో అనేకమంది సాహిత్య శాస్త్ర తత్వవేత్తలు తమ చింతనామార్గాల చేత దీనిని పరిపుష్టం చేశారు.

అలంకార శాస్త్ర చరిత్ర ప్రారంభంలో నాట్యం, నాటకం, కావ్యం కలిసే వున్నాయి. నాట్యశాస్త్రం ఆ ప్రారంభదశకు సంబంధించిన రచన. కావ్య రచనా ప్రయోగాలకు సంబంధించిన సర్వాంశాల విచారణ ఇందులో కనపబడుతుంది. రచనా భాష నుండి ప్రయోగవేదిక వరకు ప్రయోగ పద్ధతులలో సహా అన్ని ఇందులో చర్చకు వచ్చాయి. నాట్య శాస్త్రం క్రీ.పూ. 200 సంవత్సరాల నుండి క్రీ.శ. 200 సంవత్సరాల మధ్య కాలంలో ఎప్పుడో కూర్చబడిన రచనగా భావించబడుతున్నది. ఐదారు శతాబ్దాల నాటికి నాట్యనాటకాలనుండి విడివిడి కావ్యం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకొనటం జరిగింది. కావ్యానికే పరిమితమైన శాస్త్ర గ్రంథాలుగా భామహుని కావ్యాలంకారం, దండి కావ్యాదర్శం వచ్చిన కాలం ఇదే. గణతంత్ర రాజ్యవ్యవస్థ నుండి భౌగోళిక రాజ్య వ్యవస్థ ఏర్పడే కాలానికి నాటకం అదృశ్యమవుతూ కావ్యం ముందుకు వచ్చింది. గణ ప్రజలందరి అభిప్రాయంతో నిమిత్తం వుండి, గణం అభివృద్ధికి తమలో తాము చేసుకొన్న నియమాలను అనుసరించి గణపెద్దకు లోబడి అందరూ అందరికొరకు పనిచేస్తున్న ఆ వ్యవస్థలో అనేకమంది కళాప్రతిభల ప్రదర్శనకు ఆలవాలంగా రూపొందిన నాటకం స్వభావంలోనే సమష్టి ప్రక్రియ. నటులు,రచయితలు, నటులకు సంబంధించిన దుస్తులు. ఆభరణాలు తయారు చేసేవాళ్ళు, శుభ్రం చేసే వాళ్ళు, రంగస్థల నిర్మాణం చేసే వాళ్ళు, దీపాలు ఎత్తే వాళ్ళు - ఇలా అనేక మంది వృత్తి నైపుణ్యాలతో,సేవలతో, కృషితో భాగస్వామ్యంతో సంబంధం వున్న ప్రక్రియ నాటకం. గణతంత్ర రాజ్యం అంతరిస్తూ వ్యక్తి ప్రాధాన్యత గల వంశ పారంపర్యపురాజరిక వ్యవస్థ, ప్రాదేశిక పరిమితి గల రాజ్యంతో రూపొందాక సమిష్టి కళాప్రక్రియ తన ప్రాభవాన్ని, ప్రాధాన్యతను క్రమంగా కోల్పోయింది. ఈ సామాజిక పరివర్తనా క్రమంలోనే కావ్యం ప్రధాన ప్రక్రియగా స్థిరపడింది.

నాట్య నాటక ప్రయోగాలు వెనకబట్టి వ్యక్తి ప్రతిభకు పట్టం కట్టే కావ్య ప్రక్రియ బలపడటానికి , రాజుల శౌర్య ప్రతాపాలపై ఆధారపడిన రాజ్యం స్థిరపడటానికి మధ్య కనబడని ఒక సంబంధం వుంది. రాజాస్థానాలు కవి పండిత పోషక వ్యవస్థలు కావటంతో కావ్యరచనలు మాత్రమే ముమ్మరంగా జరగడానికి అవకాశాలు ఎక్కువయ్యాయి. విస్తృతంగా లభిస్తున్న కావ్యాలు ముడి సరుకుగా కావ్యలక్షణ శాస్త్ర గ్రంథ రచనలు రూపొందాయి. అందువల్ల భరతుడి నాట్యశాస్త్రం తరువాత అలంకార శాస్త్రం అంతా కావ్యం కేంద్రంగానే రూపొందింది. మొత్తం పదిహేడు వందల సంవత్సరాల అలంకార శాస్త్ర చరిత్రలో నాట్యశాస్త్రం తరువాత నాటకాన్ని ఆశ్రయించి వచ్చిన అలంకార శాస్త్ర గ్రంథాలు ధనంజయుని దశరూపకం వంటివి పూర్తిగానో, సాహిత్య దర్పణం, ప్రతాపరుద్రయశో భూషణం వంటివి పాక్షికంగానో చెదురు మదురుగానే కనిపిస్తాయి.

భరతుడి దగ్గర నుండి భామహుడు,దండి వామనుడు, ఉద్భటుడు, రుద్రటుడు, ఆనంద వర్ధనుడు రాజశేఖరుడు, కుంతకుడు, అభినవగుప్తుడు, ధనుంజయుడు, రాజానక మహిమభట్టు, భోజుడు, క్షేమేంద్రుడు, మమ్మటుడు, రుయ్యకుడు, వాగ్భటుడు , హేమచంద్రుడు, జయదేవుడు, విద్యాధరుడు, విద్యానాథుడు, విశ్వనాథుడు, భానుదత్తుడు, రూపగోస్వామి, కేశవమిశ్రుడు. అప్పయ్యదీక్షితులు, జగన్నాథుడు, నాగేశభట్టు మొదలైన వారెందరో అలంకార శాస్త్ర అభివృద్ధికి తమ తమ తాత్త్విక చింతనలు, ప్రతిపాదనలు, సిద్ధాంతాల ద్వారా దోహదం చేశారు. వీరిలో

BRAOU

తదనుగుణంగా ప్రాధాన్యతను కోల్పోయింది.దానితో అలంకార శాస్త్ర రచన రసగంగాధరంతో ఆగిపోయింది.

అలంకార శాస్త్రమంతా సంస్కృత కావ్యమర్యాదలను అనుసరిస్తూ, పరిశీలిస్తూ, వ్యాఖ్యానిస్తూ అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో పాలు పంచుకొన్న వారంతా ప్రధానంగా ఔత్తరాహులు. విద్యానాథుడు, జగన్నాథపండి త రాయలు వంటివారు ఏ ఒకరిద్దరో తెలుగువాళ్ళు. అందరూ కలసి వందల సంఖ్యలో వున్నారు. అందరినీ అధ్యయనం చేయటం సాధ్యపడదు. అందరినీ చదవటానికి కావలసిన ఉత్సాహ శక్తికి ప్రేరకంగా అలంకార శాస్త్ర జ్ఞాన ప్రపంచానికి బలమైన ప్రతినిధులైన వారిని తొమ్మిది మందిని ఎంపిక చేసి మీకిక్కడ పరిచయం చేయటం జరుగుతుంది. అలంకారికులు అంటే వీళ్ళు కేవలం అలంకారాల గురించే మాట్లాడినవాళ్ళు అని మాత్రం అనుకోకండి. కావ్యగతాంశాలను, కావ్య బాహ్యాంశాలను కూడా వాళ్ళెంత సూక్ష్మంగా, నిశితంగా, సమగ్రంగా, పరిశీలించి చర్చించారో చదివి తెలుసుకొనండి.

**అభ్యాసం 1**

అలంకార శాస్త్రాన్ని నిర్వచించండి?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 21.3 అలంకార శాస్త్ర వికాసానికి దోహదం చేసిన ప్రముఖ ఆలంకారికులు

అంకార శాస్త్ర వికాసానికి దోహదం చేసిన వారిలో ప్రముఖులను వారి సిద్ధాంతాలను పరిచయం చేసుకుందాం.

BRAOU

### 21.3.1 భరతుడు

ఆలంకారికులలో ప్రథముడు భరతుడు. భరతుడు రచించిన గ్రంథం నాట్య శాస్త్రం. భరతుడు ఒక్కడా అనేక మందా అనే చర్చ, భరతుడి కాలాన్ని గురించిన చర్చ విస్తృతంగా జరిగాయి. నాట్య శాస్త్రంలోని విషయ విస్తృతి, వైవిధ్యాల రీత్యా అది అంతా ఒక్కడి రచన అనుకొనటం కష్టం అని అనేక మంది నాట్య నాటక కావ్య రచనా ప్రయోగ సిద్ధుల గురించి అప్పుడప్పుడు క్రోడీకరిస్తూ వచ్చిన జ్ఞానమంతా 'భరతుడు' అనే ఒక కర్త పేరుతోనే వ్యవహారంలోకి వచ్చిందని ఒక వాదం వుంది నాట్యశాస్త్ర ప్రారంభంలో నాట్యోత్పత్తి కథనం వున్నది. ఆ కథ ప్రకారం భరతుడు త్రేతాయుగం వాడు. భరతులు అంటే నటులని అర్థం. నాట్య సంప్రదాయవేత్తలు, నాట్యవేద ప్రచారకులు అయిన తరువాతి తరం వాళ్ళందరూ భరతులు గానే వ్యవహరింపబడుతూ వచ్చారని నాట్యానికి నటులకు గౌరవాన్ని ప్రజలలో స్థిరీకరించటానికి 'భరతుడు' అనే పురాణ పురుషుని సృష్టి జరిగి వుంటుందని కాలక్రమంలో ఆ భరతుడే నాట్యశాస్త్ర కర్త అని స్థిరపడిందని పరిశోధకులు అభిప్రాయం. అంతకు మించి 'భరతుడు' అనే వ్యక్తికి సంబంధించిన చారిత్రక ఆధారాలు లభించటం లేదు.

నాట్య శాస్త్ర రచనా కాలాన్ని అంచనా వేసే పరిశోధనలు కూడా అనేకం జరిగాయి. నాట్య శాస్త్ర భాగాలన్నీ ఒకేసారి, ఒక్కరి చేతి మీదుగా రాయబడలేదని విమర్శకుల అభిప్రాయం. క్రీస్తు పూర్వం 200 సంవత్సరాల నుండి క్రీస్తు శకం 200 సంవత్సరాల మధ్య కాలంలో అవి రచించబడి వుంటాయని పి.వి. కాణే నిరూపించాడు. హరప్రసాదశాస్త్రి నాట్య శాస్త్ర రచనాకాలాన్ని క్రీస్తు పూర్వం 2వ శతాబ్దిగా భావిస్తే, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి క్రీస్తు పూర్వం 3వ శతాబ్దిగా భావించాడు. మనమోహన్ ఘోష్ ప్రకారం ఇది క్రీస్తు పూర్వం 100 సంవత్సరాల నుండి క్రీస్తు శకం 200

ఏడవ అధ్యాయంలో భావాల గురించి చెప్పి ఎనిమిది నుండి పది అధ్యాయాల వరకు తలమొదలైన వివిధ శరీరాంగాల అభినయ రీతులను వివరించాడు పదకొండు, పన్నెండు పదమూడు అధ్యాయాలలో రంగస్థలాన్ని వివిధ సందర్భాలలోపాత్రలు ఏమిగావూహించి ఏ అభినయం చేయాలో రంగస్థలం మీద ఎలా కూర్చొవాలో తిరగాలో పేర్కొన్నాడు. ప్రవృత్తులను గురించి వృత్తులను ధర్మాలను గురించి వివరించింది కూడా ఈ పదమూడవ అధ్యాయంలోనే.

ఇక పద్నాల్గవ అధ్యాయం వ్యాకరణ ఛందోంశాలకు సంబంధించింది. నాట్య వేద, సంగ్రహంగా పేర్కొన్న పదకొండు అంశాలలో ఇది లేదు. వాక్కును నాట్యానికి తనువుగా అభివర్ణించి ఆంగిక సాత్త్వికాది అభినయాలన్నీ వాక్యార్థాన్ని అభివ్యక్తం చేయడానికేనని ప్రతిపాదించాడు. వాచికాభినయానికి భాషా స్వరూప జ్ఞానమవసరమని చెప్పి అచ్చులను, హల్లులను పేర్కొని వాటిని ఉచ్చరించవలసిన తీరు గురించి పేర్కొన్నాడు. గురు లఘు స్వరూపం గురించి గుణాల గురించి చెప్పి 26 ఛందో భేదాలను ప్రస్తావించాడు. నాట్యంలో ప్రయోగించదగిన 65 ఛందోవృత్తులను గురించి ప్రత్యేకంగా పదిహేనవ అధ్యాయంలో పేర్కొన్నాడు.

16వ అధ్యాయం లక్షణ అలంకార గుణ దోషాలకు సంబంధించినది. 36 లక్షణాలు 4 అలంకారాలు, 10 దోషాలు, 10 గుణాలు వివరింపబడ్డాయి., 17వ అధ్యాయంలో మాట్లాడే పాత్ర సాంఘిక స్థాయిని బట్టి భాష ఎన్ని రకాలుగా వుంటుందో, ఉత్తమ మధ్యమ అధమ పాత్రల మధ్య సంవాదం, సంబోధన ఎలా వుండాలో ఆయా పాత్రలకు పేర్లు ఎలా వుండాలో సూచించబడింది.

18వ అధ్యాయంలో దశరూపకాల గురించి చెప్పి 19వ అధ్యాయంలో నాట్య శరీరం ఇతివృత్తం అని ప్రతిపాదించి. అది ఎన్ని రకాలుగా వుంటుందో, నిర్మాణం ఎలా వుండాలో వివరించాడు. 20వ అధ్యాయంలో వృత్తులు వివరించబడ్డాయి.21 అధ్యాయం రంగస్థల అలంకరణకు, పాత్రల వేషభూషణాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్నిచ్చింది. అలంకారాలు ఏవైనా దేశకాల పాత్రోచితంగా వుండాలని హెచ్చరించాడు భరతుడు. 22వ అధ్యాయంలో వాచిక ఆంగిక సాత్త్వికాభినయాలకు సంబంధించిన సామాన్యాంశాలు వివరించబడ్డాయి. అభినయంలో శృంగారానికి అధిక ప్రాధాన్యత నిచ్చి 'కామోపచారము' గురించి ప్రత్యేకంగా చర్చించాడు. కామోపచారం బాహ్య ఆభ్యంతర భేదాల చేత రెండు రకాలుగా వుంటుందని తత్సంబంధమైన స్త్రీ పురుష ప్రకృతులను అభినయ విధానాలను వివరించాడు. 23వ అధ్యాయం బాహ్యోపచారానికి సంబంధించింది. బాహ్యోపచారమంటే కుటుంబానికి కులానికి అవతలి కామం. దానిని సాధించుకొనటానికి నాయకుడు ఎవరెవరి సహాయం తీసుకొనవచ్చునో, మొదలైన విషయాలు అనేకం ఇందులో పేర్కొనబడ్డాయి. 24 వ అధ్యాయం కామ సంబంధంలో స్త్రీ పురుషుల ప్రకృతులు వివరణ. మొత్తం మీద 22, 23, 24 అధ్యాయాలలో 'కామం' కాంక్షణీయమని కామం సుఖకరమని, సుఖానికి మూలం స్త్రీలని అలాంటి స్త్రీలను పురుషుడు ఏయే వర్గాల నుండి ఏవిధంగా పొందవచ్చునో. ఏవిధంగా వాళ్ళ పట్ల ప్రవర్తించాలో వివరించబడింది. వాత్స్యాయనుడి కామ శాస్త్ర ప్రభావం ప్రబలంగా వున్న అధ్యాయాలివి.

25 వ అధ్యాయం చిత్రాభినయము. స్థలకాలాలను ప్రకృతి పరిణామాలను సూచించే విధంగా అభినయాన్ని ఎలా చేయాలో చెప్పిన అధ్యాయమిది. 26వ అధ్యాయం ప్రకృతి పాత్ర వివేకం. నటులు పాత్రలను ఎన్నుకొనటంలో అనుసరించే పద్ధతులను గురించి చర్చించింది.27వ అధ్యాయం దైవ మానుష సిద్ధులను సమగ్రంగా పరిచయం చేసింది. నాట్య ప్రయోగానికి సంబంధించిన దేశకాల అనుకూలతలను గురించి నాటక పోటీలలో న్యాయ నిర్ణేతలు అనుసరించవలసిన విధానాలను గురించి కూడా ఈ అధ్యాయం వల్ల తెలుస్తుంది. 28 వ అధ్యాయం నుండి 31 వరకు వున్న 4 అధ్యాయాలు వివిధ వాద్య విశేషాలను వివరించాయి. 32, 33 అధ్యాయాలు గానాల గురించి గాయక గుణాల గురించి పేర్కొంటే 34వ అధ్యాయం మళ్ళీ మృదంగం మొదలైన వాద్యాల గురించి చెప్పింది. 35వ అధ్యాయం నాటకాలు వేసే సమూహం మధ్య వుండవలసిన సంబంధాన్ని , గుణగణాలను పాత్రల ఎంపికలో అనుసరించవలసిన పద్ధతులను తెలియపరిచింది. 36వ అధ్యాయం బ్రహ్మ నిర్మితమైన నాట్యం, శివుడి చేత విస్తరింప బడిన నాట్యం భరతుడు అతని నూరుగురు కొడుకుల ద్వారా ప్రయోగానికి వచ్చిన నాట్యం నేలకు ఎలా దిగివచ్చిందో చెప్పటానికి



BRAOU

మంచి కావ్యరచన సంతోషం కల్గిస్తుంది. మరణానంతరం కూడా భూమి మీద కవిని బ్రతికిస్తుంది. కవులు అటువంటి కావ్యాలు రాయటానికి ప్రయత్నపరులు కావాలని, అటువంటి కావ్యాలు రాయలేకపోతే ఊరుకోవటం ఉత్తమమని అంటాడు. కవి కాకపోయినా ఫరవాలేదు కానీ కుకవి మాత్రం కాకూడదు. కవి కాకపోవటం అధర్మంకాదు. కావ్యం రాయకపోతే ఎవరూ దండించరు కానీ కుకవిత్వం మరణ సదృశం అని భామహుడు స్పష్టం చేశాడు.

వ్యాకరణ ఛందో విశేషాలు, ఇతిహాస పురాణాది విజ్ఞాన విషయాలు, లోకవ్యవహారం, ఇతర కళలు తెలుసుకొనటం వల్ల కావ్యలక్షణం అవగతమవుతుందని భామహుడి భావం. శబ్దార్థ జ్ఞాన వంతుల శుశ్రూష కావ్యలక్షణాన్ని తెలుసుకొనటానికి ఉపకరిస్తుందని సూచించాడు.

శబ్దార్థాలతో కూడివున్నది కావ్యమని పేర్కొన్నాడు. 'శబ్దార్థౌసహితౌ కావ్యం' అన్న భామహుడి వాక్కును శబ్దాలంకారాలతో అర్థాలంకారాలతో కూడివున్న శబ్దార్థాలు అని అర్థం చేసుకొనాలనీ అలాంటి శబ్దార్థాలతో కూడుకొన్నదే కావ్యమని తాత్పర్యమని పుల్లెల శ్రీరామచంద్రుడు వంటి వారు అభిప్రాయ పడ్డారు.

కావ్యాన్ని బాహ్యనిర్మాణ భేదం చేత గద్యం, పద్యం అని రెండు రకాలుగా విభజించి పేర్కొన్నాడు. భామహుడు భాషా పరంగా సంస్కృత పాకృత అపభ్రంశ భేదాలను పేర్కొన్నాడు. కావ్య వస్తువు గురించి కూడా భామహుడు చర్చించాడు. కావ్యేతి వృత్తం నాలుగు రకాలుగా వుండవచ్చు నంటాడు. అవి

(1) దేవాదుల చరితను చెప్పవచ్చు

(2) కల్పిత కథా వస్తువు కావచ్చు

(3) సంగీతాది కళలకు సంబంధించినది కావచ్చు

(4) వ్యాకరణాది శాస్త్రాలకు సంబంధిచినది కావచ్చు

అంతేకాక కావ్యాన్ని ప్రక్రియా పరంగా ఐదు విభాగాలు చేశాడు

(1) సర్గబంధం

(2) అభినయింపదగిన రూపకం

(3) ఆఖ్యాయిక

(4) కథ

(5) అనిబద్ధం ( ముక్తకం )

BRAOU

భామహుడు సర్గబంధ స్వరూప స్వభావాలను వివరించాడు. సర్గబంధం మహాపురుషులకు చెంది వుంటుందని, అధిక ప్రమాణం కలిగి వుంటుందని గ్రామ్యశబ్దాలు లేనిదని, మంచి విషయాలతో అలంకారాలతో కూడినదని చెప్పాడు. కర్తవ్యాలోచన అంటే మంత్రాంగం, దూత ప్రేషణం (రాయబారం) యుద్ధ ప్రయాణం, యుద్ధం, నాయకుని అభ్యుదయం కావ్యంలో వర్ణించబడాలి. పంచసంధులుండాలి. ఎక్కువ వ్యాఖ్యానం తో నిమిత్తం లేకుండా అర్థం కావాలి. ఉదాత్త విషయాలతో గొప్ప వర్ణనలతో సాగాలి అని చెప్పాడు భామహుడు.

కావ్యం ధర్మార్థ కామ మోక్షాలను బోధించేదైనా ప్రధానంగా అర్థమును బోధించాలంటాడు, భామహుడు. లోక స్వభావాన్ని నిరూపిస్తూ వేరు వేరు రసాలలోవుండాలి అని చెప్పాడు. కావ్యంలో నాయకుడికి ఇయ్యవలసిన ప్రాధాన్యతను నాయక పాత్రను చిత్రించవలసిన తీరును వివరించాడు. నాయకుడిని ఉత్తమవంశం, పరాక్రమం, శాస్త్రాభ్యాసం మొదలైన సద్గుణాలు కలవానిగా చిత్రించాలి అని, ప్రతినాయకుడి చేతిలో నాయకుడి మరణాన్ని చెప్పకూడదని అంటాడు. ఇక నాటకం గురించి భారతాలు చెప్పారు కనుక తాను చెప్పనన్నాడు.

కావ్య ప్రక్రియలలో మూడవది అయిన ఆఖ్యాయికను ఉదాత్తమైన అర్థం కలిగి ఉచ్ఛ్వాసములుగా విభక్తమైంది అని నిర్వచించాడు. జరిగిన కథ నాయకుడి చేతనే చెప్పబడటం అఖ్యాయిక లక్షణంగా పేర్కొన్నాడు. కథా ప్రక్రియలో నాయకుడి చరిత్ర ఇతరులచేత చెప్పబడుతుంది అన్నాడు. ఇక చివరి దయిన అనిబద్ధ ప్రక్రియ గురించి గాథారూపంగానో 

వుంది. ఒకే కవి ఒక కథకు రెండుసార్లు రెండు కావ్యాలుగా రాస్తాడా అన్న సందేహంతో అవంతీ సుందరి కథ దండి రచన కాదేమోనన్న వాళ్ళున్నారు. అవంతీ సుందరి కథ ప్రారంభంలో దండి తన స్వీయ చరిత్రను చెప్పుకొన్నట్లు గా ఒక కథ వున్నది. దీనిని బట్టి దండి ఏడవ శతాబ్దం చివర ఎనిమిదవ శతాబ్ది పూర్వార్థంలోఉండి వుండవచ్చునని మహదేవ శాస్త్రి అభిప్రాయ పడ్డారు. పి.వి. కాణే కూడా దాదాపు అవే కాలాన్ని దండి కాలంగా నిర్ధారించాడు. దండి అనేది అసలు పేరు కాదని పౌరుషనామమని కూడా అంటారు. దండి రాసిన అలంకార శాస్త్ర గ్రంథం కావ్యాదర్శం. దీనితో కలిపితే ఆయన రచనలు మూడు. అయితే అవంతీ సుందరి కథలోని కథాభాగాలు దశకుమార చరిత్రలోనూ, దశకుమార చరిత్రలోని కథాభాగాలు అవంతీ సుందరి కథలోనూ కలిసిపోయి వుండటం వలన ఆ రెండిటిలో ఏదో ఒకటే మాత్రమే దండి రచన అయి వుంటుందని పుల్లెల శ్రీరామచంద్రుడు వంటి వారి అభిప్రాయం. దండి రచనలు మూడని చెప్పే రాజశేఖరుడి శ్లోకం ఒకటి ప్రచారంలో వుంది. అటువంటప్పుడు దండి మూడో రచన ఏది అన్నది ప్రశ్న అవుతున్నది. కావ్యాదర్శంలోని ప్రస్తావనను బట్టి ఛందోవిఛితి మూడవ గ్రంథం అయి వుంటుందని ఒక అభిప్రాయం వుంది. భోజుడు శృంగార ప్రకాశంలో దండి రచనగా ప్రస్తావించిన ద్విసంధాన కావ్యం - భారత రామాయణ కథలు రెండూ కూర్చినది - మూడవది అయివుంటుందని శ్రీరామచంద్రుడు గారు అంటారు.

'కావ్యాదర్శం' అసలు పేరు కావ్యలక్షణం. కనుకనే సింహళదేశీయుడైన రత్న శ్రీజ్ఞాన అనే బౌద్ధ పండితుడు ఈ గ్రంథానికి 'కావ్య లక్షణ రత్నశ్రీ' అనే వ్యాఖ్యానం రచించాడు. 'రత్న' క్రియతే కావ్యలక్షణమ్ అన్న దండి మాటను బట్టి చూచినా ఆయన రాసింది. కావ్య లక్షణమే అవుతుంది. రత్నశ్రీ రాసిన వ్యాఖ్యానం 908 నాటిది. కాగా 815-875 మధ్య కాలంలో రాజ్యం చేసిన రాష్ట్రకూట రాజైన నృపతుంగుడు కావ్యాదర్శాన్ని ఆధారంగా చేసుకొని కన్నడంలో కవిరాజ మార్గం రచించాడు. 851 లో సింహళదేశాన్ని పాలించిన సిరిసిల మేఘసేనుడు 'సియభాసలకార' (స్వీయ భాషాలంకారం) అనే పేరుతో కావ్యాదర్శాన్ని అనువదించాడు - ఇవన్నీ కావ్యాదర్శం ప్రాచీనతను చెప్పటమే కాక ప్రాధాన్యాన్ని కూడా సూచిస్తాయి కావ్యాదర్శానికి రత్నశ్రీ రాసిన వ్యాఖ్యానం కాక అనేక వ్యాఖ్యలు వున్నాయి. తరుణవాచస్పతి వ్యాఖ్య, హృదయంగమ వ్యాఖ్య, హరినాథుడి మార్జన వ్యాఖ్య, కృష్ణకింకర తర్క వాగీశుడి 'కావ్యతత్త్వవివేచక కౌముది' వాది లంఘుడి శృతాను పాలిని, మల్లినాథుని వైమల్యవిధాయిని ప్రధానమైనవి. విజయానంద యామినులు రాసిన వ్యాఖ్యలు మరిరెండు వున్నాయి. పుల్లెల శ్రీరామచంద్రుడి వ్యాఖ్య సరేసరి. కావ్యాదర్శం ఎంత మందిని ఆకర్షించిందో దీనిని బట్టి అర్థం చేసుకొనవచ్చు.

BRAOU

కావ్యాదర్శం 1863 లో ప్రేమ చంద్ర తర్క వాగీశుడి వ్యాఖ్యతో అచ్చయింది. 1910 లో ప్రా.రంగాచార్య ముద్రించారు. బోత్ లింక్ జర్మనీ అనువాదం 1890 లో వచ్చింది. కావ్యాదర్శం 3 పరిచ్ఛేదాల గ్రంథం. 660 శ్లోకాలున్నాయి. ఉదాహరణలు చాలా వరకు తాను కూర్చినవే.

మొదట పరిచ్ఛేదం సరస్వతీ దేవి ప్రార్థనతో మొదలవుతుంది. ప్రాచీన అలంకార శాస్త్రాలను కవిప్రయోగాలను పరిశీలించి తానీ కావ్య లక్షణం రాస్తున్నాని చెప్పుకొన్నాడు. పూర్వ రాజుల కీర్తికి సాహిత్యం అద్దం అని పేర్కొనటం ద్వారా సాహిత్యేతివృత్తం రాజుల నాశ్రయించి వుంటుందని చెప్పినట్లయింది.

తై : శరీరం కావ్యానామలఙ్కారాశ్చ దర్శితా :
శరీరం తావదిష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావలీ

ఇష్టమైన, మనోహరమైన అర్థములతో కూడిన పదముల పంక్తి కావ్య శరీరమని పేర్కొని అది గద్య పద్య మిశ్ర భేదాల చేత మూడు రకాలుగా వుంటుందన్నాడు. పద్యం నాలుగు పాదాలతో వుంటుందని అందులో మళ్ళీ వృత్తాలు జాతులు వేరు వేరని పేర్కొన్నాడు. గణనిర్మాణం కలిగిన వృత్తాలు, మాత్రాగణాలతో కూడిన జాతులు - రెండింటికి సంబంధించిన విషయాలు ఛందో విఛితి గ్రంథంలో చెప్పబడ్డాయన్నాడు. కావ్యమనే సాగరాన్ని దాటటానికి ఛందోవిద్య ఓడ వంటిదని చెప్పాడు. పద్యంలో ముక్తకం, కులకం మొదలైన భేదాలున్నాయి. కానీ అవన్నీ సర్గబంధంలో

చెప్పటం ద్వారా దండి వాఙ్మయాన్ని దృశ్య శ్రవ్య విభాగం కూడా చేసి చెప్పినట్లయింది.

ఈవిధంగా కావ్య భేదాలను గురించి చెప్పిన తరువాత దండి ఈ మొదటి పరిచ్ఛేదంలోనే గౌడీ వైదర్భీ రీతులను గురించి చెప్పాడు. శ్లేష, ప్రసాద, సమత, మాధుర్యం, సుకుమారం, అర్థవ్యక్తి, ఉదారత, ఓజస్సు, కాంతి, సమాధి అనేవి దశ గుణాలు. వైదర్భికి ఈ దశ గుణాలు ప్రాణం. అందువలన అది ఉత్తమమైనది. గౌడి దీనికి వ్యతిరేకమైనది. శిథిలబంధాన్ని అంగీకరించటం, ప్రసిద్ధార్థ స్ఫూర్తి లేక పోయినా ఆదరించటం, శబ్దాడంబరానికి ప్రాధాన్యత నివ్వటం, అనుప్రాస మీద దృష్టి నిలపటం గౌడి లక్షణమని అంటాడు.

"నైసర్గికీచ ప్రతిభా శ్రుతంచ బహునిర్మలమ్
అమన్దశ్చాభి యోగో2స్యాః కారణం కావ్య సమ్పదః

అని ఈ ప్రథమ పరిచ్ఛేదం చివర కావ్యహేతువులను చర్చించాడు దండి. స్వభావసిద్ధమైన ప్రతిభ, అధికమైన నిర్దుష్టమైన వ్యాకరణ మీమాంసా న్యాయ సాహిత్య ఛందోలంకార అధ్యయనం, నిరంతరాభ్యాసం కావ్య సంపదకు కారణమవుతుందని చెప్పి పూర్వ జన్మ సంస్కారంతో సంబంధించిన ఆశ్చర్యకరమైన, అద్భుతమైన ప్రతిభ లేక పోయినా శాస్త్రాదులను అభ్యసించటం చేత ప్రయత్నపూర్వకంగా పొందే హక్కు కవిని అనుగ్రహిస్తుంటాడు. ప్రయత్నపూర్వకంగా పొందే పాండిత్యం వల్ల కవిత్వం పెద్దగా చెప్పలేక పోయినా జనులు సహృదయ సమాజంలో విహరించటానికి అర్హులు, సమర్థులు అవుతారు - అని వ్యుత్పత్తి ప్రాధాన్యతను స్థాపిస్తూ దండి ప్రథమ పరిచ్ఛేదాన్ని ముగిస్తాడు.

'కావ్యశోభాకరాన్ ధర్మానలఙ్కారాన్ప్రచక్షతే' కావ్యమునకు శోభను కలిగించు ధర్మాలు అలంకారాలు అన్న ప్రతిపాదనతో కావ్యాదర్శంలోని ద్వితీయాధ్యాయం ప్రారంభమవుతుంది. అలంకారాలు రోజు రోజుకు అనేక రూపాలతో కల్పించబడుతున్నాయి కనుక వాటిని గురించి సంపూర్ణంగా చెప్పటం ఎవ్వరికీ సాధ్యం కాదని చెప్తూ స్వభావోక్తితో మొదలు పెట్టి 35 అలంకారాలను పేర్కొన్నాడు. వైదర్భీ గౌడి మార్గాల గురించి చెప్పేటప్పుడు వాటి వాటి ప్రత్యేకతలను నిరూపించటానికి చెప్పిన అనుప్రాసాది అలంకారాలకు అదనంగా చెప్పినవి. ఈ ద్వితీయ పరిచ్ఛేదంలో అలంకారాలను లక్ష్య లక్షణ సమన్వయంతో వివరించాడు.

B RAOU

తృతీయ పరిచ్ఛేదంలో యమకాలంకారాన్ని అత్యంత విస్తృతంగా చర్చించాడు. ఒక వర్ణ సముదాయాన్నే వ్యవధానంతో గానీ ప్రక్క ప్రక్కల గానీ మరల మరల ప్రయోగించుట యమకం అని నిర్వచించి పాదం ప్రారంభంలో కానీ, మధ్యలో గానీ, చివరగానీ, వచ్చే ఆ యమకం వచ్చే భిన్న భిన్న స్థలాను పాదాలను, అవస్థలను బట్టే ఎన్ని రకాలుగానైనా వుండటానికి వీలుంటుందని దానికి పరాకాష్ఠ రూపంగా 315 యమక భేదాలను నిరూపించాడు. దండి సూక్ష్మ విశ్లేషణా శక్తికి నిదర్శనమే వర్గీకరణ ఇంకా ఈ అధ్యాయంలోనే చిత్ర బంధాలను గురించి 16 రకాలైన ప్రహేళికలను గురించి వివరించాడు. పది దోషాలను గురించి చెప్పి కవి నేర్పు వలన ఒక్కొక్కపుడు ఆ దోషాలన్నీ దోషత్వాన్ని అతిక్రమించి గుణత్వ మార్గాన ప్రవేశిస్తాయని చెప్పాడు. శబ్దార్థాలంకారాలు, చిత్ర కావ్య మార్గాలు, గుణాలు, దోషాలు, సక్షిప్తంగా ఈ గ్రంథంలో చూపబడినవని చెప్పి దండి 'కావ్యదర్శం' గ్రంథాన్ని ముగించాడు.

## 21.3.4 వామనుడు

వామనుడు రచించిన అలంకార శాస్త్ర గ్రంథం కావ్యాలంకార సూత్రం. సూత్రం, వృత్తి ఉదాహరణ అన్న మూడు భాగాల కింద రచన సాగింది. సూత్రం వృత్తి పూర్తిగా వామనుడు రచించినవే ఉదాహరణలలో కూడా చాలా వరకు వామన రచనలే. మిగిలినవి పూర్వకవుల నుండి స్వీకరించినవి.

రాజశేఖరుడు అభినవగుప్తుడు వామన మతాన్ని అనేక చోట్ల ప్రస్తావించారు. దీనిని బట్టి వామనుడు క్రీ.శ. 900 కి పూర్వం వాడని చెప్పవచ్చు. వామనుడు తన కావ్యాలంకారంలో భవభూతిని ప్రస్తావించాడు. భవభూతి కాలం 

పరత్వం అభియోగం, కావ్య రచనా కౌశలాన్ని అలవరచు కొనటానికి చేయవలసినది అజ్ఞానంలో తలపండినవారిని. పదాల స్వీకరణ విసర్జనలకు సంబంధించిన వివేకం అవేక్షణం. అవధానం చిత్తం యొక్క ఏకాగ్రతకు సంబంధించింది. కావ్య రచనకు ఏకాగ్రత కావాలి. అది దేశకాల సంబంధమైనది ఈ రకంగా ప్రకీర్ణకంలో చెప్పినవన్నీ అభ్యాసానికి సంబంధించిన అంశాలు కాగా ప్రతి భావం అనేది ఒకటే ప్రత్యేకమైనది. కవిత్వబీజం ప్రతిభావం అని అది జన్మాంతరాగత సంస్కార విశేషంచేత సమకూడుతుందని, అది లేపోతే కావ్యమే లేదన్నాడు వామనుడు. వామనుడు కావ్యాంగాలుగా చెప్పిన లోకం, విద్య రెండూ వ్యుత్పత్తికి సంబంధించినవికాగా ప్రకీర్ణంలో అభ్యాసాన్ని గురించి చెప్తూనే ప్రతిభను గురించి కూడా ప్రస్తావితమైంది. ఆ రకంగా ప్రతిభ, వ్యుత్పత్తి అభ్యాసాలను కావ్య హేతువులుగా వామనుడు ప్రాధాన్యక్రమాన్ని మార్చి చెప్పాడంతే.

ఆ తరువాత కావ్యంలో గద్య పద్య భేదాలను పేర్కొన్నాడు. గద్యం వృత్తగంధి చూర్ణం, ఉత్కలికాప్రాయం అని మూడు రకాలుగా వుంటుందని పద్యంలో అనేక భేదాలున్నాయని, పద్యాలు అనిబద్ధ నిబద్ధ భేదాల చేత రెండు రకాలుగా వుంటాయని అనిబద్ధ కావ్య రచనతో ప్రారంభించి నిబద్ధ కావ్య రచనకు కవి ప్రస్థానం చేయాలని సూచించాడు. అన్నింటిలో దశరూపకం అన్ని విశేషాలకు సంపూర్ణంగా కలిగిన చిత్రపటం వంటిది కావటం వలన ప్రశంసనీయమైనది దశరూపకం నుండే ఇతర కావ్యభేదాలన్నీ వచ్చాయని చెప్తూ ప్రథమాధికరణాన్ని ముగించాడు వామనుడు,

ద్వితీయాధికరణానికి "దోషదర్శనం' అని పేరు. ఇందులో రెండు అధ్యాయాలున్నాయి. గుణాలకు విపర్యయమైనది దోషం అని నిర్వచించి అసాధువు, కష్టము, గ్రామ్యము, అప్రతీతము, అనర్థకము - అనే అయిదు పదదోషాలను అన్యార్థం,నేయార్థం, గూఢార్థం, అశ్లీలార్థం, క్లిష్టార్థం అనే అయిదు పదార్థదోషాలను, నిరూపించాడు. ఆ తరువాత వాక్య వాక్యర్థ దోషాలగురించి చెప్పాడు. భిన్నవృత్తం, యతిభ్రష్టం, విసన్ధి అనే మూడు వాక్య దోషాలను,వ్యర్థ, ఏకార్థ, సందిగ్ధ, అప్రయుక్త, అపక్రమ లోకవిద్యా విరుద్ధాలు అనే ఏడు వాక్యార్థ దోషాలను గుర్తించి వివరించాడు.

తృతీయాధికరణం గుణ వివేచనం. ఇందులో రెండు అధ్యాయాలున్నాయి. ఇందులో ముందుగా గుణాలకు, అలంకారాలకు మధ్య వున్న తేడాను వివరించాడు. కావ్య శోభకు కలిగించు ధర్మాలు గుణాలు కాగా ఆ శోభను ఇనుమడింపచేసేవి అలంకారాలని, గుణాలు నిత్యాలు అని పేర్కొన్నాడు. ఓజస్సుతో ప్రారంభించి పది శబ్దగుణాలను, పది అర్థ గుణాలను సోదాహరణంగా వివరించాడు.

చతుర్థాధికరణం అలంకారికం. ఇందులో మూడు అధ్యాయాలున్నాయి. యమకం, అనుప్రాస, భేదాలను నిరూపించి ఉపమాలంకారం గురించి చెప్పాడు. అర్థాలంకారాలన్నింటికి మూలం ఉపమేనంటాడు వామనుడు. ప్రతి వస్తూ పమ మొదలైన అలంకారాలు ఉపమా ప్రపంచం అని పేర్కొన్నాడు. ఈవిభాగంలో ముప్పయి అలంకారాలను పేర్కొన్నాడు. యమకం, అనుప్రాస, ఉపమ అలంకారాలతో కలిపి వామనుడు 33 అలంకారాలను గురించి చెప్పాడు.

కావ్యాలంకార సూత్రంలో 'ప్రాయోగికం' అనేది ఐదవ అధికరణం. కావ్యరచనలో కవులు పాటించ వలసిన భాషావ్యాకరణాంశాలను వివరిస్తూ సుశబ్ద అపశబ్ద వివేచన చేసి చూపిన అధికరణం ఇది.

ఈ రకంగా వామనుడు కావ్యాలంకార సూత్ర రచన చేసి కావ్యాంశాలను అనేకం నిరూపించాడు. రీతి వాద ప్రారంభకుడుగా అలంకార శాస్త్ర చరిత్రలో నిలబడ్డాడు.

## 21.3.5 ఆనందవర్ధనుడు

రాజతరంగిణిని అనుసరించి ఆనందవర్ధనుడు 855 - 883 మధ్య కాలంలో కాశ్మీరును పరిపాలించిన అవంతి వర్మ కాలానికి ప్రసిద్ధుడు. తన రచనలో ఉద్భటుడిని పేర్కొన్నాడు. గనుక 800 సంవత్సరాల తరువాతివాడు.

BRAOU

అన్న రెండు భేదాలనుపేర్కొని అసంలక్ష్య క్రమంలో రస - భావ - రసాభావ, భావాభాస మొదలైన అంతర భేదాలు వుంటాయని వివరించాడు. ఆనంద వర్ధనుడు మాధుర్య, ఓజో, ప్రసాద గుణాలను మాత్రమే అమోదించాడు. గుణాల నిత్యత్వాన్ని పేర్కొన్నాడు. అలంకారాలలో యమకం, అనుప్రాస శృంగార రసానికి కూడవని చెప్పాడు. రూపకం, పర్యాయోక్తి శృంగారానికి అనుకూల రసాలని నిరూపించాడు. ఆ తరువాత సంలక్ష్య క్రమంలో శబ్ద శక్తి మూలం అర్థ శక్తిమూలం అన్న రెండు భేదాలుంటాయని అర్థశక్తి మూలమైన సంలక్ష్యక్రమంలో వస్తు అలంకార ధ్వనులు అంతర్భవిస్తాయని చెప్పాడు. ఈ ధ్వని అవాంతర భేదాలన్ని వ్యంగార్థం ప్రాతిపదికగా నిరూపించబడినవి.

కాగా మూడవ ఉద్యోతంలో ధ్వని భేదాలు వ్యంజకం ప్రాతిపదికగా నిరూపించబడినవి. అవివక్షిత వాచ్యంలో పదప్రకాశ్యం, వాక్య ప్రకాశ్యం అనే భేదాలను, వివరించి సంలక్ష్య క్రమంలో కూడా ఈ రెండు భేదాలు వుంటాయని చెప్పాడు. ఏయే అలంకారాలు ఏయే రసాలకు అనుకూలమో కథా వస్తువుకు రసానికి వుండే సంబంధం ఏమిటో, రసపోషణకు విరోధాంశాలేమిటో పేర్కొన్నాడు. వ్యంగ్య కావ్యం ఉత్తమోత్తమమైనదని గుణీభూత వ్యంగ్య కావ్యం రెండవస్థాయి కావ్యమని, చిత్రకావ్యాలు మూడవ శ్రేణివని తరతమ భేదాలతో కావ్య భేదాలను గురించి చెప్పాడు. చిత్ర కావ్యాలలో మళ్ళీ శబ్ద చిత్ర కావ్యాలు, వాచ్యచిత్ర కావ్యాలు అన్న రెండు భేదాలను పేర్కొన్నాడు. శబ్ద చిత్ర కావ్యాలు యమకాది శబ్దలంకారాలతో కూడుకొని వుంటాయని వాచ్యచిత్ర కావ్యాలు ఉత్ప్రేక్షాది అలంకారాలతో కూడుకొని వుంటాయని వివరించాడు. ఈ మూడు రకాల కావ్య భేదాల కలయిక వల్ల ఇంకా అనేక కావ్య భేదాలు ఏర్పడతాయని అని చెప్పాడు.

నాల్గవ ఉద్యోతంలో ప్రతిభ గురించి ప్రముఖంగా చర్చించాడు. వర్ణనీయ వస్తువును నూతనంగా ఆవిష్కరింప చేసే భావనాశక్తిని ప్రతిభగా పేర్కొన్నాడు. అది వ్యంగ్య కావ్యాలలోనూ, గుణీభూత వ్యంగ్య కావ్యాలలోనూ వ్యక్తమవుతుంది. అట్లాగే కవి తన కావ్యంలో ఏదో ఒకరసాన్ని పరిపూర్ణస్థితికి తీసుకొని పోవటంపై దృష్టి పెట్టాలని చెప్పాడు. రామాయణంలో కరుణం, భారతంలో శాంతం ప్రధాన రసాలుగా పరిపోషింపబడిన విధానాన్ని నిరూపించాడు. కావ్యాల మధ్య మనిషికి మనిషికి పోలికలు కలిసినట్లుండే సంబంధం చమత్కార జనకంగా వుంటుంది కానీ బింబ ప్రతిబింబ సంబంధం, వస్తువుకు చిత్రానికి వుండే సంబంధం వంటిది మాత్రం పరిహరింపదగినవని ఆనందవర్ధనుడు అభిప్రాయ పడ్డాడు. ఆనందవర్ధనుడు నిరూపించి స్థాపించిన ధ్వని సిద్ధాంతమే ఈనాడు కావ్యాన్ని విలువ కట్టటానికి ప్రమాణమైంది.

BRAOU

### 21.3.6 అభినవగుప్తుడు

10వ శతాబ్దింలో జీవించిన మహామేధావి అభినవగుప్తుడు. బహుగ్రంథకర్త. తన రచనల ప్రారంభంలోనో చివరలోనో అభినవగుప్తుడు చెప్పుకొన్న విషయాలు ఆధారంగా అతని వంశ వివరాలు, బంధు మిత్రుల పేర్లు, జీవించిన కాలం నిర్ధారించటం సులువుగానే జరిగింది. అతని వంశానికి మూలపురుషుడు అత్రిగుప్తుడు. అతడికి మూడవ తరం వాడు చఖలుడు. నృసింహగుప్తుడు అన్నది అసలు పేరు. ఆతని పుత్రుడు అభినవగుప్తుడు 950 ప్రాంతంలో జన్మించి 980 నుండి 1020 మధ్యకాలం విస్తృత రచనావ్యాసంగం కొనసాగించి వుంటాడని భావించవచ్చు. అభినవగుప్తుడు మహాశివభక్తుడు. జ్ఞానపిపాసతో ఎంతో మంది గురువులను సేవించాడు. తర్క బౌద్ధ వైష్ణవ యోగ శాస్త్రాలను అధ్యయన చేశాడు. కాశ్మీరం ఆయన నివాసం.

విస్తృతమైన ఆయన రచనావ్యాసంగాన్ని నాలుగు విభాగాల కింద క్రోడీకరించవచ్చు. తంత్రశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు మొదటి విభాగంలోకి వస్తాయి. అవి (1) తంత్రాలోకం (2) మాలినీ విజయవార్తికం (3) పరాత్రింశికా వివరణం (4) [illegible]

బోధ పంచదశిక మొదలైన చిన్న గ్రంథాలు చెప్పబడ్డాయి. [illegible]

వక్రోక్తికి ప్రాతిపదికగా మాత్రం అంగీకరించాడు. కావ్యం ఉత్తమ వంశ సంజాతులైన రాజపుత్రులకు ధర్మార్థకామమోక్షాలను ఉపదేశిస్తుందని వ్యవహారజ్ఞులకు నూతనమైన ఔచితీవంతమైన లోకవ్యవహారజ్ఞానాన్ని కలిగిస్తుందని, అన్నింటినీ మించి లోకోత్తరానందాన్ని పఠితలకు యిస్తుందని ప్రకటించాడు.

ఆ తరువాత కుంతకుడు వక్రోక్తిని ఆరు రకాలుగా వర్గీకరించి వివరించాడు. అవి (1) వర్ణవిన్యా వక్రత (2) పరపూర్వార్థ వక్రత (3) పదపరార్థ వక్రత లేదా ప్రత్యయ వక్రత (4) వాక్య వక్రత (5) ప్రకరణ వక్రత (6) ప్రబంధ వక్రత వ్యవధానంతో కూడిన ఒక వర్ణంకానీ, రెండు వర్ణాలుకానీ మళ్ళీ మళ్ళీ రావటం వర్ణవక్రత. పదంలో పూర్వభాగం ప్రకృతి పరభాగం ప్రత్యయం. సుబంత పదాల్లో పద పూర్వభాగం ప్రాతిపదిక లేదా ప్రకృతి. తిఙంత పదాలలో ప్రకృతి - ధాతువు. పద పూర్వార్థమైన ప్రాతిపదిక లేదా ధాతువు యొక్క వైచిత్రీ విశేషం చేత ఏర్పడేది పదపూర్వార్థ వక్రత. ప్రత్యయభాగ విశేషం వల్ల వచ్చే వక్రత పదపదార్థ వక్రత. వాక్య వక్రత అలంకారాల కూర్పులోని నైపుణ్యానికి సంబంధించినది. అనేక వాక్యాల సముదాయమే సమగ్ర ప్రబంధంలో ఒక భాగంగా వుండే ప్రకరణంపై వక్రత సాధింపబడితే అది ప్రకరణ వక్రత. ప్రబంధం అంటే సంపూర్ణరచన. రసాన్ని, దృష్టికోణాన్ని మార్చి ఒక కావ్యానికి నూతన కల్పన చేయటం ప్రబంధ వక్రత.

వక్రోక్తి సిద్ధాంతములో కవి ప్రతిభకు ప్రాధాన్యం వుంది. ప్రతిభ భావనాబలం మీద ఆధారపడింది. ఈవిధమైన కవి వ్యాపార వైచిత్రిని కావ్యమూల సూత్రంగా ప్రతిపాదించి కుంతకుడు ఈ వైచిత్రిని సాధించటానికి మాధుర్యం, ప్రసాదం, లావణ్యం, అభిజాత్యం అనే గుణాలు హేతువులవుతాయని పేర్కొన్నాడు. ఆ తరువాత విచిత్రమార్గం, సుకుమార మార్గం సౌకుమార్య వైచిత్ర సంవలిత మార్గం అని మూడు మార్గాలను ప్రతిపాదించాడు. మూడవ మార్గాన్ని మధ్యమ మార్గం అని కూడా అంటారు.

రెండవ ఉన్మేషంలో వర్ణవిన్యాస వక్రతను వివరించాడు. అనుప్రాసాలంకారం ఇందులో చేరుతుంది. తరువాత పద పూర్వార్థ వక్రతలో రూఢివైచిత్రి మొదలైన పద అవాంతర భేదాలను నిరూపించాడు. తృతీయోన్మేషంలో వాక్య వైచిత్ర వక్రత వివరించబడింది. ఇందులో సహజ వస్తు వక్రత, ఆహార్య వస్తు వక్రత అని రెండు విధాలైన వస్తు వక్రతలను గురించి చెప్పాడు. కవి కేశల రూపమైన అలంకారాలు వాక్య విన్యాసక్రమంలో భాగమని కుంతకుడు భావించాడు. 20 అలంకారాలను అంగీకరించాడు. రసవత్, ప్రేయస్ ఊర్జస్విన్, సమాహిత, ఉదాత్త అలంకారాలు అలంకారాలు కావని నిరాకరించాడు. నాల్గవ ఉన్మేషంలో ప్రకరణ వక్రతను, ప్రబంధ వక్రతను వివరించాడు. ప్రకరణ వక్రతకు రఘువంశం నుండి ముద్రారాక్షసం నుండి ఉదాహరణలు ఇచ్చాడు. ప్రబంధ వక్రతకు కిరాతార్జునీయాన్ని ఉదహరించాడు.

ధ్వనిని ఒక స్వతంత్ర సిద్ధాంతంగా కుంతకుడు అంగీకరించాడు. అది కూడా వక్రోక్తిలో భాగమే నంటాడు. కుంతకుడు కవి వ్యాపారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సహృదయుల అనుభూతికి ద్వితీయాస్థానం ఇచ్చాడని పండితుల అభిప్రాయం.

### 21.3.8 జగన్నాథుడు

భారతీయ అలంకార శాస్త్ర రచయితలలో తెలుగువాళ్ళు తక్కువ. విద్యానాథుడు, జగన్నాథుడు ఇలా వేళ్ళమీద లెక్కింపదగినవారే కనబడతారు. జగన్నాథుడు 17వ శతాబ్ది పూర్వార్థంలో జీవించాడు. పండితరాయలుగా ప్రసిద్ధికెక్కాడు. ఆంధ్రవేగినాటి బ్రాహ్మణుడు. ఉపద్రష్ట. ఇంటిపేరు కోనసీమలోని ముంగండ అగ్రహారం వీరిది. తాతల తరంలో కాశీచేరాదు తల్లి లక్ష్మీదేవి తండ్రి పేరు భట్టు. న్యాయవైశేషికాలు,పూర్వమీమాంస. వ్యాకరణం మొదలైన శాస్త్రాలలో పండితుడు. జగన్నాథుడు తండ్రి దగ్గర అన్ని విద్యలు నేర్చుకొన్నాడు. కాశీలో శేషవీరేశ్వరులు శిష్యుడై వ్యాకరణంలో

BRAOU

విషయ ప్రతిపాదన, ఉదాహరణలతో వివరణ, ఆ విషయంపై ప్రాచీనాలంకారికుల మతాల ప్రస్తావన విమర్శ రసగంగాధర రచనా నిర్మాణ పద్ధతిలోని విశేషలక్షణం. సిద్ధాంత విషయంలో నిష్పక్షపాత దృష్టి, అత్యున్నతమైన వాదశక్తి, సూక్ష్మ పరిశీలనాశక్తి అతని రచనకు వన్నె తెచ్చాయి.

రసగంగాధరం లో అధ్యాయాలకు 'ఆననము' అని పేరు. కావ్య లక్షణాలను, కావ్య భేదాలను, రసభావాది విషయాలను, గుణాలను - మొదటి ఆననంలో వివరించాడు. రెండవ ఆననంలో ధ్వని భేదాలను అర్థనిర్ణాయకాలైన సంయోగాదులను అభిదా, లక్షణల స్వరూపాన్ని లక్షణాభేదాలను వివరించాడు. ఉపమతో ప్రారంభించి 70 అలంకారాలను పరిచయం చేశాడు. అర్థాంతరంగా ఆగిపోయినట్లున్న ఈ గ్రంథాన్ని బట్టి రసగంగాధరం పూర్తి కాకుండానే జగన్నాథుడు మరణించాడా అన్న సందేహం కలుగుతుంది. కానీ అలంకార శాస్త్ర చరిత్రకారులు దానిని అంగీకరించలేక పోతున్నారు. జగన్నాథుడికి యాభై సంవత్సరాల తరువాత వాడైన నాగేశభట్టు వ్యాఖ్య కూడా రసగంగాధరం ఆగిపోయినంతవరకు వుంది.

"రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమ్" అన్న నిర్వచనంతో రసగంగాధరం ప్రారంభమవుతుంది. పూర్వ అలంకారికుల అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ ఖండిస్తూ తన వాదాన్ని వినిపింప చేయటం జగన్నాథుని పద్ధతి. భామహాదులు శబ్దార్థాలు కావ్యమన్నారు. జగన్నాథుడు మాత్రం శబ్దమే కావ్యమన్నాడు. రమణీయార్థాన్ని ప్రతిపాదించటం వలన అది కావ్యమవుతుంది. ఆ తరువాత అతను కావ్య కారణాలను వివరించాడు. ప్రతిభ కావ్యకారణమన్నది జగన్నాథుని అభిప్రాయం. వ్యుత్పత్తి అభ్యాసాలు, దైవానుగ్రహం ప్రతిభకు హేతువులే కానీ ప్రత్యక్షంగా కావ్య హేతువులు కానేరవంటాడు జగన్నాథుడు. అదృష్టం వల్ల కలిగే ప్రతిభ, వ్యుత్పత్తి అభ్యాసాల వల్ల కలిగే ప్రతిభ రెండూ వేరు వేరు. ఈ రెండురకాలైన ప్రతిభలు కావ్యనిర్మాణ సమర్థములే.

జగన్నాథుడు కావ్యభేదాలు నాలుగని చెప్పాడు. (1) ఉత్తమోత్తమము (2) ఉత్తమము (3) మాధ్యమము (4) అధమము - శబ్దార్థాలు అప్రధానాలై చమత్కారాన్ని కలగచేసే మనోహరార్థాన్ని వ్యంజనావృత్తి చేతఅభివ్యక్తం చేసినపుడు అది ఉత్తమోత్తమ కావ్యం అవుతుంది. ఇదే ధ్వని కావ్యం. వ్యంగ్యం అప్రధానమై చమత్కార కారణమైనపుడు అది ఉత్తమ కావ్యం. వ్యంగ్యం వున్నప్పటికి వాచ్యార్థ చమత్కారమే స్పష్టంగా గోచరిస్తే అది మధ్యమ కావ్యం. మొదటిది ధ్వని ప్రధాన కావ్యమైతే ఉత్తమ మధ్యమ కావ్యాలు అలంకార ప్రధాన కావ్యాలు. అర్థచమత్కారం వున్నప్పటికి అది శబ్ద చమత్కార పోషణకే ఉపయోగపడ్డప్పుడు - అర్థ నిబంధనంలో కంటే శబ్ద నిబంధనలోనే కవి వివక్ష వున్నప్పుడు అది అధమకావ్యం అవుతుంది.

ఉత్తమోత్తమమైన కావ్యం ధ్వని అని చెప్పాడు కదా ! ధ్వని భేదాలకు అభిధామూలం, లక్షణా మూలం అని చెప్పి అభిధామూలధ్వనిలో రసధ్వని, అలంకార ధ్వని, వస్తు ధ్వని అని లక్షణామూలధ్వని అర్థాంతర సంక్రమిత వాచ్యధ్వని, అత్యంత తిరస్కృత వాచ్యధ్వని అని ధ్వని కావ్యం ఈ అయిదు రకాలుగా వుంటుందని పేర్కొని వీటిలో రసధ్వని సర్వాధిక రమణీయం అన్నాడు. రసధ్వనికి ఆత్మ అయిన రసాన్ని వివరించటానికి పూనుకొన్నాడు.

"విభావానుభావ వ్యభిచారీ సంయోగాద్రసనిష్పత్తిః" అనే భరతుడి నిర్వచనాన్ననుసరించి రసతత్వం నిరూపించిన భట్టనాయకారుల మతాలన్నింటినీ జగన్నాథుడు సమీక్షించాడు. అభినవ గుప్తుని అభివ్యక్తి విధాన్ని అంగీకరించాడు అద్వైత సిద్ధాంతబలంతో రసవాదాన్ని నిరూపించాడు. రసధ్వనిని సోదాహరణంగా వివరించాడు. ఆ సందర్భంలో నవరసాల గురించి చెప్పాడు. విప్రలంభ శృంగారంలోని ప్రవాస విప్రలంభం అభిలాష విప్రలంభం మొదలైన అవాంతర భేదాలను అతడు అంగీకరించలేదు. ప్రాచీనుల వీరరసం లో భేదాలుగా చెప్పిన దాన వీర దయావీరాదుల కు తోడు తాను సత్యవీరం, క్రమావీరం, పాండిత్యవీరం, బలవీరం అనే వానిని అదనంగా పేర్కొన్నాడు.

BRAOU

2. ఈ కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి

1. వక్రోక్తి భేదాలను వివరించండి ?
2. రసగంగాధరంలోని విషయాలను సంగ్రహంగా పేర్కొనండి ?

## అభ్యాసాలకు జవాబులు

1. అలంకారశాస్త్రమంటే స్థూలంగా అలంకారాలను గురించి చర్చించేశాస్త్రం. అయితే ఏ అలంకారశాస్త్ర గ్రంథం కూడా ఉపమ, రూపకం మొదలైన అలంకారాలకే పరిమితమై లేదు. గుణాలు, రీతులు, రసం, ధ్వని, వక్రోక్తి, ఔచిత్యం, చమత్కారం మొదలైన కావ్యాంతర్గత శబ్దార్థ విశేషాంశాలతో పాటు కావ్యహేతువులు, కావ్యభేదాలు, కావ్యప్రయోజనం వంటి అనేక విషయాలను చర్చిస్తున్నాయి. అలంకారశాస్త్రగ్రంథాలు, అలంకారమంటే సౌందర్యం అన్ని విశాలార్థాన్ని తీసుకొంటే కావ్యానికి సౌందర్యం సమకూర్చే సమస్తాం శాల గురించిన చర్చ అలంకారశాస్త్ర పరిధిలోదే అవుతుంది.

2. దండి కావ్యాదర్శంలో కావ్య, గద్య, పద్య, మిశ్ర భేదాలచేత మూడు రకాలని చెప్పాడు. పద్యంలో నాలుగు పాదాలంటాయని అందులో వృత్తాలు జాతులు అన్న తేడా వుంటుందన్నాడు. పద్యంలో ముక్తకం, కులకం వంటివి వున్నా అవన్నీ సర్గబంధంలో అంటే మహాకావ్యంలో భాగమని చెప్పాడు. గద్యం పాదవిభజన లేని పదసముదాయం. ఆఖ్యాయిక, కథ అని గద్య కావ్యాలు రెండు రకాలు అన్న పూర్వీకుల అభిప్రాయాన్ని దండి అంగీకరించలేదు. గద్యపద్యాలు కలిసినది మిశ్రం. నాటకాలు మిశ్రకావ్యాలు. నాటకాలు కాకుండా గద్యపద్యాలు కలిసిన కావ్యాలు చంపువులు.
భాషాపరంగా కావ్యాలలో సంస్కృత ప్రాకృత అపభ్రంశ, మిశ్ర బేధాలున్నాయని, దృశ్య, శ్రవ్య భేదాలతో కూడా కావ్యం రెండురకాలుగా వుంటుందని పేర్కొన్నాడు.

BRAOU

అపృథక్సిద్ధాలు. శంఖ చక్రాది సాముద్రిక లక్షణాల వలె శరీరనిష్ఠాలు. కావ్యాలు లక్షణోపేతంగా వుండాలి. అలంకారాలు అదనపు శోభను ఇస్తాయి. అలంకారాలు వున్నా లక్షణాలతో కూడి వుండని కావ్యం నిలబడలేదు. అయితే కాలక్రమంలో భరతుడు చెప్పినలక్షణాలు అంతరిస్తూ వాటిలోని హేతు,వేశ, ఆశీస్ మొదలైనవి అలంకారాలుగా పరివర్తింప చేయబడ్డాయి.

అలంకారం శోభను కలుగచేస్తుంది. పూర్ణతను సంపాదించి పెడుతుంది. కావ్యంలో సామగ్రీ విశేషంచేత సిద్ధమయ్యే సౌందర్యం అలంకారం. మానవుల పరిశీలనా జ్ఞానం పెరిగి పోల్చి చూచుకొనే దృష్టి అభివృద్ధి చెందిన క్రమంలో సమాజ జీవితం అభివృద్ధి చెందినట్లే భావాలు, భాష వికసించినట్లే అభివ్యక్తి ప్రత్యేకత నైపుణ్యం కూడా సాధించబడ్డాయి. ఆక్రమంలోనే అలంకారాలు పుట్టాయి. కొత్త అనుభవాన్ని సువ్యక్తం చేయటానికి పాత అనుభవాన్ని గుర్తుకు తెచ్చి పోల్చి చెప్పటం అలంకారాల సృష్టికి మూలమైంది. సామాన్య మానవభాషలో భాగమైంది. వేదాలలో ఉపమ, రూపకం ప్రయోగించబడ్డాయి. ఉపమ మొదలైన పారిభాషిక పదాలు కూడా ఋగ్వేదంలో కనిపిస్తాయి. వేదాలలోనే గాక వేదాంగమైన నిరుక్తం లో కూడా ఉపమాలంకార ప్రస్తావన వుంది. ఈవిధంగా అలంకారాలు భాషతో పుట్టి భావోద్వేగం ఎక్కువైనపుడు అభివ్యక్తిలోకి వస్తాయి.

## అలంకార నిర్వచనం

అలంకారం అనే పదాన్ని మొదట నిర్వచించిన వ్యక్తి దండి "కావ్య శోభాకరాన్ ధర్మాన నలఙ్కారాన్ప్ర చక్షతే" కావ్యానికి శోభను కలిగించే ధర్మాలు అలంకారాలని దండి చెప్పాడు. అవి ఉపమాది అలంకారాలు మాత్రమే కాదని అతని అభిప్రాయం. నాట్య శాస్త్రం చెప్పిన ముఖ, ప్రతిముఖ,గర్భ, విమర్శ ఉప సంహృతులను, పంచసంధులను, కైశికీ, సాత్వావీ, ఆరభటీ మొదలైన వృత్తులను, వాటి అంగాలను, లక్షణాలను అన్నింటిని అలంకారాలుగానే చూచాడు. వామనుడు "సౌందర్యమలఙ్కార" అని నిర్వచించాడు. అలంకారమంటే సౌందర్యం. సౌందర్యం అంటే కావ్య సౌందర్యం. అది దోషాలను పరిత్యజించి గుణాలను స్వీకరించటం వలన సంపాదించబడుతుంది. కావ్యాశోభాయాః కర్తారోగుణాః అని కావ్యశోభకు గుణాలే ప్రధాన కారణమని చెప్పి తదతిశయ హేతవస్త్వలఙ్కారా: అని ఆ శోభను అతిశయింపచేయటానికి కారణమయ్యేవి అలంకారాలని వివరించాడు. అందువల్లనే కావ్యంలో అలంకారాలు అత్యంత ప్రధానమైనవి అయినాయి.

'నకాన్తమపినిర్భూషం విభాతి వనితాననమ్' - అని భామహుడు అలంకార రహితమైన స్త్రీ ముఖం ప్రకాశించదు. కావ్యంలో శబ్దాలు వ్యాకరణ శుద్ధాలై అందంగా వున్నా రూపకాది అలంకారాలు లేకపోతే అది మనోహరం కాదు. రీతుల గురించి చెప్పే సందర్భంలో వైదర్భీరీతి ఉత్తమమైనదని చెప్పి అలంకారయుక్తంగా వుంటే గౌడీరీతి కూడా మంచిదే ననటం భామహుడు అలంకారాలకిచ్చిన ప్రాధాన్యతను సూచిస్తుంది వామనుడు 'కావ్యం గ్రాహ్యమలఙ్కారాత్' అని తన కావ్యాలంకార సూత్ర వృత్తిని ప్రారంభించాడు. అలంకారం వుండటంచేతనే కావ్యం గ్రహించబడుతుందని చెప్పటం కావ్యానికి ప్రాథమిక లక్షణంగా అలంకారాన్ని ప్రతిపాదించటమే అవుతుంది.

గుణం సంఘటనాశ్రయమైతే అలంకారం శబ్దార్థాశ్రయమని గుణాలంకారాల భేదాన్ని విద్యానాథుడు ప్రతాపరుద్ర యశోభూషనంలో పేర్కొన్నాడు. సాహిత్యంలో మేధా సంబంధమైన సౌందర్య సూత్రాన్ని రూపొందింప చేసే క్రమంలో అలంకార సిద్ధాంతం రూపొందింది. సాహిత్య సౌందర్యాన్ని ఆనందాన్నిచ్చే లక్షణాన్ని గుర్తించవచ్చుని, శాస్త్రీయంగా నిరూపించవచ్చని భామహాదులు భావించారు. కనుకనే అలంకార సిద్ధాంతాన్ని స్థాపించారు. అలంకారం వ్యంగ్యోపస్కారకమని వాళ్ళ భావం. భామహుడు స్వభావోక్తి వక్రోక్తులను గురించి చెప్పి స్వభావోక్తి కావ్యలక్షణం కాదని నిరాకరించటమే కాదు. వక్రోక్తిని అలంకారాలకు గీటు రాయిగా నిరూపించటం దీనినే సూచిస్తుంది. ఉద్భటుడు అలంకారాలన్నింటిలో ధ్వని ఉందంటాడు. అలంకారమంటే వాచ్యార్థాన్ని సౌందర్యమయం చేసేది కనుక ధ్వని దాని స్వభావమవుతుంది. ఆనందవర్ధనుడు అలంకారం ప్రాతిపదికగా ప్రతీయమానమయ్యే ధ్వనిని అలంకార ధ్వని గా నిరూపించటం కూడా అలంకారానికి వున్న వ్యంగ్యోపస్కారక లక్షణాన్నే తెల్పుతుంది.

BRAOU

## 22.3 అలంకార ప్రయోజనం

అలంకార సిద్ధాంతం రసధ్వని సిద్ధాంతాలతో పోల్చినపుడు పరిమితమైనదే కావచ్చు. కానీ అలంకారం కావ్య సౌందర్యం కారకం అన్న విషయంలో భిన్నాభిప్రాయానికి తావు లేదు. అలంకారం. ఆ సౌందర్యాన్ని ఎలా సాధించిపెడుతున్నదనేదే కీలకాంశం. అలంకార ప్రయోజనాన్ని నిర్ధారించే అంశం కూడా అదే.

అలంకారికులు కావ్య హేతువులుగా ప్రతిభ, వ్యుత్పత్తి అభ్యాసాలను గురించి చెప్పారు. అన్నింటిలోకి ప్రతిభకు పెద్దపీట వేశారు. ప్రతిభకు ఇచ్చిన నిర్వచనాలు, వివరణలు పరిశీలిస్తే అలంకారం నిర్వహించే ప్రయోజనాన్ని కూడా అర్థం చేసుకొనటం సులభం అవుతుంది. ఎందుకంటే కావ్య సౌందర్య హేతువైన కవి ప్రతిభే అలంకారాల జన్మస్థానం కనుక. ప్రతిభ, ప్రతిభావం, శక్తి ఇవి పర్యాయ పదాలు. ప్రజ్ఞ అన్న శబ్దంతో వీటిని వివరించటం జరిగింది. 'ప్రజ్ఞ నవనవోన్మేష శాలినీ ప్రతిభామతా' అని కావ్యకేతుకంలో భట్టతౌతుడు పేర్కొన్నాడు. నవనవవికాస శోభ కలిగిన ప్రజ్ఞ ప్రతిభ అని తాత్పర్యం ప్రజ్ఞ అంటే బుద్ధి. అది స్మృతి, మతి, ప్రజ్ఞ అని మూడు రకాలని రాజశేఖరుడు కావ్యమీమాంసలో చెప్పాడు. స్మృతి గడచిపోయిన విషయాలను స్మరించేది. మతి జరుగుతున్న విషయాలను తెలుసు కొనేది. ప్రజ్ఞ రాబోవు విషయాలను గ్రహించేది. అలంకార రూపకల్పన కూడా ఈవిధమైన మూడు దశావిశేషాలతో కూడిన బుద్ధివల్లనే సాధ్యమవుతుంది.

అసలు అలంకారం ఎందుకు? కవి తాను వర్ణించదలచుకొన్న వస్తువు యొక్క స్వరూప స్వభావాలను సమగ్రంగానూ, కొత్తగానూ, చమత్కార కారకంగాను పాఠకుల అనుభవానికి అందించటానికి. అప్పుడు కవి ముందు వుండేది వర్ణించ దలచిన వస్తువు. దానిని నిశితంగా పరిశీలించటం, దాని స్వరూప స్వభావాలను అర్థం చేసుకొనటం కవి ప్రథమ కర్తవ్యం. మతి మంతులైన కవులకు అది సాధ్యమవుతుంది. కవికి అవగతమైనది వస్తుగత వాస్తవికత. అలాంటి వాస్తవికతలకు సంబంధించిన పూర్వానుభవాలను గుర్తు చేసుకొనటం ద్వారా వాటితోటి సంబంధంలోనైనా, వాటికన్నా విశిష్టంగానైనా, వాటికన్నా భిన్నంగానైనా జరుగుతున్న దాని విలువను - కళ్ళ ముందున్న వస్తుగత వాస్తవికతను విలువను నిర్ధారించుకొనటం సాధ్యమవుతుంది. ఇది స్మృతికి సంబంధించిన దశ. అలంకారానికి కావలసిన ముడిసరుకు లభ్యమయ్యేది ఇక్కడి నుండే. స్మృతి కలశం నుండి ఏరుకొన్న ఒక శకలంతో వర్తమానాంశాన్ని పోల్చి చెప్పటం దగ్గరే అలంకారం పుడుతుంది. పోల్చటం ఎందుకొరకు ? అంటే భవిష్యత్తు కొరకు. గతంలో పొందిన అనుభవాలో చూచిన వస్తు గుణ లక్షణాలో స్మృతి నుండి వెలికి తీసి మతి మంతులు వర్తమానాంశాన్ని నిరూపించేది - తద్వారా ఒక నూతన ఫలితాన్ని, ప్రభావాన్ని తాము దర్శించి పాఠకులకు అందించటానికే. అందువల్ల అలంకారమంటే వర్తమానం గతంతోనూ భవిష్యత్తుతోనూ చేసే సంభాషణ అని చెప్పవచ్చు.

వర్ణనీయ వస్తువిషయాన్ని నూతనంగా చెప్పగలిగినది అలంకారం. అనంతంగా చేయగలిగిందీ అలంకారమే. వస్తువులో సౌందర్యాన్ని చూడటం ఆ సౌందర్యాన్ని పాఠకులకు అర్థమయ్యే రీతిలో ఆవిష్కరించటానికి తత్సంబంధ పరికరాలను గతం నుండి అనుభవాల నుండి ఏరి తెచ్చుకొనటం - పాఠకుల వరకు ఆ సౌందర్య ప్రసారాన్ని నిరాటకంగా కొనసాగించటం నిజమైన కవి లక్షణం అయితే దానికి సాధనం అలంకారం అనటంలో ఎలాంటి సందేహం లేదు. వస్తుగత నూతన పార్శ్వాన్ని చూపటం ద్వారా అప్రత్యక్ష విషయాన్ని ప్రత్యక్షీకరింప చేయటం, అమూర్తభావాన్ని రూపుకట్టించటం మొదలైన పనులను అలంకారం మాత్రమే చేయగలుగుతుంది.

"అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః
యథాస్మై రోచతే విశ్వం తథైవ పరివర్తతే" - అని ఆనందవర్ధనుడు చెప్పాడు. అపారమైన కావ్య సంసారంలో కవిబ్రహ్మ వంటి వాడు. అతనికి ఈ విశ్వాన్ని ఎట్లా తయారుచేయాలని అభిరుచి కలుగుతుందో దాని ప్రకారమే ఈ విశ్వమంతా అట్లాగే మారిపోతుంది అని తాత్పర్యం. కవుల అభిరుచిని నిర్ణయించేది వారికి అందుబాటులో వున్న

BRAOU

## అభ్యాసాలకు జవాబులు

1. అలంకారాలు మానవుల పరిశీలనాజ్ఞానం పెరిగి పోల్చిచూసుకొనే దృష్టి అభివృద్ధి చెందిన క్రమంలో ఆవిర్భవించాయి. వేదాలలో ఉపమ రూపకం మొదలైన అలంకారాల ప్రస్తావనవుంది. ఋగ్వేదంలో ఉపమ మొదలైన పారిభాషిక పదాలున్నాయి. వేదాంగమైన నిరుక్తంలో కూడా ఉపమాలంకార ప్రస్తావన వుంది. రెండవ శతాబ్ది నాటి రుద్ర దమనుడి శాసనం సాహిత్యంలో గద్యకావ్యాలైనా, పద్య కావ్యాలైనా అలంకృతాలై వుండాలని పేర్కొన్నది.

2. కవి ప్రతిభా జన్యమైనది అలంకారం. వర్ణనీయ వస్తు సౌందర్యాన్ని ఆవిష్కరింపచేయటానికి ఆ వస్తువును సమానధర్మాలు కానీ, వైషమ్య ధర్మాలు కానీ, వున్న మరొక వస్తువుతో పోల్చి కొత్తగా వ్యాఖ్యానించటం అలంకారం. ఇటువంటి అలంకారం అప్రత్యక్ష విషయాన్ని ప్రత్యక్షీకరింప చేస్తుంది. అమూర్త భావాన్ని రూపుకట్టిస్తుంది. అస్తిత్వంలోవున్న ప్రపంచాన్ని సౌందర్యవంతంగా మార్చటం అలంకారం వల్ల సాధ్యమవుతుంది. అలంకారం ద్వారా పాఠకుల భావనాశక్తికి పదును పెట్టుబడుతుంది. సాహిత్య సంస్కారం అభివృద్ధి చెందుతుంది.

BRAOU

తెలియచేసే 'వలె' వంటి సాదృశ్యవాచకాలు కూడా ఇందులో ఉంటాయి. ఉపమేయం ఒకటి కావచ్చు. అంతకన్నా ఎక్కువ కావచ్చు అలాగే పోలిక చెప్పటానికి ఒక ఉపమాన్నే స్వీకరించవచ్చు లేదా అంతకన్నా ఎక్కువ ఉపమానాల సహాయాన్ని కూడా తెచ్చుకోవచ్చు. ఈవిధంగా ఉపమేయ ఉపమానాల సంఖ్యా భేదాన్ని బట్టి ఉపమాలంకారంలో నాలుగు అవాంతర భేదాలుంటాయని నాట్యశాస్త్రం చెబుతున్నది. అంతేకాదు ఉపమాన ఉపమేయములు నిరూపించ బడటంలోని స్వరూప భేదాన్ని అనుసరించి ఉపమాలంకారంలో ప్రశంస నింద కల్పితం, సదృశం కించిత్స దృశం అనే ఐదు భేదాలున్నాయని కూడా నాట్యశాస్త్రం పేర్కొన్నది.

రూపకంలో కూడా రెండు అవాంతర భేదాలను యమకంలో పది అవాంతర భేదాలను చూపించింది నాట్యశాస్త్రం. భానుహుడి కావ్యాలంకారంలో ఒక్కసారిగా అలంకారాల సంఖ్య 38 కి పెరిగింది. అనుప్రాస అలంకారాన్ని రెండు అవాంతర భేదాలతో, యమకాలం కారాన్ని ఐదు విధాలైన అవాంతర భేదాలతో పేర్కొన్నాడు. ఉపమలో భేదంగా ప్రతివస్తూపను చెప్పాడు. ఆక్షేపంలోను, ఉదాత్తంలోను రెండు విధాల భేదాలను గుర్తించి చూపాడు. ఉపమాన ఉపమేయముల వర్ణనలో ఏర్పడే దోషాలను గుర్తించి చూపటం కూడా భామహుడి దగ్గర నుండి ప్రారంభమైంది. ఆయన ఏడు ఉపమాదోషాలను చూపాడు. గుణమేదో దోషమేదో తెలుసుకొని గుణాన్ని స్వీకరించి దోషాలను వదిలెయ్యటం ద్వారా కవులు తమ శక్తికి పదునుపెట్టుకోటానికి అలంకార శాస్త్ర రచనలు ఉద్దేశించబడ్డాయి కనుక ఈ రకంగా సాధారణంగా కనబడుతున్న ఉపమా దోషాలను గురించి హెచ్చరించటం అవసరమవుతుంది. భరతుడు లక్షణాలుగా పేర్కొన్న అతిశయం, ఆశీస్సు వంటివి భామహుడి కలానికి అలంకారాలయ్యాయి. భామహుడు హేతు, సూక్ష్మ లేశ, వార్త అనే నాలుగు అలంకారాలను వక్రోక్తి లేనందున అమోదించనన్నాడు. దీనిని బట్టి భామహుడి కాలానికే అలంకారాల సంఖ్యలో అభివృద్ధి మొదలైవుందని భావించవచ్చు.

దండి చెప్పిన అలంకారాలు 37. భామహుడు నిరాకరించిన హేతు, సూక్ష్మ లేశ అలంకారాలను దండి ఆమోదించాడు. ఉపమలో 32 భేదాలను గుర్తించాడు. ఉపమేయోపమానాలకు మధ్య వుండే సంబంధంలోని సూక్ష్మ భేదాలను గుర్తించిన లక్షణం నుండి ఇన్ని భేదాలు ఏర్పడ్డాయి. యమకంలో 315 భేదాలను గుర్తించ గలగటం దండి నిశితదృష్టికి నిదర్శనం.

BRAOU

ఉద్భటుడు 'అలంకార సార సంగ్రహం'లో 41 అలంకారాలను పేర్కొన్నాడు.రూపకంలో నాలుగు అవాంతర భేదాలను దీపకంలో మూడు భేదాలను ఉదాతంలో రెండు భేదాలను పేర్కొన్నాడు. యమకం, ఉత్ప్రేక్ష, అవయవం మొదలైన అలంకారాలు భామహాదులు చెప్పినవి ఈయన చెప్పలేదు. పునరుక్తవదాభాస, కావ్యలింగం, సకంర, దృష్టాంత అలంకారాలను కొత్తగా చేర్చాడు. ఇది ఇతని ఆవిష్కరణ.,

వామనుడు 33 అలంకారాల గురించి చెప్పాడు పర్యాయోక్తి, ప్రేయస్,రసవత్, ఊర్జస్వి, ఉదాత్త, భావిక, సూక్ష్మ అలంకారాలను పేర్కొనలేదు.

రుద్రటుడి కావ్యాలంకారంలో 73 అలంకారాలు కనబడతాయి. భామహోదుడు విడిగా చర్చించిన ఉపమేయోపమ అనన్వయాది అలంకారాలను రుద్రటుడు ఉపమాలంకారంలో భాగంగానే భావించాడు. హేతు, భావ, సామ్య, పిహిత అలంకారాలను ఇతను కొత్తగా పేర్కొన్నాడు. యమకంలో 58 అవాంతర భేదాలను చూపాడు. భామహాదులు వ్యాజస్తుతి అని చెప్పిన అలంకారాన్ని ఇతను వ్యాజశ్లేష అన్నాడు. కుంతకుడు ఇరవై అలంకారాలను మాత్రమే ప్రతిపాదించాడు. పూర్వీకులు ప్రతిపాదించిన ప్రేయస్, ఊర్జస్విన్,సమాహిత ఉదాత్త అలంకారాలు అలంకార్యాలు కానీ అలంకారాలు కాదని నిరూపించి నిరాకరించాడు. భోజుడు సరస్వతీ కంఠాభరణం లో 24 అలంకారాలను శబ్ద అర్థ మిశ్రాలంకారాలుగా పేర్కొన్నాడు. ఈ పద్ధతి నిర్ధారణ మరెవరిలోనూ కనబడదు. వనితకు భూషణాలెటువంటివో కావ్యానికి అలంకారాలు అటువంటివి అన్న అలంకారికుల నిర్ణయాన్ని విస్తరించి భోజుడు ఈ

శబ్దాలంకారాలని, అర్థాలంకారాలని రెండుగా విడదీసి చూపాడు. "శబ్దాభిదేయాలజ్కార భేదాదిష్టం ద్వయన్తునః" అని ప్రతి పాదించాడు. దండి వామనాదులు ఈ విభాగాన్ని ఆమోదించి శబ్దాలంకారాలను, అర్థాలంకారాలను వేరు వేరుగా చర్చిస్తూ వచ్చారు. అంతకుమించి అలంకారాల మధ్య సామ్య భేదాలను గుర్తించలేక పోయారు. శబ్దార్థ భేదాన్ని మించిన స్వభావ భేదమేదో అలంకారాలనో కొన్నింటిని మరికొన్నింటి నుండి వేరు చేసున్నదన్న దృష్టి అయితే బలపడలేదు కానీ ఉద్భటుడి దగ్గరకు వచ్చేసరికి సంఖ్య పెరుగుతూ, అధ్యయానికి అలివికాకుండా వున్న అలంకారాలను ఏదో ఒకరకంగా విభాగించి పెట్టాలన్న ఆలోచన కలిగింది. తన పూర్వీకుల వలె తాను కూడా శబ్దాలంకార అర్థాలంకార విభాగాన్ని పాటిస్తూనే ఉద్భటుడు తన కావ్యాలంకార సార సంగ్రహంలో అలంకారాలను ఆరువర్గాల కింద విడగొట్టాడు.

మొదటి వర్గంలో పునరుక్తవదాభాస, ఛేకానుప్రాస, అనుప్రాస లాటానుప్రాస అనే నాలుగు శబ్దాలంకారాలను రూపక, ఉపమ, దీపక, ప్రతివస్తూపమ అనే నాలుగు అర్థాలంకారాలను చేర్చాడు. రెండవ వర్గంలో ఆక్షేప అర్థాంతరన్యాసం 'వ్యతిరేక' విభావన, సమాసోక్తి, అతిశయోక్తి (మొత్తం) వున్నాయి. ఇక మూడవ వర్గంలో వున్నవి మూడే అలంకారాలు 'అవి' యథా సంఖ్య. ఉత్ప్రేక్ష, స్వభావోక్తి, నాల్గవ వర్గంలో ప్రేయస్, రసవత్, ఊర్జస్వి, పర్యాయోక్తి, సమాహిత, ఉదాత్త, శ్లేష - అన్న అలంకారాలున్నాయి. ఐదవ వర్గంలో ఉపహృతి, శేషోక్తి, విరోధ, అప్రస్తుత ప్రశంస-మొదలైన పదకొండు అలంకారాలున్నాయి. ఆరవ వర్గంలో కావ్యలింగ, దృష్టాంతాది ఆరు అలంకారాలు చెప్పబడ్డాయి. ఈ వర్గీకరణకు శాస్త్రీయమైన విధానమేమీ లేదు. ఇవి ఈ వర్గంలోనే ఎందుకు వుండాలి అంటే జవాబేమి లేదు చిందరవందరగా పడివున్న సామానును గమగబా ఆరు అరలలోకి సర్దేసిన పద్ధతిలా వుంది తప్ప ఈ వర్గీకరణకు అంతకుమించిన ప్రయోజనం లేదు.

అలంకారాలను శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరించటానికి ప్రయత్నించిన ప్రథముడు రుద్రటుడు ఇతను 9 వ శతాబ్దివాడు ఇతని రచన కావ్యాలంకారం. శబ్దాలంకారాలను విడిగా చెప్పాడు. 12వ అధ్యాయం నుండి 15వ అధ్యాయం వరకు నాలుగు అధ్యాయాలలో అర్థాలంకారాలను నాలుగు విభాగాలుగా వర్గీకరించి పేర్కొన్నాడు. అలంకారాల విభజనకు ప్రాతిపదికాంశాలుగా నాలిగింటిని ప్రతిపాదించాడు. అవి (1) వస్తువు, (2) ఉపమ (3) అతిశయం (4) శ్లేష - వస్తువు ప్రాతిపదికగా కలవి వస్త్వలంకారాలు. ఇవి 23 అని చెప్పాడు. ఉపమ ప్రతిపదికగా కలవి ఔపమ్య అలంకారాలు. ఇవి 21 అని పేర్కొన్నాడు. అతిశయం మీద ఆధారపడిన అలంకారాలు అతిశయోలంకారాలు ఇవి 12. ఇక శ్లేష ఆధారమైనవి 12. వీటిలో పరిశుద్ధ, శ్లేష అలంకారాలు, మరి రెండు సంకర అలంకారాలని చెప్పాడు ఈ విభజన వస్తువు, ఉపమ, అతిశయం, శ్లేష అనే నిర్దిష్ట సూత్రాల ప్రాతిపదికమీద జరిగింది. కనుక ఈ సూత్రీకరణకు ఒదిగే అలంకారాలు ఇంక ఏవి వున్నా కనబడినా ఈ వర్గీకరణలోని ఏవో ఒక విభాగంలో చేర్చుకొనటానికి వీలుందీ కనుక, ఈ సూత్రీకరణ కారణంగా అవి మిగిలిన అలంకారాల సమూహం కంటే భిన్నమైన విశిష్టమైన అస్తిత్వాన్ని నిలబెట్టుకొంటున్నాయి. కనుక ఇది శాస్త్రీయమైన వర్గీకరణ అయింది.

అయితే రుద్రటుడి ఈ వర్గీకరణలో ఒక ఇబ్బంది కూడా వుంది. ఒకే అలంకారం, అలంకార వర్గీకరణకు ప్రాతి పదికలయిన ఈ వస్తు, ఉపమ, అతిశయ, శ్లేషలలో ఏ రెండు మూడింటినో ఆధారంగా ఆ రెండు మూడు వర్గాలలోకి చేరే అవకాశం వున్నది. ఉదాహరణకు సహోక్తి, సముచ్చయ అలంకారాలు ఏకకాలంలో వస్తు ప్రాతిపదిక మీద వస్త్వలంకారాలలోకి, ఉపమ ప్రాతిపదికగా ఔపమ్య అలంకారంలోకి చేరుతున్నది. అలాగే ఉత్ప్రేక్షకు ఉపమ, అతిశయం రెండూ ఆధారమవుతున్నాయి. వస్తువు మొదలైన ప్రాతిపదికల నిర్ధారణలో సరిహద్దులు స్పష్టంగా పేర్కొనలేక పోవటం ఈ పరిమితికి కారణం అనుకోవచ్చు. ఏమైనా ఈ ప్రతిపాదనతో రుద్రటుడు అలంకారాల శాస్త్రీయం వర్గీకరణకు తొలిబీజాలు వేశాడు. ఆ తరువాత 1100 సంవత్సరాల ప్రథమ భాగంలో జీవించిన రుయ్యకుడు అలంకారాలను తర్కబద్ధంగా శాస్త్రీయంగా విశ్లేషించే ప్రణాళికా బద్ధరచన లక్ష్యంగా 'అలంకార సర్వస్వం' రచించి రుద్రటుడు ప్రారంభించిన పనిని సక్రమంగా సమర్థంగా పూర్తి చేశాడు.

BRAOU

దీపకం వంటి అలంకారాలు ఒకరకం. పోలిక వాక్యం ద్వారా సూచించబడే ప్రతి వస్తూపమ వంటివి మరొక రకం.

రుయ్యకుడి అలంకార వర్గీకరణలో రెండవది భేదం ప్రధానంగా కల అలంకారాలకు సంబంధించినది. వీటినే విరోధ మూల అలంకారాలుగా చెప్తారు. ఉపమాన ఉపమేయాలమధ్య భేదం సౌందర్య కారణంగా నిరూపించబడే అలంకారాలు ఈ కోవలోకి వస్తాయి. విరోధము అసంగతి, వ్యతిరేక మొదలైన అలంకారాలు ఇందుకు ఉదాహరణలు. ఈ కోవలోనివి :

**1. శృంఖలా బంధమూలక అలంకారాలు :** వరుసక్రమ నిర్మాణం ప్రధానంగానూ, స్పష్టంగాను కనిపించే అలంకారాలు ఈ వర్గంలోకి చేరతాయి. కారణమాల, ఏకావళి, మాలాదీపకం, సారము మొదలైన అలంకారాలు ఈ వర్గంలోవే.

**2. తర్కన్యాయమూల అలంకారాలు :** తర్కబద్ధమైన కార్య కారణ సంబంధం కవిత్వ సౌందర్య సాధనకై వినియోగించబడటం ప్రధానంగా వున్న అలంకారాలు ఈ విభాగంలోకి వస్తాయి. కావ్య లింగాలంకారం ఇందుకు మంచి ఉదాహరణ.

**3. వాక్య / కావ్య న్యాయ మూలకాలంకారాలు :** వాక్య నిర్మాణ సూత్రాలు కావ్య సౌందర్య హేతువులుగా కూర్చబడుతూ నిర్మించబడే అలంకారాలకు చెందిన విభాగం ఇది. యథా సంఖ్య వికల్పము, సముచ్చయము మొదలైనవి ఈ కోవలోవి.

**4. లోకన్యాయ మూలకాలంకారాలు :** సాధారణ మానవ జీవితానుభవం కావ్య సౌందర్య హేతువుగా పనికి వచ్చేట్లు నిరూపించే అలంకారాలు ఈ వర్గంలో చేరతాయి. వక్రోక్తి, పరివృత్తి తగ్గుణం, సమాధి, స్వభావోక్తి,ఉదాత్తం, వినోక్తి మొదలైనవి ఈ వర్గానికి చెందిన అలంకారాలు.

**5. గూఢార్థ ప్రతీతి మూలక అలంకారాలు :** వీటికే వ్యంగ్య మూలకవర్గమని పేరు. ధ్వని సూత్రమే సౌందర్య కారకం. అందువల్ల ధ్వని ప్రధానమైన అలంకారాలు ఈవిభాగం లోకి వస్తాయి. సమాసోక్తి, వ్యాజోక్తి ఈ భాగంలోకి వస్తాయి.

ఏ అలంకారానికైనా ఉపమానం, ఉపమేయం రెండు ప్రధాన ప్రాతిపదికలు. వాటి మధ్య సంబంధం ఏవిధంగా వున్నదో సూక్ష్మ సూక్ష్మంగా పరిశీలించటం వలన తెలియవచ్చిన ఆ సంబంధాలలోని వైరుధ్యాన్ని, వైశిష్ట్యాన్ని బట్టి అలంకార వర్గీకరణ చేశాడు రుయ్యకుడు. కావ్య సౌందర్యం భావనాత్మకత వల్ల సాధ్యమయ్యేదని గ్రహించిన రుయ్యకుడు అది ప్రధానంగా సాధ్యమయ్యేదని గ్రహించిన రుయ్యకుడు అది ప్రధానంగా పోలిక, భేదం స్పష్టత, అస్పష్టత అనే విరుద్ధాంశాల కలయికలో సాధ్యమవుతుందన్న గతితర్క సూత్రాన్ని పట్టుకొనటం వలన అలంకారాలను ఇంత శాస్త్రీయంగా సమర్థవంతంగా వర్గీకరించగలిగాడు. వీటిలో తర్కన్యాయముల వాక్యన్యాయమూల లోకన్యాయమూల అన్ని మూడు వర్గాలను కలిపి న్యాయమూలక వర్గం అంటే సరిపోతుందన్న భావన ఒకటి వుంది. తర్కశాస్త్రం, భాషాశాస్త్రం, లోకం అనే మూడు మహావిజ్ఞాన మూలాల నుండి సూత్రాలను, వ్యక్తీకరణ విధానాలను ప్రాతిపదికలుగా తెచ్చుకొనటం ఈ మూడు వర్గాల అలంకారాలు రూపొందటానికి కారణం. ఈ మూడింటిని కలిపి న్యాయమూల కాలని అంటే వర్గీకరణ మరింత సంక్షిప్తంగా నిశితంగా వుంటుంది. అప్పుడు అలంకారాలను కేవలం (1) సాదృశ వర్గం (2) విరోధివర్గం (3) శృంఖలాబంధ వర్గం (4) న్యాయమూలక వర్గం (5) వ్యంగ్య మూలక వర్గం అని అది ఐదు భాగాలుగా వర్గీకరించవచ్చు.

ఈ విధంగా అలంకారాలను వర్గీకరించి చెప్పిన రుయ్యకుడు స్వభావోక్తి, భావిక రసవదాది అలంకారాలను ఈ విభాగంలో చేర్చకుండా అన్ని అలంకారాలను చర్చించిన పిదప చివరలో ప్రత్యేకంగా చర్చించాడు. మిగిలిన అలంకారాలవలె అవి కేవలం ఒక పద్యంలోని ఒక భాగాన్ని ఆశ్రయించు కొన్నవి కాక మొత్తం మీద కావ్య జీవిత

## 23.4 ముఖ్య విషయాలు గుర్తుంచుకుందాం

- అలంకారాలు భరతుడు పేర్కొన్నది నాలుగు
- విష్ణుధర్మోత్తర పురాణంలో 18 అలంకారాలు చెప్పబడ్డాయి
- అత్యధిక సంఖ్యలో అలంకారాలను పేర్కొన్న రచన అప్పయ్య దీక్షితుని కువలయానందం
- భామహుడు అలంకారాలను శబ్దార్థాల ప్రాతిపదిక పై రెండు వర్గాలుగా విభజించాడు
- భోజుడు శబ్దాలంకారాలను, అర్థాలంకారాలను పేర్కొనటమే కాక ఉభయాలంకారం అనే కొత్త పరికల్పన చేశాడు. రూపకం అపహ్నుతి, అర్థాంతరన్యాసం ఉభయాలంకారాలన్నాడు.
- ఉద్భటుడు శాస్త్రీయ ప్రాతిపదిక ఏమీ లేకుండా అలంకారాలను ఆరువర్గాలుగా విభజించాడు
- రుద్రటుడు అలంకారాల శాస్త్రీయ వర్గీకరణకు ప్రయత్నించిన తొలి అలంకారికుడు
- అలంకారాల శాస్త్రీయ వర్గీకరణ రుయ్యకుడి అలంకార సర్వస్వంలో సమగ్రమైంది.
- రుయ్యకుడు అలంకారాలను ప్రధానంగా ఏడు వర్గాలుగా విభజించాడు
- రుయ్యకుడి అలంకార వర్గీకరణ ధ్వని సిద్ధాంతపు వెలుగులో జరిగింది.
- రుయ్యకుడిని అనుసరిస్తూ తాను కొన్ని కొత్త విభాగాలను చేర్చి విద్యానాథుడు అలంకారాలను 15 వర్గాల కింద విభజించాడు.

## 23.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి

1. అలంకారాల అభివృద్ధి చరిత్రను వివరించండి ?
2. రుయ్యకుని అలంకార వర్గీకరణ గురించి రాయండి.

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి.

1. భామహుడు అలంకారాల గురించి చెప్పిన విషయాలు రాయండి
2. ఉపమాభేదాల గురించి రాయండి

### అభ్యాసాలకు జవాబులు

1. భామహుడి దగ్గర నుండి ప్రారంభించి అలంకారాలను శబ్దార్థ భేదాల నుండి చూచే దృష్టి ఏర్పడింది. భరతుడు యమకం అనే శబ్దాలంకారం ఒక్కదానినే పేర్కొన్నాడు. తరువాతి వాళ్ళు ఇంకా కొన్ని చేరుస్తూ పోయారు. అందరు చెప్పిన అన్ని అలంకారాలను పునరుక్తిని తొలగించి చూస్తే శబ్దాలంకారాలు 14 అవి (1) యమకము (2) అనుప్రాస (3) పునరుక్తవదాభాస (4) ఛేకానుప్రాస (5) లాటాను ప్రాస (6) వక్రోక్తి (7) శ్లేష (8) చిత్ర (9) క్రమం (10) ముద్ర (11) దీపకం (12) యుక్తి (13) పఠితి (14) గుమ్ఫన చిత్రం. వీటిలో ఛేకానుప్రాస లాటాను ప్రాస వృత్త్యను ప్రాసతో కలిసి అనుప్రాసలో భాగమే అవుతాయి. ఆ రెండింటిని తీసి వేస్తే అప్పుడు శబ్దాలంకారాలు 12 అవుతాయి. వాటిలో యమకం, అనుప్రాస, పునరుక్తవ దాభాస, శ్లేష, చిత్ర అలంకారాలే శబ్దాలంకారాలుగా ప్రసిద్ధాలు.

2. భారతీయ అలంకార శాస్త్ర చరిత్రలో రుద్రటుడు అలంకార సంప్రదాయానికి బలమైన ప్రతినిధి. రుద్రటుడు 900 సంవత్సరాల లోపల జీవించాడు. ధ్వని కారికా రచయితకు సమకాలికుడు కావచ్చునని అలంకార

DOAB

# భాగం - 24 ప్రసిద్ధ శబ్దార్థాలంకారాలు

విషయక్రమం


24.0 ఉద్దేశం

24.1 ప్రవేశిక

24.2 శబ్దాలంకారాలు

24.2.1 అనుప్రాస

24.2.2 యమకం

24.3 అర్థాలంకారాలు

24.3.1 ఉపమాలంకారం

24.3.2 ఉత్ప్రేక్షాలంకారం

24.3.3 రూపకాలంకారం

24.3.4 అతిశయోక్త్యలంకారం

24.3.5 దీపకాలంకారం

24.3.6 ప్రతివస్తూపమాలంకారం

24.3.7 విరోధాలంకారం

24.3.8 కారణమాలాలంకారం

24.3.9 కావ్యలింగాలంకారం

24.3.10 యథాసంఖ్యాలంకారం

24.3.11 సమాసోక్తి అలంకారం

24.3.12 నిదర్శనాలంకారం

24.3.13 అర్థాంతర న్యాసాలంకారం

24.3.14 వ్యాజోక్తి అలంకారం

అభ్యాసం - 1

అభ్యాసం - 2

24.4 ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

24.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

అభ్యాసాలకు జవాబులు


BRAOU

## 24.0 ఉద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ కింది విషయాలను వివరించగలుగుతారు. :

- శబ్దాలంకారాలకు అర్థాలంకారాలకు వున్న భేదం
- అలంకార లక్షణాలు - అన్వయ విధానం

## 24.1 ప్రవేశిక

నాట్యశాస్త్ర కాలానికి నాలుగుగా వున్న అలంకారాలు క్రమంగా పెరుగుతూ రావటం వల్ల వాటిలో సామాన్యాంశాల ప్రాతిపదికపైన శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు అన్న భేదం ఏర్పడింది. అర్థాన్ని అపేక్షింపక కేవలం

"లేమా దనుజుల గెలువఁగలేమా నీవేల నడఁగి లేచితివిటురా
లేమాను మానవేనిన్, లేమా విల్లంది కొనుము లీలంగేలన్"

అన్న ఈ పద్యంలో పోతన 'లేమా' అన్న రెండు వర్ణాలను పెక్కు పర్యాయాలు అవృతం చేశాడు.

లక్ష భక్ష్యాలు తినే లక్ష్మయ్యకు ఒక భక్ష్యం లక్ష్యమా అన్న వాక్యంలో 'క్ష' కారం పలుమార్లు అవృతం కావటం వృత్యానుప్రాస లక్షణమే.

జలనిధి సార్వభౌమ తనుజా దనుజారుల యేఁగు పెండ్లినాఁ
డలఘుఁడు విశ్వకర్మ యభవాజ్జ భవాదులు మెచ్చఁజేసెఁగౌ
శలమున దీని దీనిపయి ( జారు రమాపరమానుషంగుడై
యలరెఁగదాగదాధరు డహస్కరుపై నౌరపైనకైవడిన్

ఇది వసుచరిత్రలోని పద్యం. మొదటి పాదంలో - తనూజ అన్న వ్యంజనాలు, రెండవపాదంలో భవా అన్న అక్షరాలు, మూడవ పాదంలో రమా అన్న రెండక్షరాలు నాల్గవ పాదంలో గదా అన్న రెండక్షరాలు పునరావృతం అయినందువలన ఇందులో వృత్యనుప్రాస అలంకారం వున్నదని చెప్పవచ్చు. "వనజముఖుల్గ నుం"ని రవారి తవారి తరంగరంగనర్తన సవిలభ్రమ భ్రమణ రంగదభంగ రథాంగ ధామమున్ అనే పద్యం కూడా ఇందుకు ఉదాహరణ.

## 24.2.2 యమకం

BRAOU

యమకంలో వర్ణసముదాయం అవృతమవుతుంది. ఒక వర్ణం కానీ కొన్ని వర్ణాలు కానీ అవృతమైతే అనుప్రాస అట్లాకాక ఒక పదాన్ని కానీ స్వరవ్యంజన సముదాయాన్ని కానీ యథాతథంగా అవృత్తి చేసినచో అది యమకం. యమకం ఒకే పాదంలో వుంటే ఏకపాద యమకం. అది ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ పాదగత భేదాలచేత నాలుగు రకాలు. (4) రెండు పాదాలలో యమకం వుంటే అది ద్విపాద యమకం. దీనిలో మళ్ళీ అరు అంతర్గత భేదాలున్నాయి. (6) మూడు పాదాలలో యమకం వుంటే అది త్రిపాద యమకం. ఇది మళ్ళీ నాలుగు రకాలు (4) నాలుగు పాదాలలో యమకం వుంటే అది చతుష్పాదయమకం (1) ఈ విధంగా పాదగతయమక భేదాలు మొత్తం 4+6+4+1 → 15, వీటిలో మళ్ళీ యమకం పాదం ప్రారంభంలో వుందా, మధ్యలో, వున్నదా అంతంలో వున్నదా లేక ఏ రెండు స్థానాలలో కానీ లేక మొత్తం మూడు స్థానాలలో కానీ వున్నదా అన్న దానిని బట్టి ఏడు భేదాలున్నాయి. అప్పుడవి 15 × 7 → 105 అవుతాయి. వీటిలో ఒక్కొక్కదానిలో మళ్ళీ వ్యవహిత, అవ్యవహిత, వ్యవహితావ్యవహిత భేదాలున్నాయి. అప్పుడవి 105 × 3 → 315 అవుతాయి. దండి తన కావ్యాదర్శంలో ఈవిధంగా 315 యమక బేధాలను సూచించాడు.

వీటిలో పాదయమకం, ముక్త పదగ్రస్తం అనే రెండు భేదాలను పరిచయం చేసుకొందాం.

ఒకే పదాన్ని గానీ, ఒకే విధమైన స్వరవ్యంజన సముదాయాన్ని గానీ - ఒక పాదంలో నైనా, ఒకటి రెండు మూడు నాలుగు పాదాలలో ఏ రెండు పాదాలలోనైనా లేదా మూడు పాదాలలోనైన కాకపోతే నాలుగు పాదాలలోనైనా - అవృతం చేస్తే అది పాదయమకం అవుతుంది. నాలుగు పాదాలున్న పద్యంలో రెండు నాలుగు పాదాలలో ఒకే రకమైన పద సముదాయం అవృతం అయిన పాదయమక భేదాన్ని ఈ కింది ఉదాహరణలో చూడండి.

ఔరా ! ఓ నృపాలకు
మారా ! మను ! మదనసమ! రమాధుర్యుఁడనై
ధీరా ! నృసింహ ! కూడితి
మారామను మదన సమర మాధుర్యుఁడవై

ఈ పద్యంలో రెండవ పంక్తి యథాతథంగా నాల్గవ పాదంలో అవృతమైంది. వర్ణవిన్యాసం యథాతథమే అయినా పదవిభాగం విశేషార్థ ప్రాతిపదికన వేరయింది. మనకు అవసరమైంది - ఒకే విధమైన స్వరవ్యంజన సముదాయం

రూపొందుతుంది. ముఖము చంద్రుని వలె వున్నది అన్నప్పుడు ఉపమాలంకారంగా వున్నది - ముఖము చంద్రుడు కాబోలు అంటే ఉత్ప్రేక్ష, ముఖమే చంద్రుడు అంటే రూపకం, ఇది చంద్రుడే అంటే అతిశయం 'ముఖం ముఖం వలె వున్నది అంటే అనన్వయం' చంద్రుడు ముఖం వలె వున్నాడు అంటే ప్రతీపం - ఇలా కొత్తకొత్త అలంకారాలుగా రూపొందుతుంది. అందువల్లనే ఉపమను 'నటి' గా పేర్కొన్నారు. అది చిత్ర విచిత్రాలైన వేషభేదాలతో కావ్యరంగం మీద నర్తించేనటి.

## 24.3.2 ఉత్ప్రేక్షాలంకారం

ఉత్ప్రేక్ష అంటే వూహ. వస్తువును బట్టిగానీ, హేతువును బట్టి గానీ, ఫలాన్ని బట్టి గాని ఊహచేయటం ఉత్ప్రేక్షాలంకారం. ఉపమానపు ధర్మసంబంధరూపమైన నిమిత్తంచేత ఉపమేయంతో ఉపమానానికి అభేదాన్ని వూహించటం ఉత్ప్రేక్ష అవుతుంది. ఉపమానం యొక్క గుణ క్రియాదుల సంబంధంచేత ఉపమేయం, ఉపమానంగానే వూహించబడటం ఇందులో జరుగుతుంది. చైతన్య వంతులైన మనుషుల యొక్క, అచేతనములైన వృక్షాదుల యొక్క, స్వభావం ఒక వస్తువుకు మరొక వస్తువు తో అభేదాన్ని వూహిస్తే అది వస్తూత్ప్రేక్ష దీనికే స్వరూపోత్ప్రేక్ష అని కూడా పేరు. దీనిలో ఉక్తవిషయం, అనుక్త విషయం అన్న రెండు అవాంతర భేదాలున్నాయి చీకటిని చక్రవాకముల విరహాలవలపు పొగుగా తలంతును - అన్నప్పుడు చీకటిని పొగతో అభేదం చేసి వూహించటం జరిగింది. కనుక ఇది వస్తూత్ప్రేక్ష. ఇక్కడ తమోరూప విషయం చెప్పబడింది కనుక ఇది ఉక్తి విషయ ఉత్ప్రేక్షకు కూడా ఉదాహరణ. చీకటి అంగములను అలదుచున్నది కాబోలు అన్నపుడు దాని వ్యాప్తిని లేపనంతో అభేదం చేసి వూహించటం జరిగింది. అలాగే ఆకాశం కాటుకను వర్షించుచున్నది కాబోలు అన్నపుడు చీకటి వ్యాప్తిని కాటుక వానతో అభేదంగా ఊహించటం జరిగింది. ఈ రెండు చోట్ల తమోరూప విషయం ప్రత్యక్షంగా చెప్పబడలేదు. అందువలన ఇవి అనుక్త విషయ ఉత్ప్రేక్షలు అవుతాయి.

BRAOU

హేతువు కాని దానిని హేతువుగా వూహించటం హేతూత్ప్రేక్ష. చంద్రుడు నీ ముఖకాంతిని పొందు అభిలాషచే పద్మములతో విరోధించుచున్నాడు - అన్న ఉదాహరణను గమనించండి. ముఖాన్ని చంద్రుడితో పోల్చటం మనకు తెలిసినదే. ఇక్కడ చంద్రుడే ముఖ కాంతిని పొంద దలిచినట్లు ఊహ చేయటం జరుగుతున్నది. చంద్రుడికి పద్మాలకు సహజవైరం. చంద్రోదయం సమయానికి పద్మాలు ముడుచుకొంటాయి. ముఖాన్ని పద్మంతో పోల్చటం కూడా ప్రసిద్ధమే. చంద్రుడికి పద్మాలకు వున్న ప్రకృతి సహజ వైరుధ్యాన్ని ముఖ పద్మ సౌందర్య గ్రహణానికి కారణంగా వూహించటం జరిగింది. కనుక ఇది హేతుత్ప్రేక్ష.

ఫలితం కాని దానిని ఫలితంగా వూహించటం ఫలోత్ప్రేక్ష పద్మము నీ పద సాయుజ్యం పొందాలని కాబోలు జలపాన తప మొనరించుచున్నది - అన్న ఉదాహరణను గమనించండి. స్త్రీ పాదాలను పద్మాలతో పోలుస్తారు. ఆ పాదాలు ఎంత సుకుమారమైనవి, మృదువైనవి, ఎఱ్ఱనైనవి, పరిమళ భరితమైనవి అంటే పద్మమే తాను స్త్రీ పాదం వలె కావలెనని తపస్సు చేసేటంత. పద్మాలు నీటిలో వుంటాయి. అంటే అవి నిత్యం జలపానం చేస్తాయన్నమాట. ఆ సహజస్థితికి స్త్రీ పద సమైక్యం పొందటం అన్నది ఫలంగా వూహించటం జరిగింది. పద్మం పాదంతో ఏకత్వం పొందటం ఎన్నటికీ జరగదు. ఫలం కానిది ఫలంగా వూహించబడింది కనుక ఇది ఫలోత్ప్రేక్ష.

ఉత్ప్రేక్షకు ఉదాహరణ ఈ కింది పద్యం చూడండి.

సకల సీమంతినీ లోక సమతిశాయి
భాగ్యవర్ణావళులు వ్రాసెఁబద్మగర్భుఁ
డనగ గర్పూర తిలక రజోవదాత
ఫాలమునఁ గుంతల శ్రేణి పడఁతి కలరు - ఆముక్త మాల్యదలోది ఈ పద్యం. గోదాదేవి వర్ణించబడుతున్నది. గోదాదేవి ఫాలభాగం మీద పడుతున్న నల్లని గుండ్రని ముంగురులు ఇందులో వర్ణనీయ వస్తువు. ఫాలభాగం మీద పడే ఆ వెంట్రుకలు నల్లని గుండ్రని అక్షరాలవలె వూహ చేయబడ్డాయి. సమస్త స్త్రీలోకాన్ని గోదాదేవి సౌందర్యం

ఉదా : ఓరాజా ! నీ పలుకులందమృతముండగా భ్రాంతులు దానిని చంద్రునందు గనుచున్నారు. ఇక్కడ రాజు గారి మాటల మాధుర్యమే అమృతం అన్నది అతిశయోక్తి - చంద్రునియందున్నది అమృతం కాదనే అపహ్నుతంలో కూడి వున్నది.

**3. భేదకాతిశయోక్తి** : లోకసామాన్యమగు విషయానికి అన్యత్వకల్పనం చేయటం దీని లక్షణం ఈ కల్పన వల్ల లోకాతిశాయిత్వం సమకూరుతుంది.

ఉదా : ఈ రాజు గాంభీర్యమే వేఱు, ధైర్యమే వేఱు. లోకసామాన్య గాంభీర్య ధైర్యాల కన్నా భిన్నత్వం ఇక్కడ రాజుగారి యందు కల్పించబడింది.

**4. సంబంధాతిశయోక్తి** : సంబంధం లేనిచోట సంబంధం వున్నట్లు వర్ణించటం సంబంధాతిశయోక్తి.

ఉదా : ఆ పట్టణపు మేడలు చంద్రమండలమును తాకుచున్నవి

**5. అసంబంధాతిశయోక్తి** : సంబంధం వున్నా లేదని వర్ణించటం

ఉదా : ఓ రాజా ! నీవు దాతవై వుండగా మేము కల్పవృక్షములను గౌరవింపము. కల్పవృక్షం కోరినదల్లా ఇస్తుంది కనుక దానికి గౌరవం. రాజు కోరినవన్ని ఇస్తున్నప్పుడు కల్పవృక్షాన్ని గౌరవించనవసరం లేదని చెప్పటం కల్పవృక్షానికి గౌరవించ దగిన సంబంధం వున్నా ఇప్పుడా సంబంధం తిరస్కరించబడింది కనుక ఇది అసంబంధాతిశయోక్తి.

**6. అక్రమాతిశయోక్తి** : కారణము, కార్యము, ఏకకాలంలోనే అయినట్లు వర్ణించటం అక్రమాతిశయోక్తి.

ఉదా : రాజా ! నీబాణములు వారిని, శత్రువులు భూమిని ఒకేసారి ఆలింగనం చేసుకుంటున్నారు. బాణాలు నారియందు సంధించి వదలటం కారణం ఆ బాణాలు తగిలి శత్రువులు నేలకూలటం కార్యం. కారణం ముందు కార్యం తరువాత. కానీ ఇక్కడ కారణం కార్యం రెండూ ఒకే కాలంలో జరిగినట్లు చెప్పబడింది. ఇది అతిశయోక్తి - అక్రమాతిశయోక్తి.

BRAOU

**7. చపలాతిశయోక్తి** : కారణ జ్ఞానం వలననే కార్యం అయినట్లు చెప్పటం చపలాతిశయోక్తి.

ఉదా : ప్రియుడు వూరికి వెళ్తానని చెప్పగానే స్త్రీకి వుంగరం కంకణమైంది.

ప్రియుడి విరహం కారణం - ప్రియురాలి చిక్కిపోవటం కార్యం. చిక్కిపోవటం ఎంత తీవ్రస్థాయికి అంటే వుంగరం గాజయ్యేంతగా. అయితే ఇక్కడ ప్రియుడు ఇంకా వెళ్ళనే లేదు. వెళ్తానని అన్నాడు అంతే కారణజ్ఞాన మాత్రం చేతనే ఆమె చిక్కిపోయింది. కనుక ఇది చపలాతిశయోక్తి.

**8. అత్యంతాతిశయోక్తి** : కారణ కార్యాల ముందు వెనుకలు తారుమారైనట్లు వర్ణిస్తే అది అత్యంతాతిశయోక్తి.

ఉదా :పడతి కోపాన్ని ముందే విడిచి పెట్టింది. ప్రియుడామెను బ్రతిమిలాడుకొన్నాడు.

ప్రియుడి పై ప్రియురాలికి కోపం వచ్చింది. ప్రియుడు బ్రతిమిలాడటం కారణంగా ఆమె కోపం విడిచిపెట్టాలి. ఇది కారణ కార్యాల క్రమం. దానిని తారుమారుచేసి ఆమె కోపాన్ని ఎప్పుడో విడిచింది. అతనామెను బ్రతిమాలుతున్నాడు అనటం జరిగింది. ఇది వారిద్దరి అన్యోన్యతను, అవగాహనను చమత్కారంగా వ్యక్తీకరిస్తుంది. కనుక అత్యంతాతిశయోక్తి.

ఈ పద్యం చూడండి :

చంచలనేత్రతాల్చు జలజాత మృణాళ సరంబు వేగ, స
ళ్ళించినఁబాఱుతెంచి కబళించి ? తదూష్మకు నంగలార్చురా
యంచ కుచేష్టఁ గాంచి, యిఁకనైనను గందు మొ యంచు మోమెపీ
క్షించినఁ దోఁచులేనగవు సేరుచు బోంట్ల కొకింత ప్రాణమున్.

ఇది ఆముక్తమాల్యద లోనిది. గోదాదేవి విరహాన్ని వర్ణించే సందర్భంలోనిది. గోదాదేవి జలజాత మృణాళ సరం ధరించింది. విరహోపశమనానికి నీటిలో పుట్టిన తామర తూళ్ళు దండగా చేసి వేస్తే ఆమె హృదయంలో తాపానికి

తనను విముక్తం చేయమని ప్రాధేయపడుతున్నాడు. సంగీత ఫలంలో సగమైనా దయతో ఇవ్వు ! చేప మ్రింగిన గ్రుక్కెడు నీళ్ళలో సముద్రానికి కొరత వస్తుందా ! నాకు కొంత సంగీత ఫలమిస్తే శ్రీహరి సంకీర్తనకు కొదవ ఏర్పడుతుందా అని తాత్పర్యం.

చేప మ్రింగిన గుక్కెడు నీళ్ళలో సముద్రానికి కొరత వస్తుందా ? అనేది ఒక వాక్యం శ్రీహరి సంకీర్తనకు కొదవ వస్తుందా అనేది మరొక వాక్యం. వర్ణనీయ అంశం శ్రీహరి సంకీర్తన లో భాగం అడగటం. అది ఉపమేయ వాక్యం. ఉపమాన వాక్యం చేప మ్రింగిన గ్రుక్కెడు నీళ్లవల్ల కొరత ఏర్పడుతుందా అన్నది. రెండు వాక్యాలలోనూ ప్రయోగించబడిన కొరత,కొదయె అన్న పదాలు సమాన ధర్మాన్నే చెపుతున్నాయి. సాధర్మమే ఇందులో వున్నది కనుక ప్రతివస్తూపమ.

## 24.3.7 విరోధాలంకారం

ప్రస్తుత వర్ణనీయ విషయ విశేషాన్ని చూపటం కొరకు పరస్పర విరుద్ధములుగా కనబడే పదార్థాల మధ్య సంబంధాన్ని చూపటం ఎక్కడ వుంటుందో అది విరోధాలంకారం.

శరదృతువును వర్ణిస్తూన్న సందర్భంలో రాజహంసల ధ్వని వృద్ధి పొందుచున్నది. నెమళ్ళ క్రేంకార ధ్వని క్షీణించుచున్నది - అన్న వాక్యంలో ఒకే ధ్వని యందు వృద్ధి క్షయములనే విరుద్ధ ధర్మాలు వర్ణింపబడినవి కనుక ఇది విరోధాలంకారం. క్రియ విరోధం వుంది ఇందులో. అలాగే గుణ విరోధంతో కూడా విరోధాలంకారం వుంటుంది.

ఉదా : తామరతూడులవంటి బాహువులు, అరటిచెట్ల వంటి తొడలు
పద్మమువంటి ముఖం, నల్లకలువల వంటి నేత్రాలు
కలిగినదైనా నీరూపం నాకు తాపాన్నే కలిగిస్తున్నది.

BRAOU

ఇందులో స్త్రీ శరీర సౌందర్యం వర్ణితం. తామర తూళ్ళు, అరటిబోదెలు, పద్మాలు, కలువలు. ఉపమానాలు ఇవన్నీ శరీరాన్ని చల్లబరిచేవి. కాని ప్రియుడికి అమె తాపకారణం అవుతున్నది. అందువల్ల ఇక్కడ గుణవిరోధం వున్నది. జాతి ద్రవ్య విరోధ భేదాలు కూడా విరోధాలంకారంలో భాగాలే.

విరోధం ఒక అలంకారమని దండి పేర్కొన్నాడు. కానీ చంద్రాలోకం దగ్గరకు (11వ శతాబ్ది) వచ్చేసరికి విరోధం ఒక అలంకారంగా కనబడదు. విరోధాభాస అన్నపేరుతో కనబడుతుంది. విరోధం ఆపాతరమణీయంగా చెప్పబడటం విరోధాభాస.

ఈ ఉదాహరణ చూడండి

సారసకైరవంబులకుఁజంద్రదినేంద్రవిరోధ మంచకుం
బారములేని మందగతి భారము దెమ్మరకున్ ఫణిగ్రహ
క్రూర విఘాతమంగజునకుం గడతేరని భీమవీక్షణాం
గారకవైరమింత తలకం బని లేదు మనోజుధాటికిన్.

వసుచరిత్రలో పద్యం ఇది. వసురాజు వలపులో చిక్కుకొని గిరిక మన్మధబాధకు తాళలేక ఒంటరిగా తిరుగుతుంటే చెలికత్తెలు వచ్చి అమెను ఆదరించి భయపడవద్దని చెప్పిన సందర్భంలోది.

మన్మథుడి సామగ్రి పద్మాలు, కలువలు, హంసలు, మలయమారుతం - మన్మథుడికి, మన్మథుడి సామాగ్రికి భయపడనవసరం లేదు. ఎందువల్ల నంటే వాళ్ళే కడలేని ఆపదలలో వున్నారు. పద్మాలకు చంద్రుడితో, కలువలకు సూర్యుడితో వైరం. హంసలకు మందగతి - మలయమారుతం పాముకు ఆహారం. మన్మథుడు అంగారక గ్రహపీడేతుడు.

మధ్యాహ్నం అయిన విషయం ఎలా తెలియాలి. అది సమర్థనీయాంశం అయింది. దానిని సమర్థించటానికి పద్మాలకు బంధువైన సూర్యుని యొక్క కిరణముల వలన వేడెక్కిన సూర్యుని యొక్క కిరణముల వలన వేడెక్కిన సూర్యకాంత మణుల వేదికలపైకి కరిగి జారిపడుతున్న మంచుబొట్లు వలన కలుగుతున్న చుయ్ చుయ్ అనే శబ్దాలు హేతువుగాచెప్పబడ్డాయి. కనుక ఇది కావ్యలింగం. చివరిరెండు పంక్తులలో హేతుకల్పన జరిగింది.

## 24.3.10 యథాసంఖ్యాలంకారం

ఇది వాక్యన్యాయమూలక మైన అర్థాలంకారం. దీనిని క్రమాలంకారం అని కూడా వామనాదులు వ్యవహరించారు. ఒకదాని తరువాత ఒకటిగా వరుసగా సమాన సంఖ్యాకములగువాని యొక్క సమన్వయం యథాసంఖ్యం. మొదట ఒక వరుసలో చెప్పిన వస్తువులకు క్రమభంగం లేకుండా వాటికి అనుగుణంగా అర్థాలను అన్వయించేట్లు వరుసగా చెప్పటం యథాసంఖ్యం.

ఉదా : శత్రుని మిత్రుని విపత్తిని జయింపుము రంజింపుము

భజింపుము → శత్రుని, మిత్రుని, విపత్తిని - అన్నవి మూడు ద్వితీయావిభక్తి అంతంగా గల పదాలు - ఇవి ఒక క్రమిక - మూడు క్రియాపదాలు జయింపుము, రంజింపుము, భజింపుము - ఇదొక క్రమిక. మొదటి క్రమిక యందలి మొదటి పదంతో రెండవ క్రమికలోని మొదటి పదం అట్లాగే మొదటి క్రమికలోని రెండు మూడు పదాలతో రెండవ క్రమికలోని రెండు మూడు పదాలు వరుసగా సమన్వయం పొందుతాయి. సంఖ్యాక్రమాన్ని బట్టి అన్వయం పొందాయి కనుక యథాసంఖ్యం అయింది. శత్రుని జయింపుము, మిత్రుని రంజింపుము, విపత్తును భంజింపుము అన్న మూడు వాక్యాలు సిద్ధిస్తాయి. రెండు క్రమికలలోని పదములు సంఖ్యాక్రమాన్ని బట్టి అన్వయం పొందాయి కనుక ఇది యథాసంఖ్యా లంకారం.

ఈ ఉదాహరణ పద్యం పరిశీలించండి.

స్వరుఖరతాబ్రసాహిరిపుజాల మదాచిర రుక్శిఖి ప్రభా
కరకబకాతి వాస్రుృతికిగా లవణేక్షుసురాజ్యదధ్యుదా
కరములు దుగ్ధ శుద్ధ జలకంధులు నాఁగల యట్టి సప్తసా
గరములు మేఘు డానెనొకొ కాయనఁగా ఁగమపట్టెవీనిచేన్

BRAOU

అముక్తమాల్యదలో వర్షరుతు సందర్భంలో పద్యం ఇది. స్వరు అంటే పిడుగు, ఖరతా అంటే తీక్షణత అప్ + రస → అబ్రసా = నీటి యొక్క రుచి, అహిరుపు అంటే పాములకు శత్రువైన నెమళ్ళ, జాలమంటే గుంపు యొక్క మద - గర్వం, అచిరరుక్ = అంటే కాసేపే వుండే మెరుపు, శిఖి = అగ్ని యొక్క ప్రభా = కాంతి, కరక = వడగళ్ళు, బక = తెల్లకొంగలు - స్వచ్ఛమైన నీటిని ప్రవహించటాన్ని బట్టి మేఘుడు ఉప్పుమొదలైన సప్తసాగర జలాలు తాగాడా అన్నట్లుగా వుంది - అన్నది ఈపద్య తాత్పర్యం.

ఈ పద్యంలో ఒకటిన్నర పాదాలలో మేఘుడు వర్షించిన సమయంలోని అంశాలు వున్నాయి. అవి క్రమంగా పిడుగు తీక్షణత, నీటిరుచి, నెమళ్ళు పురివిప్పి గర్వంగా తిరగటం, మెరుపు, వడగళ్ళు, తెల్లకొంగల స్వచ్ఛతకలిగిన నీరు ఇదొక క్రమిక. ఇది మేఘుడు ఎక్కడ నుండి పొందాడో వాటి క్రమిక లవణేక్షు అన్న రెండవ పాదపు అర్థభాగం నుండి మూడవపాదంలోని శుద్ధ జలకంధులు వరకు వున్నది. ఈ క్రమికలో లవణసముద్రం, చెరుకుసముద్రం, సురసముద్రం, ఆజ్యసముద్రం దధిసముద్రం, దుగ్ధ సముద్రం, శుద్ధ జలసముద్రం, అన్న ఏడు సముద్రాలున్నాయి.

| మొదటి క్రమిక లో వరుస | - | రెండవ క్రమికలో వరుస |
|---|---|---|
| పిడుగు తీక్షణత | - | ఉప్పుసముద్రం |
| అబ్రసఅంటే నీటిరుచి | - | చెరుకు సముద్రం |
| అహిరిపు జాలమదం నెమళ్ళ ఉబ్బు | - | సురసముద్రం |

ఏదైనా ఫలం బోధింపబడితే అది నిదర్శనాలంకారం అని దండి నిర్వచించాడు. సదృశవాక్యార్థాలకు ఐక్యారోపం నిదర్శనాలంకార లక్షణమని చంద్రాలోకం నిర్వచిస్తున్నది. రెండు వాక్యార్థాలకు అంటే రెండు వస్తువులకు లేదా ప్రకృతా ప్రకృత ధర్మాలకు ఐక్యారోపణం దీని లక్షణం. వాక్యార్థ వృత్తి, పదార్థ వృత్తి సదసదర్థబోధన రూపం - అని ఇది మూడు రకాలు.

ఉదాహరణ : ఊతనీరు చెలఁదినేఁతమూటాయిటి
దూది యెండ పసుపు దొత్త్రి యక్క
రంబు మేను, దీని రహిఁబుణ్యమమ్ముట
కప్పురంబు వెట్టి యుప్పుగొనుట

ఆముక్తమాల్యదలోది. గానఫలమిచ్చి ధర్మసాధనమైన శరీరాన్ని కాపాడుకొనమని బ్రహ్మరాక్షసుడు మాలదాసరిని అడిగినపుడు - మాలదాసరి శరీరం మిథ్య అని ప్రతిపాదించి దాని కోసం మంగళకైశికి గానఫలం ధారపోయటం కప్పురం పెట్టి ఉప్పు కొనుక్కొనటం వంటిదని చెప్పాడు.

శరీర అల్పత్వాన్ని చెప్పటానికి సదృశవాక్యాలు ఐదు ఇందులో ప్రయోగించబడ్డాయి.
1. ఊతనీరు = జారిపోయేనీరు 2. చెలది నేతమూట = పాలెపురుగు దారాలతో కప్పిన మూట 3. అయిటిదూది = బూరుగు దూది (ఇట్టే గాలికెగిరిపోయేది) 4. యెండ పసుపు (ఎండలో పెట్టిన పసుపు నల్లబడుతుంది) 5. తొత్రియక్కరంబు = బోసినోటి వాడుచ్చరించిన అక్షరం బుద్బుదప్రాయమైన శరీర లక్షణాన్ని చెప్పే సదృశవాక్యాలివి సదృశా వాక్యాలకు ఐక్యారోపం జరిగింది. కనుక ఇది నిదర్శనాలంకారం.

BRAOU

## 24.3.13 అర్థాంతరన్యాసాలంకారం

సామాన్య విశేషముల రెంటిని చెప్పటం అర్థాంతరన్యాసం. సామాన్యమైన ఒక అర్థం చెప్పి దానిచే విశేషార్థాన్ని సమర్థించినా, విశేషమైన ఒక అర్థాన్ని చెప్పి దానిచే సామాన్యార్థాన్ని సమర్థించినా అది అర్థాంతరన్యాసం అవుతుంది. సామాన్యం చేత విశేషం సమర్థింపబడటం, విశేషం చేత సామాన్యం సమర్థించబడటం - ఈ రెండూ అర్థాంతర న్యాస భేదాలు.

ఉదా: హరికి సఖుఁడును రథమును నగు గరుడుఁడు
దొరకి నమృతంబు సురలకు మరలనిచ్చి
యహులు గూడుగ వరమున నడిగి కొనఁడె
యమృతమైనను జవుల జాత్యన్న సమమె ?

గరుత్మంతుడు అమృతం సాధించి తెచ్చి కూడా తిరిగి వాళ్ళకే ఇచ్చి తాను పాములను తనకు ఆహారంగా వరం అడిగిపుచ్చుకొన్నాడు. ఈ విశేషాంశాన్ని 'అమృతమైనను జవుల జాత్యన్న సమమె' అన్న సామాన్యం చేత సమర్థించటం జరిగింది. అందువలన ఇదే అర్థాంతరన్యాసం.

## 24.3.14 వ్యాజోక్తి అలంకారం

వ్యాజోక్తి అంటే కపటంతో కూడిన ఉక్తి, మాట, చమత్కారమైన అబద్ధం. కారణాంతరాన్ని చెప్పటం చేత విలక్షణమైన రూపాన్ని దాచటం -నిజమైన కారణాన్ని దాచిపెట్టి కారణాంతరాలను చెప్పి మభ్యపుచ్చటం ఇందులో జరుగుతుంది.

ఉదా : సఖీ, గృహారామములోని పుప్పొడి దేహము నిండబడి
ధూసర వర్ణము గలదాననైతిని, పుష్పోద్యానంలో ప్రియుడి
తో కూడినప్పుడు అంటిన నేలదుమ్మును గురించి చెలి
కత్తెను కు కలిగే సందేహానికి కల్పించిన కారణాంతరమిది

## 24.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి.

1. శబ్దాలంకారాల గురించి వ్రాయండి
2. అర్థాలంకారాలలో సాదృశమూలక వర్గంలోని అలంకారాల గురించి వ్రాయండి

II. ఈ కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 20 పంక్తులలో జవాబులు రాయండి.

1. అనుప్రాస భేదాలను పేర్కొనండి ?
2. సమాసోక్తి వ్యాజోక్తి అలంకారాలను లక్ష్య లక్షణ సమన్వయం చేసి వివరించండి.

**అభ్యాసాలకు జవాబులు**

1. రసానుగతమైన ప్రకృష్టమైన వర్ణవిన్యాసం అనుప్రాస. ఇందులో ఛేకానుప్రాసం, వృత్యనుప్రాసం అన్న రెండు భేదాలున్నాయి. ఒకే వర్ణాన్ని పద్యంలో తుదిదాకా పెక్కుమార్లు అవృతిచేస్తే అది వృత్యనుప్రాస.

'నీ చెఱఁబాసి, పోయి, రచనీచర ! చక్రిభజింప, ముక్తిపొం
దేచెర, యే చెఱందవులనే, నీఁక, నుండఁగఁజూడు, పంచచో
నే చరణంబు లేయుదరమేయురమే శిరమే కరంబు, లీ
వా చరణంబు లాయుదర మాయుర శిరమా కరంబులున్

ఆముక్తమాల్యదలోని ఈ పద్యంలో ర కారం అవ్యవధానంగా పలుమార్లు అవృతమైంది. అందువల్ల ఇది వృత్యనుప్రాస.

2. ఉత్ప్రేక్ష అంటే ఊహ. ఊహపై ఆధారపడిన కల్పన ప్రధానంగా వున్న అలంకారం ఉత్ప్రేక్షాలంకారం. ఉపమేయంతో ఉపమానానికి అభేదాన్ని వూహించటం ఇందులో జరుగుతుంది. వస్తూత్ప్రేక్ష, హేతూత్ప్రేక్ష, ఫలోత్ప్రేక్ష - అది ఉత్ప్రేక్ష 'మూడు' రకాలుగా వుంటుంది. ఒక వస్తువుకు మరొక వస్తువుతో అభేదాన్ని వూహిస్తే అని వస్తూత్ప్రేక్ష. హేతువుకాని దానిని హేతువుగా వూహిస్తే హేతూత్ప్రేక్ష ఫలితం కాని దానిని ఫలితంగా వూహిస్తే ఫలోత్ప్రేక్ష.

BRAOU

అనుభూతమయ్యే విధంగా ప్రతీకల, అమరిక జరిగింది. తోట పాట ప్రతీకలయిన పాటలో సంగీతంలో వుండే అవ్యక్త మాధుర్యానుభవం అప్రయత్నంగానే, అనివార్యం గానే ఒక సహజాంశమై ఇమిడి ప్రతీకలను శక్తిమంతం చేయటం గమనించవచ్చు.

ప్రతీకలు కవిత్వంలో మూడు మార్గాలలో వినిమయంలోకి వస్తాయని లంకా వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. 1. కవితలో అక్కడక్కడా ప్రతీకలను వాడటం 2. ఒక ప్రతీకకు కవిత మొత్తానికి అన్వయించటం 3. అతి విస్తృతమైన భావనేపథ్యంలో తదభిముఖంగా ప్రతీకల పరంపరను వాడుతూ తాత్త్వికార్థాన్ని నిరూపించే విధంగా దీర్ఘ కవితలను, కావ్యాలను, రచించటం (సమకాలీన కవిత్వంలో ప్రతీకలు, భావచిత్రాలు, సెప్టెంబరు 2005 పు.25) కవితల్లో అక్కడక్కడా ప్రతీకలను వాడటం కవులు సాధారణంగా చేసేదే. అయితే ఒక ప్రతీక కవితాంశమై తుది వరకు అన్వయించబడినప్పుడు ప్రతీక ఉనికి స్పష్టమవుతుంది. అది కలిగించే అనుభూతి గాఢమవుతుంది. జయ ప్రభ రాసిన 'పైటని తగలెయ్యాలి' కవితలో పైట పితృస్వామ్యపు అణచివేతకు ప్రతీకగా చివరి వరకు పోషింప బడింది. కనుక అది శక్తివంతమైన అనుభూతిని పాఠకులకు సరఫరా చేయగిలిగింది. పితృస్వామ్యంపై కవికి కలిగిన ద్వేషాన్ని పాఠకులలో కూడా కలిగించగలిగింది. అనేక ప్రతీకలు ఒకే అనుభూతి అభివ్యక్తికి వాడబడే ఘట్టాలు కూడా వుంటాయి. శ్రీశ్రీ 'అవతారం' కవిత చూడండి

యముని మహిషపు లోహఘంటలు
మబ్బుచాటున
ఖణేల్మన్నాయి,
నరకలోకపు జాగిలమ్ములు
గొలుసు త్రెంచుకు
ఉరికిపడ్డాయి !
ఉదయ సూర్యుని సప్తహయములు
నురుగులెత్తే
పరువుపెట్టాయి !
కనకదుర్గా చండసింహం జూలుదులిపి, ఆవులించింది!
ఇంద్రదేవుని మదపుటేనుగు ఘీంకరిస్తూ సవాల్‌చేసింది !
నందికేశుడు
రంకెవేస్తూ
గంగడోలును కదిపి గంతేడు
ఆదిసూకర
వేదవేద్యుడు
ఘుర్ఘురిస్తూ, కోరసాచాడు!
పుడమితల్లికి
పురిటి నొప్పులు
కొత్త సృష్టిని స్ఫురింపించాయి.!

BRAOU

ఈ కవితలో యముని మహిషపు లోహఘంటలు, నరకలోకపు జాగిలాలు, ఉదయ సూర్యుని సప్తహయాలు, కనకదుర్గా చండసింహం, ఇంద్రదేవుని మదపుటేనుగు, నంది కేశుడు, ఆది సూకరం అన్నీ ప్రతీకలే. మరేదాన్నో చెప్పటం కోసం అవి ఉపయోగించబడ్డాయి. ఆ మరొకటి తిరుగుబాటు - పుడమి తల్లికి / పురుటి నొప్పులు / కొత్త సృష్టి "ని స్ఫురించాయి". అన్న మాటల ద్వారా ఆ తిరుగుబాటే సూచించబడింది. అనేక ప్రతీకలను వరుసగా వినియోగించటద్వారా చెప్పదలచుకొన్న అనుభూతిని విప్లవావశ్యకతలను అనివార్యతను పాఠకుల అనుభవంలోకి తీసుకొని రావటం ఈ ప్రతీకల వలన సాధించబడింది. ఇక అతివిస్తృతమైన భావభూమికలో ప్రతీకల పరంపర ద్వారా తాత్త్వికార్థనిరూపణ

వున్నట్లుగా చేసిన ఊహలన్నీ ఒక్కొక్క చిత్రాన్ని అనుభూతికి తెచ్చేవే - అని నారాయణరెడ్డి భావచిత్రాలకు ఊహాచిత్రాలకు వున్న తేడాను వివరించారు (ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు, ప్రయోగములు, పు. 486-492) హిందీ భాషా విధానాన్ని అనుసరించి డా.ఎస్ పద్మావతి, 'ఇమేజ' ని కావ్యబింబం గానే అనువదించుకొని ఆధునికాంధ్ర కవిత్వ కావ్యబింబ పరిశీలన అన్న సిద్ధాంత వ్యాసం (1986) రచించారు. అయితే భావచిత్రం అన్నమాట తెలుగు వారి వ్యవహారంలో రూఢి అయింది. కనుక మనం ఆ మాటనే ఉపయోగించటం సముచితం. భావచిత్రం అన్నా పద చిత్రం అన్నా ఒక్కటే. అనుభూతిని, భావాన్ని పదాల ద్వారానే బొమ్మకట్టటం జరుగుతుంది.

భావచిత్రానికి మూలభూతమైన అంతర్గుణం అనుభూతి. ప్రత్యక్ష ఇంద్రియ పరిజ్ఞానం వల్ల మాత్రమే కాక సంప్రదాయ సంస్కృతీ వారసత్వం నుండి కూడా కవులు భావచిత్రాలను నిర్మిస్తారు. ప్రాథమికంగా ఇవి కవి యొక్క ఇంద్రియ సంబంధమైన స్వానుభవం నుండి పుట్టేవి కనుక వైయక్తిక మైనవి. కనుకనే కవుల విశిష్ట వ్యక్తిగత లక్షణాలను వెల్లడించగలుగుతాయి. కవుల అనుభవ కేదారాల్లో పండిన ఊహాచిత్రాలే. కవి వ్యక్తిత్వనిరూపణకు అనన్యంగా ఉపయోగపడతాయి. అనంతమైన కవి అనుభూతి సహస్రవిధ కావ్య బింబాలతో వ్యక్తీకరించబడుతుంది కనుక వాటిని వర్గీకరించి చెప్పటం సాధ్యం కాదంటారు. పద్మావతి ఇమేజిజమ్ కు సంబంధించిన పాశ్చాత్య అధ్యయనాలను దేశీయ అధ్యయనాలను సమన్వయిస్తూ భావచిత్రాలకు ఒక స్థూలమైన వర్గీకరణను అధ్యయన సౌలభ్యం కొరకు ఇచ్చారామె. అది ఈ కింది విధంగా వుంది.

బింబం (భావచిత్రం)

- ప్రత్యక్ష బింబం (అంటే ప్రత్యక్ష భావచిత్రం)
  - ప్రాకృతిక
  - వ్యవసాయిక
  - అభ్యుదయ
  - మానవతా
  - వైజ్ఞానిక
  - నాగరిక
- పరోక్ష స్మృతి బింబం (పరోక్ష స్మృతి భావచిత్రం)
  - పౌరాణిక
  - చారిత్రక
  - సంప్రదాయ

BRAOU

భావచిత్రాలకు అన్యోపదేశ భావచిత్రాలు, ప్రతీక భావచిత్రాలు, వస్తు ప్రతివస్తు భావచిత్రాలు అని కూడా వర్గీకరించిన వాళ్ళున్నారు. వర్గీకరణల సంగతి ఎలావున్నా భావచిత్ర లక్షణాన్ని పద్మావతి ఈ కింది విధంగా క్రోడీకరించారు.

1. ఇది పదార్థం కాదు పదార్థాల ప్రతికృతి. ఇది మూలసృష్టి కాదు పునఃసృష్టి
2. దీని మూలరూపం మూర్తంగా కానీ, అమూర్తంగా కానీ వుండవచ్చు. అయితే భావచిత్రం మాత్రం మూర్తమే.
3. భావచిత్రం శబ్దాలద్వారా నిర్మితమయ్యే మానసిక చిత్రం. దీనికి భావం మూలప్రేరణ
4. అర్థవంతమైన శబ్దాలతో రూపొందుతూ కవి సహజానుభూతిని పాఠకులకు ప్రసారం చేయగలుగుతుంది.

ఊహాచిత్రాలు కావ్యార్థాలను సంపూర్ణంగా స్పష్టం చేస్తాయి. భావాలను ఉత్తేజితం చేస్తాయి. వస్తువుని, కావ్యాన్ని ప్రత్యక్షీకరింప చేస్తాయి. సౌందర్యాత్మక అనుభూతిని కలిగిస్తాయి.

తెలుగులో భావకవులు కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు వంటివారు శ్రీశ్రీ వంటి అభ్యుదయ కవులు, తిలక్, అజంతా శేషేంద్ర వంటి కవులు భావచిత్రాల నిర్మాణంతో కవిత్వాన్ని సౌందర్యభరితం చేశారు.

"ఆమెకన్నులలోన అనంతాంబరపు
నీలినీడలు కలవు " - ఇది కృష్ణశాస్త్రి గారి భావచిత్రం ఊర్వశి సౌందర్య వర్ణన ప్రస్తుతాంశం. కనులకువర్ణించటానికి మూర్తవస్తువును దేనినీ పోలికగా తెచ్చుకోలేదు. అమూర్తమైన విషయాన్ని వర్ణించటం ద్వారా కళ్ళలోని విశాలత్వాన్ని, విషాదచాయను కూడా ఏకకాలంలో అనుభూతికి తేగలిగారు.

"యెలుతురంతా మేసి యేరునెమరేసింది " - వెన్నెలలో మెరిసే ఏటిని చూచినపుడు కవి పొందిన

వైపుగా పనిచేస్తుంటుంది. భావచిత్రాలు విషయాన్ని 'రూపాన్ని' నిర్దిష్టతినీ సార్వత్రికతను, అవశ్యకతను యాదృచ్ఛికతలను, ఆలోచనన్ను, ఆవేశాన్ని, ఉన్న స్థితిని ఉండదగిన స్థితినీ గతి తార్కికంగా ఇముడ్చుకొని వుంటాయి అంటారు డా.బి. సూర్యసాగర్ (సాహిత్యం - సౌందర్యం, జులై 1995 పు. 29) భావచిత్రాలలో భావం, ఇంద్రియానుభూతి, ఆలోచన, ఆవేశం కలగలిసి వుంటాయి. కనుక వాటి ప్రభావం పాఠకులమీద ప్రగాఢంగా వుంటుంది. భావచిత్రాలు ప్రత్యక్షానుభూతిని కలిగిస్తాయి. పాఠకులలో చైతన్యాన్ని కదిలించి సామాజిక సంవేదనను ప్రేరేపిస్తాయి. అర్థం కావటం, అనుభూతి కలగటం ఏకకాలంలో జరగటం భావచిత్రాల వల్ల జరుగుతుంది. భావచిత్రాలు అర్థపుష్టి కలిగి వుండటం వలన కాలం గడిచేకొద్దీ కొత్త అర్థాలను వ్యక్తీకరిస్తూ రచయిత వ్యక్తిత్వాన్ని వెల్లడిస్తుంటాయి.

## 25.3 అలంకారాలు, ప్రతీకలు, భావచిత్రాలు - సామ్య భేదాలు

అలంకారాలకైనా, ప్రతీకలకయినా, భావచిత్రాలకైనా సాధారణ లక్షణం అవి కవి హృదయాన్ని అర్థం చేసుకొనటానికి పాఠకులకు సహాయపడటమే. కవికి పాఠకులకు మధ్య భావసేతువును నిర్మిస్తాయవి. ఇంకా విస్తరిస్తే విమర్శకులకు కూడా కలుపుకొని స్రష్టకు పాఠకులకు, విమర్శకులకు ఈ ముగ్గురికీ సంబంధించిన భావ వినిమయ ప్రక్రియలు అలంకారాలు , ప్రతీకలు, భావచిత్రాలు అని చెప్పవచ్చు. అవి స్రష్ట సంపూర్ణ భావనాశక్తిని, వ్యక్తిత్వాన్ని స్పష్టీకరిస్తాయి. స్రష్ట తన పంచేంద్రియాల చేత గ్రహించిన వస్తువులను, అనుభూతులను, అనుభవాలను కల్పనా శక్తి ద్వారా సౌందర్యాత్మక అలంకాలుగా, ప్రతికలుగా భావ చిత్రాలుగా ఆవిష్కరించటం జరుగుతుంది. వాటిని ఆధారంగా చేసుకొని పాఠకులు కవికి సంబంధించిన వ్యక్తిగతరాగాత్మకతను స్వీయ సంస్కార విశేషం చేత గ్రహించగలుగుతారు. ఆ క్రమంలో పాఠకుల భావనాశక్తి కూడా పదునెక్కుతుంది. అలంకారాలను, ప్రతీకలను, భావ చిత్రాలను సృష్టించే కవులది కారయిత్రీప్రతిభ అయితే వాటిద్వారానే కవి అంతరంగ అనుభూతులను అర్థం చేసుకొనే పాఠకులది భావయిత్రీ ప్రతిభ. ఇక విమర్శకులు కవులు సృజించిన అలంకారాలను, ప్రతీకలను, భావ చిత్రాలను విశ్లేషించటం ద్వారా కవుల వ్యక్తిత్వాన్ని, సృజనశక్తిలోని మౌలికతకు, ప్రతిభను, వ్యుత్పత్తిని, జీవిత తాత్త్వికస్థాయిని అంచనా వేసి రచనల విలువను నిర్ధారించ గలుగుతారు. ఆ రకంగా కవి పాఠక విమర్శక త్రయం మధ్య భావ వినిమయ విషయంలో మూడింటి ధర్మం ఒకటే. అయితే వీటి మధ్య కొన్ని భేదాలు కూడా లేకపోలేదు. అలంకారాలకు, ప్రతీకలకు, భావచిత్రాలకు మధ్య వున్న సామ్యాన్ని సంబంధాన్ని, భేదాన్ని విడివిడిగా పరిశీలిద్దాం.

BRAOU

### అలంకారాలకు, ప్రతీకలకు, మధ్య సంబంధ భేదాలు

రెండు భిన్నాంశాల మధ్య పోలిక చెప్పబడితే అది అలంకారం, అలంకారంలో ఉపమానం, ఉపమేయం రెండూ వుంటాయి. భారతీయ అలంకార శాస్త్రంలో అలంకార ప్రపంచం విస్తృతమైంది. పాశ్చాత్య విమర్శ శాస్త్రంలో అలంకారాలు ప్రధానంగా రెండే. అవి 1. ఉపమ 2. రూపకం. రెండింటిని గానీ అంతకంటే ఎక్కువ వస్తువులను గానీ 'వలె' అన్న ఉపమావాచకంతో కలపటం ఉపమ అయితే లైక్, యాజ్ వంటి ఉపమావాచకాల సహాయం లేకుండా రెండింటిని గాని అంతకంటే ఎక్కువ వస్తువులను గానీ కలపటం రూపకం. రచనను సంపద్వంతం చేసే సాధనాలుగా వీటిని గుర్తించారు. భావాలను నూతన మార్గాలలో ప్రపంచాన్ని కొత్త చూపుతో ఆవిష్కరించటానికి అర్థం చేసుకొనటానికి రచయితకు పాఠకులకూ కూడా పనికి వస్తాయవి. కావ్యానికి మూలద్రవ్యాలు మూడు అని శేషేంద్ర చెప్పిన వాటిలో భాష, వస్తువుతో పాటు అలంకారం వుంది. భాష వస్తువులోకంలో వున్నవే. అలంకారమే కవి ద్రష్టత్వంలో నుండి పుడుతుంది. వస్తువు అలంకారంగా మారటమే అసలు కవిత్వం అని శేషేంద్ర సాహిత్యంలో అలంకారానికి అనితర ప్రాధాన్యత నిచ్చారు. ప్రతీకకు ఉపమకు చాలా దగ్గర సంబంధం వుందని అంటారు. ఉపమాలంకారంలోఉపమేయం తీసి ఉపమానంతో వ్యవహారం నడిపితే అది ప్రతీక అవుతుందని ఒక వాదం ఉంది.,

| | |
|---|---|
| రెండూ వుంటాయి | చెప్పబడని వస్తువు తాలూకు అనుభూతిని వ్యక్తం చేసేదిగా వుంటుంది. |
| 3. ఉత్ప్రేక్షలో ఊహద్వారా పోలిక చెప్పబడుతుంది. ఇక్కడ ఉపమేయం వుంటుంది. ఊహద్వారా ఉపమానం కనిపిస్తుంది. | |

## అలంకారాలకు భావచిత్రాలకు మధ్య సంబంధ భేదాలు

ఒక విషయాన్ని మరొక విషయంతో, ఒక వస్తువును మరొక వస్తువుతో, ఒక వ్యక్తిని మరొక వ్యక్తితో వివిధ సంబంధాలలో అర్ధవంతంగా పోల్చటం ద్వారా భావచిత్రాలు రూపొందుతాయి అంటారు. డా.బి. సూర్యసాగర్ (సాహిత్యం - సౌందర్యం పు.30) ఈ నిర్వచనాన్నిబట్టి అలంకారానికి మూలమైన పోలిక అనేదే భావచిత్రానికి కూడా మూలమని నిర్ధారించుకోవచ్చు. కవిత్వంలో వస్తువే అలంకారంగా మారిపోతుందన్న శేషేంద్ర వాదనను కొనసాగిస్తూ విస్తరిస్తూ ముదిగొండ వీరభద్రయ్య ఆధునిక కవిత్వంలో వస్తువు అలంకార, భావచిత్ర, పదచిత్రాలుగా అభివ్యక్తమవుతుందంటారు (విమర్శ మౌలిక లక్షణాలు, తెలుగు అకాడమి 1990, పు. 53) అలంకారాలు భావచిత్రాలకు మధ్య సంబంధాన్ని ఊహించటానికి వీలైన అభిప్రాయం ఇది. రూపకాలంకార భేదాలలో భావచిత్ర నిర్మాణ ఛాయలను కూడా ఆయన గుర్తించారు. అర్థాలంకారాలకు భావచిత్రాలకు సంబంధం వుందని ఎక్కువ మంది విమర్శకులు అభిప్రాయం. సాదృశ్య సారూప్య మూలకాలైన ఉపమ, రూపక అలంకారాలను భావచిత్రాలుగా పరిగణిస్తారు. కారొలిన్ సర్జన్ వంటి పాశ్చాత్య విమర్శకులు. ఇమేజి భావచిత్రం అనే పారిభాసికపదం రకరకాల ఉపమలను, రూపకాలను కలుపుకొంటుందని అభిప్రాయ పడ్డారు. రూపకానికి పర్యాయపదంగా భావచిత్ర పదాన్ని వాడినవాళ్ళు కూడా అన్నారు. రూపంకలోనూ భావచిత్రంలోనూ అప్రస్తుత ప్రస్తుతాంశాల మధ్య సామ్య దర్శనం వుంటుంది. ముఖ్యార్థానికి అనుపపత్తి అర్థాంతర సూచన రూపకాది అలంకారాలలో ముఖ్యాంశం. అర్థాంతర ప్రాప్తి అనేది రూపకానికి భావచిత్రానికి అయితే వీటిని పర్యాయ పదాలుగా అంగీకరించటానికి వీల్లేదంటారు ఎస్. పద్మావతి. ఎందుకంటే భావచిత్ర ప్రదర్శనకు రూపకం ఒక్కటే కాదు తోడ్పడేది. ప్రతీక మొదలైన వాటి చేత కూడా అది ప్రదర్శితం కావచ్చు.

BRAOU

భావచిత్రం ఒక్కొక్కసారి ఉపమలాగానో, రూపకంలాగానో కనిపించినా తత్వంలో ఎంతో భేదం ఉంటుంది అంటారు లంకా వెంకటేశ్వర్లు. ఉపమ, రూపకం మొదలైన వాటిల్లో ఒక వస్తువు మరొక వస్తువుతో పోల్చబడినప్పుడు కొన్ని అంశాలలో సామ్యం ప్రధానంగా వుంటుంది. కానీ భావచిత్రంలో సామ్యం ఒక అంశంగా వున్నా అంతకు మించి ఒక భావనని, అవస్థని ప్రధానంగా రూపు కట్టించటం జరుగుతుంది. భావచిత్రానికి ప్రధానమైనది నేపథ్యం కాగా అలంకారంలో దాని ప్రసక్తి వుండదు. అలంకారం కన్నా భావచిత్రానికి తాత్త్విక గాఢత అదనం. అలంకారం వస్తువుకి అదనపు అందం సమకూరుస్తుంది. భావచిత్రం అనుభూతి గాఢతతో వస్తువు నంతటినీ సౌందర్యవంతం చేస్తుంది. అలంకారాన్నే కాదు, లక్షణ వ్యంజన మొదలైన శోభాహేతువైన అర్థాంతరాన్ని స్ఫురింపచేసే శబ్దవ్యాపారాలను కూడా తనలో గర్భితం చేసుకోదగిన విస్తృతి భావ చిత్రానికి వుందని విమర్శకులు భావిస్తున్నారు.

## ప్రతీకలు - భావచిత్రాలు : సంబంధ భేదాలు

అలంకారాలకు ప్రతీకల, అలంకారాలకు భావచిత్రాలకు మాత్రమే కాక ప్రతీకలకు భావచిత్రాలకు కూడా కొంత సంబంధం కొంత వైరుధ్యం కనిపిస్తుంది. పాశ్చాత్యులు, ఆధునిక భారతీయ విమర్శకులు దీనిని విస్తృతంగా చర్చించారు. అనుభూతి జీవితమైన సాదృశ దర్శనం ఉపమాది అలంకారాల సృష్టికి మూలకారణం కాగా క్రమంగా సాదృశత్వం వల్ల కలిగిన అనుభూతి సంఘనిష్టమై స్థిరమైన ప్రయోగంగా పరివర్తన చెందుతూ ప్రతీకగా పరిణమిస్తుంది.

సంప్రదాయం ప్రతీకలకు మూలం. భావచిత్రాలకు వ్యక్తిగత ప్రత్యక్ష ఇంద్రియానుభవం అనుభూతి మూలం.

- అలంకారాలకన్నా ప్రతీకలు, ప్రతీకల కన్నా భావచిత్రాలు శక్తివంతమైన వ్యక్తీకరణాలు. విస్తృత పరిధి కలిగినవి.
- అలంకారాలు చర్మచక్షువు ప్రధానంగా రూపొందుతాయి. ప్రతీకలు జ్ఞాన చక్షువు ప్రధానంగా రూపొందుతాయి. భావ చిత్రాలు అనుభూతి ప్రధానాలు.
- ఆధునిక కవిత్వానికి ప్రతీకలు, భావచిత్రాలు ప్రాణభూతాంశాలు.

## 25.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలలో ఒక్కోదానికి 40 పంక్తులలో జవాబులు రాయండి

1. అలంకారాలకు ప్రతీకలకు వున్న సంబంధ భేదాల గురించి రాయండి
2. అలంకారాలకు భావచిత్రాలకు వున్న సంబంధ భేదాల గురించి రాయండి

II. ఈ కింది ప్రశ్నలలో ఒక్కోధానికి 20 పంక్తులలో జవాబులు రాయండి

1. ప్రతీకకు అన్యాపదేశానికి (అలిగరీ) వున్న సామ్యభేదాలను పేర్కొనండి
2. ప్రతీకకు భావచిత్రానికి వున్న సంబంధ భేదాల గురించి రాయండి.

BRAOU

**అభ్యాసాలకు జవాబులు :**

1. వస్తుదర్శనం వలన కవి తాను పొందిన అనుభూతిని ఉన్నదున్నట్లు చెప్పటానికి అనువైన ప్రక్రియ ప్రతీక. వస్తువునుంచి వాస్తవాన్ని పిండటం నుండి ప్రతీకలు రూపొందుతాయి. భిన్న పదార్థాల మధ్య వున్న సామాన్య గుణాలను సంకేతించే జ్ఞాపిక ప్రతీక. ఆమేరకు దానికి ఉపమాది అలంకారాలతో సంబంధం వుంది. అయితే అలంకారంలో వలె-ఇందులో రెండు వస్తువులు విడివిడిగా వుండవు. ప్రతీకలో కనిపించే వస్తువులోనే రెండవ వస్తువు అంతర్గతమై వుంటుది. ప్రతీక నిర్మాణంతో జ్ఞాన చక్షువుది అసలు పని. సంగీతంలో వుండే అవ్యక్త మాధుర్యలక్షణాన్ని కవిత్వంలోకి తీసుకొని రావటాన్ని ఉద్దేశించి పనిచేస్తాయి ప్రతీకలు ప్రతీకలు. కవుల స్వీయ అనుభవక్షేత్రం నుండి,-పురాణ సంప్రదాయం నుండి సమకాలీన సామాజికార్థిక రాజకీయ సంస్కృతి నుండి రూపొందుతాయి

2. అలంకారాలలో సామ్యం ప్రధానాంశం. భావచిత్రంలో అది ఒక అంశం మాత్రమే. భావనని అవస్థని రూపుకట్టించటం భావచిత్రం ప్రయోజనం. అలంకారాలలో నేపథ్యం ప్రసక్తి వుండదు. భావచిత్రానికి అదే ప్రధానం. అలంకారంలో లేని తాత్త్విక గాఢత భావచిత్రంలో వుంటుంది. అలంకారం వస్తువుకి అదనపు అందం తెస్తుండగా భావచిత్రం అనుభూతి గాఢతలో వస్తువునంతటినీ దీప్తిమంతం చేస్తుంది. అలంకారంతో పాటు శోభహేతువైన అర్థాంతరబోధకు అవకాశ మిచ్చే సకల కవితా సామాగ్రిని గర్భితం చేసుకోగలిగిన విస్తృతి లోతు వున్నది భావచిత్రం.

అసైన్‌మెంట్స్ :

# డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

కళల విభాగం

ఎం.ఏ. తెలుగు

ద్వితీయ సంవత్సరం

**పాఠ్యాంశం-7: తెలుగు వ్యాకరణ పరిణామం - ఛందోలంకార పరిచయం**

Max. Marks : 15
Min. Marks : 06

## అభ్యాసం - 1

**అ - భాగం**

విద్యార్థులకు సూచనలు

అ) కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు 40 పంక్తుల్లో జవాబు రాయండి

ఆ) ప్రతి ప్రశ్నకు 10 మార్కులు

1. వృత్త భేదములను వివరించండి
2. తెలుగు ఛందస్సు ప్రత్యేకతను వివరించండి

**ఆ - భాగం**

విద్యార్థులకు సూచనలు

అ) కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో జవాబు రాయండి

ఆ) ప్రతి ప్రశ్నకు 5 మార్కులు

1. అలంకారాల ప్రయోజనాన్ని వివరించండి.
2. ధ్వనికకు అన్యాపదేశానికి ఉన్న సామ్యభేదాలను తెలపండి

BRAOU